# తెలుగు సాహిత్యంలో అనుసరణ నవలలు

పరిశోధన
బి. భవాని

పర్యవేక్షణ
ఆచార్య సి. ఆనందారామం

హైదరాబాదు విశ్వవిద్యాలయం
పిహెచ్. డి. పట్టం కొరకు
సమర్పించిన సిద్ధాంత వ్యాసం
1998

Dt. 31.10.1998

Department of Telugu
School of Humanities
University of Hyderabad.

# DECLARATION

I, B. Bhavani have carried out the research embodied in the present thesis for the full period prescribed under Ph.D. ordinances of the University. My topic of the Ph.D programme is **"TELUGU SAHITYAMLO ANUSARANA NAVALALU - WITH REFERENCE TO YANDAMURI etc. "**.

I declare to the best of my knowledge that no part of this thesis was earlier submitted for the award of research degree of any University / Institution.

B. Bhavani
(B. BHAVANI)
Ph. D Regn. 91HTPH08

C. Anandalakshmi
Supervisor

31/10/98
HEAD OF THE DEPT.
SCHOOL

HEAD
तेलुगु विभाग
Department of Telugu
हैदराबाद विश्वविद्यालय
University of Hyderabad
हैदराबाद, 500 134

DEAN OF THE SCHOOL 3/11/98

DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad.
Hyderabad-500 134.

# కృతజ్ఞతలు

ఈ విషయం మీద నాకు పరిశోధనకు అవకాశం కల్పించిన హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం వారికి, విద్యాలయ గ్రంథాలయానికి, యు.జి.సి. వారికి, హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయ తెలుగు విభాగం అధ్యక్షులు, పర్యవేక్షకులైన ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు గారికి,

పర్యవేక్షకులుగా వ్యవహరించి, తమ కాలాన్ని వెచ్చించి సలహాలతోపాటు పుస్తకాలను ఇచ్చి ప్రోత్సహించిన ఆచార్య సి. ఆనందారామం గారికి,

ఇతర అధ్యాపక బృందానికి,

ఎప్పటికప్పుడు తన పూర్తి సహకారాన్నందించిన ఆలేరు గవర్నమెంట్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు గారికి మరియు నా సహ అధ్యాపకులకు,

అన్ని విధాలా సహాయపడిన పూజనీయులు అమ్మానాన్నలకు, నా పరిశోధన పూర్తికావడానికి సహకారాన్నందించి ప్రోత్సహించిన కె. ధనరాజ్ గారికి

శ్రేయోభిలాషులు, శ్రీదేవి, గగన్, మీనా, భవాని, శంకర్, మూర్తి, రఘులకు నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు.

# ముందు మాట

'తెలుగు సాహిత్యంలో అనుసరణ నవలలు' అనే ఈ పరిశోధన గ్రంథం కేంద్రీయ విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖలో పిహెచ్.డి. పట్టాకై సమర్పిస్తున్నాను.

సిద్ధాంతవ్యాసాన్ని విషయవివరణకై ఏడు ప్రకరణాలుగా విభజించాను. మొదటి ప్రకరణంలో అనుసరణ అంటే ఏమిటో వివరించి, తెలుగు సాహిత్యంలోని అనుసరణ విధానాలను స్థూలంగా వివరించాను. ఈ అనుసరణాల వల్ల తెలుగు సాహిత్యం వికసిస్తుందని సూచించాను. అనుసరణకి, అనువాదానికి ఉండే భేదాన్ని వివరించాను.

ఇంగ్లీషులోని కొన్ని సుప్రసిద్ధ నవలలు అతిప్రాచీనమైనవి తెలుగులోకి అనువదింపబడ్డాయి. ఆ నవలలు గురించి తెలియనివారు తక్కువ సంఖ్యలో ఉంటారని చెప్పుకోవచ్చు. ద కౌంట్ ఆఫ్ మాంటె క్రిస్టో, 'హంచ్ బాక్ ఆఫ్ నాట్రడామ్', బెన్హర్ మొదలైనవి ఇటువంటి నవలలు. ఈ నవలలను తెలుగులోకి అనుసరించాలనే చూడటం సాహసమే. అయినా ఇలాంటి సాహసాన్ని

కొందరు నవలాకారులు చేసారు. వారిలో ది కౌంట్ ఆఫ్ మౌంట్ క్రిస్టో నవలని అనుసరించిన చెంగల్వపూదండలో పోలికలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. రెండవ ప్రకరణంలో ఈ నవలను మూలంతోపోల్చి రచయిత తన దొంగతనం దొరకకుండా ఎలాంటి మార్పులు చేర్పులు చేసాడో వివరించాను.

మూడవ ప్రకరణంలో ఆత్మీక నవలలు అంటే ఏమిటో వివరించి ఆంగ్ల నవల ప్రేరణపొంది ఇతివృత్తాన్ని అనుసరించిన ఆనందోబ్రహ్మ నవలను, ఆంగ్ల నవల ప్రేరణమాత్రమే పొంది ఇతివృత్తాన్ని అనుసరించని తపస్వి నవలను మాతృకలతోపోల్చి సోదాహరణంగా వివరించాను.

నాలుగవ ప్రకరణంలో ఆంగ్ల నవలను అనుసరిం శాస్త్రీయనవలను గురించి చర్చించాను.

ఐదవ ప్రకరణంలో వ్యాపార నవలల గురించి వివరించి, ఆంగ్ల నవలను అనుసరించిన వ్యాపారనవలలను వాటి మూలంతో పోల్చి మార్పులు, చేర్పులను ఏ విధంగా చేసాడో వివరించాను.

ఆరవ ప్రకరణంలో ఆంగ్ల సాహిత్య ప్రభావంతో

తెలుగు నవలా సాహిత్యంలో వచ్చిన విభిన్న ధోరణుల అనుసరణను వివరించాను. ప్రబలమైన అనుసరణ ఉన్న నవలలను ప్రత్యేకించి ఒక్కొక్కదానిని విపులంగా చర్చించడం నా పరిశోధనాంశం. కేవలం ధోరణులను మాత్రమే అనుసరించిన నవలలను ఒక్కొక్కదానిని ప్రత్యేకించి పరిశీలించకుండా మొత్తంమీద సంగ్రహంగా వివరించాను.

చివరి ప్రకరణంలో ఇంగ్లీషు నవలను అనుసరించిన, క్షుద్రనవలగా ప్రసిద్ధి పొందిన తులసీదళం గురించి సంగ్రహంగా వివరించాను.

చివరి ఉపసంహారంలో అనుసరణల వల్ల ఏ సాహిత్యమూ కూడా క్షీణించదని మరింత వికసిస్తుందని చెప్పాను. తెలుగు నవలా సాహిత్యంలో ఈ అనుసరణవల్ల కొన్ని అవాంఛనీయ ధోరణులు కలుపుమొక్కల్లా చేరటం సత్యదూరం కాదు. కాని సాహిత్యం ఎప్పుడూ ఒక మహాప్రవాహంలా వినాశకధోరణులను వెనక్కినెట్టుతూ ప్రగతిపథంలోకి సాగిపోతుందని వివరించాను.

ఎక్కువగా సాంఘికనవలలోనే ఇతివృత్తానుసరణలు కనపడటం గమనించాను. బహుశా ఇంగ్లీషు నవలలు

చదువుకోలేని వారిగురించి కొందరు తెలుగు నవలా రచయితలు ఈ రకమైన నవలలు రాసారేమో.

చివరగా సిద్ధాంతవ్యాస రచనలో ఉపయోగించిన పుస్తకాల వివరాలను ఇచ్చాను. 1960-1990 వరకు వచ్చిన నవలలను మాత్రమే నా పరిధిలోకి తీసుకుని పరిశీలించాను.

# విషయ సూచిక


కృతజ్ఞతలు

ముందుమాట

I ప్రకరణం - ఒకటి 1-18

అనుసరణ - స్వరూపం, స్వభావ వివరణ

II ప్రకరణం - రెండు 19-76

1. ఆంగ్ల ప్రాచీన నవలలను ఆధునిక తెలుగు నవలా సాహిత్యంలో వచ్చిన అనుసరణ

1.2. అలెగ్జాండర్ డ్యూమాస్ దికౌంట్ ఆఫ్ మౌంట్ క్రిస్టో - కథాసారాంశం. 19-46

1.3. యండమూరి వీరేంద్రనాథ్ చెంగల్వపూదండ కథాసారాంశం 47-67

1.4. ఇతివృత్తంలోని పోలికలు, వైరుధ్యాలు 70-76

III ప్రకరణం - మూడు 77-269

1. ఆంగ్ల నవలలను అనుసరించిన తాత్త్విక నవలలు

1.1. తాత్త్వికనవలలు 77-82

1.2. సిద్ధార్థ కథాసారాంశం 83-118

1.3. వీరేంద్రనాథ్ ఆనందో బ్రహ్మ కథాసారాంశం 119-160

1.4. ఇంగ్లీషు, తెలుగు నవలలు తులనాత్మక పరిశీలన 160-178

1.5 ఓయాన్ రాండ్ ఫౌంటెన్ హెడ్ - కథాసారాంశం 179-241

1.6. ఆనందరామం తపస్వి - కథాసారాంశం 242-266

1.7. [illegible] అనుసరించిన విధానం 267-269

IV ప్రకరణం - నాలుగు

1. ఇంగ్లీషు నవలలను అనుసరించిన శాస్త్రీయ నవలలు. 270-364

1.1. శాస్త్రీయ నవలలు 270-272

1.2. రాబిన్ కుక్ ఫీవర్ - కథాసారాంశం 273-314

1.3. వీరేంద్రనాథ్ ప్రార్థన - కథాసారాంశం 315-348

1.4. ఫీవర్, ప్రార్థన నవలల్లోని బోధ, సమస్యలు 349-364

V ప్రకరణం - ఐదు

1. ఆంగ్ల నవలలను అనుసరించిన వ్యాపార నవలలు 365-599

1.1. వ్యాపార నవలలు 365-367

1.2. సిడ్నీ షెల్డన్ ఇఫ్ టుమారో కమ్స్ - కథాసారాంశం 368-413

1.3. సూర్యదేవర రామమోహనరావు [illegible] - కథాసారాంశం 414-441

1.4. ఆంగ్ల నవలను తెలుగులోకి అనుసరించిన విధానం 442-447

1.5. కొమ్మనాపల్లి గణపతిరావు, డిటెక్టివ్ కథాసారాంశం 448-485

1.6. ఆంగ్ల తెలుగు నవలల తులనాత్మక పరిశీలన 486-494

1.7. బ్లైథ్‌లైన్ - కథాసారాంశం 495-543

1.8. ఓక్లీలార్డ్ - కథాసారాంశం 544-583

1.9. ఇతివృత్తంలోని పోలికలు, వైరుధ్యాలు 584-599

VI ప్రకరణం – ఆరు 600-614

1. ఆంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగు నవలా సాహిత్యంలో వచ్చిన విభిన్నధోరణులు

VII ఇంగ్లీషు తెలుగు నవలలు - క్షుద్ర సాహిత్యం 615-617

VIII ఉపసంహారం 618-621

IX ఉపయుక్తగ్రంథసూచి 622-626

# ప్రకరణం - ఒకటి

## అనుసరణ స్వరూప, స్వభావ వివరణ

ఆధునిక కాలంలో ఆంగ్లసాహిత్య ప్రభావంతో తెలుగుసాహిత్యంలో నూతన ప్రక్రియలు ప్రవేశించాయి." ---- తెలుగులోను ఆధునిక కాలంలో వివిధ వచన ప్రక్రియలు ఆంగ్లసాహిత్యప్రభావంతో ఆవిర్భవించి వికసించినవి. అట్లా వికసించిన ప్రక్రియలు- నవల, కథానిక, వ్యాసం, ఏకాంకిక, జీవిత చరిత్ర- స్వీయచరిత్రలు." ఈ వచన ప్రక్రియల్లో 'నవల' నాడు-నేడు బాగా జనాదరణ పొందిన ప్రక్రియగా రూపుదిద్దుకుంది. తెలుగు నవలా పరిణామాన్ని కాలాలుగా విభజించడం మనకు కనిపిస్తుంది. అవి -

1. ప్రారంభయుగము (క్రీ.శ. 1872-1900)
2. అనువాదయుగము (క్రీ.శ. 1900-1920)
3. వికాసయుగము (క్రీ.శ. 1920-1942)
4. మనోవైజ్ఞానికయుగము (క్రీ.శ. 1942-1960)
5. సమకాలీనయుగము.

అనువాదయుగంలో అనువాదాలు, అనుసరణాలు, చారిత్రక నవలలు వెలువడినాయి. అనువాద,

1. M. సుజాతారెడ్డి, ఆంధ్రుల సంస్కృతి - సాహిత్యచరిత్ర, 1989, పు. 117

అనుసరణ నవలలకు ఇతర భాషా నవలలు ప్రేరణగా ఉంటాయి. అనుసరణ నవలలకి అనువాద నవలలకి భేదం ఉంది. స్వేచ్ఛానుసరణం కాకుండా, ఒక భాషలోని సాహిత్యాన్ని, ఆ సాహిత్యంలో గల సమాజాన్ని, పాత్రలను ఉన్నదున్నట్టుగా వేరొక భాషలో రాయడాన్ని 'అనువాదము' అంటారు. ఒక భాషలోని భావాన్ని తీసుకొని యథేచ్ఛగా వేరొక భాషలో రాయడమే అనుసరణ. రచయిత ఇతర భాషకి సంబంధించిన నవలలోని శిల్పాన్ని, సమాజాన్ని, పాత్రలని, నిర్మాణక్రమాన్ని గ్రహించి పాత్రలను, సమాజాన్ని తన సమాజానికి అనుగుణంగా మార్చి రాయడమే అనుసరణ.

ఒక భాషా సాహిత్యం వేరొక భాషా రచయితలను ప్రభావితం చేస్తుంది." - - - ఒక యుగంలో ఒక వ్యక్తిత్వం గాని, ఒక సిద్ధాంతం గాని, ఒక దర్శనం గాని, ఒక ప్రక్రియ గాని బలంగా రచయితల మీద ప్రభావం వేస్తూ ఉండవచ్చు. - - - -." ఇతర దేశాలు ముఖ్యంగా ఆంగ్లేయులు మనదేశాన్ని ఆక్రమించుకోవడం

డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం, ఆంధ్ర సాహిత్య విమర్శ-ఆంగ్లప్రభావం, 1990, పు. 18

వలన వారి ప్రభావం మనపై పడింది. "కాలగతినను సరించే పాశ్చాత్యులతోడి సంపర్కము, దాని వలన వారి భాషా సాహిత్యముల ప్రభావము కూడా మనపై పడింది." ఆంగ్లేయుల సాహిత్య ప్రక్రియల ప్రభావం దేశ రచయితలపై పడి అనుసరణ విధానానికి దారితీసింది. ఆంగ్ల ప్రభావంతో తెలుగు నవలా ప్రక్రియలో వచ్చిన నూతన విధానం అనుసరణ.

అనుసరణని ఆంగ్లభాషలో 'ADAPTATION' అని అంటారు. ఒక భాషలో వచ్చిన రచనని మరొక భాషా రచయిత అనుసరించి తన సమాజానికి అనుగుణంగా మార్చి రాయడమే అనుసరణ. రచయిత నవలని అనుసరించడం అనేది రచనలోని కథకి, పాత్రలకి, సంఘటనలకి దేనికైనా సంబంధించి ఉండవచ్చు. అనుసరణ రచయిత స్వేచ్ఛానుసారంగా సాగుతుంది. తెలుగు నవలా ప్రపంచంలో అనుసరణ నవలలు ఎన్నో వచ్చాయి. వస్తున్నాయి.

---

1. డా॥ కొత్తపల్లి వీరభద్రరావు, తెలుగుసాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావము, 1960, పు. XVI

## అనుసరణ - నిర్వచనం

అనుసరణ పదానికి ఉన్న నిర్వచనాలను పరిశీలిస్తే అనుసరణపై ఒక అవగాహన ఏర్పడుతుంది.

"Adaptation A revision of a work for a new purpose, as a novel for a film, a short story for the stage, an older play for a new musical comedy"[1]

- అనుసరణ అంటే ఒక పనిని క్రొత్త ఉద్దేశ్యంతో తిరిగి చదవటం, ఒక నవల సినిమాగా, ఒక కథానిక నాటకంగా ఒక పాత డ్రామా క్రొత్త సంగీత ప్రహసనంగా.

adaptation. "A work converted from one artistic medium into another such as a screenplay based on a novel."[2]

---

1. HARPER & ROW, THE HARPER HANDBOOK TO LITRATURE, 1985, Pg. 5
2. DAVID GRAMBS, LITERARY COMPANION DICTIONARY WORDS about WORDS, 1985, Pg. 4

అనుసరణ. ఒకపని ఒక మాధ్యమిక రమణీయతల నుండి వేరొకదానిగా చేయడం, అంటే నవలపై ఆధారపడిన ఒక స్క్రీన్ ప్లే.

"The recasting of a work to fit another medium while retaining the action, characters, and as much as possible of the language and tone of the original. Novels are frequently adopted for films, the stage, or television; a play may reappear as an adaptation in novel form or as a radio presentation etc. Stephen Vincent Benet's short story The Devil and Daniel Webster was adopted for films and radio."[1]

– అసలు రచనకి అంటే రచనలోని పాత్రలు, ఇతివృత్తము, వీలైనంత వరకు భాష, శైలి (భావము, ధ్వని) నకలుగా వేరొక మాధ్యమంలో రాయడం. నవలలని తరచుగా సినిమాలు, డ్రామా లేదా టెలివిజన్ అనుసరిస్తాయి.

1. HARRY SHAW, Dictionary of Literary Terms, 1972, Pg. 6.

ఒక నాటకం, ఒక నవల లేదా రేడియో ప్రయోగం మొదలైనవిగా పునర్నిర్మిస్తారు. స్టీఫెన్ విన్సెంట్ బెనెట్స్ యొక్క కథానిక 'The Devil and Daniel Webster'ని సినిమా, రేడియోలు ఉపయోగించారు.

"adaptation broadly speaking the re-casting of a work in one medium to fit another such as the re-casting of novels and plays as film or television scripts. For example, stephen hero, Passage to India, and the Prime of Miss Jean, Brodie as plays, and the Forsyte saga, Daniel Deronda and War and peace as television dramas. Some times a cycle or sequence is adapted: for instance, the dramatization (q.v.) of some of the Canterbury Tales as a musical comedy (1967). short stories and poems are often equally suitable.

As an extension of the normal kind of adaptation there are works like the TV version of Peyton Place and Colditz of which episodes continued to be presented long after the original stories had been used up."[1]

— అనుసరణ అంటే ఒక పనిని ఆకృతి వేరొక దానిగా మార్చడం అంటే నవలలని, నాటకాలని ఆకృతి సినిమాగా లేక టెలివిజన్ స్క్రిప్టుగా మార్చడం. ఉదాహరణకి స్టీఫెన్ వార్డ్, పాసేజ్ టూ ఇండియా మరియు ద ప్రైమ్ ఆఫ్ మిస్ జీన్ బ్రోడీలు నాటకాలుగా, ద ఫోర్సైట్ సాగా, డానియల్ డెరోండా మరియు వార్ అండ్ పీస్‌లు టెలివిజన్ డ్రామాలుగా వచ్చాయి. కొన్నిసార్లు పునరావృత్తి (cycle) కూడా సంఘటనలు అనుసరించడం జరిగింది. ఉదాహరణకి కొన్ని కాంటర్బరీ టేల్సని సంగీత హాస్య చరిత టేల్స్‌గా మార్చుతున్నారు. తరచుగా కథానిక మరియు పద్యాలు సమానంగా సరిపోతాయి సాధారణ అనుసరణ విధాన, విస్తరణగా

1. J.A. CUDDAN, A Dictionary of Literary terms,

టి.వి. సరియుల వెంకటేశ్వర్లు కొంతవరకు కొన్ని విశేషాల్ని చెప్పారు.
"Adaptations in different Indian languages have been done mainly from sanskrit. Even when some of the well-known classical works in Sanskrit werer rendered in the regional languages they assumed a regional character in corporating even stories and incidents from similar sources. But books from foreign or other Indian languages are generally translated. Sometimes names and settings are Indianized (in the case of foreign works) but they remain basically transla-tions of works from other languages. of late, many plays, particularly plays written in European languages have been adapted in different Indian languages. For production, but their essentian character as translation is accupted bll all

concerned — ---

వివిధ భాషలలో జరిగిన అనుసరణలు సంస్కృతాన్ని ఆశ్రయించినవి. సంస్కృతంలోని సాంప్రదాయవాదులు తమ ప్రాంతీయ భాషలను చూసారు. వారు ప్రాంతీయ భాషలను భాషాంతరము చేయడానికి పూనుకున్నారు. — ఈ పద్ధతికి పూనుకుని అనుసరించిన కథలను మరియు నాటికలను మూలాధారమునుంచి గ్రహించారు. సాధారణంగా పాశ్చాత్య గ్రంథాలు కాని, భారతీయ భాషల్లో కాని వచ్చినవి అనువాదాలే? కొన్నిసార్లు పేర్లు మరియు సంఘటనలను భారతీయం చేసిరి. (పాశ్చాత్యభాషల విషయంలో)కాని వాళ్ళు ముఖ్యంగా పరభాషల నుంచి అనువాదాన్ని వదిలివేసారు. పూర్వులు చాలా నాటకాలను ముఖ్యంగా యూరోపియన్ భాషల్లోని నాటకాలను భారతీయభాషలు అనుసరించాయి. కాని, వాళ్ళు లాభం గురించి తమ ముఖ్యమైన పాత్రలు అనువాదం అని ఒప్పుకున్నారు.

పై నిర్వచనాలని పరిశీలిస్తే ఈ క్రింది మూడు విషయాలు తెలుస్తాయి.

1. ఒక భాష నుండి వేరొక భాషలోకి ఆయా ప్రాంతాలను, ఆయాసమాజాలు ఇతివృత్తం వర్తించేలాగ మౌలిక నవలను అనుసరిస్తూ నవల వ్రాయటం.
2. నవలను కాని లేదా కథానికను కాని వెండితెరకు కాని లేక దూరదర్శన్ కొరకు కాని అనుసరింప

---

1. ENCYCIOPAEDIA OF INDIAN LITRETURE, 1987, పే. 18

చెప్పుకోవటం.

3. టి.వి. మీద కానీ సినిమా తెరమీద కానీ వచ్చిన నాటకాలను లేదా సినిమాలను నవలలుగా అనుసరించటం.

స్థూలంగా ఈ మూడు రకాలుగా సాహిత్యాంతర అనుసరణ జరుగుతుంటుందని చెప్పుకోవచ్చు. వీటిల్లో ప్రధానమైనది 'ఒక భాష నుంచి వేరొక భాషలోకి జరిగే అనుసరణ.' ఇది ఈనాడు అధిక సంఖ్యలో జరుగుతోంది. నా పరిశోధనా రంగం కూడా ఇదే. ఈ రకమైన అనుసరణాలు ఇతివృత్త నిర్మాణము, సంఘటనలు, సన్నివేశాలు, పాత్రపోషణ శిల్పం మొదలైనవి: అన్ని యథాతథంగానే గ్రహిస్తారు. దేశాల పేర్లు లేదా గ్రామాల పేర్లు, వ్యక్తుల పేర్లు మాత్రం అనుసరింపబడిన భాషకు అనుగుణమైన వాతావరణానికి తగినట్లుగా మార్పుచెందుతాయి. కొన్ని కొన్ని అలవాట్లు, ఆచారాలు సాంప్రదాయాలుకూడా ఏ భాషలోకి అనుసరిస్తున్నారో ఆ భాష మాట్లాడే జాతికి అనుగుణమైన రీతిలో పరివర్తనం చెందుతాయనడానికి గొప్ప ఉదాహరణ 'రాజశేఖర చరిత్ర' అనే నవల.

అనుసరణ నవల ఇలా ఉంటుంది అనే

దానికి ఏ విధమైన సూత్రాలు తెలుగుసాహిత్యంలో కనిపించవు. తెలుగు సాహిత్యంలో అనుసరణ అన్నది కొన్ని శతాబ్దాలుగా కొనసాగుతూ వస్తున్నది.

## "మహాభారతము

సాంప్రదాయిక తెలుగు సాహిత్యమంతా సంస్కృత సాహిత్యాన్ని అనుసరించినదే. వ్యాస మహాభారతాన్ని (1000-1060) నన్నయ్య అనుసరించడంతో తెలుగు సాహిత్యంలో అనుసరణ విధానం ప్రారంభమయిందనవచ్చు. నన్నయ్య భారత అనుసరణ విధానంతో తన ప్రజ్ఞాపాటవాలతో మార్పులు, చేర్పులు చేసి నూతన రచనగా తీర్చిదిద్దాడు. నన్నయ్య తరువాత 200 సంవత్సరాలకి తిక్కన్న, ఆ తర్వాత ఎఱ్ఱన్న మహాభారతాన్ని పూర్తి చేసారు.

జైమిని భారతాన్ని ఇద్దరు కవులు అనుసరించారు. ఒకరు 15వ శతాబ్దపు పిల్లలమఱ్ఱి పినవీర భద్ర కవి, ఇంకొకరు 17వ శతాబ్దపు సముఖం కృష్ణప్ప నాయకుడు. వీరు మహాభారతంలోని కొన్ని అంశాలనూ, పాత్రలనూ, సన్నివేశాలనూ అనుసరించారు. హరిశ్చంద్ర, యయాతి, తపతి, అర్జునలు అలాంటివే. చేమకూర

వెంకటు కవి విజయ విలాసం (17శ॥), పొన్నికంటి తెలగన్న(16శ॥) యయాతి చరిత్రం, అద్దంకి గంగాధరకవి తపతీ సంవరణోపాఖ్యానము భారతాన్ని అనుసరించి వచ్చినవే.

కలువ వీరరాజు 18వ శ॥లో భారతాన్ని వచన భారతంగా రచించాడు. ఆధునిక కాలంలో పురిపండా అప్పలస్వామి వాడుకభాషలో వ్రాసారు.

మహాభారతాన్ని అనుసరించి నాటకాలు కూడా వచ్చాయి. కందుకూరి వీరేశలింగంగారు విరాటపర్వం ఆధారంగా వ్రాసిన దక్షిణ గోగ్రహణం, 1980లో చిలకమర్తి లక్ష్మీనరసింహం వ్రాసిన కీచకవధ, గయోపాఖ్యానము, ద్రౌపది పరిణయం, 1889లో ధర్మవరం కృష్ణమాచార్యులు వ్రాసిన చిత్రనళీయం, బృహన్నల ఇలా వచ్చినవే. తిరుపతి వేంకట కవులు (1908-21) భారతాన్ని ఆరు భాగాల నాటకంగా మలిచారు.

<u>భాగవతము</u>

మొట్టమొదటి భాగవతాన్ని 15వ శ॥ లో పోతన అనుసరించాడు. 1700లో స్వామి నారాయణతీర్థ కృష్ణలీలాతరంగిణి వ్రాసాడు. 18వ శ॥లో భాగవతాన్ని గద్యరూపంలో కుంటిమద్ది వెంకటాచలపతి వ్రాసాడు. వెన్నెలకంటి సూరన విష్ణుపురాణం

వ్రాసాడు. శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి మొత్తం భాగవతాన్ని పద్య రూపంలో వ్రాసాడు.

## రామాయణము

తెలుగు భాషలో రామాయణగాథ ఎన్నో రూపాల్లో ఉంది. రామరాజుగారు పేర్కొన్న అరవై జానపద రామాయణాలు, పుయన్నశాస్త్రిగారు పేర్కొన్న 85 సాహిత్య రామాయణాలు అక్షరపరిచిత విధంగా తెలుగుభాషలో ఉన్నాయి. రామాయణ కథను వాల్మీకి నుండి గ్రహించినా ఎన్నో మార్పులు చేసి స్వేచ్ఛానుసారంగా కథని కొనసాగించారు.

మోక్షసుందర రామాయణము, ఆధ్యాత్మిక రామాయణము, శ్రీరామ జావళి, రాముడి పుట్టుక, పెళ్ళి, ఊర్మిళాదేవి నిద్ర, మొదలైన జానపద పాటలు ఉన్నాయి. 1240–1295లో గోనబుద్ధారెడ్డి 'రంగనాథ రామాయణం' అనే పేరుతో రామాయణాన్ని ద్విపదలో వ్రాసాడు.

ఆంధ్రులకు ఇష్టమైన కవయిత్రి మొల్ల. ఈమె రామాయణాన్ని ఆరు కాండాలుగా విభజించి వ్రాసింది. దీనిలో వాల్మీకి రామాయణ విశేషాలే కాక, ఈనాడు ప్రఖ్యాతి పొందిన కల్పనలెన్నో ఉన్నాయి.

అయ్యలరాజు రామభద్ర కవి (1540) ఎనిమిది

ఆశ్వాసాలుగా రామాభ్యుదయాన్ని వ్రాసాడు. కూచిమంచితిమ్మ కవి (1690-1757) అచ్చతెనుగు రామాయణాన్ని వ్రాసాడు. జనమంచి శేషాద్రిశర్మ ఆంధ్ర శ్రీమద్రామాయణము, శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి శ్రీకృష్ణరామాయణము వ్రాసారు. వచన రామాయణమును వావిలాల రామస్వామిశాస్త్రి, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి మొదలైనవారు వ్రాసారు.[1]

ఈ విధంగా రామాయణ, భారత, భాగవతాలను అనుసరించి తెలుగు సాహిత్యంలో ఎన్నో రచనలు పద్యరూపంలోనూ, గద్యరూపంలోనూ వచ్చాయి.

ఆంగ్లభాషా ప్రభావం వలన తెలుగు నవలా రంగంలో అనుసరణ విధానం ప్రారంభమయ్యిందని తెలుసుకున్నాము. తెలుగు నవలా సాహిత్యంలో మొట్టమొదటి నవలగా 'రాజశేఖర చరిత్ర' ప్రసిద్ధికెక్కింది. ఈ నవల తెలుగులో వచ్చిన మొదటి అనుసరణ నవలగా కూడా నిలిచింది. రాజశేఖరచరిత్రను వీరేశలింగంపంతులుగారు వ్రాసారు. ఇది 1878లో వివేకవర్ధని పత్రికలో ధారావాహికంగా ప్రచురింపబడింది. సమకాలీన సమాజాన్ని, జనుల ఆచార వ్యవహారాలను సమగ్రంగా, నిర్దుష్టంగా చిత్రించిన సాంఘిక నవల రాజశేఖరచరిత్ర. ఇది

1. AMARESH DATTA (Chife Ed.), ENCYCLOPADIA OF INDIAN LITRETURE, 1987, Pg. 65-71

గోల్డ్‌స్మిత్ రచించిన 'వికార్ ఆఫ్ వేక్‌ఫీల్డ్'కి అనుసరణ. "ఈ గ్రంథము యొక్క కథను కల్పించుటలో గోల్డుస్మిథను యింగ్లీషు కవీశ్వరుని గ్రంథసహాయమును కొంత, కొంత పొందినను - - - -" అని వీరేశలింగంగారే తన రచనలో చెప్పుకున్నారు.

ఇంగ్లీ నవలని అనుసరించినా రాజశేఖరచరిత్రలో సమాజాన్ని, పాత్రలని మన సమాజానికి అనుగుణంగా చిత్రీకరించారు. "- - - - - నాటక కథలను నేను తెలిగించునప్పుడు మునుపున్న పేరులకు మారుగా మనదేశపు పేరులుపెట్టి అందున్న దేశములను మన భరతఖండములోని దేశములనుగా మార్చి, కథలో మన ఆచార వ్యవహారములకు ప్రతికూలముగానున్న భాగముల ననుకూలముగా నుండునట్లు చేసి,"[1] సాధ్యమయినంత వరకు మనవారికింపుగా నుండునట్లు చేసితిని. అని అన్నారు. అన్నట్లుగానే నవలని ఒక క్రొత్త నవలగా రూపొందించారు.

కుటుంబరావు, రాచకొండ, గోపీచంద్, పాలగుమ్మి, నవీన్, లత, జి.వి. కృష్ణారావు, విశ్వనాథ మొదలైనవారు భావాలను, హాస్యాన్ని, కథాంశాల్ని ఎంతో కొంత

1. వీరేశలింగం పంతులు, రాజశేఖర చరిత్ర, 1985 (1880)

అనుసరించినవారే.

ఆధునిక నవలాకారులు నేటికీ ఇతర భాషల నవలలని అనుసరించి వ్రాస్తున్నారు. అనుసరణ ఇతర రచనలో ఉన్న ఏదైనా ఒక అంశం అంటే శిల్పం, కథాంశం, పాత్రలు, నిర్మాణక్రమం మొదలైనవాటిపై ఆధారపడి ఉంటుంది. ఒక భాషలోని భావాన్ని తీసుకుని వేరొక భాషలో వ్రాయడమే అనుసరణ.

ప్రారంభంలో అనుసరణ నవలలు తక్కువ సంఖ్యలో ఉన్నా క్రమంగా వాటి సంఖ్య పెరిగింది. వ్యాపార నవలల్లో ఎక్కువగా అనుసరణ నవలలు కనిపిస్తున్నాయి.

అనుసరణ నవలకి, అనువాద నవలకి భేదం ఉంది. అనువాద నవల అసలు నవలకి ప్రతిరూపంగా ఉంటే, అనుసరణ నవల క్రొత్త నవలగా దర్శనమిస్తుంది. అనువాద నవల మూల నవల ఉద్దేశాలను మాత్రమే చూపితే, అనుసరణ నవలలో రచయిత తన ఆలోచనలను అభివ్యక్తీకరిస్తాడు. అనువాద నవల చదివితే మూల నవల చదివినట్లే. అనుసరణ నవల అయితే నూతన ప్రక్రియగా దర్శనమీయవచ్చు, లేదా క్రొత్త నవలగా రూపొందవచ్చు.

అనువాద నవల మూల నవలా శిల్పాన్ని మాత్రమే చిత్రీకరించగలదు. అనుసరణ నవలా శిల్పంలో రచయిత ప్రత్యేకత కనిపిస్తుంది. అనువాద నవలలో సమాజం మూల నవల సమాజమే. అనుసరణ నవలలో రచయిత తన సమాజానికి అనుగుణంగా కొత్త పరిస్థితులను సృష్టించుకోగలడు. అనువాద నవలలో మార్పులు, చేర్పులు చేయడానికి వీలులేదు. అనుసరణ నవలలో ఎటువంటి మార్పులనైనా చేసుకోవచ్చు.

అనువాద నవలా రచనలో రచయితకి ఎటువంటి స్వాతంత్ర్యం లేదు. ఆ కారణంతో అనుసరణ నవలలకి ఆదరణ పెరిగింది. అక్షరం అక్షరం, పదం పదం అనువాదం చేయలేకపోవడం, వారి సమాజాన్ని పరిస్థితులను సరైన భావాలతో అభివ్యక్తీకరించడం కష్టం కావడం అనుసరణ నవలా రచనకి దారితీసింది.

పాశ్చాత్య ప్రభావం తెలుగు సాహిత్యంలో క్రొత్త క్రొత్త ప్రక్రియలు రావడానికి కారణమయినట్లే అనుసరణ నవలకి కూడా కారణమయ్యింది. తెలుగు సాహిత్యంలో 1960-90 వరకు వచ్చిన అనుసరణ నవలలని నా పరిశోధనాంశముగా ఎన్నుకున్నాను. తన

నవల అనుసరణ నవల అని రచయిత చెప్తున్నవాటిని, లేదా అనుసరణ కొట్టవచ్చినట్లు కనిపించిన వాటినీ నా పరిశోధనకి తీసుకున్నాను. ఇంగ్లీ నవలలని అనుసరించిన ప్రఖ్యాత రచయితల్లో శ్రీయండమూరి వీరేంద్రనాథ్ ఒకరు. ఇంగ్లీ రచనని అనుసరించినా ఆయన మౌలికతను నిలుపుకోవడం చెప్పుకోదగ్గ విశేషం. ఆయన అనుసరించిన నవలలు ఆధారంగా తీసుకుని 1. మౌలిక రచన నుండి ఏయే భాగాలను, ఏయే ఘట్టాలను అనుసరించారు అన్న విషయం, 2. అనుసరణ నవలలో స్వకపోల కల్పిత సన్నివేశాలను విశ్లేషించడం, 3. ఇంగ్లీ నవలను అనుసరించడం ద్వారా రచయిత సాధించిన ప్రయోజనాన్ని వివరించడం – లక్ష్యాలుగా నా పరిశోధన కొనసాగిస్తాను.

# ప్రకరణం - రెండు

## ఆంగ్ల ప్రాచీన నవలలకు ఆధునిక తెలుగు నవలా సాహిత్యంలో వచ్చిన అనుసరణ

ఆంగ్లభాషలో కొన్ని అతిప్రాచీనమైన సుప్రసిద్ధ నవలలు తెలుగులోకి అనువదించబడ్డాయి. ఆ ప్రాచీన నవలల గురించి తెలియనివారు అరుదైన సంఖ్యలో ఉంటారని చెప్పుకోవచ్చు. 'ద కౌంట్ ఆఫ్ మోంట్ క్రిస్టో', 'హంచ్ బాక్ ఆఫ్ నాటర్‌డామ్', 'బెన్హర్' మొదలైనవి అతిప్రాచీన నవలలు. ఈ నవలలను తెలుగులో అనుసరించాలని చూడటం సాహసము. అయినా అలాంటి సాహసం చేసి యండమూరి వీరేంద్రనాథ్‌గారు 'కౌంట్ ఆఫ్ మోంట్ క్రిస్టో' అని అలెగ్జాండర్ డ్యూమాస్ రచించిన నవలను అనుసరిస్తూ 'చెంగల్వపూదండ' నవలను రాసారు. ఈ నవల మొదట ఆంధ్రభూమి సచిత్రవారపత్రికలో సీరియల్‌గా వచ్చింది. ఈ రెండు నవలల ఇతివృత్త సారాంశాన్ని మొదట వ్రాసి, తరువాత అనుసరణగా చెంగల్వపూదండ నవలని ఎలా పోల్చినవచ్చు చర్చిస్తాను.

1. ద కౌంట్ ఆఫ్ మోంట్ క్రిస్టో
2. చెంగల్వపూదండ.

# అలెగ్జాండర్ డ్యూమస్ ద కౌంట్ ఆఫ్ మాంటెక్రిస్టో - కథాసారాంశం

1815, ఫిబ్రవరి 24న ఫారాన్ (Pharaon) అనే వర్తకపు ఓడ ఓరియంట్ నుంచి మార్సెయిల్స్‌కి చేరుకుంటుంది. ఓడ యజమాని పేరు మోన్సియర్ మొర్రెల్ (Monsieur Morrel). ఇతడు మార్సెయిల్స్ పౌరుడు. ఓడ అధికారి Leclere మెదడువాపు వ్యాధితో మరణించిన కారణంగా ఓడని ఎడ్మండ్ డాంటెస్ (Edmond Dantes) అనే నావికుడు నడిపిస్తాడు. ఓడని జాగ్రత్తగా నడిపినందుకు మొర్రెల్ ఎడ్మండ్‌ని అభినందిస్తాడు. ఓడకి అధికారిగా ఎడ్మండ్‌ని నియమిస్తాడు.

సందర్భ చిత్తుడు, కుటిలుడు అయిన డాంగ్లర్స్ (Danglars) వర్తకపు ఓడలో ఒక ఉద్యోగస్థుడు. ఇతడు ఎడ్మండ్ పై ఈర్ష్యతో ఉంటాడు. ఎడ్మండ్ ఉన్నతిని భరించలేడు. ఎడ్మండ్ ఓడని ఎల్బాలో (Elba) అనవసరంగా ఆపినట్టు మొర్రెల్‌కి ఫిర్యాదు చెప్తాడు. మొర్రెల్ ఎడ్మండ్‌ని పిలిచి ప్రశ్నిస్తాడు. మరణశయలో ఉన్న ఓడ అధికారి Leclere ఇతో ముఖ్యమైన సమాచార్ని

ఎల్బాలో ఉన్న నెపోలియన్ బొనాపార్టుకి అందచేయమని ఆజ్ఞాపించాడని ఎడ్మండ్ సమాధానమిస్తాడు. ఎడ్మండ్ సమాధానం మోర్రెల్‌కి సంతృప్తినిస్తుంది.

ఫ్రాన్స్ మాజీ రాజు నెపోలియన్ బొనాపార్టు అతడికి దేశబహిష్కరణ విధించిన కారణంగా ఎల్బాలో తలదాచుకున్నాడు. అతడి పట్ల సానుభూతి ఉన్నవారు ఫ్రాన్స్‌లో చాలా మంది ఉన్నారు. మోర్రెల్ కూడా బొనాపార్టుకి చెందినవాడు. బొనాపార్టుకి చెందినవారిని ఫ్రాన్స్‌లో ఆ సమయంలో బాగా హింసించేవారు. ఎవరైనా బొనాపార్టు సానుభూతిని మనస్సులో రహస్యంగా దాచుకునేవారు.

ఎడ్మండ్ కష్టమైన లాంఛనాలను పూర్తి చేసుకుని, మోర్రెల్ దగ్గరికి వచ్చి వెళ్ళడానికి అనుమతి ఇవ్వమని అడుగుతాడు. మోర్రెల్ ఎడ్మండ్‌ని వెంటనే అనుమతినిస్తాడు. తన తండ్రిని మొదట కలుసుకుని, తర్వాత మెర్సిడెస్‌ని కలవాల్సిన అవసరం ఉందని, ఇంకా పని వెంటనే వస్తానని అంటాడు. అలాగే అతనికి కొన్ని రోజుల సెలవును ఇవ్వమని మెర్సిడెస్‌ని పెళ్ళిచేసుకుని పారిస్‌కి వెళ్ళాలని అడుగుతాడు. డాంగ్లర్ వర్తకపు ఓడని

తను వచ్చేవరకు నడిపిస్తాడని అంటాడు. సెలవు ఇవ్వడానికి మొరెల్ ఒప్పుకుంటాడు.

ఓడని వదిలి తొందర, తొందరగా ఇంటికి వెళతాడు. 26 సంవత్సరాలున్న యువనావికుడు కాడెరొస్సె (Caderousse) ఎడ్మండ్ పొరుగువాడు. ఎడ్మండ్ ఉన్నతిపట్ల ఈర్ష్య చెందుతాడు. తాను ఓడఅధికారి అయిన విషయం తండ్రికి చెప్తాడు. తండ్రి సంతోషిస్తాడు. మెర్సిడెస్ ఎదురుచూస్తూ ఉంటుందని చెప్పి ఎడ్మండ్‌ని పంపిస్తాడు.

18 సంవత్సరాల వయసు కలిగిన మెర్సిడెస్ అందమైన కాథలియన్. ఆమె పూర్వీకులు స్పెయిన్‌లో ఉండేవారు. కొన్ని వందలసంవత్సరాల క్రితం మార్సెయిల్స్ ప్రాంతం బయట ఉండేవారు. వారు మార్సెయిల్స్ ప్రజలతో కలవరు. తమ ఆచారవ్యవహారాలను వదిలి పెట్టడానికి ఇష్టపడరు. మెర్సిడెస్ ఎడ్మండ్ ప్రియురాలు.

మెర్సిడెస్‌ని ఫెర్నాండ్ (Fernand) అనే వ్యక్తి కూడా ప్రేమిస్తుంటాడు. పెళ్ళిచేసుకోవాలనుకుంటాడు. ఫెర్నాండ్‌ని సోదరుడిలా ప్రేమిస్తున్నానని మెర్సిడెస్ అంటుంది. కులాంతర వివాహాలను కాథలియన్స్ ఒప్పుకోరని ఫెర్నాండ్

మెర్సిడెస్‌ని హెచ్చరిస్తాడు. 'ఎడ్మండ్‌ని ప్రేమించానని అతడినే వివాహం చేసుకుంటానని' మెర్సిడెస్ తీవ్రంగా ఉంటున్న సమయంలో ఎడ్మండ్ వస్తాడు. ఎడ్మండ్‌కి ఎలాంటి హాని కలిగించినా తను సూసైడ్ చేసుకుంటానని మెర్సిడెస్ బెదిరిస్తుంది. ఫెర్నాండ్ పిచ్చివాడిలా బయటికి వెళ్ళిపోతాడు.

ఎడ్మండ్ శత్రువులు కాడారౌస్, డాంగ్లర్స్ మెర్సిడెస్ ఇంటిముందు హోటల్లో కూర్చుని ఉంటారు. వారికి ఎడ్మండ్ ఇక్కడికి వస్తాడని తెలుసు. ఎడ్మండ్, ఫెర్నాండ్‌ల కలయికని ముందే ఊహిస్తారు. బయటికి వచ్చిన ఫెర్నాండ్‌ని పిలిచి జరిగినదానికి తమ జాలిని ప్రకటించి తమతో కలిసి తాగడానికి ఆహ్వానిస్తారు. బాధని ఎవరికైనా చెప్పుకోవాలని చూస్తున్న ఫెర్నాండ్ వారితో కలుస్తాడు. కాడారౌస్ ప్రాచీనకాలపు వివాహ పద్ధతిని గుర్తుచేసి ఫెర్నాండ్‌ని ఎగతాళి చేస్తాడు. 'తను దేనికైనా సిద్ధమేనని. కాని మెర్సిడెస్ ఎడ్మండ్‌కి హాని చేస్తే చచ్చిపోతానని బెదిరించిందని' నిస్సహాయంగా ఉంటాడు. కాడారౌస్ 'ఫెర్నాండ్‌కి కూడా ఏదైనా మంచిపని చేసి

పెట్టుమని దాంగ్లర్స్‌ని కోరుతాడు. కాదరౌస్ చూపిన సూచనని అర్థం చేసుకుంటాడు దాంగ్లర్స్. ఎడ్మండ్ మెర్సిడెస్‌ని వివాహం చేసుకున్న క్షణం ఓడకి అధికారి అవుతాడు. అధికారి కావాలనుకుంటున్న దాంగ్లర్స్ ఎడ్మండ్‌ని శత్రువుగా భావిస్తాడు.

ఎడ్మండ్, మెర్సిడెస్‌లు ఇంటి నుంచి బయటికి రాగానే కాదరౌస్ వాళ్ళని పిలిచి వివాహపు తేదీని గురించి ప్రశ్నిస్తాడు. 'ఈ రోజు అన్ని లాంఛనాలను పూర్తి చేస్తానని, రేపు, ఎల్లుండి పెళ్ళని, దానికి మీరందరూ ఆహ్వానితులేనని' ఎడ్మండ్ వారికి చెప్తాడు. 'వర్తకపు ఓడ తిరిగి బయలుదేరడానికి ఇంకా మూడు నెలలు ఉందని' దాంగ్లర్స్ గుర్తు చేస్తాడు. సంతోషంగా ఉన్న ఎడ్మండ్ 'పారిస్‌కి వెళ్ళి, అధికారి Leclereకి ఆఖరి వీడ్కోలు చెప్పి రావల్సి ఉందని, అందుకే తొందరని' చెప్తాడు. 'పారిస్' అన్న మాటవిని దాంగ్లర్స్ కుత్సితబుద్ధికి ఒక ఆలోచన వస్తుంది.

కాదరౌస్ పూర్తిగా మత్తులో ఉంటాడు. ఎడ్మండ్‌ని నాశనం చేసే గొప్ప ఉపాయం ఉందని

డాంగ్లర్స్ సూచిస్తాడు. ఏదేంటో చెప్పమని ఫెర్నాండ్ కోరుతాడు. 'ఎడ్మండ్ ఎల్బాలో ఆగుతాడని డాంగ్లర్స్‌కి తెలుసు. పారిస్‌లో ఉన్న బోనాపార్టిస్ట్ నుండి ఎడ్మండ్‌కి ఉత్తరం అందుతుందని, అతడు బోనాపార్టివాడని ఋజువైతే మనకి అడ్డుతొలగునని' డాంగ్లర్స్ అంటాడు. 'ఎడ్మండ్ బోనాపార్టివాడని తను చెప్పలేనని ఫెర్నాండ్ అంటాడు. తొందరపడవద్దని వారిస్తాడు డాంగ్లర్. ఏం చేయాలో, ఎలా చేయాలో చెప్తానని కూడా అంటాడు. డాంగ్లర్స్ తన ఎడమచేతితో ఒక ఉత్తరాన్ని సృష్టిస్తాడు. ఇది రాజవకీలు - మార్సెయిల్స్‌కి రాయబడింది. అందులో 'రాజుగారి వకీలుకు ఒక స్నేహితుడిగా తెలిపేది ఏమనగా ఎల్బా నుండి వచ్చిన Pharaon ఓడ వర్తకపు ఓడ ఈ రోజు ప్రొద్దున మార్సెయిల్స్‌కి చేరుకుంది. ఆ ఓడ ఉద్యోగస్థుడైన ఎడ్మండ్ డాంటెస్ ఎల్బా నుండి వస్తూ పారిస్‌లో ఉన్న బోనాపార్టివారికి ఒక ఉత్తరం తెచ్చాడు. ఆ ఉత్తరం అతడి దగ్గర కాని, అతడి తండ్రి దగ్గర కాని, ఓడ కాబిన్‌లో కాని దొరుకుతుందని' రాసి ఉంటుంది. 'ఉత్తరం మంచిగా రాసాడని' ఫెర్నాండ్ డాంగ్లర్స్‌ని మెచ్చుకుంటాడు.

ఆ ఉత్తరాన్ని పోస్ట్ చేయమని ఫెర్నాండేజ్కి ఇస్తాడు. వ్రాసిన మైకంలో ఉన్న కాడారాస్ను ఏలాంటి చేయకండని చెప్పి, ఉత్తరాన్ని బయటికి తీసి వేస్తాడు. కాడారాస్ను ఇంటికి తీసుకొని వెళుతున్న డాంగ్లర్స్కి బయటపడి ఉన్న ఉత్తరాన్ని ఫెర్నాండేజ్ తీసుకోవడం కనిపిస్తుంది. తాను ఓడకి అధికారి కావడం తథ్యం అని డాంగ్లర్స్ సంతోషిస్తాడు.

తన పెళ్ళికి ఎడ్మండ్ తన స్నేహితులందరిని ఆహ్వానిస్తాడు. ఓడలోని పనివారందరూ వస్తారు. డాంగ్లర్స్, ఫెర్నాండేజ్, కాడారాస్లు కూడా విందుకి హాజరవుతారు. పెళ్ళి గుంపు హోటలుకి వస్తుంది. ప్రధానపు విందుకి హాజరయినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలుపుతాడు. రెండు గంటలకి పెళ్ళి జరిగే హాలుకి వెళ్ళాలనుకుంటారు. ఇంతలో మెజిస్ట్రేట్ పోలీసులతో సహా వచ్చి ఎడ్మండ్కు అరెస్టు వారెంట్ ఉందని చెప్తాడు. కారణం తెలవ-దంటాడు. ఏ తప్పుచేయలేదని గంటలలోనే తిరిగి వస్తానని అందరికి వీడ్కోలు చెప్పి ఎడ్మండ్ వారితో వెళ్ళిపోతాడు. ఎడ్మండ్ తండ్రి, మెర్సిడేస్ ఒకరినొకరు ఓదార్చుకుంటారు. విషయం తెలుసుకొని వస్తానని మొరెల్

వెళతాడు. అతడు తిరిగి వచ్చి 'ఎడ్మండ్ ని బోనాపార్టిస్ట్ గా నిరూపించాలని' విచారంగా చెప్తాడు. ఆ మాటవిని మెర్సిడెస్ స్పృహ తప్పుతుంది. ఎడ్మండ్ జైలుపాలవడానికి కారణం డాంగ్లర్స్ పన్నిన కుట్ర అని కాడారూస్ గుర్తిస్తాడు. కుట్ర ఫలించినందుకు డాంగ్లర్స్ సంతోషిస్తాడు. ఫెర్నాండ్ మెర్సిడెస్ ని ఇంటికి తీసుకొనిపోతాడు.

మార్సెయిల్స్ లో డిప్యూటీ అటార్నీగా ఉన్న Monsieur de Villefort కి తాను గొప్పవాడినని గర్వం ఉంటుంది. పారిస్ లో ఉన్న ప్రధాన బోనాపార్టిస్ట్ కొడుకు విల్లెఫోర్ట్. బోనాపార్టిస్ట్ లపై రవ్వంత జాలిని చూపుతూ ఫ్రాన్స్ లో ఉన్న గొప్పవారి విశ్వాసాన్ని పొందాలనుకుంటాడు. ఎడ్మండ్ అరెస్టు అయిన సమయానికి తన ప్రదానపు విందులో ఉంటాడు. కుదిరిన సంబంధం గొప్పగా తనని మార్చివేస్తుందని ఊహిస్తుంటాడు.

రాజవకీలు అస్వస్థతతో ఉంటాడు. అధిక్షేపణ ఉత్తరం అందిన వెంటనే ఎడ్మండ్ అరెస్ట్ తొందరగా జరిగిపోవాలని సక్రమంగా ఆదేశిస్తాడు. విల్లెఫోర్ట్ వెంటనే విందు నుండి తిరిగి వస్తాడు.

తన రాజభక్తిని చాటుకోవడానికి ఇదొక మంచి అవకాశం అని విల్లెఫోర్ట్ భావిస్తాడు.

విల్లెఫోర్ట్ ఎడ్మండ్‌ని ప్రశ్నిస్తాడు. అడిగిన ప్రశ్నలన్నిటికీ ఎడ్మండ్ జవాబు చెప్తాడు. ఎడ్మండ్ నిజాయితీని గ్రహించిన విల్లెఫోర్ట్ రాజవకీలు వచ్చిన ఉత్తరాన్ని తీసి చూపిస్తాడు. ఉత్తరంలో ఉన్న వ్రాతని ఎడ్మండ్ గుర్తుపట్టడు. నిజమేమిటో చెప్పమని విల్లెఫోర్ట్ అడుగుతాడు. అతడిని నమ్మిన ఎడ్మండ్ తను ఎల్బాని సందర్శించడం, అక్కడ ఉత్తరం తీసుకుని పారిస్‌లో ఉన్న వ్యక్తికి ఇవ్వాలనుకోవడం మొదలైన విషయాలన్నీ చెప్తాడు. ఎల్బా నుండి తెచ్చిన ఉత్తరం ఇస్తే అతడిని వదిలివేస్తానని విల్లెఫోర్ట్ అంటాడు. ఉత్తరం పారిస్‌లో ఉన్న 'M. Noirtier' అనే వ్యక్తి పేరున ఉందని చెప్పి ఉత్తరాన్ని అందిస్తాడు. తన తండ్రిగారి పేరు ఉన్న ఆ ఉత్తరాన్ని చదువుతాడు విల్లెఫోర్ట్. గాభరాపడతాడు. ఆ ఉత్తరం తనెంతో ఆశపడే రాజవకీలు చేతిలో పడనందుకు సంతోషిస్తాడు. దాన్ని ఎవరూ చూడలేదని ఎడ్మండ్ నుండి తెలుసుకుని ఆ ఉత్తరాన్ని కాల్చేస్తాడు. ఎడ్మండ్ 'వెళ్ళిపోవాలా?'

అని ప్రశ్నిస్తాడు. సాయంకాలం వరకు ఆగమని చెప్పి, ఆ ఉత్తరాన్ని గురించి ఎక్కడా ప్రస్తావించకూడదని వాగ్దానం తీసుకుని విల్లిఫోర్ట్ వెళ్ళిపోతాడు. ఒక ఆఫీసర్ ఎడ్మండ్‌ని తనతో రమ్మంటాడు. విల్లిఫోర్ట్ మాటలను నమ్మిన ఎడ్మండ్ ఆ ఆఫీసరుతో వెళతాడు.

పోలీసులు ఎడ్మండ్‌ని చీకటిగదిలో బంధిస్తారు. సాయంకాలం వదిలివేస్తారని భావిస్తున్న ఎడ్మండ్ బాధపడడు. అతడిని రక్షకభటులు ఓడలోకి ఎక్కిస్తారు. తనని Chateau d'If అనే రాజకీయ ఖైదీల జైలుకి తీసుకువెళుతున్నారని తెలుసుకుంటాడు. తను ఏ నేరం చేయలేదని అంటాడు. నీటిలోకి దూకడానికి ప్రయత్నించిన ఎడ్మండ్‌ని కదిలితే కాల్చేస్తానని ఆఫీసర్ హెచ్చరిస్తాడు. ఓడ ఒడ్డుకి చేరుకుంటుంది. ఎడ్మండ్ ఇంకా అయోమయంలోనే ఉండగానే అతడిని Chateau d'If జైలులోకి అప్పగిస్తారు. వెలుతురు లేని గదిలోకి అతడిని నెట్టి, భోజనము అక్కడే ఉందని చెప్పి వార్డెన్ వెళ్ళిపోతాడు. చేసిన నేరం ఏమిటో తెలియక ఎడ్మండ్ దుఃఖిస్తాడు.

ఎడ్మండ్ ఖైదులో బంధించిన [illegible]

ఉంటాడు. కొన్నిరోజులు భోజనాన్ని ముట్టుకోడు. వార్డెన్‌ని కొట్టడానికి ప్రయత్నించినందుకు అతడిని అతి హీనస్థితిలో ఉన్న గదికి మారుస్తారు. ఎడ్మండ్ ఆహారం తీసుకోవడం మొదలుపెడతాడు. ఆ రీతిలో కొన్ని సంవత్సరాలు గడిచిపోతాయి. ఒంటరితనాన్ని భరించలేక ఎడ్మండ్ తనని తాను చంపుకోవాలని నిర్ణయించుకుంటాడు. రోజూ ఆహారాన్ని తినకుండా పారేస్తాడు. కొన్ని రోజులకి ఎడ్మండ్ బలహీనుడవుతాడు.

ఒకరోజు ఎడ్మండ్ గోడని పగలగొడు-తున్న ధ్వనిని వింటాడు. ఖైదీ ఎవరో పారిపోవాలని ప్రయత్నిస్తున్నాడని ముందు అనుకుంటాడు. కాని అవతలవైపు, ఖైదీ ఎడ్మండ్ సెల్‌కి రావడానికి ప్రయత్నిస్తున్నాడు. దాన్ని ఎడ్మండ్ తొందరలోనే గ్రహిస్తాడు. వెంటనే తన వైపున ఉన్న రాళ్ళని పగలగొట్టి అతడికి సహాయపడతాడు.

కొన్నిరోజులకు దారి ఏర్పడుతుంది. అవతల సెల్‌లో ఉన్న వ్యక్తికి అరవైఐదు సంవత్సరాలు ఉంటుంది. అతడి పేరు అబె ఫారియా (Abe Faria). అతడి జుట్టు పెద్దగా పొడుగా ఉంటుంది. కళ్ళు

ఏ విషయాన్నైనా గ్రహించగల స్థితిలో ఉంటాయి. ఫారియా దబ్బా. నడత శరీరధాతువుల్ని కంటే ఫారియా తెలివినే ప్రకటిస్తున్నాయని ఎడ్మండ్ అనుకుంటాడు.

ఎడ్మండ్ తనని తాను పరిచయం చేసుకుని, తన కథనంతా క్లుప్తంగా వివరిస్తాడు. అబె 1811 నుండి జైలులో ఉన్నట్లు తెలుసుకుంటాడు. ఇటలీ రాజకీయ ఏకీకరణ అనే కుట్ర పన్నినందుకు మరియు ప్రధాన స్పాదాకి (Cardinal Spada) సెక్రటరీగా ఉన్నందుకు జైలుకి వచ్చానని అబె చెప్తాడు. ఇద్దరు పారిపోయే ఆలోచన చేస్తారు. ఎడ్మండ్ ఉన్న గదిగోడలు అందుకు అనువుగా లేవని అబె తెలుసుకుంటాడు. అబె ఎడ్మండ్‌ని తన సెలకి ఆహ్వానిస్తాడు.

ఉలి, పటకార్లు, కొయ్య మొదలైన తన దగ్గరున్న ఆయుధాలను అబె ఎడ్మండ్‌కి చూపిస్తాడు. ఆ ఆయుధాలతో జైలుగోడలలో 50 అడుగుల రంధ్రం చేసాడని తెలిసి అతనిపట్ల ఎడ్మండ్‌కి గౌరవం కలుగుతుంది.

ఇద్దరూ రోజూ కలుసుకుంటూ ఉంటారు. వార్డెన్ వచ్చే సమయానికి ఎవరిగదికి వారు వెళ్ళిపోతారు. చెప్ప

ఎముకలతో తయారుచేసిన పెన్సిల్, కత్తెర, బెడ్‌షీట్లతో
చేసిన తాడుని అతను చూపిస్తాడు. చేప ఎముక,
బెడ్ షీట్లతో చేసిన దారం ఉరికి సూది, దారంగా
ఉపయోగపడ్డాయి. పెన్సిల్తో తన షర్ట్ ముక్కలమీద రాసిన
రాజకీయ గ్రంథాన్ని అతను ఎర్స్కిండేకి చూపిస్తాడు.
అతను చాలా తెలివిగలవాడని ఎర్స్కిండే గ్రహిస్తాడు.
నేరం చేయకపోయినా కాని జైలులో పెట్టిన కారణాన్ని,
రహస్యాన్ని విడగొట్టమని ఎర్స్కిండే అతని కోరుతాడు.

ఎర్స్కిండే కథని తీరిక వప్పులింగా
చెప్తాను అతను విని నా తరువాత ఒక కొత్త
కావడానికి ఎవరికి అవకాశం ఉందని అతను అడుగుతాడు.
డాంగేలర్స్‌కి మాత్రమే ఉందని ఎర్స్కిండేకి తెలుసు.
కొత్తనే Leslie పాకెట్ ఇస్తుంటే ఎవరైనా చూస్తారేమో
ఆలోచించమంటాడు, డాంగేలర్స్ చూడటం ఎర్స్కిండేకి
గుర్తుకు వస్తుంది. ఎట్లా నుండి ఉత్తరం తేవటం
కూడా డాంగేలర్స్‌కి తెలిసి ఉండటం ఎర్స్కిండేకి
జ్ఞాపకానికి వస్తుంది. ఆ తర్వాత గుర్తుపట్టకుండా ఉండటానికి
ఎడమచేతితో రాసి ఉండవచ్చని అతను అంటాడు.
ఇలాగే విధాలుగా ఆలోచించి రాజకీయాలకి ఉత్తరం

డాంగ్లర్స్ రాసాడని తెలుస్తుంది. ఎల్బా నుండి తెచ్చిన ఉత్తరం M. Noirtier పేరుమీద ఉందని అబె తెలుసుకుంటాడు. డిప్యూటీ వకీలు విల్లెఫోర్ట్ అని తెలిసి ఎడ్మండ్ ఎలా మోసపోయి ఉండవచ్చో అబె గ్రహిస్తాడు. M. Noirtier విల్లెఫోర్ట్ తండ్రని, అందుకే ఉత్తరం కాల్చేసి, ఎవ్వరికీ చెప్పవద్దని వాగ్దానం తీసుకున్నాడని అబె వివరిస్తాడు.

ఎడ్మండ్‌ని కొడుకుగా అబె స్వీకరిస్తాడు. అతడిని విజ్ఞానవంతుడిగా మార్చడానికి పూనుకుంటాడు. సంవత్సరాంతానికి ఎడ్మండ్ ఒక కొత్త మనిషిగా మారుతాడు. మూడు భాషల మీద పట్టుసాధిస్తాడు. సైన్స్, చరిత్ర, లెక్కలు మొదలైన విషయాలని నేర్చుకుంటాడు.

జైలునుండి పారిపోవడానికి వారు వేరొక మార్గాన్ని అన్వేషిస్తూ ఉంటారు. హఠాత్తుగా అబెకి అపస్మారక రోగము వస్తుంది. చాలా బాధతో ఆ నెప్పిని భరిస్తాడు. తనకి చివరిఘడియలు సమీపించాయని అబె గ్రహిస్తాడు. నిధి గురించి మాట్లాడుతున్న అబెని ఎడ్మండ్ మొదట పట్టించుకోడు కాని అబెలోని సిన్సియారిటీని గుర్తిస్తాడు ఎడ్మండ్. అబె మరణం

క్రిస్టో ద్వీపంలో దాచిపెట్టిన స్పాడా కుటుంబానికి చెందిన నిధి ఉన్న స్థలాన్ని స్కెచ్ వేసి చూపిస్తాడు. దానిని గుర్తుపెట్టుకుని స్కెచ్‌ని కాల్చేస్తాడు.

రెండురోజులు గడిచాక అబె చనిపోతాడు. అబె మరణించిన విషయం అందరికీ తెలుస్తుంది. అబె గదినుండి వినిపిస్తున్న శబ్దాల వలన శవాన్ని తీసుకునివెళ్ళే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఎడ్మండ్ గ్రహిస్తాడు. హఠాత్తుగా ఎడ్మండ్‌కి ఒక ఆలోచన వస్తుంది. పనివాళ్ళు వెళ్ళిపోయాక ఎడ్మండ్ అబె సెల్‌కి వెళ్తాడు. అబెని తనగదికి తెచ్చి, తలని గోడవైపుకి తిప్పి పడుకోబెట్టి బ్లాంకెట్ కప్పుతాడు. అబె ఉండవలసిన స్థానంలో ఎడ్మండ్ పడుకుని, తాడుతో లోపలినుండి కుట్టుకుంటాడు.

తెల్లవారి శవవాహకులు వచ్చి శవాన్ని మోసుకొనిపోతారు. శవానికి బరువుగల ఇనుపగుళ్ళను కట్టి సముద్రంలోకి విసిరేస్తారు. ఇనుపగుళ్ళ బరువుకి నీళ్ళలోపలికి వెళ్ళిపోతున్న ఎడ్మండ్ తన దగ్గర ఉన్న కత్తితో ఆ తాళ్ళను కోసి ఒడ్డుకి చేరుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఒక ద్వీపానికి చేరుకుంటాడు. ఇక్కడ

చేపలు పట్టే ఓడనొకదానిని చూస్తాడు. ఆ జాలర చేపల వాడినని చెప్పవచ్చుని అనుకుంటాడు. ఓడని చేరుకోవాలని ఎడ్మండ్ నీళ్ళలోకి దూకుతాడు. అలలదాటికి తట్టుకోలేని ఎడ్మండ్ మునిగిపోతూ ఉండగా ఓడ వాళ్ళు చూసి రక్షిస్తారు. సముద్ర ప్రయాణపు అనుభవంతో అది ఒక స్మగ్లింగ్ ఓడ అని ఎడ్మండ్ గ్రహిస్తాడు. తనని రక్షించిన జాకోపో అన్న వ్యక్తితో ఎడ్మండ్ స్నేహంగా ఉంటాడు. నావికుడిగా ఉన్న అనుభవాన్ని గురించి కెప్టెన్‌తో చెప్పుకుని, ఓడ చుక్కాని సహాయంతో తియాన్ అనే ద్వీపానికి వారిని చేరుస్తాడు ఎడ్మండ్. కెప్టెన్ మెప్పుని పొందుతాడు.

జాకోపో నుండి అది 1829వ సం॥ అని తెలుసుకుని, జైలులో పద్నాలుగు సంవత్సరాలు ఉన్నట్లు ఎడ్మండ్ తెలుసుకుంటాడు. అతడు మాంటెక్రిస్టో ద్వీపానికి చేరుకునే పద్ధతిని గురించి ఎడ్మండ్ ఆలోచిస్తుంటాడు.

స్మగ్లర్లు అందరూ కలిసేచోటు లెగార్న్. ఒకరోజు లెగార్న్‌లో ఆగుతుంది. టర్కీ నుంచి వచ్చే ఖరీదయిన వస్త్రాలను మార్పిడిచేసుకోవాలని స్మగ్లర్లు యోచిస్తుంటారు. ఎడ్మండ్ ఎక్కిన ఓడ కెప్టెన్ వస్త్ర

మార్పిడికై 'మాంటెక్రిస్టో ద్వీపాన్ని' సూచిస్తాడు. స్మగ్లర్లందరూ ఒప్పుకుంటారు. ఎడ్మండ్ ఉన్న ఓడ మాంటెక్రిస్టో ద్వీపానికి చేరుకుంటుంది. చీకటిలో వస్తుమార్పిడి చేసుకుంటారు. తెల్లవారి ఎడ్మండ్ గొర్రెలను వేటాడి వస్తానని ద్వీపంలోకి వెళతాడు. ఆబె చెప్పిన గుర్తులతో కొండగుహను చేరుకుంటాడు. నేలతలుపుని తెరిచి గుహలోకి ప్రవేశిస్తాడు. సింధూరపు ప్రూనుతో చేసిన ఒక పెద్ద పెట్టెని చూస్తాడు. దానిపై స్పాదా వంశమువారి ఆయుధకంచుకము చిత్రించి ఉంటుంది. ఆ పెట్టెలో బంగారము, బంగారు నాణాలు, తళతళలాడుతున్న రత్నమాణిక్యాలు ఉంటాయి. వాటి వెల కనీసం రెండుమిలియన్ ఫ్రాన్క్‌లు ఉంటాయని ఆబె చెప్పిన సంగతి గుర్తుకు వస్తుంది. పిడికిళ్ళతో రత్నాలను తీసుకుని పెట్టెని యథాస్థానంలో పెట్టి, ఎప్పటిలాగే నేలతలుపుని మూసి అడవిమేకలను తీసుకుని ఓడ దగ్గరికి వచ్చాడు. ఓడ తిరిగి లెగార్న్ చేరుకుంది. తనదగ్గరున్న రత్నాలలో నాలుగు చిన్నరత్నాలను ఇరవైవేలఫ్రాంక్లకి అమ్మాడు. సహచరులందరికి బహుమతులు ఇచ్చి, వీడ్కోలు చెప్పాడు. జాకోపోకి ఓ ఓడని ఇచ్చాడు. మార్సెయిల్స్‌లో ఉంటున్న మెర్సిడెస్,

డాంటెస్‌ను గురించిన సమాచారాన్ని తెలుసుకొని చెప్పమని కోరుతాడు. ఎడ్మండ్ Genoa నుండి వెళుతున్నవారిలో ఒక విలాసవంతమైన ఓడని ఇరవైవేల ఫ్రాంకులకి కొంటాడు. ఓడలో మూడు రహస్య అంతస్తులను తయారుచేయించి, మౌంట్ క్రిస్టోలో ఉన్న నిధిని ఓడలోకి చేర్చాడు. రెండు రోజుల తర్వాత ముసలి డాంటెస్ మరణించాడని, మెర్సిడెస్ కనిపించలేదని జాకోపో వచ్చి చెప్పాడు. ఎడ్మండ్ వెంటనే మార్సెయిల్స్‌కి ప్రయాణమయ్యాడు.

లార్డ్ విల్మోర్ (Lord Wilmore) అనే మారుపేరుతో ఎడ్మండ్ పాతఇంటికి వెళతాడు. తండ్రి జ్ఞాపకానికి వచ్చి దుఃఖిస్తాడు. దక్షిణ ఫ్రాన్స్‌లో ఉన్న కాడరౌస్ గురించి తెలుసుకుంటాడు. మెర్సిడెస్ వివరాలు మాత్రం ఎవరూ చెప్పలేకపోతారు.

దక్షిణ ఫ్రాన్స్‌లో ఉన్న కాడరౌస్ వ్యాపారం దెబ్బతిని దీనస్థితిలో ఉంటాడు. ఇటాలియన్ మతగురువు వేషంలో ఎడ్మండ్ అతని దగ్గరికి వెళతాడు. ఎడ్మండ్ మరణించాడని చెప్పి, ఒక ఉంగరం అతడి చేతికి ఇచ్చి ఇది ఎడ్మండ్ ఇచ్చాడని, దాన్ని ముసలి డాంటెస్, మెర్సిడెస్, కాడరౌస్, డాంగలర్స్, ఫెర్నాండ్‌లు

సమానంగా పంచుకోమని చెప్పాడని అంటాడు. తన తండ్రిది ఆకలిచావని తెలుసుకుంటాడు. డాంగ్లర్స్, ఫెర్నాండ్ల విశేషాలు అడిగితెలుసుకుంటాడు. ఎడ్మండ్ పట్ల డాంగ్లర్స్, ఫెర్నాండ్లు చేసిన కుట్ర గురించి కాడెరౌస్ చెప్పాడు. ఉంగరాన్ని ఒక్కడే సొంతం చేసుకోవాలన్న ఆశతో కాడెరౌస్ ఉంటాడు. డాంగ్లర్, ఫెర్నాండ్ల కుట్రలో భాగం పంచుకున్నందుకు పశ్చాత్తాపపడుతున్న కాడెరౌస్కి ఆ ఉంగరాన్ని ఇచ్చి ఎడ్మండ్ మార్సెయిల్స్కి వెళతాడు. ఎడ్మండ్ ఇకపై మారువేషంతో చలామణి అవుతాడు.

దివాళా స్థితిలో ఉన్న మోరెల్కి ఎడ్మండ్ సహాయపడతాడు. ఎడ్మండ్ని జైలుకి పంపే పథకాన్ని వేసిన డాంగ్లర్స్ బాలారాలక్రితమే మార్సెయిల్స్ని వదిలిపోయాడు. మొదట ఒక స్పానిష్ బ్యాంకులో క్యాషియర్గా చేరాడు. తరువాత ఫ్రెంచి ఆర్మీలో ఉండి ఎన్నో చట్టవ్యతిరేకమైన పనులు చేస్తాడు. స్టాక్ స్పెక్యులేషన్లో పెట్టుబడిపెట్టి తెలివిగా దాన్ని రెట్టింపుచేసుకుంటాడు. బ్యాంకు అధికారి కూతుర్ని పెళ్ళి చేసుకుని అతి తొందరలోనే బారన్ చనిపోయినవాడుగా మారుతాడు. తరువాత అంతఃపుర

కాపలాధికారి కూతుర్ని వివాహం చేసుకుంటాడు. మిలియనీర్గా మారి నగర ప్రముఖుడిగా ఎదుగుతాడు. ఇతడి స్థితి మారినా స్వభావం మాత్రం మారలేదు.

చదువుకోని చేపలజాలరి ఫెర్నాండ్ నెపోలియన్ ఆర్మీలో బలవంతంగా చేర్చబడతాడు. నెపోలియన్ ఓడిపోయి తిరిగి ఫ్రాన్స్‌లో రాజాధిపత్యము వస్తుంది. ఫెర్నాండ్ జనరల్ ప్రాపకాన్ని సంపాదించి ఆర్మీలో ఉన్నతస్థాయికి చేరుకుంటాడు. స్పెయిన్‌తో యుద్ధం జరిగేటప్పుడు గెలిచి పొన్నచెట్టు ఆకులను తలపై ధరిస్తాడు. తరువాత యానినా పాషా ఆర్మీలో కమాండర్‌గా చేరుతాడు. పాషా చనిపోయాక 'కామ్టె డి మోర్సర్ఫ్' (Comte de Morcerf) అనే బిరుదుతోను, అపారమైన ధనంతోను, భార్య మెర్సిడేస్‌తోను పారిస్‌కి తిరిగివస్తాడు. ఫ్రెంచ్ కౌన్సిల్లో మెంబర్‌గా, ఒక పత్రిక హోటల్‌కి యజమానిగా ఉంటాడు. ఫెర్నాండ్‌కి అల్బర్ట్ (Albert) అనే కొడుకు ఉంటాడు. ఎడ్మండ్ జరిపిన పరిశోధనలో ఇతడికి ఇంకా కొన్ని నిజాలు తెలుస్తాయి.

ఫెర్నాండ్ విశ్వాసఘాతుకము చేసి యానినా

మోసపు పాషాని చంపేసి, టర్కి సుల్తాను నుంచి ధనాన్ని పొందుతాడు. పాషా కూతురు హైదీని బానిసల వ్యాపారికి అమ్మేస్తాడు. హైదీని బానిసల వేలంలో ఎడ్మాండ్ కొనుక్కుంటాడు. తండ్రిని చంపించిన ఫెర్నాండ్ పై ఇది దండోరా చేసుకుంటుంది హైదీ.

మార్సెయిల్స్ లో డిప్యూటీ వకీలుగా ఉన్న విల్లెఫోర్ట్ మొత్తం ఫ్రాన్స్ కే రాజవకీలు స్థాయికి చేరుకుంటాడు. అతని వలన మనిషిలో ఉండే సహజగుణాలు ఏవీ అతనిలో ఉండవు. అతనికి స్నేహితులు ఎవరూ ఉండరు. కాని, శత్రువులు మాత్రం ఉన్నారు. చనిపోయిన మొదటి భార్యవలన కలిగిన కూతురు వాలెంటైన్ (Valentine), రెండో భార్యవలన కలిగిన కొడుకు ఎడ్వర్డ్ (Edward) ఉంటారు.

ఎడ్మాండ్ విల్లెఫోర్ట్ చీకటి జీవితాన్ని గురించి తెలుసుకుంటాడు. యౌవ్వనం లో విల్లెఫోర్ట్ ఒక స్త్రీతో సంబంధం కలిగిఉంటాడు. సాంప్రదాయ విరుద్ధంగా ఒక పిల్లవాడు జన్మిస్తాడు. అపకీర్తికి భయపడిన విల్లెఫోర్ట్ ఆ పిల్లవాడిని ఒక పెట్టెలో పెట్టి Auteil లో ఉన్న ఇంటిలోని తోటలో పాతి

పడతాడు. దాన్ని Bertuccio అనే Corsican చూస్తాడు. విల్లెఫోర్ట్ నిధిని దాచిపెడుతున్నాడనుకొని ఆ పెట్టెను తీసుకుంటాడు Bertuccio. ఆ పెట్టెలో ఇంకా ఊపిరితో ఉన్న బాలుడిని చూసి ఇంటికి తీసుకొని వెళ్ళి పెంచుకుంటాడు. బాలుడు చెడు సావాసాలు చేసి దొంగగా మారుతాడు. Bertuccio ఇప్పుడు ఎడ్మండ్ దగ్గర పనివాడుగా ఉన్నాడు. శత్రువుల గురించి పూర్తి వివరాలను తెలుసుకున్న ఎడ్మండ్ వారి పతనానికి పథకాలను ఆలోచిస్తాడు.

ఎడ్మండ్ 'మాంటె క్రిస్టో' ద్వీపాన్ని కొని తనపేరును కౌంట్ ఆఫ్ మాంటె క్రిస్టోగా మార్చుకుంటాడు. కౌంట్ ఆడంబరంగా స్థిరపడతాడు. అతడి ఇంట్లోని అందమైన ఫర్నిచర్ని అమర్చుకున్నాడు. అతడు అందరిలోనూ పారిస్‌లో ప్రముఖుడిగా పేరు తెచ్చుకున్నాడు. పారిస్‌లోని ధనవంతుల నుండి అతడికి ఆహ్వానాలు అందాయి.

ఒకరోజు డాంగ్లర్స్ నుంచి కౌంట్‌ని కలుసుకోవడానికి అపాయింట్‌మెంట్ కోరుతూ ఒక నోట్ వస్తుంది. కౌంట్ చాలా ధనవంతుడని డాంగ్లర్స్

గ్రహిస్తాడు.

ఫెర్నాండ్ కొడుకు ఆల్బర్ట్ కౌంట్ పట్ల భక్తితో, ఆరాధనతో ఉంటాడు. ఆల్బర్ట్ తోబా ఫ్రాన్జ్ కౌంట్ దగ్గర ఘాటెంగా నెట్టుకుంటూ ఉంటాడు. ఒకరోజు ఆల్బర్ట్ కౌంట్‌ని తన తల్లికి పరిచయం చేస్తాడు. మెర్సిడెస్ ఎడ్మండ్‌ని గుర్తించి బాధ పడుతుంది. ఫెర్నాండ్ ఇచ్చే విందుకి పారిస్‌లోని ప్రముఖులందరు హాజరవుతారు. కౌంట్ ఆ విందుకి హాజరవుతాడు. మెర్సిడెస్ ఆతడితో మాట్లాడుతుంది. కౌంట్ తన నిజరూపాన్ని బయటపెట్టడానికి ఇష్టపడడు.

డాంగ్లర్స్ ఒక గొప్ప స్పెక్యులేటర్. యూరోపియన్ షేర్లలో చాలా పెట్టుబడి పెట్టాడు. స్పెయిన్ రాజు డాన్ కార్లోస్ (Don Carlos) జైలులో ఉన్నాడు. ఒకరోజు ఫ్రెంచి హోమ్‌మినిస్టర్ ఆఫీసువర సమాచారంగా స్పెయిన్ రాజు జైలు నుండి తప్పించుకొని స్పెయిన్‌కి తిరిగి వస్తాడని ప్రకటిస్తుంది. మంత్రి ప్రైవేట్ సెక్రటరీ ఈ విషయాన్ని డాంగ్లర్స్‌కి చెప్పాడు. డాంగ్లర్స్ తన దగ్గర ఉన్న స్పానిష్ షేర్స్‌ని వెంటనే అమ్మివేస్తాడు. మరుసటి రోజు సాయంకాలం

'స్పెయిన్ రాజు తప్పించుకున్న సమాచారం' తప్పని ప్రకటన వస్తుంది. షేర్స్ విలువ తిరిగి రెట్టింపవుతుంది. డాంగ్లర్స్ మూడు మిలియన్ ఫ్రాన్స్‌లు నష్టపోతాడు. టెలిగ్రాఫ్ ఆపరేటరుకి ఇరవై ఐదు వేల ఫ్రాన్స్‌లు లంచం ఇచ్చి తప్పుడు సమాచారం వచ్చేటట్టు కౌంట్ చేసాడు. కౌంట్ తన తెలివితేటలతో ఫ్రెంచ్ స్టాక్ మార్కెట్‌ని తిప్పుతాడు. డాంగ్లర్స్ ప్రతిసారి నష్టాన్ని చవిచూస్తుంటాడు. దివాలా తీసినట్టు ప్రకటించుకొని, ఆస్పత్రికి సంబంధించిన పది మిలియన్ ఫ్రాన్స్‌లను తీసుకుని పారిపోతూ రోమ్‌కి చేరుకుంటాడు.

రోమ్‌లో డాంగ్లర్స్‌ని వద్దింటే బంధిస్తారు. బందిపోట్లు తనని బంధించారని డాంగ్లర్స్ అనుకుంటాడు. భోజనం డబ్బు ఇచ్చి కొనుక్కోవాలని గార్డ్ చెప్తాడు. ఆకలి భరించలేక డాంగ్లర్స్ చెక్‌లు రాసి ఇచ్చి భోజనం కొనుక్కుంటాడు. ఈ విధంగా కొన్ని రోజులకి డబ్బు అయిపోతుంది. డాంగ్లర్స్ ఆకలిబాధని చవిచూస్తాడు. కౌంట్ వచ్చి 'తన తండ్రి ఆకలిబాధకి కారణమైన డాంగ్లర్స్‌కి ఆ బాధని చవిచూపించానని' చెప్పి తన నిజరూపాన్ని బయటపెడతాడు. డాంగ్లర్స్

భయంతో ఎడ్మండ్‌ని చూస్తాడు. వెయిస్‌ఫ్రాన్సెలని ఇచ్చి హాంకెలక్ష్ని బయటకి పంపించి వేయమని గార్డ్స్‌కి ఆజ్ఞాపిస్తాడు ఎడ్మండ్.

ఒకరోజు పారిస్ ప్రజలు పేపరులో యానినా నుంచి వార్త. విశ్వసనీయంగా తెలిసింది ఏమనగా ఫెర్నాండ్ మాండెగో అనే పేరుగల ఆతడు విశ్వాసఘాతుకము చేసి యానినా పాషా ఆయిన అలి టెబెలెనేను చంపేసాడు. ఆ ద్రోహిని ఇప్పుడు కౌంట్ డి మోర్సర్ఫ్ అని పిలుస్తారు. ఇతడు ఉన్నతసభలో సభ్యుడిగా కూడా ఉన్నాడు అనే ప్రకటనని చదువుతారు. ఫెర్నాండ్ కొడుకు ఆల్బర్ట్ ఎడిటర్ దగ్గరికి వెళ్ళి ఆ వార్తని ఆటార్నీ విల్లెఫోర్ట్ ప్రకటించమని ఇచ్చాడని తెలుసుకుని విల్లెఫోర్ట్ దగ్గరికి వెళతాడు. విల్లెఫోర్ట్ ఆ వార్తని కౌంట్ వేయించమని కోరినట్లు చెప్తాడు. ఆల్బర్ట్ కౌంట్ గురించి పారిస్ అంతా వెతుకుతాడు. కౌంట్ నాటకశాలలో ఉన్నాడని తెలుసుకుని అక్కడికి వెళ్ళి కౌంట్‌ని అవమానపరిచి ద్వంద్వయుద్ధానికి పిలుస్తాడు.

సాయంకాలం కోర్టులో వాదోపవాదాలు

జరుగుతాయి. హైదీ సాక్ష్యంతో ఫెర్నాండ్ దోషిగా నిరూపించడం జరుగుతుంది. మెర్సిడెస్ కౌంట్‌ని కలిసి 'ఒకప్పటి మొదటిచూపులోనే ఎడ్మండ్‌గా గ్రహించానని' చెప్తుంది. ఒప్పుకొని క్షమించమని వేడుకుంటుంది.

ఎడ్మండ్ విల్లు రాస్తాడు. మూడువంతు ఆస్తి హైదీకి, మిగిలింది జాకోపో పనివాడు Bertuccio లకు రాస్తాడు. తెల్లవారి ఆల్బర్ట్ అందరి ముందు ఎడ్మండ్‌ని క్షమాపణ కోరుతాడు. తన జీవితంలోని రహస్యాలను మెర్సిడెస్ కొడుకుకి చెప్పి ఉంటుందని ఊహిస్తాడు. ఎడ్మండ్ కౌంట్ అని తెలుసుకుంటాడు ఫెర్నాండ్. జరిగిన అవమానాన్ని భరించలేక, భార్య కొడుకులు తనని వదిలివెళ్ళిపోవడం సహించలేక ఫెర్నాండ్ ఆత్మహత్య చేసుకుంటాడు.

కోర్టు హాలు సందడిగా ఉంటుంది. Andrea cavalcanti అనే నేరగాడిని గురించిన సమాచారమూ అతని నేరము విల్లెఫోర్ట్ చదివి జడ్జికి వినిపిస్తాడు. Andrea తప్పించుకునే అవకాశం ఏ మాత్రమూ లేదు. Andrea తన గురించి చెప్తాడు. 'నా వయస్సు ఇరవై రెండు సంవత్సరాలు. నేను 1817సం॥,

27న సెప్టెంబర్ రాత్రి పారిస్ బయట ఉన్న Auteil లో జన్మించాను అంటాడు. Andrea నోటినుంచి Auteil పేరు విని విల్లెఫోర్ట్ ఉలిక్కిపడతాడు. తన తండ్రి పేరు ఎమ్.డి. విల్లెఫోర్ట్ అని Andrea వెల్లడిస్తాడు. జడ్జి నిరూపించమని అడుగుతాడు. Andrea విల్లెఫోర్ట్ కి యౌవ్వనంలో ఒక స్త్రీతో ఉన్న సంబంధం మొదలుకొని అంతా చెప్తాడు. సాక్ష్యం చూపించాలా అని Andrea అడగ్గానే విల్లెఫోర్ట్ వద్దని అదంతా నిజమేనని చెప్పి ఇంటికి పరిగెత్తుకుని వెళ్తాడు. వెనకే కౌంట్ కూడా వెళ్తాడు. విల్లెఫోర్ట్ కి తానెవరయ్యిందీ చెప్తాడు. విల్లెఫోర్ట్ పిచ్చివాడవుతాడు. పోలీసులు అతడిని పిచ్చివాళ్ళ ఆశ్రమంలో చేరుస్తారు.

ప్రతిహింస ముగుస్తుంది. మరుసటిరోజు కౌంట్, హైదీ మార్సెయిల్స్ వదిలి క్రిస్టో ద్వీపం వైపుకి ఓడలో సాగిపోతారు.

## హరీంద్రనాథ్ 'చెంగల్వ పూదండ' - కథా సారాంశం

జైలులో ఉన్న అతనికి జైలు కూడు తినాలంటే ఏడుపు వచ్చింది. తల్లి, తండ్రి లేకపోయినా చిన్నతనం నుంచి దేనికీ లోటులేని అతనికి కడుపులో తిప్పింది. అలవాటు చేసుకోవాలి అని చెప్తున్న జవాను ఆప్యాయతకి కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. ఆ ఎత్తైన జైలు గోడల మధ్యనే పన్నెండు సంవత్సరాలు స్వతంత్రంగా ఉన్న పదం మరిచిపోయి ఎలా బ్రతకాలి అని ఆలోచిస్తుంటాడు. ఇప్పటికీ తల్లి, పార్వతి ఎలా ఉంటారో అని ఊహిస్తున్న అతనిని ఉన్నం తినమని జవాను హెచ్చరించాడు. పార్వతికి అతనికి మధ్యన జరిగిన సంభాషణను గుర్తుచేసుకుంటూ తినడానికి ప్రయత్నించాడు.

వెన్నెల రాత్రులలో పార్వతి, అతడు కొండ, సెలయేరు, అడవి అన్నీ తిరిగేవారు. అడవిలో అప్పుడప్పుడూ దానికి పాలవెన్నెల పూలని కొప్పుపై తెచ్చి ఇచ్చేవాడు. ఆ పూలని చూసి 'పని మానేసి పూలని ఏరుతున్నావని అమ్మకు చెప్తానని' బెదిరించేది. తల్లెప్పుడు పార్వతి పక్షమే అయినా అతనిని ఎంతగా ప్రేమిస్తుందో అతనికి

తెలుసు. 'ఓరోయ్ కృష్ణా! నిన్ను కన్నదేవరోగాని చాలా దురదృష్టవంతురాలు' అనేది. ఆమె గురించిన కథని పదే పదే చెప్పించుకుని వినడం అతడికి చాలా ఇష్టం. పాపల్లో పోట్లాట జరిగిన సంగతులు, జరిగిన పల్లకి మళ్ళీ అతడు రాలేదు. అతడిలా ఇప్పుడు రాజుగారి ఉంటది అల్లా అనేది. ఆ మాటలతో పార్వతి అతడిని కవ్వించేది. ఆమె తిరిగి వెళ్ళిపో లేదు పారిపోయేది. ఆ రోజులు మళ్ళీ రావు. అధికారులు చాల ఆలంటే శిక్ష తప్పక తప్పించవచ్చు! ఇలా ఆలోచిస్తున్న అతడిని జవాను వచ్చి జైలు గదిలోకి తీసుకుని వెళ్ళి అదో అతను ఉండో గదని చెప్పి వెళ్ళిపోతాడు. అమాయకంగా కనిపిస్తున్న అతడు హత్య చేసాడంటే నమ్మలేని స్థితిలో ఆశ్చర్యంగా ఉంటున్న సంత్రికి ఆమె నిర్ణయించిన చెప్పే ఓపిక అతడికి లేదు. కోర్టులో 'హత్య చెయ్యలేదని' అరిచి, అరిచి బలమూ, ఓపికా తగ్గిపోయాయతడికి.

జైలు గదిలో ఉంటూనాక ఇంకా ముగ్గురున్నారు. 'వాళ్ళు నరరూపరాక్షసులని, ఒళ్ళో తెలి పిచ్చిగా అరుస్తారని' వాళ్ళగురించి చెప్పాడు సెంట్రీ.

ఇంత జరిగాక వాళ్ళని చూసి భయపడాల్సిన పనిలేదని అనుకుంటాడు. క్రొత్తవాడు ఎవరైనా జైలుకి వస్తే వాళ్ళు తమ కసినంతా వాడి మీద తీర్చుకుంటూంటారు. పాతబడిన తర్వాత వాళ్ళంతా ఒకటిగా కలిసిపోతారు. ఆ ముగ్గురిలో ఒకడు మూడు హత్యలు చేసాడు. ఇంకొకడు పచ్చిరౌడీ. మరొకడు భార్య మీద అనుమానంతో గొడ్డలితో నరికి చంపాడు. వాళ్ళ మధ్యకి వచ్చి చేరుతాడు అతడు. పార్వతి చుట్టూ ఉన్నాయి అతడి ఆలోచనలన్నీ. కొట్టులు వ్యవహారాలు జరిగేటప్పుడు కాని, శిక్ష పడినప్పుడు కాని పార్వతి, తల్లి కనిపించే వారు. శిక్ష పడినందుకు కాక వారు కనిపించనందుకు ఎక్కువ బాధని అనుభవించాడతడు.

పడుకుని ఆలోచిస్తున్న అతడికి జైలు గదిలోకి మిగిలిన ఖైదీలు ముగ్గురు రావడంతో మెలకువ వచ్చింది. తమ మధ్య కొత్తమనిషి వచ్చి చేరాడని గమనిస్తారు. అతడితో జైలుగదిని హోరెత్తిస్తారు. బలహీనుడి మీద బలవంతుడు జులుం జరపడం, దౌర్జన్యం చెలాయించడం గూడు కట్టుకున్న దుర్మార్గం అంతా వాళ్ళలో చూసి భయపడ్డాడు. అతడితో వాళ్ళు

సేవలు చేయించుకోవాలని చూసారు. వారి శౌర్యానికి ఎదురుతిరిగాడు. ఇతడిని చూసి గెలిచొస్తారు. పౌరుషం వచ్చిన ఇతడు సరుగుడు చెట్లని నరికిన బలాన్ని చేతివేళ్ళకి తెచ్చుకుని ఊచలను వంచుతాడు. ఇతడి బలం చూసి ముస్లిం సైనికులు ఆశ్చర్యపోతారు. ఇంత బలం ఉన్నా అమాయకంగా కనిపించడానికి కారణమేమిటని అడుగుతారు. తన మనస్తత్వమే ఇదని చెప్పాలా? బలహీనత అని చెప్పాలా? ఏం చెప్పాలి? ఎవరి బ్రతుకు వారు బ్రతికే మాయమాటల పల్లెటూరిలో ఈర్ష్య, పగ, క్రౌర్యం, కాఠిన్యం, జాలం లాంటి పదాల్ని ఎలా అన్వయించుకోగలడు. తనకున్న బలహీనతల్ని కప్పిపెట్టుకోవటం - బలవంతుల్ని నవ్వుతూ మోసగాడి వెనక గొయ్యి తీసి తోసెయ్యటం - ఇవన్నీ ఎలా తెలుస్తాయి? కాని తెలుసుకోవాలి - పగ చల్లారాలంటే ఇవన్నీ నేర్చుకోవాలి. ఏ అమాయకత్వం వల్ల ఇతడు కష్టాలపాలవుతున్నాడో ఆ అమాయకత్వాన్ని వదిలెయ్యాలని ఆలోచిస్తుంటాడు.

ఇతడి చుట్టూ చేరిన వారికి ఇతడు భగవంతుడనే భావన కలుగుతుంది. ఇతడిని మోసం

చెప్పిన లక్ష్మీనారాయణ గురించి ఆలోచిస్తూ నిద్రపోయాడు.

జైలు జీవితం అతడికి చాలా దుర్భరంగా, బాధగా ఉండేది. రాళ్ళను కంకరగా చేసే పనిలోకి వెళ్ళి మధ్యాహ్నానికి తిరిగి వచ్చి ఆ సంగటి కూడునే అమృతంలాగా తినేవాళ్ళు. అన్నిటికన్నా అతడికి 'నిద్ర' సమస్య అయ్యింది. గరుకు రాళ్ళ మీద చేతులనే దిండుగా చేసుకుని నిద్రపోవడానికి చాలా కష్టపడేవాడు. దానికి తోడు నల్లులబాధ కూడా ఉంటుంటే నిద్రపట్టేది కాదు. అడవిలో ప్రొద్దున్నుంచీ సాయంకాలం వరకూ పనిచేసే అలవాటున్న అతడికి రాళ్ళుకొట్టే పని కష్టంగా అనిపించేదికాదు. కానీ, మిగతావాళ్ళు బాధ పడేవారు.

బయటి ప్రపంచం నుండి ఈ ప్రపంచంలోకి వచ్చాక అతడికి ఎక్కువ లోకజ్ఞానం కలిగింది. రకరకాల మనస్తత్వాలుగలవారు పరిచయం అయ్యారు. ప్రతివారికీ వెనుక విషాదాంత చరిత్ర ఉండేది. జీవితంలో ఎదురు దెబ్బలు తిన్నవాళ్ళే అక్కడున్నవాళ్ళంతా. సహజంగా ఎవరూ నేరస్థులు కారు. ఆకలి, మానసిక బలహీనతలు వారిని అలా తయారు చేశాయి. ఎంతో అమాయకంగా ప్రవర్తించే వారిని చూసి

ఆశ్చర్యపోయేవాడు. విద్యార్థులు బయటికి వెళ్ళిన వాళ్ళు సెల తీసుకోకుండానే వెనక్కి వచ్చేవారు. తప్పువారిది, బంధించడానికి నిర్మించిన నిబంధనలది ఆతడికి ఇష్టమయ్యేది కాదు.

ప్రద్యుమ్నే లోపలం, రాళ్ళకొట్టుడం, రెండుపూటలా తినడం ఇలా సాగేది జీవితం. ఎప్పుడైనా ఆతడికి పార్వతి గుర్తుకువచ్చేది. కన్నతల్లికన్నా ఎక్కువ ప్రేమగా పెంచిన ఆవిడ జ్ఞాపకం వచ్చేది. రెండు సంవత్సరాలు గడిచిపోయాయి. ఆతడితోపాటు ఉన్న ముగ్గురిలో ఒకడిని వదిలేసారు. రెండోవాడు డైనమైట్లు ఉన్న కొండ దగ్గరికి వెళ్ళి రాళ్ళ తగిలి చనిపోయాడు. ఇది చాలా మార్పు తీసుకువచ్చిందతనిలో. జీవితానికి ఇష్టత్వం లేదనే మేధావివాదంతో పడి కర్తవ్యను వదులుసాగాడు. ఆ జీవితం అలాగే ఉండి ఉంటే ఆతడు లక్ష్మీనారాయణను క్షమించేవాడేమో. కాని ఆతడిలోని పేద్దలమరోపి అన్యాయం చేసిన వాళ్ళమీద పగ తీర్చుకోవాలనే కోరికను రగిలించి, జీవితం మీద ఆశని కలిగించిన వ్యక్తి ఆతడి జీవితంలోకి ప్రవేశించాడు.

ఆతడి పేరు ఠాకూర్ బలదేవ్‌సింగ్. వయస్సు

ఇరవై డెబ్బై మధ్య ఉంటుంది. ఆతడికి తొంభై ఒకటి పిలిచిపోయాడు. పారిపోవాలని ఆలోచిస్తున్న ఆతడికి బలం తోడని గెలిచేసేవాడు. ఇతను తన బలాన్ని మాత్రం రుచి చూపిస్తాడు. ఎదురుగా కనిపించేదంతా నిజమని నమ్మొద్దనే మొదటి పాఠం ఠాకూర్ దగ్గర నేర్చుకుంటాడు. నల్లమల్ల అడవుల్లో మనిషి ప్రయాణం చేయడానికి గజగజలాడే పరిస్థితుల్లో, అలజడిని సృష్టించింది ఆ ఒంటరివెళ్ళి ముసలివాడంటూ నమ్మలేకపోతాడు.

తెల్లవారిలేచి ఠాకూర్ ఆసనాలు వేసేవాడు. కసరత్తు చేసేవాడు. ఊపిరులను 'బాల్'లా పట్టుకుని శ్రమించేవాడు. ఎనిమిదిగంటలు నిద్రలో గడిపే ఆతడికి కాలానికి ఉన్న విలువేమిటో, దాన్ని ఎలా ఉపయోగించుకోవాలో తెలియచెప్పాడు ఠాకూర్. ఆతడు కూడా తెల్లవారకముందే లేచి ఆసనాలు వేయడం మొదలు పెట్టాడు. దానితో ఆతడికి చురుకుదనం కలిగింది. ఒక రోజు రాత్రి 'మెదడు యంత్రంలాంటిదని చెప్పి', దానికెప్పుడూ పదునుపెడుతూ ఉండాలని చెప్పేరండి ఎన్నో చదువుతున్న ఠాకూర్‌ని ఆశ్చర్యంగా చూసాడు. ఆనతి పారిపోయి వచ్చేయమని అడుగుతాడు ఠాకూర్. 'పారిపోవడం

నలభైంకాదు, బయటికి పారిపోయి క్షణం క్షణంగా భయపడుతూ బ్రతకాలా, ఈ సంఘం నన్ను హంతకుడిగా ముద్రవేసి శిక్ష విధించాయి, దానికి తను లోబడి ఉంటానని అంటూ ఉంటాడు. చిన్నతనం నుండి ఉద్యమాల్లో పెరిగి, స్వేచ్ఛ పక్షిలా భావించే ఇతడి సంగతేమిటని అంటాడు. ఉద్యమాల్లోనే పుట్టి పెరిగానని ఎందుకు భావిస్తున్నావని డాక్టర్ ప్రశ్నిస్తాడు. ఆక్స్‌ఫర్డ్ నుంచి 'ఎమ్మే' పాసయ్యావని చెప్పుతున్న డాక్టర్‌ని విస్తుపోయి చూస్తాడు. ఇంత చదివి దొంగగా బ్రతకడం ఎందుకంటాడు. "దొంగ-బందిపోటు! ఇవి ఈ వ్యవస్థ నాకు పెట్టిన పేర్లు. నాకు నేను పెట్టుకొన్నవి కావు. డబ్బున్నవాడికి, లేనివాడికి మధ్య వ్యత్యాసం తొలగించడానికి ప్రయత్నించే ఏ పద్ధతుల్ని ఈ ప్రభుత్వం ఒప్పుకోదు. పెట్టుబడిదారీ వ్యవస్థని ఇంకా ప్రభుత్వం ఒప్పుకుంటుంది. ధనవంతుల్ని కొల్లగొట్టడం ఒక మార్గాన్ని నేను ఎన్నుకున్నాను' అంటాడు. ఇతడి మాటలు విని బలహీనవర్గాల్లో, కొండజాతి ప్రజల్లో ఇతడు ఎంత ప్రాముఖ్యం సంపాదించాడో గ్రహిస్తున్నాడు. ఆస్పత్రిపాలు గురించి కూడా మాట్లాడుతాడు. తరువాత వారిద్దరి ఆర్థికశాస్త్రం గురించిన సంభాషణ మొదలవుతుంది.

ఈ వ్యవస్థని, న్యాయాన్ని గౌరవిస్తూ ఇక్కడే ఉండమని తను మాత్రం వెళ్ళిపోతానని అంటాడు ఠాకూర్. అభిప్రాయభేదాలున్నా కాని ఠాకూర్‌ని ఒక ఉన్నతమైన వ్యక్తిగా గుర్తిస్తాడు. చెప్పినట్టుగానే ఠాకూర్ పారిపోవడానికి ప్రయత్నించాడు. కానీ, పట్టుబడి పోయాడు. లాంతర్తో సహా, తుపాకి మదమెలతోను అతడిని కట్టి జైలుగదిలోకి విసిరేసారు జవాన్లు.

ఈ సంఘటన జరిగాక వారిపై కాపలా ఎక్కువయింది. పారిపోవడానికి ఇంకా రెండు సంవత్సరాలు ఆగవలసి ఉంటుందని ఠాకూర్ అంటాడు. ఒక తప్పటడుగు ఆలోచనారహితంగా వేస్తే ఫలితం ఎంత ఘోరంగా ఉంటుందని అతడు అంటాడు. తన కథని అడగవద్దని కూడా అంటాడు. దురదృష్టవశాత్తు ఏదన్నా జరగనప్పుడు ఆ వైఫల్యాన్ని ఈ ప్రపంచంపైన కసిగా తీర్చుకోకూడదని ఠాకూర్ బోధిస్తాడు. కసి పోకపోతే నిర్లిప్తత ఉండదేమో, వేదాంతం నిరాశావాదంలోంచి రాదని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అంకితమవ్వమని అంటాడు ఠాకూర్. తనకు ఎలాంటి లక్ష్యం లేదని, లక్ష్మీనారాయణని చంపడమే తన ఆశయమని చెప్పుతున్న అతడితో ఠాకూర్

ఈవిత్తు ఆశయాన్ని వ్యక్తులకు అన్వయించుకోవద్దని అంటాడు. రామార్ ఏదన్నా నేర్పిస్తే నేర్చుకోవటానికి సిద్ధంగా ఉన్నానని చెపుతాడు. రెండు సంవత్సరాలలో తనకు తెలిసినదంతా నేర్పిస్తానని నేర్చుకోమని సలహా ఇస్తాడు.

వ్యక్తిత్వం ఉన్న మనిషిగా మారడానికి ఎంత కష్టమైనా సరే పడటానికి సిద్ధపడతాడు. ఆ రోజు నుంచి ఇంగ్లీషు రాయడం, మాట్లాడటం నేర్పిస్తాడు. వారి చదువుకు గదిలో ఉన్న నాలుగు గవ్వలు, ఇసుక, బొగ్గుముక్కలు, చిన్నగడ్డలు ఉపయోగించుకున్నారు. ఇతర పరికరాలు వారికి అందుబాటులో లేవు. రామార్‌కి కోపం ఎక్కువ. ఏదైనా తప్పుచేస్తే కొట్టేవాడు. ఒక రోజు వాళ్ళు రాళ్ళుకొడుతున్నప్పుడు ఒక చిన్నమొక్కని తెచ్చి చూపిస్తూ అది చాలా ప్రమాదకరమైనదని, దాని ఆకులరసం రెండు చుక్కలతో ప్రాణం తీయవచ్చని చెపుతాడు. ఆ మొక్కని చూసిన కృష్ణకు (అతనికి) లక్ష్మీనారాయణ గుర్తుకువచ్చాడు.

ఒక వెదురుబొంగుని, సన్నటి కర్రని, రబ్బరు మొక్కని సంపాదించి దానితో రామార్ కృష్ణకు

సరిచూసి కొట్టడం నేర్పిస్తాడు. రాత్రిపూట ఓరచూపుని కత్తిలా మార్చి కొట్టడం నేర్పించేవాడు. ఈ గురుశిష్యుల చదువునంతా సంత్రాలు వినోదంగా చూసేవారు. తను బ్రతికుండగానే ఇంకో బలదేవసింగ్ తయారుకావాలని ఠాకూర్ కోరిక.

కృషి, పట్టుదల ఉంటే దేన్నయినా సాధించవచ్చునే నిజం కృష్ణపట్ల నిజమవుతుంది. ఒకసారి ఇంటర్వ్యూకి జైలుకి వచ్చిన ఇంగ్లీషుదొరలతో అతనే యాసలోనే మాట్లాడి అతడిని ఆశ్చర్యపరుస్తాడు. ఆతడు ఏం చదువుకున్నావని కృష్ణని అడిగాడు. జీవితాన్నని సమాధానం ఇచ్చాడు. కృష్ణని అభినందిస్తాడు ఠాకూర్. వారిద్దరిమధ్య ఆర్థికశాస్త్రం, తత్త్వం, వేదాంతం అన్నిటిని గురించిన సుదీర్ఘమైన సంభాషణలు, వాదోపవాదాలు జరిగేవి. విజ్ఞానవంతుడైన ఠాకూర్‌తో కూడా ప్రత్యర్థిగా కనిపించేది. ఒక్కొసారి మాటలు చెప్పకుండా తన అభిప్రాయాల్ని కృష్ణ మీద రుద్దేవాడు. బయటి ప్రపంచంలో కొన్ని క్రూరమృగాలున్నాయనే, వాటిని చంపాలంటే కొంత రక్తం ధారపోయాలనేవాడు. ఠాకూర్ సాహచర్యంలో కృష్ణ ఒక క్షాత్రవనిత్రగా రూపుదిద్దుకోసాగాడు.

కృష్ణ ఠాకూర్కి తన కథ చెప్పడం మొదలుపెడతాడు. అతడు పల్లెలో పుట్టి పెరగడం, పల్లెలో అందరితో కలిసిపోవడం, పార్వతితో ప్రేమ అన్నీచెప్పి, తన చేజేతులారా మలుపుతిప్పిన దురదృష్టకరమైన రోజును వివరించసాగాడు.

పార్వతి సిగ్గుపడుతూ తల్లికాబోతున్న విషయం చెప్పింది. ఆమె తండ్రితో మాట్లాడి పెళ్లి చేసుకుంటానని చెప్పి, తన మెడలోని లాకెట్‌ని ఆమెకి బహుమానంగా ఇచ్చాడు. తన ఇంటికి లక్ష్మీనారాయణ వచ్చి వెళ్ళిన విషయం చెప్పింది. అంత క్రితం లక్ష్మీనారాయణ నోటినుంచి పార్వతి పేరు విని అతడిని చితకబాదిన సంగతి గుర్తుకు వచ్చింది కృష్ణకు.

కృష్ణ బాబాయి కృష్ణతో పార్వతి ఇంట్లో నాటకం రిహార్సల్ చూపిస్తాడు. ప్రేమించుకోవటం – పిల్ల తండ్రి కాదనటం – చంపేసి అయినా సరే కూతుర్ని చేసుకుంటాననడం ఇదీ రిహార్సల్ సారాంశం. కృష్ణ మాటలు బయట ఉన్నవారికి నిజంగా పార్వతి తండ్రితో మాట్లాడుతున్నట్టుగా అనిపిస్తుంది. ఇలా నాటకమాడుతాడు బాబాయి. ఇదంతా కృష్ణకి ఎప్పు

తెలవదు. పార్వతీ మరి కన్నువేసిన లక్ష్మీనారాయణ వేసిన ప్లాన్ ఇదంతా.

ఇంటికి వచ్చిపడుకున్న కృష్ణని లేపి పార్వతికి పాము కరిచిందని, తొందరగా వెళ్ళమని బాబాయ్ చెప్పాడు. బాబాయ్ మాటలు నమ్మిన కృష్ణ పార్వతి ఇంటికి వెళ్ళాడు. అక్కడ పార్వతి కనిపించలేదు. కాని, పార్వతి తండ్రి శవం కనిపించడంతో నిశ్చేష్టుడవుతాడు. తలుపులను ఎవరో మూసేస్తారు. బాబాయి బైటనుంచి గొళ్ళెం పెట్టేసున్న గునపంతో తలుపులు తెరవమంటాడు. విచక్షణా జ్ఞానం కోల్పోయిన కృష్ణ గునపం ఎత్తి పట్టుకుంటాడు. లక్ష్మీనారాయణ తీసుకుని వచ్చిన ఇన్స్పెక్టర్. రక్తం అంటుకుని ఉన్న చేతులతో గునపం పట్టుకుని ఉన్న కృష్ణని చూసాడు. సాక్ష్యాలన్నీ వ్యతిరేకంగా ఉండటంతో, ఆవేశంలో హత్య చేసాడని కోర్టు నమ్మి పన్నెండు సంవత్సరాల కఠినశిక్ష విధించింది. ఆ తీర్పు విని శిక్ష పూర్తిచేసుకుని వచ్చి ఆత్మహత్య చేసుకునేలా చేస్తానని లక్ష్మీనారాయణతో ప్రతిజ్ఞ చేసాడు కృష్ణ. ఇదంతా విని ఠాగూర్ ఆత్మహత్య చేసుకునేలా చెయ్యడం

చాలా కష్టమని ఉంటాడు.

కృష్ణ సమస్య వ్యక్తిగతమని, అసలు సామాజికమని ఠాకూర్ ఉంటాడు. ఉద్యమం గాని కృష్ణకు వివరించి చెప్తాడు. కృష్ణ కథవిన్న తర్వాత ఠాకూర్ తను వెళ్ళి పోవాలను మర్నాడు. ఈసారి మనుష్యుల్తో కలిసిమెలిసి తిరగడం గురించి, నిష్కపటంగా ఉంటూ ఏమిటో తెలపడం గురించి శ్రద్ధ తీసుకున్నాడు. పై కట్టుకోవడం మొదలుకొని ఎలా ఉండాలో వరకు నేర్పించాడు.

ఠాకూర్ జైలునుంచి తప్పించుకుంటాడు. వెళ్ళిపోతున్న ఠాకూర్‌ని చూసి కృష్ణ బాధపడతాడు. కృష్ణకు ఎన్నో నేర్పానని, అనుభవం మాత్రం నేర్పలేక పోయానని బాధపడి తనకి గురుదక్షిణగా సామాజిక జీవించటం నేర్చుకోమని కోరుతాడు. తెరిచిన ఊచలుండగా బయటికి వెళ్ళి, కృష్ణ దగ్గర వీడ్కోలు తీసుకుని చీకట్లో కలిసిపోతాడు. తన జీవితంలోంచి బయటికి వెళ్ళిపోయిన మహోన్నత వ్యక్తిత్వం గల ఠాకూర్ గురించి ఆలోచిస్తూ ఉంటాడు కృష్ణ. ఠాకూర్ వెళ్ళిన పదినిమిషాలకి తుపాకి పేలిన

శబ్దం విని భయంతో పారిపోతాడు. కృష్ణ మనసులో అవమానం అవమానంగా మిగిలిపోతుంది.

కృష్ణ నడవడికను మెచ్చి శిక్షని తగ్గించి అతడిని విడుదల చేస్తారు. జైలు గోడలను వదిలి విశాలమైన మైదానంలోకి అడుగుపెట్టిన అతడికి కొత్త అనుభూతి కలుగుతుంది. స్వేచ్ఛకి అర్థం తెలుసుకుంటాడు. అతడు మళ్ళీ ఊరికి వెళతాడు. మారిపోయిన ఊరుని చూస్తూ ఊరు చివర ఉన్న ఇంటి దగ్గరికి వచ్చాడు. అతడికి కూలిపోయి శిథిలావస్థలో ఉన్న పాక కనిపిస్తుంది. తల్లి గుర్తుకువచ్చి ఏడుస్తాడు. రకరకాలుగా ఊహిస్తూ పార్వతి ఇంటికి వెళ్ళిన కృష్ణకు అక్కడ మూడంతస్తుల భవనం కనిపించడంతో ఆశ్చర్యపోతాడు. ఆ ఇంటి ప్లేటు మీద కె. లక్ష్మీనారాయణ, కమీషన్ ఏజెంట్ అని ఉంటుంది. ఒకరోజు గడుస్తుంది. తెలిసికో ఉండి పార్వతి ఆచూకి తెలుసుకోడానికి కృష్ణ చేసిన ప్రయత్నాలన్నీ నిష్ఫలమవుతాయి. తనతో పాటు పనిచేసిన ఇస్మాయిలుని పార్వతి గురించి అడుగుతాడు. పార్వతి పట్నంలో ఉందని బాబాయి చెప్పాడని అంతకు

మంచి వివరాలు తెలవదని అంటాడు. ఏదో మోసం జరిగిందని భావిస్తాడు కృష్ణ. 'తల్లి తక్కువవాడితో లేచిపోయిందని' చెప్పిన ఇస్మాయిల్‌ని కాదంటాడు. నిజం ఏమిటో తెలవదని, అమ్మ ఉంటేవని చూస్తుందని నమ్ముతానని అంటాడు. ఇస్మాయిల్ అతని బాధని అర్థం చేసుకుంటాడు.

కృష్ణ పట్నం వచ్చేస్తాడు. చేతిలో డబ్బు అయిపోయేదంతా కృష్ణకు ఠాకూర్ చెప్పిన నిధి సంగతి జ్ఞాపకం వస్తుంది. వెంటనే నిధి ఉన్న అడవికి వెళ్తాడు. అక్కడ అతనికి ఆదివాసులతో ఉన్న ఆదివాసులు ఆశపడతారు. ఠాకూర్ అతని చెప్పిన విద్యతో తాను ఠాకూర్ శిష్యుణ్ణని వారిని నమ్మిస్తాడు. ఠాకూర్ గురించి వాళ్ళని అడుగుతాడు. అతనికి తెలియదని చెప్పి వాళ్ళు వెళ్ళిపోతారు. కాళికాదేవి గుడి వెనుక ఉన్న నగల పెట్టెను వెతికి పట్టుకుంటాడు. ఆ పెట్టెపై 'రాజా నరేంద్రవర్మ' అని ఉంటుంది. దాన్ని చూసిన కృష్ణకు పరస్పరవిరుద్ధ భావాలు కలుగుతాయి. చివరికి వాటిని సొంతదారుకు చేర్చాలనుకొని అక్కడి నుండి రెండువందల మైళ్ళు ప్రయాణం చేసి వాటిని రాజా

నరేంద్రవర్మకి అప్పగించాడు. తన కొడుకు, కోడలు
అడవి నుంచి వెళ్తూ ఉండగా బందిపోట్లు దాడి
చేసారనీ, అందులో ఇద్దరు చనిపోయారనీ, మనవడి
జాడ తెలియలేదని వారి జ్ఞాపకార్థమే ఆ నగలని
నరేంద్ర వర్మ చెప్పాడు. అవి తెచ్చి ఇచ్చినందుకు
సంతోషపడి ఉంగరం బహుమానంగా ఇస్తాడు.
అప్పుడు నరేంద్రవర్మ మెడలోని లాకెట్ చూసి
తన దగ్గర కూడా అలాంటి లాకెట్ ఉందని
కృష్ణ అంటాడు. కృష్ణ మాటలని నమ్మడు నరేంద్రవర్మ.

కృష్ణని చెరసాల లాకప్‌లో
ఉంచుతాడు. రాత్రి గదికి వచ్చిన వేశ్య మెడలో
లాకెట్‌ని చూసి ఎక్కడిది చెప్పమని అడుగుతాడు.
అది కాంతమ్మ దగ్గర నుంచి సంపాదించిందని
తెలుసుకుని కాంతమ్మ కంపెనీకి వెళ్తాడు.
ఆమెని అడిగితే రోజాని ఊటీదిక్కి పంపిస్తుంది.
మళ్ళీ లోపలుండా ఆ రోజాని చితకబాదుతాడు. ఎక్కడో
ఉన్న హేమ అనే అమ్మాయి పాల్విని గురించి చెప్పి
వెతకడానికి అతనితోపాటు హాస్పిటల్‌కి వెళ్తుంది.
కలిసి ఉన్నతిజల్లి పాల్వితో ఆయకున్న సంబంధం

సరించి చెప్పింది. ఒకరోజు వచ్చిన కొత్తల పార్వతి
పరిస్థితిని కూడా వివరించింది. హాస్పటలులోంచి
బయటకు తోసేసిన రోగులు ఒకరిద్దరు తన హోటల్లో
స్థిరనివాసం ఏర్పరచుకున్నారు. ఒకరిద్దరు వాళ్లలోనే
పార్వతి ఉంటుందని తెలుసుకుని కృష్ణ వస్తున్నాడు.
జన్మజన్మల సన్నిహితత్వంవలన యేలాగోలా అనుభూతి
పొందిన ఆమె దగ్గరికి చేరుస్తుంది. చివరికి
అచేతనంగా పడి ఉన్న ఆమెని చూస్తాడు. ఆ
చివరిదశలో కూడా తనని తలచుకోవడం చూసి
ఏడుస్తాడు. ఈ విషవలయంలో చిక్కుకుపోవడానికి
కారణం లక్ష్మీనారాయణ అని అతికష్టం మీద చెప్పి
కన్నుమూస్తుంది. కృష్ణ పగతీర్చుకోవాలని నిశ్చయించుకుంటాడు.
రాజా వీరేంద్రవర్మ ఒకరి దగ్గరికి వస్తాడు. కృష్ణని
తన మనమడిగా గుర్తిస్తాడు. తాతయ్యతో కృష్ణ
ఒకటిచ్చిన డబ్బుకి లాభం చూపిస్తానని పందెం కాస్తాడు.
కృష్ణ తన ఊరిలో ఉండేమైన
ఇల్లుని కట్టిస్తాడు. సమోసా శంకర్‌దాదా సహాయపడతాడు.
వరుసరింటి లక్ష్మీనారాయణ వచ్చి పరిచయం చేసుకుంటాడు.
ఇంట్లో జరిగే పెళ్లికి తోళ్ళని - పెద్దమనుషులని

ఆహ్వానించడానికి లక్ష్మీనారాయణని వెంటతీసుకునిపోతాడు. పార్టీలో లక్ష్మీనారాయణ భార్యని గమనిస్తాడు. పార్టీలో ఆటలో పందెంకాసి గెలుస్తాడు కృష్ణ. డబ్బు ఇవ్వవలసి వస్తుందని బాధపడుతున్న లక్ష్మీనారాయణతో 'డబ్బు వద్దని' అంటాడు.

కాంతం దగ్గరికి వెళ్ళి, హేమని తనవెంట తెచ్చేస్తాడు. పార్వతిని కలవడానికి సహాయపడిందన్న కృతజ్ఞతతో 'ఆమె జీవితమంతా సుఖపడేలా చేస్తానని' అంటాడు.

లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్ళి, అతడి భార్యతో పరిచయం పెంచుకుంటాడు. మాటల్లో పెట్టి ఆమె అందాన్ని పొగుడుతాడు. అంతలో లక్ష్మీనారాయణ వస్తాడు. తన బిజినెస్‌లో పార్ట్‌నర్‌గా ఉండేలా ఆ దంపతులను ఒప్పిస్తాడు. అక్కడి నుంచి క్లబ్బుకి వెళ్ళి, అక్కడి పనులను గమనిస్తాడు. పదేళ్ళు తరిలి ప్రాణం వదిలిన వృద్ధుల్ని చూడటానికి ఇంటికి వస్తాడు. ఇంట్లో డ్రాయింగ్‌రూమ్‌లో కూర్చుని ఉన్న బాబాయిని చూసి స్థాణువవుతాడు. అతడిలో ఘర్షణ మొదలవు-తుంది. కొద్దిసేపు ధ్యానం తరువాత మామూలు

మనిషియని వచ్చి బాబాయిని పలకరిస్తాడు. బాబాయి కృష్ణని గుర్తుపట్టాడు. అతడితో వ్యాపారం చేయడానికి వచ్చావని బాబాయి అంటాడు.

ఒకరోజు లక్ష్మీనారాయణ కొడుకు రవి వచ్చి పరిచయం చేసుకుంటాడు. కావలసినన్ని కాళ్ళవాల్ వ్యాపారం బాగా సాగుతుంది. మనుష్యుల మానసిక బలహీనతలతో ఆడుకునే వ్యాపారం ఎక్కువ లాభాలను సంపాదించింది. డబ్బుదాహం అతడిలో మానవత్వాన్ని చంపే ప్రయత్నం చేసింది. విపరీతమైన ఘర్షణపడేవాడు. 'ఒకసారి నాలో ఘర్షణ మొదలయ్యాక నేను పోయిన అప్పు ఇంకొకటి మిగల్దు' అనే రాంబాబు చెప్పిన మాటల్లోని నిజం అర్థం చేసుకోసాగాడు.

కృష్ణకు లక్ష్మీనారాయణ ఇంట్లో చనువు బాగా పెరిగింది. లక్ష్మీనారాయణ భారతి చనువు పెరిగి ఇద్దరి మధ్యానున్న అరమరిక కూడా తొలగిపోతుంది. కృష్ణ లేనప్పుడు రవి వస్తే ప్రేమ కబుర్లు చెప్పేది. రవి ప్రేమ భ్రమలో దాదాపు పిచ్చివాడయ్యాడు.

లక్ష్మీనారాయణకి అతడి వాటాకి లాభం ఇచ్చాడు. అతడు సంతోషపడతాడు. ఎన్నో రకాల

వ్యాపారాలు నిర్వహించి, ఎక్కువ లాభాలు సంపాదించటం ఊళ్ళోని బిజినెస్ వర్గాల్లో సంచలనం కలిగించింది. ఎంతోమంది కలవాలని చూసినా, ఎవర్నీ దగ్గరికి రానివ్వలేదు. ఎంత డబ్బు వచ్చినాకాని అతనికి మానసిక ఆనందం లేదు. భరించలేని ఒంటరితనం ఆవరించింది.

హైమకి ప్రేమంటే ఏమిటో తెలిసి, కొత్త జీవితం ప్రారంభించటానికి తను పనికిరానా? అని బాధపడుతుంది. ఆమెని తన చెల్లిగా పరిచయం చేస్తానని ఇప్పుడు లక్ష్మీనారాయణకి ఎలాంటి అభ్యంతరం ఉండదని కృష్ణ అంటాడు. ప్రేమలో మోసానికి చోటుండకూడదని అనుకుని రవికి తన గత-చరిత్రనంతా చెప్పేశానని, రవి తనని పెళ్ళి చేసుకోవటానికి సంసిద్ధుడని చెప్తుంది. ఆమె వ్యక్తిత్వాన్ని చూసి చలించిపోతాడు.

ఇంకో పదిలక్షల కన్సైన్‌మెంట్ వస్తుంది. హైమ గురించి లక్ష్మీనారాయణ దంపతులు అడిగితే ఆమె ఒక పోకర్ అని, మంచిగా బ్రతకాలని అనుకుంటున్నాడని చెప్తే తీసుకువచ్చానని' అంటాడు.

కృష్ణ వ్యాపారాలన్నీ చూస్తాడు. వచ్చిన నాలుగు లక్షలని శంకర్ దాదా పేర డిపాజిట్ చేసి, మిగిలిన డబ్బుతో ఫార్వర్డ్ కాంట్రాక్టులలోకి ప్రవేశించాడు. ఇందులో లాభం వస్తే అతనికి ఇవ్వమని, నష్టం వస్తే ఆ డబ్బుతో పూరించవచ్చునని చెప్పమని అంటాడు. శంకర్ దాదా బాధపడతాడు.

రవి వచ్చి హేమను పెళ్ళిచేసుకునే విషయం కృష్ణకి చెప్తాడు. భవిష్యత్తులో ఎప్పుడైనా ఏ కారణంగానైనా హేమని బాధపెడితే క్షమించనని రవిని హెచ్చరిస్తాడు.

అప్పు సెటిల్ చేస్తాడు. ఉషను దేశాన్నంతా చూపిస్తూ తిరుగుతుంది. కాంట్రాక్ట్లు సెటిల్ చేసుకోవడానికి దాదా ఊరు వెళతాడు. [illegible] లక్ష్మీనారాయణ దంపతులని భోజనానికి పిలుస్తాడు. ఠాకూర్ చెప్పిన విధంగా వంట లక్ష్మీనారాయణగారికి వడ్డిస్తాడు. దానితో ఆయనకి పక్షవాతం వస్తుంది. రవి, హేమలు పెళ్ళిచేసుకుని వస్తారు. కొడుకుని చూసి లక్ష్మీనారాయణ ఏడుస్తాడు. తన లాకెట్ ని కృష్ణ హేమకి ఇస్తాడు. వాళ్ళు వెళ్ళిపోతారు.

లక్ష్మీనారాయణకి ఒక్కమాత్ర ఇచ్చి అది నిద్రమాత్రని ఎవ్వరికీ వేసుకోవద్దని చెప్తాడు. లక్ష్మీనారాయణ చూసేటట్టు చేసి అతడి భార్యతో 'వెళ్ళిపోతున్నాడని తనతో చెప్పమని' అంటాడు. ఆ మాటలు విన్న లక్ష్మీనారాయణ ఆత్మహత్యని చేసుకుంటాడు. లక్ష్మీనారాయణ తన చివరి క్షణాలలో కృష్ణని గుర్తుపడతాడు.

రివాల్వర్ తీసుకుని కృష్ణ బాబాయి ఇంటికి వెళతాడు. కృష్ణని చూసి బాబాయి వణికిపోతాడు. తల్లి గురించి నిజం చెప్పమంటాడు. చెప్తే కృష్ణ చంపుతాడని, చంపకుండా ప్రమాణం చేయించుకుని పెరట్లో పాతిపెట్టిన శవాన్ని చూపిస్తాడు. బాబాయి కామదాహానికి బలికాకుండా ఆత్మహత్య చేసుకున్న తల్లి అస్థిపంజరాన్ని తాకి దుఃఖిస్తాడు. వెనక నుంచి చంపడానికి వచ్చిన బాబాయిని కొట్టి రెండుచేతులు విరిచి గోతిలోకి తోసేస్తాడు. బాబాయి ఇచ్చిన పెట్టెలో ఉన్న మంగళసూత్రాలను, ప్రోనోట్లను చూస్తాడు. 'నీ ధ్యేయం వ్యక్తిగతం.... నాది సాంఘికం - నా పరిధి ఇంకా విశాలం కావాలి' అని ఠాగూర్ చెప్పిన పాఠం అతడికి ఇప్పుడర్థమయ్యింది. తనకి జరిగిన అన్యాయాలను దానికి అన్వయించుకుని కన్నతల్లికి అన్యాయం చేసిన ఒక్కడు పుడమితల్లికి అన్యాయం చేసే వేలమందిగా మారితే ఏం చెయ్యాలో అర్థం అయ్యింది అతడికి.

## ఇతివృత్తంలోని పోలికలు, వైరుధ్యాలు.

యండమూరి వీరేంద్రనాథ్ గారి 'చెంగల్వపూదండ' మరో అనుసరణ నవల. అలెగ్జాండర్ డ్యూమాస్ రాసిన 'ది కౌంట్ ఆఫ్ మాంటె క్రిస్టో' నవలకి అనుసరణగా వచ్చిన నవల చెంగల్వపూదండ. సన్నివేశాలు, సంభాషణలు, పాత్రలు మార్చి స్వతంత్ర రచనగా యండమూరిగారు రాసిన నవల ఇది. మొదట ఈ నవల ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రికలో సీరియల్‌గా వచ్చింది. బాహ్యమైన ఇతివృత్త నిర్మాణంలోనూ, ఆంతరిక చైతన్యంలోనూ అనుసరణ కనిపిస్తుంది. బాహ్యమైన ఇతివృత్త నిర్మాణాన్ని అనుసరణగా కన్పించకుండా ఉండటానికి రచయిత తీసుకున్న జాగ్రత్త ప్రతిదశలోనూ కొట్టవచ్చినట్టుగా కనిపిస్తాయి. రెండునవలల్లోనూ నాయకుడు జైలుకు వెళ్ళడం, శత్రువులపై పగతీర్చుకోవడం సమానాంశం. ఆంగ్ల నవలలోని పాత్రలను, వాటి స్వభావాలను మన సమాజానికి అనుగుణంగా తీర్చిదిద్దారు.

ఆంగ్ల, తెలుగు నవలల్లో కథ ఒక్కటే. కథానాయకుడు నాయికను ప్రేమించడం, శత్రువులు కుట్రపన్ని జైలుకి పంపించడం, అతడు తిరిగి వచ్చి వారిపై

పగతీర్చుకోవడం అనే అంశం రెండు నవలల్లోను ఒక్కటే. కాని తెలుగులో కథ నడిచిన తీరు మాత్రం వేరు. రచయిత తెలుగులో చేసిన మార్పులు రచనను స్వతంత్ర రచనగా చేసినవి. రచయిత చేసిన మార్పులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. కథా ప్రారంభము. ఆంగ్లనవలలో కథ కథానాయకుడు నౌకమీద పనిచేయడం నుండి మొదలవుతుంది. తెలుగు నవలలో దాన్ని మార్చి కథానాయకుడు జైలు జీవితం అనుభవించడంతో కథని ప్రారంభించారు రచయిత.

2. మూలంలో కథానాయకుడు పడవ గురించి, కథానాయిక గురించి జరిగిన కుట్ర వలన జైలుపాలవుతాడు. తెలుగు నవలలో కేవలం కథానాయిక గురించి మాత్రమే కుట్ర జరుగుతుంది. పడవ ప్రస్తావన లేదు.

3. జైలు నుండి బయటపడటం అనేది మూలంలో కథానాయకుడు తప్పించుకోవడంగా చిత్రితమయింది. తెలుగు నవలలో కథానాయకుడిని ఉదాత్తునిగా చూపించాలనే సంకల్పంతో శిక్షను అనుభవించి,

సంఘానికి లోబడి ఉండేవాడిగా చిత్రించారు. ఇది రచయిత నాటకీయంగా చేసిన కల్పన.

4. ఆంగ్ల నవలలో కథానాయకుడు నిధిని చిక్కించుకుని ధనవంతుడవుతాడు.
తెలుగు నవలలో నిధిని తీసుకున్న కథానాయకుడిలో సంఘర్షణ చెలరేగినట్టు చూపి, ఆ నిధిని సొంతదారుకి అప్పగించడం, అతడు కథానాయకుడికే అల్లుడు కావడం అనే కల్పనను జోడించారు. కథానాయకుడిని ఉదాత్త పురుషుడిగా చిత్రించడానికి ప్రయత్నించారు.

5. తెలుగులో కథానాయకుడికి విద్యలు నేర్పిన వ్యక్తి విద్యావంతుడు, రాజకీయవేత్త. ఆంగ్ల నవలలో ఇతడు పిచ్చిగించినట్లు చిత్రించడం జరిగింది.
తెలుగు నవలలో విద్యలు నేర్పిన వ్యక్తి సాధువతాంవాడి, వైద్య అనే అంశాన్ని అనుసరించి, పాశ్చాత్య సిద్ధాంత చర్చించిన కొంతకల్పించారు. సాధు పోలస్తుడు, బలవంతుడు, నిధి రహస్యం తెలిసినవాడిగా చిత్రించ డానికి అనువుగా మార్చివేయడం అనే కల్పనను

జోడించారు.

5. మూలంలో కథానాయకుడు ప్రేమించిన స్త్రీ మరొకరి భార్యని అయినట్లు చిత్రీకరించడం జరిగింది.
తెలుగు నవలలో రచయిత కథానాయకుడు ప్రేమించిన స్త్రీ మరొకరి భార్య కావడం ఉచితం కాదనుకుని, సంఘంలో స్త్రీకి జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపడానికి ఆమెని వేశ్యగా చిత్రీకరించారు.

6. ఇంగ్లీ నవలలో తండ్రిది ఆకలిచావు.
తెలుగు నవలలో రచయిత తండ్రి పాత్రను మార్చి తల్లి పాత్రను ప్రవేశపెట్టారు. సంఘంలో ఏర్పడుతున్న పరిస్థితులను, ఒంటరి స్త్రీ జీవిత పోరాటాన్ని చూపించి శీలాన్ని రక్షించుకునే ప్రయత్నంలో ఆత్మహత్య చేసుకోవడం అనే కల్పనను జోడించారు

7. మూల కథలో కథానాయకుడి ప్రేయసి ప్రతినాయకుడి భార్య అవుతుంది.
తెలుగు నవలలో ప్రతినాయకుడి భార్య అతని ప్రేమించాలని

కథానాయకుడు చూసుకుంటాడు.

8. మూలంలో బానిసలను విముక్తిచేసిన హైదానే ప్రతినాయకుడి కొడుకుకి ఇచ్చి పెళ్ళిచేయాలనుకుంటాడు. కాని ఆమె కథానాయకుడినే పెళ్ళిచేసుకోవాలనుకుంటుంది.
తెలుగు నవలలో పెళ్ళి అయిన హైమను కూతురిలా, చెల్లెలిలా భావిస్తాడు. కథానాయకుడి ఉదాత్తను నిరూపించడానికి ఇది రచయిత చేసిన మరో కల్పన.

9. ఇంగ్లీ నవలలో ప్రతినాయకుడి కొడుకు పగతో కథానాయకుడిని అవమానించడం, తల్లి ద్వారా జరిగిన సంగతి తెలుసుకుని తిరిగి క్షమాపణ కోరడం కనిపిస్తుంది.
తెలుగు నవలలో ఈ ప్రస్తావన లేదు. కాని ప్రతినాయకుడి కొడుకుని ఆదర్శవాదిగా, వేశ్యను పెళ్ళిచేసుకునే ధైర్యవంతుడిగా, సంస్కారవంతుడిగా చిత్రీకరించారు.

10. మూలకథలో కథానాయకుడు శత్రువుల మీద పథకం ప్రకారం పగ తీర్చుకున్నట్లుగా ఉంటే,
తెలుగు నవలలో వ్యాపారంలో పడగొట్టి, మోసపించంగా

దౌర్బల్యాన్ని చూసి పగతీర్చుకుంటాడు.

11. ఆంగ్ల నవలలో ఉన్న గొప్ప నాటకీయాంశం ఏమిటంటే శత్రువులకు ఆహారాన్ని అత్యధిక ధరలకు అమ్మడం. తెలుగు నవలలో రచయిత ఈ అంశాన్ని గ్రహించలేదు.

12. మూలంలోని వాక్యాలను, సంభాషణలను రచయిత తెలుగులో స్వేచ్ఛగా చిత్రీకరించాడు. ఉదాహరణకు:-

"– – – – – 'లక్ష్యం' అవును లక్ష్యం. ప్రతి మనిషీ ఒక లక్ష్యం ఏర్పరచుకోవాలి. ఆ సిద్ధాంతం కోసం, తను కోరుకున్న లక్ష్యం కోసం అంకితమవ్వాలి. జీవితం అంతా పోరాటంలోనే గడపాలి. ఆ పోరాటం సాంఘికం కావొచ్చు, ఆర్థికమైంది కావొచ్చు, రాజకీయమైనది కావొచ్చు. కానీ సంఘర్షణ ముఖ్యం. ఆ రాపిడిలోంచే మనిషి ప్రభావితం అవుతాడు."

– – – – –

"– – – – –. – అసలొప్పు అన్యాయం చేసినట్లు కనపడకుండానే నీకన్న బలహీనుల్ని నిర్దాక్షిణ్యంగా అణచివేస్తున్నారు బిడ్డా! ఆ ఘోరాన్ని తెల్సుకుంటే నీకు జరిగిన అన్యాయం చాలా చిన్నది అంటున్నారు." (చెంగల్వపూదండ: 33, 56)

ఇలాంటి చర్చ మూలంలో లేదు. స్వతంత్రంగా తెలుగులో
వ్రాసిన రచన కథకి విస్తృత పరిచింది.

(13). మూలకథలో కథానాయకుడికి నలుగురు శత్రువులు
ఉంటారు. కాని తెలుగు నవలలో ఆ సం రెండుగా
మార్చారు రచయిత.

(14). మూలకథలో కథానాయకుడు చివరికి పరదేశం
వెళ్ళిపోతాడు.
తెలుగు నవలలో కథానాయకుని భావాలకు అనుగుణంగా
ఆశయాన్ని విస్తృతపరచుకొని ఢిల్లీకి వెళ్ళిపోవడంగా
మార్పు చేసారు.

ఈ స్వల్పమైన మార్పులు, చేర్పులు
ముఖ్యమైన కథాంశాన్ని, ఇతివృత్త నిర్మాణంలో అవాంతరంగాని
దాచలేకపోయాయి. ఈ మార్పులన్నీ మన సమాజ
పరిస్థితులకు అనుగుణంగా జరిగింది. కథానాయకుడు
పల్లెటూరివాడు, సామాన్యుడు. అతడి చుట్టూ సృష్టించిన
సమస్యలు నాటి సమాజాన్ని అద్దంపడుతున్నాయి.

# ప్రకరణం - మూడు

## ఆంగ్ల నవలలను అనుసరించిన లౌకిక నవలలు

తాత్త్విక నవలల అనుసరణాని చర్చించేటామే ముందు తాత్త్విక నవల అంటే ఏమిటో తెలుసుకోవడం అవసరం. అందుచేత స్థూలంగా తాత్త్విక నవల గురించి వివరిస్తాను.

ఈ జీవితానికి అర్థం ఏమిటి? సృష్టి ఎలా ప్రారంభమయ్యింది? జనన, మరణాల రహస్యం ఏమిటి? మరణం తరువాత జీవితం ఉందా? మరణం తరువాత ఏం జరుగుతుందో ఊహించే అవకాశం ఉందా? ఈ బ్రహ్మాండములోని సూర్య, చంద్ర, తారా గ్రహాలన్నీ గతి తప్పకుండా ఒక క్రమంలో ఏ మహత్తర శక్తి ప్రేరణతో పరిభ్రమిస్తున్నాయి? దేవుడనేవాడు ఉన్నాడా? లేడా? పాపపుణ్యాలు అంటే ఏమిటి? మానవ జీవితానికి ధ్యేయం ఏమిటి? మంచి-చెడ్డలు నిర్ణయించగలిగినవారు ఎవరు? మొదలైన అనేక ప్రశ్నలు అనాది నుంచి విజ్ఞులైన మానవు కలవరపరుస్తూనే ఉన్నాయి. వాటికి సమాధానాన్ని అన్వేషించడంలోనే తత్త్వశాస్త్రం ఎంతో పెరిగింది.

వేదాలు, ఉపనిషత్తులు, బ్రాహ్మణాలు, పురాణాలు మొదలైనవన్నీ భారతీయ తత్త్వశాస్త్రంలోని పెన్నిధులు. ఈ శాస్త్రాలను మథించి ఆ అవగాహన వల్ల ఏర్పడిన దృక్పథంతో సృజనాత్మకంగా రాసిన రచనలను తాత్త్విక నవలలు

అని చెప్పవచ్చు. తెలుగు నవలా సాహిత్యంలో కొందరు రచయితలు పౌరాణిక గాథలను, పౌరాణికాంశాలను తీసుకుని నవలలు రాసారు. మరికొంతరు సామాజికమైన ఇతివృత్త నిర్మాణంతో గాఢమైన తాత్త్విక భావాలాన్ని పొదిగారు. ఈ రెండురకాల నవలలూ తాత్త్విక నవలలుగానే పరిగణింపబడ్డాయి. తెలుగు నవలా సాహిత్యంలో విశ్వనాథవారు రాసిన 'భ్రమరవాసిని,' 'ప్రళయ నాయుడు', పిలకా గణపతిశాస్త్రి రాసిన 'విశాలనేత్రాలు', రాజమన్నారు రాసిన 'రామానుజుని ప్రతిజ్ఞ', ముదిగొండ శివ ప్రసాద్ రాసిన 'కళ్యాణమండపం' మొదలైన నవలలు పౌరాణిక అంశాలను గ్రహించి ఇతివృత్తాలను నిర్మించుకున్న నవలలు. విశ్వనాథవారి - వేయిపడగలు, బుచ్చిబాబు - చివరకు మిగిలేది, ఆర్. ఎస్. సుదర్శనం - సంసారవృక్షం, అరవింద - అవతలిగట్టు, యండమూరి వీరేంద్రనాథ్- ఆనందోబ్రహ్మ, అంతర్ముఖం మొదలైన నవలలు రెండవ తెగలోనివి.

తాత్త్విక నవలలన్నింటిలోనూ జీవిత పరమార్థాన్ని అన్వేషించటమే ప్రధానలక్షణం. పూర్వ ఋషులు సన్యసించి, అరణ్యాలలోకి వెళ్ళి తపస్సు చేసి దైవతత్త్వాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించేవారు. కొందరు స్థితప్రజ్ఞులు సంసారంలోనే ఉన్నా కర్మయోగులై తమచుట్టూ ఉన్న జీవితంలోని

పరమార్థాన్ని గ్రహించేవారు.

తాత్త్విక నవలా సాహిత్యంలో కూడా ఈ రెండు మార్గాలూ కనిపిస్తాయి. మెరుపుల మరకలు, సంసారవృక్షం మొదలైన నవలల్లో ప్రధాన పాత్రలు సంసారాన్ని వదిలి సన్యసిస్తాయి. వేయిపడగలు, చివరికి మిగిలేది, అవతలిగట్టు, అంతర్ముఖం, ఆనందోబ్రహ్మ మొదలయిన నవలల్లో ప్రధాన పాత్రలు సాధారణ జీవితం గడుపుతూనే ఏ విషయంలోనూ మనసులీనం కానీయకుండా తామరాకు మీద నీటిబొట్టులాగా ఉంటూ జీవిత పరమార్థాన్ని గ్రహిస్తాయి. వీరంతా మానవ ప్రేమ ప్రాధాన్యాన్ని ప్రతిపాదిస్తారు. వ్యక్తిగతమైన ప్రేమను వీరు నిరసించరు. ఆ ప్రేమే ఒకనాటికి విశ్వమానవ ప్రేమగా వికసించవచ్చునని విశ్వసిస్తారు.

యండమూరి వీరేంద్రనాథ్ రాసిన 'ఆనందోబ్రహ్మ' నవలని తాత్త్విక నవలలకి అనుసరణ అంశంగా ఎన్నుకున్నాను. ఆనందోబ్రహ్మ నవలపై హెర్మన్ హెస్సే రాసిన 'సిద్ధార్థ' నవల ప్రభావం స్థూల దృష్టికి ఒకటిగా తోచదు. కాని ఆంతరిక చైతన్యంలో పోలిక ఉంది. రెండు నవలలకి స్థూలమైన దృష్టిలో పోలికలు లేవు. ఆంతరిక చైతన్యంలో మాత్రం గాఢమైన ప్రభావం ఉంది. రెండు నవలల్లోనూ ఆత్మాన్వేష

అయిన యువకుని తపన కనిపిస్తుంది. ఒడిదుడుకులు తట్టుకుంటూ జీవిత పరమార్థాన్ని గ్రహించాలనే జిజ్ఞాసతో కూడిన తపన సిద్ధార్థలోనూ, సోమయాజిలోనూ మనకు కనిపిస్తుంది.

సిద్ధార్థ నవలలో నది మానవజీవితానికి ప్రతీక. నదిని దాటించే పడవవాడు (వాసుదేవుడు) నిర్వికారుడు, నిస్సంగుడు అయిన చిదానంద స్వరూపానికి ప్రతీక. నదీ ప్రవాహాన్ని జీవితంతో పోల్చాడు రచయిత. ప్రవాహం ఒకప్పుడు ఉంది ఒకప్పుడు లేదు అనడానికి లేదు. అది ఎప్పుడూ ఉంది ఉంటుంది. జీవితం కూడా అంతేనని సిద్ధార్థని మాటల్లో వ్యక్తపరుస్తాడు రచయిత. నదితో మాట్లాడటం, వినడం, ఆలోచించడం నేర్చుకున్నాడు సిద్ధార్థ అంటే జీవితంతో అన్నీ నేర్చుకున్నాడని అర్థం.

ఆనందోబ్రహ్మ నవలలో పడవనడిపేవాడు లేడు. కానీ, గోదావరి నదిని ఉపమానంగా వాడాడు. మానవజీవితానికి ప్రతీకగా నదిని గ్రహించటం కనిపిస్తుంది. ఆ జీవితాన్ని అర్థం చేసుకునే ప్రయత్నం సోమయాజులులో ఉందనే విషయం నవల ప్రారంభంలోనే రచయిత వ్యక్తపరుస్తాడు. సిద్ధార్థ నవలలో జ్ఞానమనేది యోగులనుంచో, ఋషులనుంచో, మహాతపస్వుల నుంచో మాత్రమే లభించేది కాదని, మానవ జీవితంలోని

ప్రతి కోణంలోను సృష్టి రహస్యం జీవిత పరమార్థం అ షించేవారికి అవగతమవుతూ ఉంటాయని చెప్తుంది. సిద్ధార్థ పడవనడిపే సరంగు నుండి, వేశ్య నుండి కూడా జీవితానికి అర్థం తెలుసుకుంటాడు. చివరికి తన కొడుకులో తన ప్రతిబింబాన్ని చూసుకుని ఇదే జీవితమని అర్థం చేసుకుంటాడు.

ఆనందోబ్రహ్మ నవలలో యాజులు చిన్నప్పుడు విద్వాంసుడు, జ్ఞాని అయిన తాతగారి నుండి, మానవ జీవితంలాగే నిండుగా, గంభీరంగా, సమిష్టి కుటుంబంలా ప్రవహించే గోదావరి నది నుండి ఎన్నో జీవిత విశేషాలను గ్రహిస్తాడు. అవే అతని తాత్త్వికతకు పునాది అవుతాయి. జీవితంలో ఒడిదుడుకులు తలెత్తినప్పుడు స్థైర్యంతో నిలబడగలిగే నిబ్బరం అతడికి తాతగారు పెట్టిన భిక్ష. రంగారావు చెల్లెలు విధవప్పు దమయంతి దగ్గర మానవత్వంలోని మమతను రుచి చూస్తాడు. గృహిణి అయిన మందాకిని శిక్షణలో ఆచారాలలోంచి వచ్చే వేదాంతాన్ని, విశ్వజనీయమైన ప్రేమను, మానవత్వపు మహత్త్వాన్ని అర్థం చేసుకుంటాడు. ఆమె నుండి జీవితసారాన్ని గ్రహించి ఉన్నతమైన వ్యక్తిగా రూపొందాడు.

మానవత్వాన్ని పరిపుష్టం చేసేవి పరస్పర మానవానుబంధాలేనని అర్థం చేసుకున్నాడు. అందుకే ఎన్నో సంవత్సరాలు గడిచిన తరువాత ఆయన రచన ద్వారా మానవాళికి సందేశం పంపి ప్రతి సమాధానం కోసం ఓర్పుతో, సహనంతో ప్రతీక్షించాడు.

ఈ రకంగా రెండు నవలలు మానవ జీవితానికి అర్థం జీవించడంలోనే లభిస్తుందని, మానవ జీవితంలోని మానవానుబంధాలకు మించిన పరమార్థం వేరే జీవితంలో లేదని, ఋషులు, యోగులు, సన్యాసులు తపస్సు చేసి సాధించేది నిస్సంగుడు, నిర్వికారుడు అయిన దృఢచిత్తుడు జీవితంలోనే సాధించగలడని చెప్తాయి.

స్థూలంగా ఈ రెండు నవలల ఇతివృత్తాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. -

1. సిద్ధార్థ
2. ఆనందోబ్రహ్మ

# సిద్ధార్థ - కథాసారాంశం

బ్రాహ్మణ కుమారులైన సిద్ధార్థుడు, గోవిందుడు మంచి స్నేహితులు. ఇంట్లో సిద్ధార్థుని తల్లి పాటలు పాడుతూ ఉంటే, తండ్రి పండితులతో తర్కవాదాలు చేస్తూ ఉండేవాడు. సిద్ధార్థుడు పండిత గోష్ఠులలో పాల్గొనేవాడు. గోవిందునితో వాదప్రతివాదాలు చేసేవాడు. సిద్ధార్థుడు ప్రణవాన్ని ప్రాణాయామంలో అనుసంధానం చేసి చెప్పుడు అతని ముఖంలో ఆధ్యాత్మిక తేజస్సు కనిపించేది.

తెలివి, వివేకము గల తన కుమారుడు గొప్ప పండితుడు, యాజ్ఞికుడు కాగలడని తండ్రి ఆశ పడేవాడు. సిద్ధార్థునిలోని అందాన్ని, శరీర సంపదని చూసి తల్లి ఆనందించేది. అతని అందాన్ని చూసిన బ్రాహ్మణ కన్నెల మనస్సులు ప్రేమతో స్పందించేవి.

సిద్ధార్థుడంటే గోవిందునికి ఎనలేని ప్రేమ. అతని బుద్ధివైశిష్ట్యాన్ని, దృఢసంకల్పాన్ని చూసి మురిసిపోయేవాడు. సిద్ధార్థుడు గొప్పవాడు అవుతాడని, అతని దివ్యత్వం ప్రాప్తిస్తుందని నమ్మేవాడు. సిద్ధార్థుని అనుసరించి ఉండాలని గోవిందుడు కోరుకునేవాడు. అందరూ సిద్ధార్థ

ప్రేమించేవారే. కాని సిద్ధార్థుడికి సంతోషం లేదు. ఏవో కలలు అతని ఆత్మను కలవరపెట్టేవి. ఆ యజ్ఞయాగాలు, గోవిందుని స్నేహమూ ఏవీ తన ఆత్మకు శాంతిని, సంతృప్తిని ఇవ్వలేవని గ్రహిస్తాడు. సిద్ధార్థునిలో ఆత్మ వస్తువు ఎక్కడ దాగుకుంటుంది? దేవుడు ఎక్కడ ఉన్నాడు? అనే అంతర్మథనం ప్రారంభమవుతుంది. ఛాందోగ్యోపనిషత్తులో ఉన్న "సత్యమే బ్రహ్మ" గురించి తెలుసుకోవాలనే కోరిక కలుగుతుంది.

గోవిందుని వెంటబెట్టుకొని ధ్యానం చేయడానికి చెట్టు దగ్గరికి వెళతాడు. 'ఓం'కారానికి ముందు సిద్ధార్థుడు ఒక మంత్రం చదువుతాడు. ధ్యానం చేయడంలో నిమగ్నమయిన సిద్ధార్థుడు అంతరంగా దాన్ని ముగించడు.

ఒకసారి ఆ ఊరికి ముగ్గురు శ్రమణులు వస్తారు. వారు స్వంత సుఖదుఃఖాలను మరచిన విరాగులు. దేశాలవెంట తిరిగే సన్యాసులు.

సాయంత్రం ధ్యానం ముగించిన సిద్ధార్థుడు గోవిందునితో 'రేపు నేను శ్రమణులతో కలవబోతున్నాను' అని అంటాడు. సిద్ధార్థుని నిశ్చితమైన సంకల్పం

అతని ముఖంలో గోచరిస్తుంది. ఆ రోజే తండ్రికి సన్యాసుల్లో చేరాలనుకున్న విషయం గురించి చెప్తాడు. తండ్రి సిద్ధార్థుడి కోరికను మన్నించడు. తండ్రి అనుమతి కొరకు సిద్ధార్థుడు తెల్లవారే వరకూ చేతులు కట్టుకుని అలాగే నిలబడి ఉంటాడు. కొడుకు లక్ష్యాన్ని అర్థం చేసుకున్న తండ్రి అనుమతి ఇస్తాడు. గోవిందుడు, సిద్ధార్థుడు అడవికి బయలుదేరుతారు.

అడవిలో ఉన్న శ్రమణులను కలిసి తమను కూడా వారితో చేర్చుకొమ్మని ప్రార్థిస్తారు. దానికి శ్రమణులు అంగీకరిస్తారు.

సిద్ధార్థుడు ఒక పేద బ్రాహ్మణునికి తన వస్త్రాలను దానం చేస్తాడు. ఉపవాసాలు చేయడం మొదలు పెడతాడు. శరీరంలో శక్తి సన్నగిల్లుతుంది. గడ్డం పెరుగుతుంది. మంచి దుస్తులు ధరించినవారిని, వ్యాపారులను, వేటకు వెళ్ళే రాజకుమారులను, చనిపోయిన వారిని గురించి దుఃఖించే బంధువులను, వేశ్యలను, వైద్యులను, రైతులను, పురోహితులను, తల్లులను ఎవరినీ తలెత్తి చూసేవాడు కాదు. వాళ్ళంతా మనుష్యులుగా లెక్కించ తగరని అతని నమ్మకం. ప్రపంచం అంటేనే పూర్తిగా వెగటు కలిగిందతనికి.

కోరికలు, సుఖదుఃఖాలన్నింటినీ తుడిచేసి హృదయంలో ఉన్న అహంకారాన్ని చంపేసి శాంతిని చూడాలన్నదే సిద్ధార్థుని లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించడానికి మండుటెండలలో నిల్చునేవాడు, వానలో తడిసేవాడు. ముళ్ళ కంపలమీద శరీరంలో బాధ పోయేవరకు పడుకునేవాడు. సిద్ధార్థుడు ప్రాణాయామం నేర్చుకున్నాడు. హృదయవేగాన్ని ఆపుకోగలగడం కూడా నేర్చుకున్నాడు.

క్రమంగా గురువు దగ్గర యమనియమాలను తెలుసుకున్నాడు. అతడు ఒక పక్షి శరీరంలోకి ప్రవేశించి దానిలో తాదాత్మ్యం పొందాడు. ప్రకృతిలో ఉన్న ప్రతి రూపంలోనూ తాదాత్మ్యం పొందడం నేర్చుకున్నాడు. కాని అహం మాత్రం అతడిని వీడిపోలేదు. ఈ జననమరణ చక్రం నుంచి తప్పించుకుని శాశ్వతమైన స్థితిని పొందాలనే సిద్ధార్థుని అపేక్ష.

గోవిందుడు సిద్ధార్థుని వెంట ఉన్నాడు. ఆ సాధనలన్నీ గోవిందుడు కూడా చేసేవాడు. వారిద్దరి మధ్యా సాధనలను గురించిన మాటలు తప్ప వేరే మాటలు ఉండేవి కావు. చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు వెళ్ళి భిక్షాన్నం తెచ్చేవారు. లక్ష్యాన్ని చేరడంలేదనే

సందేహం సిద్ధార్థుడికి కలుగుతుంది. శ్రమణుల వద్ద దొరికిన జ్ఞానం ఒక వేశ్య దగ్గర, ఒక జూదరి దగ్గర, ఒక శవ వాహకుని దగ్గర దొరుకుతుందని గోవిందునితో అంటాడు.

ఒకరోజు గోవిందుడు, సిద్ధార్థుడు భిక్షాటనకు పక్కగ్రామానికి పోతారు. సిద్ధార్థుడు 'మనము చేస్తున్న పని సరియైనదేనా? మనకు జ్ఞానం లభిస్తుందా? ముక్తి దొరుకుతుందా?' అని గోవిందుడిని ప్రశ్నిస్తాడు. ఇంకా జ్ఞానమనేది ప్రతిచోటా, ప్రతిజీవిలోనూ ఉన్నదని అదే ఆత్మ అని తెలుసుకున్నానని గోవిందునితో అంటాడు. శ్రమణుల బోధనల మీద నమ్మకం పోయిన సిద్ధార్థుడు 'వారి దగ్గర నేర్చుకోవలసింది ఏమీలేదని, తన కోరిక వీరి దగ్గర తీరదని' సందేహపడతాడు.

శ్రమణుల దగ్గర మూడు సంవత్సరాలు గడుపుతారు. గౌతమబుద్ధుడనే మహాత్ముడిని గురించిన వార్తలు వారిద్దరి చెవినా పడతాయి. గౌతమబుద్ధుడిని స్వయంగా చూడాలని, అతని బోధనలను వినాలనే కోరిక గోవిందునికి కలుగుతుంది. ఆ విషయాన్ని సిద్ధార్థుడికి చెపుతాడు. బుద్ధుడి ప్రభావం పడటం వల్లనే శ్రమణుల

పట్ల విముఖత్వం కలిగిందని, బుద్ధ దర్శన ఆసక్తి తనకి కూడా ఉందని సిద్ధార్థుడు అంటాడు. వెళ్ళడానికి అనుమతి ఇవ్వని వృద్ధ శ్రమణుడిని సిద్ధార్థుడు తన ఏకాగ్ర దృష్టితో కట్టిపడేసి అతని నుండి అనుజ్ఞను పొందుతాడు.

సావత్థి నగరంలో ఉన్న ప్రతి శిశువుకీ బుద్ధభగవానుడి గురించి తెలుసు. గౌతముడి శిష్యుల భిక్షాపాత్రలను నింపడానికి ప్రతి ఇల్లూ ఎదురు చూస్తూ ఉంటుంది. గౌతముడి భక్తుడైన అనాథపిండికుడు అనే వర్తకుడు 'జేతవనం' అనే ఆరామాన్ని కానుకగా ఇచ్చాడు. ఆ వనం నగరానికి సమీపంలో ఉంటుంది. బుద్ధుడు తన శిష్యులతో సహా అక్కడ ఉంటాడు.

సిద్ధార్థుడు, గోవిందుడు గౌతముడిని వెతుక్కుంటూ సావత్థి నగరానికి వస్తారు. నగరంలో భోజనం పెట్టిన ఇల్లాలిని బుద్ధుడి గురించి ప్రశ్నిస్తారు. జేతవనం ఆరామంలో బుద్ధ భగవానుడు ఉంటాడని, యాత్రికులు ఉండటానికి అక్కడ వసతి ఉందని ఆ ఇల్లాలు సమాధానమిస్తుంది. గౌతముడిని

చూసావా? అని గోవిందుడు అడుగుతాడు. ఎన్నో సార్లు చూసానని, కాషాయాంబరం ధరించి, భిక్షాపాత్ర చేతిలో పట్టుకుని నగరవీధుల్లో తిరుగుతాడని ఆ ఇల్లాలు అంటుంది. ఇద్దరూ జేతవనానికి వెళతారు. ఆ రాత్రికి అక్కడే ఉంటారు. తెల్లవారిన తరువాత వనమంతా నిండి ఉన్న భిక్షుకులను చూసి ఆశ్చర్యపోతారు.

భిక్షాపాత్రతో బైటకి వచ్చిన బుద్ధుడిని ఇద్దరు అనుసరిస్తారు. అందరి భిక్షుకులతోపాటు నడుస్తూ ఉన్నా, బుద్ధుడిలో ఉన్న శాంతి, సంపూర్ణత, విశిష్టత అందరి నుండి అతడిని వేరు పరుస్తున్నవి. ఆ దివ్యతేజస్సు.. శాంతిస్వరూపము ఆకృతిదాల్చినట్లుగా బుద్ధుని రూపము గోచరిస్తున్నది.

అదే రోజు బుద్ధుని బోధనలను వినవచ్చునని గోవిందుడు సంతోషపడతాడు. సిద్ధార్థుడికి బుద్ధుని బోధనలను వినవలెనన్న ఆసక్తి అంతగా లేదు. ఆ బోధనలలోని సారాన్ని కొంతవరకు ఇతరుల నుండి గ్రహించి ఉన్నాడు. సిద్ధార్థుడిని ఎక్కువగా ఆకర్షించినది అతడి దివ్యమంగళ స్వరూపము. గౌతముడి తల, భుజములు, పాదాలు, క్రిందికి వ్రేలాడుతున్న చెయ్యి,

ప్రతి ఒక్క వేలులో, ప్రతి ఒక్క అంగములో కూడా జ్ఞానమయంగా కనిపిస్తున్నది. మాటలో, ప్రవర్తనలో నిజం తాండవిస్తోంది. ఇంతవరకు సిద్ధార్థుడిని అంతగా ఆకర్షించినవారు లేరు.

వారిద్దరు బుద్ధుడితోపాటు నగరానికి వెళ్ళి తిరిగి వచ్చారు. ఎండవేడిమి తగ్గాక గౌతముడు ప్రవచనం ప్రారంభించాడు. అతని గొంతు శాంతంగా, మృదుమధురంగా, నిర్దిష్టంగా ఉంది. దుఃఖము, దాని కారణము, దాని నివారణోపాయమును గురించి వివరించాడు. ఉదాహరణలతో వివరంగా నాలుగు మూల సిద్ధాంతాలను, అష్టాంగసాధనలను గురించి గంభీరస్వరంతో ఉపన్యసించాడు. ఆయన వాక్కు శ్రోతల మనస్సులో వెలుగురేకలను వికసింప చేసింది. ఆయన ప్రసంగం ముగిసేసరికి చీకటి పడింది. బుద్ధుడు అందరినీ తన సంఘంలో చేర్చుకుంటాడు. గోవిందుడు కోరిన మీదట అతడిని కూడా చేర్చుకుంటాడు.

గోవిందునితో 'అతను ఎంచుకున్న మార్గం ద్వారా నిర్వాణం సంపాదించుకోమని' అంటాడు. సిద్ధార్థుడు ఇక తనని వదిలి వెళ్ళిపోతాడని గోవిందుడు అర్థం చేసుకుని బాధపడతాడు. మరుసటిరోజు ఒక

వృద్ధ భిక్షువు కొత్తగా భిక్షుక ధర్మాన్ని స్వీకరించిన వారు ఆశ్రమ విధులను తెలుసుకోవటానికి భగవంతుడి వద్దకు రమ్మని పిలుస్తాడు. అతని దగ్గరకు గోవిందుడు వెళతాడు.

సిద్ధార్థుడు ఆలోచనలో మునిగి ఆరామంలో తిరుగుతుంటాడు. ఒకచోట కూర్చుని ఉన్న బుద్ధుడిని సమీపించి, నమస్కరించి అతడితో మాట్లాడటానికి అనుమతిని ఇవ్వమని అడుగుతాడు. బుద్ధుడి ఉపన్యాసం విని సంతోషించానని చెప్పి, కొన్ని సందేహాలు అడిగి నివృత్తి చేసుకుని, ఎవరి ద్వారా ఆధారపడకుండా, ఎవరిని అనుసరించకుండా తన మార్గాన్ని తానే తెలుసుకోదలచుకున్నట్లు చెప్తాడు. సిద్ధార్థుడి తెలివిని ప్రశంసించి బుద్ధుడు అతి తెలివి కూడా ప్రమాదకరమని హెచ్చరిస్తాడు. బుద్ధుడు తన సర్వస్వాన్ని వశపరచుకున్నాడని, గోవిందుడు కూడా అతడి వశమైనాడని అనుకుంటాడు.

జేతవనం వదిలాడు సిద్ధార్థుడు. పూర్వ జీవితాన్ని ఏదో ఆ వనంలో వదిలి పెట్టినట్లు తోచిందతనికి. వెళుతూ దారిలో గడిచిన తన గత జీవితాన్ని గురించి ఆలోచించాడు. తనని చూసి తాను భయపడుతున్నట్లు,

తన నుంచి తానే పారిపోయేటట్లు చేసుకున్నాననీ అనుకుంటాడు. ప్రపంచంలో ఉన్న దుఃఖాలను గురించి, ఆత్మలను గురించి తెలుసుకోవడానికి తనని తాను నాశనం చేసుకోనని, తన నుండి తానే నేర్చుకుంటానని, తనని తానే బాగుపరచుకుంటాననీ అనుకుంటాడు.

ఆలోచనలతో కొత్త జన్మ ఎత్తినట్లు అనుభూతి చెందుతాడు. ఇప్పుడు ప్రపంచం అందంగా, వింతగా కనిపిస్తుంది. ఆకాశం, నది, పర్వతం, అడవి సమస్త ప్రకృతి విరుద్ధంగా, అందంగా తోచిందతనికి.

ఆకాశంలో ఒంటరి నక్షత్రంలాగా నిలబడి పోయాడు. మళ్ళీ అతన్ని ఒంటరితనం ఆవహించింది. కాని, ఎప్పుడూ లేని ధైర్యం కలిగింది. అదే అతన్ని వెనకచూపు లేకుండా ముందుకు నడిపించింది. ప్రకృతి అంతా కొత్త సొగసుతో దర్శనం ఇచ్చింది. ప్రపంచం కొత్తరూపం పొందినట్లు భావించాడు.

జేతవనంలో పొందిన అనుభవాన్ని, బుద్ధుని బోధనలనూ, గోవిందునితో విడిపోయినా అన్ని సంఘటనలనూ మననం చేసుకున్నాడు. ఏమీ తెలియని స్థితిలో బుద్ధునితో వాదనపెట్టుకున్నందుకు ఆశ్చర్యపోతాడు.

ఆలోచన ఆపేది ఇటువైపును మాత్రమే స్వీకరిస్తుంది కాని అవతలి వైపును స్వీకరించదని తెలుసుకుంటాడు. ఇంద్రియాలను గమనించాలి కాని గర్హించ కూడదని గ్రహిస్తాడు. బాహ్య ప్రలోభాలను దేనినీ లక్ష్యపెట్టుకుండా అంతర్వాణి ప్రబోధను తలవంచడమే కర్తవ్యంగా నిర్ణయించుకుంటాడు.

ఆరాత్రి సిద్ధార్థుడు ఒక పల్లెవాని గుడిసెలో విశ్రాంతి తీసుకుంటాడు. అతనికి ఒక కల వస్తుంది. అందులో గోవిందుడు కనిపించి తనని వదిలి ఎందుకు వచ్చేసావని ప్రశ్నిస్తాడు. సిద్ధార్థుడు గోవిందుడిని గట్టిగా కౌగిలించుకుంటాడు. కౌగిలిలో గోవిందుడు మాయమయ్యి ఒక స్త్రీ ఉండటం చూస్తాడు. తెల్లవారినాక నదిని దాటించమని పల్లెవాడిని అడుగుతాడు. అతడు వెదురుదొన్నెలో నదిని దాటిస్తాడు. నది యొక్క అందాన్ని సిద్ధార్థుడు పొగుడుతాడు. నదంటే చాలా ప్రేమని, దాని మాటలు ఎన్నోసార్లు విన్నానని, నది వలన ఎప్పుడూ ఏదో ఒక సంగతి తెలుస్తూ ఉంటుందని, నది వలన కూడా చాలా నేర్చుకోవచ్చని పల్లెవాడు అంటాడు. అతనికి ఇవ్వడానికి తన దగ్గర ఏమీలేదని సిద్ధార్థుడు బాధపడతాడు. అది

తనను తెలుసని, అతడే వచ్చి ఎప్పుడో ఒకప్పుడు ఇస్తాడని, అదికూడా నది వల్లనే తెలిసిందని, సిద్ధార్థుని స్నేహమే తనకు బహుమానమని పల్లెవాడు అంటాడు. పల్లెవాడు చూపిన స్నేహానికి సిద్ధార్థుడు సంతోషపడతాడు.

ఒక పల్లె చేరుకుంటాడు సిద్ధార్థుడు. వీధిలో గోలీలు ఆడుకుంటున్న పిల్లలు అతడిని చూసి భయపడతారు. ఆ పల్లె పక్కనే పారుతున్న కాలువలో బట్టలు ఉతుకుతున్న స్త్రీని పట్టణానికి దారి చెప్పమని అడుగుతాడు. ఒక్క క్షణం ఆమె మోహంలో చిక్కుకుంటాడు. కాని అంతర్వాణి అతడిని 'వద్దు' అని హెచ్చరిస్తుంది.

నగరం చేరుకుంటాడు. నగరానికి వెలుపల ఉన్న తోటలో ఒక స్త్రీని చూస్తాడు. ఆమె సిద్ధార్థుడిని చూసి నవ్వుతుంది. కమల అనే వేశ్యది ఆ తోట అని తెలుసుకుంటాడు. తెల్లవారిన తర్వాత గడ్డం తీయించుకుని, నదిలో శుభ్రంగా స్నానం చేసి, కమల దగ్గరికి వెళతాడు. తన గురించి ఆమెకి చెప్పి, తనని శిష్యునిగా గ్రహించమని కోరతాడు. శ్రమణుడంటే తనకు భయంలేదని, ఆశ్రయించి కాని, ధనమిచ్చి కాని, ఇష్టపడి కాని ప్రేమను తీసుకోవచ్చునని బోధిస్తుంది. ఆమెపై

సిద్ధార్థుడు ఒక పద్యం చదువుతాడు. ఆమె చుంబనానికి తబ్బిబ్బైపోతాడు. ఎవరో వచ్చారని నౌకరు చెపితే కమల సిద్ధార్థుడిని పంపించేస్తుంది. సిద్ధార్థుడు కష్టం ఒడుదుకొంటాడు కాని అభిమానం వేసి అన్నమును కుక్కకి పెట్టేస్తాడు. ఆ మరుసటిరోజు మళ్ళీ కమల దగ్గరికి వెళతాడు. నగరంలోని వ్యాపారులలో ముఖ్యుడైన కామస్వామి దగ్గర పనిచేయమని, అతని నమ్మకాన్ని పొందమని కమల సలహా ఇస్తుంది. ఆమెకు కృతజ్ఞతలు తెలుపుకుంటాడు. అతడు ఏమీ తినలేదని గ్రహించిన కమల అతనికి భోజనం పెడుతుంది. పరమసుందరిని ఆశ్రయించి ప్రణయవిద్యను తెలుసుకోవాలని తన సంకల్పమని, దానికి ఆమె సహాయపడుతుందని తన నమ్మకమని అంటాడు. తనకి ఏమీ రాదని కేవలం ఆలోచన, ప్రతీక్షించడం, ఉపవసించడం చేస్తాడని అంటాడు. తన లక్ష్యమే తనని లాగుతుందని, దానికి వ్యతిరేకమైన ఏ భావాన్ని రానీయడని, ఇది శ్రమణుల వద్ద నేర్చుకున్నానని అంటాడు. అతని కంఠస్వరము, చూపులు కమలని ఆకర్షిస్తుంది. తన చూపులు ఎప్పుడూ ఆమెని సంతోషపడతాయని, ఆమె వలన ఎప్పుడూ

తనకు శుభం కలుగుతుందని చెప్పి ఆమె దగ్గరనుండి లక్ష తీసుకుంటాడు.

సిద్ధార్థుడు కామస్వామిని చూడటానికి వెళతాడు. ఇద్దరూ స్నేహపూర్వకంగా వందనాలు పెట్టుకుంటారు. కామస్వామి సిద్ధార్థుడిని 'ఏం చెయ్యగలవు?' అని ప్రశ్నిస్తాడు. తనకు ఆలోచించడం, పస్తులుండటం, వేచివుండటం వచ్చునని సమాధానమిస్తాడు. దానివలన కలిగిన ప్రయోజనాన్ని కూడా వివరిస్తాడు. కామస్వామి లోపలికి వెళ్ళి, కొన్ని కాగితాలుతెచ్చి చదవమని సిద్ధార్థుడికి ఇస్తాడు. సిద్ధార్థుడు అవి చదివి వాటిలో ఉన్న వివరాలను తెలుపుతాడు. తరువాత కామస్వామి ఒక కాగితం ఇచ్చి ఏదైనా రాయమని అంటాడు. "రాయడం మంచిదే. కానీ, ఆలోచించడం ఇంకా మంచిది. బుద్ధి కలిగి ఉండటం మంచిదే. కానీ, సహనం కలిగి ఉండటం ఇంకా మంచిది" అని రాసి ఇస్తాడు. కామస్వామి దాన్ని చదివి మంచిగా రాసాడని మెచ్చుకుని, ఆఖరికి అతన్ని తన అతిథిగా ఉండమని అంటాడు.

కామస్వామి సిద్ధార్థుడికి వ్యాపార విషయాలన్నీ బోధపరుస్తాడు. సిద్ధార్థుడు వ్యాపారంలోని అన్ని రహస్యాలనూ తెలుసుకుంటాడు. సిద్ధార్థునికి అదంతా

ఒక ఆటగా ఉండేది. మనసుకి మాత్రం వెలి పట్టేది కాదు. ప్రతిరోజూ కమల సిద్ధార్థుడికి కబురు పంపేది. సిద్ధార్థుడు అందంగా తయారయ్యి, బహుమతులు తీసుకుని ఆమె దగ్గరికి వెళ్ళేవాడు. ఆమె ఎర్రని పెదవుల స్పర్శతో అతడు ఎన్నో విషయాలను నేర్చుకున్నాడు. సిద్ధార్థుడు కమలకు శిష్యుడు, స్నేహితుడు, ప్రియుడు అయ్యాడు.

కొనుగోలు, అమ్మకాలు జరపడం, ఉత్తరప్రత్యుత్తరాలు మొదలైన పనంతా సిద్ధార్థుడికి అప్పగించాడు. అన్ని ముఖ్యవిషయాలలోనూ కామస్వామి సిద్ధార్థుడి సలహాలను తీసుకునేవాడు. కామస్వామి ఒక మిత్రునితో సిద్ధార్థుడి గురించి చెప్తూ "ఇతనికి వస్తువుల నాణ్యత గురించి సరిగ్గా తెలవదు. కాని, నాలో లేని ఒక సుగుణం ఉంది. ఆందోళన లేకుండా నెమ్మదిగా మాట్లాడుతాడు. మంచి అభిప్రాయం కలిగేటట్టుగా మాట్లాడుతాడు. ఇతనికి వ్యాపారంలో మనస్సు లేదు. కాని, అదృష్టం ఉంది. లాభనష్టాలను ఒకే విధంగా చూస్తాడు." అని అంటాడు. స్నేహితుని సలహాతో తన వ్యాపార లాభనష్టాలలో మూడోవంతు

సిద్ధార్థుడికి చెందేటట్లు ఏర్పాటు చేసాడు. అయినా కూడా సిద్ధార్థుడిని ఏదీ మార్చలేదు. అన్నిటినీ ఒకే విధంగా చూసేవాడు.

ఒకసారి సిద్ధార్థుడు వ్యాపార నిమిత్తం వేరే గ్రామానికి వెళతాడు. అక్కడి రైతులతో సరదాగా మాట్లాడుతూ, పంక్తి పేరంటాలకు హాజరవుతూ చాలాకాలం ఉండిపోతాడు. కామస్వామికి కోపం వస్తుంది. తన ఉప్పు తిని బ్రతుకుతున్నావని సిద్ధార్థునితో అంటాడు. అతని దగ్గర తనువేమీ నేర్చుకోలేదని, ఆలోచించడం అంటే ఏమిటో తన దగ్గర నేర్చుకునుంటే బాగుండేదని సిద్ధార్థుడు అంటాడు.

సిద్ధార్థుడి మనస్సు నిజానికి వ్యాపారం మీద లేదు. కమలకోసం ధనాన్ని సంపాదించడానికే దానిని వినియోగించుకున్నాడు. ప్రజల మీద ఎంతో సానుభూతి ఉండేది. కాని, ప్రజల కష్టసుఖాలు అతనికి పట్టేవి కావు. అందరినీ సమానంగా చూసేవాడు. ఏదో వాణి మనస్సు నుంచి వినిపించి, ఏవో జ్ఞాపకాలను తెచ్చేది. తనేదో వింత బ్రతుకు బ్రతుకుతున్నట్లు భావించేవాడు. ఉత్సాహంగా, సంతోషంగా

కాలం గడుస్తున్నా, అందరితో అతని సంబంధం అలా మాత్రంగా గోచరించేది. ఈ రకమైన భావాలకు సిద్ధార్థుడు భయపడేవాడు. అందరిలాగా ఆనందంగా బ్రతకాలని ఆశపడేవాడు.

ప్రతిరోజూ కమల దగ్గరకు వెళ్ళి కామవిద్యను అభ్యసించేవాడు. కమల ప్రవృత్తి తన ప్రవృత్తిలాంటిదేనని గ్రహిస్తాడు. ఒకసారి కమలతో "నీకూ నాకూ దగ్గర పోలిక ఉంది. నువ్వు కమలగానే ఉండగలవు. నీ మనస్సులోపల ప్రశాంతమైన స్థానం ఒకటుంది. ఎప్పుడంటే అప్పుడు ఆ స్థానంలోకి వెళ్ళిపోగలవు. అలాగే నేను కూడా ఉంటాను" అని అంటాడు. అలా ఉండటం ప్రతి మనిషికి సాధ్యం కాదని కమల అంటుంది. "చాలామంది చెట్లను ఆకుల్లా రాలిపోతారని, కొందరు మాత్రమే నక్షత్రాలలాగా ఒక నిర్దిష్టమైన దారిలో ప్రయాణం చేస్తారని, ఆ మార్గాన్ని నడిపే శక్తి వారిలోనే ఉంటుందని, అలాంటి శక్తిగల వ్యక్తిని ఒక్కరినే చూశానని, అతడే బుద్ధభగవానుడని" అంటాడు. శ్రమణ భావాలు అతనిలో తలెత్తుతున్నాయని కమల అనుకుంటుంది. సిద్ధార్థుడు చాలా రసికుడని, అతనిలో ఉన్న బలము,

సౌకుమార్యము, స్నేహమూ ఎవ్వరికీ లేవని, అతడు నిజంగా ఎవరినీ ప్రేమించలేడని అంటుంది. ఆమెలాంటి వారినేకాదు, ఆమె కూడా ఎవ్వరినీ ప్రేమించలేదని, సామాన్యులకే అది సాధ్యమని, అదే వారి ప్రవృత్తిలో రహస్యమని సిద్ధార్థుడు అంటాడు.

సిద్ధార్థుడు చాలాకాలం లౌకిక జీవితాన్ని దానికి అంటుకుంటూ గడిపాడు. కామార్థాలను, అధికారాన్ని రుచి చూశాడు. కాని అంతకాలము కూడా అతడు మనస్సులో మాత్రం శ్రమణుడిగానే ఉన్నాడని గ్రహిస్తుంది. అతని జీవితం ఎప్పుడు ఆలోచన, ప్రతీక్ష, ఉపవాసము వీటిమీదనే లగ్నమై ఉంటోంది. లోకంలో ఉన్న సామాన్యప్రజలతో అతనికి సంబంధం లేదు.

కొన్ని సంవత్సరాలు గడిచిపోయినవి. సుఖాలలో మునిగితేలుతున్న సిద్ధార్థుడికి కాలం గడిచి పోతున్నదనే జ్ఞానమే లేదు. ధనవంతుడైనాడు. ఊరి బయట నది ఒడ్డున సొంతఇల్లు కట్టించుకున్నాడు. అందరికి అతనంటే గౌరవము. ప్రజలు డబ్బుకోసం, సలహాకోసం అతని దగ్గరకు వచ్చేవాళ్ళు. కమలతో అప్పు

మరెవ్వరితోను అతనికి గాఢమైన స్నేహము లేదు.

బుద్ధుడి బోధలు విన్న తరువాత, గోవిందుడిని వదిలిన తరువాత కలిగిన జ్ఞానోదయము, మెలుకువతో కూడిన ఆ ప్రత్యక్ష, గురువులతోను సిద్ధాంతాలతోను సంబంధం లేకుండా ఒంటరిగా నిలబడ గలిగిన ఆత్మవిశ్వాసము, హృదయంలోని దివ్యవాణిని వినాలనే ఆసక్తి, మొదలైనవన్ని ఈనాటి సిద్ధార్థునిలో అంతరించిపోయినవి. అయినా గౌతముడి వలన, శ్రమణుల వలన, గురువుల వలన, తండ్రి వలన, బ్రాహ్మణుల వలన నేర్చుకున్న నియమ జీవితము, ఆలోచనలో ఆనందము, ధ్యానము, ఆత్మను గురించిన జ్ఞానము మొదలైన విషయాలు ఇంకా సిద్ధార్థుడిని అంటుకునే ఉన్నవి.

కుమ్మరిసారెలాగా అతనిలోని వైరాగ్య చక్రము, ఆలోచనా చక్రము, వివేక చక్రము ఆగిపోయింది. సంసార వ్యామోహము, మాంద్యము అతని ఆత్మను కప్పివేసింది. కాని అతని ఇంద్రియాలు మాత్రం చాలా అనుభవాన్ని గడించింది.

సిద్ధార్థుడు తన వ్యాపారాన్ని

ఒంటరిగానే నిర్ణయించుకునేవాడు. ఇతరులపైగాక అధికారాన్ని చెలాయించేవాడు. స్త్రీలతో ఆనందించేవాడు. మత్స్య మాంసాదులతో భోజనం చేసేవాడు. మద్యపానం చేసేవాడు. గొప్పవాడినని గర్వించేవాడు. ఇతరులను అసహ్యించుకునేవాడు. ఒకవైపు సంపద, ఒకవైపు వ్యాధులతో పెరిగాయి. సాధుసన్యాసులను చూసి ఈర్ష్య పడేవాడు. అసంతృప్తి, విచారము, నిరుత్సాహము, సోమరితనము, ద్వేషము, ధనికులకుండే మనోవ్యాధి ఇవన్నీ సిద్ధార్థుడికి సంక్రమించినవి.

సిద్ధార్థుడిని సంసారం చుట్టుకున్నది. భోగాలనతను, దురాశను, సోమరితనాన్ని, ధనార్జనను, అతడు నేర్చినాడు. ఒకప్పుడు ధనార్జన క్రీడగా ఉండేది. అదే ఇప్పుడు అతడిని బంధించే సంకెళ్ళుగా తయారయ్యింది. జూదమాడి ధనార్జన చేయడం వరకు అతడు పతనం చెందాడు. డబ్బు, నగలు పెట్టి జూదం ఆడటం ప్రారంభించాడు. జూదంలో ధనం పోగొట్టుకునేవాడు. తిరిగి సంపాదించేవాడు. ఎక్కువసార్లు ఓడటం వలన అతనిలో సహనం సన్నగిల్లింది. పేదవారి మీద మునుపటిలా దయాదాక్షిణ్యాలు లేవు. కలలో

కూడా అతనికి ధనమే కనిపించేది.

ఒకరోజు తోటలో కూర్చుని ఉండగా కమల గౌతముడిని గురించి ప్రశ్నిస్తుంది. కొద్ది కాలంలోనే తను కూడా గౌతముడి శిష్యురాలిని అవుతానని, ఆయన ధర్మమే తనకి శరణ్యమని కమల అంటుంది. కామానికి, మృత్యువుకూ ఎంత దగ్గర సంబంధం ఉందో ఆరోజు కమలతో గడిపిన అనుభవం వలన తెలుసుకుంటాడు.

అది సిద్ధార్థుడి జీవితంలో ఒక అధ్యాయం ముగిసిపోతున్న రాత్రి. ఆరోజు రాత్రి వరకు బాగా తాగాడు. నిద్ర పట్టని స్థితి ఏర్పడింది. అతని మీద అతనికే అసహ్యం వేసింది. ఈ భోగ జీవితాన్ని వదిలించుకుంటే బాగుండుననే ఆలోచన వచ్చింది. 'రోజూ ప్రొద్దున పాటపాడే పిట్ట చచ్చిపోయినట్టు, దాన్ని పారవేసినట్టు' కల వస్తుంది. శరీరంలోని, తనలోని మంచి భాగాన్ని పారవేసినట్టు బాధ, భయమూ అతనికి కలుగుతుంది. పడవ పగిలి ఒడ్డున ఒంటరిగా నిల్చున్న నావికుడిలాగా ఉన్నానని అనుకుంటాడు.

తోటలోకి వెళ్ళి కూర్చుని గడిచిన

జీవితాన్ని మననం చేసుకుంటాడు. సంసారమనే నాటకం తనకు తగినది కాదని, అది ఇక ముగిసిందని సిద్ధార్థుడు తెలుసుకుంటాడు. ఆ రోజంతా మామిడి చెట్టుకిందే కూర్చుని ఆలోచిస్తాడు. ఆ రాత్రి నగరాన్ని విడిచిపెట్టేస్తాడు. అతడు వెళ్ళిన విషయం తెలిసిన కమల ఆశ్చర్యపోదు. అతడిని వెతికించటానికి ప్రయత్నించదు. అతనితో చివరిసారి గడిపిన కాలాన్ని స్మృతి చేసుకుంటుంది. కమల పంజరంలోని పిట్టను వదిలివేస్తుంది. ఆ రోజునుండి ఆమె ఇంటికి ఇతరులు రావడం మానేస్తారు. కొన్ని రోజులకు కమల తను గర్భవతని తెలుసుకుంటుంది.

సిద్ధార్థుడు నది వద్దకు, అడవిలోకి వెళతాడు. మరణిస్తే బాగుంటుందనే ఆలోచన వస్తుంది. అప్పుడు పడవవాడు దాటించిన నదే అది. నది ఒడ్డున కొబ్బరిచెట్టుకు ఆనుకుని ఆలోచిస్తాడు. నదిలోకి దూకుదామనుకుని కళ్ళుమూసుకుంటాడు. అప్పుడు అతనికి 'ఓంకార' శబ్దం వినపడుతుంది. ఆ శబ్దం ఒక్కటే అక్షరం. అది వేదాలకు శిఖరమైనది. పరమపవిత్రమైన ఓంకారాన్ని బ్రాహ్మణులు తమ

ప్రార్థనలో మొదటను, చివరను ఉచ్ఛరిస్తారు. ఓంకారం అంటే 'పరిపూర్ణమైనమాట'. ఆ శబ్దం వినిపించగానే ఇంతకాలం మైకంలో ఉన్న అతని ఆత్మ హఠాత్తుగా మేలుకుంటుంది. తను చేసిన తప్పుని తెలుసుకుంటాడు ఓంకారాన్ని ఉచ్ఛరిస్తూనే చెట్టుకింద గాఢనిద్ర పోతాడు. అలా ఎన్నో గంటలు నిద్రపోతాడు. నిద్రలేచాక తన ముందు ఒక భిక్షుకుడు కూర్చుని ఉండటం గమనిస్తాడు. ఆ భిక్షుకుడు గోవిందుడని గుర్తుపడతాడు. శ్రమణుడి వేషంలో ఉన్న సిద్ధార్థుడిని గోవిందుడు గుర్తుపట్టడు. ఆ శ్రమణుడు సిద్ధార్థుడని తెలుసుకుని గోవిందుడు సంతోషిస్తాడు. తనూ యాత్రలో ఉన్నానని సిద్ధార్థుడు అంటాడు. సిద్ధార్థుడితో కొంచెంసేపు సంభాషించి గోవిందుడు వెళ్ళిపోతాడు.

నిద్రలేచాక గోవిందుడిని చూసాక, దేనిని చూసినా సిద్ధార్థుడికి ప్రేమ, ఆనందం కలిగింది. ఇలాంటి ప్రేమ లేకపోవడం వలననే తన జీవితం పెడత్రోవ పట్టిందని తెలుసుకుంటాడు. తనలో ఉన్న మూడు కళలు ఆలోచన, నిరీక్షణ, ఉపవాసములను ఆచరించడం ఇప్పుడు చాలా కష్టంగా గోచరించింది.

ఇంద్రియాల వెంట పరుగెత్తి, ఆత్మను నిర్లక్ష్యం చేసిన స్థితిని గుర్తుచేసుకుంటాడు. తనలో కలిగిన మార్పును గురించి ఆలోచిస్తూ ఉంటాడు. ఇప్పటి వరకు ఉన్న అహం ఈ రోజు చచ్చిపోయిందని గ్రహిస్తాడు. తన ముందు ప్రవహిస్తున్న నదిని చూస్తాడు. అది అతనిని ఎంతో ఆకర్షిస్తుంది. ఆ నది జరగబోయే విషయం చెప్తున్నట్టుగా కనిపిస్తుంది. నిరాశలో ఉన్న పాత సిద్ధార్థుడు ఆ నదిలో మునిగి పోయాడని, తొందరపడి ఆ నదిని వదిలిపోకూడదని అనుకుంటాడు.

నదికి దగ్గరగా ఉంటాడు. ఆ రోజు ఈ నదిని దాటించిన పల్లెకారి కుటీరానికి పోతాడు. ఇప్పటి వరకు ఒకరకం బ్రతుకు బ్రతికాడు. ఇప్పుడు కొత్త బ్రతుకు ఈ కుటీరం దగ్గరే మొదలుపెడతాడు' అని అనుకుంటాడు. నది వలన తను చాలా నేర్చుకోవలసి ఉందని గ్రహిస్తాడు.

పల్లెకారి దగ్గరికి వెళ్ళి 'నదిని దాటించమని, అతనికి తోడుగా ఉండనివ్వమని' వేడుకుంటాడు. అతడు సిద్ధార్థుడిని గుర్తుపడతాడు.

సిద్ధార్థుడు తన జీవితంలో జరిగిన సంఘటనల గురించి చెప్పే ప్రతిమాటనీ పట్టికాలి వాసుదేవుడు శ్రద్ధగా వింటాడు. వాసుదేవుడు చూపుతున్న ఆసక్తిని గమనించిన సిద్ధార్థుడు ఆశ్చర్యపోతాడు. వాసుదేవుడు సిద్ధార్థునితో "నదికి నీ మీద ప్రేమ ఉందని, నీతో మాట్లాడుతుందని" అంటాడు.

సిద్ధార్థుడు వాసుదేవునితో ఉండి పడవ నడపడం నేర్చుకుంటాడు. పడవ పని లేనప్పుడు పొలంలో పనిచేయడం, కట్టెలు కొట్టడం, బుట్టలు అల్లడం, అరటిగెలలను మాగపెట్టడం మొదలైన పనులను చేసేవాడు. అతడు చేసే ప్రతిపనిలోనూ ఆనందాన్ని అనుభవించేవాడు. ఇలా కొన్ని నెలలు గడిచిపోయింది. సిద్ధార్థుడు నదివలన ఎన్నో నేర్చుకున్నాడు. వినడం ఎలాగో నేర్చుకున్నాడు. నిశ్చలమైన మనస్సుతో, ఆత్మతో, ప్రతీక్షతో, కోరిక లేకుండా, తర్కబుద్ధి లేకుండా, అభిప్రాయాలు లేకుండా వినడం నేర్చుకున్నాడు.

కాలం అనేది ఒక వస్తువు కాదని, ఏది కూడా ఇదివరకు ఉంది, ముందు ఉంటుందని కాదని, ప్రతిది ఎప్పుడూ ఉంటూనే ఉంటుందని, ఒకే

సత్యమని సిద్ధార్థుడు తెలుసుకుంటాడు. నది వలన ఎన్నో వేల గొంతుకలను విన్న తరువాత చివరగా 'ఓం'కారము వినిపిస్తుందని వాసుదేవుడు అంటాడు. సిద్ధార్థుడు దానిని వింటాడు.

కాలం గడిచేకొద్దీ సిద్ధార్థుడి ముఖం వాసుదేవుడిలాగా తయారయ్యింది. ఇద్దరూ నది ఒడ్డున గంటలు గంటలు కూర్చునేవారు. నది వారితో సంభాషించేది. కొన్ని సంవత్సరాలు అలా గడిచిపోయింది.

బుద్ధభగవానుడికి అనారోగ్యంగా ఉందని, చివరిసారిగా అతడిని దర్శించాలని వెళుతున్న భిక్షుకుల ద్వారా ఆ విషయం విని సిద్ధార్థుడు బాధపడతాడు.

కమల తన పూర్వ జీవితాన్ని పూర్తిగా వదులుకుంది. తన తోటను బౌద్ధ భిక్షుకుల ఆశ్రమంగా మార్చివేసింది. బౌద్ధ ధర్మాన్ని అవలంబించింది. బుద్ధభగవానుడి గురించిన వార్త విని అతడిని దర్శించాలని బయలుదేరింది. ఆమె వెంట పదేళ్ళ కొడుకు కూడా ఉన్నాడు. కొంత

దూరం నడిచి నది ఒడ్డుకు వచ్చింది. పిల్లవాడు వెనక్కి వెళ్ళిపోదామని అంటాడు. ఒకచోట బట్టపరచి నిద్రపోయినప్పుడు నల్లని పాము ఆమెని కాటువేస్తుంది. ఎలాగో ఆయాసపడుతూ పడవ సమీపానికి వచ్చి పడిపోతుంది. పిల్లవాడి ఏడుపు విని వాసుదేవుడు ఆమెని గుడిసెలోకి తీసుకుని వస్తాడు. సిద్ధార్థుడు కమలని గుర్తుపడతాడు. సిద్ధార్థుకి కొడుకుని చూపించి, అతని చేతిలో మరణిస్తుంది. కొండపైన కమలకు చితిని పేరుస్తాడు.

తల్లి అంత్యక్రియలు అయిపోయే వరకూ పిల్లవాడు ఏడుస్తూనే ఉంటాడు. అతడిని ఓదార్చి ఇంటికి తీసుకుని వెళ్తాడు. సిద్ధార్థుడు పిల్లవాడిని ఆదరంగా చూసేవాడు. ఆ పిల్లవాడు ఎప్పుడూ చిరచిరలాడుతూ ఉండేవాడు. ఏ పనీ చేసేవాడు కాదు. పెద్దవాళ్ళని లక్ష్యపెట్టే వాడు కాదు. వాసుదేవుడి చెట్లపళ్ళన్నీ దొంగతనంగా కోసుకుని తినేవాడు. కొడుకు వలన సిద్ధార్థుడికి బాధ, దుఃఖము కలిగింది.

ఒకరోజు పిల్లవాడు విసిగించడమే కాకుండా అన్నం కుండలను పగలగొట్టడం చూసి

వాసుదేవుడు సిద్ధార్థునితో నా కొడుకు ఇక్కడ సుఖంగా ఉండలేడు, నగరానికి తీసుకొనివెళ్తా అని అంటాడు. సిద్ధార్థుడు వినిపించుకోడు. అతడికి పిల్లవాడి మీద ప్రేమా, తనకు కాకుండా పోతాడేమోనన్న భయమూ ఉంది. అందుకే పిల్లవాడిని వదులుకోలేకపోతాడు. పిల్లవాడు మర్యాదవిడిచి ప్రవర్తించినా సహించేవాడు. పైగా ఆదరం చూపేవాడు. ఒకరోజు సిద్ధార్థుడు కట్టెలు పోగుచెయ్యమని కొడుకుతో అంటాడు. "నేను నీ నౌకరును కాను. నువ్వే పోగుచేసుకో. ఏవో నేర్పిస్తా నీలాగా చేతులు ముడుచుకుని ఈ గుడిసెలో పడివుండాలని నా కోరిక. నా మీద కసి తీర్చుకోవడానికైనా సరే నేను దొంగతనం చేస్తాను, హత్యలు చేస్తాను. నువ్వు నా తండ్రివి కావు" అని కోపంగా ఎక్కడికో పరిగెత్తుకుని వెళ్ళిపోయాడు. సిద్ధార్థుడు నిశ్చలంగా నిలబడిపోతాడు.

ఆ రాత్రి ప్రొద్దుపోయిన తర్వాత పిల్లవాడు తిరిగి వస్తాడు. మరుసటిరోజు ఉదయం చూస్తే ఎక్కడా కనిపించడు. వాసుదేవుడు దాచుకున్న డబ్బుల మూటతోసహా కొడుకు వెళ్ళిపోయినట్టు గ్రహించిన

సిద్ధార్థుడు బాధపడతాడు. ఆతడు చిన్నపిల్లవాడు కాదని, ఆతని ఇష్టం వచ్చినచోటుకు వెళ్ళనివ్వాలని, ఆతని కర్తవ్యాన్ని ఆతనే నిర్ణయించుకున్నాడని, నవ్వుకోవలసిన విషయానికి దుఃఖిస్తున్నావని వాసుదేవుడు అంటాడు. సిద్ధార్థుడు ఏమీ సమాధానం చెప్పడు. కొడుకును వెతకడానికి బయలుదేరుతాడు. అడవిలో చాలాసేపు తిరిగి, కొడుకు నగరం చేరుకుని ఉంటాడని గ్రహించి, నగరానికి వెళతాడు. నగరంలో కమల తోటముందు నిలబడి గతాన్నంతా ఒక్కసారి గుర్తుచేసుకుంటాడు. అలాగే అక్కడే కూర్చుంటాడు. కొడుకు వీడిన మమకారం గుండెలో గాయాన్ని చేసింది. వాసుదేవుడు వచ్చి సిద్ధార్థుడిని తీసుకుని వెళతాడు.

చాలాకాలం సిద్ధార్థుడిని ఆ గాయం బాధపెడుతూనే ఉంది. అతడు ఆ నదిమీద ఎందరో ప్రయాణీకులను దాటిస్తూ ఉండేవాడు. ప్రయాణీకులతో ఉన్న పిల్లలను చూసి ఈర్ష్యపడేవాడు. మనుషులలాగా కాకుండా ఉండలేరనే, ఆదరంతో, ఆసక్తితో, ఆప్యాయంగా చూసేవాడు. వాళ్ళు చెప్పుకునే సంగతులను ఆసక్తితో వినేవాడు. తనకున్న

ఆత్మ సంస్కారం వాళ్ళకి లేకపోయినా సరే వారిని మాత్రం సోదరభావంతో చూచేవాడు. వాళ్ళ దర్పాలు కాని, అల్పభావాలు కాని అతనికి హేయంగా, నీచంగా తోచేవికావు. వాళ్ళని అర్థం చేసుకునేవాడు, ప్రేమ చూపేవాడు, గౌరవించేవాడు.

ప్రేమించటం ఉద్రేకితనం కావచ్చు. వివేకం కొరవడవచ్చు. కాని ఆ ప్రేమ వెనుక ఒక ప్రేరణ ఉంది. ఆ ప్రేమలో గాఢమైన ప్రాణశక్తి ఉంది. ఒట్టి ప్రేమ తృణీకరించ తగింది కాదని అనుకుంటాడు. ప్రేమ కోసమే మనుష్యులు బ్రతుకుతున్నారని, దేశాలు తిరుగుతున్నారని, యుద్ధాలు చేస్తున్నారని, ఎన్నో బాధలు పడుతున్నారని గ్రహించిన సిద్ధార్థుడికి వారిపై ఆదరం కలుగుతుంది. వాళ్ళ కోరికల్లోనూ, అవసరాలలోనూ జీవశక్తినీ, చైతన్యాన్నీ, బ్రహ్మపదార్థాన్నీ చూస్తాడు.

జీవితంలో ప్రతిక్షణమూ ఏకత్వాన్ని గమనిస్తూ, భావిస్తూ, దానినే ప్రకటిస్తూ ఉండగల రహస్యం కళే జ్ఞానం. ఆత్మ ఆ శక్తిని సంపాదించడానికి చేసే ప్రయత్నం సాధన. ఇదే జ్ఞానం. ఈ భావం సిద్ధార్థుడిలో నెమ్మదిగా పెరుగుతూ

వచ్చింది. ఈ భావమే వాసుదేవుని ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంది. ఈ ప్రపంచం నిత్యమైంది, పరిపూర్ణమైంది, ఏకమైంది. ఈ రహస్యాన్ని తెలుసుకోవడము, జీవితంలో సమత్వదృష్టిని కలిగి ఉండటము ఇదే జ్ఞాన లక్షణం. ఈ లక్షణం వాసుదేవుని ముఖంలో ముద్ర వేసినట్లుగా ఉంటుంది.

సిద్ధార్థుడికి కొడుకు మీద మమకారం తగ్గలేదు. ఒకరోజు ఆవేదన పట్టలేక పడవమీద నదినిదాటి ఆవతలి ఒడ్డుకు వెళ్ళాడు. నెమ్మదిగా పారుతున్న నదిని చూసి ఆనాడు తనకోసం తన తండ్రి బాధపడటము, అదే స్థితిలో నేడు తాను ఉన్నాడని గ్రహించడము, అదంతా ఒక విధి ఘటనలాగా జరగడం సిద్ధార్థుడిని ఆలోచింప చేస్తుంది. నది సిద్ధార్థుడిని చూసి విలక్షణంగా నవ్వుతుంది. సిద్ధార్థుడు వెనక్కి వెళ్ళిపోతాడు. ఇంకా గాయం బాధపెడుతూనే ఉంది. తన బాధను వాసుదేవుడితో చెప్పుకోవాలనే కోరిక సిద్ధార్థునికి కలుగుతుంది. వినడంలో నేర్పు కలవాడు వాసుదేవుడు. దేహంలో శక్తి సన్నగిల్లింది కాని ముఖంలో సంతోషము, శాంతి, స్థిమితత్వము

వెలుగుతూ ఉన్నవి.

సిద్ధార్థుడు వాసుదేవుడి పక్కన కూర్చుని, తన కొడుకు కనిపించకపోవడం వలన ఏర్పడిన గాయము, బిడ్డలతో కలిసి వెళ్ళే ప్రయాణికులను చూసి ఈర్ష్యపడటము, ఇలాంటి భావం కలగడం దోషమని తెలిసి తనలో తను పోరాడటము, ఆ రోజు నదిని దాటి ఇవతలి ఒడ్డుకు వెళ్ళడము, తండ్రి జ్ఞాపకం రావడం, నది ఉపహాస్యంగా నవ్వడము అన్నీ ఇంతా చెప్తాడు. వాసుదేవుడు ప్రశాంతంగా వింటాడు. సిద్ధార్థుడిని నది వద్దకు తీసుకుని వెళతాడు. 'నది నవ్వు' సరిగ్గా వినమంటాడు. తండ్రి బొమ్మ, తన బొమ్మ, కొడుకు బొమ్మ ఒకదానితో ఒకటి కలిసి ప్రవాహంలో కొట్టుకొనిపోతూ అన్నీ నదితో అదృశ్యమైపోయినవి. ఆశలతో, వాంఛలతో, బాధలతో బ్రతికిన అందరికి గమ్యస్థానం ఆ నదే. ఆ నది గొంతుకలో ఆశ, వాంఛ, బాధ నిండుకొని ఉన్నవి. నీరు ఆవిరిగా పైకి పోతుంది. వానగా నేలమీద పడుతుంది. సెలయేరవుతుంది. నదవుతుంది. ఇలా ప్రవహిస్తూ ఉంటుంది. ఆ నది గొంతుకలో సంతోషము,

దుఃఖితము, మంచి, చెడు, నవ్వు, ఏడుపు ఒక వేయి ధ్వనులు మోగుతూ ఉన్నవి.

సిద్ధార్థుడు అన్ని గొంతుకలను జాగ్రత్తగా వింటాడు. వినడం ఎలాగో పూర్తిగా నేర్చుకున్నాడు. సంతోషధ్వని, దుఃఖధ్వని, బాధధ్వని, ప్రేమధ్వని, పురుషధ్వని, అన్ని విడదీయ రాకుండా ఉన్నవి. ఆ ధ్వనులన్నీ ఒకదానితో ఒకటి పెనవేసుకుని ఉన్నవి. అన్ని ఆశలు, అన్ని ధ్వనులు, అన్ని గమ్యాలు, అన్ని దుఃఖాలు, అన్ని సుఖాలు, అన్ని శుభాలు, అన్ని అశుభాలు అన్నీ కలిసిందే ఈ ప్రపంచం, ఈ సంసారం. అన్నిటినీ విన్నప్పుడు ఆ వేయిగొంతుకల పాట సిద్ధార్థునికి ఒక్క మాటలో మోగింది. ఆ మాట "ఓంకారం". అనగా పరిపూర్ణం.

ఆ క్షణం నుండి సిద్ధార్థుడు తనవిధితో పోరాటం మానాడు. జ్ఞానం వలన శాంతి లభించింది. రాగద్వేషాల సంఘర్షణ అంతరించింది. జీవితంతో సామరస్యం కుదిరింది. సర్వభూత ప్రేమ కలిగింది. నదీ ప్రవాహంలో లీనమైనాడు. సర్వైక్య భావం ప్రాప్తించింది.

సిద్ధార్థుడిలో మార్పుకై ఎదురు చూసి ఆతని కళ్ళలో జ్ఞానతేజస్సు కనిపించగానే వాసుదేవుడు సిద్ధార్థుని దగ్గర, నది దగ్గర సెలవు తీసుకుని సర్వైక్యస్థితిలోకి వెళ్ళడానికి అడవిలోకి వెళ్ళిపోయాడు. ఆతని నడకలో శాంతి, ముఖంలో పరమసుఖం, ఆకారంలో తేజస్సు నిండి ఉన్నవి.

గోవిందుడు ఇంకా శాంతి కోసం అన్వేషిస్తూ యాత్ర సాగిస్తూనే ఉన్నాడు. ఈ యాత్రలో ఆతడు నదిని దాటించే సరంగు గురించి, ఆతడి విజ్ఞానం గురించి ఎన్నో వార్తలు విన్నాడు. స్వయంగా నది దగ్గరికి వెళ్ళి సరంగుని చూసాడు. 'నీకు శాంతి లభించిందా? ఎంతగా అన్వేషిస్తున్నా నాకు శాంతి లభించడం లేదు' అన్నాడు. దానికి సరంగు 'అన్వేషిస్తున్న వారికి అన్వేషించేది లభించదు. ఎందుకంటే వారు ఏదో ఒక ప్రత్యేక ధ్యేయంతో మాత్రమే అన్వేషిస్తూ, మిగిలిన విషయాలు అర్థం చేసుకోరు. అనుక్షణం జీవితం తెలియపరిచే ఎన్నెన్నో అంశాలు వారి మనసులకే అంటవు. ఉదాహరణకి కొన్ని సంవత్సరాల కిందట మళ్ళీ నిద్రిస్తున్న ధనిక వ్యాపారి సమక్షంలో రక్షగా

కానీ నువ్వు కూర్చున్నావు. అయినా నువ్వే అతన్ని గుర్తుపట్టలేదు' అని అన్నాడు. ఆ మాటలు వినగానే గోవిందుడు ఆ సరంగును సిద్ధార్థుడిగా గుర్తించాడు. సిద్ధార్థుడికి శాంతి లభించినట్లు అర్థంచేసుకున్నాడు.

"నువ్వు శాంతిని సాధించావు. ఈ సాధన వెనుక ఏదైనా సిద్ధాంతం ఉన్నదా? నువ్వు దానిని ప్రజలకు బోధిస్తావా?" అని గోవిందుడు ప్రశ్నించాడు. 'నాకు సిద్ధాంతాలతో నిమిత్తం లేదు. సృష్టిలోని ఏకత్వాన్ని అర్థం చేసుకోగలిగాను. పాపపుణ్యాలు, సంసారనిర్వాణాలు ఏ ఒక్కటీ ప్రత్యేకంగా సత్యమూ కాదు. అసత్యమూ కాదు. అన్నీ కలిసిందే జీవితం' అన్నాడు సిద్ధార్థుడు. గోవిందుడికి సరిగ్గా అర్థం కాలేదు. సిద్ధార్థుడి ఆదేశాన్ని అనుసరించి గోవిందుడు సిద్ధార్థుడి నుదిటి మీద చుంబించాడు. అర్జునుడికి శ్రీకృష్ణుడి విశ్వరూపం సాక్షాత్కరించినట్లు గోవిందుడికి సృష్టిలోని అనంతత, ఏకత సాక్షాత్కరించాయి. ఏదీ నాశనం కావటం లేదు. స్వరూపాలు మారుతున్నాయి. పాపం ఉంది. శిక్ష ఉంది. ఎప్పుడో పుణ్యంగా పరిణమిస్తుంది. ఆ పుణ్యభావన పాపంగా పరిణమించదని చెప్పడానికి వీలులేదు. ఇలా

ఇన్ని భావాలు ఒకదానిలో ఒకటి కలిసిపోతున్నాయి. ఇన్నీ కలిసి అద్భుతమైన ప్రేమలో లయిస్తున్నాయి. ఆ క్షణంలో గోవిందుడికి తాను జీవితంలో ఎంతో అపురూపంగా భావించేదేదో సాక్షాత్కరించినట్లయ్యింది. ఇదే ప్రేమ. మానవ ప్రేమ. విశ్వప్రేమ.

## వీరేంద్రనాథ్ 'ఆనందో బ్రహ్మ' - కథాసారాంశం

(ప్రేరణపొందిన ఇతివృత్తాన్ని అనుసరించిన నవల)

క్రీ.శ. 21వ శతాబ్ది నాటికి మొత్తం ఆంధ్రదేశంలో సంక్షోభయుగం ప్రారంభమవుతుందని, లేజర్ కిరణాల ఉపయోగం ముమ్మరంగా సాగుతుందని, ఆధునికత శృతిమించి మానవ సంబంధాలు పూర్తిగా మరుగున పడిపోతున్నాయని, నైతికవిలువలు పూర్తిగా తారుమారు అవుతాయని ఊహించి ఈ నవల ప్రారంభించాడు రచయిత. ఆంధ్రదేశంలో ఒక ప్రాంతంలో కథ మొదలవుతుంది. ఈ నవలని జ్ఞాపకాలతో మొదలుపెట్టాడు రచయిత.

భరద్వాజ మనసంతా చికాకుగా ఉంటుంది. అతని కారు రాజీవ్ అవెన్యూవైపు వెళుతూ ఉంటుంది. 2038లో జరిగిన సంఘటనలను గుర్తుచేసుకుంటాడు. అతడు ఆంధ్రదేశపు మొట్టమొదటి మెగ ప్రొఫెషనల్ రైటర్. 20 సంవత్సరాల క్రితం వరకు అతడు ఫ్యామిలీ ప్లానింగులో పనిచేసాడు. క్రీ.శ. 2024లో ఎ.జె.పి. (ఆంధ్ర జనతా పార్టీ) అధికారంలోంచి తప్పుకుని యంగ్ టర్క్స్ అధికారంలోకి వచ్చాక అతడు ఉద్యోగంలో నుండి తొలగించబడ్డాడు. కుటుంబనియంత్రణా రంగంలో తనకున్న అనుభవంతో

నవల వ్రాసాడు. అది విజయవంతం కాబోతున్న సమయంలో ప్రభుత్వం అతడిని అరెస్టు చేసింది. కాని కోర్టు అతని రచన రాజ్యాంగ విరుద్ధంకాదని భావించి అతడిని విడుదల చేస్తుంది. సరిగ్గా అప్పుడే 'ఒక బ్యాంకుని భూగర్భం లోంచి ప్రవేశించి ఎలా దొంగతనం చేయవచ్చు' అనే నేపథ్యంలో అతడి రెండవ నవల విడుదల అయ్యింది. అప్పటినుండి అతనికి తిరుగులేక పోయింది. ఇనకంటాక్స్ తప్పుకోవడానికి 'భరద్వాజ అండ్ కంపెనీ' అనే సాహిత్య సంస్థను స్థాపించి సాహిత్యాన్ని ప్రొఫెషనలైజ్ చేసాడు.

క్రీ.శ. 2042లో మొదటిసారి ఎదురు దెబ్బ తగిలింది. వరుసగా మూడు నవలలు ఫెయిల్ అయ్యాయి. కారు ఆఫీసు దగ్గర ఆగుతుంది. తన ఆఫీసు ఉన్న అంతస్తుకి చేరడానికి లిఫ్టు ఎక్కాడు. లిఫ్టులోని టి.వి.లో "రిప్ త్రి మర్డర్" సినిమా వస్తోంది. ఆ సినిమా 200రోజుల నుంచి విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ప్రజల అభిరుచి మారిందనడానికి అదే సత్యం. ఏ సమస్యకైనా సమకాలీనతే తప్ప మరో ప్రాముఖ్యత లేదని అతడి నమ్మకం.

యస్. యస్. ఎ. అంటే సిట్యుయేషన్ అండ్ సైకాలజీ అనాలిసిస్ ఇనిస్టిట్యూట్. ఏ వ్యవహారాన్నైనా విపులంగా పరిశీలించి సలహా ఇవ్వగల సంస్థ. తన రచనలు ఎందుకు ఫెయిల్యూర్ అవుతున్నాయో చెప్పమని భరద్వాజ ఆ సంస్థకి అప్లికేషను పెడతాడు. సెక్రెటరీ అపర్ణ యస్.యస్.ఎ. వారినుండి ఫోన్ వచ్చిందని ఆరోజు మధ్యాహ్నం కలుసుకోవచ్చునని చెబుతుంది. భరద్వాజ యస్.యస్.ఎ.కి వెళతాడు. సైకాలజీ డాక్టర్ కీర్తి అతడిని ప్రశ్నిస్తాడు. దాదాపు నెల గడుస్తుంది. కీర్తి కాకుండా మరో ఇద్దరు కూడా అతడిని ఇంటర్వ్యూ చేస్తారు. ఇష్టంలేకపోయినా కానీ వారికి తన వ్యక్తిగత విషయాలన్నిన్ని వివరిస్తాడు.

భరద్వాజకి ఇద్దరు కొడుకులు ఒక కూతురు. అతడి భార్య సి.వి.టి. సంస్థలో పని చేస్తుంది. కూతురు ఎలక్ట్రానిక్ కంపెనీలో పనిచేస్తుంది. జీతం అంతా తెచ్చి ఇంట్లో ఇచ్చేస్తుంది. పెద్దకొడుకు చదువుకునే రోజుల్లో మొదలైన వ్యథతో డ్రగ్స్‌కి అలవాటుపడి ఆత్మహత్య చేసుకున్నాడు. 2025 సం॥లో

చాలామంది ఇలాగే చనిపోయారు. ఇదే కథాంశంతో భరద్వాజ వ్రాసిన 'నా హత్యకి హంతకుడు' నవల హిట్ అయ్యింది. రెండో కొడుకు ఇన్స్పెక్టర్. కాలేజీలో విద్యార్థులు ఆయుధాలను క్లాసులలోకి తీసుకుని వెళ్ళకుండా చూసే బాధ్యత అతనిది.

ఆ రోజు తల్లి, తండ్రి, కూతురు ముగ్గురు కూర్చుని భోంచేస్తారు. ఇలా కలిసి చేయడం చాలా అరుదు. కూతురు తండ్రిని అబార్షన్‌కి డబ్బు అడుగుతుంది. కూతురు బాధ్యతారహితంగా ప్రవర్తించినందుకు భరద్వాజ ఆశ్చర్యపోతాడు. ఆస్పత్రి విషయం అంతా చూసుకుంటానని కూతురికి హామీ ఇస్తాడు. భార్యకి కూతురి విషయం చెప్పి సలహా పుచ్చుకుని అంటాడు. 'స్టూడెంట్స్‌లోని ఒకడికి గ్రెనేడ్ అక్రమైచేపవని పట్టుకునే సమయంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కాలికి బుల్లెట్ తగిలిందని' కొడుకు హాస్పిటల్ నుంచి ఫోన్ చేస్తాడు. ఈ వంకతో కొడుకుతో ఒకటి రెండు గంటలు గడపవచ్చునని అనుకుని హాస్పిటల్‌కి బయలుదేరుతాడు. ఇక్కడికి పోలీసు కమిషనర్ కూడా వస్తాడు. కొడుకు వాళ్ళని ఎలా పట్టుకున్నాడో వివరించి, అదంతా

ఒక రచనగా ఎందుకు చేయకూడదని అంటాడు. పోలీసు కమిషనరే భరద్వాజ రచనలని పొగుడుతాడు. తన కాలులో భరద్వాజని రమ్మనడానికి కారణం ఉందని అంటాడు. ఫ్రాన్స్‌కి, రష్యాకి మధ్య చర్చలు జరుగుతున్నాయని, శ్రీలంక విషయంలో మనదేశం పట్టుసడలించి దానికి యురేనియం ఫ్యాక్టరీ ఉన్న మనరాష్ట్రంమీద న్యూక్లియర్‌బాంబు ప్రయోగించబోతోందని, ఎంత దూరం వీలయితే అంతదూరం వెళ్ళిపొమ్మని కమిషనర్ అంటాడు. భరద్వాజ మూడోప్రపంచ యుద్ధంనాటి సంగతులను గుర్తు చేసుకుంటాడు. భార్యకి, కొడుక్కి ఫోన్లు చేసి 6 గం॥ల వరకే ఇంట్లో ఉండమని చెప్తాడు. అతడిలోని అలజడిని కూతురు గుర్తిస్తుంది. ఇంతలో మొసలి వాళ్ళ వసతి గృహం నుంచి ఆంద్రీ రామోవిచ్ చనిపోయినట్టు సమాచారం వస్తుంది. అతడికి ఆంద్రేతో అంతగా పరిచయం లేదు. కొడుక్కి, భార్యకి ఉన్నచోటికి రమ్మని ఫోన్ చేసి, చెప్పి, కూతురిని తీసుకుని వెళ్ళి కావలసిన ఏర్పాట్లుచేసి ఎలక్ట్రికల్ క్రియేషన్ ద్వారా శవాన్ని బూడిద చేయిస్తాడు. ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని దేశం వదిలి వెళ్ళవలసివస్తే తన

వెంట తండ్రిని కూడా తీసుకుని వెళ్ళాలని ఆలోచించనందుకు బాధపడతాడు.

చీకటి నాలుగైదు గంటలు మాత్రమే ఉండే ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన విని యావత్తు ప్రపంచం గోలపెడుతుంది. ఫ్రాన్సుకి, రష్యాకి మధ్య చర్చలు విఫలమయ్యి, రష్యా విమానాలు పారిస్ పై బాంబింగ్ జరిపిందనే వార్తని వింటారు. పారిస్ టవర్ కూల్చేసారని విని కూతురు ఏడుస్తుంది. మనుష్యులు పోతేనే క్రియేషన్స్ కి పంపించేసి వస్తున్నప్పుడు, ప్రాణంలేని వస్తువులు పోతే ఏడవడం దేనికని కొడుకు అంటాడు. కొడుకు అన్న మాటలు విని భరద్వాజ ఆలోచనలో పడతాడు.

యస్. యస్.ఎ. సంస్థ భరద్వాజ కేసుతో ఓటమిని చవిచూస్తుంది. ప్రొఫెషనల్ రైటర్ నుండి ఈకగోని సంతృప్తి పరచాలన్న అంశంపైన భరద్వాజ వెళుతున్నట్టు డాక్టర్ శర్మ అంటాడు. అతని అభిప్రాయం తప్పని, అతను ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చి తయారుచేసిన 12th జనరేషన్ కంప్యూటర్ ద్వారా నిరూపిస్తాడు.

చిప్స్ యూజ్ గురించి తెలియని వారు

ఉండరు. బాక్టీరియాఫ్ పేటెంట్‌ని రిజిస్టర్ చేయించి ఎన్నో కోట్లు సంపాదించాడు. న్యాయవాదస్తులకు కూడా డాక్టరేట్ ఉండాలనే అతడి వాదనతో ఆర్.ఎ.పి.ఇ. (రాయల్ అకాడమీ ఆఫ్ ప్రొఫెషనల్ ఎంటర్ ప్రెన్యూర్స్) స్థాపించబడింది. బిజినెస్‌కి సంబంధించిన మనిషి అని తెలిపేది డాక్టరేట్ కాబట్టి 'బిస్' అని పేరుకి ముందు తగిలించుకోవచ్చు. 2020సం॥లో రాయల్ అకాడమీవారు తమ మొదటి డాక్టరేట్‌ని యాజికి ప్రదానించింది.

యాజీ ఆఫీసులో ఉన్నంత వరకూ అందరూ యంత్రాల్లాగా పనిచేస్తారు. యాజీ కళ్ళలో తెలివితేటలతోపాటు, రవ్వంత విషాదంతో కూడిన ఆర్ద్రత కూడా ఉందన్న విషయం చాలా మందికి అర్థం కాదు. దేశంలో ఉన్నవాళ్ళలో బాగా ప్రఖ్యాత ప్రొఫెషనల్ అయిన రచయిత భరద్వాజ గురించి వివరాలను సేకరించమని సెక్రెటరీతో అంటాడు.

కారుని దింపి భరద్వాజ ఇంటికి వచ్చేసరికి రాత్రి పన్నెండవుతుంది. వెలతోబుల క్రితం సూపర్‌బజార్ నుండి తెచ్చిన అన్నం, కుక్కగొడుగులతో చేసిన కుర్మాలాంటి పదార్థాలను చూసి భార్యవైపు

చేసుకుంటాడు. ఆ రాత్రి మాఫియా వారి ఇంటిమీద దాడి చేస్తుంది. భరద్వాజను కలుసుకోవడానికి వచ్చిన యాంజీ అతడిని రక్షిస్తాడు.

భరద్వాజని కథ వ్రాసి పెట్టమని యాంజీ అడుగుతాడు. 'యాభై సంవత్సరాలక్రితం తన జీవితంలో ఒక మంచుతెరలా ప్రవేశించి వెళ్ళిపోయిన ఆమెకి రచన ద్వారా సంకేతాన్ని అందించాలని, అది చదివి ఆమె ఎక్కడున్నా బయటకి రావాలని' యాంజీ అంటాడు. 'అందం ప్రసక్తిలేదని, ఆమె తనకంటే ఆరేడేళ్ళు పెద్దదని, ఒక సెంటిమెంటుకోసం ఆమెని కలవాలని ఉందని' అంటాడు. కారులో కూర్చుని కథంతా వివరిస్తాడు. పదారురోజుల్లో ఇస్తానని భరద్వాజ అనగానే యాంజీ ఆశ్చర్యపోతాడు. అనుకున్నదానికంటే వారం రోజులు ఎక్కువతీసుకుని భరద్వాజ నవల పూర్తి చేస్తాడు. ఆ స్క్రిప్టుని చదివిన యాంజీలో ఎలాంటి భావాన్ని చదవలేకపోతాడు భరద్వాజ. తన కంప్యూటర్ కూడా ఆ నవల సక్సెస్ అవుతుందని చెప్పిందని అంటాడు. యాంజీ అతని కంప్యూటర్ని పరిశీలిస్తాడు. 'పగ - ద్వేషం - సుఖాంతం' అనే కథాంశంతో వచ్చిన గొప్ప

రచన రామాయణం అని, రొమాన్స్, పగ, ప్రతీకారం, కరుణ, బీభత్సం ఉన్న గొప్ప రచన భారతం అని యాహూ అడిగిన ప్రశ్నలకి కంప్యూటర్ సమాధానం చెప్తుంది. తన అనుభవాలను ఒక పూలమాలగా గుచ్చుమని ఇస్తే దాన్ని ఒక చచ్చు-చౌకబారు రచనగా చేసినందుకు భరద్వాజని తిట్టి ఆ స్క్రిప్ట్‌ని కాల్చేస్తాడు. భరద్వాజలో రకరకాల ఆలోచనలు కలుగుతుంది. డబ్బు తిరిగి ఇచ్చేయ్యాలి అని అనుకుంటాడు.

భరద్వాజని కీర్తి కలుస్తాడు. ఒక స్కూల్ క్విజ్‌లో Antiaging pill (వృద్ధాప్యపు ఛాయలు లేకుండా చేసేది) వస్తే ఎలా ఉంటుంది? అనే ప్రశ్నకి 6వ తరగతి పిల్లలు ఆత్మహత్యలు ఎక్కువ అవుతాయి, కుటుంబం అన్న పదం పోతుంది, భూమి అంతా అయిష్టం ఏర్పడుతుంది అనే సమాధానాలు వ్రాసారని కీర్తి అంటాడు. భరద్వాజ అయోమయంగా చూస్తాడు.

మరుసటిరోజు కూతురికి ఆపరేషన్ అని భారతితో అంటాడు. ఇంటికి కంప్యూటర్ సర్వీస్ ఏర్పాటు చేయాలా? వద్దా? అనే చర్చ వారిమధ్య వస్తుంది. వద్దని కూతురు, కొనమని భార్య అంటారు. ఇంటికి

కంఫర్టబుల్‌గా చెప్తే మనం మనంగా బ్రతకటం ఎందుకని కొడుకు వాదిస్తాడు. కొడుకులో ఒక కొత్త కోణాన్ని చూస్తాడు భరద్వాజ. రాత్రి కూతురి ఏడుపు విని వచ్చి ఓదారుస్తాడు. ఆ అబ్బాయి ఎవరో చెప్పమని అడుగుతాడు. కూతురు ఈ ప్రశ్న మూడే అడగాల్సి ఉండదని, మా ఈ తరం ప్రేమ రాహిత్యంతో అల్లాడిపోతుందని అంటుంది. కూతురి సమస్యని పరిష్కరిస్తానని, ఇట్ల సమస్యలేవైనా ఉన్నా తనకి పరిష్కారం దొరికిందని అక్కడినుంచి వెళ్ళిపోతాడు. మరుసటిరోజు యాంకో ఆఫీసుకి వెళ్ళి కథని మళ్ళీ వ్రాస్తానని అంటాడు. ఆర్నెళ్ళ తరువాత కలుస్తానని, ఇది వ్రాస్తున్నది తనకోసమని చెప్పి వెళ్ళిపోతాడు.

కొన్నిరోజుల తర్వాత అనుమతి దొరికినందే ముందుగానే రచనని పూర్తిచేస్తాడు. అది చదివిన యాంకో చలించిపోతాడు. యాంకో చెక్కుఇస్తే తన రచన మూలంగా ఆతనికి నష్టం రావడం ఇష్టంలేదని, ఈ రచనకి కమర్షియల్ విలువలేదని అంటాడు. ఈ కాపీని దాదాపు అన్ని పత్రికలకి చూపించానని, ఎవరూ వేసుకోవడానికి ముందుకు రాలేదని భరద్వాజ అంటాడు. భరద్వాజ రచనలని వెనువెంటనే వేసుకునే ఎడిటర్లూ, పబ్లిషర్లేమన్ మేనేజరని

పిలిపించి యాజీ అడుగుతాడు. తమ కంపెనీలోకే దాన్ని సోమయాజులవారి రచనగా వేస్తున్నామని అంటారు. వారి ఆఫీసుకి వెళ్ళి కంపెనీవాళ్లకేసి పరిశీలిస్తాడు. యాజీ పత్రికలో కొన్ని పేజీలను అడ్వర్టైజ్మెంట్‌కి బుక్ చేసుకుని, అందులో భరద్వాజ రచనని సీరియల్‌గా ప్రచురించమని వారికి చెప్తాడు. నవలకి పేరు పెట్టమని అడుగుతాడు యాజీ. 'వయసు ఉత్పలమాల' అని అంటే రొమాన్సు అంతకన్నా అంతర్వాహిని అయిన వేదాంతం రెండూ కలిసినట్టు పేరు పెట్టమని అంటే వెంటనే భరద్వాజ 'ఆనందోబ్రహ్మ' అంటాడు. యాజీ మెచ్చుకుంటాడు. ఆనందోబ్రహ్మ సీరియల్ ప్రారంభమవుతుంది.

గోధూళివేళ! పడవొచ్చి ఒడ్డున ఆగగానే సోమయాజి క్రిందికి దూకుతాడు. అతని గురించి ఎదురుచూస్తూ ఉంటాడు తాతయ్య. రాజమండ్రి నుంచి ఆటోగాళ్ళు రావడం వలన ఆలస్యమయ్యిందని యాజీ అంటాడు. యాజీ సైకిల్ మీద కూర్చున్నాక ఇద్దరూ బయలుదేరుతారు. గోదావరితో యాజీ ఎన్నో కబుర్లు చెప్తుంటాడు. గోదావరి కూడా యాజీతో ఎన్నో కబుర్లు చెప్తుంది. పల్చటి గరిక పరకల్ని మునిపంటి కొరికి కొరికి ఉలిసిన లేడిపిల్ల తన

వగ్గరకు ఫెంగు ఫెంగున వచ్చిన త్రైనం నుంచో- పదివేల నూర్లిప్రైనలు తమవైన కారణంగా అత్త ఆరడి భరించలేక తనలో పక్కనైన కొత్తకోడలి కాళ్ళపారాణి ఎఱుపు కళ్ళలో కథ వరమూ యాచికి చెప్పేది.

క్లాసులో జరిగిన సంగతి

తాతయ్యకి చెప్తాడు. తెలుగులో నాచనని మించిన కవిలేడని మాస్టారు చెప్పాడని, దానికి తాను నాచన కంటే పోతన గొప్పవాడని, నాచన యుద్ధఘట్టంలో శృంగారాన్ని వర్ణించాడని అది తప్పని చెప్పానని అంటాడు. అది విని తాతయ్య యాచి పెద్దవాడయ్యాడని, ఇక తన దగ్గర పడుకోవలసిన అవసరం లేదని అంటే, ఆ ఒక్కరాత్రి పడుకుంటానని యాచి తాతయ్యని ఒప్పిస్తాడు. సుడులు తిరుగుతున్న గోదావరిని చూడగానే యాచికి అంతర్లీనం కలగాంగారి ఆవుని సుడి లోపలికి లాగేసిన సంఘటన గుర్తుకువస్తుంది.

సైకిల్ గ్రామంలోకి ప్రవేశిస్తుంది.

చిన్న గ్రామం అది. కాలువ ప్రక్కన పెద్దఇల్లు వారిది. తాతయ్యకి ముగ్గురు తమ్ముళ్ళు, ఆరుగురు కూతుళ్ళు. తమ్ముళ్ళు, ఇద్దరు అల్లుళ్ళు వారితోనే ఉంటారు. మిగిలిన

వారు గోదావరికి ఇవతల పట్నంలో ఉంటారు. తాతయ్య కొడుకు కోడలు యాజీ పండగొస్తే అందరూ కలుసుకుంటారు. సైకిల్ దిగుతున్న యాజీని చూసి పెద్దక్కయ్య కూతురు నవ్వుతుంది. యాజీకి కోపం వచ్చి తాతయ్యతో 'ఎవ్వరికంటే ఒక్కడికి రావని, తన తెలుగువాచకం వెనుక 'తాతయ్య తోక' అని ఎవరో వ్రాసారని' అంటాడు. ఇలా వ్రాసింది ఎవరో కనుక్కోమంటాడు. తాతయ్య. పంతులుగారి నుంచి కబురువస్తే ఒక్కడికి వెళతారు ఇద్దరూ. పంతులు పక్షవాతంతో మంచంలోనే ఉంటాడు. దేవాలయంలో అర్చనలు, అభిషేకాలు చూస్తూ తమ ఇంట్లోనే ఉంటున్న చిన్నమ్మ కొడుకు కృష్ణుడు ఇప్పుడు హక్కుల గురించి మాట్లాడు తున్నాడని చెప్పి పంతులు బాధపడతాడు. తాతయ్య అతన్ని ఓదారుస్తాడు. అప్పుడే వచ్చిన కృష్ణుడిని పక్కకి తీసుకువెళ్ళి మాట్లాడుతాడు. తనమాట విన్నట్లైతే అతడిని మారుస్తానని, లేకపోతే శాపమై దహిస్తుందని పంతులుతో చెప్పి సమాధానం చెప్పకుండా సాగిపోతాడు. ఒక చిన్న విషయానికి తాతయ్య మౌనంగా, గంభీరంగా ఉండటం చూసి యాజీ ఆశ్చర్యపోతాడు. తన పుస్తకంలో 'తాతయ్యతోక' అని చిన్నత్తయ్య రాసిందని

కనుక్కున్నావని అంటాడు. కృష్ణుడిని తీర్థానా తాతయ్యని అని అడుగుతాడు. మనిషిని కలిపి ఉంచేది మానవత్వం అని, అదే ముఖ్యమని తాతయ్య అంటాడు. కృష్ణుడిలో మార్పు వస్తుంది. ఆ రాత్రి కృష్ణుడు వచ్చి తాతయ్యని క్షమించమని అడుగుతాడు. తాతయ్య మాటలవల్ల మారిన కృష్ణుడిని యాకో ఆశ్చర్యంగా చూస్తాడు. 'నీ మాటలకి అంత శక్తి ఉందా?' అని తాతయ్యని ప్రశ్నిస్తాడు. తన మాటలకి శక్తి లేదని, మనిషి మనసంతటిలో ఉన్నాడని, ఇంకా పూర్తిగా స్వార్థం వైపు వెళ్ళిపోలేదని, అటూఇటూ ఊగుతున్న త్రాసుని యథాస్థానానికి తేవడానికి ప్రయత్నించానని అంటాడు. అందరం ఒకటి అన్న తరం నుంచి- నేను నా కుటుంబం ఒకటి అనే ఆలోచనవైపు మనిషి వెళుతున్నాడని, అది 'నేను- నేనొక్కణ్ణే' అనే ఆలోచనకి దారితీస్తుందని అంటాడు.

ఆరోజు సంక్రాంతి. ఊరంతా సందడిగా ఉంటుంది. తాతయ్య, యాకో స్నానానికి రేవుకి బయలుదేరుతారు. గోదావరిని చూస్తే యాకోకి తల్లి గుర్తుకువస్తుంది. తాతయ్యలోనే తల్లిని చూస్తాడు. పండగలో విశేషమేమీ లేదని, ఆ సందర్భంగా అందరూ కలుసుకోవడమే విశేషమని తాతయ్య అంటాడు. స్నానానికని రేవులో దిగిన యాకో స్నేహితులతో

పోతూ పట్టుకుని ఉవ్వెత్తుగెత్తుకొ వెళుతూ సుడిలో చిక్కుకుంటాడు. తాతయ్య రావటంగంటే కురుక్షేత్రుడిలా, ఒక ప్రభంజనంగా వెళ్ళి యాజిని రక్షించి, ఆ సుడిలో తాను చిక్కుకుని చనిపోతాడు. తాతయ్య చావుకి నిప్పంటించినప్పుడు యాజికి అనేక సంఘటనలు గుర్తుకువస్తాయి. కర్మరాజును బ్రాహ్మణుడితో దేవుడి గురించి చర్చ వస్తుంది.

పదోరోజు వచ్చిన బంధువులు బట్టలు సర్దుకోవటం ప్రారంభిస్తారు. పదకొండోరోజు మొట్టమొదటిసారి యాజి మనుషుల్లో ఉండే స్వార్థాన్ని చూస్తాడు. బంధువులంతా మాట్లాడుకుని యాజిని ఆఖరి అల్లుడు పట్నం తీసుకునిపోయేటట్లు నిర్ణయిస్తారు. యాజిని ఒక్కమాట కూడా అడగరు. పిల్ల గోదావరి ఉరోదిని నిశ్శబ్దంగా ఒదారుస్తుంది. ఊరు దాటుతుండగా కృష్ణుడు వచ్చి యాజి చేతిలో పదిరూపాయలు పెడతాడు. తాతయ్య కృష్ణుడి మనస్సులో నాటిన బీజం ఇంత తొందరగా మహావృక్షమై కనిపిస్తుంటే చూసి యాజి కళ్ళలో నీళ్ళు వస్తాయి.

పట్నం వాతావరణంలో యాజి ఇమడలేక సతమతమవుతాడు. యాజిని తీసుకునివచ్చిన అల్లుడిపేరు రంగారావు. నాలుగిళ్ళ వాటాలో కుడిప్రక్కన

ఉంటాడు. ఆతడికి ఇద్దరు పిల్లలు. ఆడపడుచు విధవవ్వ ధనమయింటే కూడా గత్యంతరంలేక ఆ ఇంట్లో ఉంటుంది. ఇంటిమనిషి స్థాయిలో ఆమె చూడబడుతుంది. పనికి సహాయంగా ఉంటాడని రంగారావు యాదిని తీసుకుని వస్తాడు. ఆ ఇంటికి ప్రక్కనే రంగారావు, అన్నగారి కుటుంబం ఉంటుంది. గందర సంసారం. అన్నగారి భార్యలో స్త్రీ తాలూకు సున్నితత్వమే కనిపించదు. రాజు ఆమె పెద్ద కొడుకు. ఏడవతరగతి ఎన్నో సంవత్సరాలనుంచి చదువుతున్నాడు. ఆ వీధికే నాయకుడిలా తిరుగుతుంటాడు. అతడి చెల్లెలు వైదేహి. ఆమె ఆ వీధిలో చిన్న కుర్ర రచయిత చంద్రం ప్రేమలో మునిగివుంది. ఆ ఇంట్లో మేడ భాగంలో ఆ అన్నదమ్ముళ్ళ నాన్నగారు ఉంటారు. భార్య పోయింది. వంటింట్లో ఆడవాళ్ళతో కబుర్లు చెప్తే అదేదని చూసిన యాదికి తాతగారి గంభీరత్వం గుర్తుకువస్తుంది. మిగిలిన నాలుగోభాగం అద్దెకిఇచ్చి దాన్ని సమంగా ఆ తండ్రీకొడుకులు పంచుకుంటారు. ఎవరి సంపాదన వారిదే. కంచుమన్నలు కలిసి ఉన్నా మనసుల్లో మాత్రం విడిగా ఉండే ఇంటికి వచ్చి చేరుతాడు.

ఒక చిన్న గది చూపిస్తారతనికి.

విశాలమైన గోదావరి తన్నెలాంటి ఇంటినుంచి ఇరుకు కాలువలోకి వచ్చిన అనుభూతి కలిగిందతనికి. నా పేరేమిటని ఒకలాంటి అధికారంతో రాజా నోటినుంచి వచ్చిన ప్రశ్నకి మాంజీ తడబడుతూ సమాధానం చెప్పడంతో మాజీకి నత్తి ఉందని అందరూ గేలి చేస్తారు. మనసు స్వాధీనం తప్పిన మాజీకి శాశ్వతంగా నత్తి వస్తుంది.

మాంజీ ఆ ఇంటికి వచ్చాక పాలు తేవడం, నీళ్ళు కాగపెట్టడం, బజారునుంచి కూరగాయలు తేవడం, పిల్లల్ని స్కూల్లో దింపడంలాంటి పనులన్నీ ఒక్కొక్కటే అతనిమీద వచ్చిపడింది. అప్పుడప్పుడు అతనికి కడుపునొప్పి వచ్చేది. విపరీతంగా వచ్చినప్పుడు పెరట్లోకి వెళ్ళి తాతయ్యని తలుచుకొని ఏడ్చేవాడు.

ఆ ఊరికి వచ్చిన పదిరోజుల తర్వాత రంగారావు మాంజీని స్కూల్లో చేర్పిస్తాడు. స్కూల్లో రమేష్ పక్కన కూర్చుంటాడు. రమేష్ పాఠశాల ఫుట్‌బాల్ జట్టుకి నాయకుడేకాక, అక్కడి కుర్రవాళ్ళందరికీ నాయకుడు. వచ్చిన రోజే రమేష్ మాంజీతో గొడవపడతాడు. లెక్కల మాష్టారు తన తాతగారు చెప్పిన పదహారు పాదాలున్న పద్యం పెద్ద పద్యమని

చెపితే, అల్లసాని వారి పద్యం పెద్దదని చెప్పి యాజి మాష్టారి దృష్టిలో పడతాడు.

ఆజానుబాహువుగా పెరుగుతున్న యాజిని వైదేహి గమనిస్తుంది. యాజి ఇంటికి బడి చాలా దూరం. ప్రొద్దున ఎనిమిదికి బయలుదేరతాడు. బడి రెండు వరకు ఉంటుంది. ఇంటికి వచ్చేవరకు రెండున్నర అవుతుంది. అందరూ తినగా మిగిలిన భోజనం తినేవాడు. యాజికి అది సరిపోయేది కాదు. మొదట్లో దమయంతి అతడి ఆకలిని గమనించి కొంచెం ఎక్కువ వండగా, యాజి చిన్నక్కయ్య ఆమెని హెచ్చరిస్తుంది. ఆ విషయం విని తండ్రి కొడుకి మెప్పుకోసం కూతురిని 'దుబారా చెయ్యొద్దని' అంటాడు. రెక్కలు విరిగిన పక్షిలా తిరిగి వచ్చిన తనని ఇంట్లో పెట్టుకుని పోషించవలసిందిపోయి, కొడుకు ఇంటిలో వంటమనిషిని చేసినందుకు బాధపడుతుంది. యాజి కొంచెం ఎక్కువ వండమని దమయంతికి చెపితే సర్దుకోవాలని తను అంటుంది. మనుష్యులు వారి మనస్తత్వాలు యాజికి అప్పుడప్పుడే అర్థమవుతూ ఉంటాయి.

పథ్యం చెయ్యడం యాజికి అలవాటుపడదు. కడుపునొప్పి తరచూ వస్తూ ఉంటుంది. ఒకరోజు రాత్రి

యాంజి కడుపునొప్పితో బాధపడటం రంగారావు చూస్తాడు. ఆ మరుసటిరోజు ఇంట్లో చిన్నసభ ఏర్పాటవుతుంది. కొత్తలో కడుపునొప్పి అని చెపితే 'కాస్త వాము తినరా పోతుంది' అని చెప్పిన చిన్నక్క దాదాపు, కన్నీళ్లు పెట్టుకుని 'ఏం చచ్చిపోయామనుకున్నావురా?' అని అడుగుతుంది. స్నేహితుడైన డాక్టర్ ఆనందరావు దగ్గరికి యాంజీని తీసుకొనిపోతాడు రంగారావు. ఆనందరావు మందులు వ్రాసిస్తే 'ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే మందులు వ్రాసిస్తావా' అని స్నేహితుడిని తిట్టి ఎర్రమందున్న సీసా, మాత్రలు పట్టుకుని వచ్చి భార్యకి ఇస్తాడు. చిన్నక్క యాంజికి అది ఇస్తుంది. ఆ మందులు ఏవో తెలియని అమాయకురాలు కాదు యాంజి.

రంగారావు అదో తరహా మనిషి. డబ్బు ఖర్చు పెడితే బాధపడతాడు. డబ్బు అనవసరంగా ఖర్చు పెడుతున్నానని గుర్తుకొస్తే ఇలా ప్రవర్తిస్తూ ఉంటాడు. అలాగే అనవసరమనుకుని యాంజికి పుస్తకాలు కొనివ్వడు. జిన్ని బాగా ఉపయోగించుకున్న లెక్కల మాష్టారు యాంజీని తేజా క్లాసురూంలో వెనక్కి నిలబెడతాడు.

ఒకరోజు భోజనం చేస్తూవుంటే అతనికి అనుమానం వస్తుంది. సంత్రతం కంటే భోజనం ఎక్కువ

ఉంటాయని గ్రహిస్తాడు. దమయంతి ఆన ఇన్నాళ్ళలోంచి కొంత
యాజికి ఎదురౌతుంది. అది గ్రహించి యాజి మనస్సు
కృతజ్ఞతతో నిండిపోతుంది. కాలం కలిసివస్తుందా ఆ అప్పు ఆమెకి
తాను బాగా తీర్చుకోవాలనుకుంటాడు. కాని దమయంతి
ఆ వీధిలోనే ఉన్న రామాలయంలో వెళ్ళిపోతూ ఆ రాత్రి
యాజికి కంటపడుతుంది. యాజితో దమయంతి ఇలా
ఎంతకాలం వంటలు చేసుకుంటూ బ్రతకాలి? ఎంతకాలం
పనిమనిషిగా పనిచేయాలి? చిన్నసందు కనపడితేనే పంజరం
నుంచి చిలుక ఎగిరిపోవడానికి ప్రయత్నిస్తుంది. అంతకన్నా
నా స్థితి ఏం గొప్పది? అతడు మంచివాడు. నన్ను
మోసం చేయడు. చేస్తాడే అనుకుంటే నా జీవితం
ముక్కలు చింపిన విస్తరి అవుతుంది. కాని నా వంట్లో
జవసత్వాలు పోయినరోజు వస్తే ఇక్కడా అదే అవుతుంది.
ఇంతకన్నా అదే మంచిదని వెళ్ళిపోతున్నాను, అంటుంది. యాజి
మనసు కదిలిపోతుంది. ఒక సంక్రాంతి రోజు మనిషి
అనవసరం తాను నమ్మకం పెంచుకుని దేవుణ్ణి కాదంటే తప్పు
లేదు బాబూ, కాని హేతువు లేకుండా పిడివాదంతో
వాదించే మనిషి మాత్రం మూర్ఖుడు అని మనిషి నరించి
తాతయ్య చెప్పిన మాటలు గుర్తుకువస్తుంది. అప్పుడు యాజి

మనసులోకి 'తొంగిచూడటం' అనే పదానికి బదులుగా 'మరో గుండు కట్టుకోవటం' అనే పదం వచ్చింది. 'యూజి' నాకు చెప్పే మాటలు రాస్తే పిచ్చి. తాతయ్యే ఉంటే ఏం చేసేవాడో, అదే ఇలాగే ఆలోచిస్తాను. తాతయ్యే నాకు 'అఆ'లు మాత్రం నేర్పి ఏదో వచ్చినట్లు వెళ్ళిపోయాడు. నేను నేర్చుకున్నకొద్దీ నాకు అర్థమయిందేమిటంటే - విద్యంటే జ్ఞానం గాదు. సాంప్రదాయం మరిచేదే కాని పోతువున్నా గాదది కాదు, 'వెర్రిగా పిచ్చి' అని అంటాడు. అలాంటి మాటలకు కదిలిపోతుంది. తెలుసుకున్న మనిష్యులో దమయంతి వెళ్ళిపోతుంది.

యూజికి వ్యక్తిత్వం లేకపోయినా తాతయ్య వెళ్ళిపోయాడు. అతడు మనిపట్టిన విప్లవం ఉన్నాడు. దినదినానికి అది ఎక్కువవుతుందే కాని తగ్గటంలేదు. పదిహేళ్ళవయస్సులోనే వ్యక్తిత్వం ఒక రూపు, దాల్చటం ప్రారంభమవుతుంది.

దమయంతి వెళ్ళిపోయాక మామయ్యలుగారు తెల్లవారింది. ఆమె వెళ్ళిపోయిన సంగతి ఇంట్లోవాళ్ళు గ్రహిస్తారు. పెద్దక్క రాగాలు పెడుతుంది. తండ్రి కాలుకాలిన పిల్లిలా అటూ ఇటూ తిరుగుతాడు. రంగారావు చంపేస్తానని

బయలుదేరాడు. ఆమెని వెతకటం మొదలుపెడతారు. రెన్నెల్లు క్రితమే ఆ వీధిలోంచి వెళ్ళిపోయిన రామారావు మీద ఎవరికీ అనుమానం రాదు. ఆ తరువాత దమయంతి కథ రకరకాల నోళ్ళలో రకరకాల రంగులు దిద్దుకుంది. అన్ని రకాలుగా ఆమె పరిస్థితిని ఊహించి సంతృప్తిపడతారు. ఇంత జరిగినా యాజి నోరు విప్పడు. ఆమెకేమీ జరగదని అతడి నమ్మకం.

దమయంతి వెళ్ళిపోయిన ప్రభావం ఆ ఇంటిమీద చాలా కనిపడుతుంది. పనంతా చిన్నక్కమీద పడుతుంది. ఇంట్లో సగం యాజిమీద పడుతుంది. ఒరకంగా పని తానే మీద వేసుకుంటాడు. దానితో చదవటానికి సమయం ఉండేది కాదు. అప్పటికి కూడా అతడింకా పుస్తకాలు కొనలేదు. దమయంతి వెళ్ళిపోయాక వైదేహి భయపడుతూ అన్ని రాత్రీ గది వసారాలోనే పడుకునేది. నిద్రలో ఉన్న వైదేహిని చూసిన యాజికి తను పెద్దవాడిన యౌవనన్న భావన కలుగుతుంది. తాతయ్య గుర్తుకి రాగానే పవిత్రత గుర్తుకివస్తుంది. నియమం గుర్తుకువచ్చి సిగ్గుపడతాడు. యాజి తనని గమనిస్తున్నాడని వైదేహి తెలుసుకుంటుంది. అతన్ని వేధించాలనే బుద్ధి పుడుతుంది. చంద్రాన్ని

గాఢంగా ప్రేమిస్తోంది. అయినా సరదాగా యాజిని ఏడిపించాలి అనుకుంటుంది. సోమయాజికి నిద్రలేని రాత్రులు ఎక్కువ అవుతాయి.

ప్రతి తరగతిలోనూ రెండు వర్గాలుంటాయి. ఇద్దరు నాయకులు ఉంటారు. ఒక వర్గానికి రమేష్ నాయకుడయితే, రెండో వర్గానికి ప్రభాకర్ నాయకుడు. అమాయకంగా ఉన్నా బలంగా కనిపిస్తున్న యాజిని ప్రభాకర్ అవస్థ తప్పుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఫుట్‌బాల్ జట్టులో చేర్చుకోమని రమేష్‌ని అడిగితే వెళ్లిపొమ్మంటాడు. ప్రభాకర్ సరిగ్గా అప్పుడే వచ్చి ఏం జరిగిందో అడిగి తెలుసుకొని రేపు డ్రిల్లు మాస్టారు దగ్గరికి వెళదామని అంటాడు. యాజి ప్రభాకర్ వాళ్ళతో కలుస్తాడు.

యాజి ప్రభాకర్‌తో వెళ్లడం ఇష్టంలేని రమేష్ అతన్ని జట్టులో చేర్చుకుంటాడు. ప్రతి సంవత్సరమూ తరగతుల మధ్య పోటీలు జరుగుతాయి. ఆ రోజు రమేష్ తరగతివాళ్ళకీ, ప్రక్క తరగతివాళ్ళకీ పోటీ. ఆట ప్రారంభమయ్యే సమయానికి ఒక ఆటగాడికి కడుపునొప్పి వచ్చి యాజీ ఆటలో చేర్చుకోబడతాడు. రమేష్ ఉన్న జట్టు గెలుస్తుందని అందరికీ తెలుసు. యాజి చాలా ఆనందంగా ఉంటాడు. కాని

క్రితం రాత్రి వైదేహితో సినిమాకి వెళ్ళినందుకు ఆటస్థలంలో తూలుతూ ఉంటాడు. యాదికి కుడివైపు ఆడటం బాగావచ్చు. రమేష్ దానికి వ్యతిరేక స్థానంలో నిలబెడతాడు. వద్దని చెబుదామనుకుని ఏమైనా అంటాడని భయపడి ఊరుకుంటాడు. యాది చేసిన పొరపాటుతో ప్రత్యర్థి జట్టు గెలుస్తుంది. ఓటమి అంటే ఏమిటో తెలియని రమేష్ కసితో యాదిని చితకబాదుతాడు. 'ఎటువంటి వాడిని ఎట్లా అయిపోయానా' అని అతడికి తన మీద తనకే జాలి వేస్తుంది. ప్రభాకర్ వాళ్ళ దగ్గరికి వెళ్తాడు. రమేష్ ఓడిపోవడం వారికి ఆనందాన్నిస్తుంది. యాది మొదటిసారి సిగరెట్ తాగుతాడు. కొత్తలేకుండా తాగుతున్న అతడిని మిత్రులు పొగుడుతారు. రెండుగంటల తర్వాత తూలుతూ ఇంటికి వస్తాడు.

ఎప్పుడూ మూసివుండే నాలుగో భాగం తలుపు ఈసారి తెరిచి ఉంది. లోపల సామాన్లు సర్దుకుంటున్న ఆమెని చూసి యాది శిలాప్రతిమలా అలాగే నిలబడిపోతాడు. లోపలినుండి చిన్నక్క వచ్చి 'వాళ్ళు ఇంట్లో అద్దెకు దిగారని, పేరు మందాకిని' అని చెప్తుంది. మందాకినిని చూసిన యాదికి వసుచరిత్రలోని చంద్రోదయ వర్ణన గుర్తుకువస్తుంది. ఆమె అతడిని చూసి పలకరింపుగా నవ్వుతుంది. అతడు

ఇన్ని మరిచి ఎంతం కన్నా ఉత్సాహమయిన అక్షత, కరుగా నిండిన ఆమె కళ్ళని చూస్తాడు. ఆతడికి అంతయన్నీ కళ్ళు గుర్తుకువస్తాయి. ఎప్పుడుగున చిన్నవాడిని ప్రక్క లాగడానికి స్వర్గం నుంచి వచ్చిన శక్తిలా ఆమెని గుర్తిస్తాడు. చక్కెరచిక్కెర ఉప్పొంగేంత ప్రేమలో ఆతడు కొట్టుకుపోతాడు.

పత్రికలో వస్తున్న సీరియలని యాంకి ఆపేస్తాడు. ఆసందర్భంలో సీరియల్తో ఆ పత్రిక సర్క్యులేషన్ చాలా పెరుగుతుంది. మధ్యలో ఆపేయడంతో వారు యాంకీ షరతులకి ఒప్పుకుంటారు. తిరిగి సీరియల్ ప్రారంభమవుతుంది.

ఆ రోజు జరిగిన సంఘటనతో యాంకి నిద్రకు దూరమవుతాడు. అప్పటికి మందాకినీ వాళ్ళు ఆ ఇంటికి వచ్చి నాలుగురోజులవుతుంది. ఇంతవరకూ ఒక్కప్పుడూ ఆమె గొంతు వినలేదు. ఆడవాళ్ళు మొదట్లో కూడా ఇంత అందాన్ని సంతరించుకోగలరని ఆతడిప్పుడే తెలుసుకుంటాడు. పదకొండు దాటితేకాని ఇంటికి రాడు భర్త. అప్పటి వరకూ మందాకినీ చదువుకుంటూ కూర్చుంటుంది.

యాంకి సాధారణంగా ముందే లేస్తాడు.

కాని, అతడు లేచేటప్పటికే ఇంటిముందు ముగ్గువేసి ఉంటుంది. ఒకరోజు ఇంకా తొందరగా లేచి చూస్తాడు. ఆమె ముగ్గు వేస్తూ కనిపిస్తుంది. ఆ దృశ్యం చాలా మనోహరంగా కనిపిస్తుంది అతడికి. ఆమె ముగ్గువేస్తుంటే గోదావరి గుర్తుకువస్తుంది. ఆమె అతడిని చూసి పలకరింపుగా నవ్వుతుంది. అతడు నవ్వాడు. ఆదేకంగా ఆమెని చూస్తాడు. అతడి దృష్టిపథం లోకి కాళిదాసు- శకుంతల, ముక్కుతిమ్మన- సత్యభామ, శ్రీనాథుడు- దమయంతి, అల్లసాని- వరూధిని మొదలైనవారు వస్తారు. ఆమె దగ్గరగా వచ్చి తొందరగా లేచావెందుకని అడుగుతుంది. 'ఏమోతోచని' చెప్పి యూనిట్ లోపలికి వెళ్ళిపోతాడు.

మధ్యాహ్నం యూనిట్ ఇంటికి వచ్చేసరికి మందాకిని, చిన్నక్క మాట్లాడుకుంటూ కనిపిస్తారు. యూనిట్ నత్తి చిన్నప్పటినుంచి లేదని, మధ్యలో వచ్చిందని తెలుసుకుని 'మాట వెండి అయితే, మౌనం బంగారం' అనే కథ గురించి చెప్తుంది. ఆ కథలో ఆమె గోదావరిని ఉపమానంగా వాడటం ఆశ్చర్యంగా తోస్తుంది యూనిట్. ఆ రాత్రి తాతయ్య ఏడుగుఱ్ఱాల రథానెక్కి రావటం కనిపిస్తుంది. ఆ రాత్రి అతడికి నిద్రపట్టదు.

ఆ రాత్రి ఆమె కూడా నిద్రపోలేదు.

అయితే ఆమె బాధలు వేరు. భర్తతో ఉన్న స్పర్థలతో ఏమీ చెయ్యలేకపోతుంది. అందరిలాగే వారుకూడా అన్యోన్యంగా ఉంటారు. మనసుల మధ్య పోరే తెలిసీతెలీకా ఎక్కువైపోయింది. ఎవరు ఎవర్ని అర్థం చేసుకోవాలి అనే సందేహంతోనే ఏళ్ళు గడిచిపోయాయి. ఇప్పుడు ఏ ఘర్షణా లేదు. లేవడం, తినడం, పడుకోవడం. అంతా నిర్లిప్తంగా గడిచిపోతుంది. ప్రతి విషయంలోనూ ఉన్న 'యాంత్రికతనమే' ఆమెని బాధపెడుతుంది. ఆమె తండ్రి ప్రొఫెసరు. ఆధునిక భావాలతో కూతుర్ని చదివించాడు. స్త్రీ విజ్ఞానం వల్ల అబ్బురపడినా తన భర్త సమమని సంతృప్తిపడే స్థితి నుంచి, చదువువల్ల తన స్థితిని గుర్తించి, ఆలోచించటం నేర్చుకున్న యుగసంధికి మొదటితరం ప్రతినిధి ఆమె. తనకన్నా ముందుతరం స్త్రీలే అదృష్టవంతులని అనుకునేది. ఆమెకి పాండిత్యం కూడా వచ్చు. జయదేవుని అష్టపది నుంచి అన్నమాచార్యులవారి కీర్తనల వరకూ పాడేది. ఇప్పటికీ ఆమె పాట వంటింటి గోడలకే పరిమితమయ్యింది. ఆమెకి ఇప్పుడు ఒకే కోరిక. బిడ్డని కని మొగవాడంటే ఇలా ఉండాలి అనేలా పెంచాలని తీవ్రమైన కోరిక.

అలలు అలలుగా వినిపిస్తున్న శబ్దానికి

ఆమె లేచి పెరట్లోకి వెళుతుంది. యాజి అటు తిరిగి చంద్రుణ్ని చూస్తూ ఉంటాడు. మేఘము, వృక్షము, భూమి, నక్షత్రము, గాలి, ఆకాశము, నది అన్ని కంపించేలా గొంతు రవళిస్తుంటాడు. ఉలికిపడిన ఆమెని చూసి దగ్గరికి వచ్చి, నిద్రపోయిందని, దాన్ని జయించానని అంటాడు. ఆమె సమ్మోహానికి ఒక శార్దూల పద్యాన్ని ఆశువుగా చదివి లోపలికి వెళ్ళిపోతాడు. హిమసముద్రం సూర్యరశ్మి తగిలి సమ్మోదంగా కరిగి ఎలా మందాకిని అవుతుందో అలా ఆమె మనసులో ఒక అపురూపమైన భావన కలుగుతుంది.

సోమయాజి మామూలుగా మాట్లాడుతున్న సంగతి ఎవరూ గమనించరు. యాజి కూడా అందరికీ తెలవాలని అనుకోలేదు. వచ్చిన రెండ్రోజులకే మందాకిని ఇంటివారితో కలిసిపోతుంది. చప్పుడు చేయకుండా ఆమె ముగ్గు వేయడాన్ని చూసేవాడు. ప్రబంధాలు చదవడం వల్ల అతడు వయసుకన్నా ముందే ఎదిగాడు.

కొన్ని రోజుల తర్వాత యాజికి ఆమెతో మాట్లాడే వీలు కలిగింది. తను తన్నివ మాట్లాడుతాడనే విషయం ఆమె గమనించిందని తెలిసి చాలా ఆనందిస్తాడు. ఆమె ముగ్గు వేస్తున్న దృశ్యం చూడటం అతడికి ఇష్టం.

రోజూ మెట్లపై కూర్చుని చూసేవాడు. ఇలా ఎన్నో రాత్రులు గడిచిపోయాయి. ఒకరోజు ఇతడు రాడు. రాత్రంతా చాలాసేపటి వరకు ఏడుస్తాడు. ఇంతవరకూ పాఠ్యపుస్తకాలు కొనలేదని, ఇతన్ని పరీక్షలకి పంపొద్దని ప్రధానోపాధ్యాయుడితో చెప్తాడు లెక్కలమాష్టారు. ఒకటి రెండు రోజుల్లో పుస్తకాలు కొని తీసుకురమ్మని హెచ్చరిస్తాడు. పుస్తకాల విషయం రంగారావుకి చెపితే 'పరీక్షకి పంపకపోతే వచ్చే ఏముంది వెళ్లవుగానిలే' అంటాడతడు. ఆఖరి ఆశకూడా పోతుంది. స్కూలుకి వెళ్ళినా లాభంలేదని యిక ఇంట్లోనే ఉంటాడు. పొద్దున్నే ఆలస్యంగా లేవడం, స్కూలుకి వెళ్ళకపోవడం ఇన్ని గమనిస్తుంది మందాకిని. ఆ సాయంత్రం జరిగింది ఆమెకి చెప్తాడు. ఆ రాత్రి కూర్చుని, ఇద్దరూ మొదటి పేజీ నుంచి చివరి వరకూ పుస్తకాన్ని యథాతథంగా వ్రాస్తారు. తెల్లవారి స్కూలుకి వెళతాడు.

రంగారావు పెద్దన్నకి నాటకాల పిచ్చి ఉంది. ఆ ఊరికి పదిమైళ్ళ దూరంలో సురభి కంపెని వాళ్ళు వేసే నాటకాన్ని చూడటానికి ఇతడు యాదిని తోడు తీసుకుని పోతాడు. ఆ రాత్రి అక్కడే ఉండిపోవాలనుకుంటాడు

ఉండడం. స్నేహితులతో వెళ్ళిపోతానని చెప్పి, ముగ్గువేసే దృశ్యాన్ని చూడటానికి పదిమైళ్ళు, పరిగెత్తుకుంటూ వచ్చి ఇల్లు చేరుతాడు. నాటక విశేషాలు విన్న మందాకిని భర్త, భార్గవతో మనము కూడా వెళదామని అంటాడు. మందాకిని వెళ్ళిపోయాక యాదే దిగులుగా, ఒంటరిగా ఉంటాడు.

చిన్నపరిక్షలు అయిపోతాయి. అందులో వచ్చిన నలుపై, యాభై మార్కులను చూసి మందాకిని యాదిని తిడుతుంది. ఒకసారి మార్కులు తక్కువ వచ్చాయని తాతయ్యే తిట్టడం గుర్తుకువస్తుంది. కాని తాతయ్యే సర్వాధికారాలూ కలవాడని, ఆమెకేం హక్కు ఉందని కోపగించుకుంటాడు. ఆ రోజు రాత్రి అందరూ బయటికి పోతున్నారని అతడిని మాత్రం ఆగిపొమ్మని వైదేహి అంటుంది. వయసుకీ, మనసుకీ మధ్య కొట్టుమిట్టాడుతున్న యాదికి తనకు ఏది కావాలో నిర్ణయించుకోలేకపోతాడు. కళ్ళలోని వెళ్ళి, మండపంలో ఉండకుండా ఇంటికి వచ్చేసిన యాది వైదేహితో చనువుగా మాట్లాడలేకపోతాడు. వైదేహి జడవిప్పి తలదువ్వుకుంటుండగా ఎవరో వచ్చిన అలికిడి విని ఇంట్లోకి వెళ్ళిపోతుంది. కడుపునొప్పితో మెలికలు తిరిగిపోతు పడి

పోతున్న యూజిని మందాకిని పట్టుకుంటుంది. మందు వేసుకోలేదా? అని అడిగితే బావగారు చెప్పిన పనిని గురించి ఆమెకి చెప్పాడు.

ఒకరోజు తక్కువగా ఉన్న ఉన్నాన్ని చూసి వినయంగా మందాకిని దగ్గరికి వచ్చి నాకు ఇష్టం కావాలి అని నిస్సహాయంగా అంటాడు. ఇన్నేళ్ళు వచ్చాక కూడా రెండుజెడలపిల్ల కోసుకోలేవా? ఏమైనా నీకెందుకంత జాలి! అంటుంది. వాళ్ళంతా బాంధవ్యాన్ని ఉన్నప్పటిలా లేరని, మారిపోయారని యూజి నిస్సహాయత నిండిన గొంతుతో అంటాడు. మారిపోవడానికి వారికి హక్కుందని, ఎందుకని ప్రశ్నించే అధికారం నీకు లేదని, నా ఉనికికి అనుగుణంగా నా సిద్ధాంతాన్ని నిర్మించుకుని, అదే గొప్పదన్న భ్రమలో ఉండొద్దని, యుద్ధం చెయ్యొద్దని, అప్పుడే ఎదుటివారి బలహీనతలని క్షమించే స్థితి వస్తుందని, అదే వేదాంతం అని అంటుంది. తన మాటలకి యూజి ఏమనుకున్నాడోనని బాధపడుతుంది. రెండురోజులపాటు కనిపించలేదు. పరీక్షలు దగ్గరపడటం వలన చదువుకుంటున్నాడు. పరీక్షలయిపోయి కలవొచ్చాడు.

ఏ పని చేయాలో అని ఆలోచిస్తూనే

ఉంటాడు. ఆఖరికి రొప్పుతున్న చిన్న ముసలివాడి దగ్గర వెంట్రుకలు కత్తిరించడం నేర్చుకుంటాడు. మొదటి సారి తన సంపాదనతో రెండు రబ్బరుపళ్ళుకొని మందాకినికి ఇస్తాడు. బలిచక్రవర్తి ఇంత ఎత్తున ఎదిగిపోయిన ఇతనికి ఏమివ్వాలో అర్థంకాక, ఆప్యాయత తమకంతో ఆమె ఇతడి బుగ్గలమీద ముద్దుపెట్టుకుంటుంది. యాదికి ఏం చెయ్యాలో తోచక ఇంట్లోకి వెళ్ళిపోతాడు.

చంద్రం కొన్ని కవితలు వ్రాసి యాదికి ఇచ్చి మందాకినికి అందచెయ్యమని అంటాడు. యాది వాటిని మందాకినికి ఇస్తాడు. ఆ విషయం తనతో చెప్తుందేమో యాది అనుకుంటాడు. కాని అలా జరగదు.

వేసవి సెలవుల్లో జిల్లా స్థాయిలో ఫుట్‌బాల్ పోటీలు జరుగుతున్నాయని తెలుసుకుని రమేష్‌ని వెళ్ళి అడుగుతాడు. రమేష్ యాదిని ఆహ్వానిస్తాడు. యాది రమేష్‌ని చితకబాది కొన్నినెలల క్రితం జరిగినదానికి ప్రతీకారం తీర్చుకుంటాడు. మందాకినికి జరిగింది వివరిస్తాడు. పట్నంలో ఎలాగైనా చేరాలనే పట్టుదలతో యాది [illegible] డ్రిల్లు మాష్టారు దగ్గరికి వెళ్ళాలని నిర్ణయించుకుంటాడు.

ఆ విషయం మందాకినికి చెప్పడానికి వెళితే ఆమె చంద్రాన్ని మందలించటం వినపడుతుంది. ఆ మాటలు విని వెనక్కి వచ్చి ఇంతకాలం రాసుకున్న పద్యాన్ని చింపేస్తాడు.

మందాకినిని ఓడించమని డ్రిల్లు మాష్టారు దగ్గరికి వెళ్ళి, తనకు ఫుట్‌బాల్ ఆటలోగల ప్రావీణ్యాన్ని చూపిస్తాడు. అది చూసి మాష్టారు అతన్ని జట్టులో చేర్చుకుంటాడు. రమేష్ యామిని గోలుదగ్గర ఎదుటివైపు ఉండేవాడిగా తీసుకుంటాడు. 'జట్టులో చేర్చుకున్నా లాభంలేదని, ఎదుటివాడితో ఆడటం తనకి రాదని' మందాకినితో చెప్పి బాధపడతాడు. పట్టుదల ఉంటే బాలునివేలితో కూడా ఆడవచ్చని ప్రోత్సహిస్తుంది. ఎప్పుడూ లేని విధంగా ఆ రోజు ఆమె సామీప్యం అతడిని వివశుడిని చేస్తుంది. ముందుకి జరిగి ఆమెవైపే వంగుతూ ఆమెని చూస్తాడు. 'నువ్వేనా, నిజంగా నువ్వేనా ఇలా చేస్తున్నది' అనే భావనని కలిగిస్తున్న కళ్ళని చూసి ఆగిపోతాడు. ఆమె అతని మొహాన్ని దాచేసుకుంటుంది. ఆమె తిట్టినా, కొట్టినా బాగుండేదని అనుకుంటాడు. ఒకరోజు గడుస్తుంది. రాత్రి చప్పుడయితే తలుపు తీసుకుని బయటికి వెళ్ళిన యామినికి చంద్రాన్ని మందాకిని [illegible] [illegible] కొట్టడం కనిపిస్తుంది. యామిని చూడగానే

చంద్రం పారిపోతాడు. గోడమీద 'యాడ్ - మందాకినుల గురించి చంద్రం వ్రాసిన రాతలని చూపిస్తాడు. ఆ రాతలని చెరపడంలో సుబ్బారాంజీకి సహాయపడతాడు. చాలా రోజుల తరువాత అతడికి ఆలయ్య గుర్తువస్తాడు. 'స్పర్శకన్నా, మనసుకన్నా అతీతమయిన ఓ బంధ్వు కోసం యాడ్ బాధపడతాడు.

మరుసటిరోజు ఉదయం 'పుట్టినరోజు కానుకగా - మందాకిని' అని వ్రాసి ఉన్న ఉత్తరం కనిపిస్తుంది. దాన్ని విప్పి చదవబోతుంటే చిన్నత్త వచ్చి తలంటుపోసుకొమని బలవంతపెడుతుంది. ఇంట్లో అతనితో అందరి ప్రవర్తన, మాటతీరు మారిపోవడంతో యాడ్ సంతోషపడతాడు. మధ్యాహ్నం మందాకిని దగ్గరికి వెళతాడు. మాట్లాడనని ఆమె అనగానే యాడ్ బాధపడతాడు. అతడి స్థితి చూసి మందాకిని కరిగిపోతుంది.

ఆ రాత్రంతా కూర్చుని ఆమె ఇచ్చిన ఉత్తరం చదువుతాడు. అతడి కళ్ళు కన్నీటితో నిండిపోతాయి. ముగ్గు వేస్తున్న మందాకిని దగ్గరికి వచ్చి 'ఏం కావాలని అడుగుతాడు. ఆమె గచ్చుమీద పిండితో 'అతడు గెలవాలని బెట్టు గోలు కట్టుకుంటూ గెలవాలని' వ్రాస్తుంది.

ఆ రోజు ఆట ఆఖరిరోజు. యాదవ్ వస్తుందని ఆటగాడిగా చూసుకుని రమేష్ చాలా తీవ్రంగా ఓటమి మీద కసి తీర్చుకుంటాడు. యాదవ్ జట్టులో ఉంటాడు. కాని ఆడటానికి వీలులేదు. ఎవరికన్నా ఏదైనా అయితే అప్పుడో యాదవ్‌కి అవకాశం వస్తుంది. అయినా యాదవ్ మాత్రం సాధన మానలేదు.

జట్టు బయలుదేరే సమయానికి సుబ్బారావు వచ్చి తన ప్రాణంకన్నా ఎక్కువ చూసుకున్న బంతిని యాదవ్‌కి ఇస్తాడు. తను కూడా ఒకప్పుడు ఆటగాడినేనని చెప్పి ఏకమనస్కులతో ఎలా ఆడాలో చెప్తాడు. విద్యార్థులకి హాస్టల్ని వసతిగా ఇస్తారు. ఆడటానికి అవకాశం రాకపోయినా యాదవ్ ఏకమనస్కులతో ఆట సాధన మాత్రం మానలేదు. ఎంతచేసినా అదృష్టం ఇంకా అతడివైపు రాలేదు. ఆఖరి పోటీలో స్థానికజట్టు మూడు గోలులు కొట్టింది. రమేష్ జట్టు మాత్రం ఒక్క గోలు కూడా చెయ్యలేకపోయింది. వాళ్ళు దాదాపు ఆటపై ఆశ వదిలేసుకుంటారు. సరిగ్గా ఆ సమయంలో ఒక సంఘటన జరుగుతుంది. ఏ అవకాశం కోసం పదిరోజుల నుంచి ఎదురుచూస్తున్నాడో, దేని గురించి అర్ధరాత్రులు దేవుడిని ప్రార్థించాడో ఆ

ఒకరకం మనోధైర్యానికి కాలు బెణకడంలా వస్తుంది. ఎడమవైపు గోలుదగ్గర లెఫ్టుస్టాపర్ స్థానంలో నిలబడతాడు. ఆట ప్రారంభమవుతుంది. యాజి నెమ్మదిగా ఆడి సోర్టును సహాయం చేస్తాడు. యాజికి పేరు రావడాన్ని సహించలేని గిరీష్ అతనికి బాలుని అందివ్వడు. ఆటలో అవతల ఎవ్వరో కొట్టినా కాలు వచ్చి యాజి మోకాలికి తగులుతుంది. యాజి స్పృహ తప్పుతాడు.

సుబ్బారావు పేకాటలో రెండువేలు పోగొట్టుకుంటాడు. ఆఫీసునుంచి పదువేలు పట్టుకుని వచ్చి మళ్ళీ పేకాటలో కూర్చుంటాడు.

ఆట పూర్తవ్వడానికి ఇంకా పది నిమిషాలు ఉంటుంది. యాజి స్థితి ఏమీ బాగుండదు. నోటినుంచి రక్తం కారడం మాత్రం ఆగుతుంది. అలాగే ఆ స్థితిలోనే యాజి మనోధైర్యాన్ని వెనక్కి పిలిపించి ఆడటానికి సిద్ధపడతాడు. 'నాకొక్కడిగా శక్తినివ్వు మందాకినీ' అని అనుకుంటూ ఆటస్థలంలోకి అడుగుపెడతాడు. ఈసారి రమేష్ కూడా అతనికి సాయం చేస్తాడు. నెలరోజుల క్రితం ఢిల్లీ మాస్టారి దగ్గర తన ప్రావీణ్యాన్ని నిరూపించుకున్న సంఘటన గుర్తుకువస్తుంది. ఆటస్థలంలో అందరూ మాయం

ఓడిపోయి మందాకిని మాట్లాడే ఉన్నట్టు ఊహించుకుంటాడు. నౌకరువాడు అర్థం చేసుకునేవాడిలా బంతిని గోలుకి కొట్టి తన టీమ్ని గెలిపిస్తాడు. ప్రేక్షకులు ఆనందంతో చప్పట్లు ఉతికిని ఆడిపిస్తారు.

సుబ్బారావు ఆఫీసునుంచి తెచ్చిన డబ్బుని కూడా పోగొట్టుకుంటాడు. ఇంటికి వచ్చి భార్యకి జరిగిన విషయం చెప్తాడు.

ఇంటికి వచ్చిన యాదికి నిద్రపట్టదు. చంద్రం వలన వైదేహికి గర్భం అని, చంద్ర పారిపోయాడని యాదికి తెలుస్తుంది. మందుకొట్టి వైదేహి వలెనే వెళ్ళి మనిషి ప్రవర్తనకు యాది ప్రశ్నిస్తాడు. కొన్నేళ్ళ క్రితం పల్లెలో జరిగిన సంఘటన గుర్తువస్తుంది. అని తప్పుకి తనని తాను శిక్షించుకునే స్థితి వుంది, అవతల వాళ్ళని శిక్షించే స్థితికి వచ్చాడు మనిషి, భవిష్యత్తులో ఇక ఏది కూడా ఉండదని ఆలోచిస్తూ మగత నిద్రపోతాడు. తెల్లవారినాక మందాకిని దగ్గరికి వెళితే వాళ్ళు ఎక్కడికో బయలుదేరుతూ కనిపిస్తారు.

ఊరు నుంచి పెద్దత్తయ్యని, మామయ్యని, పిల్లలు అంతా వస్తారు. వైదేహికి, తనకి పెళ్ళి అని విని

మొత్తం మానవ జాతినే ప్రేమించమంటాడు యితడు. మొదట్లో అతని కళ్ళకి ఈ ప్రపంచమంతా ఒకలాంటి కనిపించేది. దాన్ని పెట్టింది. దాన్ని తప్పించటం కోసం ఒక స్త్రీ అతనిని చేరదీసి, అతనిలోని శక్తిని బయటకి తీసింది. ఆ శక్తితో అతడు మాస్టార్ని, రమేష్ ని, వాళ్ళతో అన్నింటిలో జయించాడు. ఇప్పుడు గెలవాలన్న కోరికను కూడా జయించాడు. ఆ సాయంత్రమే మందాకినికి వైదేహి విషయం చెప్తాడు. అతడిని ఆ ఇంటినుంచి వెళ్ళిపొమ్మని, బయట ప్రపంచంలోనే గొప్ప భవిష్యత్తు ఉందని అంటుంది. 'నిన్ను చూడకుండా ఉండలేను' అంటే, భర్త డబ్బు పోగొట్టుకున్న విషయమూ, ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోతున్న విషయమూ చెప్తుంది.

ఆ రోజు రాత్రి సుబ్బారావు డబ్బు పోగొట్టుకుని ఇంటికి వచ్చి భార్య ఒడిలో తలదాచుకుని అలాగే ప్రశాంతంగా ఉండిపోతాడు. మందాకిని అతడికి ఓదారుస్తుంది. వారం రోజులనుంచి ఒకరినించి ఒకరు భావోద్వేగభరితమైన దగ్గరతనాన్ని పొందుతారు. ఆ రాత్రి వారి మధ్య దూరాన్ని తగ్గిస్తుంది. ఇంట్లో ఉన్న కొద్ది సామాన్లు, మంగళసూత్రం అమ్మి వచ్చిన డబ్బుని ఆఫీసులో కట్టి కేసు

లేకుండా చూసుకుని ఇంటికి వస్తాడు. తను వెళ్ళి వెళ్ళిపోదామని మందాకిని అంటుంది.

విశాఖపట్నం నుంచి వచ్చే రైలు మూడింటికి ఉంది. యాజి తాతయ్య ఫోటో, మూడు జతల బట్టలు పెట్టుకుని ఇంట్లోంచి బయటికి వస్తాడు. మందాకిని తన చిరునామాగా వ్రాసి ఇచ్చిన కవరుని పెట్టెలో పెట్టుకుంటాడు. అతడు ఎప్పుడు వస్తాడో తెలియక మందాకిని ఆ రాత్రంతా గుమ్మం దగ్గరే నిల్చుంటుంది. ఆమె అలా ఆశతోనే వేచి ఉండగానే ఉత్సాహంతో దుఃఖం వస్తుంది. వారు ఎక్కువ మాట్లాడుకోలేదు. ఆమె లోపలికి వెళ్ళి, రైకలు తెచ్చి ఇస్తుంది. అందులోని ప్రతి వస్త్రమూ కంటస్పర్శే అయినా వాటిని ప్రాణంకన్నా ఎక్కువగా అపురూపంగా గుండెలకి హత్తుకుంటాడు. చివరిసారిగా వాటిని తడుముకుంటాడు. చూరు నీడలో ఆమె మొఖం కనిపించదు. చిరునవ్వుతో వాటిని ఇస్తుందని వేచి ఉన్న అతనికి ఆశాభంగమే ఎదురవుతుంది. తన కళ్ళనుండి వస్తున్న కన్నీటిని చూసి అతడు వెనక్కి వస్తాడేమోనని భయంతో ఆమె చీకట్లోనే ఉండిపోతుంది.

ఎవరైనా వస్తారేమోనని యాజి చీకట్లోనే కూర్చుంటాడు. నాలుగు గంటలు గడిచాక అతడు

ఎక్కవలసిన రైలు వస్తుంది. రైలు గోదావరి వంతెనపై పోతూ ఉంటుంది. చేతిలోని పేపరులను తీసి చదువుతాడు. చిరునామా ఉన్న కవరుని తీస్తాడు. అందులో ఉన్న నాలుగు వాక్యాలని చదివి కంపించిపోతాడు. నడుస్తున్న రైలులోంచి క్రిందకు దూకి, రైలు వంతెన దాటి గోదావరి ఒడ్డుకు వస్తాడు. పడవలో కూర్చుని ఉన్న వారిని చూసి ఎలుగెత్తి అరవబోయి, వాళ్ళ మధ్యకు వెళ్ళడానికి తనకు హక్కులేదని గ్రహిస్తాడు. ఒకప్పుడు తానే విధంగా నిస్సహాయ స్థితిలో ఉన్నాడో, బిడ్డల్ని కోసం ఎలా అలమటించాడో అలా ఈరోజు ఆమె భర్త ఉన్నాడని అర్థం చేసుకుంటాడు. ఆమె వ్రాసి ఇచ్చిన కాగితంలో "మళ్ళీ గెలవాలి. ఒక్కో గోలుకొట్టుకుంటూ..... జీవితం అనే కాల బంతాటలో" అనే వాక్యాన్ని చదివి చిరునామా ఇవ్వడం లేదన్న సంగతి ఆమెకు పూర్తిగా తెలుసని ఊహిస్తాడు. తన అవసరం ఇక లేదన్న సంగతి ఆమె తనకన్నా ముందుగా గుర్తించిందని, అందుకే చిరునామా ఇవ్వలేదని అనుకుంటాడు. మందాకిని ఎంతో అద్భుతంగా ప్రవేశించిందో, వెళ్ళిలంటే కాసింత చిరునవ్వో, కాసిని కన్నీళ్ళు కావని, మందాకిని తనలోనే ఉంటుందని, తనకు స్ఫూర్తినిస్తూ తనతోనే సాగిపోతుందని అతని నమ్మకం. తన మనసు

ఈ వయసులో గెలవగలిగిందన్న నమ్మకం కుదిరాక,
వేదాంతపుటుంచు చివర ఆమెని కలుసుకోవాలని, కృతజ్ఞత
తప్ప మరేదీలేని నిండు మనసుతో ఆమెకి అంజలి
ఘటించాలని అనుకుంటాడు. ఇది జరిగాక ఇదే
వంతెనమీద అతడు రైల్లో తిరుగు ప్రయాణమవుతాడు.

సీరియల్ పూర్తవుతుంది. ఎవరూ
ఊహించనిరీతిలో భరద్వాజ నవల సక్సెస్ అవుతుంది.
భరద్వాజ కూతురి సమస్య కూడా సుఖాంతమవుతుంది.
రెండు శతాబ్దాల మనుష్యులను 'ఆనందో బ్రహ్మ' నవల ఒక
కుదుపు కుదిపింది. ఏ తరం మనిషైనా ప్రేమించాలని,
ప్రేమించబడాలని కోరుకుంటాడని యాజి అంటాడు. ఇన్ని
పేపర్లలోను 'నన్ను చూడాలని ఈ నవల వ్రాయించాను, వియాజి'
అని ప్రకటన వస్తుంది.

రెండు రోజుల తర్వాత భరద్వాజకి
యాజి నుంచి రమ్మని ఫోన్ వస్తుంది. యాజి ఇచ్చిన
ప్రకటన చూసి వచ్చిన ఎన్నోవేల ఉత్తరాలు గుట్టలుగా పడి
ఉంటాయి. వాటిని చూపిస్తాడు యాజి. అవి చూసి
భరద్వాజ ఆశ్చర్యపోతాడు. 'నా నవల చేరవలసిన వారికి తప్ప
అందరికీ చేరిందని' యాజి అంటాడు. ఫోన్ వస్తే

స్త్రైటుగానే రిపేర్ చేసుకొంటుంటాడు. ఈ స్త్రైటుగాలు, వాళ్ళ మధ్యనీలే ఉండేదని, ఈ ప్రకటన ఇద్దరు వ్యక్తి ప్రతి జీవకాల కోసమూ ఆకలి, ఒళ్ళులో, సహనంతో మళ్ళీ ఎదురు చూస్తూ ఉంటావని మందాకిని ఆశ కుంటుందని భరద్వాజ అంటాడు. యాజి భరద్వాజ విశ్లేషణాంశక్తికి ఆశ్చర్యపోతాడు. అంతలో ప్రోగిన జీవని యాజీ ఎత్తుతాడు. పక్కనే సుదూరతీరాల నుంచి 'సోమా సుబ్బిగా!' అని వయసు వై మాత్రం ప్రభావం చూపించలేని హృదయమధురనాదం వినిపిస్తుంది. యాజీకంటే ఎక్కువగా తన పోగొట్టుకున్నది దొరికినందుకుగా సంతోషపడతాడు భరద్వాజ.

## ఇంగ్లీషు, తెలుగు నవలల తులనాత్మక పరిశీలన:

సిద్ధార్థ, ఆనందబ్రహ్మ నవలల ఇతివృత్తాలను తులనాత్మకంగా పరిశీలించినప్పుడు ఇతివృత్త నిర్మాణాలలో ఈ రెంటికీ పోలికలేదని స్పష్టమవుతుంది. లోతుగా పరిశీలించినప్పుడు మాత్రమే రెండు నవలలూ అందించే సందేశం ఒకటే అని అర్థం అవుతుంది. అది – "జీవితానికి పరమార్థం జీవితం నుంచి పారిపోవడం వలన లభించదు.

జీవితాన్ని ఎదుర్కొనే జీవించటంలోనే ఏ సాధన అయినా పక్వస్తుంది".

'సిద్ధార్థ' నవలలో సిద్ధార్థ బ్రాహ్మణ తపస్వి కొడుకు. జపతపహోమాదులలోగాని, ప్రణవోపాసనలోగాని తను అన్వేషించేది సిద్ధించక సన్యాసం వదిలి జీవితంలోకి ప్రవేశించాడు. కమల దగ్గర శృంగార కళని, కామస్వామి దగ్గర వ్యాపార విద్యని నేర్చుకుని జీవితంలోకి ప్రవేశించాడు. నిస్సంగుడిగా, నిర్లిప్తుడిగా జీవితాన్ని ప్రారంభించినా అతడికే తెలియకుండా విషయసుఖాలకి లొంగిపోయాడు. భంగపడ్డాడు. ఓడిపోయాడు. నిరాశ, నిరుత్సాహము, నిర్వేదము అతడిని ఆవరించాయి. కాని జన్మజన్మాంతర సంస్కారము అతనిలోని ప్రణవనాదాన్ని మేల్కొలిపింది. ఎలా జీవితంలోకి ప్రవేశించాడో అలాగే దాన్ని వదిలేసాడు. అయినా మమతానుబంధాలు అంత తేలికగా తెగిపోయేవి కావని, కొడుకుతో గడిపిన జీవితం వలన తెలుసుకున్నాడు. అన్ని రకాల అనుభవాలను దాటుకుంటూ ఆవలిగట్టు చేరుకుని, సృష్టిలోని అఖండతను, పరిపూర్ణతను, భిన్నత్వంలో ఏకత్వాన్ని తాను దర్శించటమేకాక గోవిందునికి కూడా చూపగలిగాడు.

'ఆనందబ్రహ్మ' నవలలో సోమయాజి చెప్పినట్లో

జీవితం నేర్పేవి శ్రద్ధగా గ్రహించటం నేర్చుకున్నాడు. రెండు నవల్లోనూ నది జీవితానికి ప్రతీక' అని పైన చెప్పటం జరిగింది. సిద్ధార్థకి సరంగు గురువయితే, యాజులుకి జాతగాడు గురువు. సిద్ధార్థ సన్యాసం వదిలేసి సంసారంలో పడ్డాడు. యాజులు చిన్నతనంలోనే జీవితంలోని రకరకాల కోణాలను అర్థం చేసుకోగలిగాడు. దమయంతి - రామారావు, చంద్రం - వైదేహి' మొదలైనవారలు అతనికి వ్యవస్థలోని స్త్రీ, పురుష సంబంధాల స్వరూపాన్ని తెలియచెప్పారు. వైదేహి కారణంగా ఉద్రేకాలకి లొంగాడు. నిగ్రహించుకున్నాడు. సిద్ధార్థకి కమల గురువయినట్టే యాజులుకి మందాకిని గురువయ్యింది. కమల వేశ్య కనక సిద్ధార్థని ప్రేమించటమేకాక, అతనికి శృంగార జీవితానుభవాన్ని అందించింది. వేశ్యగా ఎంతమందితో ఏ విధంగా ప్రవర్తించినా, వ్యక్తిగా తన అంతరంగంలో తను దృఢంగా నిలిచే కమల వ్యక్తిత్వం సిద్ధార్థను ఆదర్శమవుతుంది. మందాకిని (ఆకాశం నుంచి హిమాలయ పర్వతాలమీదుగా భూమికి జాలువారే గంగానది. ఏ ఉపనదులూ కలియక స్వచ్ఛంగా ప్రవహించే నది ) సార్థక నామధేయురాలు. గృహిణి. ఆమె యాజులుని ప్రేమించింది. తను ప్రేమ శృంగారానుభవం పరమావధిగా కలది కాదు.

మాంత్ర్యాన్ని పెనవేసుకున్న మానవతా మహత్వపు సరిహద్దులను అందుకున్న స్నేహసంబంధం. "ఒక సుందరికి ఈతడు భర్త కావాలని, ఒక సుందరికి కొడుకవ్వాలని, ఒక సుందరికి తండ్రవ్వాలని" (అనంతం(పుట: 228-229) కోరుకునే ప్రేమ ఆమెది. ఆమె కామంకన్నా ప్రేమ గొప్పదని, ప్రేమ ఇంద్రధనుస్సు అయితే దానిలో ముఖ్యమైన రంగయిన ఔదార్యాన్ని తెలియచెప్పి మనిషిగా తీర్చిదిద్దింది. ఆమెలో యౌవనం నిరాకారిని (జీవితాన్ని) చూడగలిగాడు. తాత్వ్యాన్ని (గురువుని) చూడగలిగాడు. ఒక శకుంతలని, మరో వరూధినిని, ఇంకో దమయంతిని మాత్రమే కాకుండా చంద్రికయొక్క కూడా చూడగలిగాడు. అంతే స్త్రీ సౌందర్యము, ప్రకృతి సౌందర్యము కలసిపోయిన ఒక కళాత్మక సౌందర్య చిత్రాన్ని చిత్రించగలిగాడు. ఆ చిత్రాన్ని చూడాలనే పన్నెండుమైళ్ళు పరిగెత్తాడు. ఆ చిత్రం మన్ననల కోసమే చిత్రాన్ని జయించాడు. ఆ చిత్రాన్ని చిత్రిస్తూనే ఎడమాలిక ఫుట్‌బాల్ గోల్ కొట్టి ప్రశంసలందుకున్నాడు. ఆ చిత్రాన్ని సౌకర్యంగా ఉంచుకునే చిన్న చెయ్యిసంచితో చైతన్యమైన ఈతడు ఒక మహావ్యక్తిగా ఎదిగిపోయాడు. ఇట్లాంటి మాంత్రికమైన శివ కళాంజలి సహితము మానవతా

మమతానుబంధం కోసం ప్రతీక్షిస్తూ ఈ నవల ప్రయాణించి కృతకృత్యుడయ్యాడు.

'సిద్ధార్థ' నవలలో ఉన్న ఆత్మీయత గాఢత 'ఆనందోబ్రహ్మ' నవలలో లేదు. 'సిద్ధార్థ'లో ఉన్న శృంగారస్పర్శ 'ఆనందోబ్రహ్మ'లో లేదు. 'సిద్ధార్థ'లో సంతరించుకున్న ప్రాధాన్యం 'ఆనందోబ్రహ్మ'లో ఆశయానికి లేదు. భరద్వాజ కుటుంబ వర్ణన ఫాంటసీగా రచయిత సృష్టించిన కల్పన. యండమూరి రచయిత చెప్పదలచినది మానవ జీవితం ఎంత యాంత్రికంగా మారిపోయినా మమతానుబంధం మాసిపోదు. జీవితాన్ని జీవించగా లభించే మానవత్వమే జీవితసాఫల్యమని అర్థం అవుతుంది. ఈ విధంగా రెండు నవలలను నిశితంగా పరిశీలించినప్పుడు సిద్ధార్థ నవలని, ఆనందోబ్రహ్మ నవల ఏ విధంగా అనుసరించిందో అర్థం అవుతుంది.

'ఆనందోబ్రహ్మ' నవలా రచయిత 'సిద్ధార్థ' నవలను అనుసరించాడనడానికి ఈ క్రింది పంక్తులు కొన్ని ఉదాహరణలు.- నదిని ఉపమానంగా వాడటం :

"When Siddhartha listened attentively to this river, to this song of a thousand voices; when he did not listen to the sorrow or laughter,

when he did not bind his soul to any one particular voice and absorb it in his Self, but heard them all, the whole, the unity; then the great song of a thousand voices consisted of one word: Om-perfection. (సిద్ధార్థ: 107)

" చాలామందికి నేర్పించాను. తెలివి చెప్పటానికేమీ వుండదు. కొందరికి చెప్పటానికి చాలా వున్నా విప్పటానికి నేరుండదు. సారాంశం ఇలాటిది. - - - - - - "

" పల్లెటి గరిక పరకల్లు ముసిపండు కాలికి కాలికి తగిలిన తేనెపల్లి తన దగ్గరకు చెంగు చెంగున వచ్చిన ప్రేమం నుంచి-పడిపోల నూర్చి ప్రేమలు అమృతమైన కాలంగా ఇక్కడ ఆరోహ చరించలేక తనలో వెన్నెలైన కాంక్షేదల కాక్ష వెంటాడే పరుపు కన్నీటి కథవరకూ ఇది చెప్పేది." (అవంతీప్రస్థ: 88)

పైదానికి రెండవది అనుసరణ ఇది వేరుగా చెప్పక్కరలేదు. మొదటి నవలలో నదియొక్క ప్రస్తావన ప్రముఖంగా కనిపిస్తుంది. సిద్ధార్థుడికి నదితో అనుబంధం మొదటినుంచీ వుంటుంది. ఇతడికి నది ఆలోచించటం, వినటం, ప్రతిబింబించటంలాంటి ఎన్నో విషయాలను నేర్పింది.

" - - - - - - - అలలతో, నాదాలతో, బాధలతో బ్రతికిన

ఉండాలికి గమ్యస్థానం అవదే-----" (సిద్ధార్థ : 106)
ఈ నవలలో జీవితానికి ప్రతీకగా నదిని వాడుకున్నాడు రచయిత. నది పాట నుండి 'ఓంకారాన్ని' అంటే పరిపూర్ణాన్ని, జీవిత పరమార్థాన్ని అర్థం చేసుకున్నాడు. మంచి-చెడు, ఐశ్వర్యం-దారిద్ర్యం, వేదాంతం-వైరాగ్యం, సంసారం-నిర్వాణము అన్నీ కలిసి ఉన్నదే జీవితమని, జీవితం మంచి చెడని వేరుగా చూడకూడదని కూడా తెలుసుకుంటాడు. ఈ నవలలో ఉపయోగించిన 'నది' యొక్క ప్రస్తావన మనకు కనిపిస్తుంది.

'ఆనందోబ్రహ్మ' నవలలో నది (గోదావరి) ప్రాధాన్యం 'మందాకిని' పేరులో తప్ప మరెక్కడా జీవితాన్ని వ్యాఖ్యానించేలా ప్రతిపాదితం కాలేదు. నవల మొదట్లో నది యాత్రలలో పాల్గొనడం మనకు కనిపిస్తుంది. ఇంకా మందాకిని 'నాన్న వెండి ఉయ్యాల, అమ్మ బంగారం' అనే కథ చెప్తూ "------ నల్లి, పోయాక కూడా సొట్టించే రాత్రిని తీయదు. నిండు గోదావరిలా గంభీర్యాన్ని సంతరించుకుంటాడు." (ఆనందోబ్రహ్మ : 158) అని గోదావరిని ఉపమానంగా వాడుతుంది. ఈ నవలలో నదిని ఒకటి రెండు చోట్ల తప్ప ఎక్కువగా వాడలేదు రచయిత.

మందాకిని గోదావరిని ఉపమానంగా వాడటం ఇవే దానికి కథావరంగా ప్రాముఖ్యం ఉంది. మందాకిని నేటినుంచే 'గోదావరి' ఉపమానాన్ని వినటం వల్లనే యాత్రికులు 'సత్తాని' పోగొట్టుకుంటారు. యాత్రికుల్ని గోదావరి ఎంత ప్రభావాన్ని చూపిందో దీనివల్ల మనకు అర్థం అవుతుంది. రచయిత ఒకటి, రెండు చోట్లమినహాయిస్తే సరిగా వాడటంలో 'సిద్ధార్థ' నవలని అనుసరించినట్లు అవగతమవుతుంది.

కవిత్వ ప్రస్తావన :

Into her grove went the fair Kamala,
At the entrance to the grove stood the brown
samana.
As he saw the lotus flower,
Deeply he bowed.
Smiling, acknowledged Kamala,
Better, thought the young Samana,
To make sacrifices to the fair Kamala,
Than to offer sacrifices to the gods.' (సిద్ధార్థ:46)

"పెదవి అంచున పేరుకున్న నిశ్శబ్దం ఉండంగా చెదిరేవేళ—
తీరం చేరిన ఆనందాన్ని తన తరగల

తరంగిణి స్పందించే మంత్రమే చూసి
తరంగం వేయమవ్వటం ఎందుకని?
కనురెప్పల పరదాల చాటుమించి వచ్చే సందేశం
మనసు చేరేలోపులో సందేహ మవుతుందెందుకని?
నా కలలకి కథావస్తువా! నీ కెలా చెప్పను?
నీ ముంగురుల కదలికలో నాకు ప్రపంచం కనపడుతుందని!
నీ కనురెప్పల చప్పుళ్లలో నాకు వేదం వినపడుతూందని!" (అనంతోబ్రహ్మ: 198-199)

పై కవితలో చివరి రెండు పంక్తులలో అనుసరణ స్పష్టంగా కనపడుతోంది. కాముకుడైన సిద్ధార్థుడికి భగవంతుడికి ప్రణామం చేయడంకంటే కమల ముందుల తలవంచటమే అపురూపమైనదిగా తోచింది. యాజికి మందాకిని కనురెప్పల చప్పుళ్లలో వేదం వినపడుతుంది.

సిద్ధార్థలో వేదాంత భావన అతిశయించి ప్రణయభావన చోటుచేసుకోవడం సూచించారు రచయిత. ఆ భావాన్నే యండమూరి వీరేంద్రనాథ్‌గారు అనుసరించారు. అయితే 'సిద్ధార్థ' నవలలో రచయిత ప్రతిపాదించినంత ప్రగాఢంగా ఆత్మాన్వేషణను 'అనంతోబ్రహ్మ' నవలలో వీరేంద్రనాథ్‌గారు ప్రతిపాదించలేదు: సిద్ధార్థలోని అన్వేషణ ఆత్మైక దృక్పథంతో ప్రారంభమై, జీవితాన్వేషణతో మెలకపడి జీవితావగాహనతో

సాఫల్యాన్ని పొందుతుంది. యాదిలో జీవిత వైఫల్యమూ, సంసార నిస్పృహలు, వీటివల్ల ఎరిగిన కసి మందాకిని సాహచర్యంలో మాయమయి జీవితాన్ని ఎదుర్కొనే ధైర్యంగా మారి అతనికి సిద్ధిని ప్రాప్తింపచేస్తుంది.

బ్రహ్మాత్మ దర్శనం

"........You are like me; you are different from other people. You are Kamala and no one else, and within you there is a stillness and sanctuary to which you can retreat at any time and be yourself, just as I can. Few people have that capacity and yet everyone could have it." (సిద్ధార్థ: 58)

"...... ప్రేమ ఉద్రేకపు స్థితిని దాటిపోయినప్పుడు, శాంతికి, అశాంతికి తేడా లేకపోయినప్పుడు, శ్వాస ఆగిపోయినప్పుడు ఏమో! నిన్న రాత్రి పక్కమీద వాడిపోయిన పూలని ఈ పొద్దున్న తొక్కి పారేసే నా చేతులు.... ఇంత క్షణ భంగురాలయిన ఈ మనుష్యుల జీవితాల్లో ఇంత ఆనందాన్ని, విషాదాన్ని ఎందుకు కూర్చి ఉంచావు? మహేశ్వరా! సుఖానికి విషాదానికి అతీతమయిన ఈ మౌనాన్ని, ఈ శాంతిని,

ఈ బ్రహ్మతరమైన ఆనందాన్ని నాకు శాశ్వతంగా ఎందుకు ప్రసాదించవు? విషాదంలో నాకు ఆనందం లభిస్తుందని తెలిసి విషాదం నుంచి కూడా నన్ను వేరు చేయకు ఓ పరమాత్మా! ఈ క్షణమే నాకు సత్యం తెలిసింది. వేదాంతమే ఋషిత్వమైతే ఆనందమే బ్రహ్మత్వము. ......"
(ఆనందోబ్రహ్మ : 215)

కమల వ్యక్తిత్వాన్ని వేశ్యా జీవనవృత్తిలో కూడా ఆమెలో బాహిర ప్రకృతికి అతీతమైన బ్రహ్మతత్త్వాన్ని సిద్ధార్థ దర్శించగలిగాడు. ఆనందోబ్రహ్మలో యామిని మందాకినీ సాహచర్యంలో శృంగారానికి అతీతమైన, సుఖదుఃఖాలకు అతీతమైన విషాదంలో సహితము ఆనందాన్ని చూడగల ఒక బ్రహ్మానంద స్థితిని అనుభూతి చెందగలుగుతాడు.

పరిపూర్ణ వ్యక్తిత్వం

"....... That was just the magic that had happened to him during his sleep and the om in him- he loved everything, he was full of joyous love towards everything that he saw. And it seemed to him that was just why he was previously so ill- because he could

love nothing and nobody." (సిద్ధార్థ: 75)

"- - - - - - - - - - . ఉపాధిగా ఒకరింటికి వచ్చినప్పుడు ఆతడి కళ్ళలో ఈ ప్రపంచంపట్ల ఒక రకమైన నిరాశతో కూడిన కసి కనిపించేది దాన్ని గుర్తించి, దాన్ని తప్పించటం కోసం ఒక స్త్రీ ఆతడిని చేరదీసి, ఆతడిలోని శక్తిని బయటకు తీసింది. ఆ శక్తితో ఆతడు మాష్టార్ని, రమేష్ని, తన ఆకలిని - ఇలా ఒకొక్కర్ని శత్రువుని జయించుకుంటూ వచ్చాడు. 'ఇప్పుడు గెలవాలన్న తపనని కూడా జయించాడు.' తన గెలుపు, ఇంకొకరికి చెడ్డ పేరు తెచ్చేలా అయితే ఆ చెడ్డపేరేదో తనమీదే ఎందుకు వేసుకోకూడదు? పరిపూర్ణ వ్యక్తిత్వానికి ఇది పరాకాష్ఠ! - - - ." (ఆనందోబ్రహ్మ: 254-255)

పైకి కనిపించకపోయినా కాని 'సిద్ధార్థ' నవలలోని వాక్యాలకి ఈ వాక్యాలు అనుసరణనే. సిద్ధార్థ ఆత్మాన్వేషణలో సాంప్రదాయ మార్గాన నడిచి నిర్వికారుడిగా, నిస్సంగుడిగా మారి జీవితంలో దేనినీ ఆస్వాదించలేకపోయాడు. అందుచేత జీవితం అతనికి మానసిక స్వాస్థ్యం సమకూర్చలేకపోయింది. ప్రేమించటం తెలుసుకున్నాక మాత్రమే అతని మనసు నిజమైన ఆనందానుభూతి పొందగలిగింది.

'ఆనందో బ్రహ్మ' నవలలో యింది ఆత్మాన్వేషిగా జీవితాన్ని ప్రేమించలేదు. అందువల్ల ఆతడు నిస్సంగుడు, నిర్వికారుడు కాలేకపోయాడు. అంతయ్యని! కష్టనిరతం వల్ల మనసులో జాగృతి ఉన్నా జీవితం పట్ల లాలస ఉంది. అది ఆతడి మనసులో కసిని రేపింది. మందాకిని సాహచర్యంలో ఆ కసి కరిగిపోయి అన్ని ప్రలోభాలను గెలిచి, చివరకు గెలవాలనే ప్రలోభాన్ని కూడా గెలిచి ప్రేమానుభూతిని పొందగలిగాడు.

వేదాంత స్పర్శ

" ------- and all were not worth a passing glance everything lied, stank of lies; they were all illusions of sense, happiness and beauty. All were doomed to decay. The world tasted bitter. Life was pain." (సిద్ధార్థ : 11)

" -------- యుద్ధం చెయ్యి! సోమయాజీ యుద్ధం చెయ్యి! అప్పుడు నీకిది జాలిపోతుంది. అవతలి వారి బలహీనతల్ని చూసి క్షమించగలిగే స్థితి వస్తుంది. ఇదీ వేదాంతం అంటే! ఆశావాదంలోంచి వచ్చేది వేదాంతం,

నిరాశా వాదంలోంచి వచ్చేది శ్మశాన వైరాగ్యం. ....."
(ఆనందోబ్రహ్మ : 188)

వేదాంతం శక్తిలోంచే వస్తుంది తప్ప విరక్తిలోంచి రాదని చెప్పాడు. సిద్ధార్థ నవలా రచయిత. ఇదే భావాన్ని యండమూరి వీరేంద్రనాథ్ కూడా అనుసరించారనడానికి పై వాక్యాలే నిదర్శనం.

ప్రేమ స్వరూపం

" ....... Although he had reached a high stage of self-disipline and bore his last wound well, he now felt as if these ordinary people were his brothers. Their vanities, desires and trivialities no longer seemed absurd to him; they had become understandable, loveble and even worthy of respect. There was the blind love of a mother for her child, the blind foolish pride of a fond father for his only son, the blind eager strivings of a young vain woman for ornament and the admiration of men. All these little simple, foolish, but

tremendously strong, vital, passionate urges and desires no longer seemed trivial to Siddhartha. For their sake he saw people live and do great things, travel, conduct wars, suffer and endure immensely, and he loved them for it......" (సిద్ధార్థ : 102-103)

" కామం కన్నా ప్రేమ గొప్పదంటారు విజ్ఞులు
ప్రేమకి పరాకాష్ఠ కామం అంటారు అనుభవజ్ఞులు.
తక్కెడ బిక్కెడ అయ్యేటంత విశ్వజనీయమైన ప్రేమలో కొట్టుకుపోతున్నాం....." (అనంతబ్రహ్మ : 152)

ప్రేమ స్వరూపం తెలియకముందు సిద్ధార్థకి ప్రేయసినో, భార్యనో, కొడుకునో, తల్లినో, ఎవరో ఒకరిని ప్రేమించి వారికోసం తల్లడిల్లిపోయే సగటు మనుషుల్ని చూసి అల్పులుగా భావించేవాడు. కాని కమల ద్వారా ప్రేమంటే ఏమిటో తెలుసుకున్న తరువాత అతడికి ప్రేమకోసం పాటుపడేవారంటే చులకనభావం పోయింది. పైగా ఆ ప్రేమ వల్లనే వారు ఎన్నెన్నో అద్భుతకార్యాలను సాధించగలుగుతున్నారని కూడా అర్థం చేసుకుని వారిపట్ల గౌరవం కూడా కలిగింది.

వయసులో ఉన్న వైదేహి వెకిలి స్వభావాన్ని

పాఠకులు మొదట్లో ఊహించుకునేలాగ కాని మందాకిని-సుబ్బారావు, దంపతుల పరిచయం వలన ప్రేమ అంటే ఏమిటో తెలుసుకున్న తరువాత వైదేహి పట్ల చులకన భావం నశించి ఆదరణే మిగిలింది. చివరికి వైదేహిని మోసం చేసిన, తనని అవమానించటానికి పూనుకున్న చంద్రాన్ని కూడా సానుభూతితోనే చూడగలిగాడు.

ఇలా ఇద్దరు రచయితలూ ప్రేమ స్వరూపపు చిక్కుముడులను విడిపించుకుని ద్వంద్వాలకు అతీతంగా ఎదిగినప్పుడు వ్యక్తిగతమైన ప్రేమ భావనే విశ్వప్రేమకు దారి తీస్తుందని చెప్పారు.

విశ్వజనీనత

"He no longer saw the face of his friend Siddhartha. Instead he saw other faces, many faces, a long series, a continuous stream of faces - hundreds, thousands, which all came and disappeardd and yet all seemed to be there at the same time, which all continually changed and renewed themselves and which were yet all Siddhartha. He saw the face of a fish,

of a corpse, with tremendous, painfully opened mouth, a dying fish with dimmed eyes. He saw the face of a newly born child, red and full of wrinkles, ready to cry. He saw the face of a murderer, saw him plunge a knife into the body of a man; at the same moment he saw this criminal kneeling down, bound, and his head cut off by an executioner. He saw the naked bodies of men and women in the postures and transports of passionate love. He saw corpses stretched out, still, cold, empty. He saw the heads of animals, boars, crocodiles, elephants, oxen, birds. He saw Krishna and Agni. He saw all these forms and faces in a thousand relationships to each other, all helping each other, loving, hating and destroying each other and become newly born. Each one was mortal, a passionate, painful example of all that is transitory. Yet none of them died,

they only changed, were always reborn, continually, had a new face: only time stood between one face and another. And all these forms and faces rested, flowed, reproduced, swam past and merged into each other, and over them all there was continually something thin unreal and yet existing, stretched across like thin glass or ice, like a transparent skin, shell, form or mask of water – and this mask was Siddhartha's smiling face which Govinda touched with his lips at that moment." - - - - - (సిద్ధార్థ: 117-118)

"- - - - - - - . బాలచంద్రవతి, ఎదురు నిలబడి మాధవులు వెన్నెల వెల్లువ అది ధీమాగా ఎదుగుతున్న వామనుడిలా ఇంతింతై, వటుడింతయై విశ్వవ్యాప్తమై మోటువట్టూ కనబడు తున్నాడు. ఇప్పుడు అతడిలో ముల్లోకాలూ కనిపించాయి. ప్రజాపతులూ, దనుజులూ-దేవతలు, అనిలానల ప్రభృతులూ, సప్తసముద్రాలూ, కులగిరులూ - అన్నీ ఆ మూర్తిలో గోచరించినవి. అతడి ఆకారాన్ని అతడికి చూపక కన్నాయలు నిరక్షించి,

ఉపనయనం చేసి వుండవచ్చు గాక - వేద సారాన్ని నూరిపోసి వుండొచ్చు గాక. జీవితసారాన్ని నూరిపోసింది మాత్రం ఆమెయే.

- - - - - - - - . కానీ వటుడింకైనా ఆమె ముందు చిన్నవాడే ఉపనయనమైన వడుగులో, ఒక చేతిలో కమండలం, మరో చేతిలో జింక తోలుపట్టుకుని నిలబడ్డ పిల్లవాడు. - - - - - - -" (ఆనందోబ్రహ్మ : 191)

ఇన్ని రకాలైన ప్రతిభలను కలిగించి ఎదిగిన మానవుడే విశ్వంభరుడు అని వ్యాఖ్యానిస్తున్నారు 'సిద్ధార్థ' రచయిత. ఈ భావాన్నే యండమూరి వీరేంద్రనాథ్‌గారు కూడా అనుసరించినట్లు ఈ ఉదాహరణవల్ల స్పష్టమవుతోంది.

స్థూలమైన ఇతివృత్తంలో పోలికలేకపోయినా ఇన్ని రకాలుగా సిద్ధార్థను అనుసరించారు ఆనందోబ్రహ్మ రచయిత. అందుచేత 'ఆనందోబ్రహ్మ' నవలను అనుసరణ నవలగా పేర్కొనవచ్చును. వారి మరో నవల 'అంతర్ముఖం' ఆల్బర్ట్ కామూ రాసిన 'ది ఔట్‌సైడర్' నవలకు అనుసరణ అని రచయిత స్వయంగా చెప్పుకున్నారు. అయితే ఇది నా కాల పరిధికి రావటం వలన దానిని నేను పరిశోధనాత్మకంగా వివరించటం లేదు.

# అయాన్‌రాండ్ ఫౌంటెన్‌హెడ్ - కథాసారాంశం

ఈ అధ్యాయంలో కథానాయకుడిని పరిచయం చేశాడు రచయిత. హోవర్డ్ రోర్క్ ఒంటరిగా పర్వతపు అంచున నగ్నప్రకృతిలో నగ్నంగా నిలబడ్డాడు. అతడి శరీరరేఖలన్నీ ఎవరో క్రమబద్ధంగా గీసినట్లున్నాయి. అతడు ప్రకృతి ధర్మంలాగా (law of nature) ఉన్నాడు. అంటే ప్రకృతి ధర్మంలా ఎవరూ ప్రశ్నించలేని విధంగా, ఎవరూ ఆక్షేపించలేని విధంగా ఉన్నాడు. చుట్టూ ఉన్న ప్రకృతినీ, పర్వతాలనూ, చెట్లనూ చూస్తూ ఉంటే వాటన్నిటి నుంచీ అతని కట్టడాలు తయారుచేసే ప్రతిభ తనకున్నట్లనిపించింది. అతడు స్నానం చేసి బట్టలు వేసుకుని కళాశాల ఆవరణలోకి వచ్చాడు. ఆర్కిటెక్చర్ బోధించే కళాశాల గతకాలం నాటి నిర్మాణాకృతిలో మతాలపు పోకడలతో, పాత వాసనలతో ఉంది.

శ్రీమతి కీటింగ్ ఇంట్లో అతడు బసచేస్తున్నాడు. డీన్ అతడిని పిలుస్తున్నట్టు కీటింగ్ చెప్పింది. అతడిని కాలేజీ నుంచి వెళ్ళగొట్టినందుకు ఎంతో ఉత్సుకతతో ఉంది. అతడు బ్రోక్ అయితే

చూడాలని ఆమెకి సరదా. ఆ విషయంపై శాస్త్రి ఏ విధమైన ఉత్సుకతను చూపించకపోవటం ఆమెకి వింతగా తోచింది.

శాస్త్రి నడుస్తుంటే జనం అతని వైపు తిరిగి చూడకుండా ఉండలేరు. వారి చూపుల్లో ఏదో అసహనం ఉంటుంది. అది ఎందుకో వారికే తెలియదు. బహుశా శాస్త్రిలో ఉన్నతిని వారు సహించలేకపోతున్నారేమో!

శాస్త్రి తను గీసిన డిజైన్స్ తీసి చూసుకున్నాడు. వాటిలో ప్రాచీన ఆర్కిటెక్చర్ యొక్క ఛాయలు ఏవీ లేవు. అవన్నీ పూర్తిగా శాస్త్రి ఆంతరిక వ్యక్తిత్వానికి ప్రతిఫలనాలు.

జాన్‌తో ఇంటర్వ్యూ చిత్రంగా జరిగింది. జాన్ శాస్త్రిని ఒప్పించబోయాడు. శాస్త్రి 'ఒప్పించవలసిన అవసరం లేదన్నాడు. జాన్ మళ్ళీ మాటలలో ఒప్పించే ఉపాయం గురించి ఆలోచిస్తున్నాడు. దాని గురించి తనకు చింతలేదన్నాడు. 'శాస్త్రి అయితే వెళ్ళిపోతావా' అంటే, 'వెళ్ళిపోతాను' అని వచ్చేసాడు.

పీటర్ శాస్త్రి సహాధ్యాయి. అతనిలో

రోర్క్ అంటే భయమూ, స్నేహమూ కూడా కలిగాయి.
Guy Francon ఒక ప్రఖ్యాత కాంట్రాక్టర్. ఆతడు పీటర్‌కి జాబ్ ఆఫర్ చేస్తాడు. పీటర్ జాబ్ చేయడమా, స్కాలర్‌షిప్ తీసుకోవడమా అని ఆలోచిస్తాడు. తల్లి మాట మీద ఉద్యోగాన్ని ఎన్నుకుంటాడు. రోర్క్ న్యూయార్క్‌లో ఉన్న హెన్రీ కేమరన్ దగ్గరికి వెళ్ళడానికి నిశ్చయించు కుంటాడు. స్నేహితులిద్దరి భవిష్యత్తు ఈ విధంగా నిశ్చయ మవుతుంది.

రోర్క్, పీటర్ వాళ్ళ జీవితాలని ఎన్నుకున్నారు. వాటిని రచయిత్రి, చక్కగా వివరిస్తోంది. పీటర్‌ది వ్యాపారమార్గం, రోర్క్‌ది కళాత్మకమార్గము, పీటర్ ఫ్రాంకన్ ఆఫీసుకి వెళతాడు. ఆ ఆఫీసు ఆర్భాటంగా ఉంటుంది. దాన్ని చూసి భయపడతాడు. తాను ఆ స్థానాన్ని అందుకోగలనా అని ఆలోచిస్తాడు. తనకంటే చుట్టూ ఉన్నవాళ్ళు తక్కువ వాళ్ళని తెలుసుకొని సంతోషిస్తాడు. డ్రాయింగ్స్ అన్నీ ఫ్రాంకన్ వేసింది కాదని స్టెంగల్ వేసిందని తెలుసుకుంటాడు. డ్రాయింగేయడం తనకు సరిగ్గా చేత కాదని పీటర్ అనుకుంటాడో దాన్ని పరిశీలించడం ఫ్రాంకన్‌కి చేతకాదు. స్టెంగల్‌లాంటి వాళ్ళని నాలుగుగోడల

మతని బంధించి ఉంచలేవు ఫ్రాయిడ్కి చోటు కలిగించి.

లోర్నె హాన్స్ కోమలిన్ దగ్గరికి వెళ్తాడు. హాన్స్ కోమలిన్ ఒక గొప్ప ఆర్కిటెక్ట్. అతని గొప్పతనాన్ని ప్రజలు అర్థం చేసుకోలేకపోతారు. అందుకే అతడు రాణించలేకపోతాడు. అతడి గొప్పతనాన్ని అర్థం చేసుకున్న లోర్నె అతడి దగ్గర ఉద్యోగం చేయడానికి వెళ్తాడు.

పీటర్కి అన్నీ తెలుసు. అది రాదని కూడా తెలుసు. వచ్చినట్టుగా ఎలా నెగ్గుకురావాలో అది ఆలోచిస్తున్నాడు. ఫ్రాంకన్ కూతురు కొంచెం విచారంగా కనిపిస్తుంది. ఆమె గురించి ఆలోచిస్తాడు. కొంతకాలిన మానవత్వం ఉట్టిపడే నిరాడంబరమూర్తి. ఆమె ముందు నిజమైన మనిషిని అనే భావన కలుగుతుంది అతనికి.

లోర్నెలో పనిపట్ల ఉన్న ఆరాధన కోమలాన్ని ఆకర్షిస్తుంది. 'ఆ ఆరాధన వల్ల డబ్బు, కీర్తి రాదు, నిరాశ వస్తుందని' అన్నా పనిపట్ల సంతృప్తి ఉండాలని అంటాడు.

పీటర్కి చాలా కోరికలున్నాయి. అందుచేత జీవితంలో పైకిపోవడానికి పన్నాగాలని వేస్తుంటాడు.

ఎవరిని ఎలా వంచించాలి, ఎలా లొంగదీసుకోవాలి అతనికి బాగా తెలుసు. ఫ్రాంకన్ ఆఫీసులో చీఫ్ డ్రాఫ్ట్స్‌మెన్ డేవిస్. చీఫ్ డిజైనర్ స్ప్రింజెల్. ఒకవైపు డేవిస్‌తోను స్నేహం నటిస్తూ అతడి విశ్వాసాన్ని పొంది, మరోవైపు ఫ్రాంకన్‌కి డేవిస్‌తోను నేరాలు చెప్పి డేవిస్ ఆ సంస్థనుంచి వెళ్ళిపోయేలా చేస్తాడు. డేవిస్ ఎదుట ఫ్రాంకన్‌ని తిట్టి అతడి దృష్టిలో స్నేహితుడిలా మిగిలిపోతాడు. ఆ విధంగా ఫ్రాంకన్ సంస్థలో చీఫ్ డ్రాఫ్ట్స్‌మెన్ అవుతాడు. తరువాత ఒక ప్రముఖ ధనవంతురాలు (Mrs. Dunlop) ఒక పెద్ద భవనం నిర్మించదలచుకున్నారని ఫ్రాంకన్ ద్వారా తెలుసుకుంటాడు. స్ప్రింజెల్‌కి ఎప్పటినుంచో ఆ సంస్థనుండి వెళ్ళిపోయి వేరే సంస్థను ఏర్పాటుచేసుకోవాలని ఉన్నదని పీటర్‌కి తెలుసు. ఫ్రాంకన్ ద్వారా కాకుండా అతడే స్వయంగా ఆ భవననిర్మాణానికి డిజైన్ చేయడానికి పూనుకునేలా పురిగొల్పుతాడు. డన్‌లప్‌కి డిజైన్ చూపేది ఫ్రాంకన్ కాదని స్ప్రింజెల్ అని చెప్పి వారితో స్ప్రింజెల్ కలిసే ఏర్పాటు చేస్తాడు. ఇది ఫ్రాంకన్ దృష్టిలో పడేటట్లు చేస్తాడు.

ఇంత కౌశలంతో, గడుసుదనంతో సాధించాడు కా స్ప్రింజెల్ కూడా స్థలంలో కూర్చున్న తర్వాత

కానితరంబున మౌలికమైన, కళాత్మకమైన డిజైన్ గాయత్రీదేవియూడు. అతడు తను గీసిన డిజైన్‌లని షేక్స్ దగ్గరికి తీసుకొని వెళితే, షేక్స్ వాటిని సవరించి చక్కని డిజైన్ చూపిస్తాడు. ఫ్రాంకన్ పాటర్‌ని మెచ్చుకున్నాడు. కాని కేమెరాన్, షేక్స్ ఇద్దరు ఏపోరాత్రులు శ్రమపడి గీసిన అత్యద్భుతమైన డిజైన్‌ని సమర్పించిన ట్రస్ట్ కంపెనీ నిరాకరించింది. వారి కళకి ప్రతిఫలంగా వారు ఊరు చెల్లించబోయేదెంత కరెంటుబిల్లు, ఇంటి అద్దె మిగిలాయి. పాటర్ వచ్చి ఐదొందల డాలర్లు షేక్స్‌కి అప్పుగా ఇచ్చాడు. పాటర్ వచ్చేటప్పుడు ఆ విషయాలు ఎలాగో తెలుసుకోగలుగుతాడు. షేక్స్‌తో 'నేను మా సంస్థలో వారానికి ఐదొందల డాలర్లు ఉద్యోగం ఇప్పిస్తాను,' అంటాడు పాటర్. అతడి ఆత్మవంచన, పరవంచన ఆ స్థాయిలో ఉంది.

కేమెరాన్ పాత్రని గురించి, షేక్స్ స్వభావాన్ని గురించి, స్త్రీల పాత్రలన్నింటి గురించి, వంటలువార్పుల గురించిరాసిఉన్న పేపర్ని షేక్స్ ముందు పెట్టి 'చూసావా ఇదే మన ఎదుట ఉన్న ప్రపంచం. మనం ఇలాంటి ప్రపంచానికి చేసుకొంటుంటే మనల్ని బ్రతకనిస్తుంది. లేకపోతే నిర్దాక్షిణ్యంగా నలిపివేయడానికి చూస్తుంది,' అన్నాడు.

కాని, రోర్క్ మీద ఆత్మవిశ్వాసం ఉంచలేం.

ఆర్కిటెక్చర్‌పై టూహే (Ellsworth M. Toohey) 'Sermons in stone' అనే పుస్తకాన్ని పబ్లిష్ చేస్తాడు. అది పూర్తిగా మార్క్సిస్టు భావజాలం పైన ఆధారపడి ఉంటుంది. ఎవరికీ స్వతంత్ర ఆలోచన ఉండదని, ఆ ఆలోచన అనాది ఆర్థికవనరులపైన ఆధారపడి ఉంటుందని రాసి ఉంటుందంటాడు. (ఈ భావజాలంతో రచయిత్రికి సానుభూతి లేదు.) ఆ పుస్తకంలో కేమరాన్‌ను విమర్శిస్తూ రెండు మాటలు కూడా ఉంటాయి. ఆశాభంగాలు తట్టుకోలేక కేమరాన్ మంచం ఎక్కుతాడు. అతడి చెల్లెలు [illegible] వచ్చి అతడిని తీసుకుని వెళ్ళిపోతుంది. రోర్క్ కేమరాన్ డిజైన్లను తగలబెట్టేస్తాడు. ఆఫీసు మూసేస్తాడు.

పీటర్ మరికాస్త ఎదిగాడు. తాను ఎప్పుడూ చదవని, చదవలేని గొప్ప, గొప్ప పుస్తకాలు కొని షోకేసులో పెట్టుకున్నాడు. అతడి తల్లి అతడి దగ్గరికి వచ్చేసింది. తల్లికి తనకొడుకుని ఇంకా గొప్పగా మరింత గొప్పగా చూడాలని ఆపేక్ష. ఆ విషయం కొడుకుతో అనేక రకాలుగా చెప్తూ ఉంటుంది. అది పీటర్ భరించలేడు.

ఆమెను తప్పించుకుంటాడు. ఆతను కాథరిన్ దగ్గరికి వచ్చి ఎంగేజ్‌మెంట్ గురించి మాట్లాడుతాడు. ఆమె ఏ ఉద్రేకమూ చూపని, చూపకూడదని నియమం పెట్టుకున్న నీతిమంతురాలైన ఆడపిల్ల. మనస్సులో కలిగిన సంతోషాన్ని భయాన్ని కూడా బయటికి ప్రకటించలేదు. పీటర్‌కి నిజమైన కోరిక ఫ్రాంకన్ కూతురిని పెళ్ళిచేసుకోవాలని. ఆమె సౌందర్యం చూసి కాదు. ఆమె వ్యక్తిత్వం చూసి కాదు. ఆమె డబ్బు చూసి కాదు.

పీటర్‌కి రోర్క్ గొప్పతనం తెలుసు. ఆతడు వేరే వెళితే ఏదో ఒకనాటికి రాణిస్తాడని తెలుసు. రోర్క్ తనకున్న పరిజ్ఞానాన్ని వ్యాపారాత్మకంగా మలుచుకోవడం తెలియని అజ్ఞానంగా రాణించలేక పోతున్నాడు. కళ విలువ తెలిసినవారికే ఆతడి విలువ తెలుసు. రోర్క్ సామర్థ్యాన్ని వాడుకోవాలని ఆతడికి ఫ్రాంకన్ ఆఫీసులో ఇంజనీర్‌గా ఉద్యోగం ఇప్పించాడు. 'మౌలిక పరిజ్ఞానం లేని పనులు ఎందుకు ఉపసంహరించుకుంటున్నావు' అని రోర్క్‌ని పీటర్ ప్రశ్నిస్తాడు. ఫ్రాంకన్ ఆఫీసులో పనిచేస్తూ కూడా పీటర్ వేసిన డ్రాయింగ్స్‌ని సరిదిద్దుతుండా కండబలం బలహీనత రోర్క్‌ది. gignatic apartment

హోటల్ దగ్గర పనిచేస్తున్న మైక్ (Mike) అనే ఎల-క్ట్రీషియన్ రోర్క్‌కి పరిచయం అవుతాడు. అతడు కేమరాన్ దగ్గర ఒకప్పుడు పనిచేసాడు.

ఫ్రాంకన్ ఆఫీసులో పీటర్ వాషింగ్టన్ వెళ్ళిన సందర్భంలో కేమరాన్ డిజైన్ చేసిన Dana బిల్డింగ్‌లాంటిది కావాలని ఒక ధనికుడు కోరాడు. సమయానికి పీటర్ లేకపోవడం వల్ల ఫ్రాంకన్ మిగిలినవారితో డిజైన్ గీసి పంపితే ఆ ధనికుడు తిరస్కరించాడు. అప్పుడు ఫ్రాంకన్ రోర్క్‌ని పిలిపించి 'Dana' బిల్డింగ్‌లాంటిది డిజైన్ చేయమని అడిగాడు. రోర్క్ 'ఆలాంటిది ఎందుకు? దానికంటె గొప్పగా మరొకటి చేసి ఇస్తానని' అన్నాడు. ఫ్రాంకన్‌కి కోపం వచ్చింది. ఇద్దరి మధ్య మాటా మాటా పెరిగింది. రోర్క్ ఫ్రాంకన్ ఆఫీసు వదిలివేయవలసి వచ్చింది.

ఉద్యోగం కోసం రోర్క్ ఎన్నో ఆఫీసుల చుట్టూ తిరిగాడు. ఎక్కడా దొరకలేదు. రోర్క్ కేమరాన్‌ని కలిసాడు. కేమరాన్ 'రికమెండేషన్ లెటర్ ఇస్తానంటే' వద్దంటాడు. 'Make Way For Tommorrow' అనే ఆర్టికల్‌ని గోర్డన్ ఎల్. ప్రెస్కాట్ రాస్తాడు. కొత్తవారికి ఉద్యోగం ఇస్తానంటే అతని దగ్గరికి వెళ్ళి తిరిగి వచ్చేస్తాడు. ఉద్యోగం

మాత్రం రాదు.

John Erik Snyte దగ్గర కలిసినంతో చేరాడు రోర్క్. ఆ సంస్థకూడా నిజాయితీతో పనిచేసేది కాదు. జాన్ తన దగ్గర రోమన్, గోథిక్, క్లాసిక్, మోడ్రన్ ఇలా అన్ని రకాలవారిని పెట్టుకున్నాడు. ఒంటరి డిజైన్ చూసి దానిలో నుంచి మంచిది ఎన్నుకుంటాడు. అతడు రోర్క్‌ని మోడర్నిస్టుగా పెట్టుకున్నాడు. తన డిజైన్లు బయటికి రావని తెలిసినా ఇష్టం వచ్చింది వేసుకోవచ్చని ఒప్పుకుంటాడు.

టూహీకి రోర్క్‌ని ఆఫీసు నుంచి వెళ్ళగొట్టారని తెలుస్తుంది. టూహీకి సంతోషమే కలుగుతుంది.

వైనాండ్ (Wynand) బిల్డింగ్ కాంట్రాక్టర్. ఒంటరిలో వళ్ళక్కె సత్కారం చేస్తారు. ఆ బిల్డింగ్‌కి ఫ్రాంకన్ వాళ్ళే డిజైన్ చేస్తారు. టూహీ మార్క్సిస్టు విధానంలో ఒక సభను ఏర్పాటుచేసి పనివారిని రెచ్చగొడతాడు. కాంట్రాక్టర్ కూడా తన ఒంటరి టూహీ మాటలకి మద్దతుగా ఉంటుంది. టూహీ తన ఉపన్యాసంతో జనాన్ని రెచ్చగొడతాడు. హాటర్ ఆ మాటలు వినలేక వెళ్ళిపోతాడు. వైనాండ్ టూహీని పిలిచి జీతం పెంచాడని జనమంతా చెప్పుకున్నారు.

ఫ్రాంకన్ కూతురు డొమినిక్ (Dominique) తన తండ్రి నిర్మించిన భవనాన్ని గురించి వ్యంగ్యంగా విమర్శిస్తూ వ్యాసం రాసింది. ఆ అమ్మాయిని చూసి పీటర్ విభ్రాంతికి లోనవుతాడు. అద్భుతమైన సౌందర్యంలా ఉంది ఆమె. ఫ్రాంకన్ కూతురితో ఎంతో బాధ్యతగా మాట్లాడుతాడు. ఆ అమ్మాయికి నచ్చచెప్పాలని చూస్తాడు. కాని ఆమె చలించదు. ఆమెలోని నిర్లిప్తత పీటర్కి కూడా భయం కలిగిస్తుంది. వేరే ఒకసారి డొమినిక్ని కలుసుకొని ఆమెని వివాహం చేసుకోవాలని కలలు కంటాడు.

రాల్స్టన్ (Ralston) అనే ఆర్కిటెక్ట్ ఇంట్లో పార్టీ జరుగుతుంది. రకరకాల మనుష్యులతో పీటర్కి పరిచయం ఏర్పడుతుంది. డొమినిక్తో కూడా పరిచయం ఏర్పడుతుంది. ఆమె పీటర్కి ఏమంత ప్రాముఖ్యత ఇవ్వదు. ఈరోజు లేకపోయినా రేపయినా ఆమెని సాధిస్తానని పీటర్ అనుకుంటాడు.

రోర్క్ జాన్ దగ్గర పని చేయడం మొదలు పెడతాడు. Austen Hellerకి ఒక ప్రత్యేకమైన భవనాన్ని డిజైన్ చేసి ఇవ్వాలనుకుంటాడు జాన్. రోర్క్ వేసిన డిజైన్ని మార్పులు, చేర్పులు చేసి Austenకి చూపిస్తారు.

ఆతడు బాగుందంటాడు కాని నచ్చలేదని అంటాడు. రోర్క్ దాన్ని తీసుకుని కొన్ని మార్పులు చేసి చూపిస్తాడు. అది Austenకి నచ్చుతుంది. కాని మధ్యలో వేరే లాగ వేసి డిజైన్ చేసినందుకు స్నైట్కి కోపం వస్తుంది. ఉద్యోగంలోంచి తీసివేస్తాడు. Austen రోర్క్ని 'తన ఇల్లుని నిర్మించమని' కోరుతాడు. స్వంత ఆఫీసు ఒకటి పెట్టుకోమని 'Austen' రోర్క్కి 500 పౌండ్లు చెక్కు రాసి ఇస్తాడు.

రోర్క్ తన కొత్త ఆఫీసు గురించి కేమరాన్కి చెప్తాడు. రోర్క్ తన ఆత్మబలంతో Austen ఇంటిని కట్టించాడు. కొత్తగా నిర్మించిన భవనాల గురించి రాసే పుస్తకాలలో Austen ఇంటి గురించి రాయలేదు. రాల్స్టన్, జాన్, ప్రెస్కాట్లు రోర్క్ నిర్మించిన భవనం గురించి చెప్పుకుని నవ్వుకున్నారు. పీటర్, కాటీలు తన దగ్గరికి రమ్మని రోర్క్ని పిలిచారు. కాని రోర్క్ వెళ్ళలేదు. Austen భవనం పూర్తయ్యింది. జనం ఆ భవనాన్ని చూసి నవ్వడం మొదలుపెట్టారు.

మురికివాడలని బాగుచేయాలని కొంతమంది సోషల్‌వర్కర్లు ఆలోచిస్తారు. వైనాండ్ రహస్యంగా ఆ స్థలాన్ని

కొనుక్కుంటాడు. డొమినిక్ ని ఆ మురికివాడల పరిస్థితి తెలుసుకోమంటాడు. డొమినిక్ మురికివాడలో ఉండే ఒక్కొక్క స్థితిని వ్యాసాలుగా రాస్తుంది. ఇది చదివి గొప్పవాళ్ళు ఇక్కడ ఉండని ఆశ్చర్యపోతారు.

ఫ్రాంకన్ కూతురికి, పీటర్ కి మధ్య సాన్నిహిత్యం పెంచడానికి ప్రయత్నించాడు. డొమినిక్ పీటర్ తో డిన్నర్ కే, లంచ్ కే వెళ్తుంది. సినిమాలకి వెళుతుంది. కాని ఏ భావాన్ని వ్యక్తం చేయదు. కూతురు చిన్నతనంలో చిలకను ఎగిరి పోనిచ్చుకున్న దృశ్యం ఎప్పుడూ గుర్తుకువస్తూ ఉంటుంది.

ఒకరాత్రి, కాథరిన్ పీటర్ ఇంటికి వస్తుంది. తనని ఏదో అవ్యక్తభయం ఆవేశించిందని, వెంటనే పీటర్ తో వివాహం జరిగిపోవాలని కోరుకుంటుంది. పీటర్, ఏవో తల్లి మంచిమాటలు చెప్పి ఆమెని వెనక్కి పంపేస్తాడు. డొమినిక్ ని పెళ్ళి చేసుకోవడమే మంచిదని తల్లి పీటర్ కి నూరిపోస్తుంది. మరునాడు పీటర్ కాథరిన్ ఇంటికి వెళ్ళి, ఫ్రాంకన్ నన్ను తన కూతురిని పెళ్ళి చేసుకుంటే బాగుంటుందని అనుకుంటున్నాడు. కాబట్టి మన పెళ్ళి కొంతకాలం వాయిదా వేయాలి. నాకు నిజంగా

చెమ్మకేని చూసుకోను. కాని కొంతకాలం వరకు పెళ్ళి చేసుకోకుండా ఉంటే మంచిది అంటాడు. ఎప్పుడూ ఏ విషయానికీ పీటర్‌తో వాదించని కాథరిన్ ఈ విషయంలో కూడా వాదించదు. కాని పీటర్‌కి ఏదో పోగొట్టుకున్నట్టు అనిపిస్తుంది.

'Austen' రోర్క్‌కి రెండు మూడు పార్టీలను తీసుకుని వస్తాడు. రోర్క్ వాటిని తిరస్కరిస్తాడు. 'Janss-Stuart Real Estate' కంపెనీవారు రోర్క్ ప్లాన్స్‌ని తిరస్కరిస్తారు. రోర్క్ 'Mr. Sanborn' గురించి ఒక ఇల్లు నిర్మిస్తాడు. సాన్‌బార్న్‌కి అది నచ్చదు. రోర్క్ తన సొంత డబ్బుతో ఇంటిలోని ఒకభాగాన్ని తిరిగి నిర్మిస్తాడు. సాన్‌బర్న్ కొడుకుకి అది నచ్చుతుంది. ఎంతో కష్టపడి కట్టిన ఈ ఇంటి గురించి 'Architects Guild of America' బులెటిన్‌లో చిన్న వ్యాసం వస్తుంది.

ఆర్కిటెక్చర్‌లో ఒక ఫోటోని ప్రకటించారు. ఈ ఫోటోని 'The Most Beautiful Building in the World - Cosmoslotnic Pictures' వారు ప్రకటించారు. ఈ ఫోటోకి పీటర్ ఎప్పటిలాగే రోర్క్ సహాయం తీసుకున్నాడు.

Lucius N. Heyer చనిపోతాడనుకుంటే ఆతడు ఆరోగ్యవంతుడై తిరిగి 'Francon & Heyer' ఆఫీసుకి వస్తాడు. ఆతడిని పీటర్ నిర్లక్ష్యం చేస్తాడు. పీటర్ నిర్ణయాధికారుల్లో ఆగాహ్ కూడా ఉంటాడు.

రోర్క్ ఏ పనీ లేకుండా ఆఫీసులో ఒంటరిగా ఉంటాడు. కేమరాన్ మరణశయ్యపైన ఉండి రోర్క్‌ని పిలిపిస్తాడు. రోర్క్ వెళ్ళి, కేమరాన్ దగ్గర ఉండి ఆతడికి ఊరటకలిగిస్తాడు. కేమరాన్ రోర్క్‌ని వైనాండ్ విషయంలో జాగ్రత్తగా ఉండమని హెచ్చరిస్తాడు. కేమరాన్ మరణిస్తాడు.

పీటర్ డొమినిక్‌ని వెళ్ళి చూడమని అడుగుతాడు. ఆమె నిర్లక్ష్యపూరితంగా తిరస్కరిస్తుంది. 'ఆతడి స్నేహం అయినా, మరొకరి స్నేహం అయినా తనకి ఒకటేనని' చెప్తుంది. 'ఎప్పుడైనా తనని తాను దారుణంగా శిక్షించుకోవాలనుకున్నప్పుడు వెళ్ళి చూసుకుంటానని' అంటుంది. పీటర్ 'ఎంతకాలమైనా సరే దాని గురించి నిరీక్షిస్తా'నంటాడు. కాని అంతదారుణంగా అవమానించబడటానికి ఒప్పుకున్నందుకు తనని తాను అసహ్యించుకుంటాడు. ఇదంతా ఫ్రాయిడ్ సంస్కృతి భాగస్వామ్యం గురించి పీటర్ అడుగుతున్న

నాటకమని గ్రహిస్తుంది. ఆ విషయం పోటర్ మోహం మీద కూడా ఉంటుంది.

పోటర్ Heyer ని బ్లాక్‌మెయిల్ చేసి సంస్థ నుంచి వెళ్ళగొట్టడానికి ప్రయత్నించాడు. దానికి తట్టుకోలేని Heyer చనిపోతాడు. Heyer తన ఆస్తినంతా ఇదివరకే పోటర్‌కి రాసి ఉంచాడు.

'Cosmo-Slotnic Pictures' వారి పోటీలో పోటర్‌కి మొదటి ప్రైజ్ వస్తుంది. పోటర్‌కి మాత్రం సంతోషంగా లేదు. అతనిలో ఏదో అసంతృప్తి, భయం. లార్క్ అసలు రహస్యం చెప్పేస్తాడేమోనని భయం. తన విషయం బయటికి రాకుండా ఉండటానికి లార్క్‌కి లంచం ఇవ్వడానికి ప్రయత్నిస్తాడు. లార్క్ ఆ విషయం గ్రహించి ఆ డబ్బుని పోటర్‌కి తిరిగి ఇచ్చేస్తాడు.

లార్క్ కోరుకున్నట్టు 'Manhattan Bank Company' నుంచి ఒక అవకాశం వస్తుంది. కాని లార్క్‌ని అనేకొద్ది మార్పులు చెయ్యమంటారు. లార్క్ అందుకు ఒప్పుకోడు. ఆ అవకాశం కూడా జారిపోతుంది. చివరికి లార్క్ మైక్ సహాయంతో

మామూలు పనివాడిగా. అతను జీవనోపాధి కోసమని Connecticut కి వెళతాడు.

పీటర్ కల నిజమై ఫ్రాంకన్ & Heyer ఆఫీసు కాస్త Francon & Keating అవుతుంది.

ఈ వాతావరణంలో రోర్క్, డొమినిక్ ల పరిచయాన్ని చూపించింది రచయిత్రి. రోర్క్ క్వారీలో పని చేస్తూ ఉంటే డొమినిక్ చూస్తుంది. అతడిలోని ప్రత్యేకతని గుర్తిస్తుంది. ధనికులందరిలాగా ఉన్న డొమినిక్ ని రోర్క్ ఇష్టపడడు కాని ఆమెలోని వ్యక్తిత్వాన్ని గుర్తిస్తాడు. ఇద్దరి మధ్యా అవ్యక్తబంధమేదో ఉందని ఇద్దరూ గుర్తిస్తారు.

డొమినిక్ రోర్క్ యొక్క నిజమైన వ్యక్తిత్వాన్ని అంచనా వేయగలిగింది. కాని ఏ కారణం వల్లనో రోర్క్ ఎప్పటికప్పుడు ఆమె అంచనాలకు భిన్నంగా ప్రవర్తిస్తున్నాడు. ఇది ఆమెకి చిత్రంగా, మనసుకి కష్టంగా ఉంది. ఏది ఆమెలో ఆమెకే తెలియని ఆకర్షణ రోర్క్ వైపు - ఇది రోర్క్ గ్రహించాడన్న అనుభూతి - ఇతడి నిబ్బరాన్ని చూసి ఆశ్చర్యం, అసూయ మొదలైన భావాలతో డొమినిక్ సతమతమవుతుంది.

దీప్తికి రాకేష్ని మరచిపోలేకపోతుంది. తన తీరులోని ఊహం ఆమె అతడిని చేరుతున్న విషయాన్ని అంగీకరించలేకపోయింది. అతడి కోసం ఆమె క్వార్టర్కి వెళ్ళింది. అతడక్కడ లేడు. ఆశగా తెలియకుండా అతడిని వెతుక్కుంటూ వెళ్ళింది. దారిలో అతడు కనిపించాడు. తన సుఖాన్ని అప్పుచేసి 'నా పడక గదిలోని మోర్బుల్స్ని తిరిగి ఫిక్స్ చేయడానికి నువ్వే ఎందుకు రాలేదు? అని అడిగింది. రాకేష్ 'ఆ పనికోసం ఎవరు వచ్చినా ఒకటే అని నేను అనుకున్నాను. ఏం? నేను కాక అతడు రావడం వల్ల మీ దృష్టిలో ఏమైనా భేదం ఉందా?' అని అడిగాడు. తన లోలోపలి రహస్యం అతడికి తెలిసిపోయినట్లు దీప్తికి అనిపించింది. సహించలేకపోయింది. చేతిలోని రెమ్మతో అతడి ముఖంపైన కొట్టి వెనుదిరిగి చూడకుండా వెళ్ళిపోయింది.

ఆ రాత్రి రాకేష్ దీప్తికి ఇంటికి వచ్చాడు. ఒకరకంగా బలాత్కారంగా ఆమెని అనుభవించాడు. అయితే ఈ సంఘటనకి దీప్తి శరీరం ఎదురు తిరగటానికి బదులుగా ఆనందాన్ని పొందింది. ఈ

అవగాహన ఆమెలో లజ్జను కలిగించింది. తరువాత రోర్క్ అక్కడ నుంచి వెళ్ళిపోయాడని తెలుసుకుంది. అతని పేరు కూడా ఆమెకి తెలియదు. తెలియనందుకు డొమ్నిక్ ఆనందించింది. అతని పేరు తెలిసి ఉంటే అతడిని వెతుక్కుంటూ వెళ్ళి, ఉండేదాన్నని ఆమె లోలోపల అనుకుంది. ఒకవైపు రోర్క్ పట్ల ప్రేమ, దాన్ని అంగీకరించలేని అహం ఉట్టి పడుతున్నాయి.

రోర్క్ Roger Enright నుండి లెటర్ రావడంతో ప్రయాణమవుతాడు న్యూయార్క్‌కి. ఎప్పుడూ పని మనిషి గురించి ఆలోచించని రోర్క్ మనసులో డొమ్నిక్ ఆలోచనలు అతని కళ్ళలో కలిసిపోయి మనసులో మెదులుతుంటాయి.

టూహీ, పీటర్‌ల కలయిక ఈ అధ్యాయంలో ప్రాధాన్యం. పీటర్‌ని పొగుడుతూ వ్యాసం వస్తుంది. టూహీ తన వ్యాసాల్లో అబద్ధాలు ఉన్నాయని గ్రహించినవాడు టూహీ మెద హత్యా ప్రయత్నం చేస్తాడు. కోస్మో బిల్డింగ్ డిజైన్ గీసినవాడు పీటర్ కాదని టూహీ గ్రహించినట్టు పీటర్ గ్రహిస్తాడు. అయినా టూహీ పీటర్‌ని పొగుడుతున్న దానికి పీటర్ భయపడతాడు. ఇద్దరిలో సమానమైన

ఏపరంగా భావన ఉన్నట్లు గ్రహిస్తారు.

ఆగా ఒక చిన్నకే పార్టీని ఏర్పాటు చేస్తాడు. దానికి హెలెన్‌ని కూడా ఆహ్వానిస్తాడు. ఇక్కడ కాథరిన్ కూడా ఉంటుంది. కాథరిన్ పట్ల అనేకంతో ప్రేమాభిమానాలు ఉన్నట్లు చెప్పాలనుకుంటాడు, కాని కాథరిన్ మాధుర్యానికి అనుచేస్తున్న సైద సరించి చెప్పుకుంటూపోతుంది. ఆమెని ఎలా ఆపాలో హెలెన్‌కి అర్థం కాదు. చివరికి ఆగా హెలెన్‌ని కాథరిన్‌తో బయటికి వెళ్ళమంటాడు.

Cook అనే రచయిత్రి, పుస్తకాలు అందరూ చదువుతుంటారు. Cook ఎవరో రాయితని తెలిపినా అందరూ ఆమెని మెచ్చుకుంటున్నారని 'హెయాన్ రాండ్' (రచయిత్రి) పొగిడేస్తుంది. పార్టీలోకి టాక్, నిజమైన ప్రతిభకు చాలా భేదం ఉందని రచయిత్రి చెప్పదలుచుకున్నారు.

హెలెన్‌కే న్యూయార్క్‌కి వచ్చేస్తుంది. ఈ విషయాలు, విషయాల్లో జనాలు అందరూ ఆమెకి అర్థమయ్యేలాగా కనిపిస్తారు. వాస్తుకలుప్పలందరి కోసం ఆగా ఒక సమావేశం ఏర్పాటు చేస్తాడు. ఆ సమావేశానికి

ఆహ్వానించకుండానే డొమ్నిక్ వస్తుంది. అందరూ ఆశ్చర్యపోతారు. 'Roger Enright' కి డిజైన్ చేసిన వ్యక్తిని ఎందుకు పిలిపించాడని అడుగుతుంది. అతడి పేరు 'హోవర్డ్ రోర్క్' అని తెలుసుకుంటుంది. మరోసారి డొమ్నికేముందు తన ప్రేమని ప్రకటించాలని చూస్తాడు పీటర్. ఇదివరకులా ఆమె నిర్వికారంగా, శిలావిగ్రహంలా ఉండిపోదు. ఆమె శరీరం అతడి స్పర్శను ద్వేషిస్తూ ఎదురుతిరుగుతుంది. అది చూసి పీటర్ ఆమెలోని మార్పును గ్రహించి 'ఎవరు అతడు?' అని ప్రశ్నిస్తాడు. 'ఒక గ్రానైట్ క్వారీలో పనిచేసేవాడని' సమాధానం చెప్తుంది. మరోసారి తనని సమీపించ వద్దని హెచ్చరిస్తుంది. ఆమె గురించి ఎదురుచూడక మాననని పీటర్ అంటాడు.

Roger Enright కూలివాడుగా జీవితం ప్రారంభించి గొప్పవాడయ్యాడు. అతడికి స్వంత అభిరుచి ఉంది. తన భవనానికి రోర్క్ గీసిన డిజైన్‌ని వెంటనే ఆమోదించాడు.

డొమ్నిక్ గురించి ఆలోచించకూడదని అనుకుంటాడు కాని ఆమె ఆలోచన అతడ్ని వెన్నంటే ఉంది

అతన్ని కలుసుకోవాలని ఆతడి మనసు ఎదురుచూస్తుంది.

Mrs. Gillespie ఒక బోరువాళ్ళ. ఏమీ తెలియకుండానే అన్నీ తెలుసునని మాట్లాడుతుంది. తోహీకి ఆ విషయం తెలుసు. ఆతడు చాలా తెలివి గలవాడు. అన్నీ అర్థం చేసుకుంటాడు. కాని కపటి.

Auster Heller తోహీ దగ్గరికి వచ్చి Mrs. Ralston Holcombe పార్టీ ఇస్తుందని, తోహీని కూడా ఆహ్వానించిందని తప్పకుండా రమ్మని చెప్తాడు. పార్టీకి తోహీ వెళ్తాడు. డామినిక్ ఆతడిని చూసి మనసులోని సంచలనాన్ని బయటికి తెలియకుండా లోలోపల అణచుకుపోతుంది. ఆతడితో మాట్లాడుతుంది. ఆతడంటే గౌరవమూ, ఒక వైపు తను బయటపడిపోతానేమోనని ద్వేషమూ కలుగుతుంది. డామినిక్ సాధారణంగా పార్టీల్లో ఆర్కిటెక్చర్ గురించి మాట్లాడదు. కాని ఈసారి మాట్లాడింది. ఎందుకంటే, తోహీ కట్టిన బిల్డింగులు బాగా లేవని మాట్లాడవలసి వస్తుందని.

తోహీ పిల్ల జరగనట్లు మామూలుగా ఉంటాడు. పీటర్ వచ్చి ఆతడిని పలకరిస్తాడు. తోహీకి

రోజ్లీ గర్విష్టతనం తెలుసు. కాని అతడిని పరిచయం చేసుకోవడానికి ఇష్టపడడు. డొమ్నిక్ మనసులో రోజ్లీ పట్ల ప్రేమ, గౌరవము ఉండటం గమనిస్తాడు. పైటలకి రోజ్లీని చూడగానే భయం కలుగుతుంది. సంకోచిస్తాడు.

డొమ్నిక్ Knright house గురించి ఒక ఆర్టికల్ రాసింది. అది ఎంత మాత్రం బాగా లేదని అర్థం వచ్చేలా రాసింది. కాని ఇది బాహిరమైన అర్థం మాత్రమే. జాగ్రత్తగా అర్థం చేసుకునే వాళ్ళకి అది. సామాన్యమైన బిల్డింగ్స్ మధ్య ఈ అసాధారణమైన బిల్డింగ్ ఎందుకు? అనే అర్థం వస్తుంది. అది బాగా గ్రహించాడు. ముఖాముఖి డొమ్నిక్‌తో మాట్లాడాడు. ఆ పబ్లిసిటీ ఒప్పుకోవడానికి డొమ్నిక్ చాలా బాధపడింది. తరువాత డొమ్నిక్ Joel suttonని కలుసుకుని బిల్డింగ్ డిజైన్ బాధ్యత రోజ్లీకి ఇవ్వకూడదని చెప్తుంది. Joel ఈ విషయం రోజ్లీకి చెప్పేసింది. రోజ్లీ ఈ విషయాన్ని అతిసామాన్యంగా తీసుకుని బాధని అణచుకుంటాడు. Joel మాటలకి హాయిగా నవ్వేశాడు.

ఆ రోజు రాత్రి డొమ్నిక్ రోజ్లీ దగ్గరికి

వస్తుంది. అతడి పతనానికి తానే కారణమని
చెప్తుంది. అతడి పతనానికి కారణమయినందుకు
లొంగిపోవడానికి వచ్చానంటుంది. అతడు పతనం కాకుండా
ఉండాలని కోరిక ఉంది, కాని అతడి పతనానికి సర్వ
విధాలా ప్రయత్నిస్తానని, అతడు ఓడిన ప్రతిసారి
అతడికి లొంగిపోతానని అంటుంది. శేఖర్ మౌనంగా
ఆమెను స్వీకరిస్తాడు. ఎన్ని ఆటంకాలు ఎదురయినా
జీవితాన్ని ఎదుర్కోవడానికి శేఖర్ సంసిద్ధుడో.

డిమ్లికే చిత్రంగా మారిపోయింది. ఇంతకు
ముందులా కాకుండా ఇప్పుడు జనాలని బాగా ఆకర్షిస్తోంది.
పార్టీలు కూడా ఇస్తోంది. శేఖర్‌కి వచ్చే పనులను అన్ని
తన చాకచక్యంతో రాకుండా చేసి పోటీకి వచ్చేట్టు
చేస్తోంది. డిమ్లికే మనస్తత్వం ఏమిటో తగా ఒక్కోటి
కనిపెట్టగలుగుతాడు. శేఖర్ పతనంతో ఆగా, డిమ్లికేలు
ఒక నిర్ణయానికి వస్తారు.

డిమ్లికేకి శేఖర్‌కి మధ్య సాన్నిహిత్యం పెరుగుతుంది.
మొదట డామ్లికే ఎప్పటికప్పుడు తన అహాన్ని నిలబెట్టు-
కోవాలని ప్రయత్నిస్తూ, నిలబెట్టుకోలేక తనని తాను
అసహ్యించుకుంటూ, అతడితో ఒక మౌలికమైన వ్యక్తిని

చూస్తున్నాను అనే ఒక సంతృప్తిని పొందుతుంది.

Enright house నిర్మాణంలో ఉండగా డొమినిక్‌ని తీసుకుని వెళ్ళి చూపిస్తాడు Enright. ఆ నిర్మాణాన్ని చూసి డొమినిక్ ముగ్ధురాలవుతుంది. లోకాభిరామాయణం చెప్పుకుంటూ, కాక్‌టెయిల్ పార్టీలు ఇస్తూ తిరిగే అమెరికన్లు ఇలాంటి భవనాలలో నివసించకూడదని రాస్తుంది. ఆ మాటల్లో ఏమాత్రం స్వంత వ్యక్తిత్వం లేకుండా అర్థంపర్థంలేని పార్టీలు ఇచ్చే అమెరికన్లు ఇలాంటి ప్రతిభావంతమైన భవనాన్ని గుర్తించి గౌరవించలేరని అర్థం ఉంది. కాని రోర్క్ అర్థం చేసుకుంటాడు.

పీటర్ డొమినిక్ వల్ల తనకు చాలా లాభాలు వస్తాయని సంతోషిస్తాడు. కాని ఆమె నిజంగా తనని ప్రేమిస్తోందని అనుకోలేకపోతాడు. ఎలాగో సాహసించి డొమినిక్‌తో మాట్లాడటానికి ప్రయత్నం చేస్తాడు. కాని ఎప్పటిలాగే ఆమె వ్యక్తిత్వం ముందు నిలవలేకపోతాడు. ఆమెతో కొంచెంసేపు మాట్లాడిన తరువాత డొమినిక్ తనకు చేస్తున్న సహాయాలలో గొప్ప సహాయం తనను కలుసుకోవాలని కోరుకోకపోవటం అని అనుకుంటాడు.

మోహా జీవితంలో ఓడిపోయిన మనిషి

చంద్రికి ఇతనంటే ఇష్టం లేదు. మంచి బట్టలను వేసుకున్న వాళ్ళని చూస్తే ఈర్ష్య. వాటిని పాడుచేయాలని బుద్ధి. ఇది మోహా మనస్తత్వం. అయితే మోహా బలహీనంగా ఉండేవాడు. అందుకని ఆటల్లో పాల్గొనే అవకాశం కోల్పోయాడు. అప్పటి నుంచి తొంగిచూడటం అలవాటయ్యింది. అందు ఆటలు ఆడకపోవడమే తన అదృష్టం అన్నట్లు ఇంకా బాగా చదువుకోవడానికి వీలయినట్లు మాట్లాడేవాడు. నిజానికి కూడా మోహా తెలివయినవాడు. మంచి వక్తగా పేరు తెచ్చుకున్నాడు. కొన్నాళ్ళు మతప్రవక్తగా పనిచేసాడు. పాపాలను, పాపులను ఉద్ధరించేవాడు. ఆ ఉద్యోగం నచ్చక సంఘసేవకుడుగా మారాడు. కొన్ని సంస్థలకు గొప్ప గొప్ప వారి చేత విరాళాలు ఇప్పించేవాడు. కాని వ్యక్తిగతంగా ఎవరికీ ఏ సహాయమూ చేసేవాడు కాదు. మోహాకి సహాయం చేయడం ముఖ్యం కాదు కాని పేరు రావడం ముఖ్యం. తన మాటల్లో సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి మాటలు ఉపయోగించేవాడు. ఆర్కెస్ట్రాలో కూడా డిగ్రీ తీసుకుంటాడు. ఫైనాన్స్, చివరలో ఆర్కెస్ట్రా మీద ఓ వ్యాసం

రాసే కాంట్రాక్ట్ దొరుకుతుంది. అయితే వైనాండ్ తూహీ తెలివిని మెచ్చుకుని ఇచ్చాడా? లేకపోతే ఇలాంటి వాడికి టాపికల్ ఉపన్యాసం ఇచ్చి తన పత్రికని విమర్శించకుండా చూసుకున్నాడా? ఇద్దరి రచయిత్రి అనుమానం.

తూహీ చుట్టూ పోగయ్యేమనుష్యుల్లో పిచ్చి బూతులు రాసేవాళ్ళు, '0' అనే అక్షరం రాయకుండా కవిత్వం రాసేవాళ్ళు ఉండేవారు. ఇంకా చమత్కారాలతో, ఛలోక్తులతో పైకి వచ్చిన వాళ్ళు! పిచ్చి వాళ్ళు అని రచయిత్రి మాటల్లో ధ్వని. రోర్కు అలాంటి వ్యక్తిత్వం లేదంటే పట్టించుకోడు. ఎదుటివారు ఎవరైనా ఇంకా చిలిపితనంతో ఎదుర్కొంటాడు. నిస్సంకోచంగా తన మార్గాన్ని తాను ఎన్నుకుంటాడు.

చివరికి, తూహీలు ఇటువంటి తెప్పిస్తున్నప్పటికీ రోర్క్కి కొన్ని కమీషన్లు వస్తాయి. ప్రజలు నిజమైన ప్రతిభను గుర్తిస్తూనే ఉంటారు. 'ఈ లోకం మూర్ఖమైనది కాదు ప్రతిభ ఎప్పటికైనా సత్కరింపబడుతుందని' తూహీతో అంటుంది.

అందరి విశ్వాసాలకి అనుగుణంగా ఒక గుడిని నిర్మించాలని Hopton Stoddard అనుకుంటాడు. దాన్ని ఆధ్యాత్మికంగా కట్టమని తూహీ సలహా ఇస్తాడు. కాని

Stoddard ఒప్పుకోడు. ఆ కాంట్రాక్ట్‌ని రోర్క్‌కి ఇవ్వమని డబ్బు ఇవ్వవద్దని తూహీ అంటాడు. Stoddard ఒప్పుకుంటాడు. తూహీ ఏది చెయ్యమంటున్నాడని దిమ్మకే గ్రహిస్తుంది కాని ఏది సత్యం కాదు.

రోర్క్ Stoddard పనికి అంగీకరించడు. 'నా శక్తినంతా ఉపయోగించి పని చేసిపెట్టుమని' Stoddard కోరుతాడు. రోర్క్ అంగీకరిస్తాడు.

Cosmo-Slotnick బిల్డింగ్ ఓపెన్ సెరెమనీ ఘనంగా జరుగుతుంది. పీటర్‌ని అందరు అభినందిస్తారు. తూహీ పీటర్‌తో దిమ్మకేని పెళ్ళి చేసుకోమని, అప్పుడే వృద్ధిలోకి వస్తాడని అంటాడు. ఆ విషయంలో అతడికి సహాయపడతానని అంటాడు.

Mallory అద్భుతమైన శిల్పి. అతడిని జనాలు నిర్లక్ష్యం చేసారు. రోర్క్ అతని ప్రతిభని గుర్తించి మానవదేవాలయంలోని ఒక ప్రతిమని చెక్కడానికి అతడిని నియమిస్తాడు. ఆ సమయంలో సాటి మానవులపట్ల Mallory మనసులో ఉండే ద్వేషం రోర్క్‌ని కదిలిస్తుంది. రోర్క్‌లో ఉండే నిజాయితీ చూసి Mallory అతడిని గౌరవిస్తాడు. రోర్క్‌లో దయ, జాలి ఉంటే అతడిని

గౌరవించి ఉండేవాడు కాదు. కాని తన ప్రతిభ పట్ల నిజమైన నమ్మకం అతడిలో ఉండటం గమనించి గౌరవిస్తాడు. దేవాలయంలో ప్రతిమని తయారుచేయడానికి మోడల్‌గా డొమ్నిక్ పనిచేయడానికి ఒప్పుకుంటుంది. డొమ్నిక్ ఒక్కతే ఉన్నప్పుడు ఆమెలో దాపరితనాన్ని Mallory చూడలేకపోతాడు. రోర్క్ సమక్షంలో మాత్రమే ఆమె సజీవసుందరి అవుతుంది. ఈ విషయం Mallory గ్రహిస్తాడు.

మానవదేవాలయ నిర్మాణం జరిగేసమయంలో డొమ్నిక్, రోర్క్, Mallory, Mikeలు బాగా సన్నిహితులవుతారు. రోర్క్ నిర్మిస్తున్న 'Aquitania Hotel' నిర్మాణం మధ్యలో ఆగిపోతుంది. ఇలా ఆగిపోవడం కూడా రోర్క్ వాస్తుశిల్పిగా ఎదగడానికి ఆటంకం అవుతుంది.

తూహీ చెప్పినట్లుగానే మానవదేవాలయం ఇంతా పూర్తయ్యాక వచ్చాడు. ఆ భవనాన్ని చూసి అతడు ఏమీ అర్థం చేసుకోలేకపోతాడు. తూహీ అది పరమచండాలంగా ఉందని, అది దేవాలయంగా పనికిరాదని అనాథశరణాలయంగా మార్చమని చెప్తాడు. కాని స్టాడర్డ్ 'నువ్వే కదా! అతడినే నియమించమని చెప్పావు!

ఉన్నాడు. ఇప్పుడు టూహే 'నాకు తెలిసినంతవరకు రోర్క్ మంచి వాస్తుశిల్పి. నా దేవాలయాన్ని పరిక్షా నిర్మించు లేదంటే భగవంతునికి మళ్ళీ దేవాలయం నిర్మించడం ఇష్టం లేదన్నమాట. ఇలాంటి ఘోరపాపం ఏదో నాలో దాగి ఉందన్న మాట' అని అన్నాడు. ఆ మాటలు విని Stoddard పొంగిపోయాడు. రోర్క్ పైన దావా వేసాడు. కోర్టులో విచారణ జరుగుతుంది. ఆ సమయంలో Toohey లో మార్పుని చూసిన Mallory హెచ్చరించటానికి ప్రయత్నిస్తాడు.

టూహే డొమినిక్ రోర్క్‌ని వివిధంగా భంగపరిచింది చెప్పి ఆనందించాలని ప్రయత్నిస్తాడు. కాని టూహే ఊహించినట్లు డొమినిక్ మొఖంలో విషాదం గాని, ఆశాభంగం గాని కనిపించకపోవడంతో నిరుత్సాహ పడతాడు. అంతేకాక డొమినిక్ 'నువ్వు అతనిపైన దావా వేయించగలవు. అతడి కాంట్రాక్ట్ రద్దు చేయగలవు, కాని అతడు ఆర్కిటెక్ట్ కాకుండా కాపాడగలవా?' అని ప్రశ్నిస్తుంది. ఆ మాటలు టూహే విజయం సాధించాననుకున్న సంతోషాన్ని భంగపరిచింది.

కోర్టులో వాదోపవాదాల మధ్య ఎందరో

వాస్తుశిల్పులు, లాయర్లు, గృహిణులు మొదలైన వారంతా సాక్షులుగా తమ తమ అభిప్రాయాలు ప్రకటిస్తారు. వారంతా స్వంత అభిప్రాయాలు లేనివారని రచయిత్రి ఉద్దేశ్యం. దేవాలయం ఉండే దేవుడిలాంటి గొప్పవాడు ఉండేవాడు. అక్కడ మనుష్యులందరూ హాయిగా హానంగా ప్రాధేయపడుతూ క్షమాభిక్షని అర్థించాలి. భగవంతుడి దయకోసం పాకులాడాలి. ఇది పరంపరగా వాళ్ళ మెదడుల్లోకి ఎక్కించబడుతోన్న విషయం. అంతకంటే భిన్నంగా, స్వంతంగా, స్వతంత్రంగా వాళ్ళెవరూ ఏదీ ఆలోచించలేరు. సాక్ష్యాలు చెప్పినవాళ్ళు, వ్యాసాలు రాసినవాళ్ళు, విమర్శలు చేసినవాళ్ళు ఇలాంటి అందరూ గొప్పతనం కాని తమ గొప్పతనాన్ని చెప్పుకోవడాన్ని రచయిత్రి వ్యంగ్యంగా చూపిస్తారు.

దెయ్యమే సాక్షిగా వస్తుంది. తను మాత్రమే సొంతమైన దేవాలయాన్ని ధ్వంసం చేయాల్సిందని, అది మానవులకు పనికిరానిది కాదు. ఆ దేవాలయాన్ని దర్శించటానికి ఈ మానవులందరికీ అర్హతలేదు అంటుంది. దెయ్యం మానవుడిని మానవుడిగా, మహోన్నతుడిగా, ఆత్మ విశ్వాసం కలవాడిగా, విజయుడిగా ఈ దేవాలయంలో

నిలపాడు. దానిని ఈ మానవసమాజం భరించలేకపోయింది. ఆత్మవిశ్వాసం లేనివారిగా, తననితాను హీనాతిహీనంగా చూసుకునేవారిగా మార్కరించి క్షమాభిక్షనైరుకునేవారిగా మానవుణ్ణి చూడటమూ, చూడాలని కోరుకోవటమూ ఈ సమాజానికి అలవాటయిపోయింది. ఇలాంటి సమాజానికి విర్శ్న నిర్మించిన మానవదేవాలయం పూర్తిగా అవసరం అని అంటుంది. ఇక్కడెంటే వాయిదా పడింది.

కోర్టులో సాంబయ్య గెలిచాడు. డెమ్మెక్ కి కోర్టు సరించి తనదైన విధానంలో ప్లైటుఫుంటే ఇచ్చింది. అది వేయడానికి తైనాండ్ వచ్చేవాళ్ళు ఒప్పుకోలేదు. అది వేయకపోతే ఉద్యోగం మానివేస్తానని డెమ్మెక్ అంటుంది. వాళ్ళు ఉద్యోగంలోంచి తీసివేస్తున్నాము అని టెలిగ్రామ్ పంపిస్తారు. దాన్ని తీసుకుని తాహా డెమ్మెక్ దగ్గరికి వస్తాడు. అది చూసి డెమ్మెక్ బాధ పడుతుంటే చూడాలని తాహా కోరిక. కాని డెమ్మెక్ దాన్ని చూసి చలించదు.

తాహా దగ్గరికి వెనకోడలు కాథరిన్ వస్తుంది. తను చాలా బాధపడుతున్నానని అంటుంది. ఏది

సంఘసేవ చేస్తూ పైకి వస్తే లోలోపల ఏదో అపరాధం ఉందని, తాను ఏమి సహాయం చేయకుండా వాళ్ళంతట వాళ్ళే బాగుపడితే ఒత్తిడిలేకుండా ఉండటం, తన సలహా ప్రకారం కాకుండా, వారు స్వతంత్రించి ప్రవర్తిస్తే భరించలేరు. మొదట్లో తనని కాలేజీకి పంపలేదు కనుక ఒక మురికివాడలోని కాలేజీకి వెళుతుంటే, వెళ్ళవద్దని సలహా చెప్పినా ఇలాంటి ప్రవర్తన చిరాకుగా తోచిందని అంటుంది. అయితే ఆమె 'నువ్వు నా గురించి నువ్వు పూర్తిగా మరచిపోవాలి. అందులోనే గొప్పదనం ఉంది. ఆలోచించకు విశ్వసించు' అంటాడు. ఆ తర్వాత కష్టకాలంలో ఆమె దగ్గరికి హటాత్ వస్తాడు. 'నేను చాలా చండాలపు పని చేసాను. నా అంతరాత్మ క్షోభిస్తోంది. ఎందుకు, ఏమిటి అడక్కుండా క్షమించానని చెప్పు' అంటాడు. వాళ్ళిద్దరూ ఒకరి సమక్షంలో ఒకరు ఓదార్పు పొందుతారు. అతిత్వరలో మనం పెళ్ళిచేసుకుందామని సిద్ధంగా ఉండమని చెప్పి హటాత్ వెళ్ళిపోతాడు. హటాత్ వెళ్ళి, ఆయన తర్వాత కారణం వెతికివెతికి ఏడుస్తుంది. అది దుఃఖం కాదు. అది ఒకరకమైన భారం తగ్గడం వల్ల

వచ్చిన కష్టాలు. మోహా వచ్చి 'ఎందుకొచ్చావు ప్రస్తావు?' అని అడిగితే 'ఇకముందు నాకు నేను భయపడను' అంటుంది.

పాటక్ కాథరీనేని పెళ్లి చేసుకోవడానికి బయలుదేరుతుంటే డెమిస్ట్రీకే వచ్చి 'మనిద్దరం పెళ్లి చేసుకుందామా? అది కూడా వెంటనే, తక్షణమే జరిగిపోవాలని' అంటుంది. పాటక్ నోటమాటరాక నిలబడిపోతాడు. కొంచెం టైము కావాలని అడుగుతాడు. 'ఇవ్వను. తక్షణం పెళ్లి జరగాలి, లేకపోతే ఎప్పటికీ జరగదు' అని అంటుంది. 'తన సలహా కోరినట్లయితే వద్దు, చేసుకోను అని చెప్పు' అంటుంది. ఇది వరకో ఒకసారి డెమిస్ట్రీకే నన్ను నేను ఇలా దారుణంగా శిక్షించుకోవాలనుకుంటే నిన్ను పెళ్లిచేసుకుంటాను అంటుంది. కోర్టు రూములో ఏ మాత్రం వ్యక్తిత్వం లేని మనుష్యులందరి ముందు నిలబడి తన్న కోసం అతడి ప్రతిభ కోసం, అతడిని గుర్తించాలని కొద్దిగానైనా ప్రాధేయపడుతున్నట్లు మాట్లాడటం డెమిస్ట్రీకి క్షమించరాని మహాపరాధంలా తోస్తుంది. అందుకు తనను తాను విధించుకున్న శిక్షగా పాటక్ని పెళ్లి చేసుకోవాలనుకుంటుంది.

హిట్లర్ని పెళ్ళిచేసుకున్నాక ఆ రాత్రి

హిట్లర్తో గడపకుండా లోకీ దగ్గరికి వస్తుంది. తనలోని సర్వశక్తులూ అతనికి ధారపోస్తున్నట్టుగా అతనితో ఆ రాత్రి గడుపుతుంది. 'ఈ లోకంలోని మూర్ఖులు నిన్ను గెలవనివ్వరు. నిన్ను నాశనం చేసేదాకా ఇది నేను సహించలేను. అంతకంటే ముందుగానే నేనే నాశనం అవ్వడానికి హిట్లర్ని పెళ్ళిచేసుకున్నాను' అంటుంది. లోకీ చాలా బాధపడతాడు. 'నన్ను ఎవరూ నాశనం చేయలేరు. నేను విజయం సాధిస్తాను. ఇప్పుడు తిరిగి నువ్వే నా దగ్గరికి వస్తావు. ఇప్పటి వరకు నిన్ను ప్రేమిస్తూ, నీకోసం నిరీక్షిస్తాను. మనం ప్రపంచమనే యుద్ధరంగంలో చెరొక మార్గాన యుద్ధం చేయడానికి సిద్ధపడుతున్నాం' అని లోకీ అంటాడు.

డిమిట్రే హిట్లర్ ఇంటికి వస్తుంది.

హిట్లర్ మనసులో డిమిట్రే పట్ల భయంగా ఉన్నాడు. డిమిట్రే హిట్లర్ సమక్షంలో రాతిబొమ్మలాగా ఉంటుంది. తూరా ఒక బహుమానం పంపిస్తాడు. డిమిట్రే కావాలనే తూరాని దిక్కరికి ఆహ్వానిస్తుంది. డిమిట్రేని మాటలతో హింసించాలని తూరా చూస్తాడు. కాని ఆమె

ఒకరి మాటలని పట్టించుకోడు. బాధపడడు.

Stratford లోని దేవాలయాన్ని అనాథ శరణాలయంగా మార్చడానికి నలుగురు వాస్తుశిల్పులను తీరా ఏర్పాటుచేసాడు. వాళ్ళలో హెలర్ ముఖ్యుడు. మిగిలిన ముగ్గురు ప్రతిభ కలవారు కాదు. ఇది ప్రక్రియాకి అందులో మానసిక వికలాంగులని, వికలాంగులని చేస్తారు. కాథరిన్ని జనరల్ అధికారిగా నియమిస్తాడు. Jackie ఒడో డబ్బాలు కొన్ని రంగులు, మట్టి తెచ్చి శిల్పాలుగా కట్టడానికి ప్రయత్నిస్తాడు. కాథరిన్ 'తను ఇచ్చిన ప్రోత్సాహంతో Jackie వృద్ధిలోకి వచ్చాడని' చూసుకుంటుంది. కాథరిన్ కళ్ళలో పెద్ద మార్పు వస్తుంది. జనం కాథరిన్ కళ్ళజోడుతో ఉంటా చూస్తుంటారని అనుకోవడం మొదలుపెడతారు.

పీటర్కి పని ఏమీ దొరకదు. ఇళ్ళలో చిన్న మార్పులు, చేర్పులు చేసే పని పీటర్ చేస్తుంటాడు. Austen Hellar బాధపడతాడు. 'నన్ను నీకు సహాయం ఎందుకు చేయనివ్వవు' అని అడుగుతాడు. 'నువ్వు నాకు చేయగలిగిన సహాయం ఏమీ లేదు' అంటాడు పీటర్.

మానవదేవాలయాన్ని చూడటానికి లక్ష్మ
వెళ్తాడు. తూహా లక్ష్మలాగే నువ్వు ఇక్కడికి
వస్తావని తెలుసు. ఇలా నువ్వు వచ్చినప్పుడు నిన్ను
కలుసుకోవాలని నేను ఎన్నాళ్ళో వేంకలు పెట్టుకుని
ఇక్కడికి వస్తున్నాను. ఇక్కడ నువ్వు నేను తప్ప
ఎవరూ లేరు. నన్ను గురించి ఏమనుకుంటున్నావో
చెప్పు అంటాడు. లక్ష్మ బాధపడి తూహాని
నిందిస్తే తూహా ఆనందపడేవాడు. కాని లక్ష్మ
నేనప్పుడు నిన్ను గురించి ఆలోచించను అంటాడు.

వైనాంటే గుడిసెల్లో, వీధుల్లో
నివసించాడు. పోకిరిగా తిరిగాడు. ఇతడి వేషంలో
ఎక్కడో, ఎవరో గొప్పింటి వాళ్ళు ఉన్నారని చెప్పు-
కుంటారు. ఆ గొప్పతనం ఏ కారణం వల్లనో
పడిపోయింది. చిన్నప్పుడు తోటిపిల్లలతో కలిసి
దొంగతనాలు చేసేవాడు. త్వరలోనే ఆ గ్యాంగ్‌కి
నాయకుడు అయ్యాడు. ఇతడు ఎన్నో పనులు
చేశాడు. గ్రాసరీ స్టోర్లలోను. పూల్‌రూమ్‌లోను,
ఫిష్‌బోటులోను, పనిచేశాడు. ఇతడు మేధావి. పని
చేసిన ప్రతిచోటు వ్యాపారం వృద్ధిపొందడానికి యజమానికి

సలహా ఇవ్వబోతాడు. యజమానికి కోపం వచ్చి అతడిని పనిలోంచి తీసేసేవారు. వైనాండ్‌కి చదువంటే చాలా ఇష్టం. అతనంతట అతడే చదువుకునేవాడు. ఎలాగో కష్టపడి పబ్లిక్ స్కూల్లో చేరగలిగాడు. స్కూల్లో అందరికంటే ముందు పాఠాలు నేర్చుకునేవాడు. టీచర్ మొదట్లో మెచ్చుకున్నా తర్వాత లెక్కచెయ్యడం మానేసింది. ఒకసారి ప్రపంచంలో మొత్తం ఎన్ని దేశాలు ఉన్నాయి? అనే ప్రశ్నకి సమాధానం క్లాసులో ఎవరూ చెప్పలేక పోతే అందరినీ పదిసార్లు పాఠం చదవమని టీచర్ అంటుంది. వైనాండ్ తనకు వచ్చునని చెప్తాడు. అయినా సరే అందరితో కలిసి చదవమంటుంది. వైనాండ్‌కి కోపంవచ్చి టీచర్‌ని తిట్టి స్కూల్ నుంచి వచ్చేసాడు. తన స్నేహితులచేత పబ్లిక్ లైబ్రరీల నుంచి పుస్తకాలు దొంగతనం చేయించి తన ఇంట్లో చిన్న లైబ్రరీ ఏర్పాటు చేసుకున్నాడు. చిన్న, పెద్ద భేదం లేకుండా అన్ని పుస్తకాలు చదివేవాడు. చదివిన ప్రతి అంశం మెదడులో ఉండేది. Gazzet అనే పత్రికలో పనిచేయడానికి సమ్మెం దగ్గర ఎన్నోరోజులు పడిగాపులు పడ్డాడు. ఒక రిపోర్టరు చిల్లరపనులు అతడికి

చిల్లరపైసలు పడేసి 'నేను ఏదన్నా కొనుక్కొని తినువోయ్' అన్నాడు. వైనాండ్ జేబులో ఇప్పటికి అంతకంటే ఎక్కువ నాణెం ఉంది. దాన్ని రిపోర్టరు మొహానికి విసిరి 'నువ్వే ఏమైనా కొనుక్కోవోరా!' అని అన్నాడు. ఆ రెండు నాణాల్నీ తర్వాత ఎవరో సమాధానం ఏరుకున్నాడు.

కొన్నిరోజులకి వైనాండ్‌కి పనికుర్రాడిగా ఉద్యోగం ఇచ్చారు. క్రమంగా రిపోర్టరు అయ్యాడు. తర్వాత సబ్-ఎడిటర్, ఆ తర్వాత ఎడిటర్ అయ్యాడు. చివరికి ఆ పత్రికమీదనే ఆధిపత్యం సంపాదించాడు. ఆ పత్రికకి Gazzet అనే పేరు మార్చి 'New York Banner' అని పేరు పెట్టాడు. స్కాండల్స్, రూమర్స్, వివాదాస్పద విషయాలు మొదలైనవన్నీ దాని పేపర్ నిండా నింపాడు. అతి త్వరలోనే 'న్యూయార్క్ బానర్'ని అన్ని పేపర్లకంటే అత్యున్నతస్థాయికి ఎదిగింది. ఇదికాక ఫిలడెల్ఫియాలో తనకో పేపర్‌ని స్థాపించాడు. దానిలో పనిచేయడానికి ఎందరెందరో పోటీపడుతూ వచ్చారు.

వైనాండ్ ఎవరికి శిక్షితులైన, మొండికైన అభిప్రాయాలు కలవారిని పనిగట్టుకుని పెట్టుకొనేవాడు.

ఒక్కొసారి వాళ్ళ తమ అభిప్రాయాలు వదులుకోవడానికి
ఎంత డబ్బైనా ఇచ్చేవాడు. వాళ్ళ తనకి లొంగేలా
చేసుకోవడానికి వాళ్ళకి ఎలాంటి ఆఫర్లు రావటండో
చరిత్రలో బ్రతికేలా చేసేవాడు. చాలామంది
లొంగిపోయారు. కొందరు ఆత్మహత్యలే చేసుకున్నారు.
ప్రత్యేకమైన విలువలున్న ఏ వ్యక్తిని కూడా ఆ
విలువలతో ఆ వ్యక్తిని జీవించనియ్యలేదు. అతడి
జీవితంలోకి ఎందరో స్త్రీలు వచ్చారు. వాళ్ళు డబ్బుతో
కొనగలిగిన వాళ్ళు కాదు. అలాంటివాళ్ళనైనా డబ్బుతో
కొనేవాడు వైనాండ్. ఒకేఒక్కసారి మాత్రం అతడు
ఒక స్త్రీని నిజంగా ప్రేమించాడు. హృదయపూర్వకంగా
మాట్లాడబోయాడు. 'అతడు నేను మాగా కంటే ఉన్నతంగా
ఉంటానా!' అని అంటుంది. ఆ తేలిక మాటలతో
అతడి ప్రేమ ఆవిరైపోయింది. తర్వాత ఎప్పుడూ
ఎవరినీ ప్రేమించలేదు. అతడు ఎప్పుడు తన దగ్గర
తుపాకి పెట్టుకుంటాడు, తను ఓడిపోతే చచ్చిపోవడానికి.
తనను ద్వేషించేవారిని అతడు ద్వేషిస్తాడు, కరిగిస్తాడు
ఎవరికీ తెలవదు. అతడి ఇంట్లోని ప్రతి సంగతులు
శిల్పాలతో సహా పోర్ట్లు వచ్చింది. అతడి ఆర్ట్ గాలరీలో

ఏ రకమైన ఆర్ట్‌పీసెస్ (కళాఖండాలు) ఉన్నాయో మాత్రం ఎవరికీ తెలియదు. ప్రతిభావంతులైన రచయిత(త్రు)ల దగ్గర వారి రచనలను ఎక్కువ మొత్తాలకు కొనేసి వాటిని ధ్వంసం చేసేవాడు.

వైనాండ్ ఒక ద్వీపాన్ని కొన్నాడు. అక్కడ ఒక భవనాన్ని నిర్మించాలనుకున్నాడు. వాస్తుశిల్పులు తండోపతండాలుగా దరఖాస్తులు పెట్టుకున్నారు. తూహీ పీటర్‌ని నియమించమని అడుగుతాడు. వైనాండ్ 'నాకు ఎవరి రికమెండేషన్ అక్కర్లేదు' అంటాడు. తూహీ మానవతాలయంలోని డొమినిక్ నగ్న ప్రతిమను వైనాండ్‌కి బహుమానంగా పంపించాడు. అది చూసి వైనాండ్ తూహీని రమ్మని ఫోన్ చేశాడు. తూహీ ఆ మోడల్ ఎవరో చెప్పబోతుంటే వైనాండ్ 'ఈ బొమ్మ చెక్కిన శిల్పి ఎవరని' అడుగుతాడు. తూహీ 'తనకి తెలియదని' అంటాడు. 'ఆ బొమ్మ సెకండ్‌హ్యాండ్ ఆర్ట్ గాలరీలో కొన్నానని' అంటాడు. వైనాండ్ ఆ మాటలు నమ్మడు. కాని డొమినిక్‌ని చూడటానికి ఒప్పుకుంటాడు. స్థిరమైన అభిప్రాయాలున్న వాళ్ళందరిని పడగొట్టాలని ప్రయత్నిస్తున్నప్పుడు అతను కొనేయాలని

ఎందుకు ప్రయత్నించలేదా? అని తూహె అనుకుంటాడు. అంటే వైనాండ్ దృష్టిలో తాను స్థిరమైన విలువల్ని మనిషి కాడు అని తూహె అర్థం చేసుకుంటాడు.

పీటర్, డొమినిక్‌ల వైవాహిక జీవితం అబద్ధాలు, ఆత్మవంచనలతో సాగుతుంది. నలుగురి గురించి బ్రతకడంలో డొమినిక్ మనిషిలా జీవించలేకపోతుంది. నడయాడే శవంలా తయారవుతుంది. పీటర్ తల్లి ఇల్లు వదిలి వెళ్ళిపోతుంది. తల్లి ఇల్లువదిలి వెళ్ళిపోతే బాగుంటుందని ఒకప్పుడు అనుకున్న పీటర్ దానికి ఆనందించలేకపోతాడు. పీటర్ ఒకోఒక్కసారి నిజమైన మనిషిలా ప్రవర్తించబోతే డొమినిక్ కఠినంగా చలిస్తుంది. ఈలోగా తూహె వచ్చి వైనాండ్ ఆఫర్ గురించి చెప్తాడు. ఆ పనికోసం డొమినిక్‌ని వైనాండ్ దగ్గరికి పంపడానికి సంతోషంగా సిద్ధపడతాడు. అతడి విలువ అంత మాత్రమే అని అర్థమవుతుంది.

వైనాండ్ దగ్గరికి డొమినిక్ వచ్చింది. డొమినిక్ నక్కకల్యం వైనాండ్ దగ్గరికి ఎలా వచ్చిందో ఆ కథంతా తెలుస్తుంది. డొమినిక్ Stone Ridge విషయం చాలా స్పష్టంగా మాట్లాడుతుంది. అతడేలాంటి

మొరటుమనిషి కూడా ఆశ్చర్యపోతాడు. ఆమెలో చిన్న నిజాయితీ కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. తన పేద తల్లికి ఆపరేషన్ ఉన్నందువల్ల వైనాండ్ దగ్గరికి వచ్చినట్టు చెపుతుంది.

వైనాండ్ పీటర్‌ని చాలా ఖరీదైన హోటల్‌కి డిన్నర్‌కి ఆహ్వానిస్తాడు. అక్కడ Ralston Holcombe కలుస్తాడు. వైనాండ్ నిర్మొహమాటంగా అతడిని అవమానపరుస్తాడు. తర్వాత పీటర్ సమక్షంలోనే డొమినిక్ నగ్నసౌందర్యం గురించి, డొమినిక్‌కీ తనకీ మధ్య జరిగిన ఒప్పందం గురించి మాట్లాడుతాడు. పీటర్ కుడితిలో పడ్డ ఎలుకలాగా బాధపడతాడు. వైనాండ్ ఎవరికీ చూపించని తన ఆర్ట్ గాలరీని డొమినిక్‌కి చూపిస్తాడు. బహుశా నిజమైన ఆర్ట్ చూసినప్పుడు శిలాప్రతిమలా ఉండే ఆమె మొహంలో భావాలు ఎలా మారుతాయో గమనించాలని కావొచ్చు.

డొమినిక్ వైనాండ్‌తో కలిసి అతడి షిప్‌లో ప్రయాణమవుతుంది. ఆ పడవ పేరు 'I do'. దాని పేరుని డొమినిక్ అడుగుతుంది. 'నా చిన్నతనం నుంచి నువ్వు ఆజ్ఞలు జారీచేసేవాడివి కావు,' అనే

మాట వింటూ వచ్చాను. 'నేను చేయగలను' (I do) అనే అర్థం వచ్చేలాగ ఈ ఒడేకి పేరు పెట్టుకున్నాను అంటాడు. ఇద్దరి మధ్య అంతరాలు కనిపించే ఆత్మవంచనవల్ల, బోలుతనంవల్ల, దక్షరహితమైన వ్యర్థ సంభాషణలవల్ల ఉపహాసం వ్యక్తమవుతుంది. మనుష్యులలో ప్రతిభను గొప్ప వ్యక్తిత్వాన్ని సహించుకుండా మనుష్యులంతా ఒక్కటే అనే నినాదంవల్ల ఇద్దరికి ఉపహాసం కలుగుతుంది. డొమ్నిక్‌లోని నిజాయితీ, స్వేచ్ఛత వైనాండ్‌ని ఆకర్షిస్తుంది. అతడు మహామేధావి. ఎదుటి వ్యక్తి ఎలాంటివాడో అర్థం చేసుకోగలిగే నైపుణ్యం అతడికి ఉంది. డొమ్నిక్ తనను ఉపయోగించుకుంటోందని వైనాండ్‌కి తెలుసు. అయినా ఆమెను వివాహం చేసుకోవాలనుకుంటాడు. ఒకే ఒక్కక్షణం అతడి అవగాహన ముందు డొమ్నిక్ చలిస్తుంది. అంతలో నిగ్రహించుకుంటుంది. ఆమె కళ్ళ ముందు వైనాండ్ పేపర్స్ రోర్క్‌ని ఎంత దారుణంగా అవమానించాయో ఆ దృశ్యం మెదులుతుంది. అతడిని వివాహం చేసుకోవడానికి ఒప్పుకుంటుంది.

డొమ్నిక్ తనని వదిలివేస్తుందని పీటర్ బాధపడతాడు. కాని వైనాండ్ ఇచ్చిన డబ్బుని లాంటి

పోతాడు. పీటర్ తన క్షోభ భరించలేక తరవాత పదివేల డాలర్లు డొనేషన్‌గా ఇస్తాడు. వైనాండ్ డొమినిక్‌ని పెళ్ళిచేసుకుంటున్నాడని విని టూహీ మండిపడతాడు. ఎందుకంటే వైనాండ్ ఏది కోరుకుంటున్నాడో అది దక్కుతుందని.

Alve Scarret డొమినిక్‌చేత గృహసీమ గురించి, పిల్లల పెంపకం గురించి వ్యాసాలు రాయిద్దామని వైనాండ్‌తో అంటాడు. వైనాండ్ అతడిని తిట్టి పంపిస్తాడు.

డొమినిక్ అప్పుడప్పుడూ వెళ్ళి Mallory దగ్గర రోర్క్ విషయాలను తెలుసుకుని వెళ్తోంది. Mallory పరిస్థితి కొంతవరకు బాగుపడుతుంది. డొమినిక్ తన సూట్‌కేసు తీసుకుని Reno కి ప్రయాణమవుతూ రోర్క్ పనిచేసే చోటు దగ్గర అతడిని కలుసుకుంటుంది. పల్లెటూర్లో మామూలు ఇళ్ళు కట్టడంలాంటి చిన్న పనులే వస్తాయి రోర్క్‌కి. అతడిలాంటి ప్రతిభావంతుడు ఇలా దిగజారిపోవడం చూసి సహించలేకపోయింది. ఆర్కిటెక్చర్ వదిలేసి మామూలుగా బ్రతుకుదామని రోర్క్‌తో అంటుంది. అది

అసంభవమని ఇద్దరికీ తెలుసు. డామ్నీకి వైనాండ్ ని వివాహం చేసుకోబోతున్నదని తెలిసినప్పుడు రోర్క్ కి కెమెరాన్ మాటలు 'వైనాండ్ విషయంలో జాగ్రత్తగా ఉండు' అన్నది గుర్తుకు వస్తుంది. దేనికీ చలించని రోర్క్ ఈ పెళ్ళిమాట విని షాక్ తిన్నందుకు ఆనందిస్తుంది. (ఇలా ఉంటే రోర్క్ లో చైతన్యం కలిగించానని ఆనందిస్తుంది). రోర్క్ దగ్గర సెలవు తీసుకుని ట్రైన్ లో Reno కి ప్రయాణమవుతుంది.

స్వాంతంగా నిర్మించుకోగలిగే పరిజ్ఞానం లేని సాధారణ జనం మధ్య గాలివాటంగా వచ్చి ప్రతిష్ఠతో నిలవడు. తూహే తన నిర్మితిలో ఒక రచయితని ప్రతిష్ఠితుడ్ని చేస్తాడు. అలాగే మరొకడిని పైకి తీసుకుని వచ్చి వెధవవాడిని కిందకి నెట్టేస్తాడు. ఈ ఆటలో ఒక భాగంగానే పీటర్ ని పైకి తెచ్చాడు. మళ్ళీ Augustus Webb ని పైకితెచ్చి పీటర్ ని పడగొట్టే పని చేస్తాడు. ఫ్రాంకన్ పదవిలోంచి తప్పుకుంటాడు. పీటర్ Cornelius Dumont ని భాగస్వామిగా తీసుకున్నాడు. పీటర్ దేనిపైనా మనసు లగ్నం చేయలేకపోతాడు.

డిమ్నిక్ వచ్చేసరికి స్టేషన్ దగ్గర ఫెర్నాండేజ్ ఉంటాడు. ఆమె నిరాడంబరంగా పెళ్ళిచేసుకుందామని అతనంటే అట్టహాసంగా పెళ్ళిచేసుకుందామని అంటుంది. ఇది బాధ కలిగిస్తుందని డిమ్నిక్‌కి తెలుసు. తాను అట్టహాసంగా పెళ్ళిచేసుకుంటే ఆ వార్త బయట ప్రపంచానికి పోవడం వల్ల ఫెర్నాండేజ్ పేరు ప్రతిష్ఠలకు కొంత భంగం కలుగుతుందని, దాని ప్రభావం ఫెర్నాండేజ్ పేపర్ మీద కూడా ఉంటుందని డిమ్నిక్‌కి తెలుసు. ఫెర్నాండేజ్ ఆ బాధనంతా భరించి డిమ్నిక్ కోరినట్టే బాహాటంగా పెళ్ళిచేసుకున్నాడు. డిమ్నిక్ ఫెర్నాండేజ్ పేపర్లో తమ వివాహవార్త ప్రచురింపబడదని తెలుసుకుని దెబ్బతింటుంది. ఇప్పుడు కూడా అతడే గెలిచాడు. డిమ్నిక్ పోగొట్టుకున్న శక్తికి లొంగిపోతుంది. జీవితంలో మొదటిసారిగా నిజమైన ఆనందాన్ని గుర్తించిన ఫెర్నాండేజ్ పేపర్ మీద దృష్టి తగ్గిస్తాడు. ఇది అవకాశంగా తీసుకొని ఆహా మరొక పత్రిక New York Frontier ని పైకి తెచ్చే ప్రయత్నం చేసాడు. ఇది గుర్తించిన Alava ని సునాయాసంగా కదిపేసాడు.

ఫెర్నాండేజ్ పేపర్‌లో Salley Brent అనే

రచయిత్రి రకరకాల కథలు రసవత్తరంగా రాసి పాఠకులను ఆకర్షిస్తుంది. ఆవిడ చాకచక్యంగా వైనాండ్ తోటి సమయంలో డామ్నిక్‌ని కలుసుకుని ఆమె వైవాహిక జీవితాన్ని గురించిన కథ చెప్పమని అడుగుతుంది. డామ్నిక్ చిలువలుపలువలుగా తను వైనాండ్‌ని ప్రేమించానని, ఆతడికోసం బ్రతకడం కంటే వేరో ఆనందం లేదని వర్ణించి చెప్తుంది. దానిని Alva ప్రింట్ చేస్తాడు. వైనాండ్ బయటికి రాకుండా అడ్డుపడతాడు. ఈ కథ తయారుచేసిన ఆ సాలీని ఉద్యోగంలోంచి ఊడపీకేస్తాడు.

డామ్నిక్ ఒకసారి వైనాండ్‌తో కలిసి 'No Skin off your Nose' అనే నాటకాన్ని చూస్తుంది. ఆ నాటకాన్ని 'న్యూయార్క్ బానర్' బ్రహ్మాండంగా పొగిడింది. నిజానికి నాటకం పరమచెత్త. ప్రేక్షకుల హృదయాల మీద అవాంఛనీయమైన, మార్మిక మూర్ఖమైన ప్రభావముద్ర వేసింది. వారిలో ఉన్న రసగ్రహణ శక్తిని హరింపచేసింది. జనం ఆ నాటకాన్ని చూసి మొదట అయోమయంలో పడ్డారు.. ఎవరో ఒకరు నవ్వారు. వెంటనే మిగిలిన వాళ్లంతా తామూ ఆనందించగలుగుతున్నామని

తమని తాము నమ్మించుకోగలిగినందుకు సంతోషిస్తూ నవ్వేసారు. ఆ నాటకం తర్వాత 'జనం హృదయాల పైన ఇంతటి ముద్రత్వాన్ని ఫ్రలమేటువేసినా నా వెపరేపని' అని ఉడుకుతుంది హిమ్మకే. 'వేదు మరికొంతంచి ఆలోచిస్తాను. గొప్ప నాటకం తెచ్చి ప్రదర్శిస్తే తిరస్కరించే ఈ జనానికి ఇటువంటివే ఉండాలి' అని వైనాంక్ అంటాడు. ఈ ఆత్మవంచనామయ లోకంలో వైనాంక్ కూడా సుఖంగా లేడు. తాను చెప్తున్నది సత్యమని అని అనుకోవడంలేదు. ఒకసారి వైనాంక్ హిమ్మకేకి వజ్రాల నెక్లేసని బహూకరించాడు. 'దానిలో భర్త ఉంచుకున్న అమ్మాయిచేత హత్య చేయబడ్డ భార్య సమంతోని అందమంతా ఉంది' అంటుంది. 'అదేను దాన్ని మరోలాకూడా చెప్పవచ్చు. భర్త ఉంచుకున్న రెండోభార్యచేత హత్య చేయబడ్డ మొదటి భార్య గురించి చదవాలని సరదాపడేవాళ్ళ, మెడల్లను పోగుచేసుకుని వజ్రాలుగా మార్చుకోగలిగిన నైపుణ్యంలోని సౌందర్యం అంతా ఉంది' అంటాడు. నాటకం ముగిసిన తరువాత నాటకాన్ని, నాటకాన్ని పొగిడిన వైనాంక్ ను వెడుకోని తీవ్రంగా విమర్శించినా బాధపడడు. 'ఎంతటి దారుణమైన

విషయమైనా మనం సాధించలేము. మనస్సులో కొంతవరకు వచ్చి మౌలికమైన సృజనాత్మకమైన పాల దగ్గర ఆగిపోతుంది' అంటాడు రైనాండ్. ఆ మాటలు విన్న విద్యార్థికి తిక్క ఎత్తుకువచ్చి, విపరీతమైన క్షోభ కలిగి 'షటప్' అని గట్టిగా అరుస్తుంది. అతను దేనికో బాధ పడుతున్నాడని గ్రహించి రైనాండ్ 'నేను చేసే ప్రయోగాలలో పాలుపంచుకోమని నిన్ను కోరను' అంటాడు.

మనిషి మనిషిలా బ్రతకడంలో గొప్ప ఆనందం ఉంది. అది అనుభవించిన వాళ్ళకు తప్ప తెలవదు. అలాంటివారి ముఖాలలో ఆ వ్యక్తిత్వం ప్రకాశిస్తూనే ఉంటుంది. కనీసం ఆ ప్రకాశాన్ని కష్టం చూసుకునే శక్తైనా సామాన్య ప్రజానీకానికి ఉండదు. మనిషిగా జీవించాలనుకున్నవాడు అల్పమైన ఆనందానికి లొంగిపోనూ లేడు. భంగపాట్లకి క్రుంగిపోనూ లేడు. ఎంతటి భంగపాటైనా క్రుంగదీయలేని సుదృఢమైన చైతన్యం ఏదో అతడిలో ఉన్నప్పుడే మనిషిగా బ్రతకడం సాధ్యం అవుతుంది.' ఎంతటి తీవ్రవేదన అయినా మనస్సులో కొంత దూరం వరకు వచ్చి ఆగిపోతుంది' అనటంలో తాత్పర్యం ఇదే.

లెక్సే, ఫెర్నాండేలు ఇద్దరూ ఆ మాటలు వినగలుగుతున్నారు. ఫెర్నాండే జనాలబలహీనతలు ఉపయోగించుకొని సొమ్ము చేసుకుంటున్నాడు. తాను చేసేది తప్పని తెలిసీ చేస్తున్నాడు. మంత మత బహువిధమైన తిరుగుబాటు ధోరణితో ఈ విధంగా చెప్తున్నాడు. లెక్సే మనిషిగా తనవాళ్లం నిర్మించుకునే ప్రయత్నంలోనే నిమగ్నమై ఉన్నాడు. ఈ సమాజం అతడిని దెబ్బలు కొట్టడానికి ప్రయత్నించింది. అవి అతడిని బాధించినా మనసులో కొంతవరకో వచ్చి తరిగిపోయావే తప్ప క్షంగమయలేదు. అతడు తాను మనిషిగా బ్రతకాలనుకున్నాడో తప్ప ఇతరుల గురించి ఆలోచించడు. ఈ వైరుధ్యాలలో గెలుపెవరిది?

జోహాను ఆఫీసు నుండి తీసివేయమని లెక్సేకి అంటుంది. ఫెర్నాండ్ లెక్సే చేయడు. జోహా తనకు పోటీ కాదని అంటాడు. నా ఆయుధం సూటిగా ఉంటుంది. నొప్పిగాయపరిచినా సూటిగా ఎదురొన్ని గాయపరుస్తున్నావు. జోహా అలాంటివాడు కాదు. వెన్నుపోటు తత్వం మనిషి. అతడిని పంపించివేయ' అంటుంది. లెక్సేకి ఫెర్నాండేలోని అల్పత్వాలను సహించలేడు, క్షమించలేడు. అందుచేత అతడిని ప్రేమించలేడు.

కాని అతడిలోని నిజాయితీని గౌరవిస్తుంది. ఆక్షేపిస్తుంది. అతడిలోని జీవశక్తిని కోరుకుంటుంది.

Monadnock Vally వేసవి విడిది గృహాలను నిర్మించే అవకాశం రోర్క్ కి వస్తుంది. అతను తనదైన శిల్పంతో ప్రకృతిలో ఒకభాగంగా కలిసిపోయేలాగ అద్భుతమైన ఇళ్లను నిర్మిస్తాడు రోర్క్. అది చూసి వారికి భగవత్సృష్టినా, లేక మానవుడి సృష్టినా అని అనిపించేలాగ ఉంటుంది. అది నిర్మించిన వారికి అక్కడ నిత్య వసంతమే అనుభూతమవుతుంది. మొదట ఆ గృహాలలోకి ఎవరూ రాకపోయినా తర్వాత అన్ని రంగాలలోని ప్రముఖులు ఆ ఇళ్లలోకి అద్దెలకు వచ్చారు. తర్వాత తెలిసిన విషయం ఏమిటంటే Mr. Bradley అనే కంపెనీవాడు ఈ కంపెనీ షేర్లను ఇతరులకు అమ్మేసి కంపెనీ దివాలా తీసినట్లు ప్రకటించాలని రోర్క్ కి ఈ పని అప్పగించాడు. ఈ విషయం గురించి Mallory పకరించుకుంటూ రోర్క్ ' ఎదుటివారి గురించి ఆలోచించకు నవని మన మనసుకి సంతృప్తి కలిగేలాగా చేయు లగామా? లేదా? అనే విషయం మాత్రమే మనకి ప్రధానం. నాకు సంబంధించినంత వరకు నా పని

మాత్రమే నాకు ముఖ్యం అంటాడు. క్రమంగా ఈ వాసవి వీధి గృహాలు ప్రఖ్యాతిపొందాయి. రోర్కును అనేక ఆఫర్లు వచ్చాయి. Austen Heller మంచి వ్యాసం రాస్తాడు. సగంలో ఆగిన అక్విటానియా భవనం పునర్నిర్మించడానికి రోర్కుకి ఆహ్వానం వస్తుంది. 'The March of the Centuries' ని నిర్మించడానికి ప్రపంచ ప్రఖ్యాత వాస్తుశిల్పులతో కలిసి పనిచేసే అవకాశం రోర్కుకి వస్తుంది. రోర్కు తాను ఒక్కడే ఆపనిని చేస్తానని అంటాడు. ఇతరులతో కలిసి పనిచేయడానికి ఒప్పుకోడు. ఆ పనిని తిరస్కరిస్తాడు. రోర్కు ఇగోఇజమ్ మీద టూహీ ఒక వ్యాసం రాస్తాడు. Cord భవనం పై అంతస్తులకి రోర్కు ఆఫీసు మారుతుంది. ఇది అతని చిరకాల వాంఛ. ఒకనాడు వైనాండ్‌తో రోర్కుకి సమావేశం ఏర్పాటుచేసినట్లు సెక్రటరీ రోర్కుతో అంటుంది.

వైనాండ్, రోర్కు ఇద్దరు తమ ప్రతిబింబాన్ని చూస్తున్నట్లు అనుభూతి చెందుతారు. రోర్కు సరిగ్గా ఏది ఆలోచిస్తాడో వైనాండ్ అదే ఆలోచిస్తాడు. వైనాండ్ ఏది అనుభూతి పొందుతాడో రోర్కుకి కూడా అదే అనుభూతి పొందుతాడు. వైనాండ్ స్వంత ఇంటిని నిర్మించడానికి

రోర్క్ ఒప్పుకుంటాడు. రోర్క్‌ని తన ఇంటికి డిన్నర్‌కి ఆహ్వానిస్తాడు. రోర్క్ వైనాండ్ ఇంట్లో ఒక కొత్తవాడుగా కాక ఆ ఇంట్లోని ఒక భాగంగా ఆ ఇంటికి చెందిన వాడుగా తోచాడు డొమినిక్‌కి. రోర్క్‌ని అతడి కార్యాలయంలో చూసినప్పుడు మౌలికమైన మానవప్రజ్ఞ ఆకృతిదాల్చినట్లుగా కనిపిస్తుంది వైనాండ్‌కి. రోర్క్ ఉత్కృష్టమైన సృజనాత్మక క్రియాశీల అయిన మానవుడు. వైనాండ్ చైతన్యశాలి. ఇవి రెండూ విభిన్న ప్రవృత్తులు. నిజానికి మానవునికి మౌలిక సృజనాత్మక ప్రతిభ ఎంత అవసరమో, చైతన్యవేగం కూడా అంతే అవసరం. అందుకే రోర్క్, వైనాండ్ లని ఒకే సంపూర్ణత్వంలోని రెండు భాగాలుగా కనిపిస్తున్నారు. అయితే వేగవంతమైన చైతన్యంలో ఆటుపోటులుంటాయి. ఉత్థాన, పతనాలు ఉంటాయి. పట్టుదల, ఆశాభంగము కూడా ఉంటాయి. రోర్క్ ఇవేవీ లేకుండా కేవలం తన పని, తన సిద్ధాంతంతో మాత్రమే జీవిస్తున్నాడు. కనుక అతడు వైనాండ్ ఎదుర్కొన్న ఆశాభంగాలు ఎదుర్కోలేదు. వైనాండ్‌కి రోర్క్ తను దేనిలో పొందగలిగే ఒక ఆశ్రయంలాగా తోస్తాడు. డొమినిక్ ఎప్పటికైనా తాను రోర్క్‌ని చేరుకుంటాననీ

కుంటోంది. కాని ఇప్పుడిక తను ఆహ్వానించడమో మానడమో తన్నే చేతుల్లో ఉందని అనుకుంటుంది.

వైనాండ్ తూహీని పిలిచి తన్నే మరి ఎప్పుడూ వేరే రాయవద్దని శాసిస్తాడు. తూహీ మౌనంగా వెళ్ళిపోతాడు. అయితే అతడు తన అబరత సభ్యుల సందేశానో సమాపాత్రపరిచి 'వైనాండ్ నియంతలాంటి వాడని, అతడి పత్రికని ప్రోత్సహించడం వల్ల మానవాళికి కీడే తప్ప మేలు జరగదని ప్రచారం చేస్తాడు. ధనవంతులైన వారి ప్రకటనలు వైనాండ్ పేపర్‌కి రాకుండా ఏర్పాట్లు చేస్తాడు.

తూహీ తన రచనల ద్వారా పీటర్‌ని పతనం చేస్తాడు. పీటర్ తూహీ దగ్గరికి వెళ్ళి 'Cortland Homes' కమిషన్‌ని ఇప్పించమని అడుగుతాడు. 'నువ్వే కనుక అతి తక్కువ ఖర్చుతో అయిపోయేలాగ డిజైన్ చేసి తీసుకుని వస్తే ఆ కమిషన్ నీకు వస్తుంది' అని ఆలోచన చెస్తానంటాడు. 'నేనెలా పతనం అయ్యానో ఆశ్చర్యంగా ఉంది' అంటాడు పీటర్. 'అసలు నువ్వెలా పైకి వచ్చావో తెలుసుకుంటే, ఎలా పతనం అయ్యావా అది పెద్ద ఆశ్చర్యంగా ఉండదు' అంటాడు

టూహీ. పీటర్ తన ఆఫీసుకు వచ్చి ఆ కమీషన్‌కి సంబంధించిన సమాచారం అంతా ముందుపెట్టుకుని కూచుంటాడు. తాను ఏమీ చెయ్యలేపోతే అతడికి బాధపడుతుంది. రోర్క్‌కి ఫోన్ చేస్తాడు. రోర్క్ తనకి అప్పాయింట్‌మెంట్ ఇవ్వకపోతే బాగుంటుందని అనుకుంటాడు కాని రోర్క్ కలవమంటాడు.

పీటర్ రోర్క్ దగ్గరికి వస్తాడు. Cortland Homes కి డిజైన్ చేసి పెట్టమంటాడు. అందుకు బదులుగా డబ్బైనా, పేరైనా సరే ఇస్తానంటాడు. రోర్క్ ఏదీ అక్కర్లేదంటాడు. 'అవసరమైతే ఆత్మని కూడా అమ్మేస్తానంటాడు' పీటర్. 'ప్రతి నిమిషం అందరు అలా చేస్తున్నారు. ఆత్మని అమ్ముకుండా ఉండటమే కష్టం' అని రోర్క్ అంటాడు. రోర్క్ అడుగుతున్న ప్రతిఫలం ఏంటంటే 'తను చేసిన డిజైన్‌లో ఎట్టి పరిస్థితుల్లోను దాంట్లో మార్పులు, చేర్పులు చేయడానికి వీలులేదని' కోరుకుంటాడు. గవర్నమెంట్‌వాటికి సంబంధించిన వాటిలో కమిటీలు, బోర్డులు ఉంటాయి. వాటిలో ఉన్న ప్రతివాళ్ళూ డిజైన్‌ని మార్పు చేయాలని చూస్తారు. దాన్ని అడ్డుకోవడం కష్టం. దాన్ని అడ్డుకుంటానని పీటర్‌కి దాన్ని డిజైన్

చేసి ఇస్తానంటాడు. అలా ఒప్పుకోవడం కష్టం కనుక పీటర్ లొంగిపోయే ప్రమాదం ఉంది. కనుక ఏ పరిస్థితుల్లోనయినా పీటర్ కనుక ఆ డిజైనని మార్చినట్లయితే ఈ రహస్యం బయటపెడతానని ఒక కాంట్రాక్ట్ రాసి పీటర్ చేత సంతకం చేయించి రోర్క్ తీసుకుంటాడు. పీటర్ తను స్వంతంగా గీసిన డిజైనని రోర్క్‌కి చూపిస్తాడు. దానిలో ఏ ఒక్కటి చెప్పుకోదగినట్లుగా లేదు అని చెప్పడానికి రోర్క్ బాధపడతాడు.

వైనాండ్ పేపర్‌లో డొమ్నిక్ రోర్క్ గురించి రాసింది. Austen Heller రోర్క్‌తో 'వైనాండ్ పేపర్‌లో నీ గురించి ఎక్కువగా రాయనీయకు. నీకు ఉపకారం కంటె అపకారమే ఎక్కువ చేస్తుంది' అని సలహా ఇస్తాడు. రోర్క్ లెక్కచేయడు. వైనాండ్ కి చెవ్ కట్టడం రోర్క్‌కి ఒప్పగిస్తావని అంటాడు. 'ఎవర్ని చూసినా భయం. మనిషిలో ఉన్న భయాన్ని పోగొట్టాలన్నదే' వైనాండ్, రోర్క్‌ల సంకల్పం.

కాథరిన్‌ని పీటర్ కలుసుకున్నప్పుడు ఆమెలో ఒక ప్రతిస్పందన కాని, మరిదాన్ని కాని చూడలేకపోతాడు. ఒక మనిషితో ఉండటం కన్నా సమాజానికి సేవచేస్తా

బతకడం మేలనో ఆత్మవంచనతో బ్రతుకుతోందని రచయిత్రి అభిప్రాయం. పీటర్ ఆమెని పెళ్ళి చేసుకోలేకపోయానని బాధపడతాడు.

రోర్క్ డిజైన్ చేసినట్టుగా కాకుండా 'Courtland Homes' ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వాళ్ళు మార్పులు చేశారు. రోర్క్ ఆ భవనాలను బాంబ్ పెట్టి పేల్చేస్తాడు. అంతకుముందే డొమినిక్‌ని సాక్షిగా ఉండటానికి పిలమ్మంటాడు. డొమినిక్‌కే తీవ్రంగా గాయపడింది. హాస్పిటల్‌లో చేరింది. ఎలాగో బతికి బయటపడింది. పేద ప్రజలకోసం కట్టించిన ఇళ్ళు కూల్చేసినందుకు లోకమంతా రోర్క్‌ని ఎదురుతిరిగింది. ఒక్క పీటర్ మాత్రం రోర్క్ ఆపని చేయలేదని సాక్ష్యం ఇస్తాడు. రోర్క్‌ని అరెస్టుచేస్తే వైనాండ్ విడిపిస్తాడు. వైనాండ్ తన పత్రికా ప్రపంచాన్నంతటినీ ఉపయోగించి రోర్క్‌ని కాపాడటానికి సంకల్పం చుకుంటాడు. దానివల్ల పేపర్ ప్రతిష్ఠ దెబ్బతింటుంది. ఒక మధ్యవయస్కురాలు వైనాండ్ మీద కుళ్ళిపోయిన ఆకులను విసిరికొట్టింది.

టూహే పీటర్ దగ్గరికి వస్తాడు.

కూడా స్పష్టంగా అత్యధిక త్యాగం, స్వార్థరాహిత్యం మానవసేవ, సర్వమానవసమానత్వం, నిర్వాణం, మోక్షం, దివ్యానందం మొదలైన మాటలతో ప్రజలని మభ్యపెట్టి వాళ్ళలో ఉన్న మౌలికమైన ప్రజ్ఞని నాశనం చేసి అందరినీ మందలు, మందలుగా అర్థవిహీనమైన ఆదర్శాలను అవలంబించే, అనుసరించే బానిసలుగా తయారుచేసి మానవజాతికి నిజమైన ఆనందాన్ని లేకుండా చేయడమే వారి ధ్యేయమని అంటాడు. ఇంకా పోటుకేలాంటివాళ్ళు ఎన్ని కోట్లమంది ఉన్నా మానవజాతి పశువుల మందలాగే ఉంటుందని, విలువలు కాని వాటిని విలువలని నమ్ముతూ, విలువేదో తెలీని అయోమయంలోపడి కొట్టుకుంటుందని, ఆలోచనను మరిచి పోయిన అజ్ఞానంలో ఉక్కిరిబిక్కిరవుతూ దానినే ఆనందంగా భ్రమించి నవ్వుకుంటూ ఉంటుందని, నీట్షేలాంటి మౌలిక ప్రజ్ఞావంతులను బ్రతకనీయకూడదని, బ్రతకనీయను అని అంటాడు. పోటుకే నుండి నిజం గ్రహించి కూడా అతడి దగ్గరున్న కాంట్రాక్టు పేపర్ని తీసుకుంటాడు.

థైనాండ్ పేపరే వాళ్ళు పేమ్మె చెప్తారు. దేనికైనా థైనాండ్‌కి సహాయపడుతుంది. Allava ఉంటాడు.

సమ్మెలు, విషప్రచారం వల్ల పేపర్ పడిపోతుంది. డొమినిక్ వంటకాలు మొదలైనవాటిని గురించి రాస్తుంది. రోజురోజుకీ పేపర్ పడిపోతుంది.

వైనాండ్ నిలబడలేక ఒంటరిగా Allvaకి ఒప్పగిస్తాడు. Allva పేపర్లో రోర్క్‌ది తప్పన్నట్లు రాస్తాడు. వైనాండ్ రోర్క్‌కి ఎదురుతిరిగినప్పుడు డొమినిక్ రోర్క్‌కి తన సహాయాన్ని అందిస్తుంది. అండగా నిలబడుతుంది. తను రోర్క్‌తో ఉన్నట్లు జనానికి తెలపడానికి పోలీసులను, రిపోర్టర్లను ఇంటికి ఆహ్వానించి రోర్క్ ఇచ్చిన డైమండ్‌రింగే పోయిందని చెప్తుంది. ఈ కథవల్ల వైనాండ్ పేపర్ నిలబడుతుంది. దానివల్ల వైనాండ్‌పై జాలి, దయ పెరిగి పేపర్ నిలబడుతుంది. వైనాండ్‌ని డొమినిక్‌కి డైవర్స్ ఇవ్వమని Allva వత్తిడితెస్తాడు. వైనాండ్ ఒప్పుకుంటాడు. డైవోర్స్‌కి సంబంధించిన కథలతో పేపర్ ప్రతిష్ఠ పెరుగుతుంది. డొమినిక్ మోసపోయిన భర్తగా వైనాండ్‌పట్ల జనంలో మరింత సానుభూతి పెరుగుతుంది.

రోర్క్ ట్రయల్ మొదలవుతుంది. పీటర్ 'Cortland Homes'ని తను డిజైన్ చేయలేదని రోర్క్

ఉన్నైన చూపాడని, ఎట్టి పరిస్థితుల్లోనూ దాన్ని మార్చుకుండా
ఉండే ఒప్పందం జరిగిందని చెప్పుతాడు. తర్వాత
రేకెత్తే సాక్ష్యం వస్తుంది. రేకెత్తే గంభీరమైన ఉపన్యాసం
ఇస్తాడు. మానవజాతి చరిత్రలో మౌలికమైన ప్రశ్న
చూపించిన ప్రతిమానవుడు దానికి మూల్యం చెల్లించుకో
వలసి వచ్చింది. మొదటిసారిగా నిప్పు కనిపెట్టినవాడిని
జనం విషసర్పాలతో కరిపించింది. కాని వాడివల్లనే
ప్రపంచానికి ప్రకాశం వచ్చింది. అలాగే మొదటిసారిగా
చక్రాన్ని కనిపెట్టిన వాడిని క్షమించలేకపోయారు. కాని
ఆ ప్రశ్నావంతుడి కారణంగానే ఈనాడు మానవుడు భూమియొక్క
ఏ దిశగానైనా పయనించగలుగుతున్నాడు. మౌలికప్రశ్న ఉన్న
ఎవరినైనా జనం శిక్షించాలనే ప్రయత్నిస్తారు. ఎందుకంటే
మౌలికమైన అతడి ఆలోచనలు, అపూర్వమైన అతడి మొండి ఈ
సగటు మనుష్యులకి భయం కలిగిస్తుంది. సగటు జనాభా అంతా
మరెవరో ఆలోచించినట్లుగా ఆలోచించడానికి, మరెవరో
నడిచినట్లు నడవడానికి, మరెవరో మాట్లాడినట్లు మాట్లాడ-
టానికి అలవాటుపడ్డ జానిసలు. నేను మౌలికంగా
ఆలోచించే మనిషిని. నన్ను జనం సహించరు. నేను
జనాన్ని లక్ష్యపెట్టను. నాపని నాకు ముఖ్యం. నా

నైపుణ్యాన్ని నాకు ముఖ్యం. నా కార్యాచరణ నాకు ముఖ్యం. స్వార్థం, త్యాగం లాంటి అర్థరహితమైన మాటలు నాకు నచ్చవు. నా ఆత్మగౌరవం నాకు అన్నిటికంటే ముఖ్యం. దానిని అహంకారంగా, స్వార్థపరత్వంగా కొందరు భావిస్తే నేను వారికి ఏ విధమైన సంజాయిషీ ఇచ్చుకోను. Cortland బిల్డింగును నేను నా మానసికప్రవృత్తి కొద్దీ చేసాను. దానిని ఎవరికోసమో ఇతరులకోసమో వారు వికృతపరిస్తే నేను సహించలేను. ఆ హక్కు ఎవరికీ లేదు. ఆ వికారస్వరూపాన్ని, అందుకు మూలమైన వికృత అహంకారాన్ని సమూలంగా నాశనం చేయడానికి మాత్రమే నేను ఆ భవనాన్ని పేల్చివేశాను అని అంటాడు. రోర్క్ ఉపన్యాసం అందరికీ అర్థంకాక పోయినా అది అందరిని దిగ్భ్రాంతులను చేసింది. జ్యూరీ రోర్క్‌ని నిరపరాధి అని తీర్మానించింది. జడ్జి ఆ విధంగానే తీర్పు చెప్పాడు.

Roger Enright Cortland స్థలాన్ని కొని, తిరిగి అతి ఆకర్షణ శిల్పంతో నిర్మించడానికి రోర్క్‌ని ఒప్పుకుంటాడు. మూడు కోర్టుకేసుల్లో గెలిచి ఉద్యోగం సంపాదిస్తాడు. అతడిని 1గంటలకు ఉద్యోగంలో చేరమంటాడు వైనాండ్. సరిగ్గా 9-10 నిమిషాలకే తన పటేలని ఒప్పిస్తాడు. అలాగా

కోర్టుకి వెళ్ళి సాధించింది పది నిమిషాల లోపునగా.

వైనాండ్ తన స్వంత కెమెరాతో ఫోటో తీసినా వైనాండ్ బిల్డింగ్ కట్టమని రోర్క్కి కాంట్రాక్ట్ ఇస్తాడు. న్యూయార్క్ నగరంలో ఇంకా ఇలా ఎత్తుగా ఉండేలా కట్టడం సంతోషం కలుగుతుందని అంటాడు. రోర్క్ అలాగే కడతాడు. డొమినిక్ రోర్క్ భార్య అవుతుంది.

## ఆనందరామం 'తపస్వి' - కథాసారాంశం

(ప్రేరణ మాత్రమే పొంది ఇతివృత్తాన్ని అనుసరించని తాత్త్విక నవల)

సౌందర్య నలుగురిలా ఉండే మనిషి కాదు. అసాధారణ ఒక వ్యక్తిత్వంతో, ఎవరికీ తలవంచని స్త్రీ సౌందర్య. ఆ రాత్రి డిప్యూటీ కలెక్టరుతో సినిమాకి వెళ్ళివచ్చి తండ్రి కోపంతో తిట్లు తింటుంది. ఆమె కూడా అందరిలా పెళ్ళి చేసుకుని సుఖంగా ఉండాలని ఆ తండ్రి ఆశ. ఒక ధ్యేయానికి కట్టుబడి, సడలని సంకల్పబలంతో ముందుకుసాగే ధీరుడు, ఆమె కలల రాకుమారుడు ఆత్మవిశ్వాసంతో కూడిన చిరునవ్వే కలవాడు ఎప్పుడు కనిపిస్తే అప్పుడు పెళ్ళి చేసుకుంటానని తండ్రితో అంటుంది. ఎంతమందిలో ఉన్నా, ఏ ఆకారంలో ఉన్నా ఆతడిని తను గుర్తిస్తానని ఆమె నమ్మకం.

విలాసవతి కామేశ్వరీదేవి ధనవంతురాలు. వితంతువు. అనాథాశ్రమం నడిపిస్తోంది. కొత్తగా జనోద్ధరణసంఘం స్థాపించి, ప్రారంభోత్సవానికి ఘనంగా పార్టీ ఏర్పాటుచేసింది. ఆ ప్రారంభోత్సవానికి సినిమాస్టార్లని ఆహ్వానించింది. ఏ పనిని ఎలా సాధించాలో ఆమెకి బాగా తెలుసు.

గోల్డ్‌మెడల్ వామనమూర్తికి సౌందర్య అంటే ఇష్టం. పార్టీకి అందరు వస్తారు. జనం మంచి అభిప్రాయంకోసం

సౌందర్యని కలిసే వీలులేకపోయింది ఆతనికి. వచ్చిన అతిథులు మర్యాదలు చేస్తోంది సుధ. ఎందుకో, ఎవరికి వారికి తెలియని కోపంతో సుధ దగ్గరికి వచ్చి 'ఆమె తనని అభినందించ లేదని' నిష్ఠూరమాడుతాడు వామనమూర్తి. సుధ స్నేహంగా మాట్లాడుతుంది. గోల్డుమెడల్ రావడం బాగుందా? అని ప్రశ్నిస్తుంది. ఆ ప్రశ్నతో వామనమూర్తి ఖంగుతింటాడు. వారిదగ్గరికి సౌందర్య వస్తుంది. ఒకదానివైపు మరొకటి ప్రబలంగా ఆకర్షింపబడే రెండు వ్యతిరేక ధృవాలలా సుధ, సౌందర్యాలు ఒకరినొకరు చూసుకుంటారు. సౌందర్య తన దగ్గరికి రావటం వామనమూర్తికి సంతోషాన్ని కలిగిస్తుంది. 'పరీక్షలకి ముందే ప్రశ్నపత్రాలు సంపాదించి, ప్రాక్టికల్స్‌లో ఎలాగో మార్కులు సంపాదించగలిగినటువంటి విద్యార్థులు చేయగలిగిన దానికంటే గోల్డుమెడలకు ఇల్లా-పరుస్తారు?' అని సౌందర్య వామనమూర్తిని ఎత్తిపొడుస్తుంది. సౌందర్య మాటలకు గాభరాపడతాడు. తన మాటలు ఎవరూ వినటం లేదని చెప్పి, నా గోల్డుమెడల్ విషయంలో రోగాలను కుదర్చగలదా? అని సౌందర్య సందేహాన్ని వ్యక్తపరుస్తుంది. 'ప్రైవేటు ప్రాక్టీసు చెయ్యను' అని చెప్పి వామనమూర్తి సౌందర్యనుండి బయటపడిపోతున్న సంగతి

గ్రహిస్తాడు. తన మాటలతో ఇబ్బందిపడుతున్న వామనమూర్తిని చూసి నవ్వొస్తుంది సౌందర్యకి. ఆ నవ్వునుంచి దూరంగా పారిపోవాలనిపిస్తుంది కాని వెళితే ఆ నవ్వు వైపుకే మనసు లాగడం తెలుస్తుంది వామనమూర్తికి. సుఖం రావడంతో భయంవేస్తుంది అతడికి. కామేశ్వరిలాటి పతివ్రతలను ఉద్ధరించడం పై ఎగతాళిగా మాట్లాడుతుంది సౌందర్య.

విక్రమ్‌కి ఉద్యోగం దొరికేలా చేసినది వాడే ఇతడని సంతోషపడుతుందని ఊహిస్తాడు వామనమూర్తి. విక్రమ్ మీద ఎంతో ఆధారపడినా ఎప్పుడూ కృతజ్ఞతలు చెప్పుకోలేదు, తన చేతకానితనాన్ని ఒప్పుకోలేదు. ఇది వామనమూర్తి వ్యక్తిత్వం. విక్రమ్ చాలా నిర్లిప్తంగా తనకి ఉద్యోగం అక్కరలేదని, లక్ష్యం చెయ్యాలని అనుకుంటున్నాడని అంటాడు. పరిశోధన విక్రమ్ ధ్యేయం. ఎవరికీ తలవంచని వ్యక్తిత్వం, దేనినైనా ధైర్యంగా ఎదుర్కొనగల ధృఢత్వం విక్రమ్‌ది. విక్రమ్‌కి కోపం రావడం భరించలేక వామనమూర్తి ఇతడు చేసిన సహాయానికి ఇది ప్రత్యుపకారమని అంటాడు. తన ఎదురుగా ఎవరైనా తప్పు చేస్తుంటే చూసి సహించలేక, వెంటనే సరిదిద్దడం

విక్రమ్ బలహీనత! అదే వామనమూర్తిలో ఉంటాడు. విక్రమ్ ముఖంలో ఉన్న వెలుగు కళావిహీనం కాకూడదని డబ్బుకి కష్టంగా ఉన్నా సరే ఓర్చుకుని ఆపరేషన్ చెయ్యమని ప్రోత్సహిస్తుంది వసుంధర.

'నిరాపిసే' (చిన్నపిల్లలకు వచ్చే అవకరజబ్బులు) మీద రిసెర్చ్ చెయ్యాలనుకునే ఉద్దేశ్యం విని డాక్టర్ కిరణ్‌కుమార్ విక్రమ్‌ని అభినందిస్తాడు. విక్రమ్‌లోని ఒరిజినాలిటీని సత్కరించి, గౌరవించే వారిలో కిరణ్‌కుమార్ ఒకరు.

విక్రమ్ మాధవయ్యగారి దగ్గర పరిశోధన ప్రారంభించాడు. డాక్టర్ మాధవయ్య మేధావి. కాని తన మాట కాదనటం సహించలేరు. విక్రమ్ పోస్ట్ సక్సెస్‌గా ఉన్నందువల్ల మాధవయ్య కోపానికి గురయ్యాడు. విక్రమ్ తను రాసిన పేపర్లను మాధవయ్యకి ఇస్తే అతడు వాటిని కనీసం చదవకుండానే 'రబ్బిష్' అని చింపిపారేసేవాడు.

కొన్నిరోజుల తర్వాత అదే ఒక మెడికల్‌జర్నల్‌లో వ్యాసంగా ప్రచురింపబడి వైద్యలోకపు ప్రశంసలను అందుకుంది. మాధవయ్య దాన్ని చదివి సంతోషించినా తన పేరు లేకుండా ప్రచురించినందుకు మండిపడతాడు. నెల

తెలియకుండానే విక్రమ్ డిప్రెషన్ కాన్సిలయ్యింది. వామన్ వచ్చి విచారించి ఉత్సాహపరుస్తాడు. ఏ సానుభూతికి, ఏ విచారానికీ లొంగని విక్రమ్ ధైర్యం వామనమూర్తిని నిరాశకులోను చేసింది.

పరిశోధన ఎట్టి పరిస్థితిలోనూ ఆపేదిలేదని కిరణ్‌కుమార్‌తో అంటాడు. పరిశోధన నిమిత్తం అమెరికాలో ఉన్న డాక్టర్ శ్రీరాములుగారి లాబ్‌ను విక్రమ్ వాడుకోవచ్చుని డాక్టర్ కిరణ్‌కుమార్ స్వయంగా వచ్చి విక్రమ్‌కు తెలియచేస్తాడు. కాని ఉద్యోగం చేస్తూ పరిశోధన చేయాల్సి ఉంటుందని సలహా ఇస్తాడు. పరిశోధనే జీవితధ్యేయంగా ఎంచుకున్న విక్రమ్ ఉద్యోగం చేయడానికి సంతోషంగా ఒప్పుకుంటాడు.

కామేశ్వరిదేవి శశాంక్‌కి ఫోన్‌చేసి అనుభవంలేని వసంతరావుని హాస్పిటల్ డాక్టర్‌గా ఉద్యోగం ఇవ్వమని అడుగుతుంది. ఆత్మవంచనతో బ్రతికే శశాంక ఇందుకు ఒప్పుకుంటాడు.

ప్రొఫెసర్ మాధవయ్య వల్ల విక్రమ్‌కి వచ్చిన ఉద్యోగం పోతుంది. ఉద్యోగం లేక జీవితంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. చివరికి పరిస్థితులకు తలవంచి, పరిశోధన కోసం వామనమూర్తికి ఫోన్ చేసి ఉద్యోగం చూడమంటాడు.

వామన్ కామేశ్వరరావుని కాపాడ్డం ఇంటరెస్టింగా ప్రారంభమయ్యింది. ఆమెకి ఏది ఇష్టమో కనుక్కొని అది చేసేవాడు. అలా ప్రవర్తించేవాడు. బ్రతకడం ఎలాగో తెలిసినవాడు వామనమూర్తి. ఆయన చలవ వల్లనే ఇంటర్ పాసయ్యాడు. మెడిసిన్లో సీటు పొంది గోల్డ్మెడల్ సంపాదించగలిగాడు. ఆఖరికి ఉద్యోగం కూడా పొందగలిగాడు. విక్రమ్కి కూడా ఉద్యోగం ఇప్పించేట్టు ఒప్పించగలిగాడు.

వామన్ పద్ధతి మాట్లాడటం కామేశ్వరరావుని సహించేదు. ఆవిడకి ఇష్టం లేనిపని ఆవిడ ఎదురుగా ఎప్పుడూ చేయడు. అతడికంటే దృఢమైన వ్యక్తిత్వం ముందు అతడు వెన్నలా కరిగిపోతాడు. మరి వ్యక్తిత్వంలో ఒదిగిపోతాడు.

సౌందర్య స్నేహితురాలు తన భర్తను వామన్ దగ్గర ఆపరేషన్ చేయించబోతుందని విని అదిరిపడింది. ఆపరేషన్ జరిగే రోజు హాస్పిటల్కి వెళ్ళి, ఆపరేషన్ చేసేది వామనమూర్తి కాదని, విక్రమని తెలుసుకుంటుంది. అతడు ఆ దగ్గర నుంచి వెళ్ళిపోకుండా చూసుకోమని వామన్ని హెచ్చరిస్తుంది సౌందర్య.

ఆపరేషన్ జరిగినప్పుడల్లా ఆస్పత్రికి వెళ్ళి విక్రమ్‌ని చూస్తు నిల్చునేది సౌందర్య. ఆమెని రావద్దని శక్తి వామనకి లేదు. కూతురు తరచూ ఆస్పత్రికి వెళ్ళడం గమనించి కనకాక వామనమూర్తిని పిలిపిస్తాడు. విగ్రహంలా ఉన్న వామనమూర్తిని ఎంతో ఉన్నత వ్యక్తిత్వం కలిగిన తన కూతురు ఎలా ప్రేమించిందా? అని ఆశ్చర్యపోతాడు. సౌందర్యతో మాట్లాడాక తన అభిప్రాయం తప్పని తెలుసుకుంటాడు.

మిసెస్ కామేశ్వరరావు సంఘసేవకురాలే కాక సాహిత్యోపాసకురాలు కూడా! అప్పుడప్పుడు రచయితలను తన ఇంట్లో సమావేశపరిచేది. రచయిత్రుల రచనలపై ఆవిడకు సదభిప్రాయం లేనందున వారిని ఆహ్వానించదు. ఉన్నతాభిరుచి చాటుకోవడానికి ప్రాచీన సాహిత్యంలో పండితులను, అభ్యుదయ భావాలు చాటుకోవడానికి ఆధునిక రచయితలను ఆహ్వానించేది. కానీ ఏ సమావేశానికైనా సౌందర్యని మాత్రం తప్పక పిలిచేది.

'డిఫ్తీరియా' వచ్చి చివరిదశలో ఉన్న రోగికి ఆపరేషన్ చేయడానికి వామన్ నిరాకరిస్తాడు. ఆ రోగి పంచమతరగతివాడు కావడం కూడా ఒక కారణం. విక్రమ్ వామనమాట కాదని ఆ రోగికి ఆపరేషన్ చేస్తాడు. ఆపరేష

డయానా కంఠం దగ్గర 'ట్రకియాస్టమీ ట్యూబ్' ఫిక్స్ చేసాడు. అతడిని నర్సులు ఆరాధనతో, ఆశ్చర్యంతో చూసారు.

ఆస్పత్రికి వచ్చిన సౌందర్య అలసటతో కూర్చుని ఉన్న విక్రమ్‌ని చూస్తుంది. ఇంతకు ముందెప్పుడూ అతడి ముఖం చూడలేదు. ఇంతటి అలసటలోనూ ఆ ముఖంలో కనిపిస్తున్న ఆనందంతో కూడిన అనిర్వచనీయమైన ఆకర్షణని చూసి ఆశ్చర్యపోతుంది. 'ఏకు రాసిచ్చి ముఖమేమో!' 'ఈ సౌందర్యం దేనికో, అన్నిటికంటే నాకు రావల్సే ముఖం' అని చెప్పి తనతో ఎవరు మాట్లాడారో గమనించకుండానే వెళ్ళిపోతాడు విక్రమ్.

కేశాంక ఇబ్బంది అయిన డాక్టర్ నేపాల్‌కి నిర్లక్ష్యం వల్ల రోగి మరణిస్తాడు. బాధ్యతతో సక్రమంగా నిర్వర్తించలేని నేపాల్ మీద విక్రమ్ రిపోర్ట్ చేసాడు. విషయం ఇంతా తిరిగి విక్రమ్ మీదకే వచ్చింది. ఏ విధంగానూ, ఎవరికో ఉపయోగపడని విక్రమ్ పద్ధతిమీదకొంత దోషిగా నిరూపించబడి ఉద్యోగాన్ని పోగొట్టుకున్నాడు.

ఉద్యోగం పోగొట్టుకున్న విక్రమ్‌తో సానుభూతి వాక్యాలు ఎలా మాట్లాడాలో అని ఆలోచిస్తూ వస్తున్న కిరణ్‌కుమార్‌ని విక్రమ్ ముఖంలోని సంతోషం ఆశ్చర్యపరుస్తుంది.

'డాక్టర్ శ్రీరాములు దగ్గరనుండి తన ప్రయోగాలను మెచ్చుకుంటూ ఉత్తరం వచ్చిందని' తన సంతోషానికి కారణం చెప్తాడు విక్రమ్. 'తన ఎదురుగా ఉన్న వ్యక్తి తనదైన మార్గం దృఢంగా నిర్ణయించుకున్న వ్యక్తి' అని అర్థం చేసుకుంటాడు కిరణ్‌కుమార్.

విక్రమ్ దగ్గరికి సౌందర్య వస్తుంది. 'కళావర్గంలోని మనిషి'గా తనని తాను పరిచయం చేసుకుంటుంది. విక్రమ్ ఆమె సౌందర్యాన్ని మెచ్చుకుంటాడు. 'ఏ నాట్యాలనూ లొంగని ఒకానొక విశృంఖల తాండవం - ఆ తాండవంలో విలీనమయి స్మృతిబద్ధమైన ఒక దివ్యనాదం - ఆమెలో కనిపిస్తాయని అంటాడు. ఆమెకూడా తనలాంటి వ్యక్తిత్వం కలిగిన మనిషని గుర్తిస్తాడు.

ఒక్కరోజు కూడా వామనని చూడకుండా ఉండలేడు వామన్. ఏదో ఒక సమయంలో ఆమె దగ్గరికి వచ్చేవాడు. వారి మధ్యన ప్రేమ సంభాషణలు ఉండేవి కావు. తనకు ఏ క్షణంలో ఏది కావాలో సుధకు తెలుసని వామన్ అభిప్రాయం. 'విక్రమ్' ఉద్యోగం పోగొట్టుకున్న విషయం సుధకు చెప్పాడు. 'విక్రమ్ అంటే ఈర్ష్యనేనా, అతడు కొంచెం పిచ్చివాడవే తనకు కావాలని' అంటాడు. కాని

అతడిలోని ఠీవి, ధీమా, జాలిపడుతున్నట్టున్న నవ్వు వామనని బాధిస్తుంది. సుధ అతడిని ఓదారుస్తుంది. సుధ దగ్గర మాత్రమే తాను ఆనందంగా ఉండగలనని గుర్తిస్తాడు వామన్.

ఒకప్పుడు సుధ కాలేజీ చదవాలనుకుంటుంది. కాని కామేశ్వరిదేవి ఒప్పుకోదు. ఆ ఆశ్రమంలోని ప్రతి ఒక్కరూ అనాథలనే విషయం మరిచిపోకుండా చేస్తుంది కామేశ్వరిదేవి. చదువు మానిపించినందుకు సుధ బాధపడటం చూసి ఆనందించే వ్యక్తిత్వం కామేశ్వరీదేవిది. ఆమె ఆడపిల్లలెవరినీ పైకి రానివ్వదు. పెళ్ళిళ్ళు వద్దని వెట్టి లాంటి సంబంధాలను తెచ్చి ఆశ్రమంలోని పిల్లలకు పెళ్ళిళ్ళు చేసి ఖ్యాతి గడించింది. ఆవిడకి సుధంటే ప్రత్యేకించిన అభిమానం. ఆ 'అభిమానం' అర్థం అయిన సుధ ఆమె నుండి తప్పించుకుని పారిపోవడానికి ఆరాటపడేది. కాని సుధ విముక్తికి గల మార్గాలన్నీ నిర్దాక్షిణ్యంగా మూసేసింది.

ఆ సమయంలో సుధ సౌందర్య దగ్గరికి వెళ్ళి చదువుకోవడానికి సహాయం చెయ్యమని అడిగింది. 'చదువుకో-వడానికి' (విజ్ఞానం కోసం) అయితే కాలేజీకి వెళ్ళాల్సిన

అవసరం లేదని' సలహా ఇస్తుంది సౌందర్య. ఆ మాటలను అర్థం చేసుకున్న సుధ తన ఆలోచనను మార్చుకుంటుంది. సుధ భావాలూ, తన భావాలూ ఒకలాగే ఉన్నాయని అంటుంది సౌందర్య. 'శాస్త్రవేత్తకూ, కళాకారుడికీ ఉండే భేదం. మనిషి తన మానసిక శక్తితో మేధను పదును పెట్టుకుంటూ జ్వలిస్తున్నాడు. నేను నా మేధతో మనసును రాగరంజితం చేసుకోవాలనుకుంటున్నాను' అంది సుధ. ఇద్దరూ భిన్నదారులలో వెళ్లే ఒకే వ్యక్తిత్వంగల మనుషులు.

అమెరికా నుండి వచ్చిన రమేష్ గౌరవార్థం కామేశ్వరిదేవి పార్టీ ఏర్పాటు చేస్తుంది. ఆ పార్టీకి విక్రమ్ వస్తున్నాడని విని ఆశ్చర్యపోతుంది సౌందర్య. అలాంటి వాటికి విక్రమ్ రాడని సౌందర్య అభిప్రాయం. కామేశ్వరిదేవి విక్రమ్‌ల సమావేశం ఏ విధంగా ఉంటుందో చూడాలని సౌందర్య కుతూహలపడుతుంది. విక్రమ్ తన స్నేహితుడికి రామనవమూర్తి అంటూ సౌందర్య నవ్వుతుంది. ఆమె చూపుల నుండి తప్పించుకుని నైపుణ్యంతో సుధ దగ్గరికి వెళతాడు. ఇది కామేశ్వరిదేవి దృష్టిలో పడుతుంది. ఆమె సుధని పిలిచి 'ముల్లు-అరిటాకు' సామెత చెప్పి సుధని బాధిస్తుంది.

సాదాసీదాగా ఉన్న విక్రమ్‌ని చూసి

కామేశ్వరిదేవి నిరుత్సాహపడుతుంది. ఆ పెళ్ళిలో సౌందర్యని చూసి ఆశ్చర్యపడి 'మీది కాని ప్రదేశంలో వున్నారని' అంటాడు విక్రమ్. విక్రమ్‌ని ఎక్కడో చూసినట్లు అనుమానం వ్యక్తపరుస్తుంది కామేశ్వరిదేవి. 'ఆవిడ హాస్పటల్‌నుంచి తొలగించడంలో వున్నారని' విక్రమ్ అనగానే తడబడింది. వెంటనే సర్దుకుని 'ఉద్యోగం ఇప్పిస్తానని' అంటుంది. విక్రమ్ ఔన్నత్యం ముందు ఆమె ఇప్పిస్తానని చెప్పే ఉద్యోగం ఎంత అతడికి. 'ఉద్యోగం అవసరం ఉన్నా చేయని తప్పుకు క్షమాపణలు కోరడం అవసరం లేదని' అంటాడు గొడవ జరుగుతుందని భయపడి రమేష్ విక్రమ్‌ని తీసుకుని వెళ్ళిపోతాడు.

వామనమూర్తి తాను ఏ స్థితిలో ఉన్నా చదువుకి సహాయపడిన భాస్కరరావుని కలుసుకోవటం మాత్రం మానలేదు. వామన్ డాక్టర్‌గా సాధించిన విజయాలను గురించి చదివి భాస్కరరావు వామనమూర్తిని తనకి ఆపరేషన్ చేయమని కోరుతాడు. భాస్కరరావుకి నిజం చెప్పటానికి ప్రయత్నిస్తాడు. కాని చివరికి ఆపరేషన్ చేస్తాడు. అతడు చనిపోతాడు. పదిరోజులు సెలవు పెట్టి ఇంట్లో ఉండిపోతాడు. డబ్బుకి అమ్ముడుపోయే

వ్యక్తిత్వం కలిగిన వామనమూర్తి, చనిపోయిన భాస్కరరావు తన పేరుమీద రాసిన విల్లును చదువుతున్నాడు.

విక్రమ్ పనిచేస్తున్న లాబ్‌లోకి సౌందర్య వస్తుంది. వారిద్దరిమధ్య ఆత్మీయతతో కూడిన సంభాషణ జరుగుతుంది. సౌందర్యలో సౌందర్యం జ్వలిస్తోందని దాన్ని జ్యోతిగా చూడగలిగితే, ఆమె అన్వేషిస్తున్నది తనలో చూడగలిగితే ఆమెని పొందగలడని లేకపోతే నాశనమయ్యే ఇంకోరూపంలో ఇంకోచోట ప్రయత్నిస్తాడని విక్రమ్ అంటాడు. విక్రమ్ మాటలకి సౌందర్య సంతోషిస్తుంది. కామేశ్వరిదేవి రాకతో వారి సంభాషణ అర్థాంతరంగా ముగిసిపోతుంది.

మాటిమాటికి కళ్ళముందు కదులుతున్న భాస్కరరావు రూపం వామనమూర్తిని కలవరపరుస్తుంది. సుధ తన అశాంతి నుండి స్వాంతన పొందుతాడు. ఆమె దగ్గర తనకు శాంతి దొరుకుతుందని భావించిన వామన్ సుధని వెంటనే పెళ్ళిచేసుకుంటానంటాడు. కామేశ్వరిదేవి అనుమతి తీసుకోవాలని తెలుసుకుని వెనక్కి తగ్గుతాడు.

శశాంకగారికి అతని ఒప్పిదిగా చేసుకోవాలని ఉందని తెలిసి వామన్ సంతోషపడతాడు. వామన్ విదేశాలకు వెళ్ళడానికి సౌందర్యను ఎలాగైనా ఒప్పించి

పెళ్ళిచేసుకోవాలనుకుంటాడు. సౌందర్యని ప్రేమిస్తున్నట్లు ఆమెకి చెప్తాడు. 'ఆతడిని అసహ్యించుకోగలిగినా పెళ్ళి చేసుకోలేనేమోనని' అంటుంది. తన తండ్రికి వామనని పెళ్ళిచేసుకోవడం ఇష్టమని తెలిసి, తండ్రి సంతోషం గురించి వామనని పెళ్ళిచేసుకోవడానికి అంగీకరిస్తుంది. 'తన వల్ల ఆతడికి ఆనందం మాత్రం దొరకదని' హెచ్చరిస్తుంది. 'ఆతడికి ఊరటకలిగించే సుఖ ఉంపుడుగత్తెగా ఉంటే తనకేమీ అభ్యంతరం లేదని' అంటున్న సౌందర్యని చెంప ఛెళ్ళుమనిపిస్తాడు. వామనలో మానవత్వం ఇంకా మిగిలి ఉన్నందుకు సౌందర్య సంతోషపడుతుంది.

ఎంత ప్రయత్నించినా విజయకి ఉద్యోగం దొరకదు. ఆ సమయంలో కిరణ్‌కుమార్ డాక్టర్ చంద్రమోహన్ దగ్గర ఉద్యోగం ఇప్పిస్తాడు. చంద్రమోహన్ గొప్ప పేరున్న డాక్టర్. ధనవంతులు ఆతడి దగ్గరికి ఎక్కువగా వస్తుంటారు. ఆతడి ప్రాక్టీస్ పెరగడంతో విక్రమ్‌ని అసిస్టెంటుగా పెట్టుకుంటాడు. ఏదైనా తన వ్యక్తిత్వంతో బాగుగా నిలబడే విజయ పేషంట్లను అన్ని రకాల జబ్బులనుంచి దూరంగా ఉంచడానికి ప్రయత్నిస్తాడు. జబ్బుల్లేనివారి ఆనందాన్ని పెంచుకోవడానికి ఉపయోగపడిన

పేషంట్లు విక్రమ్‌ను డాక్టర్‌గా అంగీకరించారు.

'పరిశోధనలలోనో తన దారికి కనిపిస్తోందని ఈ ప్రయోగఫలితాలలోనో తన జీవిత వ్యాఖ్యానం ప్రతిఫలిస్తోందని' రచయిత్రి పట్ల గల ఆశయాన్ని గురించి పొందలేను వివరిస్తాడం విశేషం. విక్రమ్‌కి సహాయం చేయాలనో అలంకృత సౌందర్యం కావాలని వస్తు వర్ణంలోతోరికిచే జ్వరం తెచ్చుకుని ఆస్పత్రికి వస్తుంది. విక్రమ్ ఆమెని పరీక్షించాడు. ఆమెని చేరుకోవడానికి చాలా అవస్థలు ఆటంకాలు కలిగించవద్దని ఆమెని కోరుతాడు.

అనాధశరణాలయంలోని పిల్లలకు టైఫాయిడ్ వస్తే డాక్టర్ విక్రమ్ దగ్గరికి వస్తుంది సత్య. 'నిర్లక్ష్యంగా వ్యవహరించావు. కావాలిస్తే మీద రిపోర్టు చేయమని అంటాడు. 'న్యాయాన్యాయాల విచారణ తన ఉద్యమం కాదని, మానవత్వమే తన అభిమతమని, ధర్మమని చెప్పిన పద్ధతులు వినయంతో ఆర్ద్రతతో కూడిన ఆనందాన్ని కలిగిస్తాయి. అతడు సౌందర్యాన్ని చేరుకునే ప్రయత్నంలో సహకరిస్తానని మాట ఇస్తుంది. అతడి ఆసక్తి ముందుకు సాగడానికి ఉపకరిస్తానని వివరిస్తుంది.

ఈ సంఘటన జరిగిన కొన్ని రోజుల తర్వాత

సుధ పంపించగా వేణుగోపాలరావుగారు వినయ్ దగ్గరికి వచ్చి ఇతడి పరిశోధనలో తనకి చాతనైన సహాయం చేస్తావని అంటాడు.

వామన్ ఇష్ట దుష్ట విధి అనుభవించలేక పోతాడు. సుధని పెళ్ళిచేసుకోవాలని ఉందని చెప్పడానికి కామేశ్వరిదేవి దగ్గరికి వెళతాడు. ఆమె మాటల ప్రలోభంలో పడి చివరికి సౌందర్యని తనతో పెళ్ళికి అంగీకరించేలా చెయ్యమని బ్రతిమిలాడుతాడు. కామేశ్వరిదేవి సౌందర్యకు వామన్ విషయం చెప్తుంది. అనేకమందితో శృంగారం ఎలా ఉంటుందని సౌందర్యని అడిగిన ప్రశ్నతో ఆమె వికృత మనస్తత్వం బయటపడుతుంది. శృంగారం పట్ల సౌందర్యకి గల ఉన్నతాభిప్రాయం కూడా స్పష్టంగా మనకి తెలుస్తుంది.

ఇవాళ కళాలయానికి వార్షికోత్సవాలు ఏర్పాటుచేసింది కామేశ్వరిదేవి. వామన్‌ని ప్రేమించే విషయం గురించి సౌందర్య సుధని అడుగుతుంది. 'అతడిని ప్రేమించడం నిజమేనా, ఎప్పటికైనా అతడు తనను వెతుక్కుంటూ వస్తాడని, రాలేనప్పుడని' అంటుంది. ప్రేమలో విశ్వాసం, ప్రేమించకుండా ఉండలేకపోవడం

సుఖ జీవితం. తెలివితేటలవాళ్ళు, ఆలోచన చెయ్యగలిగేవాళ్ళకు కూడా హృదయమనేది ఉంటుంది. దాన్ని స్పందింప చేయగలిగినప్పుడు చెయ్యలేనిది ఏమీ లేదు. జీవించడం కూడా ఒక కళ ఇది సుఖ అభిప్రాయం

విక్రమ్ ప్రయోగాలు ఏ ఆటంకాలు లేకుండా సాగుతున్నందుకు సౌందర్య సంతోషపడుతుంది. విక్రమ్ ప్రయోగాల గురించి ప్రశంసలను చదివి సంతోషపడి, దాన్ని ఆంటీకి చూపిస్తుంది. సౌందర్య ముఖంలోని ఆనందాన్ని, సంతృప్తిని కూడిన చిరునవ్వుని చూసి శశాంక విక్రమ్ దగ్గరికి వెళ్తాడు. విక్రమ్‌ని ఒప్పించి తిరిగి ఉద్యోగంలోకి తీసుకుంటాడు. ప్రపంచమంతా ఎదురుతిరుగుతుందని శశాంక్‌కి తెలుసు. కామేశ్వరిదేవి విక్రమ్‌ను, శశాంకను నవ్వులపాలు చేయడానికి నిర్ణయించుకుంటుంది. విక్రమ్ ఉద్యోగం విషయం తెలిసి వామన్ సంతోషిస్తాడు. విక్రమ్‌ని తొలగించాలని ఆందోళన మొదలవుతుంది. విక్రమ్ పేరు, ప్రతిభ వైజ్ఞానికరంగం తెలిసినవాళ్ళకు సుపరిచితమయ్యింది. విక్రమ్ గురించి తెలిసి వచ్చిన వాళ్ళతోనూ, వామన్ తను నియంత్రించలేక పంపించిన వాళ్ళతోనూ విక్రమ్ ఊపిరిసలపని పనిలో

నిమగ్నమవుతాడు.

నైట్‌డ్యూటీలో నిద్రపోతున్న నర్స్‌ని చూసి సహించలేకపోతాడు. ఇంతకు ముందు డ్యూటీ చేసిన నర్స్ కుసుమ చెడిపోయిందని ఉద్యోగంలోంచి తొలగిస్తారు. డ్యూటీని దైవంగా భావించే నర్స్ కుసుమని వెతుక్కుంటూ ఆమె ఇంటికి వెళతాడు విక్రమ్. కుసుమ విక్రమ్ ఔన్నత్యం చూసి తన గతాన్ని గురించి అతనికి చెప్తుంది. ఉద్యోగం చెయ్యనంటున్న ఆమె ఉనికికి అర్థం అదని చెప్పి ఉద్యోగం చెయ్యడానికి ఒప్పిస్తాడు.

విక్రమ్ శశాంక్ దగ్గరికి వచ్చి కుసుమని తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని కోరుతాడు. దాన్ని కామేశ్వరిదేవి వ్యతిరేకిస్తుంది. విక్రమ్, కామేశ్వరిదేవిల మధ్య సంభాషణ కామేశ్వరిదేవిలో కోపాన్ని రగిలిస్తుంది. శశాంకగారు ఏ ఆలోచనలేకుండా కుసుమని తీసుకోవడానికి ఒప్పుకుంటారు. సౌందర్యా ఒక విధమైన ఆత్మీయత్వంతో విక్రమ్ ఔన్నత్యం ముందు మోకరిల్లింది.

కుసుమను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవడంతో ఇంటిల్లా ఎదురుతిరిగారు. ఇంతవరకు ఇటు శశాంక్, కామేశ్వరిదేవిలు ఇష్టులకు ఉద్యోగాలు ఇప్పించటం

అందరికీ తెలుసు. ఇంతవరకు ఊరుకున్న జనం ఒక్కసారిగా ఎదురుతిరిగారు. ఇంత పోరాటాన్ని తండ్రి భరించగలడా లేదా అని సందేహం కలుగుతుంది. కూతురి మొహంలో కనిపిస్తున్న చిరునవ్వు చూడటానికి పోరాటానికి సిద్ధపడతాడు శశాంక.

డాక్టర్ కిరణ్‌కుమార్ విక్రమ్‌ని కలుస్తాడు. కుసుమకు పరిస్థితులన్నీ ఎదురుతిరుగుతాయి. పరిస్థితిని ఎదుర్కోలేక కుసుమ ఉద్యోగం మానెయ్యడానికి నిశ్చయించుకుని విక్రమ్ దగ్గరికి వెళుతుంది. విక్రమ్ ముఖంలో కనిపిస్తున్న చిరునవ్వు చూసి తన నిర్ణయం మార్చుకుంటుంది.

కుసుమ వల్ల విక్రమ్ నలుగురి దృష్టిలోకి వచ్చాడు. కొందరు అతని ప్రతిభను అతి త్వరలో సత్కరించారు. వాయునేను దేవతగా ఆరాధించిన జనం ఆ భావననుండి బయటపడటానికి ఎక్కువ సమయం పట్టలేదు. మనోబలం - వివేకం - విచక్షణ ఉన్న కొద్దిమంది ఎటు దారితీసారో అందరూ అదే దారిలోకి నడిచారు.

తన గదిలో ఒంటరిగా బాధపడుతూ, కుమిలిపోతున్న వాయునేని చూసి భరించలేకపోతాడు విక్రమ్.

చిత్రవధ అనుభవించేకంటే ఉద్యోగానికి రిజైన్ చేయమని సలహా ఇస్తాడు. వామన ఒప్పుకోడు. సుధ దగ్గరికి వెళ్ళి నాకు శాంతి లేదు. ఏం కావాలో నాకే అర్థం కావడం లేదు. సుఖసంతోషాలు లేవు. సుధవే నాకు కావాలి. నన్ను పెళ్ళిచేసుకో అని దీనంగా అర్థిస్తాడు. అతడెంత గాఢంగా తనని కోరుకుంటే, తనకోసం ఎంత తీవ్రంగా ప్రయత్నిస్తే, అంత శక్తితో కామేశ్వరిరావుని ఎదిరించి వస్తానని అంటుంది సుధ. తన మాటలు వామనలో సంతోషాన్ని, సంతృప్తినీ కలిగించడం గమనిస్తుంది. ఇద్దరూ వచ్చేవారం కలుసుకోవడానికి నిర్ణయించుకుంటారు.

పరిశోధన ఫలించబోతున్నదన్న ఆనందం విక్రమ్ ముఖంలో ప్రతిఫలిస్తుంది. ఎంత కాలమైనా నిరీక్షిస్తాననే విశ్వాసానికి దెబ్బ తగులుతుందనే భయం సౌందర్యలో కలిగింది. నాన్నగారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఎదిరించలేనని విక్రమ్‌తో అంటుంది. చాలా కష్టం సౌందర్యను చూడలేక ఆమెకి ధైర్యం చెప్పాడు.

సౌందర్యను తల్లికి పరిచయం చేస్తాడు. వాళ్ళిద్దరికీ ఒకరిపట్ల ఒకరికి కలిగే అభిప్రాయాల మధ్య

ఆ నాడు పడకూడదని విక్రమ్ వెళ్ళిపోతాడు. వసుంధరలో
కనిపిస్తున్న సౌమ్యత్వంలోని పదునుకు కొద్దిగా బెదురుతుంది
సౌందర్య. ఏదో గర్వతనంతో వెలిగిపోతున్న సౌందర్య
ముందు సంకోచిస్తుంది వసుంధర. సౌందర్యకి తనకు
కోడలిగా రావడం ఇష్టంలేదని, పక్క కోడలయితే
బాగుంటుందని అంటుంది. అయినా విక్రమ్ నన్ను
చేసుకోవాలనుకున్నప్పుడు తన ఇష్టానిష్టాలతో విక్రమ్‌ని
బాధించవనని అంటున్న వసుంధరలోని ఔన్నత్యాన్ని
అర్థం చేసుకుంటుంది సౌందర్య. విక్రమ్ వ్యక్తిత్వానికి
దాసోహమంది కూడా అర్థంచేసుకోగలుగుతుంది.

శశాంకను తన స్వాధీనంలోకి తెచ్చుకోవడానికి
కామేశ్వరిదేవి ఎన్నో ప్రయత్నాలు చేసింది. దేనికీ లొంగడు
శశాంక. పగతీర్చుకోవడానికి సమయం కోసం ఎదురుచూస్తూ
ఉంటుంది. పెద్ద బ్యాంక్ బిల్డింగ్ కాంట్రాక్ట్ తీసుకుంటాడు
శశాంక. నాలుగో అంతస్థు మీద పనిసాగుతున్నప్పుడు
స్లాబ్ కూలిపోయి ఎంతోమంది వర్కర్స్ చనిపోతారు.
కామేశ్వరిదేవి పైశాచిక సంతోషంతో అందంగా నవ్వుతూ
శశాంక దగ్గరకి వస్తుంది. అయితే శశాంక ముఖంలో
వెలుగుతున్న చిరునవ్వే నిరాశని మిగులుస్తుంది. శశాంక

ఎప్పటిలాగా సంతోషంగా వుండే ఉష, తండ్రి క్రుంగిపోతున్న సౌందర్యని ఓర్పుతో గమనిస్తుంది. విక్రమ్, సౌందర్యలు ఆనందంగా ఒకటయితే చూడాలని శశాంక కోరిక. ఏనాడూ ఎవరికీ అధీనం కాని కాలానికి మనం కట్టుబడి ఉండవలసిందేనని చెప్పి విక్రమ్‌ని పెళ్లిచేసుకోవడానికి ఎంతకాలం పడుతుందో చెప్పలేనని' తండ్రితో అంటుంది. శశాంక విక్రమ్‌ని కలుస్తాడు. 'అంత పతనంలో కూడా విక్రమ్‌కి సహాయపడటం తనకి సంతృప్తిని ఇచ్చిందని' విక్రమ్‌తో అంటాడు. తండ్రి ఆత్మహత్య చేసుకోబోతూ ఉంటే అడ్డుపడుతుంది సౌందర్య. 'డబ్బు-అధికారం-పలుకుబడిల మీద నిలబడ్డ తను ఆ ఆధారం కదిలిపోయాక ఇక నిలవలేనని' కూతురితో అంటాడు. 'ఆ ఆధారం మళ్లీ దొరికేలా' చేస్తానని సౌందర్య తండ్రికి మాట ఇస్తుంది.

సౌందర్య రాక వామన్‌లో ఉత్సాహాన్ని సంతోషాన్ని, చెప్పరాని భయాన్ని కలిగించింది. సౌందర్య పెళ్లిచేసుకుంటానని చెప్పడానికి వచ్చిందని తెలిసి వామన్ తనని తాను హీనపరుచుకుంటూ అందుకు ఒప్పుకుంటాడు. తన తండ్రి తిరిగి సంఘంలో తన

స్థానాన్ని నిలుపుకోవడానికి ఆరోజు సంపదని పట్టుబడిగా పెట్టాలని అంటుంది. ఒప్పుకుంటాడు వామన్. తన పెళ్ళి విషయం సుధతో ఆరోజు చెప్పాలని కోరుతుంది. కొద్ది క్షణాలక్రిందట సుధను పెళ్ళిచేసుకోవడానికి బయలుదేరిన వామన్ ఇప్పుడు సౌందర్యతో తన పెళ్ళి విషయం చెప్పడానికి బయలుదేరాడు.

వామన్ అనాథాశ్రమానికి వెళ్ళేసరికి సుధ చావుబ్రతుకుల మధ్య ఉంది. ఆరోజు ఆశ్రమంలో వంటలో పురుగు పడుతుంది. కామేశ్వరి దేవి ఆ విషయాన్ని తేలిగ్గా తీసిపారేస్తుంది. ఏదైనా తినడానికి తెస్తానని సుధ బయటకి వెళ్ళింది. ఆకలిమీదున్న పిల్లలు ఆ వంటనే తిని అనారోగ్యం పాలవుతారు. పిల్లలు అలా కావడానికి తానే కారణమనుకుని తనని తాను క్షమించలేక ఆ వంటని తింటుంది సుధ. వామన్ సుధని ఆ స్థితిలో చూసి భరించలేక చేతులలో ఎత్తుకుని ఆస్పత్రికి విక్రమ్ దగ్గరికి వెళ్ళాడు. సుధని ఎలాగైనా బ్రతికించమని ప్రాధేయపడ్డాడు. అందుకు తగిన మూల్యం చెల్లిస్తేనే సుధని బ్రతికిస్తానని విక్రమ్ అంటాడు. వామన్ కామేశ్వరిదేవి వద్ద

ఫిర్యాదు చేసాడు.

విక్రమ్ పరిశోధన ఫలించి అతని పేరు విశ్వవేదికలలో మార్మ్రోగిపోయింది. డాక్టర్ శ్రీరాములు, కిరణ్‌కుమార్‌లు ప్రశంసలు కురిపించారు. డాక్టర్ మాధవయ్య స్వయంగా వచ్చి విక్రమ్‌ని అభినందించారు. విదేశాల నుంచి ఉద్యోగాలకు ఆహ్వానాలు వచ్చాయి.

సౌందర్య విశ్వాసమంతా ఆక్రమించిన విక్రమ్ దగ్గరికి వచ్చి అభినందిస్తుంది. 'ఆమె ఇక తన పక్కన నిలవకుండా ఏం సాధించినా వ్యర్థమేనని' అంటాడు విక్రమ్. యామినేని సౌందర్య పెళ్ళిచేసుకోబోతున్నదని విని విక్రమ్ ముఖంలో చిరునవ్వు ఎగిరిపోతుంది. కొన్ని క్షణాలు దారుణమైన బాధతో మౌనం వహిస్తాడు. వెంటనే మామూలు స్థితికి వచ్చి ఎందుకు ఆ నిర్ణయం తీసుకున్నావని అడుగుతాడు. తండ్రి గురించి యామినేని పెళ్ళిచేసుకోవడానికి నిర్ణయించుకున్నట్లు సౌందర్య చెప్తుంది. విక్రమ్ విదేశాలకు వెళ్ళిపోవడానికి నిర్ణయించుకుంటాడు. విక్రమ్‌ని తమ మధ్యే ఉంచగలిగే శక్తి సౌందర్యకు మాత్రమే ఉందని తెలిసిన వాడు కిరణ్‌కుమార్ ఒక్కడే. సుధ భ్రమిస్తుంది. రామేశ్వరరావే

శైలు పాలిపోతుంది.

విక్రమ్ విజయానికి ఆనందం పట్టలేక పోతాడు శశాంక. 'భగవంతుడిచ్చిన నీకున్న విశ్వాసాన్ని ఈ ప్రయోగాలలో స్పష్టంగా చూడగలుగుతున్నానని' విక్రమ్ తో అంటాడు. సౌందర్య వామనని వెళ్ళి చూసుకొని పోతున్నాడని తెలిసి బాధపడతాడు. 'వామన్ తనే నన్ను కాదంటే తప్ప నాకు ముక్తి లేదని' అంటుంది.

సుధని చూడటానికి ఆస్పత్రికి వెళతారు. సౌందర్యని చూసి వామన వణికిపోతాడు. సుధ చెప్పినట్టుగాని విక్రమ్ పక్కన సౌందర్యని నిలపడమని కోరుకుంటాడు. సౌందర్య చేతిని విక్రమ్ తన చేతిలోకి తీసుకోగానే ఇప్పటివరకు ఊపిరిస్తున్న ఆ మూర్తి జ్యోతిగా వెలిగింది.

శైలుతో ఉన్న కామేశ్వరిదేవిని చూడటానికి అందరు వెళ్తారు. భగవద్గీతని ఆమెకి బహుమతిగా ఇస్తాడు వామన్. దాన్ని తీసుకుంటుంది కామేశ్వరిదేవి. ఇప్పటివరకూ ఎన్నో రకాలుగా బ్రతికి ఈ క్షణంలో మాత్రం ఆమె ఆమెలా బ్రతికినందుకు పట్టరాని ఆనందంతో సౌందర్య నవ్వుతుంది.

## ఆంతరిక చైతన్యాన్ని మాత్రమే అనుసరించిన విధానం:

అయాన్‌రాండ్ రాసిన 'ద ఫౌంటెయిన్ హెడ్' నవల అంతరికచైతన్యాన్ని అనుసరించి తెలుగులో ఆనందారామంగారు 'తపస్విని' నవలను రచించారు. బాహ్యమైన ఇతివృత్త అనుసరణ ఏమాత్రమూ లేని నవల తపస్విని.

ఒక మేధావంతుడైన వ్యక్తి మౌలికప్రతిభను సమాజం గుర్తించడానికి కొంత సంఘర్షణా తప్పనిసరిగా ఎదుర్కోవలసి వస్తుంది. సమాజం పరంపరగా అనుసరించే విధానాలతోనే నడుస్తుందితప్ప కొత్తబాట తీసిన వ్యక్తిని మొదట్లో మన్నించదు, హర్షించదు. కాని ప్రతిభకు అపజయం లేదు. ఎన్ని సంఘర్షణలనైనా ఎదుర్కొని ప్రకాశిస్తుంది. అప్పుడు ఆ ప్రతిభను మొదట సమాజంలోని మేధావంతులు గుర్తిస్తారు. తరువాత జనసామాన్యం అంతా ఆమోదిస్తారు. మధ్యరకం అనుకరణకారులు మధ్యలోనే చతికిలపడగా ప్రతిభావంతులు మాత్రం మానవ సంస్కృతి చరిత్రలో మైలురాళ్ళుగా మిగిలిపోతారు.

ఈ అంతరికచైతన్య సూత్రంచేత మాత్రమే రచయిత్రి ప్రభావితురాలైనట్లు 'తపస్విని'లో కనిపిస్తుంది. ఈ నవలలో. రచయిత్రి ప్రకృతి శక్తులను ప్రతీకాత్మకంగా

పాత్రలను నడిపించారు. వామనరావు నుండి త్రివిక్రమ
దశను ఘనీగమించడమే మానవజీవిత లక్ష్యమనే
సందేశంతో పాత్రలకు సార్థకమైన పేరుపెట్టి అందుకు
అనుగుణమైన సన్నివేశ కల్పన చేసారు.

అమాన్ రాండ్ 'ఫౌంటెయిన్ హెడ్' లోని
రోర్క్ లాగానే తపస్వి లాంటి విక్రమ్ కూడా మొదట్లో
ఎన్ని సంఘర్షణలెదురైనా చివరకు విజయం సాధించాడు.
ఇంగ్లీష్ నవలలో నాలుగు పాత్రలు (రోర్క్, పీటర్, వైనాండ్, టూహీ)
ప్రధానంగా కనిపిస్తాయి. ఈ నలుగురు నాలుగు స్తంభాలలాంటివారు.
వాళ్ళందరికీ మానవుడంటే, మానవుడి గొప్పదనం ఏంటో
తెలుసు. జీవితపు మాధుర్యము, జీవితపు విలువలు కూడా
తెలుసు. జీవితానికి నిజమైన అర్థం ఏదో కూడా తెలుసు.
ఈ నలుగురూ నాలుగు రకాలుగా జీవితం పట్ల తమ
దృక్పథాన్ని చూపడం కనిపిస్తుంది. తెలుగు నవలలో కూడా
నాలుగుపాత్రలు (విక్రమ్, వామనమూర్తి, శశాంక, రాజేశ్వరీదేవి)
ప్రధానంగా చోటుచేసుకున్నాయి. ఈ నలుగురిలో విక్రమ్
(రోర్క్) ఒక్కడే జీవితాన్ని సాహసంతో నిబ్బరంతో, నిండుగుండెతో
జీవితాన్ని ఎదుర్కొనగలిగిన మానవుడు. ఈ రెండు నవలల్లోనూ
ఉన్నతమైన వ్యక్తిత్వం కలిగిన స్త్రీ మూర్తి (డామ్నీక్, సౌందర్య)

కథానాయిక. ఇంతకుమించి భౌతిక ఇతివృత్త నిర్మాణంలో ఎలాంటి అనుసరణ 'తపస్వి'లో లేదు.

# ప్రకరణం-నాలుగు

## ఇంగ్లీషు నవలలను అనుసరించిన శాస్త్రీయ నవలలు

తత్త్వశాస్త్రం, వైజ్ఞానశాస్త్రం, సాహిత్యము మూడు వేరువేరు విభాగాలుగా పైకి తోస్తాయి. తత్త్వశాస్త్రంలో తాత్త్విక విషయాలు మాత్రమే ఉంటాయి. వైజ్ఞానికశాస్త్రంలో ఆయా వైజ్ఞానిక విషయాలు మాత్రమే ఉంటాయి. సాహిత్యంలో తత్త్వశాస్త్ర విషయాలు, ఇటు వైజ్ఞానికశాస్త్ర విషయాలు కూడా ఉండే అవకాశం ఉంది. అన్ని విషయాలను కలబోసుకుని పాత్రలను ఆలంబనంగా చేసుకుని జీవితంలోని ఏదో ఒక రంగం చుట్టు విషయాన్ని ఆయా కాలాలనాటి సామాజిక, రాజకీయ నేపథ్యాలతో అల్లుకుంటూ ఇతివృత్తపరంగా, సందర్భానుసారంగా వైజ్ఞానికశాస్త్ర విషయాలను వివరిస్తూనే సృజనాత్మక ప్రతిభతో నవలా రూపంలో నిర్మించినప్పుడు దానిని శాస్త్రీయ నవల అంటాము. తెలుగులో శాస్త్రీయ నవలలు చెప్పుకోదగినన్ని లేవు. వైద్యశాస్త్రాన్ని ఆధారంగా చేసుకుని వచ్చిన నవలలు కొవ్వూరి వేణుగోపాలరావు 'హౌస్ సర్జన్', 'కల్కి' మొ॥వి, ఆనందరామం 'తపస్వి', వీరేంద్రనాథ్ 'ప్రార్థన' మొదలైనవి ప్రముఖమైనవి. ఇవన్నీ చాలా వరకు శాస్త్రీయ విషయాలను నిజాయితీతో చెప్పిన నవలలే. తెలుగులో జర్నలిస్టిక్ నవలాధోరణిలో నిజాయితీతో

విషయ సేకరణ చేసి నవలలు వ్రాయటం యండమూరి వీరేంద్రనాథ్, మల్లాది వెంకటకృష్ణమూర్తి మొదలైన వ్యాపార నవలా రచయితలతోనే ప్రారంభమయిందని ఒప్పుకోకతప్పదు. వారు వ్రాసిన నవలల్లో ఒక విధమైన నమూనా ఉండవచ్చు. పాఠకులకు హృదయాకర్షకమైన కొన్ని కల్పనలు ఉండవచ్చు. కాని వారు నిజాయితీతో విషయ సేకరణ చేసి తమ రచనలో వాటిని పొదిగారు. మల్లాది వెంకటకృష్ణమూర్తి 'ధర్మయుద్ధం' నవల న్యాయశాస్త్రాన్ని వివరించే నవల. అరవింద 'జలసూత్రన్', ఆనందరామం 'నాట్యసగలు' మొదలైనవి సముద్రగర్భశాస్త్రానికి చెందిన నవలలు. లల్లాదేవి నవలలు, ఆనందరామం 'సూర్యనేత్రం' మొదలైనవి ఆర్కియాలజీకి సంబంధించిన నవలలు. సూర్యనేత్రంలో ఊహాకల్పనలు కొన్ని ఉన్నా శాతవాహనులకాలంనాటి విషయాలు కొన్ని ఆర్కియాలజీకి సంబంధించిన విషయాలు నిజాయితీగా చెప్పారు. మనోవిశ్లేషణాత్మక నవలలు మానసికశాస్త్రాన్ని ఆధారంగా చేసుకొని వచ్చినవి. తెలుగులో వాటిపై ప్రత్యేకించి పరిశోధనలు జరిగాయి. ఈ అంశాన్ని ఇరవ ప్రకరణంలో

చర్చించాను.

ఈ నవలల్లో 'ప్రార్థన' నవలను వీరేంద్రనాథ్‌గారు రాబిన్‌కుక్ 'షివర్' అనే ఆంగ్లనవల అనుసరణతో రచించినట్లు చెప్పుకున్నారు. అందువల్ల ఈ నవలను నా పరిశోధనా పరిధిలోకి తీసుకున్నాను. తెలుగు, ఆంగ్లనవలల ఇతివృత్తాలను

1. షివర్
2. ప్రార్థన.

# రాబిన్ కుక్ 'ఫీవర్' — కథాసారాంశం.

ఉపక్రమణిక :

బెంజీన్ అనేది దారుణమైన రసాయన విషపదార్థం. అది రక్తంలో చేరితే ఎముకల మూలుగలోకి ప్రవేశిస్తుంది. అది రక్తంలోని జీవకణాలను ధ్వంసం చేస్తూ అది ప్రవేశించిన శరీరాన్ని మృత్యుముఖంగా నడిపిస్తుంది. దాన్ని ఆపుకునే ఉపాయమేదీ లేదు. ఇలాంటి భయంకరమైన విషపదార్థం పన్నెండు సంవత్సరాల మిచెల మార్టెల్ (Michelle Martel) శరీరంలోకి ప్రవేశించింది. దాని బాహ్య చిహ్నం జ్వరం మాత్రమే.

. . . . . .

చార్లెస్ ప్రఖ్యాత సైంటిస్ట్. అతడు కాన్సర్ రోగ నివారణకోసం వెయిన్‌బర్గర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రయోగశాలలో ప్రయోగాలు చేస్తున్నాడు. అతడి మొదటి భార్యకి ముగ్గురు సంతానం మిచెల్, జాన్ పాల్, చక్. మొదటి భార్య మరణించిన తర్వాత రెండు సంవత్సరాలు ఇబ్బంది పడ్డాక కాథరీన్‌ని రెండో పెళ్ళి చేసుకున్నాడు. కాథరీన చాలా అనుకూలమైన భార్య. భర్త చార్లెస్‌ని

సరిగా పిల్లలని ఎంతో ప్రేమగా చూసుకునేది, ఇల్లు ఎంతో బాగా నిర్వహించేది. చార్లెస్‌కి రెండో భార్యంటే చాలా ప్రేమ. గౌరవం. చార్లెస్ పెద్దకొడుకు చుక్ మొండివాడు. తండ్రికి తన పెడసరపు మాటలతో చిరాకు తెప్పించేవాడు. రెండోవాడైన చాప్ పోల్‌కు సవతితల్లంటే ఇష్టం. అతడు సౌమ్యుడు. అందరితో అనుకూలంగా ఉంటాడు. కూతురు మిచెల్‌కి తండ్రి అంటే ఎనలేని ప్రేమ.

ఇంతా ఆనందప్రదంగా వివి ఉ కుంటున్న సమయంలో కూతురు మిచెల్‌కి నాలుగు వారాల నుంచి విడవకుండా జ్వరం వస్తూ ఉంటుంది. ఎవరైనా స్పెషలిస్టుకి చూపించాలని భార్య కాథరిన్ అంటుంది. అలాగే మిచెల్ ముక్కునుండి రక్తం రావడంతో ఇంట్లో అందరు కంగారుపడతారు.

ఇంటి వెనుక ఉన్న మిచెల్ బొమ్మరింటి సమీపాన ఆ ఇంటికి వెనుక భాగాన ప్రవహించే నదిలోని రెండు బాతులు చచ్చిపడి ఉండటం, మరొక బాతు పక్షవాతం వచ్చినదానిలాగా కొట్టుకుంటూ ఉండటం అందరికీ ఆశ్చర్యం వేస్తుంది.

చార్లెస్ జీవితంలో విషమాధ్యాయం రెండు

వైపుల నుంచి ప్రారంభమైంది. మిచెల్ ని హాస్పిటల్ కి తీసుకువెళ్ళటం. ఆ అమ్మాయికి వచ్చిన జ్వరం మామూలుది కాదని అంతరంలోనూ బలపడింది. కాథరిన్ ఆ సమయంలో చార్లెస్ తనతో ఉంటే బాగుండునని అనుకుంది. చార్లెస్ కి తన జీవితంలో అన్నిటికంటే ప్రయోగశాలే ఎక్కువ. అతడు కాన్సర్ పరిశోధనకే తన జీవితాన్ని అంకితం చేసాడు.

మిచెల్ చాలా ఆత్మాభిమానం గల పిల్ల. ఇంతకూ, అంతకూ బేలగా తేలిపోదు. ఆ పాప ఓపిక ఉన్నంత వరకూ తాను ఆరోగ్యంగానే ఉన్నాను అని చెప్పటానికే ప్రయత్నించింది. ఇక ఏ మాత్రమూ ఓర్చుకోలేని బాధతో మాత్రమే సవతితల్లి కాథరిన్ అండకోసం ఆమె లాలనను అంగీకరించింది. ఆసుపత్రిలో ఆమె రోగం ఏమిటో నిర్ధారణ చెయ్యవలసి ఉంది. కాథరిన్ ఆవేదనతో ఎదురుచూస్తుంది.

ఆ రోజు చార్లెస్ పెయిన్ బక్లర్ రిసర్చ్ ఇన్స్టిట్యూట్ కు చేరుకోగానే అక్కడి వాతావరణంలో ఏదో ఉత్కంఠ కనిపించింది. అక్కడి పరిశోధకుల్లో ఒకరైన డాక్టర్ బ్రాంగేటన్ కాన్సర్ రోగంతో బాధపడుతున్న రిసెప్షనిస్ట్ కి

బయలుగా ఆరోగ్యవంతమైన పంటలను ఆ స్థానంలో రహస్యంగా ఉంచినట్లు తెలిసింది. ఇది పరిశోధన రంగాన్ని నిజంగా మోసం చెయ్యడమే అవుతుంది. ఈ పరిశోధన ద్వారా కాన్సర్ రోగ క్రిములను నిజంగానే నాశనం చెయ్యొచ్చునంటూ అవి నయమైనట్లుగా లోకానికి చూపే ప్రయత్నం.

ఈ వార్తతో ఇనిస్టిట్యూట్ అంతా గగ్గోలయ్యింది. ఇనిస్టిట్యూట్ పరిశోధనలకోసం డబ్బు పెట్టుబడిగా పెట్టేవారు ముందుముందు ఆ పెట్టుబడిని తగ్గిస్తారు. అసలు ఆర్థికంగా సహాయం చేయకపోవచ్చునేమో కూడా. ఈ కారణాల చేత ఇనిస్టిట్యూట్ డైరెక్టరయిన 'మాక్రిసన్' చార్లెస్ ని కాన్సరన్ ప్రాజెక్టులో (Cancoran Project) పనిచేయమని అడుగుతాడు. అందువల్ల ఇనిస్టిట్యూట్ కి ఆర్థికంగా లాభం ఉంటుంది. కాని చార్లెస్ 'హైబ్రిడోమా పరిశోధనా' రంగాన్ని వదిలి ప్రాజెక్టుపనిని చేపట్టడానికి అంగీకరించడు. డైరెక్టర్ మాక్రిసన్ ప్రాజెక్టు అంగీకరించకపోతే అతడిని ఇనిస్టిట్యూట్ నుంచి తొలగించవలసి వస్తుందని చెప్తాడు.

ఇది చార్లెస్ కి అవమానకరంగానూ, బాధాకరంగానూ తోచింది. అతడికి డబ్బు అవసరం. ముఖ్యంగా పెద్ద కొడుకు కాలేజీ చదువుకు అవసరం. కొంత

లంఛసాటిగా ఉండే వైద్యవృత్తి వదులుకుని ఈ పరిశోధనా రంగానికి వచ్చాడు. పరిశోధన అతడి ఆరోప్రాణం. అతడికి ఉద్యోగం దొరకకపోదు. కాని ఆలగించబడటం అనేది అతడి స్థాయికి చిన్నతనం.

కాథరిన్ మిచెల్ని తీసుకుని పెడియాట్రిక్ హాస్పిటల్కి వెళ్ళింది. హాస్పిటల్లో క్యాన్సర్ రోగంతో తీవ్రంగా బాధపడుతోన్న రోగుల దురవస్థలు ఆమె మనసుని కదిలించాయి. డాక్టర్ వెయిల్ జోర్డన్ పిల్లల స్పెషలిస్టు. మిచెల్ని పరీక్షించడానికి డాక్టర్ వెయిల్ ఆస్పత్రి గదిలోకి తీసుకుని వెళ్ళాడు. మిచెల్ ఆసరాకోసం కాథరిన్ చెయ్యిపట్టుకుంది. కాని ఇద్దరిలో కాథరిన్కే ఎక్కువ గాబరాగా ఉంది.

మిచెల్ని డాక్టర్ పరీక్షించేలోగా కాథరిన్ టాడ్ని చూడడానికి హాస్పిటల్లో మరో విభాగానికి వెళ్ళింది. అక్కడి వాతావరణం ఆమె మానసిక స్థైర్యాన్ని చెదరకొడుతుంది. టాడ్ తల్లి మార్త దయనీయంగా దుఃఖిస్తోంటే కాథరిన్ నోట ఆమెకే తెలియకుండా వేదాంత వాక్యాలు వచ్చాయి. అక్కడ నిలవలేక మిచెల్ దగ్గరికి బయలుదేరింది.

ఇనిస్టిట్యూట్ క్యాన్సర్‌కి మందు కనిపెట్టే ప్రయత్నాలు చేస్తుంది. ఆ కారణం వల్లనే దానికి ఫండ్స్ వస్తున్నాయి. అయితే 'Cancern' అనే మందు క్యాన్సర్‌ను నయం చేస్తున్నదంటూ డాక్టర్ బ్రింగేటన్ ప్రజలను మోసం చేయడం వల్ల ఈ రోగంతో బాధపడుతున్న జంతువులకు మారుగా ఆరోగ్యంతో ఉన్న జంతువులను చూపెట్టారు. ఆ వార్త పేపర్లో ఎక్కడం వల్ల ఇనిస్టిట్యూట్ ప్రతిష్ఠ దెబ్బతినడం జరిగింది. ఆ కారణం వల్ల చార్లెస్‌కి క్యాన్సర్ మందుపై ప్రయోగాలు చెయ్యవలసిందిగా డాక్టర్, డైరెక్టర్ అయిన ఇంబాడిజ్ కోరాడు.

చార్లెస్‌కి క్యాన్సర్ మందుపైన విశ్వాసం లేదు. క్యాన్సర్ రోగి శరీరంలోని ఆరోగ్యకర జీవకణాన్ని క్యాన్సర్ రోగం వ్యాపించిన బోన్‌మారోలోకి ప్రవేశపెడితే ఆ రోగి శరీరంలో క్యాన్సర్ రోగాన్ని తట్టుకునే శక్తి ఏర్పడుతుందని ఇమ్యూనాలజిస్టు విశ్వసిస్తున్నాడు. తన ప్రయోగాలు చివరిదశలో ఉన్నాడు అతడు.

తన ప్రయోగాలు కొనసాగనివ్వమనీ, తను కనిపెట్టే మందుద్వారా ఎందరో రోగుల ప్రాణాలు

నిలబడతాయని చార్లెస్ ఎంత వేడుకున్నా డైరెక్టర్ ఇంబూనిచ్ వినలేదు. పోగొట్టుకున్న ఇనిస్టిట్యూట్ ప్రతిష్ఠను తిరిగి నిలబెట్టుకోవడం వారి తక్షణ కర్తవ్యం అయ్యింది. అందుచేత చార్లెస్ కాన్సర్ ప్రయోగానికి పనిచేయకపోతే ఉద్యోగాన్ని వదులుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

సరిగ్గా అదే సమయంలో అతని పెద్ద కొడుక్కి కాలేజీలో జీతం కట్టలేదంటూ కాలేజీ నుంచి ఫోన్ వస్తుంది. ఒకపక్క డబ్బుకి ఇబ్బంది, మరొకపక్క తనప్రాణానికి ప్రాణమైన పరిశోధన కొనసాగించడం లేదన్న నిరాశ, నిస్పృహలతో ఉన్నాడు చార్లెస్.

కాథరిన్ మిచెల్ కోసం డాక్టర్‌గారి గది బయట చాలాసేపు కూర్చుంది. ఆలస్యం జరిగిన కొద్దీ ఆమెలో ఆందోళన ఎక్కువవుతూ వచ్చింది. నిగ్రహించుకోలేక నర్సుని 'ఇలా ఎంత ఆలస్యం అవుతుందని' ప్రశ్నించింది. ఎట్టకేలకు మిచెల్‌ని పరీక్షిస్తున్న డాక్టర్ బయటి గది తలుపులు తెరుచుకున్నాయి. డాక్టర్ బయట ప్రశాంతంగా, చాలా సౌమ్యంగా 'మిచెల్

బోన్‌మారోని పరీక్షించాలి. ఇందుకు అనుమతిస్తున్నట్టుగా మీ సంతకం కావాలి' అన్నాడు. క్యాథరిన్‌కి ఆ సమయంలో చార్లెస్ తనకు అండగా నిలబడితే బాగుండునని అనిపించింది. కాని చార్లెస్ ఎలా వస్తాడు. రాడని తనకు తెలుసు. పసిపిల్ల మిచెల్ తనని సూదులతో పొడుస్తారేమో భయపడి బెదిరిపోయింది. కాని ధైర్యంగా నిలవడానికి ప్రయత్నించింది. ఎంత ప్రయత్నించినా ఆ పాప కళ్ళనుండి కన్నీళ్ళు ధారలు కట్టుకుంటూ ఆగలేదు. డాక్టర్ ఎన్నో విధాల లాలించి, బుజ్జగించినా ఆ పసిపిల్లలో భయంపోలేదు. మిచెల్ బోన్‌మారోని పరీక్షించటం తప్ప డాక్టర్‌కి రోగనిర్ధారణకి మరో దారి లేకపోయింది.

తన అంతరాత్మకి విరుద్ధంగా పరిస్థితులతో రాజీపడ్డాడు చార్లెస్. క్యాన్సర్ మీద పరిశోధన చేయడానికి నిశ్చయించుకుని, తన సొంత పరిశోధననూ క్యాన్సర్ పరిశోధననూ రెండింటినీ కొనసాగించడానికి ఒక కార్యక్రమ ప్రణాళికను రూపొందించాడు. ఇప్పుడు చార్లెస్ పరిస్థితిని చూసి సెక్రటరీ ఎలెన్‌కి ఒకవిధమైన జాలి కలిగింది.

కాథరిన్‌తో వివాహం కొనసాగుతుండగా చార్లెస్‌కి ఎలెన్‌తో సన్నిహిత సంబంధం ఉండేది. అయినా అతడు ఆమెను వివాహం చేసుకోకుండా కొద్దిరోజులు మాత్రమే పరిచయం ఉన్న కాథరిన్‌ను పెళ్ళి చేసుకున్నందుకు ఎలెన్‌కి మనసులో కష్టంగానే ఉంది. అయినా అతనికి సహాయం చెయ్యడానికే నిశ్చయించుకుంది. సరిగ్గా ఆ సమయంలో కాథరిన్ దగ్గర నుంచి ఫోన్ వచ్చింది. 'నువ్వు వెంటనే బయలుదేరి ఆస్పత్రికి రావాలి' అని ఫోన్‌లో చెప్పింది కాథరిన్. కారణం చెప్పలేదు. ఏం చేయడానికీ తోచని స్థితిలో చార్లెస్ ఆస్పత్రికి బయలుదేరాడు.

చార్లెస్ లేని సమయం చూసుకుని మారిసన్ చార్లెస్ లాబ్‌కి వచ్చాడు. ఎలెన్‌తో స్నేహంగా మాట్లాడి 'కాన్సర్‌పై పరిశోధన సమయంలో చార్లెస్‌లో ఏదైనా విపరీతమైన ప్రవర్తన కనిపిస్తే నాకు చెప్పమని' అన్నాడు. ఎలెన్ అందుకు అంగీకరించింది. తనకు చేసిన ద్రోహానికి అతడిని నొప్పించవలసిందేనని నిర్ణయించుకుంది. మారిసన్ ఎలెన్‌ని డిన్నర్‌కి ఆహ్వానించాడు.

చార్లెస్ ఆస్పత్రికి వచ్చి మిచెల్

జబ్బు సంగతి తెలుసుకున్నారు. ఒక్కడే డాక్టరు మగతావారికి చెప్పినట్లుగా చార్లెస్‌తో కూడా పాపకి భయం లేదని, తగ్గవచ్చునని చెప్పలేకపోయాడు. కాని చార్లెస్ నిక్కచ్చిగా మాట్లాడి మిచెల్ బ్రతకటం వారాలలోనూ, లేక నెలల్లోనూ ముగిసిపోబోతోందని గ్రహించాడు. మిచెల్‌కి మారో ట్రాన్స్‌ప్లాంటేషన్ చేయవచ్చునని దానికి ఇంట్లో రక్తసంబంధీకుల రక్తం కావాలని డాక్టర్ వెయిల్ అంటాడు. చార్లెస్‌కి చుక్, జానెవాలెట్లు గుర్తుకువస్తారు. చార్లెస్ విపరీతంగా ప్రవర్తించడం కాథరిన్‌ను బాధిస్తుంది. డాక్టర్ వెయిల్‌తో చర్చించాలని నిర్ణయించుకుంటుంది. ఎంత భయంకరమైన నిర్ణయమో ఆమెకి అప్పుడు తెలవదు. అది తెలిసిన చార్లెస్ తన ప్రైవేటు యింటికి అడ్డువస్తాడేమోనని డాక్టర్ వెయిల్, డాక్టర్ కెయిట్జ్‌మాన్ భయపడతారు. అలా రాకుండా చేయమని కాథరిన్‌ని ప్రాధేయపడ్డారు.

కాథరిన్ తనకు సహాయంగా తల్లిని పిలిపించుకుంటుంది. ఆమెకు తను వండినవి ఒంటరిచేత తినిపించటం ఒక్కటే తెలుసు. ఎదుటివారి భావాలు అర్థం చేసుకోలేదు. చార్లెస్ జబ్బు గురించి తెలిసిన

తర్వాత కూడా పెద్దగా చలించడు. 'పైగా ఆ బొబ్బ ఇతరులకు అంటుకుంటే ప్రమాదం కాదా?' అని ప్రశ్నిస్తాడు. చుకేలాని స్వార్థపరత్వం చార్లెస్ ని బాధిస్తుంది.

చార్లెస్ లాబ్ కి వచ్చి మిచెల్ రక్తాన్ని పరీక్షిస్తాడు. మిచెల్ కి వచ్చిన 'మైలోబ్లాస్టిక్ లుకేమియా' గురించి ఎలెనకి చెప్పాడు. కాన్సర్ ని ప్రతిచెప్పుతోపాటు తన సొంత ఆసక్తి పనికూడా చేయాలనుకుంటున్న విషయం ఎలెన్ తో అంటాడు. ఆమె అలా చేయడం మానిపించేకి ఇష్టంలేని సంగతి గుర్తుచేస్తుంది. చార్లెస్ 'పని చేయడం ఇష్టం లేకపోతే వెళ్ళిపొమ్మని' కఠినంగా మాట్లాడుతాడు. మళ్ళీ ఆమెని సమాధానపరుస్తాడు.

తన ఇంటికి వెనకభాగంలో ఉన్న బాత్రూం కిటికీ దగ్గర మైనస్ డిగ్రీల టెంపరేచర్ లో సహితం నీరు గడ్డకట్టకపోవడం చార్లెస్ ని ఆశ్చర్యపరుస్తుంది. పరిశీలిస్తే ఆ నీటి నుండి ఘాటైన వాసన రావడం గమనిస్తాడు. ఆ నీటి వెంట నడిచి చెరువు నడిచే కలుపు చోటు వరకూ వెళతాడు. అక్కడ కూడా నీరు గడ్డకట్టి ఉండదు.

పైగా ఘాటు వాసన మరింత ఎక్కువ అవుతుంది. అది చెత్తైన వాసనగా గుర్తిస్తాడు చార్లెస్. అతడి కళ్ళ ఎదురుగా రబ్బర్ రీ-సైక్లింగ్ ప్లాంట్ కనిపిస్తుంది. ఆ కంపెనీ చెత్తైనవి రబ్బరు మరియు ప్లాస్టిక్ కరిగ పెట్టడానికి ఉపయోగించడం చార్లెస్‌కి తెలుసు. చార్లెస్ వెంటనే ఇంటికి వచ్చి ఒక గాజు జాడీలో చెరువు నీళ్ళు పొటోమాక్ నదిలోని నీటితో కలిసే చోటు నుంచి నీళ్ళు తెచ్చి మూతగట్టిగా బిగించి నీళ్ళతో ఉన్న గాజు జాడీని ఫ్రిజ్‌లో పెట్టాడు. ఆ క్షణమే రబ్బరు రీసైక్లింగ్ ప్లాంట్‌కి బయలుదేరాడు.

చార్లెస్ తన కారు తీసుకుని ఆ కంపెనీకి వెళ్ళాడు. లోపల నుంచి దుర్గంధం విపరీతంగా వస్తోంది. కారు పార్క్ చేసి లోపలికి వెళ్ళాడు. దుర్గంధం, చెవులు పగలగొట్టే రొద మరింత ఎక్కువయ్యాయి. అతడు ప్లాంట్ పరిశీలిస్తుండగా అక్కడికి పనివాడు వచ్చాడు. చార్లెస్‌ని 'ఏం చూస్తున్నావ్?' అని అడిగాడు. చార్లెస్ 'ఈ ఫ్యాక్టరీని చూస్తున్నాను' అన్నాడు. ఆ పనివాడు చార్లెస్‌ని ఫ్యాక్టరీ యజమానానికి చెందిన మనిషిగా భ్రమపడ్డాడు.

చార్లెస్ అడిగిన ప్రశ్నలకి సమాధానం చెప్తూ అతడికి ఫ్యాక్టరీని చూపిస్తాడు. పనివాడి ద్వారా చార్లెస్ ఫ్యాక్టరీకి కావలసిన కెమికల్సులో బెంజైన్ కూడా ఉందని తెలుసుకుంటాడు. ఫ్యాక్టరీకి ఉపయోగపడగా మిగిలిపోయిన బెంజైనని మిగిలిన వ్యర్థపదార్థాలతోపాటు నదిలో కలుపుతున్నారని తెలుసుకుంటాడు.

ఆ కాలనీలోని టౌన్కి, మెచెల్కి వచ్చిన ప్రాణాంతక వ్యాధులకు మూలకారణం ఏమిటో చార్లెస్కి అర్థం అవుతుంది. వెంటనే సూపర్వైజర్ రూములోకి వెళ్ళి 'జరుగుతున్నది చాలా అన్యాయం బెంజైన్లాంటి వ్యర్థపదార్థాన్ని నదిలో కలపడం ద్వారా ఇక్కడి ప్రజల ఆరోగ్యం పాడవుతుంది. మీ ఫ్యాక్టరీ మూసెయ్యాలి' అన్నాడు కోపంగా. అయితే అక్కడి సూపర్వైజర్ అసలు బెంజైనని, మిగిలిన వ్యర్థ పదార్థాలను నదిలో కలుపుతున్నట్లుగా అంగీకరించలేదు. పనివాడు కూడా 'నేనలా చెప్పలేదు' అన్నాడు దబాయింపుగా. చేసేదిలేక చార్లెస్ ఇంటికి వచ్చేసాడు. ఫ్యాక్టరీ యజమానితో ఫోనులో మాట్లాడి జరుగుతున్నది అన్యాయమని అన్నాడు. అతను కూడా దాన్ని

ఓంగోరించలేదు.

మిచెల్‌కి హాస్పటల్లో ప్రత్యక్షంగా ఒక యుగంలా ఉంది. తల్లిదండ్రులు వచ్చి తనను ఇంటికి తీసుకునివెళితే బాగుండునని ఎంతగానో కోరుకుంది. ఎంత ధైర్యం వహించినా ఆ పసిపిల్లకు గుండె చెదిరి పోతోంది. చార్లెస్ కాథరిన్‌తో ఆస్పత్రికి వచ్చేసరికి మిచెల్‌కి మామూలు పద్ధతిలో వైద్యం ప్రారంభమైంది. ఈ వైద్య విధానం సరియైనది కాదని చార్లెస్‌కి తెలుసు. ఈ మందు వల్ల ఇతర బాధలు (side effects) మొదలయ్యే అవకాశం ఉందని అతనికి తెలుసు. లేత ప్రాణాలు దక్కవుగానీ లేక చాలా బాధపడవలసి వస్తుంది. ఇదంతా తెలిసినా తనకి తాను చాలా నిగ్రహించుకుంటూ ఉన్నాడు చార్లెస్. అదే సమయంలో మిచెల్ వాంతి చేసుకుంది. పాపపడే బాధను చూడలేక ఎదుటికి వచ్చేసాడు. కాథరిన్ ఆరాటంగా అతడిని ఇదంతా ఏమిటని అడుగుతుంది. 'ఇది వైద్య విధానం. కాని మరింత బాధిస్తుంది తప్ప బతికించలేదు' అంటాడు చార్లెస్. 'చార్లెస్ ఈ వైద్య విధానానికి అడ్డు తగలకుండా చూడండి' అన్న డాక్టర్ వెయిలా

మాటలు గుర్తొస్తాయి కాథరిన్‌కి.

చార్లెస్ తన ప్రయోగాలకి రాగానే తనతో తెచ్చిన నిలువ ఉన్న పావటాయాకే నది నీటిని ఇనిస్టిట్యూట్ రసాయనశాలలోని టెక్నీషియన్‌కి పరీక్ష నిమిత్తం ఇచ్చాడు.

చార్లెస్ తన లాబ్‌కి వచ్చేసరికి కాన్సర్ మందు ఇంజెక్ట్ చేసిన ఎలుకలన్నీ చచ్చిపడి ఉన్నాయని ఎలెన్ అంటుంది. అతడు కాన్సర్ కాన్సర్‌కి సరియైన మందు కాదనీ, దానివల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందని గ్రహించాడు. కాన్సర్ పై జరిగిన రెండు సంవత్సరాలపాటు చేసిన పరిశోధన అంతా వృథా అని తెలుసుకుని బాధపడతాడు. ఇదంతా ప్రెస్‌కి ఇవ్వాలని కూడా అనుకుంటాడు.

టెక్నీషియన్ నీటిని విశ్లేషించి చార్లెస్‌కి ఫోన్ చేసి ఆ నీటిలో బెంజైన్ అనే పదార్థం అధికమొత్తంలో ఉందనీ, దానితోపాటు ట్రైక్లోరోఎథిలీన్ (trichloroethylene) మరియు కార్బన్ టెట్రాక్లోరైడ్‌లు (carbon tetrachloride) కూడా ఉన్నాయని తెలియచేస్తాడు. బెంజైన్ విషపదార్థం.

బెంజైన్ లాంటి విషపదార్థం నీటిలో కలుపుతున్న రబ్బరు ప్రాసెస్సింగ్ ప్లాంటుని మూసి వేయించాలని గట్టిగా పట్టుబట్టాడు చార్లెస్. జల పారిశుధ్య శాఖను (EPA- Environment Protection Agency) కి విషయం రిపోర్టు చెయ్యాలని ఫోన్ చేస్తాడు. ఇలా ఇపిఎ నుంచి వాటర్ ప్రోగ్రామ్స్ ఆఫీసుకి, ఆయిల్ అండ్ హజార్డస్ మెటీరియల్ స్పిల్స్‌కి, ఇలా ఎన్నో చోట్లకి ఫోన్ చేసినా సరియైన ఎవరికి ఇవ్వాలో అర్థం కాలేదు చార్లెస్‌కి. చివరికి ఇపిఎ ఆఫీసు ఉన్న బిల్డింగ్‌కి స్వయంగా వెళతాడు. అనేక విభాగాలు గల పెద్ద ఆఫీసు. ఎవరి మటుకు వారే ఆ పని తమ విభాగానిది కాదంటే తమ విభాగానిది కాదని చార్లెస్‌ని అనేక చోట్లకి తిప్పించారు. చిట్టచివరికి ఇరవైమూడవ అంతస్థుకి చేరుకుంటాడు. అక్కడ ఎన్విరాన్మెంట్ ఆఫీసుకి వెళ్ళి అక్కడ ఉన్న అసిస్టెంట్ సూపర్‌వైజర్ అమెండోలాకి ఆ సైక్లింగ్ ఫ్యాక్టరీవాళ్ళు బెంజైన్ అనే విషపదార్థాన్ని నదిలో కలుపుతున్నారని, బెంజైన్ వల్ల తన కూతురికి వచ్చిన లుకేమియా గురించి, టోడ్ మరణం గురించి మొత్తం జరిగింది వివరిస్తాడు. ఆ

ఫ్యాక్టరీని మూయించకపోతే జరిగే అనర్థాన్ని గురించి వివరించి, ఫిర్యాదు రాసి ఇస్తాడు.

చార్లెస్ లాబ్ నుండి వెళ్ళిపోగానే ఎలెన్ మారిసన్‌కి ఫోన్ చేస్తుంది. చార్లెస్ లాబ్‌కి తిరిగి వచ్చేసరికి సెక్యూరిటీగార్డ్లు అతడిని సత్రింపు కార్డు అడుగుతారు. కొత్త రూల్సు ప్రకారం సత్రింపు కార్డు అడుగుతారు.

చార్లెస్ లేని సమయంలో మారిసన్ వచ్చి లాబ్ పుస్తకాలు తీసుకుని వెళ్ళిపోతాడు. ఇది చార్లెస్‌కి చిరాకు కలిగిస్తుంది కాని నిగ్రహించుకుంటాడు. చార్లెస్‌కి బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ నుండి పిలుపు వస్తుంది. వాళ్ళంతా కాన్సర్ మీద ప్రయోగాలు చేసి దానిని కాన్సర్‌కి తగిన మందుగా మార్కెట్‌లోకి తేవాలని పట్టుదలతో ఉన్నారు. అలా చేయకపోతే ఇప్పటి వరకు కాన్సర్ మీద ఖర్చుపెట్టిన కోట్లాది రూపాయల శ్రమ వ్యర్థం అయిపోతుందని అంటారు.

చార్లెస్‌కి వారందరిపైనా పట్టరాని ఆవేశం వస్తుంది. కేవలం వ్యాపార లాభ-నష్టాల మీద తప్ప మానవతాదృష్టి లేదు. పైగా వాళ్ళ మిచెల్

బట్టు ప్రస్తావన తెచ్చి చార్లెస్ అంటేలా ఉత్సాహం చెయ్యకపోతే ఆతడి కుటుంబసభ్యుల్ని వైద్యానికయ్యే ఖర్చంతా లావే భరించే సదుపాయం పోతుందని కూడా హెచ్చరించారు.

ఈ విధంగా ప్రాణాంతకమైన మిచెల్ బట్టు, కాలువలోపడి ఇసం మట్టికు ప్రవహిస్తున్న రీసైక్లింగ్ ప్లాంట్‌లోని విషపదార్థాలు, - నిజానికి, నిజాయితీగా నిలబడితే ఎదుర్కోవలసివచ్చే నిరుద్యోగ సమస్య, - ఉన్నిటి కంటే ఇంకా ప్రాణాప్రదమైన -, ఫలసమృద్ధం కాబోతోందని తను భావిస్తున్న రాస్కర్త్ర తను చేస్తున్న సొంత ప్రయోగాన్ని పక్కనపెట్టి వదిలేరావడం (కేవలం దానికోసమే శక్తినంత కేంద్రీకరించే అవకాశం లేకపోవడం) మొదలైన సమస్యలన్నీ ఒక్కసారిగా చార్లెస్‌ని చుట్టుముట్టాయి.

రబ్బరు రీసైక్లింగ్ ఫ్యాక్టరీవారిన కేసు పెట్టాలనే చార్లెస్ పట్టుదల ఏమాత్రం తగ్గలేదు. ఆతడు ఎలాగైనా సాక్ష్యం సంపాదించి వాళ్ళ వ్యక్తిగతంగానైనా కేసుపెట్టాలనుకుని గరాచ్చికేతో సంప్రదించాడు. గరాచ్చికేతో సంభాషణ వల్ల చార్లెస్‌కి రబ్బర్ రీసైక్లింగ్ ప్లాంట్ Brewer chemicals కి చెందినదని, వారే మెయినేబర్గర్

ఇన్స్టిట్యూట్‌ని కూడా నడుపుతున్నారని తెలిసింది. ఈ సమాచారం చార్లెస్‌కి దిగ్భ్రాంతిని కలిగించింది. ఎప్పుడూ తన ప్రయోగాలు, పరిశోధనను గురించే ఆలోచించే చార్లెస్‌కి లాంబెర్ట్ ఎవరు పెట్టుబడి పెడుతున్నారన్నది తెలుసుకోవడానికి శ్రద్ధ చూపలేదు. ఎవరు చెప్పినా నదిలో క్రుమ్మరించి ప్రజలలో కాన్సర్‌వ్యాధి ప్రబలడానికి కారకులవుతున్నారో వారే కాన్సర్ నిర్మూలించే మందుని మార్కెట్లోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసి చార్లెస్‌కి ఆశ్చర్యం కలగలేదు. ఎందుకంటే ఇది, ఇదీ కూడా డబ్బులతోనూ, మోసంతోనూ కూడిన వ్యాపారమే.

మిచెల్ ఆస్పత్రిలో దుర్భరావస్థను అనుభవిస్తోంది. డాక్టర్ కెయిట్స్‌మాన్ ఆమెకు Daunorubicin అనే మందును, Thioguanine మరియు Cytarabine లతో పాటు ఇచ్చాడు. దాని కారణంగా మిచెల్‌కి కేవలం తట్టుకోవడమే కష్టం అయ్యింది. చార్లెస్ ఆస్పత్రికి వచ్చి కూతురు పడే క్షోభని చూసి 'Daunorubicin' మందు రెండు మోతాదులు ఇవ్వడం ప్రమాదకరమని, అలా ఇచ్చే అధికారం డాక్టర్ కెయిట్స్‌మానకు లేదని డాక్టర్‌ను నిరసిస్తాడు. ఇదితప్ప మరి మార్గాంతరం లేదని

డాక్టర్ కెయిట్ట్‌మాన్ ఉంటాడు. ఈ రకమైన ప్రయోగాలు తన కూతురిమీద చేయడానికి వీలులేదని చార్లెస్ గట్టిగా వాదిస్తాడు.

చార్లెస్ వెళ్ళిపోయాక మిచెల్ వైద్యానికి చార్లెస్ అడ్డం వస్తున్నాడని, కోర్టు ద్వారా కాథరిన్ మిచెల్ గార్డియన్‌షిప్ పొందితే అప్పుడు మిచెల్ వైద్యం కొనసాగించాలని డాక్టర్ కెయిట్ట్‌మాన్ ఉంటాడు. కాథరిన్ సందిగ్ధంలో పడుతుంది. కాథరిన్‌కి చార్లెస్‌పైన ప్రేమ ఉంది. కాని అతడు ఉద్యోగంలో సరిగ్గా ప్రవర్తించడం లేదని మిగిలిన వాళ్లలాగా ఆమె కూడా నమ్మింది. అందుచేత మిచెల్ గార్డియన్‌షిప్ కోసం కోర్టు ఎదుట వాటికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేసింది.

రీసైక్లింగ్ ప్లాంట్ గురించి సాక్ష్యాలు సేకరించాలని చార్లెస్ చీకటి పడ్డాక దానిలోకి ప్రవేశిస్తాడు. అతనితో పాటు పోలరాయిడ్ కెమెరాను కూడా తీసుకుని వెళ్తాడు. కాని చార్లెస్ పట్టుబడిపోతాడు. అతని కెమెరాను ధ్వంసం చేస్తారు. Shaftesbury చీఫ్ పోలీస్ ఫ్రాంక్ నెయిలోసన్ చార్లెస్‌ని పట్టుకుంటాడు. అతడిని

బెదిరించి వదిలేస్తారు.

చార్లెస్‌కి కాథరిన్ తను కోర్టునుండి తీసుకున్న గార్డియన్‌షిప్ గురించి తెలియచెప్తుంది. చార్లెస్ కోపగించుకుంటాడు. కాథరిన్ డాక్టర్ కెయిట్స్‌మాన్‌కు చార్లెస్ ప్రవర్తించిన తీరు గురించి వివరిస్తుంది.

చార్లెస్ హాస్పిటల్‌కి వచ్చి కూతురి పరిస్థితిని చూసి దారుణమైన ఆవేదన అనుభవిస్తాడు. అన్నిటికీ అతీతమైన దారుణమైన క్షోభ అది. ఉన్నంత చురుకుతనం చైతన్యం మిచెల్‌ని మరింతగా మృత్యుముఖంగా నడిపిస్తోందని చార్లెస్‌కి తెలుసు. మిచెల్‌ని తన చేతుల్లోకి తీసుకుని ఓదారుస్తాడు. తండ్రి కౌగిలికి ప్రతిస్పందించే ఓర్పు కూడా ఆ పాపలో లేదు. మిచెల్ చేతికి ఉన్న సూదిని తొలగించాడు చార్లెస్. సరిగ్గా ఆ సమయంలో మిచెల్ రూమ్‌లో లైట్లు వెలిగాయి. ఒక నర్సు ఇద్దరు సెక్యూరిటీగార్డ్సులతో సహా వచ్చింది. చార్లెస్‌ని నిరసన స్వరంతో మందలించి విజిటింగ్ అవర్స్ కాని సమయాలలో ఆస్పత్రిలోకి రావద్దని చెప్పి అతడిని రూములోంచి బయటికి తీసుకువచ్చింది. చార్లెస్ నిస్సహాయుడయ్యాడు. ఇప్పుడు డాక్టర్ కెయిట్స్‌మాన్‌కి ఫోన్

చేసాడు. 'బెంజైన్ వల్ల కాన్సర్ వచ్చే అవకాశం ఉందా?' అని అడిగాడు. 'ఉంది' అన్నాడు కెయిట్స్‌మాన్. 'అబ్బురు రొసెక్లింగ్ ప్లాంట్‌వారు ఆ ఫ్యాక్టరీలో విడుదలయ్యే బెంజైన్ మొదలైన రసాయనాలని మా ఇంటి పరిసరాలలో ప్రవహించే కాలువలో విసిరివేయడం వల్లనే మిచెల్‌కి లుకేమియా వచ్చింది. వాళ్ళమీద కేసు పెడతాను. మీరు సహకరించగలరా?' అని అడిగాడు చార్లెస్. 'సారీ బెంజైన్‌తోనే కాన్సర్ వస్తుందని రూఢిగా చెప్పలేను. అది ఇప్పటి వరకు ప్రయోగశాలలో రుజువుకాలేదు' అన్నాడు డాక్టర్ కెయిట్స్‌మాన్. ఇంతటితో ఆగక 'మీరు ఎ.క్రియాటిస్ట్‌ని కలుసుకొని మాట్లాడితే మంచిది' అని సలహా ఇచ్చాడు. డాక్టర్ కెయిట్స్‌మాన్ అసలు మతిస్థిమితం లేనివాడిగా జమకట్టి మాట్లాడుతున్నందుకు చార్లెస్‌కి పట్టరాలిన కోపం వచ్చింది. కానీ ఏం చేయగలడు?

చార్లెస్ వెయిన్‌బర్గర్ ఇన్‌స్టిట్యూట్‌కి వచ్చాడు. టప్పున వేలెనెకకి ఫోన్ చేసాడు. ఆతడు పరిశుభ్రత గురించి ఉపన్యాసిస్తూ చార్లెస్ ఇవ్వదలుచుకున్న పిర్యాదు గురించి పట్టించుకోలేదు. ఇదే సమయంలో డాక్టర్ మాసన్ వచ్చి 'బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్

ఇతరుని కలవాలనుకుంటున్నారనే వార్త తెలియచేస్తారు. చార్లెస్ పెట్టుబడుల వేటలకై ఐపి ఎకి ఫోను చేస్తాడు. ఇక్కడి మోసెస్ ఆమెండోలా 'మీరు వి ఫిగ్గియోతో పాటు సాక్ష్యాధారాలను కూడా జతపరిచి పంపిస్తే మేం ఏదైనా చేయడానికి ప్రయత్నిస్తాము' అంటుంది.

చార్లెస్ ప్రయోగశాలలోని ఎలుకలపైన అనువైన ఫలితాల కాన్సర్ రంగంలో ప్రయోగం కొనసాగితే కొంత విజయం సాధిస్తాడు. వాలెస్‌లో విశ్వాసం ఉంచి తను సాధించిన విషయాన్ని ఆయనకు చెప్తాడు. ప్రయోగ కాలంలో తన అసిస్టెంటుగా వాలెస్ చేయవలసిన పనులకు సూచనలు ఇచ్చి అతడు గార్డియన్‌షిప్ కేసు విషయం సంప్రదించడానికి లాయర్ దగ్గరికి వెళతాడు. చార్లెస్ వెళ్ళగానే వాలెస్ మారిసన్‌కి ఫోను చేసి ఇతరితో 'చార్లెస్ కాన్సర్‌పై ప్రయోగాలు చెయ్యడం లేదని తన సొంత ప్రయోగాలు చేసుకుంటున్నాడని' చెప్తుంది.

గార్డియన్ షిప్ కేసు విషయం అయితే పంతలో లాయర్లు ముందుకు వచ్చేవారు. కాని దానితో పాటు రబ్బర్ కొన్సెర్నింగ్ ఫ్యాక్టరీపై ఫిగ్గియో విషయం పై కూడా ముడిపడి ఉన్నదని తెలియడంతో పేరుపొందిన

లాయర్లు ఎవరూ ఈ కేసు తీసుకోవడానికి ముందుకు రాలేదు. చివరికి చార్లెస్ ఒంటరిగా వేరు ప్రత్యామ్నాయాలు లేక వెయిన్ థామస్ అనే లాయర్‌తో మాట్లాడగా అతను ఈ కేసు తీసుకోవడానికి ఒప్పుకున్నాడు. చేతిలో డబ్బు లేకపోయినా మూడువేల డాలర్లు అప్పుచేసి కేసు నడిపించడానికి పూనుకున్నాడు చార్లెస్.

చార్లెస్ తిరిగి వచ్చేసరికి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ల దగ్గరనుండి అతడికి పిలుపు వచ్చింది. చార్లెస్ ఊహించినట్లే అతడు తన సొంత ప్రయోగాలు చేసుకుంటున్నందుకు, కాన్సర్‌పై ప్రయోగాలకు అడ్డుపడ్డ నందుకు అతడిని డిస్మిస్ చేస్తున్నట్లు డైరెక్టర్లు చెప్పారు. చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో, ధైర్యంతో ఈ పరిస్థితి ఎదుర్కొన్నాడు చార్లెస్. అతడికి ఒక విషయం అర్థం అయ్యింది. కానీ మారిసన్ కూడా పరిశోధకుడే. అయితే అతడు పరిశోధకుడిగా రాణించ లేక ఇన్‌స్టిట్యూట్ పాలకయంత్రాంగంలో ఒక స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఒక పరిశోధకుడిగా తను సాధించిన ప్రగతి అతడు సాధించలేకపోతున్నాడు. ఇందుకే తనపట్ల మాత్సర్యం. ఇది అర్థంకాగానే తను ఉద్యోగంలోంచి

తాలగించబడటం అవమానకరంగా కాక, గర్వకారణంగా భావించింది చార్లెస్‌కి. చార్లెస్ ప్రవర్తన డాక్టర్ ఇంబానిజ్‌కి, డాక్టర్ మారిసన్‌కి కూడా కొరుకుడు పడలేదు. డాక్టర్ ఇంబానిజ్ 'చార్లెస్‌కి రెండునెలల జీతం ఇవ్వడానికి, ముఖ్యవాళ్ళల వరకు వైద్యసదుపాయాలు కల్పించడానికి అంగీకరిస్తున్నామని' చెప్పాడు. చివరిసారిగా 'ఇప్పటికైనా కాన్సర్‌పైన ప్రయోగాలు చేస్తానని మాటయిస్తే ఇక్కడ ఉండవచ్చు' అంటాడు డాక్టర్ ఇంబానిజ్. చార్లెస్ ఒప్పుకుంటాడేమోనని భయపడతాడు మారిసన్. అయితే చార్లెస్ ఒప్పుకోకుండా వెళ్ళిపోవడానికి సిద్ధపడతాడు. అప్పుడు డాక్టర్ ఇంబానిజ్ 'చార్లెస్! చివరిసారిగా ఒక మాట చెప్పదలచుకున్నాను. నువ్వో గొప్ప పరిశోధకుడివే కావచ్చు కానీ ఏ సంస్థ నిన్ను పోషిస్తుందో ఆ సంస్థకు బాకీపడి ఉన్నావని తెలుసుకోవడం మంచిది. అబ్బురు లా స్ప్రెక్లింగ్ ఫోస్టర్, వెయిన్‌బర్గర్ ఇనిస్టిట్యూట్ రెండూ డాలీయా కెమికల్స్‌కి చెందినవని తెలిసికూడా రబ్బరు లాస్ప్రెక్లింగ్ ఫోస్టర్‌లా త్రైన బాహాటంగా విమర్శలు చెయ్యడం మంచిది కాదు. ఏమైనా ఉంటే మనలో మనం సర్దుబాటు చేసుకోవాలి' అన్నాడు. ఆ మాట సహించలేకపోయాడు చార్లెస్. ఆవ

కూతురి క్యాన్సర్ రోగానికి కారణామైన సంస్థను ఆతడు ఏమి చేయకుండా వదులుకోవటం ఆతనికి అయిష్టంగా తోచింది. దానికి తోడు మారిసన్ 'వెయిన్‌బర్గర్ ఇన్‌స్టిట్యూట్ పేరు ప్రతిష్ఠలకు భంగం కలిగితే మేం ఒప్పుకోం' అన్నాడు బెదిరిస్తున్నట్టు. ఆ మాటలతో చార్లెస్ రెచ్చిపోయాడు. 'టబ్బర్ రీసైక్లింగ్ సంస్థ బెంజెన్‌లాంటి విషాన్ని నగరం మధ్యన ప్రవహించే కాలువలో విసర్జించి నగరవాసుల క్యాన్సర్‌కి కారణమవుతోంది. వెయిన్‌బర్గర్ ఇన్‌స్టిట్యూట్ క్యాన్సర్‌లాంటి రంగమంతటితో ఆ రోగానికి సృష్టించే ప్రజలను మోసం చెయ్యాలని చూస్తోంది. ఈ రెంటివల్ల బాగుపడుతోంది Brown కెమికల్స్ సంస్థ. క్యాన్సర్ ఎలాంటి మందో, దానివల్ల ఏ ప్రమాదం రాబోతోందో నేను ప్రచారం చేస్తాను' అంటాడు చార్లెస్. 'చార్లెస్ ఇక చాలు. మీరు మేం కల్పించిన సదుపాయాలు వెనక్కి తీసుకోకముందే వెళ్ళిపో' అన్నాడు డాక్టర్ ఇంచార్జి. మారిసన్ లోలోపల సంతోషించి వెళ్ళిపోతున్న చార్లెస్‌తో 'ఒక సైక్రియాటిస్ట్‌ని సంప్రదించు' అంటాడు. ఈ మాటలు చార్లెస్ మనసుకి విషతుల్యమైన బాణాలు. చార్లెస్ నిగ్రహించుకోలేక ఆల్బనీని బెదిరించాడు.

చార్లెస్ వెళ్ళిపోయాక మారిసన్, ఇంజినీర్లు ఇద్దరు 'ఒకవేళ చార్లెస్ కాన్సర్‌కి సంబంధించిన సత్యం అంతా ప్రచారం చేస్తేనో?' అని చర్చించుకున్నారు. 'చార్లెస్‌ని మతిస్థిమితం లేనివాడుగా ప్రచారం చేద్దాం' అని సలహా ఇచ్చాడు డాక్టర్ మారిసన్.

లాంచెకి తిరిగి వచ్చిన చార్లెస్‌ని ఎలెన సానుభూతితో పలకరించి 'ఇకముందు ఏం చెయ్యబోతున్నావు?' అని అడిగింది. చార్లెస్ ఎలెనతో నిజం చెప్పబోయి మరుక్షణంలో ఆమెను కూడా నమ్మకూడదని నిర్ణయించుకున్నాడు. ఈ పోరాటంలో తాను ఒంటరి. ప్రభుత్వం, పరిశోధనశాల (ఇన్‌స్టిట్యూట్) వైద్యరంగమూ చివరికి తన కుటుంబం కూడా వ్యతిరేకమే. ఒంటరిగా పోరాడాలనుకునేసరికి ఏదో కొత్తశక్తి వచ్చినట్లయ్యింది చార్లెస్‌కి.

చార్లెస్ బాంకికి వెళ్ళి లోన్ తీసుకున్నాడు. లాయర్‌ని కలుసుకున్నాడు. లాయర్ కేసు విషయంలో ముందుకు పోతున్నందుకు అభినందించాడు. తర్వాత డ్రగ్‌స్టోర్స్‌కి వెళ్ళి, రకరకాల మందులు, సిరంజ్ బాటిల్స్ మొదలైనవన్నీ కొనుక్కొన్నాడు. పాయింట్ రెండు బుల్లెట్స్ నింపిన తుపాకీ కూడా కొన్నాడు. ఇవన్నీ తీసుకుని వెయిన్‌బర్గర్ ఇన్‌స్టిట్యూట్

ముందు ఓ దినంకోసం నిరీక్షిస్తూ ఉంటాడు.

మిచెల్ పరిస్థితి విషమిస్తుంది. మిచెల్ ఇంత బాధలోనూ తండ్రిని గురించి అడుగుతుంది. కాథరిన్ కూతురి పరిస్థితిని చూసి తట్టుకోలేకపోతుంది. డాక్టర్ కెయిర్న్‌మాన్ ఆమెని ఓదారుస్తాడు. కాథరిన్ చార్లెస్ గురించి ఇన్‌స్టిట్యూట్‌కి ఫోన్ చేస్తుంది. ఎలెన్ చార్లెస్ లేడని సమాధానం చెప్తుంది. కాథరిన్ ఇంటికి కూడా ఫోన్ చేస్తుంది. ఈవా చార్లెస్ రాలేదని చెప్తుంది.

చార్లెస్ చీకటిపడిన తర్వాత ఇన్‌స్టిట్యూట్‌లోకి ప్రవేశించాడు. తన లాబ్‌లో ఉన్న పరిశోధనా పరికరాలని, కెమికల్స్‌ని, ఫ్రిజ్‌లో భద్రంగా దాచిపెట్టి ఉంచిన మిచెల్ యాంటిజెన్‌ని (Michelle's antigen) వాన్‌లో పెట్టుకుని పీడియాట్రిక్ ఆస్పత్రికి వచ్చాడు. గదిలో మిచెల్ దగ్గరున్న కాథరిన్‌ని ఫోన్ చేసి పిలిపిస్తాడు. కాథరిన్ కిందికి వెళ్ళగానే చార్లెస్ కూతురి గదిలోకి వెళ్ళి, మిచెల్‌ని లేపి 'ఇక్కడ నీ జబ్బు తగ్గదు. నిన్ను నాతో పాటు తీసుకువెళ్ళడానికి వచ్చాను. రావడానికి సిద్ధమేనా?' అని అడిగాడు. పరీక్షలతో, మందులతో

విసిగిపోయిన మిచెల్ వెంటనే ఒప్పుకుంది. వీల్ చైర్ సహాయంతో కిందికి తెచ్చాడు. తొందర తొందరగా. కాథరిన్ వచ్చేస్తుందని ఒకటే భయం. చార్లెస్ కూతురిని ఒక ఆపరేషన్ రూమ్‌లోకి తీసుకువెళ్ళి, ఆక్సిడెంట్ పేషంట్‌లాగా కూతురికి కట్టుకట్టి బయటికి వాన్ దగ్గరికి తెచ్చాడు. ఫోన్‌లో ఎవరూ లేరని తెలుసుకుని కాథరిన్ తిరిగి వచ్చింది. కూతురు గదిలో కనిపించదు.

ఆస్పత్రి అంతా పోలీసులతోను, మనుష్యులతోను నిండిఉంది. మిచెల్ హాస్పిటల్ బెడ్‌లోంచి మాయమవ్వడంతో కాథరిన్‌కి మనస్సులో ఎంతో ఆరాటంగా, ఆదుర్దాగా ఉంది. పోలీసులు మాత్రం నిదానంగా ఏవేవో వేస్తున్నారు. కాథరిన్‌కి అకస్మాత్తుగా మిచెల్‌ని ఆపరేషన్ థియేటర్‌లోకి తీసుకువెళ్ళిన వ్యక్తి చార్లెస్‌లాగా ఉన్నట్టు తోచింది. ఆ విషయాన్ని బయటపెట్టింది. పోలీసులు, మిగిలినవారు ఈ విషయాన్ని అతిసామాన్యంగా తీసుకున్నారు. కాథరిన్ డాక్టర్ల మాటలు నమ్మి చార్లెస్‌ని మతిస్థిమితం లేనివాడుగా భావిస్తోంది. అందువల్ల ఆమె గాభరా ఎక్కువగా ఉంది. ఇంటికి వచ్చినా కాథరిన్ మనస్సుకు స్థిమితం లేదు. తల్లి దినానికి రెండో

తెలుసు. ఒకటి పెద్ద వయసువాడిని పెళ్ళిచేసుకున్నావని కూతురిని దెప్పడం, రెండోది మంచి మంచి వంటకాలు చేసి తినమని బలవంతపెట్టడం. ఇవతలవాళ్ళు తినే మూడ్‌లో ఉన్నారో లేదో అని కూడా ఆలోచించరు.

ఒకసారి చార్లెస్‌ని కలుసుకోవాలని వెయినెబర్గర్ ఇన్‌స్టిట్యూట్‌కి వెళ్ళింది. అక్కడ కూడా పోలీసులు ఉన్నారు. చార్లెస్ వెయినెబర్గర్ ఇన్‌స్టిట్యూట్ నుండి తాను పరిశోధన చేస్తోన్న సామాగ్రిని తరలించుకుపోయాడని తెల్సింది. దొంగతనం నేరం క్రింద ఇప్పటికే పోలీసులు అతని కోసం అన్వేషిస్తున్నారు. అప్పటి వరకు చార్లెస్‌ని ఇన్‌స్టిట్యూట్ నుండి తొలగించినట్లు తెలియదు. మతిస్థిమితం లేని కారణంగా ఉద్యోగంలోంచి తొలగించినట్లు వెయినెబర్గర్ ఇన్‌స్టిట్యూట్ వాళ్ళు చెప్పారు.

కాథరిన్ దిగులుతో స్వాంప్‌స్కాట్‌లోని తన ఇంటికి వచ్చింది. అక్కడ ఆమెకి వంటగదిలో చార్లెస్ తారసపడ్డాడు. కాథరిన్ మొదట భయపడింది. కాని చార్లెస్ ఆమెకు తాను చేస్తోన్న ప్రయోగాన్ని ఈ క్రింది విధంగా వివరించాడు.

చార్లెస్ మొదట మిచెల్ శరీరంలోని

రోగ కణాలను తెల్లఎలుకల శరీరాలలోకి ఎక్కించాడు. ఆ విధంగా వాటిల్లో రోగనిరోధక కణాలను పెంచాలని ప్రయత్నించాడు. అయితే ఆ ప్రయత్నం పూర్తిగా ఫలించలేదు. కొంతవరకు రోగనిరోధక లక్షణాలు ఏర్పడే సూచనలు కనిపించాయి. ఆ సమయంలోనే చార్లెస్‌ని పెయినబర్గ్ ఇనిస్టిట్యూట్ నుండి డిస్మిస్ చేసారు. తన కూతురిని ఎలాగైనా బ్రతికించుకోవాలనే ఆరాటం, తన కూతురి జబ్బుకి కారణమైన ఆస్త్మాంగ కంయువని మూసేయించాలనే పట్టుదల చార్లెస్‌లో మరింత తీవ్రమయ్యాయి.

అతడికి ఉద్యోగం లేకపోయినా వెనక్కి తగ్గలేదు. ప్రయోగశాల లేకపోయినా ఇంటినే ప్రయోగశాల చేసుకున్నాడు. జంతువులు లేకపోయినా తన మీద తానే ప్రయోగాలు చేసుకున్నాడు. మిచెల్ శరీరంలోని రోగ కణాలను తన శరీరంలోకి ఎక్కించుకుని రోగనిరోధక కణాలు తన శరీరంలోనే తయారవుతాయేమో పరీక్షించడానికి పూనుకున్నాడు. అతడి శరీరంలో తయారయిన రోగనిరోధక కణాలను యథాతథంగా మిచెల్ శరీరం ఆమోదించక పోవచ్చును. అయితే అభివృద్ధి చెందిన వైద్యశాస్త్ర విధానాల ద్వారా వాటిని మిచెల్ శరీరం ఆమోదించే

విధంగా రూపొందించవచ్చును.

ఇదంతా విన్న కాథరిన్‌కి భర్త మతిస్థిమితం లేనివాడు అనే మాట నిజం కాదని స్పష్టమయింది. ఆమె గుండెమీద నుంచి కొండంత భారం తొలగించినట్లయింది. ఇతను ఎదుర్కొంటున్న ఇన్నాళ్ల కష్టసమయంలో ఇతనికి చేదోడు వాదోడుగా ఉండటానికి నిశ్చయించుకుంది. ఇతని ప్రయోగాలలో సహకరించడానికి ముందుకు వచ్చింది. ఎలాంటి పరిస్థితినయినా ఎదుర్కోవటానికి సంసిద్ధమయింది. కాథరిన్‌లో నిజమైన 'భార్య'ను గుర్తించాడు చార్లెస్.

ఆ రాత్రి కొందరు దుండగులు ఆ ఇంటిని చుట్టుముట్టి దాడి చేసారు. వారు ట్రాన్స్‌క్లింగ్ వెక్టర్లా మనుషులని చార్లెస్ గుర్తించగలిగాడు. చార్లెస్ దగ్గర తుపాకి ఉండటం వల్ల వారిబారి నుండి తప్పించుకోగలిగాడు. కాథరిన్ పోలీసులకి ఫోన్ చేయడానికి ప్రయత్నం చేసింది. కాని వారు వేసిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక విసుక్కుంది. తను చార్లెస్ మీద పోలీసులకి ఇచ్చిన పిర్యాదు వెనక్కి తీసుకుంటే చార్లెస్‌కి పోలీసుల బెడద తప్పిపోవచ్చునని అనుకుంది ఆ అమాయకురాలు. ఆమె

డిటెక్టివ్ పోటర్ దగ్గరికి వెళ్ళి తను ఇచ్చిన పిస్టోలు వెనక్కి తీసుకుంటున్నానని చెప్తుంది. అయితే పోటరు ఇలా తీసుకునే అధికారం ఆమెకి లేదని చెప్పి, గార్డియన్‌షిప్ ఆమెతోపాటు డాక్టర్ టాడ్ రాంబర్ట్‌కి కూడా ఉందని గుర్తుచేస్తాడు. కాథరిన్ దిగాలుపడుతుంది. అంతే కాక వెయిన్‌బర్గర్ ఇన్‌స్టిట్యూట్ నుండి వస్తువులు దొంగలించినందుకు సెక్షన్ బల పోలీసులు అతని ఇంటిని చుట్టుముట్టారని, అతను ఇంట్లోనే ఉన్నట్లు పోలీసులకు తెలుసునని, ఆ విషయం అన్ని పేపర్లలోనూ వచ్చిందని చెప్తాడు. కాథరిన్ కృంగిపోతుంది. దిగాలు పడిపోయిన ఆమె ముఖాన్ని చూసి ఆమెతోపాటు ఇంటి వరకూ వస్తానంటాడు పోటర్. కాని అక్కడ పోలీసు అధికారిగా తానేమీ చేయలేనని చెప్తాడు.

కాథరిన్ తన వానులోనూ, పోటర్ తన కారులోను చార్లెస్ ఇంటి దగ్గరికి వచ్చేసరికి రణరంగంలా ఉంది. పోలీసువాళ్ళు ఆ ఇంటిని చుట్టుముట్టాయి. చీఫ్ పోలీస్ ఫ్రాంక్ నెయిల్సన్ మైకులోంచి చార్లెస్‌ని బయటికి వచ్చి లొంగిపొమ్మని హెచ్చరిస్తున్నాడు. ఇదంతా చూసి ఏం జరుగుతుందో చూద్దామనే కుతూహలంతో

ప్రజానమంతా అక్కడ చేరారు. తల్లిదండ్రుల వెంట పిల్లలు కూడా వచ్చి, పెన్సిల్తో బంతులు తయారుచేసి ఆడుకోసాగారు. ఆ హడావుడి అంతా చూసి కాథరిన్ హడలిపోయింది. పేపర్ల వాళ్ళ చదివి టి.వి. వాళ్ళు, వారితోపాటు ఒక స్త్రీ వ్యాఖ్యానిత కూడా వచ్చింది. ఎప్పటికప్పుడు ఏం జరుగుతోందనే కుతూహలం — ఏమీ జరగడంలేదనే నిరుత్సాహం అందరిలో కనిపిస్తున్నాయి. ఇన్స్పెక్టర్ నెల్సన్ చేతిలో పిస్టల్తో లోపలికి ప్రవేశించబోయాడు. అదే సమయంలో చార్లెస్ లోపలినుంచి బయటికి పేల్చాడు. నెల్సన్ వెనక్కి పరిగెత్తి వచ్చి పడిపోయాడు. ఆ దృశ్యాన్ని టి.వి. కెమరాలు ఫిలిం చేసాయి. స్త్రీ వ్యాఖ్యానిత జరుగుతున్న దానిపై తన అభిప్రాయం చెప్పంది అని నెల్సన్ నోటి ముందు మైకు ఉంచింది. నెల్సన్ గంభీరంగా 'నా శక్తి వంచన లేకుండా పరిస్థితిని ఎదుర్కోవటానికి ప్రయత్నిస్తాను' అని సమాధానం చెప్పాడు.

ఈ పరిస్థితుల్లో కాథరిన్ సాహసించి పోలీసుకాల్పు మధ్యనుంచి ఇంటివైపుకి దూసుకుపోసాగింది. ఆమె అలా చేస్తుందని ఎవరూ ఊహించకపోవడం

వల్ల ఎవరూ వెంటనే ఆమె వెనుక పరిగెత్తలేదు. కాని త్వరలోనే ఆమెని వెంబడించారు. కాథరిన్ తన పాదాలు మంచులో కూరుకుపోతున్నా శక్తినంతా కూడదీసుకుని పరుగెత్తుతోంది. చార్లెస్ తలుపు వారగా తెరిచి కాథరిన్‌ని లోపలికి లాక్కుని తలుపు మూసేసాడు. భార్యా, కూతురు – ఇద్దరూ తన దగ్గర ఉన్నందుకు చార్లెస్ సంతోషించాడు. తన శరీరంలో కాన్సర్ రోగ కణాలను ఎదుర్కొనే రోగనిరోధక కణాలు తయారవుతున్నాయని చార్లెస్ కాథరిన్‌కు చెప్పాడు. ఇంతటి ప్రమాదకరమైన పరిస్థితుల్లో కూడా తన శరీరంలోకి ఇంకో ఫ్రెష్ రోగ కణాలను ఇంజెక్ట్ చేసుకోవడం చార్లెస్ మానలేదు. మిచెల్ కొంత కొంత కోలుకుంటుంది. రాత్రయ్యింది. బైట కురుస్తున్న మంచు కారణంగా మనుష్యులు ఒకరొకరే వెళ్ళిపోయారు. చార్లెస్ సోఫాకి ఆనుకుని నిద్ర పోయాడు.

వాలిక్రావెక్‌కి హింస అంటే చాలా ఇష్టం. నెల్సన్ దగ్గరికి వచ్చి తాను వారికి సహాయం చేస్తానని అంటాడు. ఇద్దరు పోలీసులు, తను చార్లెస్ ఇంట్లోకి ప్రవేశించి తలుపులు తెరుస్తామని, అప్పుడు తన వెంట ఉన్న

ఇద్దరు పోలీసులు వాళ్ళ తలుపులు తెరుస్తారని ఎప్పుడు నెల్సన్ ఇంట్లోకి రావచ్చుననీ చెప్పాడు. నెల్సన్ అందుకు ఒప్పుకున్నాడు. అయితే వెనుక నుంచి వాళ్ళ తలుపులు తెరవడానికి ప్రయత్నించగానే వంటు ఇంటి అటకమీద ఉన్న బంగాళదుంపల సంచీల కొట్టానికి బాగ తగిలి బంగాళాదుంపల సంచి కిందికి జారి పోగులూ తలుపులు తెరిచిన ముఖాలకు ఘోరమైన తగిలి, వాళ్ళిద్దరూ ఒకరి వెనుక ఒకరు వెనక్కి విరుచుకుపడ్డారు. ఒక పోలీసు చేతిలోని తుపాకి పేలి మరొకడి భుజంలోకి దూసుకుపోయింది. జరుగుతున్నదేమిటో అర్థంకాక వాళ్ళకూడా వెనక్కి పరిగెత్తారు. తుపాకీ పేలిన చప్పుడుకి మెలకువ వచ్చిన చార్లెస్ వెంటనే తన పిస్టల్ని చేతిలో పట్టుకుని వంటు ఇంటికి వచ్చాడు. జరిగినదేమిటో గ్రహించాడు. వంటుఇంటి తలుపుకి ఏర్పడిన కన్నాన్ని మూసేసాడు. కాథరిన్‌కి జరిగినదంతా వివరించాడు.

అతడి ప్రయోగం విజయవంతం కాబోతోంది. మాచెల్ రోగం నుంచి కోలుకుంటున్నట్లు అనిపిస్తోంది. వెయిన్‌బర్గర్ ఇన్‌స్టిట్యూట్ నుంచి డాక్టర్ ఇంబానెజ్,

మంత్రిపనులు వచ్చి తమ సెక్యూరిటీగార్డులను సహాయంగా ఇస్తామని అన్నారు. నెల్సన్ ఒప్పుకోలేదు. హాస్పిటల్ నుంచి డాక్టర్ కెయిట్లమాన్ కూడా వచ్చి తమ సహకారం కావాలంటే అందిస్తామని అన్నారు.

మరునాడు ఇంటిచుట్టు సందడి ఎక్కువైపోయింది. చుక్, జేన్ పోళులు ఇద్దరు కలుసుకున్నారు. వాళ్ళిద్దరినీ ఉపయోగించుకుని చార్లెస్‌ని బయటికి తప్పించాలని తీసుకున్నాడు. అన్నదమ్ములిద్దరూ పోలీసులను ఏమార్చి ఇంటిలోకి చేరుకోగలిగారు.

పిల్లలు లోపలికి వచ్చినందుకు చార్లెస్ మొదట కోపగించుకున్నాడు. కాని చుక్ 'మనమంతా ఒక కుటుంబం. మీరు ఆపదలో ఉన్నప్పుడు మేము అండగా నిలబడటం నా విధి' అన్నాడు ఆరిందలా. ఆ మాటలకు చార్లెస్ ఆనందించాడు. అన్నలిద్దరూ చెల్లెల్ని ఆదరంగా బుజ్జగించారు. ఆపదలు చుట్టుముట్టినా ఆ కుటుంబమంతా ఒక్కటయ్యి నిలిచింది.

బ్యూరో కెమికల్స్ వారు నియమించిన గూండాలు వచ్చి నెల్సన్‌తో మాట్లాడారు. మేం ఇంటిలోపల ప్రైవేట్ వెళ్ళి ఇంట్లో వారిని భయపడతాము. ఇప్పుడు ఇంట్లో

మిగిలినవారికి ఏ ప్రమాదమూ రాకుండా చార్లెస్ అండ
పోవచ్చును' అని సలహా చెప్పారు. రోజు రోజుకీ పరిస్థితి
విషమిస్తూ ఉండటం వల్ల నెల్సన్ ఇందుకు ఒప్పుకొంటాడు.

చార్లెస్ కుటుంబంలో ప్రతిరంతో బాధపడు
న్న మంచానికి తప్ప మొత్తంవారికీ సరిగ్గా నిద్ర ఉండదు.
ఒక్కొక్కరు రెండేసి గంటలు కాపలాకాయాలని నిర్ణయించుకుంటా
రు. చుక్ ఇంటి పై అంతస్తులో కిటికీ దగ్గర కూర్చుని
పరిసరాలు పరిశీలిస్తాడు. రెండు గంటల తర్వాత
జెన్‌పాల్ వంతు వస్తుంది. జెన్‌పాల్‌కి తండ్రి రూమ్ నుంచి
శబ్దం వినిపిస్తుంది. ఆ శబ్దం ఫైర్‌ప్లేస్‌లోని చిమ్నీ
నుంచి వస్తోందని నిర్ధారించుకున్నాడు. క్రిందికి వెళ్లి
తండ్రికి విషయం తెలియచేసాడు. చార్లెస్ పిస్టల్
చేత్తోపట్టుకుని పైకి వచ్చాడు. చిమ్నీ రూములో వెతికాడు.
కానీ అతనికి ఏమీ కనిపించలేదు. జెన్‌పాల్ భ్రమ
పడ్డాడేమో అనుకున్నాడు. కానీ అక్కడి నుంచి కదలలేదు.
కొంతసేపటికి ఇంటికప్పు మీద ఎవరో నడుస్తున్నట్లు
తోచింది. చార్లెస్ అప్రమత్తుడయ్యాడు. ఇంటిలోకి
ఎవరో ప్రవేశించారనేది స్పష్టంగా తెలిసింది. ఎవరో
తెలీదు! ఎందరో తెలీదు! వాళ్ల ఉద్దేశ్యం ఏమిటో

వెళాడు? వాళ్ళు లోపలికి రాకుండా తలుపు గడియవేయ డానికి ప్రయత్నించాడు. కాని ఒక్క శబ్దంతో గ్రైనేడ్ పేలింది. ఇరవై క్షణాల గుండా లోపలికి వచ్చాడు.

గ్రైనేడ్ శబ్దంతో చార్లెస్ దిమ్మెరపోయి ఉన్న సమయంలో చార్లెస్ మీద అకస్మాత్తుగా దాడిచేసి పట్టుకోవాలని గుండా ప్రయత్నం. కాని, చార్లెస్ జాగరూకంగా ఉండటం వల్ల గ్రైనేడ్ శబ్దానికి దిమ్మెరపోయినా పిస్టల్ గురిపెట్టి కాల్చాడు. గుండుదెబ్బ తగిలినవాడు కిందపడిపోయాడు. ఇంకా కాపలాఉన్నవారు పారిపోయారు.

గ్రైనేడ్ శబ్దానికి అందరూ ఉలికిపోయారు. చెవులు దద్దరిల్లిపోయాయి. కుటుంబసభ్యుల సాయంతో చార్లెస్ గుండుదెబ్బ తిన్నవాడిని కట్టేసాడు. తగిన వైద్యం చేసి తెలివి తెప్పించాడు. "నువ్వెవరు" - "ఇక్కడి కెందుకు వచ్చావు!" - "నిన్నెవరు పంపారు!" - "నీకేం కావాలి!" - మొదలైన ప్రశ్నలు ఎన్నివేసినా అతడు నోరుమెదపలేదు. చార్లెస్ అతని పర్సు వెతికాడు. అతడు న్యూబెర్గ్ నివాసి అని, బార్లో కెమికల్స్ సరఫరాలో సిబ్బందిలో ఒకడని తెలిసింది. చార్లెస్‌కి భయం

వేసింది. ఇది కేవలం పోలీసుల సమస్య కాదు. ఊర్లో కెమికల్స కక్షతో, గూండాలతో ఆనను హత్య చేయించాలని ప్రయత్నం చేస్తున్నారు.

చార్లెస్ ప్రయోగాలు విజయవంతం అయ్యాయి. మిచెల్ కోలుకుంటోంది. ఆ పాప శరీరంలో రోగనిరోధక కణాలు వృద్ధి పొందుతున్నాయి. ఇక ఆ పాపకు రేడియో థెరపీ ట్రీట్‌మెంట్ జరగవలసి ఉంది. ఆ పాప క్షేమం కోసమూ, తన క్షేమం కోసం కూడా పోలీసులకు లొంగిపోవడమే మంచిదని అనుకున్నాడు. వెంటనే ఇన్‌స్పెక్టర్‌కి ఫోన్ చేసి "నేను రేపు మధ్యాహ్నం పన్నెండు గంటలకు స్వచ్ఛందంగా లొంగిపోతాను. అప్పటి వరకు నన్ను డిస్టర్బ్ చేయకండి" అని చెప్పాడు. నెల్సన్ సంతోషంగా ఒప్పుకున్నాడు.

ఈ వార్త నగరమంతా పాకింది. చార్లెస్ లొంగుబాటు దృశ్యాన్ని చూడటానికి, ప్రచారం చేయడానికి ప్రజలూ, ప్రెస్ రిపోర్టర్లూ, దూరదర్శన్‌వారు అందరూ చేరారు. మిచెల్ కోసం ఆస్పత్రి అంబులెన్స్ కూడా సిద్ధంగా ఉంది.

ఇంతమంది సమూహం ఉండగా అతను

ఏ ఆపదా రాదని అనుకున్నాడు చార్లెస్. ఆరోజు మధ్యాహ్నం పన్నెండు గంటలకి ఇంటి తలుపులు తెరుచుకుని కుటుంబ సభ్యులతో సహా బయటికి వచ్చాడు. స్ట్రెచర్‌మీద పాపని పడుకోబెట్టి తోసుకుంటూ అంబులెన్స్ దగ్గరికి వస్తున్నాడు. కూతురి ఆరోగ్యం కాపాడటం కోసం పాపని కిడ్నాప్ చేసిన హీరోగా ప్రజలు చార్లెస్‌ని చూస్తున్నారు.

ఆ సందడిలో చాలా దూరంనుంచి చార్లెస్‌కి గురిపెట్టి పిస్టల్ పేల్చాడు. గుండెకి తగల వలసిన దెబ్బ కొద్దిలో గురి తప్పి భుజం గుండా దూసుకు పోయింది. చార్లెస్ అక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే పోలీస్ ఇన్‌స్పెక్టర్ పాట్రిక్ పిస్టల్ తీసుకుని చార్లెస్ మీద మరో గుండు పడకుండా కాపలా కాస్తూ నేరస్థుల కోసం నిశితంగా పరిశీలించాడు.

చార్లెస్‌ని ఆస్పత్రిలో చేర్చారు. వైద్యరంగాన్ని విభ్రాంతిలో ముంచింది పించెల్ కేన్సర్‌వ్యాధి నుంచి కోలుకోవడం. చార్లెస్ ప్రతిభను వైజ్ఞానికరంగం గుర్తించి నివాళులు అర్పించింది.

చార్లెస్ వల్ల తమ కంపెనీకి అప్రతిష్ఠ

రావచ్చునని బొరాలియా కెమికల్స్ సంస్థ భయపడింది. డాక్టర్ ఇంగ్లానిజ్ ద్వారా రాయబారాలు జరిపింది.

చార్లెస్‌కి మరి కేన్సర్ రిసెర్చి ఇనిస్టిట్యూట్ లో డైరెక్టర్ ఉద్యోగం ఇవ్వటానికి ;- ఇకముందు ఫ్యాక్టరీలోని వ్యర్థపదార్థాలను కాలువలో విసిరివేయకుండా ఉండటానికి ;- ఫ్యాక్టరీలోని బెంజైన్ కారణంగా సంక్రమించిన కేన్సర్ వ్యాధితో మరణించిన 'సాకిన్ హోసర్ ఫ్యామిలీ'కి లక్షరూపాయల నష్టపరిహారం ఇచ్చేలాగ ఒప్పందం కుదిర్చాడు. సమాజానికి ఏ అపకారం జరగకపోవడం వల్ల చార్లెస్ తన పిర్యాదును ఉపసంహరించుకున్నాడు. కుటుంబం సంతోషంతో కొత్త జీవితంలోకి ప్రవేశించింది.

# వీరేంద్రనాథ్ 'ప్రార్థన' - కథాసారాంశం

మొదటి అధ్యాయంలో ప్రధాన పాత్రలని పరిచయం చేసాడు రచయిత. కాన్సర్-క్యూర్ కనిపెట్టిన చంపాలాలని, నవ్వుతూ నవ్విస్తూ తిరగటమేకాక, స్వామురాలతో, జ్యోతిష్యం చెప్పే శేఖరాన్ని, శాస్త్రవేత్త విజయభార్గవని, శరీరంలో బాధ మొదలయ్యిందని గుర్తించిన పసిపాప ప్రార్థనని ఈ అధ్యాయంలో పరిచయం చేసాడు. అయితే మొదట్లోనే భార్గవకి మంచిరోజులు రావని చెప్పించటంలో రచయిత ఉద్దేశ్యం ఏమిటి? రచనలో సస్పెన్స్ పెంచటమా? జ్యోతిష్యం నిజమనిపించటమా?

విజయ భార్గవకి వసుమతితో పరిచయం అయ్యింది. వసుమతి ప్రార్థన టీచర్. భారతదేశంలోని డాక్టర్ల నిర్లక్ష్యధోరణి భార్గవని చికాకు పరిచింది. వసుమతి ప్రార్థన విషయంలో తీసుకున్న శ్రద్ధ భార్గవని ఆనందపరిచింది.

భార్గవ, శేఖరల స్నేహం గట్టిపడింది. భార్గవకు పిల్లలంటే చాలా అపేక్ష. ఆ రాత్రి ప్రార్థన

చిలిపిగా తెల్ల పండును పళ్ళ మధ్య ఉంచుకుని రక్తం లాంటి ద్రవాన్ని బయటికి తెప్పించటానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నంలో నిజమైన రక్తం కొద్దిగా బయటికి వచ్చింది. ఆ రక్తంతో రక్తాన్ని గడ్డ కట్టించే ప్లాస్మా సరిగ్గా లేకపోవటం వల్ల ఆమె శరీరంతో రక్తం గడ్డకట్టకుండా కొద్దిసేపటి వరకూ స్రవిస్తూనే ఉంది.

భార్గవ టాన్సిల్స్ పరీక్ష కోసం ప్రార్థనని ఆస్పత్రికి తీసుకువచ్చాడు. కొద్దిరోజుల్లో తన స్నేహితుడు డాక్టర్ రాబర్ట్సన్ రాబోతున్నాడని, ఆయనతో ఆపరేషన్ చేయిస్తానని అంటాడు భార్గవ. ప్రార్థనని స్కూల్ దగ్గర దింపుతూ, వసుమతికి కూడా లిఫ్ట్ ఇచ్చాడు భార్గవ. ఇది చూసిన శారదా టీచర్ తనూ కల్పించుకుని మాట్లాడటానికి ప్రయత్నించింది. భార్గవ ఆమెని తప్పించుకోవాలని చూశాడు. మరియమ్మ తన కొడుకు ఏసుపాదం గురించి భార్గవకి చెప్పి సహాయం చేయమని కోరింది. భార్గవ ఏసుపాదం వివరాలు అడిగి తెలుసుకున్నాడు.

భార్గవ తన ఇనిస్టిట్యూట్‌కి వచ్చాక శంకర్‌లాల్ నుండి పిలుపు వచ్చింది. 'కాన్సర్-క్యూర్'కి పేటా ఫలించిందని, కాబట్టి కాన్సర్-క్యూర్‌లో వాటా సల్మా-కి

బదులుగా కొంచెం ఇంచుమించుగా అలాంటిదే సల్ఫా-3 కనిపెట్టమని భార్గవతో చెప్పాడు. అతడు తెల్ల కణాల పెరుగుదలని నిరోధించే చౌవకగాన్ని కనుక్కొనే ప్రయత్నంలో ఉన్నానని చెప్తాడు. అలాంటిది అసంభవమని శంకర్‌లాల్ నవ్వుతాడు. సల్ఫా-2 ఉపయోగిస్తోన్న కాన్సర్-క్యూర్ మార్కెట్లోకి వస్తున్నందుకే మథనపడుతోన్న భార్గవ సల్ఫా-3 కనుక్కోవడానికి నిరాకరిస్తాడు. శంకర్‌లాల్ భార్గవ పర్యవసానాలని తెలుసుకుంటావని సెక్రటరీతో అంటాడు. భార్గవ ఫోన్ చేసి వేసుపోవడానికి ఎడ్వాన్స్‌డ్ స్టేజ్ లోనే అక్యూట్ బ్లాస్టిక్ లుకేమియా అని తెలుసుకుని బాధ పడ్తాడు.

ఆన మాటలకు నవ్విన వసుమతి మీద కోపంతో భార్గవ, వసుమతిల గురించి యూనిట్ గొడవలన్న చెడుగా రాస్తుంది. ప్రార్థనా వాళ్ళు వసుమతిని డిన్నర్‌కి పిలుస్తారు. డిన్నర్ విషయం మరచిపోయి ఆలస్యంగా వచ్చిన భార్గవ వసుమతిని క్షమాపణ కోరుతాడు. భార్గవ వసుమతితో జంటగా ఉన్న దృశ్యాన్ని ప్రార్థన మనసు సమాధించింది.

భార్గవ మీద దుష్ప్రచారం జరుగుతుంది.

ఇది తెల్సుకోలేని భార్గవ స్నేహం కోసం, ఆత్మీయత కోసం పలవరించసాగాడు. కౌశిక్ భార్గవకి ఒక స్నేహితుడిగా, ఆత్మీయుడిగా, కొడుకుగా ఆ ఇంట్లో భాగమై పోయాడు.

కొన్ని కొన్ని సంఘటనలు ఒక్కోసారి మంచికే దారితీస్తాయని వసుమతి విషయంలో ఋజువయ్యింది. రాజు కసితో గోడమీద రాసిన మాటలు వసుమతి, భార్గవల పెళ్ళికి దారితీసాయి.

భార్గవ డాక్టర్ రాబర్ట్సన్‌తో సంప్రదించాడు. ఆపరేషన్ ఇరవై ఎనిమిదవ తారీఖున చేయాలని నిర్ణయించారు. ఆపరేషన్‌కి ముందే కెల్లా అన్ని నాళాలన్నైన గ్రాండ్స్ నర్సింగ్‌హోమ్‌లో ఉంచాలని ఒకే చెప్పాడు భార్గవ.

ప్రార్థనకి టాన్సిల్స్ ఆపరేషన్ చేసారు. ఆ సమయంలో ఆ పాప శరీరంలోని రక్తం పోయిన సమయంలో రక్తం గడ్డకట్టుకుంటోందని గ్రహించాడు. ఆ సందర్భంలో బాయ్‌ఫ్రెండ్ ఫోన్ చెయ్యగానే లేచిన వదిలేసి వెళ్ళిపోయిన నర్సు పాత్ర ద్వారా ఆసుపత్రుల్లో వైద్యరంగంలో డాక్టర్లు, నర్సులూ ఎంత నిర్లక్ష్యంగా

ఉంటారని చెప్తున్నాడు రచయిత వీరేంద్రనాథ్. డాక్టర్ రాబర్ట్‌సన్ ప్రమాణపడయిన సర్జన్ కనుక అతికష్టం మీద ప్రార్థనని బతికించాడు. అతడు తిరిగి అమెరికా వెళ్ళకుండా ఇండియాలోనే ఉండే భాగ్యాన్ని అనుకుంటుంది వసుమతి.

వసుమతి, భార్గవలకి వివాహమయ్యింది. ఆ మొదటిరాత్రినాడే ప్రార్థనకి జ్వరం రావడం వల్ల వసుమతి ప్రార్థన గదిలో మంచం పక్కనే గడిపింది. ప్రార్థన జ్వరం మామూలు జ్వరం కాదని, డాక్టరుకి చూపించవలసిన అవసరం గుర్తించాడు భార్గవ. ఆ సమయంలోనే భార్గవకి శేఖర్ గుర్తువచ్చాడు అని రాశాడు రచయిత. శేఖర్ భార్గవకి ప్రేమ అంటే ఏమిటో చెప్పటానికి చాలాసార్లు ప్రయత్నించాడు. మొదటి రాత్రినాడే జబ్బుతో బాధపడుతున్న తన కూతురి మంచం దగ్గర కూర్చున్న వసుమతిలో నిజమైన ప్రేమమూర్తిని చూడగలిగాడు భార్గవ.

మరుసటిరోజు ప్రార్థనని తీసుకుని ఆస్పత్రికి వెళ్ళింది వసుమతి. డాక్టర్ ఉన్నాశీరావు ప్రార్థనని పరీక్షించే నిమిత్తం ఆస్పత్రిగదిలోకి తీసుకుని వెళ్ళాడు. డాక్టర్

ప్రార్థనని పరీక్షించేలోగా వసుమతి ఏసుపాదాన్ని చూడటానికి ఆస్పత్రిలోని 'ఐసోలేషన్ సెల్'కి వెళ్ళింది. ఆరోగ్య నిరోధక శక్తి బలహీనంగా ఉంది, మామూలు ప్రపంచానికి 'దూరంగా' ఉంచి, తన చుట్టూ కృత్రిమ వాతావరణం సృష్టించేదే ఐసోలేషన్ సెల్. ఏసుపాదం అల్లా మరియమ్మని జాలపడటం వసుమతిని బాధిస్తుంది. అక్కడి వాతావరణం భరించలేక ప్రార్థన దగ్గరికి బయలుదేరింది.

ప్రార్థనకి పరీక్షలు చేసి కేన్సర్ అని నిర్ధారించారు. కేన్సర్ వ్యాధికి మామూలుగా జరుగుతున్న కెమోథెరపీ వైద్యాన్ని కాన్స్-కూర్ మందుని ప్రార్థనకి కూడా ప్రారంభించారు. ఆ విధానంలో సైడ్ ఎఫెక్ట్స్ చాలా ఉంటాయని, తన మరణాన్ని తప్పించుకోలేకపోగా, నరకయాతన అనుభవించవలసి వస్తుందని, తన కూతురు అంత యాతన పడటం తను భరించలేనని భార్గవ అంటాడు. తన కూతురు చావుబ్రతుకుల్లో ఉంటే ఏదో ఒక తీవ్రమైన వైద్యం చేయించ వద్దంటాడేమిటి? అని మథనపడింది వసుమతి. 'మీకు మతిపోయిందా!' అని అడిగేసింది. 'నువ్వు కన్నతల్లివయితే ఈ విధంగా అనే దానివి కాదు' అన్నాడు భార్గవ. ఆమె అతడిని చెంపమీద

బాది కొట్టింది. తనను కన్నతల్లి కాదనందుకు కలిగిన క్షోభను ఈ విధంగా వ్యక్తీకరించింది. ఇలా తను కన్నతల్లికంటే ఎక్కువ అని నిరూపించుకుంది. ఆస్పత్రిలో ఉండలేక భార్గవ బయటకు వస్తుండగా కౌశిక్ బాధపడ్డాడు. ప్రార్థనకి కాన్సర్ అని తెలుసుకుని కౌశిక్ కూడా ఎంతో మదనపడ్డాడు. ప్రార్థనను మృత్యువుకు సన్నిహితం చేసే తెల్లకణాల విరుగుడు అన్వేషణానికి అధికం కాసాగింది.

సెల్లా-2 స్థానంలో ఏ రసాయనిక పదార్థాలు కలుపుతున్నారో తెలుసుకోవడానికి భార్గవ సామ్సన్ ఇంటి సామ్సన్ కంపెనీ భవనంలోకి వెళ్తాడు. ఒక్కడే ఫ్యాక్టరీలోంచి వెలువడిన విషవాయువుకి గురయి నోటినుంచి రక్తం కక్కుకుని ఎలాగో బయటపడ్డాడు.

కాన్సె-క్యూర్ సైడ్ ఎఫెక్ట్స్ కారణంగా ప్రార్థనకి ఇంతకు ముందులేని గుండెజబ్బు వస్తుంది. వసుమతి చాలా కంగారుపడుతుంది. కాన్సె-క్యూర్ డబుల్ డోస్ వాడినందుకు భార్గవ డాక్టర్ మహేంద్రపైన కోపగించుకుంటాడు. ఇద్దరి మధ్యనే వాగ్వివాదం చెలరేగుతుంది. కాన్సె-క్యూర్ మందువల్ల కాన్సర్ నయం కాకపోగా సైడ్ ఎఫెక్ట్స్

కాలక్రమంగా తీగ వాదులుగా బాధపడవలసి వస్తుంది కనుక
ఈ వైద్యవిధానం ఆపేయాలి అని భార్గవ;
భార్గవ పరిశోధన చేస్తున్న ఇమ్యునోథెరపీ
విధానం బాగా ముదిరిన కేసులలో పని చెయ్యదని;
కాన్స్-మ్యాక్ వల్ల ఒకవేళ పాక్షికంగా నయం అయితే
భార్గవ చేస్తోన్న పరిశోధన తప్పు అనే విషయం
లోకానికి ఋజువు అవుతుందని; ఆ కారణం వల్ల
శాస్త్రవేత్తగా పరిశోధనలో విజయం సాధించాలనే పేరు
గడించడం కోసం కన్నకూతురి ఆరోగ్యాన్ని కూడా
భార్గవ లక్ష్యం చెయ్యటం లేదని మహేంద్ర;
— అని తీవ్రంగా వాదించుకుంటారు. మహేంద్ర,
ప్రార్థనని ఇంటికి తీసుకుపొమ్మని అంటాడు. భార్గవ
తీసుకుపోతానని అంటాడు. ఈ పరిణామాలకి వసుమతి
తీవ్రంగా ఆందోళనపడి ఎలాగైనా పాపకి వైద్యం
చెయ్యమని మహేంద్రని కోరుతుంది. న్యాయస్థానంలో పాప
గార్డియన్‌షిప్‌ని వసుమతి తీసుకుంటే తప్ప వైద్యం
చెయ్యలేనని మహేంద్ర చెప్తాడు. పాప ఆరోగ్యం కోసం
మనసు సంకోచిస్తున్నా న్యాయస్థానంలో పాప గార్డియన్‌షిప్‌ని
వసుమతి తీసుకుంటుంది.

కాన్సర్ అంతటి ప్రమాదకరమైన వ్యాధి. ఇప్పటికింత వరకూ మందు కనుక్కోబడలేదు. ఎవరైనా భవిష్యత్తులో కాన్సర్‌ని ఎదుర్కొనే ఔషధాన్ని కనుక్కోగలిగితే నోబుల్‌బహుమతి రెడీగా ఉంది.

కేన్సర్ వ్యాధి గురించి బాధపడుతున్న భార్గవకి శంకర్‌లాల్ పిలిపించి వైద్యానికయ్యే ఖర్చు ఇన్‌స్టిట్యూట్ భరిస్తుందని చెప్పి ఔదార్యాన్ని ప్రకటిస్తూ, సల్ఫా-2కి గిరాకీ తగ్గిపోవడం వల్ల దాని బదులు దానిపై ఇలాంటిదే సల్ఫా-3 కనిపెట్టమని అడుగుతాడు. సల్ఫా-2లోనే నమ్మకంలేని భార్గవ ఇలాంటి మరో మందు కనిపెట్టి జనంలోకి పంపడం అశాస్త్రీయంగా తోచింది. అతడు సూటిగా 'సల్ఫా-2 మీద నాకు నమ్మకం లేదని' చెప్పేసాడు.

ఆ విషయం విని చంపాలాల్ మండిపడుతూ భార్గవ దగ్గరికి వచ్చి 'సల్ఫా-2 మీద నీకు నమ్మకం లేదని అన్నావా?' అని తీవ్రంగా ప్రశ్నించాడు. 'అవును. ఆ మందు ఇప్పటివరకూ ఏ ఒక్కరి రోగాన్ని నయం చెయలేదు. అది కాన్సర్‌కి తగిన మందు కాదు. దాని సైడ్-ఎఫెక్ట్స్ వల్ల

వాడికి మరింత బాధ కలగడం తప్ప ఏమీ ప్రయోజనం ఉండదు' అన్నాడు ఖండితంగా. ఈ సంభాషణ అంతా ప్రసెరిపోర్టర్ ముందే జరిగింది.

ఆఫ్రికా ఖండపు దక్షిణ భాగాన ఒక ప్రాంతం పేరు బోట్స్వానా. ఈ దేశపు దక్షిణ ప్రాంతమంతా పెద్ద కల్హారి ఎడారి. ఈ ఎడారిలో ఉండే బుష్‌మెన్ అనే ఆదిమవాసులు చాలా ప్రమాదకరమైన ఆటవికులు. అయిదువేల సంవత్సరాల క్రితం బోయర్లు అనే తెగ వారికీ, బుష్‌మెన్లకీ ఈ ప్రాంతంపై ఆధిపత్యం కోసం యుద్ధాలు జరుగుతూ ఉండేవి. విషం పూసిన బాణాలతోనూ, బల్లేలతోనూ దాడులు జరిపేవారు.

ఎలా వచ్చాయో తెలియదు కానీ, దక్షిణ భారత దేశపు అడవుల్లో ఉండే పులికి జాతి కోయలకి, చివరాంగే వారి తెగకీ దగ్గర పోలికలు వచ్చాయి.

ఈ బుష్‌మెన్లు యుద్ధంలో శత్రువుల్ని చంపేస్తే, వారి శిరస్సు కత్తిరించి తెచ్చేవారు. పొట్టమి రోజు ఎనిమిది రకాల మూలికలతో మంటపెట్టిన రసాయనంలో ఆ తలని వేసేవారు. రెండు నిమిషాలలో ఆ శిరస్సు చిన్న టెన్నిస్ బంతి పరిమాణంలోకి కుదించుకు

పోయేది. అయినా ఆ మనిషి తాలూకు కళ్ళు జీవంతో ఉట్టి పడేవి. నుదురు, నోరు, ముక్కు అన్నీ స్పష్టంగా తెలిసేవి. పుట్టుమచ్చలు కూడా మాయమయ్యేవి కావు. కాని తలమాత్రం చిన్నదై పోయేది. కారణం వాళ్ళకి తెలీదు. కాని ఆ బంతిలాంటి శిరస్సులని తమ విజయానికి చిహ్నంగా తమ ఇళ్ళకి తోరణాల్లా కట్టుకునేవారు ఆ ఆదివాసులు. మనిషి శరీరం కుంచించుకు పోయేటట్లు చేసిన ఆ మూలికలేమిటో వివరించే సత్వం చారిత్రపుటలలో నిక్షిప్తమై పోయింది.' - అని ఒక ప్రఖ్యాత చరిత్రలో ప్రచురితమైన వ్యాసాన్ని చదువుతున్నాడు భార్గవ.

ఆస్పత్రిలో ప్రార్థన శరీరంలోని తెల్లకణాల సంఖ్య పెరిగిపోతుంది. శంకర్‌లాల్ దగ్గర నుంచి వస్తున్న భార్గవని డాక్టర్ కలుస్తాడు. డాక్టర్‌కి జరిగిందంతా వివరిస్తాడు. 'ప్రపంచాన్ని మందులను నాలుగు కేటగిరీలుగా విభజించొచ్చని, నాల్గవ కేటగిరీకి చెందిన మందులు డబ్బున్న వాళ్ళు కొనుక్కొనేవి కాబట్టి ధరల విషయంలో వాటికేలాంటి పరిమితి ఉండదనీ, కాన్సర్ మందులు కూడా కేటగిరీ

నాయుగులో చెప్తారని అంటాడు భార్గవ. సామ్సన్ అండ్ సామ్సన్ కంపెనీ వారు ఖరీదైన సెల్స్-2 వాడుతున్నట్లుగా ప్రకటించి దాని ఖరీదును మిల్లీగ్రాముకు 2000 రూపాయలుగా ధృవపరిచారు. కాన్స్-మ్యాకేర్ వాస్తవానికి అంత ఖరీదైన మందులుకాక మరింకేదైనా వాడి ఉండవచ్చునని తేలితే అంటలీ సైడ్ ఎఫెక్ట్స్ రావని భార్గవ అభిప్రాయపడ్డాడు. కాన్స్-మ్యాకేర్ ప్రాజెక్టుకి సంబంధించిన వాస్తవమైన రిపోర్టులు బయట ప్రపంచానికి తెలీకుండా సామ్సన్ అండ్ సామ్సన్ కంపెనీ వారు ఎక్కడో రహస్యంగా దాచుకుంటారని శేఖర్, భార్గవలు అనుకున్నారు. అది చంపాలాల్ ఇంట్లోనే ఉండి ఉండవచ్చునని భార్గవ ఊహించాడు. శేఖర్ అది సాధ్యమేనని బలపరిచాడు.

చంపాలాల్, భార్గవలు ప్రెస్ రిపోర్టర్లు ముందు మాట్లాడిన మాటలు మరుసటిరోజు పేపర్లో వేస్తుంది. శంకర్‌లాల్ భార్గవని పిలిచి 'బొద్దు పెన్సిలు' అతడి బాధ్యతారాహిత్యాన్ని తెలుస్తూ తొడుకోలేదనా, అతడినే ఉద్యోగంలోంచి తొలగిస్తున్నట్టు చెప్పాడు. పేపర్లో వార్త రావటంలేంటే ఆగ తప్పుతోదని

వాదిస్తాడు భార్గవ. వెళ్ళిపోతూ అతడు 'ఎక్స్కూర్షన్‌లోని జాగ్రత్తగా ఉండమనండి' అని సలహా ఇస్తాడు. అతడు వెళ్ళిపోగానే ఎవరికో ఫోన్ చేసి భార్గవ విషయం అంతా చెప్తాడు కాంతిలాల్.

కాన్స్-కూన్లే రిపోర్ట్స్ సంపాదించడానికి కౌశిక్ చంపాలాల్ ఇంటికి వెళ్తాడు. అక్కడున్న ఫోటోలని చూసి పోర్ట్స్ అండ్ షిప్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్.కె. నాయుడి భార్యే చంపాలాల్ అక్కని అర్థం చేసుకుంటాడు. చంపాలాల్ యాత్రలకి వెళ్ళి ఉండటం వల్ల ఎవరూ రారనుకుని కౌశిక్ ఆ ఇంటికి వస్తాడు. కాని నాయుడు అక్కడే వస్తాడు. దొంగ ఎవరో ఇంట్లో ప్రవేశించారనుకుంటాడు. ఎవరో వచ్చారని గ్రహించిన కౌశిక్ పైకివచ్చి బాల్కనీ నుండి నీళ్ళపైపు పట్టుకుని క్రిందికి వెళ్ళాలని ప్రయత్నిస్తున్న కౌశిక్‌ని చూస్తాడు నాయుడు. పైపుని పట్టుకుని వేళ్ళాడుతున్న కౌశిక్ చేతిని తన సిగరెట్‌తో కాలుస్తాడు. కౌశిక్ పై అంతస్థు నుంచి క్రిందికి చెట్లకుండీ దగ్గర పడిపోతాడు. పై నుంచి పడటంతో కౌశిక్ చెవిటివాడు, మూగవాడు అవుతాడు. కథలలోక

బలహీనంగా పడివున్న శౌరిరేపు పందికొక్కు దాడి చేయడంతో అతడు కళ్ళను కూడా కోల్పోతాడు.

భార్గవ ఇనిస్టిట్యూట్‌లోని స్టోర్స్ డిపార్టుమెంటుకి వెళ్ళి మొహానికి వేసుకునే మాస్కుని, గ్లాస్ కలెక్షన్ బాటిల్‌ని తీసుకున్నాడు. సామ్సన్ ఉండే సామ్సన్ కేంటీనూ ఆఫీసు బిల్డింగ్ వెనక్కి చేరుకుంటాడు. ఫ్యాక్టరీకి, ఆఫీసుకీ వేరుచేస్తున్న ఫెన్సింగ్ ఒక్కటే ఉంది. ఆ ఫెన్సింగ్ దాటి లోపలికి ప్రవేశించాడు భార్గవ. ఇసుకగుట్టల వెనుక అవతలవైపుకి వెళ్ళాడు. బావులకీ, వాటర్ పంపుకీ మధ్యలో గుట్టుగా పడి ఉన్న సల్ఫాని తీసి పొట్లం కట్టుకున్నాడు. గ్లాస్ లోకి మొదలు కాగానే మాస్కు తొడుక్కొని, తనతోపాటు తెచ్చిన బాటిల్లో ఆ గాలిని నింపాడు. తర్వాత వచ్చిన దారినే బయటికి వెళ్ళిపోవాలనుకున్నాడు. కానీ ఫెన్సింగ్ ఇంకో ఐదడుగుల దూరంలో ఉండగానే అతని సెంట్రీ కంటపడ్డాడు. ఇద్దరు ముగ్గురు సెంట్రీలు కూడా ఒక్కటికే చేరుకుంటారు. వారు భార్గవ దగ్గరున్న డబ్బు తీసుకుని అతడిని వదిలేస్తారు. ఇంతలోనే బయటపడ్డందుకు సంతోషపడ్డాడు భార్గవ. కాని దురదృష్టం అతడి

వెళ్ళిందే ఉంది.

భార్గవని నాయుడు చూసాడు. అనుమాన పడ్డాడు. ఆడదిని పోలీసులకి అప్పగిస్తాడు. బయటికి వెళ్ళిన ఆనక అన్యాయంగా వెనక్కి తీసుకుని వచ్చారని ఇన్‌స్పెక్టర్ రఘోత్తమ్ అంటాడు. ఇన్‌స్పెక్టర్ అతని మాటలని వినిపించుకోడు. డబ్బు తీసుకుని అతని వదిలేసి, తిరిగి వెనక్కి పిలిచి అరెస్టు చెయ్యబోతుంటే భార్గవ చిరాకు పడ్డాడు. కోపంతో విచక్షణాజ్ఞానం కోల్పోయిన భార్గవ రఘోత్తమ్‌ని వదిలించుకునే ఉద్దేశ్యంతో మోచేయిని వెనక్కి విదిలించాడు. అది వెళ్ళి రఘోత్తమ్ డొక్కలో తగిలింది. పట్టుకోవడానికి వస్తున్న సెంట్రీని తప్పించుకుని బయటికి పరిగెత్తాడు. పైకి లేచిన రఘోత్తమ్ పిస్టల్ పేల్చడం వల్ల భార్గవ కాలికి గాయం అవుతుంది. రఘోత్తమ్ అతడిని అరెస్టుచేసి జైలుకి తీసుకువెళ్తాడు.

జైలులో ఆ రాత్రి, నరకయాతన అనుభవిస్తాడు భార్గవ. మరుసటిరోజు కంటేలాల్ వచ్చి 'అతడు రాజీనామా పత్రం మీద సంతకం చేస్తే కేసు లేకుండా చేస్తానని' బేరమాడుతాడు. గత్యంతరం లేని స్థితిలో భార్గవ సంతకం చేసాడు.

ఆవిధంగా ప్రాణాంతకమైన కూతురి జబ్బు ఒకవైపు - ఉద్యోగం పోవడం మరోవైపు మొదలైన సమస్యలన్నీ భార్గవని ఒక్కసారిగా చుట్టుముట్టాయి.

ఇంటికి వచ్చిన తండ్రిని చూసి పిల్లలు సంతోషిస్తారు. పిల్లల విపరీత ప్రవర్తనకు కారణం వారు టి.వి. చూడటం అని రాసి ఉన్న డాక్టర్ రిపోర్టుని చదువుతాడు. వసుమతి ఇంటికి వస్తుంది. పెదపాదం మరణించిన విషయం భార్గవని బాధకి గురి చేస్తుంది. పాప గార్డియన్‌షిప్ విషయం భార్గవకి చెప్పలేకపోతుంది ఆమె. వారి మధ్య దేవుడిని గురించి చర్చ వస్తుంది. భార్గవ దేవుడి ముందు నిలబడి 'తన కూతురి కౌంటెలని ఇంకా మూడు గంటల్లో 'రెమిషన్' ప్రారంభం కాకపోతే తిరుపతికి వచ్చి బాంబులతో స్వామి మీద దాడి చేస్తానని' దేవుడితో పందెం కాస్తాడు.

భార్గవ ఇన్స్టిట్యూట్‌కి వచ్చి లాబ్ ఇన్‌ఛార్జి రమణమూర్తికి గ్లాస్ బాగ్ ఇచ్చి 'దాన్ని ఎనలైజ్ చేసి ఏముందో చెప్పమంటాడు. అక్కడి నుండి లాబ్‌కి వచ్చి తన పరిశోధన పేపర్లను

బ్రీఫ్‌కేసుతో పట్టుకుని బయటకి వస్తాడు. గ్యాస్ ఎస్కేప్ చూసి 'మిగిలిన గ్యాస్‌లతో పాటు క్యాన్సర్ కలుగజేసే ముఖ్యమైన హానికారకాలలో అతిప్రమాదకరమైన కార్సినోజెన్ అయిన 'మెథైలకోలైన్ ఫెరన్' ఉందని రామమూర్తి చెప్పాడు. భార్గవ ఆలోచనలో పడ్డాడు. 'మెథైలకోలైన్ ఫెరన్' స్టెరాయిడ్ లాంటి 4-రింగ్ స్ట్రక్చర్. పాడయిపోయిన సెక్స్ హార్మోన్స్ స్టెరాయిడ్స్. కాబట్టి ఈ గ్యాస్ వల్ల ఆ చుట్టు పక్కల అంతటా కేన్సర్ వ్యాపిస్తోందని అనుకుంటాడు.

లోకాలిటీలో హాలు ప్రారంభోత్సవానికి వచ్చి మంత్రిగారు మాట్లాడుతుండగా భార్గవ వెళ్ళి సామ్సన్ కంపెనీ చేస్తోన్న దురాగతాలన్ని వివరించాడు. ఆ మీటింగ్‌కి సామ్సన్ అండ్ సామ్సన్ కంపెనీ పి.ఆర్.ఓ. కూడా వస్తాడు. అతనికి భార్గవని పిచ్చివాడుగా చూపాలని పి. ఆర్. ఓ. (పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్) ప్రయత్నించాడు. పి.ఆర్.ఓ. మాటలకంటే 'ఫ్యాక్టరీ మూసివేస్తున్నట్లయితే ఇక్కడి కార్మికులందరూ నిరుద్యోగులు అయిపోతారని' మంత్రిగారు అన్న మాటలు కార్మికులను ఎక్కువగా భయపెట్టాయి. తమ ఉద్యోగాలు పోగొట్టుకుని

ఆకలితో అలమటించడం కంటే భార్గవ మాటలు పట్టించుకోకుండా అతడిని పిచ్చివాడిగా ప్రకటించడమే మంచిదని ఆ శిష్యులు భావించారు. అయితే ఇదో అదనుగా ప్రతిపక్షం వారు సభను పాడు చేయడానికి పాతచెప్పులు, కుళ్ళిన టమోటాలు మొదలైనవి విసిరారు. ఆ గొడవలో భార్గవ సొంటకాపని ఎవరో కొట్టేసారు. అతడికి స్పృహ తప్పుతుంది.

భార్గవకి స్పృహ వచ్చేసరికి హాలంతా నిశ్శబ్దంగా ఉంటుంది. ఆ స్థితిలో కూడా అతడికి కూతురు గుర్తుకు వచ్చి వెంటనే ఆస్పత్రికి వెళ్ళాడు. చిన్నారి కూతురి దురవస్థని చూసి భరించలేకపోయాడు. డాక్టర్ మహేంద్ర వచ్చి మర్యాదగా ఇక్కడి నుంచి వెళ్ళకపోతే పోలీసులని పిలవవలసి ఉంటుందని హెచ్చరించాడు. 'తన కూతురిని చూసే హక్కు తనకుందని' అంటాడు భార్గవ. అప్పుడు మహేంద్ర కోర్టు వసుమతికి ఇచ్చిన గార్డియన్‌షిప్ టెంపరరీ ఆర్డరుని చూపిస్తాడు. భార్గవ చివరిసారిగా కూతురిని చూసుకుని బయటికి వచ్చాడు.

అప్పటికీ- సమాజంలో గౌరవం, ప్రతిష్ఠ, ఉద్యోగం, ప్రాక్టీసుని కోల్పోయిన భార్గవ ఈ ప్రపంచం

మంచి విశ్రమించటమే మంచిదని నిర్ణయించుకుని ఇనిస్టిట్యూట్‌కి వచ్చాడు. లాబ్‌కి వెళ్ళి స్లైడ్ చూసుకుంటుండగా తలుపు దగ్గర శబ్దం విని ఆగుతాడు.

దాదాపు పదహారు గంటలపాటుగా చెత్త కుండీ దగ్గర పడిఉన్న కౌశిక్‌ని ఎవరో ఆస్పత్రికి చేర్చారు. ఆస్పత్రిలో స్పృహ వచ్చిన కౌశిక్ తన పరిస్థితిని గురించి ఆలోచించాడు. చెవి, నోరు, కళ్ళు పనిచెయ్యకపోయినా పట్టుదలతో ప్రపంచంతో కమ్యూనికేషన్ ఏర్పాటు చేసుకోవాలనుకుంటాడు. కౌశిక్ వ్యక్తిత్వం చూసి డాక్టర్ రవి ఆశ్చర్యపోతాడు. అంధులు మిగతా ప్రపంచంతో ఏర్పరచుకునే కమ్యూనికేషన్‌ని 'బ్రెయిలీ' అంటారు. ఆరునెలల్లో నేర్చుకోవలసిన బ్రెయిలీని కొద్దిగంటలలో నేర్చుకుంటాడు కౌశిక్. బ్రెయిలీని తర్జుమా చేసి చెప్ప చెయ్యటానికి 'ప్రియ' అనే అమ్మాయిని అసిస్టెంటుగా పెట్టుకున్నాడు. ప్రియని భార్గవ దగ్గరికి పంపిస్తాడు కౌశిక్.

భార్గవ స్లైడ్ చూసుకుంటున్న సమయంలో ప్రియ అక్కడికి అడుగుపెడుతుంది. భార్గవ శబ్దం విని తలుపు తీస్తాడు. ప్రియ తనని తాను పరిచయం

చూసుకుంటుంది. నెమ్మదిగా ఒక్కొక్కటి కౌశిక్ పరిస్థితిని గురించి వివరించింది. ప్రియ చెప్పిన వార్త విన్న షాక్ నుండి తేరుకోవడానికి భార్గవకి కొంత సమయం పట్టింది. వెంటనే కౌశిక్ దగ్గరికి బయలుదేరాడు. కౌశిక్ జరిగింది బ్రెయిలీలో రాసి ఇస్తాడు. అలవాటువల్ల బ్రెయిలీ నేర్చుకుని ప్రియ సహాయం లేకుండానే దాన్ని చదువుతాడు. కౌశిక్ తన ఈ స్థితికి కారణమైన పెద్దమనిషి మీద, భార్గవ దేవుడి మీద, తనని అణగదొక్కినవారిమీద పగతీర్చుకోవాలని నిర్ణయించుకున్నారు.

తనతోపాటు కలిసి చదువుకున్న జనార్ధన్ పాత్రోని కలుసుకున్నారు భార్గవ. ఇనిస్టిట్యూట్ వెళ్ళడానికి బాంబులు కావాలని అడుగుతాడు. కాశ్మీర్‌లో 'హుంజా' అనే తెగవారికి క్యాన్సర్ రాదని తనకి తెలిసిన విషయం చెప్పాడు పాత్రో. ఇంకా 'వెంకటాపురం అడవుల్లో ఉండే కోయల్లో 'మరిక' ఉంటారు. వారు శత్రువుల తలల్ని నరికి తెచ్చి విజయసూచకంగా స్తంభాలకి కట్టేవారట' అని అన్నాడు పాత్రో. భార్గవకి తను చదివిన 'మైన్స్ వొగత్రైన్ వ్యాసం గుర్తువచ్చింది. 'తల చిన్నది కావడానికి వారు ఉపయోగించిన మూలికల్ని తెలుసుకుని

ప్రయోగించి చూసానని, తల చిన్నది కాలేదని, ఇలా తలలు చిన్నది కావడానికి వంశంకొద్దైనా కారణం కావచ్చుని పాత్రో అంటాడు. తల చిన్నది కావడానికి హైబ్రిడేషన్-సెల్స్ కానీ, యాంటిజెన్ కానీ లేదా రేడియేషన్ కానీ కారణం కావచ్చుని భార్గవ అంటే 'అయితే' ఇది కాన్సర్‌కి మందు అంటాడు పాత్రో. తెలియనివాడిని ఉపయోగించుకోలేకపోవడం ఈ దేశంలోని సాధ్యమైందని బాధిస్తాడు భార్గవ. ఆతని దగ్గర నుండి బాంబులు తీసుకుని బయలుదేరుతాడు.

శేఖర్ ప్రియని తన ఇంటికి తెస్తాడు. శేఖర్‌పై ప్రేమని తెలియచేస్తుంది ప్రియ. సామ్సన్ ఉండే సామ్సన్స్ కంపెనీ ఒకసారి నాయకుని చంపడంలో సహాయపడితే ఆమె ప్రేమని అంగీకరిస్తానని షరతు విధిస్తాడు శేఖర్.

భార్గవ తిరుపతికి వెళ్ళాడు. బాంబులతో గుడి అంతర్గంలోకి ప్రవేశించాడు. విగ్రహానికి చేరువైనా చిన్న కుండల మీద భార్గవ దృష్టిపడింది. ఒక దీపం నుంచి వస్తూపోగవల్ల ఇంకో దీపం రెపరెపలాడి తిరిగి దీపాలన్నిటినీ సంతరించుకుంటోంది. అకస్మాత్తుగా

భార్గవకి ఏదో తోచింది. నృత్యం చేస్తోన్న కోయలు ఉన్నట్టుండి స్పృహతప్పడానికి కారణం విష్ణుసారం కాక పొదలు కాల్చడం వల్ల వచ్చిన పొగ - కార్బనాక్సైడ్. తలలు చిన్నవి కావడానికి కారణం కూడా కార్బనాక్సైడ్. కళ్ళు మూసుకుని తనకు వచ్చిన ఊహలు లాజిక్ సరైనా కాదా అని ఆలోచించాడు. ఒక్కొక్క విషయమే సరిచూసుకుంటూ, వేరు చేసుకుంటూ, ఒకదాని కొకటి సమన్వయం చేసుకుంటూ లాజికల్‌గా ఆలోచిస్తున్నాడు. చివరికి 'కోయవాళ్ళ తలలకు వేసే మూలికల రసాయనం ఏమిటో తెలిస్తే మిశ్రమం అయితే ఏమిటో తెలిస్తే విరుగుడుగా కార్బనాక్సైడ్‌ని పంపించే జీవకణం సృష్టించబడాలి' అని నిర్ణయానికి వచ్చాడు. ఆ ఆలోచనతో అతని మనసు నిశ్చలమయ్యింది. తన ఆలోచనలు కార్యరూపం దాల్చాలంటే ఒక పరిశోధనశాల, కొన్ని నెలల టైము, ముఖ్యంగా ఒక కేస్‌స్టడీ ఏకాంతంగా కావాలి అని అనుకున్నాడు భార్గవ.

ఎవరూ తనని గుర్తుపట్టకుండా మొహం కాస్త మారువేషం చేసుకుని ఆస్పత్రిలోకి ప్రవేశించాడు భార్గవ. ప్రొఫెసర్ రూమ్‌లో ఉన్న వసుమతిని బయటికి పంపించాలని చూశాడు. ఊటువైపుగా వెళుతున్న నర్సుతో ఆ గదిలో

వసుమతి కూడా అక్కడే ఉంటుంది. ఆమెని ఉత్సాహంగా 'డాక్టర్ జైన్ రమ్మంటున్నారని' అని చెప్పి వాళ్ళకి ప్రశ్నించే ఛాన్సు ఇవ్వకుండా మెట్లు దిగిపోయాడు. వసుమతి కి చెపితే ఆమె డాక్టర్ని వెతుక్కుంటూ వేరే వార్డుకి వెళ్ళింది. భార్గవ కూతురి దగ్గరికి వెళ్ళి 'నాతో వస్తావా?' అని అడిగాడు. మందులతో, పరీక్షలతో విసిగిపోయిన ప్రార్థన కళ్ళతోనే వస్తానని సమాధానం చెప్పింది. వార్డ్ బాయ్ సహాయంతో ప్రార్థనని క్రిందికి తెచ్చి కారులో పడుకోబెట్టాడు. భార్గవని ఎవరూ గమనించలేదు. భార్గవ కారుని లాబ్ వైపు పోనిస్తాడు. తిరిగివచ్చిన వసుమతి ప్రార్థన కనిపించక పోవటంతో కంగారు పడుతుంది. భార్గవ ప్రార్థనని, బాంబులని తన లాబ్ కి తీసుకుని వెళ్ళి, తలుపులు, కిటికీలు అన్నీ లాక్ చేసాడు. బాంబులను అందుబాటులో పెట్టుకుని పరిశోధనని ఉపక్రమించాడు.

నాయుడి మీద పగతీర్చుకోవడానికి ప్లాన్ వేసాడు శేఖర్. కాబోయే భర్త హంతకుడిగా మారడం ఇష్టంలేని ప్రియ అతడి ఉద్దేశ్యాన్ని, చెముడిని ఉపయోగించుకుని నాటకం ఆడి నాయుడు మరణించేట్లు

కౌశిక్‌ని నమ్మిస్తుంది.

డాక్టర్ మహేంద్ర రఘోష్‌కి ప్రార్థన మాయమయిన విషయం చెప్పాడు. రఘోష్ ఆస్పత్రికి వచ్చి ప్రార్థనని భార్గవ తీసుకుని వెళ్ళాడని నిర్ధారించుకున్నాడు. భార్గవ ఇన్‌స్టిట్యూట్‌కి చేరుకున్నాడని తెలిసి అక్కడికి వెళ్ళి, శంకర్‌లాల్‌నుండి వ్రాతపూర్వకమైన పర్మిషను తీసుకున్నారు.

ఇది ఏదీ తెలియని కౌశిక్, ప్రియతో భార్గవ దగ్గరికి వచ్చాడు. జరిగిందంతా కౌశిక్‌కి వివరించాడు భార్గవ. - పేషెంట్లతో తను నమ్మిన ఒక సిద్ధాంతం మీద ప్రయోగం చెయ్యాలనుకున్న ఒక సైంటిస్టుకి ఎన్ని కష్టాలు? ఎంత పోరాటాలు? కరిగిపోయాడు కౌశిక్. తను కూడా భార్గవకి తోడుగా ఉంటానని అంటాడు. వారం రోజులకి సరిగ్గా తొంభైతొమ్మిదవ నికి ప్రియ బయటికి వచ్చింది.

శంకర్‌లాల్ నుండి రఘోష్ తిన్నగా ఎస్.పి. దగ్గరికి వెళ్ళి, జరిగిందంతా వివరించాడు. భార్గవ అరెస్టుకి ఆర్డరు అనుమతి తీసుకున్నాడు. చేసి చెప్పడం కంటే చెప్పి చేయడం మేలనే సిద్ధాంతం కలవాడు

రఘునాథ్.

వారం రోజులకి సరిపడా ఆహారాన్ని తీసుకుని శ్రియ ఇన్స్టిట్యూట్‌కి వెళ్ళేసరికి అక్కడ ఆవరణంతా పోలీసులతో నిండిపోయి ఉంది.

శంకర్‌లాల్ వచ్చి తన పరికరాలకి నష్టం కలగకుండా చూసుకోమని రఘునాథ్‌ని హెచ్చరించాడు. భార్గవ తనని దెబ్బతో కొట్టడం రఘునాథ్ ఇంకా మర్చిపోలేదు. అతడు అవకాశం కోసం చూస్తున్నాడు.

పోలీసుల ఉనికిని పసిగడతాడు భార్గవ. రఘునాథ్ భార్గవ తన్ని గదివైపుకి రావడంతో భార్గవవాళ్ళు ఒక హ్యాండ్‌బాంబుని విసురుతారు. కావాలంటే పేల్చొచ్చును కొంది. ముందుకు రావడం మరో ప్రమాదకరం. ఒక కాగితం దానికి చుట్టి ఉంటుంది. రఘునాథ్ ముందుకి వెళ్ళడానికి భయపడ్డాడు. ఆ బాంబుని పోలీసులకి పంపించాడు.

కౌశిక్ రాత్రి చాలాసేపటి వరకు కాపలాకాస్తాడు. అతడికి రాత్రికి, పగలుకి తేడా తెలవదు. కౌశిక్‌ని పడుకోమని భార్గవ కాపలా ఉంటాడు. అతడు ఆలోచనలలోపడతాడు. అటూ ఇటూ తిరుగుతూ పచార్లు

చెప్తున్న వాడు నిశ్చలంగా నిలబడి ఉండటంతో రఘురామ్ ధైర్యం చేసి కిటికీ దగ్గరకు చేరుకుని కౌశిక్‌కి సరిపెట్టాడు. రివాల్వర్‌తో ముందు పడిన వెలుగు రెక్కక్కొట్టుకున్న వెలి మెరిసినట్లయి భార్గవ ఆలోచనలోకి వచ్చి, వెంటనే కిటికీరెక్కని మూసాడు. బుల్లెట్ గురితప్పి కిటికీ గుండా ఓజోన్ లేయర్‌కి ఉపక్షిన ట్యూబ్‌ని రాసుకుంటూ కౌశిక్ వైపు వెళ్ళింది. భార్గవ అంచులలో సెటు తీయకుండానే బాంబుని బయటికి విసిరాడు.

అప్పటికే అవి నిజమైన బాంబులని తెలిసి ఉన్న రఘురామ్ వాడి దగ్గరికి వెళ్ళి సాహసం చెయ్యలేదు. ఈ హడావుడిలో నిద్రలేచిన కౌశిక్ భార్గవని పరిశోధన చేసుకోమని చెప్పి తిరిగి తను కాపలాకాస్తాడు.

భర్త శవాన్ని ఎత్తుకునిపోయి ఇన్‌స్టిట్యూట్‌లో దాచ్చాని ఉన్నాడని, అతని దగ్గర బాంబులు ఉన్నాయని విని వసుమతి వణికిపోతుంది. పోలీసులని చూసి ప్రియ ఎస్.పి. దగ్గరికి వెళ్ళి, జరిగింది వివరించి, భార్గవని కాపాడమని ప్రాధేయపడుతుంది. ఎస్.పి. ఆమెతో వెకిలిగా మాట్లాడుతాడు.

మరుసటి రోజు ఈ వార్త సెన్సేషన్‌గా ప్రతి

ఊరి జనమంతా ఉన్నదిని చెప్పుకున్నారు. రకరకాల్ల పుకార్లు వ్యాపించాయి. ఏం జరుగుతుందో చూడాలన్న కుతూహలం ఉరకలేస్తూ ఉంది.

భార్గవికి విషయం చెప్పటం చంపాలాల్కి, నాయుడికి ఎంత ప్రమాదమో, తనకీ అంతే ప్రమాదమని తెలుసు శంకర్లాల్కి. భార్గవ ఉద్యోగ రాజీనామా విషయం, సెల్ఫ్-2 విషయం అంతా బయటికి వస్తుంది. ఇదంతా ఆలోచించి శంకర్లాల్ కాన్సర్ని నయం చేసే విధానాలమీద నమ్మకం లేని ఆండ్రీ ఆసుపత్రి నుండి సొంత కూతుర్ని అపహరించుకుపోయి మందులివ్వకుండా చంపెయ్యడానికి ప్రయత్నిస్తున్నాడు. పాపని రక్షించడానికి పోలీసులు చేస్తున్న ప్రయత్నాలన్నీ విఫలమవుతున్నాయి అని విలేకర్లకి స్టేట్మెంట్ ఇచ్చాడు.

పేపర్లో వచ్చిన వార్తతో వసుమతి తల్లడిల్లిపోయింది. ఇనిస్టిట్యూట్కి వచ్చిన ఆమెని విలేకర్లు రకరకాల ప్రశ్నలు వేశారు. భర్త ఇదంతా ఎందుకు చేస్తున్నాడో ఆమెకి అర్థం కాలేదు. 'పాపని తీసుకుని ఇంటికి వెళ్ళిపోవచ్చుని భార్గవికి చెప్పమని రత్నాకర్ వసుమతితో అంటాడు. రత్నాకర్ ఆలోచనలో

తెలుసుకోలేని వసుమతి భర్తకి విప్పిచెప్పడానికి ఛాంబర్ కిటికీ దగ్గరికి వెళ్ళింది. ఒక్కడే కౌశిక్‌ని చూసి ఆశ్చర్యపోయింది. భార్గవ కూడా వసుమతిని చూసాడు. అంతలోనే ఊహించని సంఘటన జరిగింది. లోపలున్న ఇద్దరు వ్యక్తులు ఛాంబర్ దగ్గరున్న కిటికీ దగ్గరికి వచ్చారనే నిర్ధారణ చేసుకున్న రఘునాథ్ గాలిలోకి రివాల్వర్‌తో పేల్చాడు. అది సంకేతంగా లాబీకి అవతల ఉన్న తలుపు దగ్గర ఉన్న యస్సై తలుపు గడియకి రెండు షాట్లు పేల్చాడు. గడియ ఊడిపోగానే లోపలికి ప్రవేశించాడు. ప్రమాదాన్ని పసిగట్టిన భార్గవ కౌశిక్‌ని తీసుకుని లోపలికి పరిగెత్తాడు. కౌశిక్‌కి కళ్ళు కనిపించవని, చెవులు వినిపించవని రఘునాథ్ దగ్గర నోరు జారుతుంది. ఇంత జరిగినా భార్గవ తన పరిశోధన ఆపలేదు.

ప్రియ యస్సై దగ్గరికి కూడా వెళుతుంది కానీ ప్రయోజనం ఉండదు. ఒక్కతే ముందు సరాసరి మంచి సర్క్యులేషన్ ఉన్న ఇంగ్లీషు దినపత్రికకి వెళ్ళి, ఎడిటర్‌ని కలుసుకుంది. భార్గవ జరిగిన విషయాలను వివరిస్తూ బ్రెయిలీలో కౌశిక్‌కి రాసిన ఉత్తరాన్ని

ఒంటరించి, ఆతనికి తెలిసిన విషయాన్నంతా విడమరచి చెప్పింది. ఏదిటులే విషయాన్ని నిర్ధారించుకుని ఒక విలేకరిని పిలిచి ఆమె ఇంటర్వ్యూని తీసుకోమని చెప్పాడు. ప్రియ ఆతనికి తెలిసినదంతా చెప్పింది.

బుల్లెట్ వెళ్ళినంతటి పొట్టు కవరున్న టెలిఫోన్ టూస్విచ్ స్థానభ్రంశం చెందిన ఇంటర్నల్ ఛాంబర్‌లో టెలిఫోన్ వారికి సంబంధం ఉన్న సంగతి భార్గవ ఇప్పుడు గమనించాడు. ఆతడు కృత్రిమంగా తయారుచేసిన వాతావరణం పాడయ్యింది. ఆ పాడయిన ఛాంబర్‌లోని పదార్థాన్ని ఫోటో తీసాడు భార్గవ. ఆతడికి ఉండలు సన్నటి తీగెలు కనిపించాయి. భార్గవకి తను చూస్తున్నది కలో, నిజమో అర్థం కాలేదు. వాటిని మళ్ళీ మళ్ళీ ఫోటోలు తీసాడు. ఇష్టేబాట రెండుగా విడిపోవడం క్రోమోజోములు దారాల్లా ఏర్పడటం, అవి చెరోవైపుకి చేరుకోవడం, నెమ్మదిగా ఆ కణం రెండుగా చీలిపోవడం- చీలిన ఆ రెండు కణాలచుట్టూరా తిరిగి పరిపూర్ణమయిన పొర ఏర్పడటం చూసాడు భార్గవ. ఆతడికి ఆనందంతో నోట మాట రాలేదు. శేఖర్‌కి విషయం సంగతి చెప్పాడు.

భార్గవ తిరిగి తన పనిని కొనసాగించాడు. ఫాంటమ్ అస్త్రంలోని వాక్యూమ్-ట్రై-ఆఫ్ చేసి, వేర్వేరు చిత్రాల్లో, వేర్వేరు వాటి ఉష్ణోగ్రతల్లో ఉంచి, కార్సినోజెన్ ను పరిశోధన చేసాడు. సరిగ్గా రెండు గంటల తర్వాత అతడి ప్రయత్నం ఫలించి ఇరవైవయాడు కణాల క్రోమోజోమ్స్ లో పరిపూర్ణమైన కేన్సర్ సెల్ తయారయింది. 'మామూలు కణానికి, కేన్సర్ కణానికి తేడా ఏమిటో వివరించమంటాడు' కౌశిక్. ఇప్పుడు భార్గవ 'నేను కనుక్కున్న ఈ 'ఫ్యూచర్' కేన్సర్ కణం ఒక ఆరోగ్యవంతమైన శరీరంలోకి ప్రవేశపెడితే అక్కడి మ్యాటిజనెగా పనిచేసి ఊహించని వేగంతో వ్యాప్తి చెందుతుంది. ఇప్పుడా శరీరంలోని ఇంటర్ ఫెరాన్ని దాని రోగికి ఎక్కించి యుద్ధానికి సిద్ధం చేయటమే కాన్సర్ కి మందు ఇదా నేను కలుపుకున్న ఇమ్యూనో థెరపీ అని ఉంటాడు. తన పరిశోధనని పరిశీలించడానికి జంతువులు లేవని ఇప్పుడు గమనించాడు భార్గవ.

భార్గవ దెబ్బని మరచిపోని రఘోత్తమ ఎలాంటి గొడవా లేకుండా అతడిని హత్య చేయాలని అనుకున్నాడు. అతడు భార్గవ వాళ్ళ రూమ్ కి ఉన్న

వెంటిలేటర్లని గమనించాడు. రఘ్నాఫ్ వెంటిలేటర్ క్రిందుగా అమర్చబడిన నిచ్చెన ఎక్కుతుండగా, వసుమతి మెల్లగా భార్గవ దగ్గరికి వెళ్ళి వారిని భారత్ వెనక్కి తోసింది. ఘాట్ చెయ్యాలని పైకి ఎక్కిన రఘ్నాఫ్‌కి గది నిర్మానుష్యంగా కనిపించి స్టనువయ్యాడు. వసుమతి తోపలికి వెళ్ళిన విషయం యస్సు చెప్పాడు.

లోపల భార్గవ భారత్‌కి జరిగిన విషయం అంతా వివరిస్తాడు. రఘ్నాఫ్ ఏం చెయ్యాలనుకున్నదో వారికి చెప్పింది. వసుమతిలో నిజమైన 'భారత్' కనిపించింది భార్గవకి. భార్గవ చెప్పిందంతా విని ఎలాగైనా పాపని బ్రతికించమని కోరింది. ప్రయోగానికి జంతువులు కావాలని భార్గవ అంటాడు. జంతువుకి ఇవ్వాల్సిన ఇంజక్షన్ ఇస్తే తను తీసుకుని వెళ్ళి బయట జంతువులకి ఇస్తానని, లేకపోతే ఆలస్యం జరిగే ప్రమాదం ఉందని అంటుంది వసుమతి. అక్కడే నైట్రోజనలో భద్రపరచిన స్టెమ్‌ప్లాజ్ (కొన్సర్విస్)తో బయోకెమికల్ కలిపి ఇంజక్షన్ సిద్ధం చేసి భారత్‌కి ఇచ్చాడు భార్గవ. లైటార్పితో లాబ్

బయటికి వెళతానని అంటుంది కాని తెలివిపోగానే ఆ ఇంజెక్షన్ని తన శరీరంలోకి ఎక్కించుకుంటుంది. విషయం తెలిసి భార్గవ కుమిలిపోతాడు. ఒకవైపు నిస్సహాయత, మరోవైపు ఉక్రోషం ఏం చెయ్యాలో తోచని స్థితి భార్గవని ఆవరించాయి. నిర్ణయాన్ని తీసుకోవడంలో ఆలస్యం చేసి ప్రార్థనని దూరం చేసుకోవద్దని వేడుకుంటుంది వసుమతి.

ఆరోజు ప్రియ ఇచ్చిన ఇంటర్వ్యూ ఒక బాంబులాగా పేలింది. కలకల మొదలయ్యింది. ఆరోగ్యశాఖామంత్రి ఎన్విరాన్మెంట్ కంట్రోల్ అండ్ రీసర్చ్ డైరెక్టర్ని పిలిచి సామ్సన్స్ కంపెనీ నుంచి వచ్చే వాయువుని పరీక్షచేసి రెండురోజుల్లో తనకి రిపోర్టు పంపమని ఆదేశాలిచ్చాడు. కపాడియా ఇనిస్టిట్యూట్ పేటెంట్ చేసేసినా, కాన్-కార్బ్ ఫార్ములాని పునః పరిశీలించవలసిందిగా డ్రగ్ కంట్రోలర్ని ఆదేశించవలసిందని కేంద్రానికి రికమెండ్ చేసాడు.

తన ఇంటర్వ్యూ జనంలో ఎంత సంచలనం కలిగిస్తోందో తెలియని ప్రియ డి.ఐ.జి. దగ్గరికి వెళ్లింది. అప్పటికే ఆమె ఇంటర్వ్యూని చదివేసి ఉన్నాడు

ప్రియతో ఇన్స్టిట్యూట్‌కి బయలుదేరాడు.

జరిగినదానికి బాధపడి ప్రయోజనం లేదని గ్రహించి భార్గవ్ తిరిగి తన పరిశోధనలో మునిగిపోయాడు. ఇమ్యూన్ RNAలను కలిగి ఉన్న టి-లింఫోసైట్స్‌ని తయారుచేయడానికి ఆయత్తమయ్యాడు. ప్రసన్న శరీరంలోని రక్తంలోంచి నియోప్లాస్టిక్ కణాన్ని వేరుచేసి తన శరీరంలోకి ఎక్కించుకున్నాడు. కొంచెంసేపు అయ్యాక తన శరీరంలోంచి రక్తాన్ని బయటికి తీసి అందులోంచి టి-లింఫోసైట్స్‌ని వేరు చేసి అవి ఇమ్యూన్ RNAలు కలిగి ఉన్నాయని పరీక్షించి సంతృప్తి పడ్డాడు. ముందే తయారుచేసి పెట్టుకున్న మోనోక్లోనల్ యాంటీబాడీస్‌నూ, వసుమతి శరీరంలోంచి తీసిన యాంటీబాడీస్‌ని కలిపి సింథసైజ్ చేసాడు. ఇప్పుడు వచ్చిన ఆ కషాయ వర్ణంతో కూడిన చిగురురంగు ద్రవపదార్థానికి 'వి- ఇమ్యూనోకైన్' అని పేరు పెట్టాడు. 'వి' అంటే వసుమతి అని అనుకున్నాడు. ఆ ద్రవాన్ని విడికాన్సర్ కణాలకి కమ్యూనికేట్ చేసి ఫ్లోరిసెంట్ మైక్రోస్కోప్ క్రింద పరీక్షించాడు. కేన్సర్ కణం విడిపోయి అందులోని 'గాల్గి' పదార్థం నాశనం కాకుండా మరొక యాంటీబాడీస్‌గా తయారయి పక్కనున్న మరో

కేన్సర్ కణాన్ని నాశనం చెయ్యడం గమనించాడు. ఈ రకమైన రెమెడీవల్ల, కాన్సర్ కణాలకన్నా, వాటితో యుద్ధం చేసే కణాల సంఖ్య వేగంగా పెరుగుతుంది. దాన్ని కూతురికి ఇంజెక్ట్ చేస్తాడు భార్గవ. చెయ్యవలసింది అయిపోయిందని చెప్పి భార్గవ తలుపులు తెరుస్తాడు. వారికి సరిపెట్టిన రక్షణని ఆపుతాడు డి.ఐ.జి.

డాక్టర్ మహేంద్ర భార్గవని అభినందిస్తాడు. ఆన దగ్గర వచ్చిన కంకణాలని నిరాకరిస్తాడు భార్గవ. ప్రార్థన కోలుకుంటుంది. ఇదే క్షణంలో వసుమతి మరణానికి చేరువవుతుంది.

ఉపసంహారం

ప్రార్థన డాక్టర్ అవుతుంది. 'సెరిబ్రల్ హెమరేజ్‌కి వాడే మందు ఎంత వరకు పనిచేస్తుందో తెలపదని' ఆంద్రూతో అంటుంది. 'చరిత్ర, పునరావృత్తమయిందని' అంటాడు. కౌశిక్ ఫోన్ చేసి భార్గవ వాళ్ళని డిన్నర్‌కి ఆహ్వానిస్తాడు. ఈ పదిహేను సంవత్సరాలలో మనిషి ఎన్ని అవయవాల్ని సృష్టించగలిగాడు. కాని 'రోగాన్ని' మాత్రం ఎదుర్కోలేక పోతున్నాడని బాధపడతాడు.

# ఫీవర్, ప్రార్థన నవలల్లోని భేద, సామ్యాలు :

రాబిన్ కుక్ 'ఫీవర్' నవలను అనుసరించి 'ప్రార్థన' నవల రాసినట్లు రచయిత స్వయంగా చెప్పుకున్నాడు. అంతరిక చైతన్యంలోను, బాహిర ఇతివృత్త నిర్మాణంలోనూ కూడా ఇంగ్లీ నవలని అనుసరించాడు రచయిత వీరేంద్రనాథ్. నిజాయితీతో పరిశోధన చేసే శాస్త్రజ్ఞులకి, శాస్త్రపరిశోధనా రంగాన్ని కూడా వ్యాపారరంగంగా మార్చాలనుకునే స్వార్థ పూరిత వ్యాపారస్తులు అడ్డుతగులుతూనే ఉంటారు. ఈ విషయం ప్రపంచ చరిత్రనిండా, ప్రపంచ సాహిత్య చరిత్రలోనూ ఎన్నో రూపాలలో కనిపిస్తూనే ఉంది. అలాగే డబ్బుకోసమో, కీర్తికోసమో కాక పరిశోధన చెయ్యాలనే పరిశోధనచేస్తూ ఫలితం ఫలించినప్పుడే పరమానందాన్ని పొందే శాస్త్రజ్ఞులూ ఉన్నారు.

అలాంటి శాస్త్రజ్ఞుల కారణంగానే విజ్ఞానశాస్త్రం ఇప్పటి వరకూ ఇంత ముందుకు సాగింది. అలాంటి ప్రతిభావంతుడైన శాస్త్రజ్ఞుడికి పరిశోధనారంగంలో వ్యాపారవేత్తలతో ఎదురయిన సంఘర్షణ ఈ నవలలోని అంతరిక చైతన్యం ఈ అంతరిక చైతన్యాన్ని యథాతథంగా అనుసరించాడు

యండమూరి వీరేంద్రనాథ్.

బాహిరమైన ఇతివృత్త నిర్మాణంలోనూ అనుసరణ కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. అయితే ఇది పూర్తిగా అనువాద ప్రాయంగా లేదు. తెలుగుదేశానికి, తెలుగు వాతావరణానికి తగినట్లుగానూ, ఔచిత్యం దృష్ట్యానూ కొన్ని మార్పులు, చేర్పులు చేసాడు రచయిత. అందులో మొదటిది, ప్రధానమైనది 'వసుమతి'కి ప్రాణసమమైన ఎంతో అభిమానం ఉందని గుర్తించిన తరువాతనే భార్గవ ఆమెను వివాహం చేసుకోవటం. ఆంగ్లనవలైన 'ఫీవర్'లో చార్లెస్ 'కాథరిన్'ను కోరి వివాహం చేసుకున్నాక ఆమె మంచిది అవటం కారణంగా సవతిపిల్లల్ని తల్లిలా ఆదరించింది. వీరేంద్రనాథ్ చేసిన మార్పు నాయకుడిపాత్రకు ఎంతో ఔచిత్యం చేకూర్చేదిగా ఉంది.

రెండవది సల్ఫా-2తో కూడిఉన్న కాన్వే-మ్యాగ్ మందును తప్పుల ఫార్ములాతో ప్రకటించి ఎక్కువధర నిర్ణయించిన సందర్భం. ఈ మార్పు విజ్ఞానాత్మకంగా ఉంది. కొంత సినిమాటిక్ కల్పనలకు అస్కారమిచ్చింది. 'కేశిక' పాత్ర తెలుగునవలలో పూర్తిగా రచయిత కల్పన. ఈ పాత్ర ద్వారా తెలుగు నవలలో రచయిత కథానాయకుడిలో

ఆత్మవిశ్వాసాన్ని పెంచడానికి ఉపయోగించుకున్నాడు.

రెండు నవలల్లోనూ ఒక కంపెనీ జబ్బు రావడానికి కారణమయ్యింది. ఇంగ్లీ నవలలో లాబెల్లో మందును కనిపెడితే, వేరే మరొక ఫాక్టరీలోంచి విడుదలయ్యే వ్యర్థపదార్థం నదిలో కలవడం మూలంగా క్యాన్సర్ వ్యాపిస్తుంది. తెలుగు నవలలో మందుల తయారయ్యే ఫాక్టరీలోనో, ఆ మందు తయారయ్యే విధానంలోనో రోగాన్ని కలుగజేసే గ్యాస్ కూడా విడుదల అవుతుంది. అమెరికాలోని అధికార యంత్రాంగం చూపిస్తున్న నిర్లక్ష్యమంటే భారతదేశంలోని అధికార యంత్రాంగం చూపిస్తున్న నిర్లక్ష్యం మరింత ఎక్కువ అని చూపడానికి ఇలాంటి కల్పన చేసి ఉండవచ్చు.

కథానాయకుడు ఆత్మహత్యకు పాల్పడటం చూపించారు రచయిత. ఇది మూలంలో లేదు. ఈ కల్పన వల్ల పాత్రపోషణ కొంచెం బలహీనపడింది. కథానాయకుడు ధైర్యంగా, నిబ్బరంతో జీవితాన్ని ఎదుర్కొనే విలువైనవాడు ఇలాంటి పని చేయడు.

ఫాక్టరీ విడుదల చేసే గ్యాస్ వల్ల క్యాన్సర్ వ్యాపిస్తోందని కాలనీవాళ్ళకి చెప్పే గలాటాలో

ఆపర్చి వేపళ్లు పోగొట్టుకున్నట్టు చిత్రించారు. ఇది కూడా మూలంలో లేని కల్పన. ఈ కల్పన వల్ల రచనకి లాభించేదేమీ లేదు. అదిగాక, ఆపర్చి వేపళ్లు లేకపోతే శాస్త్రవేత్త ఏ మాత్రం తన పరిశోధనలో ముందుకు సాగలేడు. శాస్త్రీయ పరిశోధన గురించి సమగ్రమైన అవగాహన లేకుండా చేసిన కల్పన.

క్లైమాక్సులో పోలీసులు, కోర్టులు కథానాయకుడి ఇంటిని చుట్టుముట్టినట్టు ఆంగ్ల నవలలో ఉంది. పోలీసులు ఒక్కసారి కూడా కథానాయకుడి ఇంటి ప్రక్క పిస్తోలు పేల్చకపోవడానికి కారణం అతడితోపాటు భార్య, పిల్లలు ఉన్నారని.

తెలుగు నవలలో కథానాయకుడు లాబులోని తన గదిలో ప్రయోగం కొనసాగిస్తుండగా పోలీసులు, కోర్టులు చుట్టుముట్టినట్లు రాశారు. బహుశా భారతదేశంలోని పోలీసులు ఒకవ్యక్తి భార్యాబిడ్డల ప్రాణాలకంటే లాబ్ యజమాని ఆస్తిపాస్తులకే ఎక్కువ విలువ ఇస్తారని అభిప్రాయంతో రాశారు.

ఆంగ్లనవలలో లేని కల్పన కథానాయకుడి భార్య చనిపోవడం. 'నేను - నా ఇల్లు - కుటుంబం' అని

సెంటిమెంటుతో ఉండే పాత్ర గనుక ఆమెకి అలాంటి ముగింపు ఇచ్చాడేమో రచయిత. కథకి ఈ కల్పన అంతగా అవసరమున్నట్టు తోచదు.

రెండు నవలల ఇతివృత్తాలను సంగ్రహంగా ఇవ్వటం వల్ల స్పష్టంగా కనిపిస్తున్న అనుసరణని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు.

తెలుగు నవల ఆంగ్లనవలని అనుసరించిందనటానికి నిదర్శనంగా కనిపిస్తున్న ఈ క్రింది వాక్యాలని గమనించండి.

1. కథానాయకుడికి కేన్సర్ నివారణ మందుపై నమ్మకం లేక, దాని గురించి పరిశోధన చేయటం అనవసరం అని అనుకుంటున్న సందర్భంలోని వాక్యాలు:

"------ 'I'll tell you the biggest reason I can't take over the Cancern project. I don't believe in it!" (ఫీవర్: 37)

"చంపాలాల్ మందు మీద నమ్మకం లేదనుకుంటాం" ------.

"చంపాలాల్ మందు కాదు, ఇతడు కనుక్కున్న కాన్సర్-క్యూర్ మందు. ------" (ప్రార్థన: 6)

2. క్యాన్సర్‌తో బాధపడుతూ ఆస్పత్రిలో ఉన్న పిల్లాడు, తన కూతురు ఒకే తరగతని తెలిపే వాక్యాలు:

"-----. The Schonhauser boy, Tad, was a year older than Michelle, but becuse of the way their birthdays fell, they were in the same class." (ఫీవర్ : 10)

"'మా క్లాస్‌మేటు పడిపోవడం కాదు! తనకూ నాకూ ఫస్టు మార్కులు....చాలా మంచబ్బాయి!' ---" (ప్రార్థన : 26)

3. క్యాన్సర్‌తో బాధపడుతున్న కూతురి క్లాస్‌మేటుని ఆస్పత్రిలోని చూడటానికి కథానాయిక వెళ్ళినప్పటి సందర్భంలోని వాక్యాలు:

"-----. The boy had not moved although his eyes were open." (ఫీవర్ : 44)

"కళ్ళు తెరిచేవున్నా ఆ కుర్రవాడు - వాళ్ళవైపు చూడటంలేదు. ఆ కోమాలాంటి స్థితిలో మెలకువగా ఉంటే, పై కన్ను కొంచె చూస్తుంటాడు. ---" (ప్రార్థన : 80)

4. పాపకి మళ్ళీ పరీక్ష చేయాలని అనుమతి కోరుతూ డాక్టర్ పాప తల్లిని అడుగుతున్న సందర్భంలోని వాక్యాలు:

"We need your permission for a test, - - - -"

"She's in one of the examining rooms. You can see her if you'd like although I'd rather go ahead with this test before you do. It's called a bone marrow aspiration." (ఫీవర్ : 60)

"'లోపల రూములో.... మీరు కావాలంటే చూడవచ్చు. కానీ ఈ ఒక్క పరీక్షా చేసినే మొత్తం అంతా తేలిపోతుంది. ఈ పరీక్షకి మాత్రం మీ సంతకం కావాలి' - - - - - - - -"

"మీరు మాట చెప్తే.... ఎముక లోపల మూలగని పరీక్ష చెయ్యాలి." (ప్రార్థన : 81)

5. కష్టాలలో భయపడిన పాప తండ్రి సాన్నిహిత్యాన్ని కోరుకుంటున్న సందర్భంలోని వాక్యాలు:

"'No!' said Michell difiantly. 'I want my father'." (ఫీవర్ : 63)

"'లేదు.....నాకు నాన్న కావాలి!' అంది నిస్సహాయంగా" (ప్రార్థన : 82).

6. కూతురికి లుకేమియా అని తెలిసిన తండ్రి మనోభావాలు:

"'Is this all some elaborate joke!' snapped Charles, shrugging off Cathryn's hand." (ఫీవర్ : 76)

"—————. 'ఏంటి పైత్యం మీకు? నా మీద ప్రాక్టికల్ జోకు వేస్తారా?...' అంటూ పిచ్చిగా నవ్వబోయాడు. గొంతు గద్గదికమవుతుంది. —————" (ప్రొఫ్థన ; 86)

7. పాపకి ఏ రకమైన క్యాన్సరో డాక్టర్ చెప్తున్న మాటలు

"—————. 'I'am sorry to say but it's acute myeloblastic." (ఫీవర్ :76)

"సారీ భార్గవా. ఐ యామ్ రియల్లీ సారీ - ఎక్యూట్ మైలోబ్లాస్టిక్ లుకేమియా." (ప్రొఫ్థన : 87)

"—————'Her white count is over fifty thousand'." (ఫీవర్ : 77)

"సీరియస్ భార్గవా! ఆమె రక్తంలో తెల్లకణాల కౌంటు 50,000గా వుంది. —————" (ప్రొఫ్థన : 87)

8. తను పరిశోధన ఇవ్వమంటూ కూతురికి తెగనిద్దారేగా

ఎలా చెప్తారని తండ్రి డాక్టర్ని నిలదీస్తున్న సందర్భంలోని వాక్యాలు:

"'A diagnosis of leukemia isn't certain until a bone marrow is done,' he said abruptly.

'It is done', said Dr. Wiley.

'It couldn't have,' snapped Charles. 'I didn't give permission.'

'I did,' said Cathryn, her voice hesitant, fearful she'd done something wrong.

\- - - - - - - - - - - - - - - - -

'I want to see the smears myself'."

(షీవర్ : 77)

"'బోన్ మారో ఆస్పిరేషన్ (ఎముక లోపల మూలగ పరీక్ష) చెయ్యకుండా నా కూతురికి మైలోబ్లాస్టిక్ అని ఎలా నిర్ధారణ చెయ్యగలిగారు?' కోపంగా అడిగాడు.

'ఆ పరీక్ష కూడా జరపబడింది బాల్లా'

'కాని ఆ పరీక్ష చెయ్యటానికి నేను మీకు అనుమతి ఇవ్వలేదు.'

'నేను ఇచ్చాను' అన్న స్వరం పక్కనుంచి వినపడేసరికి భార్య వైపు విసురుగా అటు తిరిగాడు. వినయంతో అప్పు

చూసినప్పుడా నన్ను అనుమానంతో చెదిరి, ఆట బదులుగా మళ్ళీ ఇంకోసారి 'నే-నేను ఇచ్చాను' అన్నది. - - - - - -

'స్లైడ్స్ ఎక్కడున్నాయ్' అని అడిగాడు.

'లాచెలో'

'నేను ఒకసారి చూడాలనుకుంటున్నాను.'" (ప్రార్థన : 88)

9. కూతురు రాత్రంతా ఆస్పత్రిలోనే ఉండాల్సి వస్తుందా? అని అడుగుతున్న సందర్భంలోని వాక్యాలు:

"- - - - - 'Is it true, Daddy?'

Charles's heart leaped in his chest. - - - -

- - - - - - - - - - - - - -

'Is what true?' asked Dr. Wiley casually, - - - -

- - - - .

'Daddy?' pleaded Michelle. 'Is it true I have to stay overnight?'" (శైవర్ : 87)

"- - - - - - 'నాన్న - నిజమేనా' అని అడిగింది.

డాడి గుండె ఒక్క క్షణం ఆగి పోయినట్టుయింది. 'ఏ..... ఏదమ్మా?' అని అడిగాడు.

'నేను ఈ రాత్రి కూడా ఇక్కడే ఉండాల్సి' ఫిర్యాదుల

చేస్తున్నట్టుగా ఉన్నది." (ప్రార్థన : 91)

(10). కేన్సర్ మందు వాడటం వల్ల స్త్రీ వక్షోజాలు పై బాధపడిన సందర్భాలని వ్రాశారు.

"The women resident made a fist and brought it down on Michelle's narrow thorax with a resounding thump that made Cathryn wince.

An extremely young-looking chief resident arrived followed by two others pushing a cart filled crowned with electronic instrumentation." (ఫీవర్ : 155)

'- - - - - ఈ లేడీ డాక్టర్ పాప గుండెల క్రింద పిడికిలి బిగించి 'ఢభ' మని గట్టిగా గుద్దింది. ఆ దెబ్బకి వసుమతి కంపించిపోయింది. హౌస్ సర్జన్ ఇంజెక్షన్ ప్రిపేరు చేసి, చేతికి గుచ్చాడు. ముందుగా వెళ్ళిన నర్సు చక్రాల స్టాండు తోయించుకుని వచ్చింది. - - - - - - - . ముందు వచ్చిన డాక్టరు రెండు ఎలక్ట్రిక్ వైర్లు బిగించు చేయబడి ఉన్న

పాపలను ప్రార్థన పొట్ట వెనుక ఒకటి, రాతిమీద ఒకటి ఉమ్మి 'కార్డిగా వెనక్కి తిరిగింది' అంటూ ప్రెస్ చేసింది. - - - - - (ప్రార్థన : 115)

(11). కథానాయకుడు కేన్సర్ కలుగచేస్తున్న ఫాక్టరీకి వెళ్లి, దొంగతనంగా శాంపిల్ నీరు తీసుకొని వచ్చి, దాన్ని పరీక్ష నిమిత్తం ఇచ్చిన సందర్భంలోని వాక్యాలు.

"I want this water analyzed for contaminants', said Charles out of breath.

- - - - - - - - - - .

"The major contaminant is benzene and it's loaded with it - - - -" (ఫీవర్ : 133, 134)

" - - - - - - . నాకో చిన్న సాయం చేయాలి. ఈ గ్లాస్ ఎనాలిసిస్ చేసి ఏముందో చెప్పాలి."

" మెథైల్ కోలెన్ క్లోరన్ "

" - - - - కాన్సర్ కలుగచేసే ముఖ్యమైన హానికర కార్సినోజన్లలో అన్నిటికన్నా ప్రమాదకరమైన కార్సినోజెన్." (ప్రార్థన : 184, 186)

(12). పాప ట్రీట్మెంట్ కోసం డాక్టర్ అఖిలప్రాశస్త్యమైన

హాని కోరుతున్న సందర్భం

"--------. They have the court award guardianship to the consenting parent. ----"

"-------, but once the legal papers are obtained, guardianship doesn't have to be evoked unless the situation calls for it. But then if Charles tried to take Michele off treatment or even out of the hospital, we'd be in a position to do something about it" (షీవర్ : 168,169)

"ఇప్పుడు జరుగుతున్నది చూస్తుంటే, నా భర్త నిక్షేపమైన నా పాపని ఇక్కణ్ణుంచి తీసుకుపోయేటట్లు వున్నాడు. మీరు నన్ను అపార్థం చేసుకోకండి. నిక్షేపం ఎప్పటికీ వుంటుంది.. ... నిక్షేపంగా వెళ్ళిపోతుందో తెలియని పరిస్థితులలో ట్రీట్‌మెంట్ కష్టం. ----"

"అలా చేస్తే పాపకి మీరే గార్డియన్‌గా లిఖిత పూర్వకమైన ఉత్తరం ఇవ్వాలి." (ప్రార్థన: 122,123)

⑬ క్యాన్సర్‌తో, డాక్టర్ల పరీక్షలతో విసిగిపోయి కన్న

కూతురిని తీసుకుని వెళ్ళటానికి తండ్రి అనుమతి అడుగుతున్న సందర్భంలోని వాక్యాలు:

"Finally Michelle woke. With great effort she lifted her harms and put them around her father's neck. --- ---"

"Michelle looked her into her father's eyes. There was nothing she wanted more. 'Take me with you Daddy, please!' "

(ఫీవర్ : 230)

"పప్పా! నాతో వచ్చేస్తావామ్మా? వచ్చేస్తావా?

ప్రార్థన మాట్లాడలేదు కానీ ఒక్కసారిగా కళ్ళలోకి సంభ్రమం తోసుకురావడాన్ని అతడు గమనించాడు.

'తీసుక వెళ్ళవా నాన్నా! నన్ను తీసుకువెళ్ళవా' అని ఆమె హృదయ విదారకంగా అన్న మాటలు గుచ్చుకున్నాయి!

(ప్రార్థన : 247)

(14). కూతురిని కిడ్నాప్ చేసిన కథానాయకుడిని బయటకు రమ్మని పోలీసులు హెచ్చరిస్తున్న సందర్భంలోని వాక్యాలు!

" 'Martel', boomed the police chief through

the bull, horn, 'I'm warning you, If you don't come out, we'll come in." (ఫీవర్: 270)

"-------- ఇదే సమయాన రఘునాథ్ మైకులో అనౌన్సు చేస్తాడు.

'మిస్టర్ భార్గవా! ఎంతోకాలం మీరలా లోపల ఉండలేరు. వెంటనే బయటికి రావడం మీకు శ్రేయస్కరం. ఐదు నిముషాలు టైము ఇస్తున్నాను. ఈ లోపల బయటికి రాకపోతే లోపలికి స్మోక్ బాంబ్స్ విసరవలసి ఉంటుంది.....'" (ప్రార్థన : 286)

(15). భార్యని, పిల్లలూ, తాను ఒకటే అనుకునే కథానాయకుడి మనోభావాలు :

"------. This is a family affair and I'm part of this family ------"

"This is our family', said Chuck." (ఫీవర్: 253, 289)

"------. వర్షిణి ఇష్టాల్ని మెచ్చుకుంటున్నసారిగా ఆప్యాయతతో కూడిన ఒకలాంటి భావం అతడిలో కలిగింది. ఎంతయినా తానూ, తామూ ఒకటే!

తమదైన కుటుంబం!" (ప్రార్థన : 306)

16. పరిశోధనకి తమనే జంతువుగా భావించిన సందర్భంలోని వాక్యాలు :

"'Not true,' said Charles. 'I have one large experimental animal, Me!" (ఫైవర్ : 249)

"అవునండీ, ఒకటి ఇక్కడ ఉంది - అన్నిటికన్నా పెద్దజంతువు నేనే!" (ప్రార్థన : 317)

ఈ వాక్యాలన్నీ తెలుగు నవల 'ప్రార్థన' ఆంగ్లనవల 'ఫీవర్'ని అనుసరించిందని నిరూపిస్తున్నాయి. మొత్తంమీద ఇది సమాజానికి ఉపకరించే అనుసరణ నవల.

# ప్రకరణం - ఐదు

## ఆంగ్లనవలలను అనుసరించిన వ్యాపార నవలలు

ఆధునిక సాహిత్యంలో తెలుగు నవలాప్రక్రియ ఇంగ్లీ ప్రభావంతో వికసించింది. చారిత్రక, హస్యాద నవలలతో మొదలైన తెలుగు నవల వ్యాపార నవలగా ఎదిగింది. వ్యాపార నవలల పరిశీలన నిష్పాక్షికంగా మాత్రమే జరిగింది. వ్యాపార సాహిత్యం ఆదినుంచీ మనకి కొత్తది కాదు. నన్నయ్యని కాలం నాటినుంచి వచ్చిన చంపూకావ్యంలో సహితం వ్యాపారధోరణిలో ఉన్న ప్రబంధ కావ్యాలు లేకపోలేదు. అవి ఈనాటి తెలుగు పాఠకులకి సులభగ్రాహ్యం కాకపోవడం వల్ల ఆయా ప్రబంధాలలోని వ్యాపార లక్షణాలను పాఠకలోకం అంతగా గమనించ లేకపోయింది. పద్య (చంపూ) రూపంలో ఉండటం వల్లనో శుకసప్తతిలాంటి గ్రంథాలు కూడా వ్యాపార సాహిత్యంగా పేర్కొనకుండా శిష్టసాహిత్యంలో ఒక భాగంగా చెప్పడం జరిగింది. అంతేకాక ఆనాడు ముద్రణయంత్రం లేకపోవడం వల్ల రచనలు ఎంత ఎక్కువగా ప్రతులు రాయడం జరిగితే అంత ఎక్కువగా ఆర్థిక పరమైన లబ్ధి రచయితకు కలగటం జరగలేదు. కనుక ఆ కాలంనాటికి వ్యాపార సాహిత్యం అనే పదానికి అర్థం లేదు. ఆ కాలంలో ప్రజలు ఏనాడూ సాహిత్య విలువలు

కాదు. కేవలం ఒక రాజు లేదా ఒక వణిక్పుంగవుడు, లేదా మంత్రి, ఒక సేనాధిపతి మాత్రమే సాహిత్యాన్ని పోషించేవారు. పోషించేవారిని బట్టి సాహిత్యం ఆధారపడి ఉంటుంది. కనుక ఆ కాలంనాటి సాహిత్యం సమాజాన్ని పూర్తిగా ప్రతిబింబించలేకపోయినా, అవి సాహిత్యాన్ని పోషించే ప్రభువుల లేక ప్రభుత్వాల వర్ణనలకు, స్తోత్ర పాఠాలకు పరిమితం చేయడం జరిగింది. అయితే అసంకల్పితంగా సమాజస్వరూపం ఈ రకమైన సాహిత్యాల్లోకి కూడా రాకమానలేదు. కాని ప్రజల కోసమే ఏ కళా రచన చేయలేదు.

ఆధునిక కాలంలో రాజులు లేరు. ముద్రణాయంత్రం వచ్చింది. ఈనాడు సాహిత్యపోషకులు ప్రజలే అయినా దాని నిర్ణయాధికారం మాత్రం వ్యాపారస్తులదే. అంటే ప్రచురణకర్తలదే. రచయితలకు ప్రచురణకర్తలు "అమ్ముడుపోయిన" పుస్తకాల ప్రతుల ఆధారంగా పారితోషికం చెల్లించే పద్ధతి అమలులోకి వచ్చింది. ఈ రకంగా వ్యాపారసాహిత్యం మంచి ప్రచారంలోకి వచ్చింది. అత్యంత ప్రాచీనకాలం నుంచీ సామాజిక వ్యవస్థలో ధనానికున్న ప్రాధాన్యం కాదనలేనిది.

ఆధునిక యుగంలో ధనానికి మరింత ప్రాధాన్యం పెరిగింది. అధికార యంత్రాంగం డబ్బుతో కొనదగినదిగా మారటం వల్ల ఆధునిక వ్యవస్థలో ధనానికున్న ప్రాధాన్యం పెరిగి ఉండవచ్చు. ( ఒకనాటి వ్యవస్థలో అధికారం వంశపారంపర్యంగా వచ్చేది ) ఇన్ని కారణాల వల్ల ఎన్నెన్నో పారితోషికం పొందటం కోసం ఎన్నెన్నో సంఘంలో ప్రజలు అవస్థలు పడుతున్నారో అలాంటి రచనలు చేయడానికి రచయితలు కుతూహల పడటంలో ఉంటున్నారు. నేటికీ వ్యాపార నవలలకు ఆదరణ లభిస్తుంది. వ్యాపార నవలలను ప్రచురించే వారు, ఆదరించే వారు ఉన్నంత వరకు ఇలాంటి నవలలు వస్తూనే ఉంటాయి.

సిడ్నీ షెల్డన్ రచించిన 'ఇఫ్ టుమారో కమ్స్' అనే నవలను అనుసరిస్తూ తెలుగులో వేరు వేరు కాలాలలో రెండు వ్యాపార నవలలు వచ్చాయి. అవి కొమ్మనాపల్లి గణపతిరావు రాసిన ది రైటర్, హర్నిదేవర రామమోహనరావు రాసిన నైవేష. ఈ నవలల ఇతివృత్తం క్రింది విధంగా ఉంది.

1. ఇఫ్ టుమారో కమ్స్.
2. ది రైటర్
3. నైవేష.

# సిడ్నీ షెల్డన్ 'ఇఫ్ టుమారో కమ్స్' - కథా సారాంశం.

న్యూ ఆర్లీన్స్ (New Orleans)లో డోరిస్ ఆత్మహత్యతో కథ మొదలవుతుంది. ఫిలడెల్ఫియాలో బాంక్‌లో పనిచేస్తున్న కూతురు ట్రేసి విట్నీతో మాట్లాడిన తరువాత డోరిస్ తుపాకితో కాల్చుకుని చనిపోతుంది.

తను ప్రేమించిన చార్లెస్ గురించి ఆలోచిస్తూ, వర్షంలో తడుస్తూ బాంక్‌కి చేరుకుంటుంది. 8.30 ని॥లకి గాని ఫిలడెల్ఫియా ట్రస్ట్, ఫిడెలిటీ బాంకు తలుపులు తెరుచుకోవు. బాంక్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అయిన క్లారెన్స్ డెస్మండ్ (Clarence Desmond) తలుపులు తెరుస్తాడు. బాంక్ సెక్యూరిటీ సిగ్నల్ వారానికి ఒకసారి మారుతుంది. డెస్మండ్ బాంకులోని ప్రతి అంగుళాన్నీ పరీక్ష చేస్తాడు.

ట్రేసి కేబుల్-ట్రాన్స్‌ఫర్ డిపార్ట్మెంట్‌కి ఇన్‌ఛార్జిగా ఉంటుంది. ఒక బాంక్ నుండి మరో బాంకుకి, ఒక దేశం నుండి మరొక దేశానికి డబ్బు మార్పిడి ఇదివరకు తపాలాశాఖపై ఆధారపడి, జాప్యం జరిగేది. కంప్యూటర్స్ వచ్చాక పని సులభతరం అయింది.

కంప్యూటర్ ట్రాన్స్‌ఫర్స్ ద్వారా వేరే బాంక్‌కి పంపించడం, ఒవర్‌సైట్ ట్రాన్స్‌ఫర్స్‌ని కంప్యూటర్స్ నుండి తీసుకోవడం ట్రెసి పని. ఈ పని మొత్తం కోడ్‌లో జరుగుతుంది. కోడ్ ప్రతిసారి మారుతుంది. ప్రతిరోజూ మిలియన్స్ ఎలక్ట్రానిక్ డాలర్స్ ట్రెసి చేతులమీదుగా వెళుతుంది.

చార్లెస్ పరిచయం అయిన సంఘటన ట్రెసికి గుర్తుకువస్తుంది. చార్లెస్ ఫినాన్షియల్ Symposium కి గెస్ట్ స్పీకర్‌గా వస్టాన్‌హోప్ III కి వచ్చినప్పుడు ట్రెసికి పరిచయం అయ్యాడు. అతడు ఫిలడెల్ఫియాలో ఉన్న ఒక ప్రాచీన ధనిక కుటుంబానికి చెందినవాడు. ట్రెసి పెళ్ళికాకుండానే గర్భవతి అవుతుంది. ఆ విషయం చార్లెస్‌కి చెప్తుంది. వచ్చే శుక్రవారం ట్రెసి తన తల్లిదండ్రులతో డిన్నర్‌కి తీసుకువడానికి ఆమెని ఒప్పిస్తాడు.

బాంక్ గార్డు డిపాజిట్, విత్‌డ్రా స్లిప్పులను టేబుల్‌పై పెట్టి వెళ్ళిపోతాడు. రెగ్యులర్ ఖాతాదారులకి మాగ్నటిక్ కోడ్ ఉన్న డిపాజిట్ స్లిప్పులను ఇస్తారు. కొందరు తమ మాగ్నటిక్‌డ్ స్లిప్పులను మరచిపోయి వచ్చి బాంకులోని స్లిప్పులను ఉపయోగిస్తారు. ట్రెసి బాంక్ పనిలో నిమగ్నమై ఉంటుంది.

ప్రతి వైర్ ట్రాన్స్‌ఫర్‌ని రెండుసార్లు చెక్ చేసి, సరియైన కోడ్ ఉందని నిర్ధారించుకుంటుంది.

1గం॥కి డెస్మండ్ ట్రేసిని తన చాంబర్‌కి పిలిపిస్తాడు. చార్లెస్‌ని పెళ్ళి చేసుకోబోతున్నట్టు విన్నానని ట్రేసితో అంటాడు. ఎవరికి చెప్పకుండానే విషయం ఎలా తెలిసిందా అని ఆశ్చర్యపోతుంది. హనీమూన్ నుండి తిరిగి వచ్చేసరికి ప్రమోషన్ సిద్ధంగా ఉంటుందని డెస్మండ్ అనగానే ట్రేసి సంతోషిస్తుంది.

ట్రేసి చార్లెస్ తల్లిదండ్రులను కలుస్తుంది. వారిని కలవడానికి ముందు ట్రేసి భయపడుతుంది. వారు ట్రేసిని ఎక్కడ పుట్టావు? తల్లిదండ్రులు ఎవరు? లాంటి ప్రశ్నలు వేస్తారు. ట్రేసి భయపడకుండా సమాధానాలు ఇస్తుంది. వారు చార్లెస్-ట్రేసిల వివాహానికి ఒప్పుకుంటారు. ట్రేసిని చార్లెస్ ఆమె అపార్ట్‌మెంట్ దగ్గర వదిలేస్తాడు.

రాత్రి 2.30ని॥లకి ట్రేసికి ఫోన్ శబ్దంతో మెలుకువ వస్తుంది. ఇంత రాత్రి ఎవరు ఫోన్ చేసారా అని ఆశ్చర్యపోతూ రిసీవర్ ఎత్తుతుంది. న్యూ ఆర్లీన్స్ పోలీస్ డిపార్ట్‌మెంట్ నుండి మిల్లర్ ఫోన్ చేసి ట్రేసి తల్లి ఆత్మహత్య చేసుకుందని చెప్తాడు. ట్రేసి

దుఃఖిస్తుంది. వెంటనే విమానంలో న్యూ ఆర్లీన్స్‌కి వస్తుంది. అక్కడి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కి చేరుకుంటుంది. చనిపోయిన తల్లి తన పేర వ్రాసిన ఉత్తరాన్ని చదువుతుంది. ఇక ఒంటరి బ్రతుకు తప్పదని తలచుకుని ట్రేసి బాధపడుతుంది. గార్డెన్ డిస్ట్రిక్ట్‌లో ఉన్న తన 'విక్టోరియన్ బంగళా'కి వస్తుంది. ఎన్నో జ్ఞాపకాలు ఆ బంగళాతో ముడిపడి ఉన్నాయి. గేటుకి 'ఫర్ సేల్' అనే బోర్డు వ్రేలాడుతూ ఉండటం చూసి ట్రేసి ఆశ్చర్యపోతుంది. ఇల్లంతా ఖాళీగా ఉండటాన్ని చూసి మరింత ఆశ్చర్యపోతుంది.

'ఆటోమొటివ్ పార్ట్స్' కంపెనీ ఫోర్‌మెన్ అయిన ఓటో (Otto Schmidt) ట్రేసి దగ్గరికి వస్తాడు. తల్లి చనిపోయిన కారణం చెప్పమని అతడిని కోరుతుంది. 'జో రొమానో' (Joe Romano) అనే అతను కంపెనీని కొనుక్కుంటానని నమ్మించి, అప్పులు మిగిల్చి మోసం చేసాడని, జైలుకు వెళ్ళ వలసినదని తెలిసే ఆత్మహత్య చేసుకున్నదని' ఓటో చెప్తాడు. జో రొమానో ఆంథోనీ ఆర్సెట్టి (Anthony Orsatti) గురించి పనిచేస్తాడని, ఆంథోనీ న్యూ ఆర్లీన్స్‌ని పాలిస్తాడని, అతడు చాలా పరపతి గలవాడని' కూడా వివరిస్తాడు. ట్రేసి రొమానో

ని కలుసుకోవాలని నిర్ణయించుకుంటుంది. 'ఇతని జోలికి పోవద్దని' బెదిరి హెచ్చరిస్తాడు.

ట్రేసీ ఇల్లువదిలి న్యూగేట్ వీధిలో ఉన్న చిన్న హోటల్లో బస చేస్తుంది. ఒకసేమంటకి ఫోన్ చేసి 'సెలవు పొడిగించమని' కోరుతుంది. చార్లెస్‌కి ఫోన్ చేసి 'తల్లి మరణించిన విషయం చెప్పి, సోమవారం తిరిగి ఫిలడెల్ఫియాకి వస్తానని' అంటుంది.

రోమనో జాక్సన్ స్క్వేర్‌కి దగ్గరలో ఉన్న ఎస్టేట్‌లో ఉంటాడని తెలుసుకుంటుంది. ఇతడిని భయపెట్టించాలని ఉద్దేశ్యంతో ఒక ఉపాయాన్ని కొంటుంది. షాప్ ఓనరు పేరు అడిగితే 'జాన్ స్మిత్' అని చెప్తుంది. అక్కడి నుంచి ట్రేసీ జాక్సన్ స్క్వేర్‌కి వస్తుంది. ముగ్గిడగా, యూనివర్సిటీ ప్రొఫెసర్‌లా కనిపిస్తున్న ఇతడిని చూసి 'తల్లి మోసపోవడంలో ఆశ్చర్యంలేదని' అనుకుంటుంది. ఇతనికి తాను డోరిస్ కూపరిగా పరిచయం చేసుకుంటుంది. రోమనో ఆల్కహాల్ తాగుతుంటాడు. 'తన తల్లి దోషి అని కోర్టు నమ్ముతుందని, ఆమె నిర్దోషిత్వాన్ని నిరూపించడానికి కంపెనీని మోసం చేసిన విషయాన్ని పేపరులో రాసి ఇవ్వమని' అడుగుతుంది. రోమనో ఒప్పుకోడు.

ఇప్పుడు త్రేసి తన బ్యాగ్‌లో నుండి తుపాకిని తీసి ప్రాణ్ ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరిస్తుంది. తుపాకిని చూసి భయపడిన రామనా మాటల్లో పెట్టి ఆమె దగ్గరికి వచ్చి గ్లాసులోని ద్రవాన్ని కళ్ళల్లోకి చల్లుతాడు. కంగారులో త్రేసి తుపాకి వదిలేస్తుంది. రామనా త్రేసిని పట్టుకుంటాడు. ఆమె అందాన్ని ఆస్వాదిస్తు ఆమెని మానభంగం చేయడానికి ప్రయత్నిస్తాడు. 'తనని వదిలిపెట్టమని' త్రేసి వేడుకుంటుంది. రామనా వినిపించుకోడు. ఆ గలాటాలో త్రేసి చేతికి తుపాకి దొరుకుతుంది. త్రేసి వెంటనే ఏమీ ఆలోచించకుండా తుపాకీ పేలుస్తుంది. రామనా గాయపడతాడు. రక్తాన్ని చూసి త్రేసి గాభరా పడుతుంది.

రామనాని కాల్చినందుకు 'క్షమాపణ' కోరుతుంది. రామనా అంబులెన్స్‌కి ఫోన్ చేయమని వేడుకుంటాడు. త్రేసి అంబులెన్స్‌కి ఫోన్ చేసి, ఇక్కడి నుండి బయట పడుతుంది. నేరుగా ఎయిర్‌పోర్టుకి వస్తుంది. భయం ఆమెని వెన్నాడుతూనే ఉంటుంది. ఏది జరగకూడదని అనుకుంటుందో అదే జరుగుతుంది. పోలీసులు వచ్చి ఆమెని అరెస్టు చేస్తారు.

ట్రేసిని న్యూ ఆర్లెన్స్‌లోని వెస్ట్‌బాంక్‌లో ఉన్న అల్జియర్స్ డిస్ట్రిక్ట్ పోలీస్‌స్టేషన్‌కి తీసుకుని వస్తారు. ట్రేసి చార్లెస్‌కి ఫోన్ చేయడానికి ప్రయత్నించింది. కాని విఫలురాలవుతుంది. మరుసటి రోజు ట్రేసిని కోర్టులో హాజరుపరుస్తారు. ట్రేసి పై 'రోమనో ఇంట్లో రెనియర్ పెయింటింగ్‌ని దొంగతనం చేసి, అడ్డుపడిన రోమనోని చంపడానికి ప్రయత్నించిందని' నేరం మోపుతారు. ట్రేసి చెప్పేది ఎవరూ వినిపించుకోరు. ఆమెకి బెయిల్ కూడా దొరకదు.

ట్రేసి తరఫున వాదించడానికి ప్రభుత్వం పెర్రీ పోప్ అనే లాయర్‌ని నియమిస్తుంది. పెర్రీ పోప్ సెల్‌లో ఉన్న ట్రేసిని కలిసి 'జరిగిన విషయాన్నంతా' చెప్పమంటాడు. ట్రేసి జరిగింది చెప్తుంది. 'ఊరు మొత్తం ఆంథోనిదని, అతని ఆర్గనైజేషన్‌లో ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తి రోమనో అని, అతనిని ఎవరూ ఏమీ చేయలేరని' అంటాడు. ట్రేసి సహాయం చేయమని పెర్రీ పోప్‌ని కోరుతుంది. 'ఆంథోని అయినా, రోమనో అయినా పడని వ్యక్తి హెన్రీ లారెన్స్ అనే వ్యక్తితో మాట్లాడుతానని, హెన్రీ జడ్జ్' అని చెప్పి వెళ్ళిపోతాడు.

మధ్యాహ్నం ట్రేసికి ఒక ఉత్తరం
వస్తుంది. అందులో 'మేము దొంగలని మట్టుపెట్టాలని'
చూస్తున్నాము - పెర్రి పోప్' అని ఉంటుంది. మరుసటి రోజు
పెర్రి ట్రేసి దగ్గరికి వస్తాడు. లారెన్స్‌ని కలిస్తే
'నేరం ఒప్పుకుంటే మూడు నెలలు శిక్ష విధిస్తారని, లేకపోతే
నేరం రుజువయి పది సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించ
వలసి ఉంటుందని చెప్పాడని' అంటాడు. ట్రేసి
కోర్టులో నేరాన్ని ఒప్పుకుంటుంది. జడ్జి లారెన్స్
ట్రేసి నేరం ఒప్పుకున్నందుకు పదిహేను సంవత్సరాలు
జైలుశిక్ష విధిస్తాడు. ట్రేసి నిజం చెప్పడానికి
ప్రయత్నిస్తుంది. జరిగిన మోసాన్ని గ్రహిస్తుంది.

ట్రేసి నేరాన్ని పత్రికలన్నీ ప్రముఖంగా
ప్రచురించాయి. టి.వి. కెమెరాలు ట్రేసిని ఫోటోలు తీస్తాయి.
ట్రేసి దక్షిణంలో ఉన్న Louisiana penitentiary లో పదిహే
నేళ్ల జైలులో శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశిస్తుంది.
పోలీసుస్టేషన్ నుండి ట్రేసి చార్లెస్‌కి ఫోన్ చేస్తుంది.
'ఆమెకి డబ్బు అవసరమయితే తనని కోరి ఉండాల్సిందని,
ఇలా జరిపి హత్యాప్రయత్నం చేయడం మంచిదని
కాదని, నేరస్థులను తమ కుటుంబం అంగీకరించదని

ఉంటాడు. ఇంకా ఆమెతో సంబంధాన్ని తెంచేసుకుంటున్నానని, క్షమించమని చెప్పి ఫోన్ పెట్టేస్తాడు.

తెల్లవారుఝామున ట్రేసి ఖైదీల బస్ ఎక్కుతుంది. ఇందులో ఇప్పటికే అరడజను ఖైదీలు ఉంటారు. వారంతా స్త్రీలే. బస్ స్త్రీల జైలుకి వెళుతుంది. మెట్రన్ వారికి జైలు రూల్స్ ని వివరిస్తుంది. డాక్టర్ గ్లాస్కో వచ్చి వారిని పరీక్షిస్తాడు. ఆ పరీక్షించే విధానం చూసి ట్రేసి బాధపడుతుంది. గర్భవతినన్న విషయం డాక్టర్ కి కాకుండా వార్డెన్ కి చెప్పాలని ట్రేసి నిర్ణయించుకుంటుంది.

ఖైదీలందరూ స్నానాలు చేసి యూనిఫాం ధరిస్తారు. గార్డ్ వచ్చి ఆమెని వార్డెన్ దగ్గరికి తీసుకుని వెళ్తాడు. దారిలో ఆమె బిగ్ బెర్తాని చూస్తుంది. వార్డెన్ బ్రానిగన్ కి నలభై సంవత్సరాలు ఉంటాయి. ఈ స్త్రీల జైలుకి పది సంవత్సరాల నుంచి ఇన్‌ఛార్జ్‌గా ఉన్నాడు. జైలులో ఎన్నో సంస్కరణలు, మార్పులు తేవాలని యోచిస్తుంటాడు. వార్డెన్ అందంగా ఉన్న ట్రేసిని చూసి ఆశ్చర్యపోతాడు. 'ఎవరినో చంపుండాలి పదిహేను సంవత్సరాల జైలుశిక్ష పడిన ఏకైక వ్యక్తి'

ఒకి కూడా ఓదుకుంటాడు. లెసొషు నోళం చేయమంటాన క్లైంటుకి వచ్చానని క్రిసి దుఃఖిస్తుంది. క్రిసిని చూసి జాలిపడి వార్డెన్ ఏదైనా సమస్య వస్తే చెప్పమంటాడు. సెల్‌లలో మానభంగాలు జరుగుతున్నాయని పుకార్లు విన్న వార్డెన్ అశ్రద్ధంగా ఉంటాడు.

'C' బ్లాక్‌లో మొత్తం ఇరవైమంది ఖైదీలు. ఒకొక్క సెల్‌కి నలుగురు చొప్పున ఉన్నారు. క్రిసిని 'C' బ్లాక్‌లోని ఒక సెల్‌కి తీసుకుని వస్తారు. అప్పటికే అక్కడ ముగ్గురు ఖైదీలు ఉన్నారు. వారు Puerto Rico నుండి వచ్చిన లాల, మెక్సికో నుండి వచ్చిన పావెలిటు, నల్లగా ఉన్న ఎర్నెస్టిన్ అటిలెచాపెల. అటిలెచాపెల్ అందరినీ పరిచయం చేస్తుంది. అతలగా లోలని క్రిసి భోంచేయదు. క్రిసి బెర్తే నీటలను వారు ఊడదీస్తారు. బెర్త్‌పై పడుకున్న క్రిసి కింద పడుతుంది. ఆ రాత్రి సెల్‌లోని మిగిలిన ఖైదీలు క్రిసిపట్ల అమానుషంగా ప్రవర్తిస్తారు. దానితో క్రిసికి గర్భస్రావం అవుతుంది. ఆ ముగ్గురిపై ఫిర్యాదు చేయమంటాడా 'బెర్త్‌పై నుండి పడ్డానని' వార్డెన్‌కి చెప్తుంది. రేపింటూ లేన జోవితంలో వస్తే

ఆనాటి జైలుపాలు చేసిన రాయనా, ఆంథోని, పెత్రి వేవ్, హెన్రి లారెన్సుల పై పగ తీర్చుకోవాలని నిశ్చయించుకుంటుంది.

బెర్త్ పై పడుకోవడం రానందుకు మెట్రన్ కోపగించుకుని ట్రేసిని చీకటిగదిలో పడేస్తారు. చీకటిగదిలో ఉన్న ట్రేసికి రాత్రి, పగలు తేడా తెలవదు. పదిహేను సంవత్సరాలు జైలులో గడపడం దుర్లభమని, ఇక్కడి నుంచి తప్పించుకోవాలని ఆలోచిస్తుంది. అందుకు తను శక్తిని సంపాదించుకోవాలని ఆలోచించి వ్యాయామం చేయడం మొదలు పెడుతుంది. శరీరం పై అదుపును సాధిస్తుంది. మానసిక వ్యాయామం కూడా చేసి మనసును స్వాధీనంలోకి తెచ్చుకుంటుంది. ఇలా ఏడు రోజులు గడిచిపోతాయి. ట్రేసి చీకటిగదిలోంచి విముక్తురాలవుతుంది. చీకటిలో బంధించినా చెక్కుచెదరని ట్రేసిని చూసి మెట్రన్ ఆశ్చర్యపోతుంది.

వాషింగ్టన్ కాన్ఫరెన్సు నుంచి తిరిగి వచ్చిన వార్డెన్ డాక్టర్ రిపోర్టు చూసి ట్రేసిని పిలిపిస్తాడు. 'ఖైదీలు ఆమెపై అత్యాచారం జరిపారా?' అని అడుగుతాడు. 'లేదని, బెర్త్ పై నుంచి కింద పడ్డానని' అబద్ధం చెప్తుంది. పాత సెల్ లోనే హంతకురాలిచేసినట్లు

చెల్లెలున్న ట్రేసీని ఆశ్చర్యంగా చూస్తాడు.

ట్రేసీ తిరిగి తన పాత సెల్‌కి వస్తుంది. సెల్ ఖాళీగా ఉంటుంది. ట్రేసీ ముగ్గురి బెర్త్‌ల పోతలను తడివేస్తుంది. డైనింగ్‌హాల్‌కి వెళ్ళి లంచ్ చేసి వస్తుంది. డైనింగ్‌హాల్లో పాలెట్టు, లోలాలు మాత్రమే కనిపిస్తారు. లిటిల్‌చాప్ కనిపించదు. మధ్యాహ్నం అందరు సెల్‌కి తిరిగి వస్తారు. ట్రేసీ తిరిగి వచ్చినందుకు వారు సంతోషిస్తారు. లోల, పాలెట్టులకు తన దెబ్బలను రుచి చూపించి, తన శక్తిమిటో ఋజువుచేసుకుంటుంది. తనని ఏమీ చెయ్యకపోవడానికి కారణం అడుగుతుంది లిటిల్ చాప్. 'జైలు నుండి పారిపోవడానికి సహాయం చేసే వ్యక్తిని వదిలేసావని' ట్రేసీ అంటుంది.

మరుసటిరోజు ట్రేసీని కలవడానికి ఓ వ్యక్తి వస్తాడు. ఇంటర్నేషనల్ ఇన్సూరెన్స్ ప్రొటెక్షన్ అసోసియేషన్ (IIPA) ఇన్వెస్టిగేటర్‌గా పనిచేస్తున్న అతని పేరు డానియల్ కూపర్. అతడు కేసుని పరిశోధించి 'జో రొమానో రెనియర్‌ని దాచిపెట్టి నేరం ట్రేసీపై మోపి ఇన్సూరెన్స్ డబ్బు కాజేయాలని చూస్తున్నట్టు' తెలుసుకుంటాడు. ట్రేసీకి ఆ విషయం

చెప్పి వెళ్తారాయని జైలుకి వస్తారు. 'తను నిర్దోషినని,
తనని ప్రభుత్వం క్షమించమని' వ్రాయమని సూపర్‌ని కోరుతుంది.

ట్రేసీ కొన్నాళ్ళు జైలు లాండ్రీలో, మరి
కొన్నాళ్ళు కిచెన్‌లో పని చేస్తుంది. జైల్లో మొదటిరోజు
కలిసిన బెర్తా ట్రేసీతో కలయపడుతుంది. లిటిల్ చాప్
వచ్చి వారిని విడిపిస్తుంది. రిక్రియేషన్ రూమ్‌లో ఉన్న
మాగజైన్‌లో చార్లెస్ పెళ్ళిఫోటో చూసి బాధపడుతుంది.
ట్రేసీ తన కథంతా లిటిల్ చాప్‌కి చెప్తుంది.

వార్డెన్ ట్రేసీని పిలిపించి 'తన ఇంట్లో
ఆయాగా పనిచేయమని' అడుగుతాడు. ట్రేసీ ఒప్పుకుంటుంది.
వార్డెన్ కూతురు ఎమీని రోజూ ఆడిస్తూ సాయంకాలం
ఆరు గంటలకి సెల్‌కి వస్తుంది. వచ్చే వారంలో విడుదల
కాబోతున్న లిటిల్‌చాప్‌నే 'బైటికిపోయే మార్గం
చెప్పమని' అడుగుతుంది. లిటిల్‌చాప్ ట్రేసీకి
జైలులోనే డ్రైవింగ్ లైసెన్స్‌ని సంపాదించి పెడుతుంది.
లాండ్రీబండిలో పారిపోవాలని నిర్ణయించుకుంటుంది.

పారిపోయే రోజు వస్తుంది. మధ్యాహ్నం
వరకి వచ్చేస్తే పారిపోవడానికి వీలుంటుందని లిటిల్‌చాప్
అంటుంది. ఆ రోజు ఎమీని ఆడించి మధ్యాహ్నం

వెళ్ళిపోవాలని అంటే, ఇంటికి చుట్టాలు వస్తున్నందున ఆమెని బయటికి షికారుకి తీసుకునివెళ్ళమని ఉమేశ్ని అంటుంది. ఏదో ఒకలాగ త్రిపి ఆమెని తీసుకుని షికారుకి బయలుదేరుతుంది.

జైలును తనిఖీ చేయడానికి గవర్నర్ ఇంకా ముఖ్యమైనవారు అనుకోకుండా ఆ రోజు వస్తారు. త్రిప్ పారిపోయే విషయం చిగ్బెర్తికి తెలుస్తుంది. మేట్రన్ కలవరపడటంతో ఆమె 'ఖైదీలు పారిపోతున్నారు. లాండ్రీ ట్రక్‌ని జాగ్రత్తగా చెక్ చేయండి' అని ఒక నోట్ రాసి మేట్రన్ టేబుల్‌పైన పెట్టి వెళ్ళిపోతుంది.

లాండ్రీ ట్రక్ రెండు గంటలకి బయలుదేరుతుంది. ఆమెతో ఆడుతూ బాలని దూరంగా విసిరేసి తెస్తానని చెప్పి పరిగెడుతుంది. అటునుంచి అటు ట్రక్‌వైపు పారిపోవాలని ఆమె ప్లాన్. కొంత దూరం పరిగెత్తాక 'త్రిప్' అన్న పేరు వినిపించి వెనక్కి తిరిగి చూస్తుంది. అక్కడ చెరువు గట్టున ఉన్న రాయిపై నిలబడి త్రిప్‌ని పిలుస్తూ కనిపిస్తుంది. 'ఆ రాయిపై నుంచి దిగవే' అని త్రిప్ అరిచి చెప్పే లోపలే అక్కడ కాలుజారి చెరువులోకి పడిపోతుంది.

ప్రేమి ఇంకేమీ ఆలోచించకుండా వెనక్కి తిరిగి వచ్చి ఇంత
లేకపోయినా కాని ఉద్యోగాన్ని లక్ష్యించాలని వాళ్ళలోకి దూసుకుపోతుంది.

నలభై సంవత్సరాల వయస్సుగల లెస్టర్ బెర్నస్కి స్త్రీల పిచ్చి ఉంటుంది. ఇతను న్యూ ఆర్లియన్స్‌లో ఫస్ట్ మర్చంట్ బ్యాంకులో క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. ఒక రోజు బ్యాంకులోకి అడుగుపెట్టిన అందమైన స్త్రీని చూస్తాడు. ఆ స్త్రీ సహాయం చేసే వ్యక్తి గురించి పరిశీలిస్తూ లెస్టర్‌ని చూస్తుంది. ఒక సమస్య విషయంలో సహాయం చేయమని లెస్టర్‌ని కోరుతుంది. లెస్టర్ ఒప్పుకుని, ఏం చెయ్యాలో చెప్పమంటాడు. తాను సెక్రటరీగా తనని తాను పరిచయం చేసుకుని, తన పేరు ఆబ్రిన్ హార్ట్‌ఫోర్డ్ అని చెప్తుంది. తాను వారం రోజులక్రితం కరెంట్ అకౌంట్ నుండి కొత్త చెక్‌బుక్ తీసుకున్నానని చెప్పిన విషయం మరచిపోయానని ఆ చెక్‌బుక్ రావటంలో సహాయంచేయమని అడుగుతుంది. రెండు మూడు రోజుల్లో ఆ పని చేసిపెడతా, తను దీని గురించి ఏమి చేయడానికైనా సిద్ధమేనని అంటుంది. ఆమె అందానికి దాసుడయిన లెస్టర్ సోమవారం కలవమని ఆమెకి చెప్తాడు.

కాశీమెన ప్రైటలో మారుమూల ఉన్న ఒక హోటలులో ట్రేసి ఉంటుంది. బాంకులో లెప్టర్ దగ్గరికి అందమైన హెర్ట్‌ఫోర్డ్‌గా వెళ్ళిన ట్రే మారువేషంలో ఉన్న ట్రేసియే. వస్తేటలో తల్లికి రొమానో ఇచ్చిన కాన్సిల్ అయిన చెక్కులను చూస్తూ ప్రతీకారం చెయ్యాలనుకుంటుంది. ట్రేసికి జైలునుండి బయటు పడిన విధానం గుర్తుకువస్తుంది.

జైల్లో పడిన అమ్మీని రక్షించాలని నీళ్ళలోకి దూకుతుంది. వారిని ఒడ్డున పొలంలో పని చేస్తున్నవారు చూసి రక్షిస్తారు. ఈతరాకపోయినా సాహసించినందుకు గవర్నర్, వార్డెన్, మొదలైన ప్రముఖులు అభినందిస్తారు. పేపర్లు ఈ వార్తని ప్రకటిస్తాయి. ట్రేసిని విడిచిపెట్టమని దేశం నలుమూలల నుంచి గవర్నర్‌కి ఉత్తరాలు టెలిగ్రాములు అందుతాయి. ప్రజాభిప్రాయాన్ని మన్నించి గవర్నర్ ట్రేసిని విడుదల చేయమని ఆజ్ఞాపిస్తాడు. ట్రేసికి వార్డెన్ ఈ విషయం చెప్తాడు. జైలుకి కొత్తగా వచ్చిన బెట్టీ ఫ్రాన్సిస్కస్ ట్రేసిని కలిసి బయటి ప్రపంచంలో ఏదైనా సహాయం కావలసి వస్తే న్యూయార్క్‌లో ఉన్న మార్గన్ అనే వ్యక్తిని కలవమని

సిత్రేసు ఇస్తుంది.

ఆ సాయంత్రం ఫిలడెల్ఫియాలో ఉన్న చార్లెస్ ట్రేసీ విడుదలను టి.వి.లో చూస్తాడు. నిండవికారంగా ఉన్న భార్యని చూసి తప్పుచేసాననుకుంటాడు. అదే సమయంలో డానియల్ కూపర్ కూడా ట్రేసీ విడుదలని చూస్తాడు. రాయనా ట్రేసీని టి.వి.లో చూసి తన చేతి నుంచి తప్పించుకున్న ఆమెని మళ్ళ ఒకసారి కలవాలనుకుంటాడు. భీమా కంపెనీ నుంచి, డేనియల్ సిఫార్సుగా వచ్చిన దానినుంచి ఆంథోనీకి వాటా ఇచ్చేస్తాడు.

సోమవారం ఒక్రిన వేషంలో బాంకికి వెళుతుంది. బాంక్ చాలా రద్దీగా ఉంటుంది. నాలుగు వందల చెక్కులు రాసి లస్టర్ ట్రేసీకి ఇస్తాడు. పనిచేసి పెట్టినందుకు లస్టర్‌ని మెచ్చుకుని ఎక్కడ కలవాలో ప్లాన్ చేసి చెప్తానని చెప్పి అతని దృష్టిపథం నుంచి తప్పుకుంటుంది.

బాంక్ మధ్యలో నాలుగుబల్లలపైన ఖాళీ డిపాజిట్ స్లిప్స్, విత్‌డ్రాస్లిప్స్ ట్రేలు ఉంటాయి. ట్రేసీ తనకి ఇచ్చిన చెక్కుల నుంచి డిపాజిట్ స్లిప్పులను తీసి ఎవరూ చూడకుండా ట్రేలలో వేసేస్తుంది. కంప్యూటర్

సిస్టమ్స్ నిమలులో ఉన్న బాంకులలో ప్రతి చెక్కునా మాగ్నటైజ్డ్ కోడ్ ఉంటుంది. ఖాతాదారుడికి మాగ్నటైజ్డ్ కోడ్ ఉన్న చెక్కులతోపాటు, డిపాజిట్ స్లిప్పు కూడా ఇస్తారు. ట్రేసి మాగ్నటైజ్డ్ ఉన్న స్లిప్పులను మామూలు స్లిప్పులు ఉన్న ట్రేలలో కలుపుతుంది. మాగ్నటైజ్డ్ కోడ్ పైకి కనిపించదు. ఎవరైనా ఆ స్లిప్ మీద పెన్నుతో వ్రాసి డిపాజిట్ చేసినా, ఆ మొత్తం మాగ్నటైజ్డ్ కోడ్ ఉన్న ఖాతాదారుడి ఖాతాకి జమ అవుతుంది.

ట్రేసి హోటల్ తరవాత ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళి రామనా సెక్రటరీనని చెప్పి 'Rio de Janeiro'కి వెళ్ళడానికి ఫస్ట్ క్లాస్ ప్లేన్ టికెట్ బుక్ చేస్తుంది. డబ్బులు గురువారం సరిగ్గా పదకొండు గంటలకు వచ్చి తీసుకోమని అంటుంది. ఎయిర్‌పోర్ట్ వాళ్ళు ఒప్పుకుంటారు. లగేజ్ స్టోరేజికి వెళ్ళి, రామనా భార్యగా పరిచయం చేసుకొని మూడు సూట్‌కేసులను గురువారం ఆఫీసులో అందచేసి డబ్బు తీసుకోమని అంటుంది. అలాగే ఆ సూట్‌కేసులపై J.R. అనే గోల్డు అక్షరాలు. అతికించమని కూడా అంటుంది. ఆఫీసు అడ్రసు ఇచ్చి సరిగ్గా పదకొండు గంటలకి అందివ్వమని కోరుతుంది. Rio లో ఉన్న పోస్టాఫీసుకి 'రెండు నెలలు

హోటల్ రిజర్వ్ చేయమని కోరుతూ కేబుల్ పంపిస్తుంది. తిరుగు సమాధానానికి కూడా డబ్బులు చెల్లిస్తుంది. రామనా అడ్రసు ఇస్తుంది. లప్పర్‌కి ఫోన్ చేసి మంగళవారం డిన్నర్‌కి రమ్మని చెప్పి, రామనా అకౌంటులో డబ్బెంత ఉందో చూసి చెప్పమని అడుగుతుంది. 'మూడువందలవేల డాలర్స్ ఉందని' అప్పర్ సమాధానమిస్తాడు.

'Poydhams' పాథలో అంథోనికి ఒక పెద్ద ఆఫీసు బిల్డింగ్ ఉంది. నాలుగో అంతస్తులో పసిఫిక్ ఇంపోర్ట్-ఎక్స్‌పోర్ట్ కంపెనీ ఉంది. తుపాకులతో, బాంబులతో, బ్లాక్‌మెయిలింగ్స్‌తో, లంచాలతో మ్యాన్‌హటన్‌ని అంథోని పాలిస్తుంటాడు. ఈతడొక పేరుమోసిన దొంగ. అంథోనికి రామనా అంటే ప్రేమ.

అంథోని సెక్రెటరీ వచ్చి ఫోన్ వచ్చిందని చెబుతుంది. 'తనని తాను రామనా ప్రేయసిగా పరిచయం చేసుకుని రామనా మూడువందలవేల డాలర్స్ తీసుకుని రియోకి వెళుతున్నాడని, తనని తీసుకొనివెళ్ళడం లేదని, ఎలాగైనా వచ్చి చెప్పమని' అంథోనిని వేడుకుంటుంది ట్రేసి. రామనా ఏదో కుట్ర పన్నుతున్నాడని అనుమానించి అంథోని రామనా ఆఫీసుకి వస్తాడు. సరిగ్గా అ

సమయంలో ప్లేన్ టికెట్ తీసుకుని మెల్బోర్న్ వస్తాడు. ఏదో పొరపాటు జరిగి ఎవరి టికెట్టో తనకి వచ్చిందని రామనా అంటాడు. అంతలో సూట్‌కేసులు తీసుకుని స్టైల్ ఒకతను వస్తాడు. 'ఆర్డర్ చేయకుండా సూట్‌కేసులు వచ్చాయని చెప్తున్నా అంథోని నమ్మడు. అప్పుడే హాట్ బుక్ చూపిస్తుంటే ఏమో హోటల్ నుంచి కాల్ వస్తుంది. రామనాకి ఈ సంఘటనలంతా ఎలా జరుగుతున్నాయో, ఎవరు చేస్తున్నారో అర్థంకాక తలపట్టుకుంటాడు. రామనాని ఫోన్ చేసి బ్యాంక్‌లో డబ్బెంత ఉందో కనుక్కుంటాడు. అంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని నిలదీస్తాడు. తనకి ఏమీ తెలవదని, తనని నమ్మమని రామనా వేడుకుంటున్నా, అతని సంగతి లాయర్తో చూస్తానని చెప్పి వెళ్ళిపోతాడు అంథోని.

తన శత్రువైన లాయర్ పెట్రోవ్‌ని మట్టుపెట్టడానికి ట్రేసి ప్లాన్ వేస్తుంది. 'Andra Gillian' పర్సనల్ వంటవాడు. ప్రతి శుక్రవారం అతడి ఇంట్లో అందరూ చేరి పేకాట ఆడుతారు. అది వారికి అలవాటు. ఒక్కొసారి ఆ ఆట ఆదివారం వరకూ నడుస్తుంది. వంటవాడు వంట చేస్తుండగా ఎయిర్

కండెన్సర్ పాడవుతుంది. యజమాని తిడతాడని భయపడి ఎయిర్‌కండిషనింగ్ సర్వీసుకి ఫోన్ చేసి ఎవరినైనా పంపించమని అడుగుతాడు. సర్వీసువారు పంపిస్తామని చెప్పి Andre మరియు Al అనే వ్యక్తులు వస్తారు. ఇద్దరు వచ్చి ఇల్లంతా చూసి పైగదిలో ఉన్న కండెన్సర్ పాడయ్యిందని, దాన్ని మారుస్తామని అంటారు. వారిని పని చేస్తూ ఉండమని చెప్పి Andre వంటగదిలోకి వెళ్ళిపోతాడు. Andre, Al లు పైగదిలో క్రాలింగ్‌మెషిన్‌తో ఫ్లోర్‌కి రంధ్రం చేస్తారు. ఫైనాక్యులర్స్, ఒక చిన్న ఫోల్డింగ్ కుర్చీ ఒకటి పెట్టి కిందికి వస్తారు. తాము పాడుచేసిన ఎయిర్‌కండిషనర్ని బాగుచేసి పని అయిపోయిందని చెప్పి వెళ్ళిపోతారు. వారు బ్రేస్ పంపగా వచ్చిన వారు. మరియు అటెలేచాడ్ స్నేహితులు.

పెక్రిమోప్, ఆంథోని, రామునా, హెబ్రా లారెన్స్, ఆల్ట్రీమాన్, స్టేట్ సెనెటర్లు ఆడటానికి వస్తుంటారు. కాని ఆ రోజు రామునా ఆడటానికి రాడు. అతని స్థానంలో ఆరోజువంచి ఇన్స్పెక్టర్ని కూర్చోమంటాడు. ఆంథోనికి మనసులో రామునా మీద చాలా కోపంగా ఉంటుంది. ఏదో అంటిచెప్తూ ఉంటాడు. ఆంథోని

కప్పులో ప్రవేశించి ఏదో వచ్చి పడుతుంది. ట్రేసీ పంపిన వారు ఇచ్చిన సాండ్‌విచ్‌లు కూడా పడతాయి. ఎలుకలు ఆ రంధ్రం దగ్గరికి వచ్చి వాటిని తింటూ ఉంటే ప్లాస్టర్ ఆ ముక్క వచ్చి కింద ఆంథోని కప్పులో పడింది. అది ఏమిటని అడుగుతాడు. ఇంట్లో శబ్దం కూడా వినిపిస్తే 'ఎలుకలు ఉన్నాయా?' అని పెపెటర్ అంటాడు. 'మా ఇంట్లో ఎలుకలు ఉండటం అసాధ్యమని' పోప్ గర్వంగా అంటాడు. ఆంథోనికి అనుమానం వచ్చి పైకి వెళ్ళి చూసి ఉస్సురవుతాడు. 'పెర్రీపోప్ ఆట మధ్యలో లేచి పైకి వచ్చి చిన్నదున్న రంధ్రం ద్వారా క్రింద ఆడేవారిని చూసి ఇన్నిరోజులు డబ్బు గెలుచుకున్నాడని' చిన్నదున్న బైనాక్యులర్స్‌ని చూసి ఊహిస్తారు. పెర్రీపోప్ చెప్పేది వినిపించుకోరు. అందరూ కలసి అతడిని చితకబాదుతారు. అతడి డబ్బుని మొత్తం అందరు పంచుకుంటారు.

ట్రేసి అటలచాపని కలుస్తుంది. పెర్రీపోప్ ప్రాక్టీస్ మానేసాడని, ఇక లారెన్స్ పని పట్టాలని ట్రేసి అంటుంది. లారెన్స్ చాంబర్స్‌కి ఫోన్ చేసి లారెన్స్ మొనాకోలో ఉన్నాడని తెలుసుకుంటుంది. మొనాకోలో

లారెన్స్ ఉంటున్న హోటలుకి మూడుసార్లు 'మేరికా' పేరుతో కేబుల్స్ పంపిస్తుంది. 'మేరికా' పేరు మధ్య రావడంతో రష్యా గూఢచారుల సంస్థకు (NKVD) అనుమానం వస్తుంది. వారు లారెన్స్‌ని అరెస్టు చేస్తారు. లారెన్స్ చెప్పేది నమ్మరు. లారెన్స్‌కి 14 సంవత్సరముల జైలుశిక్ష పడుతుంది. గతంలో ఒక అమాయకురాలికి అన్యాయంగా వేసిన శిక్ష అతని పాలిట శాపంగా మారింది. లారెన్స్ చరిత్ర ముగిసిపోయింది. జరుగుతున్న పరిణామాలను చూసి ఆంథోని విచారిస్తాడు. చివరకు ఆంథోని గుండెపోటుతో మరణిస్తాడు.

ట్రేసి ఫిలడెల్ఫియాకి వచ్చి బాంక్‌చైర్మన్‌ని కలుస్తుంది. 'తన పాత ఉద్యోగాన్ని తిరిగి ఇవ్వమని' అతడిని అడుగుతుంది. జైలుకి వెళ్ళివచ్చిన ఆమెకి ఉద్యోగం తిరిగి ఇవ్వడానికి చైర్మన్ నిరాకరిస్తాడు. హోటలుకి వచ్చి 'తనకి రావల్సిన ప్రావిడెంట్‌ఫండ్‌ని ఇవ్వమని' కోరుతూ బాంక్‌కి ఒక లేఖ వ్రాస్తుంది. హోటలులో డిన్నర్ తీసుకుంటూ అదే హోటలులో ఉన్న చార్లెస్‌ని, అతని అందవికారమైన భార్యని చూస్తుంది. అతనికి తగిన శిక్ష పడిందని సంతోషిస్తుంది.

ట్రేసికి రావల్సిన సొమ్ముని జనరల్‌ఫండ్‌కి

మరణించాడని' బ్యాంక్ ఛైర్మన్ నుండి లెటర్ వస్తుంది. ఛైర్మన్‌కి బుద్ధిచెప్పి, తనకి న్యాయంగా రావల్సిన సొమ్మును రాబట్టుకోవాలని ట్రేసి ఆలోచిస్తుంది. తన వేషం మార్చుకుని బ్యాంక్‌కి వెళ్ళి, ఎకౌంట్ తెరుస్తుంది.

కంప్యూటర్స్ మోసాలు ఎన్నో రకాలుగా ఉంటాయి. ట్రేసికి కంప్యూటర్ విజ్ఞానం ఉంది. బ్యాంక్‌కి కొద్ది దూరంలో ఉన్న ఒక కంప్యూటర్స్ షాపుకి వెళ్ళి, కంప్యూటర్స్ చూసే నెపంతో 'జనరల్ రిజర్వ్ ఫండు' నుండి తనకి రావాల్సిన మొత్తాన్ని మారుపేరుతో తెరిచిన ఎకౌంట్‌కి మళ్ళించమని' కంప్యూటర్‌లో ఫీడ్ చేస్తుంది. తరువాత బ్యాంక్‌కి ఫోన్‌చేసి మారుపేరుతో తెరిచిన ఎకౌంట్‌ని న్యూయార్క్ బ్యాంక్‌కి ట్రాన్స్‌ఫర్ చేయమని కోరుతుంది. ట్రేసి న్యూయార్క్‌కి వెళ్ళి బ్యాంక్‌నుండి డబ్బుని డ్రా చేస్తుంది.

ట్రేసి ఎన్నో ఉద్యోగాలకి దరఖాస్తు చేస్తుంది. జైలుకి వెళ్ళి వచ్చిన కారణంగా ఉద్యోగం ఇవ్వడానికి ఎవరూ ముందుకు రారు. కొన్ని ఉద్యోగాలు చేస్తుంది. కాని ఏ ఉద్యోగంలోను ఇమడలేకపోతుంది. జైలులో ఫ్రాన్సిస్ ఇచ్చిన అడ్రసుకి వెళ్ళి, మార్గన్‌ని కలుస్తుంది. తాను నగల వ్యాపారినని, దొంగతనాలు చేయించడం తన సైడ్

చివరిసారే కాక, సింధుతో సహాయంగా ఉండమని ట్రేసీని కోరుతాడు. ట్రేసీ దొంగతనానికి ఒప్పుకోదు. తిరిగి ఉద్యోగ వేటలో పడుతుంది. హోస్టెస్‌గా, వెయిట్రెస్‌గా పనిచేసి ఎదురుదెబ్బలు తింటుంది. తిరిగి ట్రేసీ మోర్గన్‌ని కలుస్తుంది.

లాంగ్ ఐలాండ్‌లో సీక్లిఫ్‌లో లాయిస్ బెల్లమీ ఇల్లు ఉందని, ఆ ఇంట్లోని నగలను దొంగతనం చేసుకుని రమ్మని తాను లాయిస్‌తో ఎదుర్కుంటానని అంటాడు. ఇరవై ఐదు వేల డాలర్స్‌కి ఆ పనికి ఒప్పుకుంటుంది. బెల్లమీ ఇంటికి వెళ్ళి, దొంగతనం చేసి తెలివిగా తప్పించుకుంటుంది, Dennis Trevor మరియు Tom Bowers లు తాము సి.ఐ.డి. లమని చెప్పి మోసం చేసి నగలు తీసుకుంటారు. వారు సి.ఐ.డి.లు కాదని గ్రహించిన ట్రేసీ, వాళ్ళు ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళి ఉంటారని ఊహిస్తుంది. వెంటనే ఎయిర్‌పోర్ట్‌కి వెళ్ళి వారి నుండి తిరిగి నగలను తెలివిగా తీసుకుంటుంది. (Thomas Bowers) జెఫ్ స్టీవెన్స్ ట్రేసీ తెలివితేటలకి ఆశ్చర్యపోతాడు. ఒకవేళ ఆమెని మెచ్చుకుంటాడని కూడా అనుకుంటాడు.

జెఫ్‌ని, హిగ్గిన్స్‌ని ట్రేసీ నుండి నగలు చేజిక్కించుకుని రమ్మని మోర్గన్ నియమిస్తాడు. లూయిస్‌కి వెళ్ళే ట్రెయిన్‌లో ట్రేసీ ప్రయాణిస్తున్నదని

జెఫ్ మార్గానికి చెప్తాడు.

అంకుల్ విల్లీ (willie) జెఫ్‌కి చదువు చెప్పిస్తాడు. విల్లీ జెఫ్ పినతండ్రి. విల్లీ ఒక చిన్న ట్రావెలింగ్ కార్నివాలకి యజమాని. జెఫ్‌కి పద్నాలుగు సంవత్సరాల వయసు ఉన్నప్పుడు తల్లి మరణిస్తుంది. తండ్రి పందొమ్మిది సంవత్సరాల వయసుగల వెయిట్రెస్‌ని రెండో వివాహం చేసుకుంటాడు. జెఫ్ తండ్రి ఎప్పుడు సేల్స్‌మెన్‌గా ఊళ్లు తిరుగుతూ ఉంటాడు. సవతి తల్లి ఒంటరిగా జెఫ్‌ని కోరిక తీర్చమంటుంది. అలాగా జెఫ్ ఇంటినుండి పారిపోయి పినతండ్రి విల్లీ ఇంటికి వచ్చేస్తాడు. కార్నివాల్‌లో జెఫ్‌తో అనేక పనులు చేయిస్తాడు. అతనికి మొదటిసారి అనుభవం ప్రత్తి అనే స్త్రీతో జరుగుతుంది. జెఫ్ 'హాంకీ-పాంకీ' స్నేహాన్ని ప్రారంభిస్తాడు. స్కిల్లో, గాఫ్, బ్లో-ఆఫ్, కా మొదలైన ఆటలను ఆడుతాడు. నాలుగు సంవత్సరాల తరువాత జెఫ్ మనుష్యులను అర్థం చేసుకోవడం నేర్చుకుంటాడు.

అంకుల్ విల్లీ మరియు కార్నివాల్ అతని విశ్వవిద్యాలయం. జెఫ్ పద్దెనిమిది సంవత్సరాలతో అందంగా తయారవుతాడు. సిసిలియన్‌లతో జరిగిన అనుభవం వలన

జెఫ్ తియత్రాం తానికి వస్తాడు. ఒంటరి వెళ్ళి అనిపోయాడని వార్త తెలిసి బాధపడతాడు. ఫోని ఆయిలేని అమ్మడం, కలర్ పిక్చర్లు తయారుచేయడం, నావికుడిగా పనిచేయడం లాంటి ఉద్యోగాలు చేస్తాడు.

లూయిస్ హాలండర్ అనే స్త్రీ బోటుకి యజమానురాలు. జెఫ్ ఆ బోటులో ఉద్యోగంలో చేరుతాడు. హాలండర్ జెఫ్‌ని ప్రేమిస్తుంది. ఇద్దరు తహితి (Tahiti) టౌన్‌హాలులో వివాహం చేసుకుంటారు. జెఫ్‌తో పెళ్ళికి ముందే ఇద్దరు భర్తలకి విడాకులు ఇచ్చి ఉంటుంది. హాలండర్ సోదరుడు బక్ హాలండర్. అతడు జెఫ్‌ని ఎక్స్‌క్లూసివ్ న్యూయార్క్ పిలిగ్రిమ్ క్లబ్‌లో మెంబరుగా చేరమంటాడు. జెఫ్ చేరుతాడు. బక్‌కి షిప్పింగ్‌లైన్, రిఫైనరీలు, మీట్ పాకింగ్, కాటిల్ రాంచెస్ (cattle ranches) కంపెనీలు ఉంటాయి. ఇంకా ఎన్నో కార్పొరేషన్లకు యజమానిగా ఉంటాడు. లూయిస్ హాలండర్‌కి లాంగ్ ఐలాండ్‌లో, బహామాస్‌లో ఎస్టేట్స్ ఉంటాయి. పారిస్‌లోని అవెన్యూ ఫోక్‌లో ఒక పెద్ద అపార్ట్‌మెంటు, పట్టణాల్లో పాలియేలలో పెద్ద భవనము ఉంటాయి. జెఫ్, లూయిస్‌లు మాన్‌హట్టన్‌కి తూర్పువైపున ఉన్న ఇంటి

గదులున్న టౌన్‌హౌస్‌లో ఉంటారు. దానితో పాటు Maserati, Rolls corniche, Lamborghini మరియు Daimler లకి కూడా యజమానులౌతారు. ఖాళీగా ఉండి విసుగుపుట్టిన జెఫ్ ఉద్యోగం చెయ్యాలనుకుని బడ్జ్ దగ్గర స్టాక్‌బ్రోకర్‌గా చేరుతాడు. అక్కడ పనిచేసే వారికి నిజాయితీ లేదని గ్రహిస్తాడు. వారు పన్నులు కట్టకుండా, దొంగలెక్కలు చూపిస్తూ ఇన్సూరెన్స్ కంపెనీలను మోసం చేస్తున్నారని తెలుసుకుంటాడు. భార్య పరాయి పురుషులతో తిరుగుతున్నదని కూడా తెలుసుకుంటాడు. అందరికీ బుద్ధి చెప్పాలని నిర్ణయించుకుంటాడు.

కంప్యూటర్స్ మోసాల గురించి తెలుసా అని బడ్జ్ వాళ్ళని అడుగుతాడు. వారు జెఫ్‌ని చూసి నవ్వేస్తారు. ఒకరోజు జెఫ్ ప్రెసిడెంట్స్ సోషల్ సెంటర్‌కి బోర్డ్ ఛైర్మన్ వెర్నన్ ఓకేమన్‌తో లంచ్ తీసుకోవడం చూసి ఆశ్చర్యపోతారు. వెర్నన్‌తో ఏం విషయాల గురించి మాట్లాడావని వారు నిలదీస్తారు. వెర్నన్‌కై పుస్తకం వ్రాయాలనుకుంటున్నట్లు వారికి చెప్తాడు. మూడువారాల తరువాత బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ఇంటర్నేషనల్ కంప్యూటర్ ఛైర్మన్ సిమోంకేతో లంచ్ తీసుకోవడం

చూస్తారు. వారు అతని ప్రశ్నిస్తారు. సెయింట్ స్టాంపులు సేకరిస్తాడని, అతనికి ఒక స్టాంపు సేకరించి ఇవ్వాలని చెప్పావని వాళ్ళతో అంటాడు. మరొకరోజు జెఫ్ బార్ట్‌లెట్ ఉండే బార్ట్‌లెట్ రెసిడెంట్ చార్లెస్ బార్ట్‌లెట్‌తో లంచ్ తీసుకుంటూ దొంగా చూస్తారు. అతడు జెఫ్‌ని antique కారు కావాలని అడుగుతున్నారని వాళ్ళు తెలుసుకుంటారు. కాని జెఫ్‌ని నిజం చెప్పమని నిలదీస్తారు. టెంపరేచర్-ప్రూఫ్ కంప్యూటర్ గురించి మాట్లాడానని జెఫ్ అనగానే చార్లెస్, పెర్సన్, సెయింట్‌లతో కాకుండా తనతో కలిసి వ్యాపారం చేయమని జెఫ్‌ని కోరుతారు. కంప్యూటర్‌కి రెండు వందల యాభైవేల డాలర్లు అవసరమవుతుందని చెప్తాడు. వారికి కంప్యూటర్‌ని అమ్ముతున్నానని, పది సంవత్సరాల గ్యారంటీని వ్రాసి వారికి ఇస్తాడు. కంప్యూటర్‌ని మధ్యాహ్నం క్లబ్‌తో అందచేస్తానని అంటాడు. ఒక్కొ $250,000లకు చెక్ వ్రాసి జెఫ్‌కి ఇస్తారు. మధ్యాహ్నం వారికి ఒక బాక్స్ అందుతుంది. అందులో గణనఫలకము (ABACUS) ఉంటుంది. వారు తాము మోసపోయినట్లు గ్రహిస్తారు. చెక్ పాస్ కావడం ఆపుచేయాలని బ్యాంక్‌కి ఫోన్ చేస్తారు. కాని అప్పటికే జెఫ్ డబ్బు తీసుకుని ఉంటాడు. అందరూ కలిసి జెఫ్‌పైన [illegible] చేయడానికి

రిటాన్ని దగ్గరికి వెళతారు. రిటాన్ని కాంట్రాక్ట్ పేపరు చూపి 'గౌనఫలకము' గురించి మాత్రమే అందులో ఉందని చెప్పి పంపించేస్తాడు.

ట్రేసీ న్యూయార్క్‌కి వస్తుంది. ఇతడు తనని మోసం చేయడానికి ప్రయత్నిస్తాడని ఊహించలేదని, ఇతడు చేసినదానికి బదులుగా 50వేల డాలర్లు ఇస్తేనే నగలు ఇస్తానని ట్రేసీ మోర్గన్‌కి షరతు పెడుతుంది. ఆవేమిటో తెలీదని చెప్పడానికి మోర్గన్ ప్రయత్నిస్తాడు. తన దగ్గర నుంచి సి.ఏ. పిలవమని చెప్పి మోర్గన్ నియమించిన వారు వచ్చి నగలు తీసుకోవడం, ఎయిర్‌పోర్ట్‌లో ఆరికి వారినుండి నగలు స్వాధీనం చేసుకోవడం ఇట్లు వివరిస్తుంది. మోర్గన్ 50వేల డాలర్లు ఇస్తాడు.

జె.జె. రెనాల్డ్స్ ఆఫీసులో పనిలోకి డానియల్ కూపర్ పరిచయమవుతాడు. బెల్జియం ఇంట్లో జరిగిన దొంగతనం గురించిన రిపోర్టును చదువుతాడు. పోలీసు కమిషనర్ కచ్చితంగా బెల్జియం ఆని, దొంగతనం చేసిన స్త్రీని ఎవరూ చూడలేదని తెలుసుకుంటాడు. బెల్జియం ఉన్న ఇంటికి వెళ్ళి విచారిస్తాడు. మనిషిపట్టునేలా కారుని అద్దెకు తీసుకుని ఉండవచ్చని ఊహిస్తాడు. కారు దొరుకుతుంది. ఆ కారు మైలేజిని

బహుశ, కాంత ఒడ్డుకి తీసుకున్న అగ్రిమెంటులో సంతకానికిగల చిక్కులని పట్ల అంగీకారం చేసింది ట్రేసి అని నమ్మిస్తారు. కాని ఆమెని పట్టి ఇచ్చే సాక్ష్యం ఏదీ సరిగ్గా ఉండకపోవడంతో ఏమీ చేయరు. మళ్ళీ ఎప్పుడైనా సరైన సాక్ష్యాధారాలతో ట్రేసిని పట్టుకోవాలని కూపర్ భావిస్తాడు.

కొత్త జీవితాన్ని ప్రారంభించాలనుకుంటుంది. రాత్రి హోటల్ టి.వి.లో చెస్ ఆటగాళ్ళ ఇంటర్వ్యూలు చూస్తుంది. చెస్ ఆటగాళ్ళ అహంకారపు మాటలు వినలేక టి.వి.ని ఆపు చేస్తుంది. ట్రేసి అటలేచాపే మంచి కార్డు అందుతుంది. ట్రేసి మరుసటిరోజు ట్రావెల్ ఏజెన్సీకి వెళ్ళి క్వీన్ ఎలిజబెత్ II షిప్‌లో సింగిల్ కేబిన్‌లో సూటుని రిజర్వ్ చేసుకుంటుంది. ప్రపంచం నాలుగుదిక్కులా ప్రయాణం చేయాలని కుతూహలపడుతుంది. ప్రయాణము జరిగేరోజు షిప్ దగ్గర టెలివిజన్ రిపోర్టర్లని, ఫోటోగ్రాఫర్లని చూసి ఒక్కక్షణం భయపడుతుంది. కాని వాళ్ళు చెస్ గ్రాండ్‌మాస్టర్స్ అయిన మెలనికోవ్, నెగ్లెస్కో లను ఇంటర్వ్యూ చేస్తుండటం చూసి ఊపిరిపీల్చుకుంటుంది. ట్రేసి రాత్రి టి.వి.లో చూసిన ఆటగాళ్ళు వారే. వారు కూడా అదే షిప్‌లో ప్రయాణం చేయబోతున్నట్లు తెలుసుకుంటుంది.

క్వీన్ ఎలిజబెత్ II చాలా పెద్ద షిప్.

తొమ్మిది వందల అడుగుల పొడవుతోను, పదమూడు అంతస్తులతోను ఒక చిన్న నగరంలాగా భాసిస్తుంది. ఆ ఓడలో నాలుగు రెస్టారెంట్లు, ఆరు బార్లు, రెండు బాల్‌రూమ్స్, రెండు నైట్‌క్లబ్బులు మరియు 'సిల్వన్ ఫైర్ స్పా ఎట్ సి' ఉంది. ఇంకా స్విమ్మింగ్‌పూల్స్, జిమ్నాసియమ్, జాగింగ్ ట్రాక్ మొదలైనవి ఎన్నో ఉన్నాయి ఉంది. ఎలిజబెత్ క్వీన్ II అంటే విలాసవంతమైన ఓడగా అర్థం చేసుకోవచ్చు.

'ప్రిన్సెస్ గ్రిల్'లో టేబుల్ రిజర్వ్ చేసుకుని కూర్చుని ఉంటుంది ట్రేసీ. ఆమె దగ్గరికి ధాంపునేగా పరిచయం అయిన జెఫ్ వస్తాడు. ఆమెని పరిచయం చేసుకుంటాడు. ఆ ఓడలో 'ప్రపంచంలోకెల్లా ధనికుడైన మాక్స్ పియర్‌పాంట్ కూడా ప్రయాణిస్తున్నాడని', ట్రేసీతో అంటాడు. ట్రేసీ ఉత్సాహం చూపించదు. అతనితో మాట్లాడటం ఇష్టంలేక కాబిన్‌లోకి వెళ్ళిపోతుంది. డిన్నర్ అయ్యాక డెక్‌పైకి వస్తుంది ట్రేసీ. ఆమె అందాన్ని జెఫ్ పొగుడుతాడు. పియర్‌పాంట్ ఆఖరి నిమిషంలో ప్రయాణం విరమించుకున్నాడని, అయినా చెస్ ఆటగాళ్ళు ఉన్నారని జెఫ్ అంటాడు. ట్రేసీ జెఫ్ మాటలను పట్టించుకోదు.

ట్రేసీ బార్లో కూర్చుని ఉండగా

పీటర్ వెళ్లపోక వచ్చి పలకరిస్తాడు. మంచివాడినని, హీరోనని, గ్రాండ్ మాస్టర్నని అహంకారంతో ట్రేసితో అమర్యాదగా ప్రవర్తించడానికి ప్రయత్నిస్తాడు. అతనికి ఎలాగైనా బుద్ధి చెప్పాలని నిశ్చయించుకుని జెఫ్‌ని కలుస్తుంది. ఆరోజు ప్రొద్దున భోజనం చేసేటప్పుడు బోరిస్ ప్రవర్తన, బార్లో పీటర్ ప్రవర్తనలతో 'వారికి బుద్ధి చెప్పడంలో' సహాయం చెయ్యమని' జెఫ్‌ని కోరుతుంది. 'చెస్‌లో వాళ్లని ఓడించమని' జెఫ్ అంటే, చెస్ ఆడటం తనకి రాదని' అంటుంది. 'వారిద్దరితో ఒకే సమయంలో చెస్ ఎలా ఆడాలో నేర్పిస్తానని' మాట ఇస్తాడు.

జెఫ్ బోరిస్, పీటర్ల దగ్గరికి విడివిడిగా వెళ్లి, డబ్బులు చూపించి ట్రేసితో ఒకే సమయంలో చెస్ ఆడటానికి ఒప్పిస్తాడు. ట్రేసికి బుద్ధిచెప్పాలని ఇద్దరు ఆటగాళ్లు అనుకుంటారు. శుక్రవారం పోటీకి సిద్ధంగా ఉండమని వారికి జెఫ్ చెప్తాడు.

శుక్రవారం క్వీన్స్ రూమ్‌లో ఆట మొదలవుతుంది. పందెం విషయం తెలిసి అందరు అక్కడ గుమిగూడుతారు. రెండురూమ్‌లలో పక్కపక్కన రెండు టేబుల్స్ ఏర్పరచబడతాయి. బోరిస్ తెల్ల పావులని తీసుకుని మొదట ఆడాలని, పీటర్తో

ట్రేసి మొదట ఆడుతుందని చెప్పి షెఫ్ వారిని ఒప్పిస్తాడు. ఎలాగైనా గెలుస్తామనే అహంకారంతో వారు అందుకు ఒప్పుకుంటారు. మొదట చార్లెస్ ఆడుతాడు. ట్రేసి వెంటనే అతనితో ఆట కుండా పీటర్ దగ్గరికి వెళ్ళి ఆలోచిస్తున్నట్లు నటించి, చార్లెస్ ఏవిధంగా ఆడాడో గుర్తుచేసుకుని ఆ విధంగా ఆడుతుంది. పీటర్ ఆడిన తర్వాత వెంటనే చార్లెస్ దగ్గరికి వచ్చి పీటర్ ఆడిన విధంగా ఆడుతుంది. ఇద్దరు ఆటగాళ్ళు తాము ఒకరితో ఒకరు ఆడుతున్నామని గ్రహించలేకపోతారు. ట్రేసి వారిద్దరిని ఓడిస్తుంది. 200 డాలర్స్ గెలుస్తుంది. ఎవరికైనా అనుమానం వచ్చేలోపలే డబ్బు తీసుకుని వెళ్ళిపోవాలని షెఫ్ ఆలోచన. షిప్ ఆఫీసర్ దగ్గర డబ్బు తీసుకుని ఇద్దరు కలిసి ఉంటే అనుమానం వస్తుందని, సావాయ్ హోటల్లో కలుస్తానని నోట్ వ్రాసి స్టివార్డ్‌కి ఇచ్చి త్వరగా ట్రేసికి అది అందచేయమని అంటాడు. తల్లి మరణావస్థలో ఉందని అబద్ధం చెప్పి మొదటిబోటులో షెఫ్ ముందే వెళ్ళిపోతాడు.

ట్రేసి ఓడ దిగగానే హోటల్లో షెఫ్ కలిసి ఆమె వంతు డబ్బును ఆమెకి అందచేస్తాడు. రాత్రికి కలవమని చెప్పి వెళ్ళిపోతాడు. ట్రేసి సావాయ్

హోటల్లో రూమ్ ఖాళీచేసి 47వ స్ట్రీట్లో ఉన్న ఒక చిన్న రెసిడెన్షియల్ హోటల్లో రూమ్ తీసుకుంటుంది. షెఫ్ ఆమె గురించి పోలీసుల సహాయానికి వస్తాడు. కాని ట్రేసి ఉండదు.

'రిట్జ్' లో కలవమని గంథర్ హోటల్ నుంచి వచ్చిన నోట్ని చదువుకుంటుంది ట్రేసి. రిట్జ్లో గంథర్ని కలుస్తుంది. 'ఆమె గురించి మార్గన్ వల్ల తెలిసిందని' గంథర్ అంటాడు. గంథర్ 'తన గురించి చెప్పి లండన్లోని మౌంట్ స్ట్రీట్లో ఒక పాతకాలంనాటి షాపు ఉందని' అంటాడు.

గంథర్ ఒకరోజు ట్రేసిని తన 'లిటిల్ కంట్రీ హౌస్కి' తీసుకుని పోతాడు. ఆ ఎస్టేట్ అందానికి ట్రేసి ముగ్ధురాలవుతుంది. నగల దొంగతనంలో తనతో చేతులు కలపమని ట్రేసిని కోరుతాడు. ట్రేసి ఒప్పుకోదు. ఆమెని భవిష్యత్తుని గురించి ఆలోచించమని అంటాడు.

గంథర్తో మాట్లాడిన తరువాత ట్రేసి లండన్కి వస్తుంది. అక్కడి ప్రదేశాలని చూసి ముగ్ధురాలవుతుంది. తిరిగి గంథర్ దగ్గరికి వచ్చి అతనితో చేతులు కలుపుతుంది. ట్రేసి వేషం మార్చుకుని 'పార్కర్ అండ్ పార్కర్' నగల

షాపుకి వస్తుంది. లండన్‌లోని అతిపెద్ద నగలషాపు అది. మిసెస్ పి.జె. బెనెక్ పేరుతో ఎమెరాల్డ్స్ కొనడానికి ఆ షాపుకి వస్తుంది. మేనేజింగ్ డైరెక్టర్ గ్రెగరీ హాల్స్‌టన్ ఆమెకి 'టెన్-కారెట్-గ్రాస్-గ్రీన్ కొలంబియన్' ఎమెరాల్డ్ చూపిస్తాడు. ఒకవందవేల డాలర్స్ చెల్లించి ఆ ఎమెరాల్డ్‌ని కొంటుంది. 'తన భర్తకి అది చాలా నచ్చుతుందని, తనతో లంచ్ తీసుకోవడానికి హోటల్‌కి రమ్మని హాల్స్‌టన్‌ని ఆహ్వానిస్తుంది. మరుసటి దినం బెనెక్ పేరుతో ఉన్న స్త్రీ ఫోన్ చేసి 'ఎమెరాల్డ్ చాలా నచ్చిందని, అలాంటిదే ఇంకొకటి కొనుక్కొని చెవిరింగులు చేయించుకోమని భర్త చెప్పాడని, ఎలాగైనా సరే అలాంటిదే మరొక ఎమెరాల్డ్ సంపాదించి పెట్టమని' కోరుతుంది. ఎంత ధరైనాసరే చెల్లిస్తానని కూడా అంటుంది. 300వేల డాలర్స్ చెల్లించడానికైనా సరే ఆనభర్త సిద్ధమేనని చెప్తుంది. వందవేల ఎమెరాల్డ్‌కి 300వేలు చెల్లిస్తాననీ ఆమె చెప్తుంటే హాల్స్‌టన్ కళ్ళముందు 200వేల డాలర్స్ లాభం కదలాడుతుంటుంది. యజమానికి తెలవకుండా ఆ లాభాన్నంతా నొక్కెయ్యొచ్చని ఊహిస్తాడు. ఇంకో ఎమెరాల్డ్‌ని సంపాదించడానికి ప్రయత్నాలు ప్రారంభిస్తాడు. తనకి తెలిసిన నగలషాపులన్నింటికి ఫోన్లు చేసి విచారిస్తాడు

అంటూ ఎమేరాల్డ్ ఎవరి దగ్గరా లేదని తెలుసుకుని నిరాశ పడుతున్న సమయంలో 'కాంటెస్సా మారిస్సా' అనే ఆమె ఫోన్ చేసి తన దగ్గర అతనికి కావలసిన ఎమెరాల్డ్ ఉందని అంటుంది. సావాయి హోటల్‌కివచ్చి కలవమంటుంది. హాల్స్‌టాన్ వెంటనే హోటల్‌కి బయలుదేరుతాడు. కాంటెస్సా మారిస్సా యాభై సంవత్సరాల వయస్సుగల స్త్రీ. ఆమె తన భర్త వ్యాపార నిమిత్తం అది అమ్మవలసి వచ్చిందని చెప్పి, దాన్ని 250వేల డాలర్స్‌కి అమ్ముతానని అంటుంది. ఏమీ లేనిదాని కంటే ఎంతో కొంతలాభం రావటం మేలని హాల్స్‌టాన్ చెక్ వ్రాసి ఇస్తాడు. షాప్‌కి సంబంధించిన అకౌంట్‌లోంచి ఆ డబ్బు చెల్లించబడుతుంది.

హాల్స్‌టాన్ వెంటనే ఆ ఎమెరాల్డ్‌ని తీసుకుని చెనికే ఉన్న హోటల్‌కి వస్తాడు. అప్పటికే ఆమె ఖాళీచేసి వెళ్ళిపోయిందని తెలిసి హాల్స్‌టాన్‌కి మతిపోతుంది. చెనికే వేషంలో వెళ్ళి ఎమెరాల్డ్‌ని కాక, కాంటెస్సా మారిస్సా వేషంలో దాన్ని తిరిగి అతనికే అమ్మి ఒకలక్ష డాలర్ల లాభం సంపాదిస్తుంది ట్రేసి.

ట్రేసి కొత్త జీవితం ప్రారంభిస్తుంది. లండన్‌లో ఒక పాత ఇంటిని కొని దాన్ని కొత్తఇంటిలా

మారుస్తుంది. ఇంటిని అలంకరించటంలో సంతోష్ ఆమెకి సహాయ పడతాడు. ఆమెని విధవగా ఇక్కడివారికి పరిచయం చేస్తాడు. ఆమె భర్తకి ఇంపోర్ట్-ఎక్స్‌పోర్టు వ్యాపారం ఉండేదని వారికి చెప్తుంటాడు. ట్రేసికి రకరకాల పేర్లతో పాస్‌పోర్టులు ఉండేవి. ఆమె ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, బెల్జియం మరియు ఇటలీలకు వెళ్ళి వచ్చేది. అలా వెళ్ళి వచ్చిన ప్రతిసారి ట్రేసి, సంతోష్‌లు లాభపడేవారు.

ప్రపంచమంతటా జరుగుతున్న దొంగతనాల్ని ఇంటర్‌పోల్‌వారు దృష్టిసారిస్తారు. ప్రపంచమంతా వ్యాపించి ఉన్న ఒక స్త్రీలగుంపు దొంగతనాలు చేస్తోందని పోలీసువారు భావిస్తుంటారు. డి.జె. రెనాల్డ్స్ కూపర్‌ని పిలిచి యూరప్‌లో జరుగుతున్న దొంగతనాల గురించి విచారణ జరపమంటాడు.

లండన్‌లోని విక్టోరియా స్టేషన్‌నుండి బయలుదేరే 'ది వెనిస్ సింప్లాన్ ఓరియంట్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్' లో మాక్సిమిలియన్ పియర్‌పాంట్ ప్రయాణించబోతున్నాడని, మోసంచేసి అతడినుండి డబ్బు రాబట్టుకోమని సంతోష్ సలహా ఇస్తాడు. పియర్‌పాంట్‌కి కంపెనీలను కొని నాశనం చేయటంలో అందెవేసిన చెయ్యని అని అంటాడు. ఆమె కంపెనీ అప్పులపాలు కావటంలో పియర్‌పాంట్ చెయ్యి కూడా

ఉండవచ్చని ట్రేసి అనుకుంటుంది. అతడి గురించి ఇంకా వివరాలు అడిగి తెలుసుకుంటుంది. ఆ ట్రైన్‌లో ఇంకా డైరెక్టర్ ఆల్బర్ట్ ఫోర్నేటి, ఖారన్ ఇటాలియన్ స్టార్ సిల్వానా లౌడిలు నగలతో ప్రయాణిస్తున్నారని కూడా చెప్పాడు.

ట్రేసి విక్టోరియా స్టేషన్‌లో ట్రైన్ ఎక్కుతుంది. పెయర్‌పాంట్ ట్రైన్ ఎక్కాడని చార్ట్ చూసి తెలుసుకుంటుంది. ట్రేసి రాత్రి సిల్వానా కాబిన్‌లోకి వెళ్ళి ఆమె బాగ్‌లోనుండి నగలను తీసి ఆమె సూట్‌కేసులోని పెట్టి తన కాబిన్‌కి వచ్చేస్తుంది. తన నగలు దొంగిలింపబడ్డాయని సిల్వానా అనుకుంటుంది. ట్రైన్ మిలన్ వెళ్ళినప్పుడు ఆగగానే ఇన్స్‌పెక్టర్ ప్రతి బోగీని, ట్రైను అంగుళం, అంగుళం గాలిస్తారు. కాని నగలు దొరకవు. ట్రైను తిరిగి బయలుదేరి 'సాంటు లుసియ'లో ఆగగానే ట్రేసి ట్రైను దిగి సిల్వానా సూట్‌కేసులాగా ఉన్న తన సూట్‌కేసును మార్చి నగలున్న సిల్వానా సూట్‌కేసును తీసుకుని లండన్‌కి వెళ్ళే విమానం ఎక్కుతుంది.

26 Rue Armengaudలో ఉన్న ఇంటర్‌పోల్ హెడ్‌క్వార్టర్స్‌లో ఆండ్రి ట్రిగ్నాంట్ ఆఫీసులో

కాన్ఫరెన్స్ జరుగుతుంది. పారిస్‌లో విమానం దిగిన కూపర్‌ని ఆంద్రె అసిస్టెంట్ చార్లెస్ వచ్చి కలిసి, 'ఆంద్రె రేపు కలుస్తాడని' చెప్పి, హోటల్లో దింపి వెళ్ళిపోతాడు. మరుసటి రోజు ఆంద్రె కూపర్‌ని కలిసి దొంగతనాలు చేసే గ్యాంగ్‌ని అండరగా పట్టుకోమని కోరుతాడు. దీనికి అన్ని దేశాలు సహకరిస్తాయని కూడా అంటాడు. కూపర్ దొంగతనానికి సంబంధించిన ఫైల్ అడిగి తీసుకుని చదువుతాడు. రైల్లో దొంగతనం ఏ విధంగా జరిగి ఉంటుందో వివరిస్తాడు. 'సూట్‌కేసులు మారిపోయి ఉంటాయని, సిల్వానాకి వేరే సూట్‌కేస్ వచ్చి ఉంటుందని కావాలంటే ఫోన్ చేసి తెలుసుకోమని' అంటాడు. ఆంద్రె ఫోన్ చేసి తెలుసుకుని కూపర్ తెలివికి ఆశ్చర్యపోతాడు.

లండన్‌లోని అతిసుందరమైన ప్రదేశంలో ట్రేసి ఇల్లు ఉంటుంది. వెనిస్ నుంచి వచ్చాక ట్రేసి పార్టీ ఇస్తుంది. ఆ పార్టీకి జెఫ్ కూడా హాజరవుతాడు. తరువాతి దొంగతనం పాతపారిస్‌లో చేయాలని ట్రేసి నిర్ణయించుకుంటుంది.

పారిస్ హోటల్‌రూమ్‌లో కూర్చుని ఆంద్రె పంపిన రిపోర్టుని చదువుతాడు. అంతా చదివి కూపర్ ఓ

నిర్ణయానికి వస్తాడు. అన్ని దొంగతనాలు చేసే స్త్రీ చేయడానికి అవకాశం ఉందని అంద్రియా అంటాడు. దొంగతనాల రిపోర్టులన్నింటి నుంచి యాభై పేర్లను తీయిస్తాడు. ఆ పేర్లలో మొదటి పేరు ట్రేసిది. ఆమె ఫోటో ఇంటర్‌పోల్ చేతిలో పడుతుంది. కూపర్ జె. రేనాల్డ్స్‌కి ఫోన్ చేసి ట్రేసికి సంబంధించిన స్లైడ్సని, వీడియో టేప్‌ని అన్నిటిని పంపించమంటాడు. ఎలాగైనా ట్రేసిని బంధించాలనుకుంటాడు.

ప్రతి సంవత్సరము జూన్ మొదటి శనివారం 'కౌంట్ డి మాటిగ్నీ' పారిస్‌లోని పిల్లల ఆస్పత్రి కొరకు చారిటీ బాల్‌ని స్పాన్సర్ చేసేవాడు. ఆ బాల్ డాన్సులకి ట్రేసి అడుగుపెడుతుంది. ఆమె పేరు డి లారోసగా పరిచయం చేసుకుని ఎనభై సంవత్సరాల కౌంట్ డి మాటిగ్నీతో డాన్స్ చేస్తుంది. తన భర్త వ్యాపారస్తుడని, వ్యాపారనిమిత్తం పారిస్‌లో ఉండిపోయాడని చెప్తుంది. జెఫ్ కూడా అక్కడికి వస్తాడు. అక్కడ దొంగతనం చేయడం కష్టమని ట్రేసిని హెచ్చరిస్తాడు.

డిన్నర్ తరువాత మాటిగ్నీ తన పెయింటింగ్స్ చూపించడానికి ట్రేసిని ప్రైవేట్ మ్యూజియంకి తీసుకుపోయాడు.

ఎన్నో రకరకాల పెయింటింగ్స్ ఉంటాయి. అతి ఖరీదైన ఆ పెయింటింగ్స్‌ని దొంగతనం చెయ్యడానికి ముగ్గురు ప్రయత్నించారని వారిలో ఒకరు మరణించాడని, ఒకడు వికలాంగుడైనాడని, మరొకడు జైల్లో ఉన్నాడని అంటాడు.

ట్రేసి మరుసటిరోజు ఒక వ్యాన్‌ని, అద్దెకు తీసుకుని, జీన్ లూయిస్ అనే దొంగని వెంటతీసుకుని మ్యూజియం వెనకవైపునుండి లోపలికి ప్రవేశించి పెయింటింగ్స్‌ని దొంగతనం చేస్తుంది

ఫ్రాన్స్‌లో ఆర్మాండ్ గ్రాంజియర్‌ని మోసం చేసి డబ్బు ప్రింట్ చేసే యంత్రము ఇస్తానని చెప్పి 500 వేల డాలర్స్ తీసుకుని పారిపోతుంది.

ట్రేసి మజోర్క రాజధాని పాల్మాకి వస్తుంది. ఆ సమాచారాన్ని ఇంటర్‌పోల్‌వారు మజోర్కాకి అందిస్తారు. ట్రేసి హోటల్లో దిగగానే ఆమెపై నిఘా మొదలవుతుంది. పోలీసు కమాండెంట్ ట్రేసి వెళ్ళిన ప్రతిచోటుకి వెంబడించి చూస్తారు. సంతకే మారువేషంలో ట్రేసిని కలిసి మాట్లాడేటప్పుడు ప్రాడో మ్యూజియంలో వి సగం మిలియన్ డాలర్స్ ఖరీదు చేసే పెయింటింగ్స్ ఉన్నాయని, వాటిని దొంగ లించమని అంటాడు.

ట్రేసి మాడ్రిడ్ చేరుకుంటుంది. ప్రాడో మ్యూజియం నుంచి పెయింటింగ్‌ని చాకచక్యంగా దొంగిలిస్తుంది. కూపర్ ట్రేసిని వెంబడిస్తానే ఉంటాడు. ఇంటర్‌పోల్ ఇన్స్‌పెక్టర్ ట్రిగ్నంట్‌కి ట్రేసి దొంగతనాలు చేసే స్త్రీ కాదనే అభిప్రాయం ఏర్పడుతుంది. ఆమెపై ఇరవై నాలుగు గంటలు నిఘా వేసి ఉంచినా ఒక్క సాక్ష్యం కూడా ఆమెకి వ్యతిరేకంగా లేదని కూపర్‌తో వాదిస్తాడు. ట్రేసిని జైల్లో పెట్టేవరకు నిద్రపోనని నిర్ణయించుకుంటాడు కూపర్.

జెఫ్‌తో కలిసి పనిచేయడానికి ఎందుకు జెఫ్ ఒప్పుకోదు. కాని తర్వాత అంగీకరిస్తుంది. పారిస్ నుండి ఆమ్‌స్టర్‌డామ్ వెళ్ళి కార్గో విమానంలో డైమండ్ వెళుతున్నాయని వాటిని దొంగిలిస్తె జెఫ్‌కి, ట్రేసికి కలిపి ఒక మిలియన్ డాలర్స్ ఇస్తానని గుంథర్ చెపితే ట్రేసి ఒప్పుకుంటుంది. కార్గో విమానంలోకి చేరి డైమండ్స్‌ని దొంగిలిస్తుంది.

ట్రేసి అనారోగ్యంతో బాధపడుతుంటే జెఫ్ ఆమెకి సపర్యలు చేస్తాడు. ఆ రాత్రి ట్రేసి, జెఫ్‌లు ఒకటవుతారు. జీవితాంతం తోడుంటూ తన కోల్పోయిన సగం జెఫ్ అవుతాడని ట్రేసి అనుకుంటుంది. ఇన్స్‌పెక్టర్

ట్రేసేనంటే కార్లా విమానంలో డైమండ్స్ దొంగిలించబడ్డాయని కూపర్‌కి తెలియచేస్తాడు.

ట్రేసి, జెఫ్‌లు ప్రపంచమంతా తిరగాలని అనుకుంటారు. గుంథర్ ఫోన్‌చేసి వారిని దొంగతనం చెయ్యడానికి రమ్మంటాడు. వారు దొంగతనాలకు స్వస్తి చెప్పాలనుకుంటారు. ఆమ్‌స్టర్‌డామ్‌కి వచ్చి ఒక హోటల్లో ఉంటారు. లండన్ నుంచి గుంథర్ వచ్చి వారిని కలుస్తాడు. ట్రేసి, జెఫ్‌లు పెళ్ళి చేసుకుంటున్నారని విని సంతోషిస్తాడు. ఒకపని చేస్తే రెండు మిలియన్ డాలర్స్ ఇస్తానని అంటాడు. ట్రేసి ఒప్పుకుంటుంది.

ఆమ్‌స్టర్‌డామ్‌లో మీటింగ్ జరుగుతుంది. ట్రేసి ఆమ్‌స్టర్‌డామ్ వచ్చిందని ఆమెపై నిఘా ఏర్పాటుచేయమని కూపర్ చీఫ్ కమీషనర్ విలియమ్స్‌ని కోరుతాడు. ట్రేసి, జెఫ్‌లు ఉన్న హోటల్ రూమ్‌లో వారి మాటలు వినడానికి కూపర్ టేప్‌రికార్డర్‌ని పెట్టిస్తాడు.

ఆడవాళ్ళంటే ఒకవిధమైన కక్ష ఉన్న కూపర్ ఈసారి ఎలాగైనాసరే ట్రేసిని సాక్ష్యాధారాలతో పట్టుకోవాలనుకుంటాడు. కూపర్‌లో స్త్రీలపట్ల కక్ష ఏర్పడటానికి కారణం అతని తల్లి. పన్నెండు సంవత్సరాల వయస్సులో

తల్లి ఇతర పురుషులతో ఉండటం చూసి భరించలేక ఆమెని హత్య చేస్తాడు. ఆ నేరాన్ని తెలివిగా తల్లితో ఉన్న పురుషుడిపై వేస్తాడు. తరువాత దూరపు బంధువైన 'మామ' అంటూ దగ్గరికి టూర్కిస్ వెళతాడు. చేసిన హత్య కళ్ళముందు కదిలి అతడిని భయపెట్టేది. మెల్లగా అతని చూపు దెబ్బతిన్నది. అతడు ప్రకోపమానికిగా తయారవుతాడు. పదిహేడు సంవత్సరాల వయసులో అంటూ ఇంటినుంచి పారిపోయి న్యూయార్కొచ్చి వచ్చి 'ఇంటర్నేషనల్ ఇన్సూరెన్స్ ప్రొటెక్షన్ అసోసియేషన్'లో ఇన్వెస్టిగేటర్‌గా పనిచేశాడు. తన సామర్థ్యంతో, తెలివి తేటలతో ఇన్వెస్టిగేటర్ స్థాయికి చేరుకోగలిగాడు. తల్లి హత్య తరువాత కూపర్‌కి స్త్రీలపట్ల ద్వేషభావం ఏర్పడింది.

కూపర్ నియమించిన సెక్యూరిటీ సిబ్బంది కన్నుగప్పి ట్రేసి ఆమ్రో బాంకునుంచి బంగారు కడ్డీలను దొంగిలిస్తుంది. నెదర్లాండ్ డైమండ్ కట్టింగ్ ఫ్యాక్టరీలో పది మిలియన్ డాలర్ల విలువగల డైమండ్‌ని ట్రేసి గర్భవతిగా, జెఫ్ ఎలక్ట్రీషియన్‌గా వేషాలు మార్చుకుని వెళ్ళి దొంగిలిస్తారు. డైమండ్‌ని పావురం కాలికి కట్టి గుంటర్ దగ్గరికి పంపిస్తారు.

కూపర్ ట్రేసిని ఏమీ చేయలేకపోతాడు.

అతని ఓడించిన పెకెవన్నాకి ట్రేసి అని అనుకుంటాడు. అతడు ఓటమిని అంగీకరించి ఉద్యోగానికి రాజీనామా చేస్తాడు.

బ్రెజిల్‌లో వివాహం చేసుకోవడానికి ట్రేసి జెఫ్‌లు నిర్ణయించుకుంటారు. ఇద్దరు విడివిడిగా బ్రెజిల్ చేరాలనుకుంటారు. ఇక దొంగతనాలు మాని మామూలు పౌరులుగా జీవించాలనుకుంటుంది. బ్రెజిల్‌కి వెళ్ళే విమానం ఎక్కుతుంది. ట్రేసి పక్కకి పియర్‌పాంట్ వచ్చి కూర్చుని తనని తాను పరిచయం చేసుకుంటాడు.

# సూర్యదేవర రామమోహనరావు 'వైశంప' - కథాసారాంశం.

క్యాష్ కౌంటర్లో డబ్బు లెక్కపెడుతున్న మృణాళినికి ఆఫీసుబాయ్ శీను వచ్చి యం.డి. పిలుస్తున్నదని చెప్పాడు. అహంకారానికో, గర్వానికో మారుపేరయిన యం.డి. లలితారావు పిలిచిందంటే ఏదో ముఖ్యమైన కారణమే ఉండి ఉంటుందనుకుంటుంది. నోటికొచ్చినట్టు తిట్టడం, ఇష్టమొచ్చినట్టు మాట్లాడటం లలితారావుకి అలవాటు.

కృష్ణ టెక్స్‌లో సూపర్‌బజార్ కిటకిటలాడుతోంది. మృణాళిని అక్కడ క్యాషియర్‌గా పనిచేస్తోంది. క్యాషియర్ ఉద్యోగమంటేనే రిస్క్‌తో కూడిన పని. ఇంకో అరగంట గడిస్తె ఆమె డ్యూటీ అయిపోతుంది. క్యాష్‌బాక్స్‌కి తాళం వేసి, రెడీమేడ్స్ సెక్షన్‌లో ఉన్న స్నేహితురాలు మాళవికని పిలిచి క్యాష్‌కౌంటర్‌ని అప్పగించి, యం.డి. లలితారావు గదికి వెళుతుంది. ఎప్పుడూలేని విధంగా ఆదరంగా పలకరిస్తున్న ఆమెని ఆశ్చర్యంగా చూస్తుంది మృణాళిని. బాబు పుట్టినరోజు అని అడ్వాన్స్‌కి అప్లికేషన్ పెట్టిన విషయం గుర్తుచేసి, శాంక్షన్ చేస్తుంది. ఆమెతోపాటు గదిలో ఉన్న వ్యక్తిని తన సోదరుడుగా మృణాళినికి పరిచయం చేస్తుంది లలితారావు.

సోదరుడికి వ్యాపారంలో డబ్బు అవసరమయినందున క్యాష్ కౌంటర్ నుండి నలభై వేలు తెచ్చివ్వమని అడుగుతుంది. మృణాళిని ఆలోచనలోపడుతుంది. లలితారావు ఆఫీషియల్ రిసీట్ వ్రాసి ఇస్తుంది. మృణాళిని ఆలోచనలతో ఆఫీసుకి సంబంధంలేనట్టు లలితారావు డబ్బు తీసుకుని రమ్మంటుంది. బయటికి వచ్చిన మృణాళిని లలితారావు డబ్బు తెమ్మని చెప్పిన విషయంతో మాళవికని సలహా అడుగుతుంది. ఇష్టమయితే డబ్బు ఇవ్వమని, కాని రసీదుని జాగ్రత్తగా పెట్టుకోమని స్నేహితురాలని హెచ్చరిస్తుంది. రసీదుని జిరాక్సుచేసి పెట్టుకోమని కూడా సలహా ఇస్తుంది. సాయంత్రం కాంగానే అన్ని బిల్స్ టోటల్ చేస్తారు. క్యాషియర్ బ్యాంకులో రెమిట్ చేసిన మొత్తంతో బిల్స్ మొత్తం సరిపోవాలి. తేడావస్తే వెంటనే తెలిసిపోతుంది.

ఇంకో షిఫ్టులో పనిచేసే వసుమతి రావడంతో ఇద్దరు స్నేహితుళ్ళు మాటలు ఆపేస్తారు. మాళవిక తన సెక్షన్‌కి వెళ్ళిపోతుంది. మృణాళిని వసుమతికి క్యాష్ బాక్స్ అప్పగిస్తుంది. తర్వాత అకౌంట్స్ సెక్షన్‌కి వెళ్ళి కాన్షన్ వివరాలు అకౌంటెంటుకి చెప్పి, బయటకి వచ్చి బానా స్టాప్‌కి చూస్తుంది. ఏవి ఆలోచనలన్నీ బాబుపైనే ఉంటుంది. బానా మధ్యలో

చెడిపోయి ఆగిపోతే మెకానిక్ దగ్గరికి తోసుకుపోతుంది. మెకానిక్ ఆమెని ఆపాదమస్తకం పరికిస్తూ లూనాని బాగుచేస్తాడు. పెట్రోల్ ట్యాంక్‌కి సేఫ్టీ రబ్బరు పెట్టడం మర్చిపోతాడు. మెకానిక్‌కి డబ్బులు ఇచ్చి లూనాతో పెట్రోలు పోయించుకోవడానికి దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌కి వెళుతుంది. ఇంజన్ ఆఫ్‌చేస్తే లూనా స్టార్ట్ అవుతుందో లేదోనని లూనా ఇంజన్‌ని ఆపకుండా పెట్రోలు పోయిస్తుంది. సేఫ్టీ రబ్బరుని మృణాళిని గమనించదు. పెట్రోలు పోయిస్తుండగా పక్కనుంచి చూస్తుంది, కాని ట్యాంకు నుండి పెట్రోలు జారి మంటలు అంటుకోవడం, ఆ మంటల్లో మృణాళిని చిక్కుకోవడం క్షణంలో జరిగిపోతుంది. మంటలు డీజిల్ ట్యాంకుకి అంటుకోవడంతో మంటలు ఆకాశాన్నంటుకుంటాయి. కాలిపోయిన మృణాళిని గాంధీ ఆస్పత్రికి తీసుకుపోతారు.

ఉదయం ఆఫీసుకు వచ్చిన మాళవికకు మృణాళిని మరణవార్త తెలుస్తుంది. దహన క్రియకు అందరు వెళతారు. మృణాళిని భర్త కౌశిక్ ముఖంలో నెత్తురు చుక్క ఉండదు. మృణాళిని దయనీయమైన చావుకి సూపర్‌వైజరులతో వారంతా కళ్ళనీళ్ళు పెట్టుకుంటారు. మృణాళిని చనిపోయిన విషయాన్ని మాళవిక ఇంకా నమ్మలేకపోతుంది.

మృణాళిని చనిపోవడంతో లలితారావు

మృణాళిని డబ్బు దొంగిలించిందని నేరం మోపుతుంది. స్నేహితురాలి చావుతో యం.డి. చాలా తెలివిగా డ్రామా ఆడుతోందని అర్థం చేసుకుంటుంది. వెంటనే జరిగిన విషయం అంతా సూపర్‌బజార్‌లోని వారందరికీ చెబుతుంది. మాళవిక మృణాళిని ఇంటికి వెళ్ళి, కౌశిక్‌ని మృణాళిని హ్యాండ్‌బాగ్ గురించి అడుగుతుంది. భార్య చావు కౌశిక్‌ని బాగా కృంగదీసిందని చూసిన వెంటనే గ్రహిస్తుంది. హ్యాండ్‌బాగ్ ఇంట్లో కనిపించకపోవడంతో, పెరట్లోకి వెళుతుంది. యం.డి. ఇచ్చిన రూపాయలు ఉన్న బ్యాగు కాలిపోయి కనిపిస్తుంది.

మాళవిక ఇల్లు చేరగానే టెలిఫోన్‌లో ఉన్న చెల్లెలు నైమిషకు స్నేహితురాలి మరణం, యం.డి. డ్రామా విషయం తెలుపుతూ ఉత్తరం వ్రాసి పోస్టు చేస్తుంది.

మరుసటిరోజు సూపర్‌బజార్‌కి వెళ్ళిన మాళవికని యం.డి. పిలిపిస్తుంది. తన సోదరుడు చిదంబరం యస్.డి.ఓ.గా రెండురోజుల్లో జాయిన్ అవుతున్నాడని, ఒక వారం రోజులపాటు ఇక్కడ పనిచేయమని చెపుతుంది. మాళవిక ఒప్పుకోదు. నైటింగేల్‌లో ఆర్డర్ ఇస్తుంది. ఆవేశంతో

ఉన్న మాళవిక మృణాళిని విషయం కదుపుతుంది. యం.డి.
లలితారావు, మాళవిక మాటలకి ఉలిక్కిపడి సర్దుకుంటుంది.
మాళవిక వెళ్ళిపోగానే చిదంబరంతో మాట్లాడుతుంది. రఘు
సంగతి ఆయని చూసుకోమని, మృణాళిని సంగతి తను
చూసుకుంటానని చిదంబరం అంటాడు.

డెహ్రాడూన్ నుండి చెల్లెలు నైమిష వ్రాసిన
ఉత్తరం అందుతుంది. పట్టుదల, పౌరుషం, ఎలాంటి
ఇబ్బందినయినా అధిగమించగల ఆత్మస్థైర్యం నైమిషకు
ఉంది. తన ఆలోచనలను తెలుపుతూ చెల్లెలికి మరొక
ఉత్తరం వ్రాస్తుంది.

ఆమె కారు ఇంటికి వస్తే విసుక్కుంటూనే
ఎక్కుతుంది. ఆమెని డ్రైవర్ కోడిపెట్ట ఫామ్స్‌కి
తీసుకుని పోతాడు. ఆపదలో చిక్కుకున్నట్లు గ్రహిస్తుంది
మాళవిక.

నైమిష బ్యాంకికి బయలుదేరుతుంది.
యూనివర్సల్ బ్యాంక్ భారతదేశంలో జాతీయం చేయబడిన
బ్యాంకులన్నింటిలోకి అతిపెద్ద బ్యాంక్. నైమిష కేబుల్-
ట్రాన్స్‌ఫర్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తుంది. కంప్యూటర్
ట్రాన్స్‌ఫర్సను అంగీకరించడం, కంప్యూటర్ ద్వారా డబ్బును

ఇతర బ్యాంకులకు, ఖాతాలకు పంపడం నైమిష పని. అన్ని బ్రాంచిలలోనూ కంప్యూటర్స్‌ని ప్రవేశపెట్టాడు షైలేష్ పాయ్. ఇతరులెవ్వరికీ అర్థంకాకుండా సీక్రెట్‌కోడ్‌ను ఉపయోగించి కంప్యూటర్ కార్యక్రమాలను జరుపుతారు. ప్రతివారం కోడ్‌ను మారుస్తారు.

ఆరోజు పనిముగించుకుని బ్యాంక్ ఆవరణ దాటి లాన్స్‌లో ప్రతాప్ గురించి ఎదురుచూడసాగింది నైమిష. ఆమెకున్న ఒకేఒక స్నేహితుడు ప్రతాప్. అక్క నుంచి వచ్చిన ఉత్తరం గురించి ప్రతాప్‌తో చెప్పాలనుకుంటుంది. కాని మాటల్లోపడి మర్చిపోతుంది.

మాళవికను బంధించి ఏడురోజులు వంతులవారీగా మిస్టర్ రావు, రమేష్, చిదంబరంలు డ్యూటీచేస్తున్నారు. మాళవిక కాపలాదారు దగ్గర కొద్ది నమ్మకాన్ని సంపాదిస్తుంది. అతని వద్ద నుండి పేపర్, పెన్ తీసుకుని నైమిషకు ఉత్తరం వ్రాస్తుంది.

సెక్యూరిటీ క్లియరెన్స్ తరువాత నైమిష వచ్చి తన సీట్లో కూర్చుంటుంది. మిస్టర్ పాయ్ వచ్చి 'కంప్యూటర్ డివిజన్ ఒకటి హైదరాబాద్‌లో మొదలుపెట్టబోతున్నారని' చెప్పాడు. నైమిష హైదరాబాద్‌కి వెళ్లాలనుకుంటున్న విషయం ఆయనకు

తెలుసు. ప్రతాప్‌తో ఆమె పెళ్ళి, విషయం కూడా కదుపుతాడు. ఆ సాయంత్రం ప్రతాప్‌తో కలిసి అతని ఇంటికి వెళుతుంది. ప్రతాప్ తల్లిదండ్రులు నైమిష కుటుంబవిషయాలు కదుపుతారు. వారికి ప్రతాప్ నైమిషను చేసుకోవడం ఇష్టం లేదు. కాని వారి పెళ్ళికి ఒప్పుకుంటారు.

సిద్ధాంత్ ఫోన్ ప్రోగ్రాంతో హల్లోపడి వస్తుంది నైమిష. హైదరాబాద్ నుంచి చిక్కడపల్లి పోలీస్‌ఇన్‌స్పెక్టర్ 'మాళవిక చనిపోయిందని' చెప్తాడు. ఆమె నమ్మలేకపోతుంది. మాళవిక వ్రాసిన లెటర్‌ని చూసి చదువుతుంది. మాళవిక అందులో తన చావుకు కారణాలు ఏమిటో, కారకులు ఎవరో వ్రాసింది. పగ, ప్రతీకారం ఆమెలో రగులుతుంది.

నైమిష హైదరాబాద్‌కి బయలుదేరింది. చిక్కడపల్లికి వెళ్ళి, ఇన్‌స్పెక్టర్ రఘురాంని కలిసింది. అటాప్సీ జరిగిన తరువాత మాళవిక శవానికి అంత్యక్రియలు ఏర్పాటు చేసింది.

నైమిషను కలవడానికి శేఖర్ వస్తాడు. చిదంబరం పనిపడతానని అంటున్న నైమిషని శేఖర్ వద్దని వారిస్తాడు. జాలిమెట్ల ఫామ్‌హౌస్‌లో కస్తూరి ఉంటుందని,

వ్యాపారం ముసుగులో చిదంబరం స్మగ్లింగ్ చేస్తుంటాడని కౌశిక్ అంటాడు.

ఇంటికి భోంచేసే హోటల్లో రూము తీసుకుంటుంది. బాంక్‌కి ఫోన్ చేసి సెలవు పొడిగించమని కోరుతుంది. ప్రభాకర్‌కి కూడా విషయం వివరిస్తుంది. మార్కెట్టుకి వెళ్ళి, బటన్‌సైజ్ కొని బ్యాగ్‌లో వేసుకుంది. బొడిమెట్లకి వెళ్ళి గెయిటి కౌన్‌స్ట్రక్షన్స్ కంపెనీవాళ్ళ ఆఫీసు వాకబు చేస్తూ పాత భవనంలోకి ప్రవేశించింది. అక్కడ కాపలావాళ్ళు ఎవరూ ఉండరు. పొదల్లో ఒదిగి కూర్చుని చీకటిపడిన తర్వాత లోపలికి వచ్చి చిదంబరం గది కాలింగ్‌బెల్ నొక్కుతుంది. తాగిన మైకంలో ఉన్న చిదంబరం నైమిషని చూసి సంబరపడతాడు. మాటవరసకి చెల్లెలుగా తనని తాను పరిచయం చేసుకుంటుంది. అతడిని తప్పులు ఒప్పుకోమని బెదిరిస్తుంది. చిదంబరం నైమిషను బలాత్కారం చేయబోతాడు. నైమిష అతడిని పొడుస్తుంది. రక్తాన్ని చూసి ముందు భయపడినా, అతడి స్థితికి జాలిపడి అంబులెన్స్‌కి ఫోన్‌చేస్తుంది. వెంటనే అక్కడి నుంచి ట్యాక్సీలో ఎయిర్‌పోర్టుకి వెళ్ళి, ఢిల్లీకి టికెట్ తీసుకుంటుంది.

ఎయిర్‌పోర్టులో ఉన్న నైమిషను పోలీసులు

వచ్చి అరెస్టు చేస్తారు. ఆ రాత్రి సెల్‌లో పెట్టి మరుసటిరోజు
మెజిస్ట్రేట్ ముందు హాజరుపరుస్తారు. 'కాస్ట్యూమ్స్ కోసం
వాడే కస్తూరిని దొంగిలించి, అడ్డుపడిన చిదంబరాన్ని
హత్య చేయడానికి ప్రయత్నించిందని' నేరం మోపుతారు.
విచారణ పూర్తయ్యే వరకు జైల్లోనే ఉండమని, ఆమె తరఫున
వాదించడానికి ప్రభుత్వం లాయర్ని నియమిస్తుందని మెజిస్ట్రేట్
అంటాడు. లాయర్ రామకృష్ణ ఆమెని కలుస్తాడు.
అతడు ప్రభుత్వం నియమించిన లాయరు. అతనికన్ని
విషయాలు చెప్తుంది. కస్తూరి దొంగిలించాననీ ఒప్పుకోమని,
అప్పుడు మూడు నెలలకన్నా పడుతుందని సలహా ఇచ్చి
ఆమెని ఒప్పిస్తాడు. జడ్జిగారితో మాట్లాడుతానని కూడా
అంటాడు. కోర్టులో నైవేద్య నేరం ఒప్పుకోవడంతో
జడ్జి పాండురంగం ఆమెకి పదిసంవత్సరాల శిక్ష విధిస్తాడు.
జరిగిన మోసాన్ని గ్రహిస్తుంది నైవేద్య. మొదటిసారి
అవివేకంగా ప్రవర్తించి వలలో చిక్కుకున్నది.

పత్రికలు నైవేద్య చేసిన నేరం, దానికి
ఆమెకు విధించబడిన శిక్ష వివరాలతోపాటు ఆమె ఫోటోలు
కూడా ప్రముఖంగా ప్రచురించాయి. జైలు నుంచి నైవేద్య
పెద్దమ్మనేతని ప్రత్యూషకు ట్రంక్‌కాల్ చేసింది. ఆన

పిల్లలందర్లు తిడ్తారని, ఆమెలాంటి వారు తమ వంశంలోనే లేరని, తెలిసి ఆమెతో స్నేహం చేసావని చెప్పి ఫోన్ పెట్టేస్తాడు. నైమిష బాధపడుతుంది. జైల్లో ఉన్న ఆమెని చూడటానికి శేఖర్ వస్తాడు. ప్రతాప్ చేసిన మోసం చెప్పమని ఏడుస్తుంది. శేఖర్ ఆమెని ఓదారుస్తాడు. తను గర్భవతినని కూడా శేఖర్‌కి చెప్పమని బాధపడుతుంది.

నైమిష శిక్ష అనుభవించడానికి సెంట్రల్ జైల్ స్త్రీల విభాగానికి వెళుతుంది. మెట్రన్ ఖైదీలనుద్దేశించి ఉపన్యాసం ఇస్తుంది. డాక్టర్ వారిని అతి హేయంగా పరీక్షిస్తాడు. ఖైదీలకంతా యూనిఫారాలు ఇస్తారు. నైమిషకు 896 నెంబర్ కేటాయించారని విని గార్డులు ఎగతాళి చేస్తారు.

వార్డెన్ నైమిషను పిలిపిస్తాడు. అతడికి నలభై ఐదేళ్ళ వయసుంటుంది. ధర్మరాజు నైమిష కేసును పేపరులో చదివాడు. టి.వి.లో ఆమెని చూసాడు. అతనికెందుకో నైమిష నేరం చేసిందంటే నమ్మబుద్ధి కాలేదు. నిర్ధారించుకుందామనే ఉద్దేశ్యంతో నైమిషను పిలిపిస్తాడు. అందంగా ఉన్న నైమిషను చూసి ఆశ్చర్యపోతాడు. ఆమె పరిస్థితిని చూసి జాలిపడతాడు. జైల్లో రోజులు ఎలా గడుస్తాయనే

రూమర్లు విని ఉన్న థర్డ్ రాంక్ 'హైనా సర్వస్వ వసై'
చెప్పమని అంటారు. ఇందులో ఇయిన సైమేషను నలుగురు
రాక్షసుల్లాంటి గార్డుల నుండి ఎలా కాపాడగలనా' అని
ఆలోచిస్తారు.

ఒకానొక్క సలక్కు నలుగురు చూస్తున్న ఉన్న
'పి'బ్లాక్లో ఉన్న ఒక సెల్ సైమేషది. భయం భయంగా
సెల్లోకి అడుగుపెట్టింది సైమేష. అక్కడ ఆల, హామ,
సుందరిలు ఉంటారు. సైమేష పేరు పెరిగ్గాలేదని,
పుట్టింగా లేదని చెప్పడానికి ఇటు నుంచి వెళుతున్న
మెట్రన్తో 'వార్డెన్ని కలవాలని' ఉందని అంటుంది. 'వార్డెన్ని
కలుస్తావా' అని ఆమె నీచంగా మాట్లాడి మెట్రన్
వెళ్ళిపోయింది. తెనింగే హాలలో ఆకలిగా లేదని తనవంతు
రొట్టెలని ఆలకి, హామకి పెట్టేసింది. 'వార్డెన్ని కలుస్తానంటే
మెట్రన్కి కోపం వస్తుందని, జాగ్రత్తగా మసలుకోమని'
ఆల సలహా ఇస్తుంది.

'రాత్రి పది గంటలకు నిద్రపోవాలని రూలని'
ఆల చెప్పగానే చెల్లెలికి ఏడ్వాలని ప్రయత్నించగానే సైమేష
కిందపడుతుంది. ఆమె రావటానికి ముందే ఆ ముగ్గురు
ఒకే నల్లటిలను ఊపడదాస్తారు. పడిన సైమేషని చూసి

నవ్వుతారు. నైమిషను కునుకుపట్టగానే సెల్లోని ముగ్గురు ఆమెపై పడి నోరుమూసి ప్రతిఘటిస్తున్న ఆమె శరీరంతో ఆడుకుంటారు. రక్తపుమడుగులో ఉన్న నైమిష దగ్గరికి మెట్రన్ వచ్చి ఏం జరిగిందని ప్రశ్నిస్తుంది. బెడ్పై నుండి క్రిందపడ్డానని సమాధానం ఇస్తుంది. మెట్రన్‌కి కోపం వచ్చి నిర్మానుష్యమైన గదికి ఆమెని మారుస్తుంది. నైమిషను గర్భస్రావం అవుతుంది.

తన పరిస్థితి తలుచుకుని నైమిష ఏడుస్తుంది. ఆమె మనసులో ప్రతీకార వాంఛ నిండుకుంది. తనని ఈ స్థితికి తెచ్చిన వారందరినీ సర్వనాశనం చేయాలని నైమిష నిశ్చయించుకుంటుంది.

రాత్రికి, పగలుకి తేడా తెలియని చీకటి గదిలో నైమిష ఉంటుంది. అది మెట్రన్ విధించిన శిక్ష. జైలు నుంచి తప్పించుకోవడానికి శక్తిని సంపాదించుకోవాలని అనుకుంటుంది. వ్యాయామం చేయసాగింది. తాను నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ పాఠాల్ని గుర్తుచేసుకోసాగింది. పట్టుదల రోజురోజుకీ ఆమెలో పెరిగింది. శరీరంలోని ప్రతి నరాన్ని, కండరాన్ని స్వాధీనంలోకి తెచ్చుకుంది. ఆ విధంగా ఏడురోజులు గడిచిపోయాయి. ఎనిమిదోరోజు చీకటిగది

తలుపులు తెరుస్తారు.

వార్డెన్ నైమిషను పిలిపిస్తాడు. 'ఆమెపై అత్యాచారం జరిగినట్లు డాక్టర్ రిపోర్టు రాసాడని, జరిగిందే మళ్ళీ చెపితే చర్య తీసుకుంటామని' వార్డెన్ ఆమెకి ధైర్యం చెప్తాడు. స్థిరంగా 'బెర్త్ పైనుంచి కింద పడ్డానని' సమాధానమిస్తుంది. 'పాత సెల్లోనే ఉంటానని' అంటున్న నైమిషను ఆశ్చర్యంగా చూస్తాడు. నైమిషపై అత్యాచారం జరిగిన రోజున వార్డెన్ ఆఫీసు పని మీద ఢిల్లీ వెళ్ళి ఉంటాడు.

నైమిష తన సెల్‌కి తిరిగి వచ్చేసరికి మిగిలిన ఖైదీలు ఉండరు. వెంటనే వాళ్లు పడుకునే బెర్తులకింద బిగింపబడ్డ బోల్టుల్ని, నట్లని తీసి దాచేస్తుంది. రాత్రికి బెర్తుల మీద పడుకున్న ముగ్గురు కిందపడతారు. వెకిలిచేష్టలు చూస్తున్న రామని, సుందరిని కాదుతుంది. 'తల వలన ఒక సహాయం కావాలని,' అంటూ ఆమెని కొట్టబోదని అంటుంది. ఆమె ధైర్యం చూసి ముగ్గురు విస్తుపోతారు.

'ఇంటర్నేషనల్ ఇన్స్యూరెన్స్ ప్రొటెక్షన్ అసోసియేషన్' నుండి చక్రవర్తి నైమిషను కలవడానికి

జైలుకి వస్తాడు. తన పరిశోధనలో నైమిష నిర్దోషి అని తేలిందని అది చెప్పడానికి వచ్చానని అంటాడు. తన విడుదల కోసం ప్రభుత్వానికి రికమెండ్ చేయమని అతడిని కోరుతుంది. తన రిపోర్టు ద్వారా చేయగలనని చక్రవర్తి ఆమెకి హామీ ఇస్తాడు. ప్రభుత్వానికి రిపోర్టు కూడా చేస్తాడు.

జైలు జీవితం అంటే నైమిషకు అసహ్యం వేస్తుంది. మనిషిని మనిషి దారుణంగా హింసించడం, ఒకరిపై ఒకరు బలాన్ని ప్రయోగించుకోవడం, ఆటవిక న్యాయం యథేచ్ఛగా సాగిపోతూ ఉంటుంది జైల్లో.

ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చెయ్యడం నైమిష జీవితంలో భాగమైంది. జైల్లో ఖైదీల మధ్య గ్రూపులుండేవి. అలాంటి ఒక గ్రూపుకి సుగా, మరో గ్రూపుకి లాల నాయకురాళ్లు. నైమిషని తమ గ్రూపులోకి తెచ్చుకోవాలని సుగా ప్రయత్నం. దానిలో భాగంగా నైమిషని కింద పడేసి నవ్వుతుంది. నైమిష బలం ఎంతటిదో అందరికి తెలియకూడదని లాల వచ్చి సుగాతో తలపడుతుంది.

వార్డెన్ నైమిషని పిలిచి తన బిడ్డను

అయాంగా ఉంటామని అడుగుతాడు. నైమిష ఒప్పుకుంటుంది. పారిపోవడం అనేది తేలికైన విషయం కాదని వివరిస్తుంది లిలి. చిదంబరం తెలుసని, పచ్చిదుర్మార్గుడని కూడా అంటుంది. పారిపోవడానికి అదృష్టం, అవకాశం కలిసి రావాలని, వార్డెన్ ఇంట్లో నమ్మకాన్ని సంపాదించుకోవాలని లిలి సలహా ఇస్తుంది. వార్డెన్ కూతురు చిట్టికి ఆయాగా వెళ్ళి, ఆ పిల్లతో కలిసిపోతుంది. జైలు భవనానికి కొద్ది దూరంలో వార్డెన్ క్వార్టర్ ఉంది. దాన్ని ఆనుకుని ఇరవై ఎకరాల స్థలంలో ఒక ఫారం ఉంది. ఆ ఫారం మధ్యలో ఒక్క చెరువుంది. వ్యవసాయానికి మిగిలిన అవసరాలకి ఆ నీళ్ళే ఆధారం. జైలు గోడలమధ్య నుంచి కొద్దిసేపయినా విముక్తి లభించిందని సంతోషించింది నైమిష.

పారిపోవాలనే కోరిక నైమిషలో రోజురోజుకీ ఎక్కువవుతుంది. లిలి విడుదల అవుతోందని తెలిసి బాధపడుతుంది. నైమిష బయటపడటానికి ఉపాయం చెప్తుంది. గార్డులు ధరించే బూట్లను, వార్డ్రోబ్‌ను దొంగతనం చేస్తారు. జైల్లోనే నైమిష డ్రైవింగ్ లైసెన్స్ వచ్చే ఏర్పాటు చేస్తుంది లిలి. లిలి విడుదలచేసేరోజు,

లాండ్రీ బండి ద్వారా తప్పించుకోవాలని లాలు చెప్తుంది. మధ్యాహ్నం వరకి వచ్చేయమని లాలు అంటుంది.

అతిథులు వస్తున్న కారణంగా పిల్లని బయటికి తీసుకునివెళ్ళి ఆడించమని చెప్పి తల్లి నైమిషను చెప్తుంది. నైమిష పిల్లని తీసుకుని పొలాల దగ్గరికి వెళుతుంది.

జైళ్ళ సంస్కరణ కమిటీ మెంబర్లతోపాటు రాష్ట్ర గవర్నర్ కూడా ఆ జైలు తనిఖీకి వస్తున్నారు. జైలంతా శుభ్రపరిచారు. నైమిష పారిపోయే విషయం సుగాతకు తెలుస్తుంది. వార్డెన్ దగ్గరికి వెళుతుంది. కాని వార్డెన్ కలవకపోవడంతో లాండ్రీ ట్రక్కే వెళ్తుంది. ఖైదీలు పారిపోతున్నారని నోట్‌రాసి మెట్రన్ టేబుల్‌పై పెడుతుంది.

తను వెళ్ళాల్సిన సమయం అయ్యిందని నైమిష మనసు ఆందోళన చేస్తుంది. బంతాటలు ఆడే నెపంతో బంతిని దూరంగా విసిరేసి, తెస్తానని చెప్పి పరిగెత్తుతుంది. అటునుంచి అటు పారిపోవాలని నైమిష ఆలోచన. పరిగెడుతున్న నైమిష పొలం దగ్గర పనిచేసేవారికి పిల్లని చూస్తూండమని చెప్తుంది. ఇంతలో చిట్టి చెరువుగట్టున ఉన్న రాయిపైకి ఎక్కి ఆయాని పిలుస్తుంది.

వైదేహి రాయిత్తు నుంచి తిరిగి ఇది చెప్పలేనంత చిట్టి పట్టుతప్పి చెరువులో పడిపోతుంది. వైదేహి మనసులో సంఘర్షణ. చివరకు చిట్టిని రక్షించాలనుకుని వేగంగా వెనక్కి వచ్చి చెరువులోకి దూకుతుంది. కాని వైదేహికి ఈత రాదు.

స్టేట్‌బాంక్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న కామరాజుకు అరవైఏళ్ళువచ్చి ఉంటుంది. నలభై సంవత్సరాల వాడైనా చిన్నపిల్లవాడిలా కనిపించడానికి ప్రయత్నిస్తాడు. ఇతనికోసం అనేకమంది అమ్మాయిలు బాంక్‌కి వచ్చిపోతూ ఉంటారు. ఒకరోజు బాంక్‌లోకి అడుగుపెడుతున్న ఒక అందమైన స్త్రీని చూస్తాడు. ఆ స్త్రీ కామరాజు దగ్గరికి వచ్చి ఒకటి సహాయాన్ని కోరుతుంది. 'తనని తాను చిదంబరం సెక్రెటరీ పద్మగా పరిచయం చేసుకుని, బాస్ వారం రోజుల క్రితం కరెంట్‌అకౌంట్ చెక్‌పుస్తకం తీసుకుని రమ్మని చెప్పిన విషయం మరిచిపోయానని' ఆ చెక్కులు రావడంలో సహాయపడమని అడుగుతుంది. 'ఏం చెయ్యడానికైనా సిద్ధమేనని' కూడా అంటుంది. 'ఆమె ఒకరోజు తనతో ఉంటే ఆమె పని చేసి పెడతానని' కామరాజు అంటాడు. ఆమె ఒప్పుకుంటుంది. సోమవారం కలుస్తానని చెప్పి వెళ్ళిపోతుంది.

ఆటిక్స్‌లోని ఒక మారుమూల గల్లీలోని లాడ్జిలో నైమిష తన వేకపని పూర్తిచేస్తుంది. పత్రి పేరుతో నైమిష బ్యాంకికి వెళుతుంది. ఆమె మనసు గతంలోకి వెళుతుంది. ఏది ఏమైనా కాని తన ప్రాణాలు తెగించి పాపని కాపాడినందుకు పత్రికలు ఆమె సాహసాన్ని అభినందించాయి. ఈ సంఘటన జరిగిన సమయంలో గవర్నర్, ఖైదీ సంస్కరణల బృందం వార్డెన్ ఇంట్లోనే ఉన్నారు. వారంతా ఆస్పత్రిలో ఉన్న నైమిషను చూడటానికి వెళ్లారు. ఆమె సాహసాన్ని అభినందిస్తూ, ఆమెని విడుదల చేయాలని కోరుతూ గవర్నర్‌కి దేశం నలుమూలల నుంచి టెలిగ్రాములు అందాయి. ప్రజాభిప్రాయాన్ని మన్నించి ఆమెకి క్షమాభిక్ష పెట్టాలని యోచిస్తుంటాడు గవర్నర్.

నైమిషను తన ఇంటి వెనకాల ఉన్న గదిలో ఉండమని ధర్మరాజు అంటాడు. జైల్లో ఉండాల్సిన బాధ తప్పినందుకు సంతోషిస్తుంది. చిట్టి, ఆమె ప్రాణ స్నేహితులయ్యారు. మూడు వారాల తర్వాత నైమిషను విడుదల చేస్తూ గవర్నర్ నుంచి ఆర్డర్స్ వస్తుంది. కొన్ని ఫార్మాలిటీస్ పూర్తిచేసి విడుదల చేస్తానని చెప్పాడు ధర్మరాజు. ఒక సెల్ నుంచి ఒక్కడ ఒక ఖైదీ ఒక

అడ్రసు ఇచ్చి అవసరమయితే కలవమని అంటుంది. నైమిష విడుదల వార్తను ప్రతాప్, చిదంబరం తమ తమ టి.వి.లలో చూస్తారు. బయటి ప్రపంచంలోకి అడుగుపెట్టిన మరుక్షణం తన ఆలోచనలను ఆచరణలో పెట్టదలచింది నైమిష.

సోమవారం వరకు చెక్కులను రెడీ చేస్తాడు కామరాజు. పద్మకి వాటిని అందచేస్తాడు. సాయంత్రం కలుస్తానని చెప్పి అతడి దృష్టిలోంచి తప్పుకుంటుంది. బాంక్ మధ్యలో వాలుగ బల్లలపైన విత్‌డ్రా స్లిప్పులు, డిపాజిట్ స్లిప్పులు ఉన్న ట్రేలు ఉన్నాయి. పద్మ రూపంలో ఉన్న నైమిష చేతి కింద ఉన్న మాగ్నెటైజ్డ్ డిపాజిట్ స్లిప్పులను చింపి ఎవరూ గమనించకుండా ట్రేలలో ఉన్న మామూలు డిపాజిట్ స్లిప్పులతో కలిపేసింది. మాగ్నెటైజ్డ్ స్లిప్పులపై ఎవరెన్నా ఏదన్నా రాసినా కాని కంటికి కనిపించని మాగ్నెటైజ్డ్ కోడ్ ఉన్న అకౌంట్ నంబరుకే డబ్బు జమ అవుతుంది. కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న నైమిష చిదంబరాన్ని దెబ్బ కొట్టడానికి ఆ పని చేసింది. హోటల్కి వెళుతూ చెక్కులని చింపిపారేసింది.

'రాయల్ ట్రావెల్స్'కి వెళ్ళి చిదంబరం సెక్రటరీగా పరిచయం చేసుకుని చిదంబరం పేరు మీద

ఢిల్లీకి విమానం టికెట్టు బుక్ చేస్తుంది. 'డబ్బు గురువారం లోగా పదకొండుగంటలకి వచ్చి తీసుకోమని' వాళ్ళకి చెప్పింది. ఒక్కరోజునుండే యస్. ఆర్. లగేజ్ కంపెనీకి వెళ్ళి, చిదంబరం భార్యగా పరిచయం చేసుకుని మూడు సూట్‌కేసులకు ఆర్డర్ ఇస్తుంది. వాటిపై జె.సి. అని గోల్డెన్ అక్షరాలను వేయిస్తుంది. గురువారం పదకొండుగంటలకి ఆఫీసులో వాటిని అందచేసి డబ్బు తీసుకోమని చెప్తుంది. ఒక్కరోజు నుంచి జనరల్ పోస్టాఫీసుకి వెళ్ళి, ఢిల్లీలోని హోటల్ ఒబెరాయ్‌లో శుక్రవారం నుంచి రెండునెలలపాటు ఒక కాటేజీని తనా సూట్ కావాలని ఒక రిక్వెస్ట్ ఎక్స్‌ప్రెస్ టెలిగ్రామును రిప్లయి పెయిడ్‌తో సహా చిదంబరం పేరుతో పంపిస్తుంది. ఉత్తరంలో చిదంబరం ఆఫీసు అడ్రసు వ్రాస్తుంది. మూడు రోజుల తర్వాత కామేశ్వరుకు ఫోన్‌చేసి 'ఉంచుకోమ్మని నలభై లక్షల ముప్పైరెండువేల చిల్లర' చిదంబరం ఖాతాలో ఉందని తెలుసుకుంటుంది.

పాతబస్తీలోని ఓ ఏరియాకు మకుటం లేని మహారాజు టోనీ. చిదంబరం టోనీకి పార్ట్‌నర్. టోనీ, మేజర్‌రావు, చిదంబరం, లాయర్ రామకృష్ణ, జడ్జి పాండురంగం అంతా ఒక గ్యాంగ్. పైకి పెద్ద మనుషుల్లా కనిపిస్తారు.

నైమిష టూరికి ఫోన్ చేసి ఆనవాలు వెతికా అని, చిదంబరం మోసం చేసి మొత్తం ఆరుకోట్లు ఒక్కడే కొట్టేసి ఢిల్లీకి వెళ్ళిపోవడానికి చూస్తున్నాడు అని, తనకి న్యాయం చేయమని అడుగుతుంది. డబ్బంతా తీసుకుని వెళ్ళిపోవాలను కుంటున్న చిదంబరం పనిపట్టాలని అతడి ఆఫీసుకు బయలుదేరుతాడు.

ఆఫీసులో కూర్చుని ఉన్న చిదంబరం దగ్గరికి ట్రావెల్ ఏజెన్సీ నుండి విమానం టికెట్ తీసుకుని మెసెంజర్ వస్తాడు. తనెలాంటి టికెట్ బుక్ చేయలేదని, ఢిల్లీలో తనెవరూ పనిలేదని కూడా అంటాడు. ఏదో పొరపాటు జరిగి ఉంటుందని అంటాడు. అప్పుడే టోనీ వచ్చి టికెట్ ఫోల్డర్ని తెరిచి చూస్తాడు. మెసెంజర్ వెళ్ళిపోతాడు. క్లర్క్ వచ్చి లగేజ్ వచ్చింది తీసుకోమంటారా? అని అడుగుతాడు. ఏం లగేజ్ వచ్చిందని టోనీ అడుగుతాడు. మొత్తం మూడు సూట్ కేసులు వచ్చాయని క్లర్క్ అంటాడు. తను సూట్ కేసులు ఆర్డర్ చెయ్యలేదని చిదంబరం అన్నాడు. టోనీలో అనుమానం బలపడుతుంది. ఢిల్లీకి మకాం ఎందుకు మార్చుకుంటున్నారో చెప్పమని టోనీ అడుగుతాడు. స్టేట్‌బ్యాంక్ లో డబ్బెంత ఉందో చెప్పమని అంటాడు. బ్యాంకికి

ఫోన్ చేసి తన ఖాతాలో డబ్బెంత ఉందో చెప్పమని అడుగుతాడు. ఆరుకోట్లు ఉన్నాయని తెలుసుకుని ఆశ్చర్యపోతాడు. 'ఎక్కడో ఏదో పొరపాటు జరిగిందని, ఇదంతా తర్వాత కావాలని చేసి ఉంటారని' టోనీని నమ్మించడానికి ప్రయత్నిస్తాడు చిదంబరం. అప్పుడే ఢిల్లీలోని హోటల్ దిగోకాలో హాట్ రిజర్వ్ అయ్యిందని టెలిగ్రాం వస్తుంది. కోపంతో టోని చిందులు తొక్కుతాడు. చిదంబరం టోని కాళ్ళు పట్టి తనని నమ్మమని వేడుకుంటాడు. చిదంబరం ఆ కాపలా పెట్టాలని అనుకుని, ఆఫీసని వదిలివెళ్తున్నానని చెప్పి టోని వెళ్ళిపోతాడు. ఏది ఎలా జరిగినా తానిప్పుడు కోటీశ్వరుడినని చిదంబరం సంతోషపడుతాడు.

భీమరాజు లాయర్ రామకృష్ణ వంటవాడు. ప్రతి శుక్రవారం రోజు లాయర్ తన స్నేహితులతో కలిసి ఇంట్లో పేకాట ఆడుతాడు. ఒక్కోసారి ఆ ఆట సోమవారం వరకు నడిచిన సందర్భాలు ఉన్నాయి. ఆ రోజు శుక్రవారం. ఎయిర్ కండిషన్ పాడయితే యజమాని తిడతాడని వెంటనే ఎయిర్ కండిషనింగ్ సర్వీసుకి ఫోన్ చేసి అర్జంటుగా టెక్నీషియన్స్‌ని పంపించమని అడుగుతాడు. ఇద్దరు టెక్నీషియన్స్ వస్తారు. వాళ్ళకి ఎయిర్‌కండిషనింగ్ చూపించి బాగు చెయ్యమని

ంటారు. పేకాట ఆడే స్థలానికి సీలింగ్‌పైన ఉన్న గదిలోని వైరింగ్ చూడాలని చెప్పి పై గదికి వెళతారు. భీమరాజు వంటపనిలో నిమగ్నమవుతాడు. డ్రిల్లింగ్ మెషిన్‌తో ఫ్లోర్‌కి ఒక రంధ్రం చేస్తారు. అక్కడ ఒక ఫోల్డింగ్ చెయిర్, బైనాక్యులర్లను పెడతారు. చివరగా ఎలుకలని వదిలి వెంట తెచ్చిన పకోడీని ముక్కలు చేసి గదంతా చల్లుతారు. వారు వైమిష్ పంపిన ఆల స్నేహితులు యాదగిరి, యాదయ్యలు. ఎయిర్‌కండిషనర్ పనిచేయటంలేదని చెప్పింది కూడా వారే. సాయంత్రంలోపు పని పూర్తి చేసి ఎయిర్‌కండిషనర్ వైర్లను కలిపి దాన్ని బాగుచేసి వెళ్ళిపోతారు.

అందరూ వచ్చాక ఆట మొదలవుతుంది. ఐతే ఎప్పుడూ రామకృష్ణ గెలుస్తుంటాడు. టోనీ చిదంబరం చేసిన మోసం గురించి ఆలోచిస్తుంటాడు. ఇప్పుడు కూడా ఆట రామకృష్ణే గెలుస్తాడు. ఈసారి ఎలాగైనా గెలవాలనుకుంటాడు టోనీ. రామకృష్ణ ఆట మధ్యలో పైకి వెళ్ళి షాంపెయిన్ బాటిల్ తెస్తాడు. పైనుంచి ఏదో పెద్దగానే అనుమానం వచ్చి టోనీ, మిగిలిన అందరు పైకి వెళ్ళి చూస్తారు. పైన గదిలో ఒక ఈజీ చెయిర్, బైనాక్యులర్, ఫ్లోరింగ్‌కి ఒక రంధ్రమూ కనిపిస్తాయి.

ఆ రంధ్రం నుంచి బైనాక్యులర్లతో చూస్తే క్రింద హోటల్ ఉన్న ప్రదేశం స్పష్టంగా కనిపిస్తుంది. చిదంబరం చేసిన మోసంతోనే ఉడికిపోతున్న టోనీ రామకృష్ణ కూడా హోటల్లో మోసం చేసి డబ్బు గుంజాడని టోనీ మండిపడతాడు. టోనీతోపాటు అందరు రామకృష్ణను ఇష్టం వచ్చినట్టు కొట్టి అతడి డబ్బును దోచుకుంటారు. రామకృష్ణ 'నన్ను వదలండి' అని పిచ్చిగా అరుస్తాడు.

పదిరోజుల తరువాత వైమిష లాల ఇంటికి వెళుతుంది. లాయర్ ప్రాక్టీస్ మానేసి ఊరువెళ్ళిపోయాడని విని వైమిష తెలివితేటలని మెచ్చుకుంటుంది. ఇక్కడ పాండురంగానికి మాఫియా గ్యాంగ్‌తో సంబంధాలున్నాయని తెలుసుకుంటుంది వైమిష. అతడిని వదిలెయ్యమని లాలకి చెప్తుంది. వైమిషలోని పట్టుదల చూసి లాల భయపడుతుంది.

పాండురంగం ఇంట్లో ఉండడు. వైమిష సెక్రెటరీకి ఫోన్ చేసి 'తన పేరు రత్న' అని, గ్లోబల్ హైదరాబాద్ బ్రాంచ్ అసోసియేషన్‌కి సెక్రెటరీనని, పాండురంగానికి 'మెన్ ఆఫ్ ది ఇయర్' అవార్డును ఇవ్వాలనుకుంటున్నామని చెప్పి తెలివిగా పాండురంగం అడ్రస్ సంపాదిస్తుంది.

మాంటోలియాని హోటల్ రిషియాతో ఉన్న అతనికి కొన్ని
గంటల తేడాతో 'మేరికా' పేరుతో మూడు కేబుల్స్
పంపిస్తుంది. రష్యన్ సమాచార సంస్థ కె.జి.బి. పాండురంగంను
అనుమానించి ట్రాప్‌చేస్తుంది. ఇంగ్లండ్, పారిస్, అమెరికా
సందర్శించమని అటునుంచి రష్యా రావటం వారి అనుమానాన్ని
బలపరిచింది. పాండురంగంను రహస్యంగా ఇంటరాగేట్
చేసి పదిహేను సంవత్సరాల శిక్ష విధిస్తారు.

టోని బాగా త్రాగటం వల్ల చనిపోతాడు.
మిస్టర్‌రావు కుటుంబం పుణ్యక్షేత్రాలకు వెళ్ళిందని తెలిసి
ప్రస్తుతానికి వారిని వదిలేసింది. పెళ్ళాడ్డానికి వెళుతున్న
వైదేహికి ఫోటోలు ఇవ్వడానికి అల స్టేషన్‌కి వస్తుంది.
శేఖర్ కూడా వస్తాడు. భార్గవి మోపిన నేరానికి శేఖర్
వాయిదాలమీద డబ్బు కడుతున్నాడని తెలిసి భార్గవిపట్ల
అతనికున్న సిన్సియారిటీకి వైదేహి ఆశ్చర్యపోతుంది.
అల తనే వచ్చిన ఆలోచనని వైదేహికి చెప్పి, ఆమె
నిర్ణయాన్ని తెలుపుతూ ఉత్తరం వ్రాయమని అంటుంది.
శేఖర్‌తో, వైదేహిని వెళ్ళి, ఒప్పించాలని అల ఆలోచన.

పెళ్ళాడాలని బాంకే షెయిక్‌మన్
దగ్గరికి వెళ్ళి, తన ఉద్యోగం ఇవ్వమని అడుగుతుంది.

నౌకర్లకు ఉద్యోగం ఇవ్వాలని అనుకుంటాడు. సాయంకాలం హోటల్లో భోంచేస్తుండగా ప్రకాష్‌ని చూస్తుంది. అంత విచారంగా ఉన్న అతని ముఖాన్ని చూసి ఆమె అతనిలోని కోర్కె ఏది తెలుసుకుంటుంది. 'బాంక్‌లో తాను పనిచేసిన కాలానికి తన ఎకౌంట్‌లో ఉన్న ప్రావిడెంట్ ఫండ్, ఇన్సూరెన్స్ డబ్బు ఇవ్వాలని' బాంక్‌కి ఉత్తరం వ్రాస్తుంది. 'ఆమెకు రావలసిన డబ్బును జనరల్‌ఫండుకు బదిలీ చేసినట్లు' జవాబు వస్తుంది. జైల్లోనే చేసిన మోసం గ్రహిస్తుంది.

నైపుణ్యంగా వేషం మార్చుకుని యూనివర్సల్ బాంక్‌కి వెళ్ళి, ఫాతిమా పేరుతో ఖాతా తెరుస్తుంది. కంప్యూటర్స్ అమ్మే షాపుకి వెళ్ళి, యూనివర్సల్ బాంక్‌లో ఉన్న కంప్యూటర్‌కి ఎంట్రీ సంపాదించే తాను తెలిసిన పద్ధతిలో జనరల్‌ఫండ్ నుండి తనకి రావలసిన మొత్తాన్ని ఫాతిమా అకౌంట్‌కి మారుస్తుంది. తర్వాత తన అకౌంట్‌ని బాకారం బ్రాంచ్‌నుంచి హైదరాబాద్‌కి మార్చమని కోరుతూ ఉత్తరం వ్రాస్తుంది. హైదరాబాద్‌కి వచ్చి వేషం మార్చుకుని బాంక్‌కి వెళ్ళి డబ్బు డ్రా చేసుకుంటుంది.

అలా ఇంటికి తాళం వేయకుండా

బస్సులో రమ్య ఆలోచిస్తుంటుంది. ఉద్వేగం మొహంలో పడుతుంది. బ్యాగ్‌లో దుర్గ ఇచ్చిన అడ్రెసు చూసి స్వామి దగ్గరికి వెళుతుంది. దొంగతనం చేయటంలో సహాయపడమని వైష్ణవిని అడుగుతాడు. వైష్ణవి ఒప్పుకోదు. తిరిగి ఉద్వేగవేగంలో పడుతుంది. తనలోతాను ఉద్వేగాలు చూస్తుంది. కాని ఎందుకోగాని ఇమడలేకపోతుంది. చివరికి స్వామి దగ్గరికి వెళుతుంది.

స్వామి మిస్టర్ రావు ఇంట్లో

నగలు దొంగతనం చేయమని చెప్పి ఆ ఇంటి ప్లాన్ గీసి ఇస్తాడు. దొంగతనం చేసి నగలను విజయవాడలో అప్పగిస్తే ఇరవై అయిదు లక్షలు ఇస్తానని ఒప్పుకుంటాడు. దొంగతనం చేయాలా, వద్దా అనే సందిగ్ధంలోనే రావు ఇంట్లోకి ప్రవేశిస్తుంది. లాకర్‌లోని నగలను తీయగానే అలారం మ్రోగుతుంది. ఇన్‌స్పెక్టర్ వచ్చేలోపలే వేషం మార్చుకుని రావు మరదలుగా పరిచయం చేసుకుంటుంది. ఇన్‌స్పెక్టర్ ఆమెని నమ్మి వెళ్ళిపోతాడు.

నగలను తీసుకుని వైష్ణవి

ట్రైయిన్‌లో విజయవాడకు బయలుదేరుతుంది. ట్రైన్‌లో

రత్నాకరరావు, సుధాకరరావులని స్వపక్ష ఏజెంట్లు వచ్చి నగలను తీసుకుంటారు. విజయవాడలోగాని వాళ్ళు కనిపించరు. వాళ్ళు మోసగాళ్ళని గ్రహిస్తుంది. వాళ్ళు ఎయిర్‌పోర్టుకి వెళ్ళి ఉంటారని ఊహించి వెంటనే టాక్సీలో ఎయిర్‌పోర్టుకి వెళుతుంది. వేషాలు మార్చుకుని ఉన్న రత్నాకరరావు, సుధాకరరావులనుండి చాకచక్యంగా నగలను తిరిగి తీసుకుంటుంది. హైదరాబాదుకి వచ్చి వైదేహి స్వామిని కలుస్తుంది. విజయవాడలో జరిగినది తెలిపి, సుధాకరరావు, రత్నాకరరావులు అలాంటి మనుష్యులేనని చెప్పి ముందనుకున్నట్లుగానే యాభైవేలు ఇచ్చి నగలు ఇస్తానంటుంది. ఆ డబ్బుతో ఇల్లు కొనుక్కుంటుంది. వైదేహి కోర్టుకి వెళ్ళి చెప్తుంటుంది. విశ్వేశ్వరరావు ఇంట్లో వైదేహి దొంగతనం చేసిందని అనుమానం తప్ప ఆధారాలు లేక పోలీసుడిపార్టుమెంటు ఏమీ చేయలేకపోతుంది.

## ఇంగ్లీ నవలను తెలుగులోకి అనుసరించిన విధానం.

సూర్యదేవర రామమోహనరావుగారు వ్రాసిన 'వైషమ్య' నవల సిడ్నీషెల్డన్ వ్రాసిన 'ఇఫ్ టుమారో కమ్స్' అనుసరణ. ఈ విషయాన్ని రచయితే స్పష్టంగా చెప్పుకున్నారు. తెలుగు నవల ఇతివృత్తంలో నిర్మాణంలో అనుసరణ కొట్టొచ్చినట్లు కనిపించినా ఆంతరిక చైతన్యంలో ఎంతో అంతరముంది.

రెండు నవలల్లో కథ ఒకటే. కథానాయిక బ్యాంకులో పనిచేయడం, ప్రేమించడం, మోసపోవడం, జైలుకి వెళ్ళడం, విడుదల కావడం, శత్రువులపై పగతీర్చుకోవడం, దొంగగా మారడం, పెళ్ళిచేసుకోవడం అనే అంశాలు రెండునవలల్లోను ఒకటే. కాని రెండు నవలలకు ఆదర్శాలలో భేదం ఉంది. తెలుగు నవలలోని పేర్లు తెలుగు వాతావరణానికి అనుకూలంగా ఉన్నాయి. ఇంగ్లీ నవలలో తల్లి కూతుళ్ళు తెలుగునవలలో అక్కాచెల్లెళ్ళయ్యారు. అక్క స్వయంగా ఏమీ నష్టపోకపోయినా ఒక స్నేహితురాలికోసం న్యాయం అడగబోయి ఆపదలో చిక్కుకుంటుంది. తెలుగునవలలో ఇంగ్లీనవలలో కంటే 'ఆక్సిడెంట్స్' ఎక్కువ. ఇంకా 'విధిపాత్ర' ఎక్కువ.

ఈ 'స్టీలుబొమ్మలు' అన్న తెలుగునవల

ఇతివృత్త విస్తారం దాదాపు మొత్తం 'ఇష్టే ఉమారాణి కమ్స్'లో చిన్నప్పట్నుంచే సాగి కథానాయిక ఖైదుతో ముగిసిపోతుంది. ఆంగ్ల నవలలో కథానాయిక దొంగగా మారిన తరువాత కూడా ఎంతో కథ ఉంది. 'ఇష్టేఉమారాణీకమ్స్' ముగింపుకు 'డైమెండ్' ముగింపుకు ఎంతో తేడా లేదు.

'ఇష్టే ఉమారాణి కమ్స్' నవలలోని వైచిత్రపోషణ తెలుగు నవలలో కనిపించదు. ఆంగ్లనవలలోని కథానాయిక నవల చివరకు తిరిగివచ్చినా నవల ముగిసిపోయినా కూడా "రేప్ప గనుక వస్తే" (ఇష్టే ఉమారాణి కమ్స్ : 65, 349, 384) అని ఎప్పటికీ రాని తాను కలలుకనే 'రేప్ప కోసం' ఎదురుచూస్తూ ఉంటుంది. 'దురదృష్టవశాన నేరస్తుల జాబితాలోకి చేరిన వ్యక్తికి తిరిగి సాధారణ జీవితం గడపడం ఎంత కష్టమో చూపిస్తుంది ఆంగ్లనవల. ప్రతి ఘట్టంలోనూ ఆంగ్లనవలలోని కథానాయిక నేర ప్రపంచంనుండి తప్పించుకుని మామూలు మనిషిగా బ్రతకాలని కలలు కంటుంది. కానీ ఆ నేర ప్రపంచంలోకి వెళ్ళి ఒక సారి ఆమెను తిరిగి నేరాల సుడిగుండాలలోకి లాగుతుంది. ఆమె అందం, తెలివితేటలు, చాకచక్యము, సామర్థ్యము ఇన్నీ దొంగతనాల నిర్వహణా కొరకే వినియోగించబడినవి. ఒక బంగారు జీవితం

తన్ను తొందరపాటు పనితో (పిస్టల్ పట్టుకుని బెదిరించాలని చేసిన ప్రయత్నంతో - ఇఫ్ టుమారో కమ్స్ : 33) తిరిగి బయటకు రాలేని విషవలయంలో కూరుకుపోయింది. లక్షలు, కోట్లు డబ్బు ఆర్జించినా సుఖశాంతులతో బ్రతికే సౌభాగ్యం లేకుండా పోయింది.

ఆంగ్ల నవలలో చిన్న పాత్రలకూ న్యాయం చేకూరింది. సంఘంలో పెద్ద మనుష్యులుగా చలామణీ అవుతూ నేరాలు చేయించే పెద్ద మనుష్యుల జీవితాలను చక్కగా చిత్రీకరించారు రచయిత. ఓర్సాటి, మోర్గన్, గుంథర్ (ఇఫ్ టుమారో కమ్స్ : 159, 224). వారికి సంపదలు సమకూర్చి పెట్టే అభాగ్యజీవులు జెఫ్, ట్రేసీలు. సమాజ బాహిర, అంతరిక నిర్బంధాలను ఇంత సమర్థంగా నవలలో ప్రదర్శించి చూపారు రచయిత. అలాగే డిటెక్టివ్ కూపర్, ట్రేసీ వెంటపడటానికి, అతని విచిత్ర మానసిక పరిస్థితి (ఇఫ్ టుమారో కమ్స్ : 370-373) కూడా వివరించి ఒక విలక్షణమైన మనోవిశ్లేషణాత్మక పాత్రను చిత్రించారు.

తెలుగు నవలలో ఆంగ్లనవల స్థూల ఇతివృత్తాన్ని అనుసరించినా పాత్రపోషణ అంతగా పట్టించుకున్నట్లు లేదు. సమాధానం దొరకని ఎన్నో ప్రశ్నలు ఇతివృత్తంలో

తేలుస్తాయి. యం.డి. లలితారావు క్యాష్ కౌంటర్ దగ్గర క్లర్క్ మృణాళిని దగ్గరకు డబ్బు తీసుకున్నా రసీదు ఇచ్చింది. అంటే ఆమెను మోసగించే ఉద్దేశం లలితారావుకు లేదన్నమాట. ఉంటే రసీదు ఎందుకిస్తుంది? ఆక్సిడెంట్లో మృణాళినితో పాటు రసీదు కూడా కాలిపోయిందని తెలిసాక డబ్బు చెల్లించకుండా చనిపోయిన మృణాళిని మీద దొంగతనం నేరం ఆరోపించడం లలితారావు చేసిన ద్రోహం. రసీదును క్లర్క్ పోగొడుతుందని మృణాళిని తన దగ్గర పెట్టుకోవడం ఎంతవరకు సమంజసం? లలితారావుకి ఇచ్చిన డబ్బు ముప్ఫైరెండు వేలు. ఒక ఏరియాలో ఉన్న సూపర్‌బజారుకి వచ్చిన లాభం అంత ఉండటం సాధ్యమేనా?

మాళవిక మృణాళిని విషయం అంతా స్టాఫ్‌కి చెప్పుతుంది. వాళ్ళేమీ చెయ్యలేదా? అంత పెద్ద సూపర్‌మార్కెట్లో (? కోట్లాది లాభాలు సంపాదించిపెట్టే సూపర్ మార్కెట్) ఏ విషయమైనా రహస్యంగా జరుగుతుందా? లలితారావు ఆర్డరు ఇచ్చి మాళవికను వేరే షాపుకు పంపుతున్న విషయం సూపర్‌మార్కెట్లో వాళ్ళందరికీ తెలీదా? మాళవిక మరణం తరువాత వాళ్ళలో ఏ ఒక్కరూ ఈ విషయం పోలీసులకి చెప్పలేదా?

లలితారావు ఒక స్త్రీ. మేనేజింగ్ డైరెక్టరు. ఏ కారణం వల్లనో డబ్బుకి కక్కుర్తి పడి ఉండవచ్చును. కానీ మానభంగాలు, హత్యలు చేయించేటంత క్రిమినల్ కావలసిన అవసరం ఏమిటి? ఆ సూపర్ మార్కెట్ లో పనిచేసే ఒక స్త్రీ హత్యా కావించబడితే పోలీసులు అక్కడి ఉద్యోగులను కానీ మేనేజింగ్ డైరెక్టరును గానీ ఏమీ ప్రశ్నించలేదా?

నైమిష 'ఇఫ్ టుమారో కమ్స్' లోలాగానే అక్కని హత్యచేసిన వాడిని బెదిరించడానికి వెళ్ళి జైలులో చిక్కుకుపోయింది. అలా చిక్కుకుపోయిన నైమిషను శేఖర్ వచ్చి పలకరిస్తాడు. ఈ శేఖర్ పాత్ర ఎటువంటిది? ధీరోదాత్తుడా? అధీరుడా? ధీరోదాత్తుడయితే ఆటోలాగుతూ తన భార్య చేయని దొంగతనానికి డబ్బు చెల్లిస్తూ నీరసంగా జీవితం గడపడు. తన భార్యపైన మోపబడ్డ అపవాదును తొలగించడానికి ఎంతో కొంత ప్రయత్నించి ఉండేవాడు. అధీరుడైతే జైలులో ఉన్న నైమిషను కలుసుకునే ప్రయత్నం చేసి ఉండేవాడు కాదు. ఈ పాత్ర స్వభావం నవలలో స్పష్టంగా వ్యక్తం కాలేదు.

జైలు నుంచి బయటికి వచ్చిన నైమిష మామూలుగా బ్రతకడానికి ప్రయత్నించింది. కానీ సాధ్యం

కాలేదు. దొంగతనం ద్వారా కొంత డబ్బు సంపాదించాక వెళ్ళి, చేసుకుని సుఖంగా ఉంటుంది. ఇది సంభవమో, అసంభవమో కానీ నెమిసిస్ (Nemesis) కవితా న్యాయానికి విరుద్ధం. సహజంగా సత్ప్రవృత్తి కలిగి దొంగతనంలాంటి నేరాలు చేసినవారు శాంతితో బ్రతకలేరు. సంఘంలో అనేక నేరాలకు మూలకారకులయిన పెద్దమనుష్యులు ఉన్నారు. కాని వాళ్ళు స్వయంగా నేరాలు చేయడం లేదు, చేయిస్తున్నారు.

మొత్తం మీద 'ఇఫ్ టుమారో కమ్స్' తో 'నైమిష'ను పోల్చినప్పుడు ఒక సజీవ సృజనాత్మక ఆకృతికి కేవలం బాహ్య రేఖలను మాత్రమే అనుసరించిన ప్రతికృతి 'నైమిష' అని తోస్తుంది.

## కొమ్మనాపల్లి గణపతిరావు 'డిరెక్టర్' - కథాసారాంశం

మొదటి అధ్యాయంలో ప్రధాన పాత్రలని పరిచయం చేస్తున్నాడు రచయిత. సస్పెన్స్ సీరియల్ రచయిత వైనతేయని, అతని పట్ల, అతని నవలలపట్ల క్రేజీ ఉన్న శోభిరాణిని పరిచయం చేసాడు.

సీరియస్‌గా సీరియల్ వ్రాస్తున్న వైనతేయని ఫోన్ శబ్దం కదిలిస్తుంది. సస్పెన్స్ సీరియల్ వ్రాస్తుంటాడు. రాస్తున్న వేళ పాత్రలోకి లీనమై 'ఎలియనేషన్' అయి విపరీతమైన ఆందోళనకు గురవుతుంటాడు వైనతేయ. అయితే ఫోన్ శబ్దంతో రాయటం ఆపేసి ఫోన్ ఎత్తుతాడు. అటు నుంచి వచ్చిన శోభిరాణి 'మీ అభిమానిని' అని ఫోన్ చెప్తుంది. అతని 'పెట్రోలుదొంగ' నవలలో మాదిరి దొంగతనం చేసి పారిపోయానని, అందుకు కిరణ్ అనే అతను కారకుడని ఆమె మాటల మత్తులో వైనతేయని ముంచుతుంది. గుట్టు చెప్పి ఇందిరాపార్కుకి రమ్మనగానే ఏమీ ఆలోచించకుండా బయలు దేరుతాడు.

వైనతేయ ఇందిరాపార్కుకి వెళ్ళి అవధూల పాలపుటాడుగారి శోభిరాణి గుర్తించలేకపోతాడు. రచయితగా

ఎంతో పేరు సంపాదించుకున్న వైధేయ రోషిణి చేతిలో దెబ్బ తింటాడు. వారపత్రిక ఆఫీసుకి వెళ్ళిన వైధేయకి రోషిణి నుండి మళ్ళీ ఫోన్ వస్తుంది. ఇందిరాపార్కులో రోషిణిని సత్ప్రవర్తనలో పొరపాటుపడ్డానని తెలుసుకుంటాడు.

ఓ ఘనాతనమైన రెస్టారెంట్లో రోషిణి, వైధేయలు కలుసుకుంటారు. ఆమె ఒంటరిదని, తెలివితేటలకి అబ్బురపడతాడు. ఆమెని ఇంటికి ఆహ్వానిస్తాడు. రోషిణి ఎంత శక్తిగలదని వైధేయ గ్రహించలేకపోతాడు.

ఆ రాత్రి, సెలాఫ్రేమువులోంలోని ఒక ఇంటిలో కోరేసింగ్ ఏదో అతను భార్య చేసిన నమ్మకద్రోహంతో కుమిలి పోతుంటాడు. అతడి పేరు ఆనందరావు. ఆరోజు ఇందిరా పార్కులో తోటల్లో తన భార్య కలుస్తున్న వ్యక్తి, వైధేయ అని పొరపడి చెంపదెబ్బకొట్టిన వ్యక్తి ఇతనే. వైధేయ రాస్తున్న 'మూరాటాహిమం' వరియలేఖలంగా తన భార్యకి కూడా రంగు,రుచి, వాసనలేని మెటాలిక్ పాయిజన్ ఇచ్చి చంపేస్తాడు. రచయితగా వైధేయ ప్రపంచానికి చెప్పింది ఒక ప్రాణం పోవడానికి సహకరించింది.

వైధేయ రోషిణిని కలుసుకునే సమయంలో ఆమె అతడిని తిరస్కరిస్తుంది. ఏదైనా చరిత్ర సృష్టిసే

ఆతడికి లొంగిపోతానని షరతు విధిస్తుంది. చట్టానికి దొరకకుండా చేసే నేరాల వలన చరిత్రని సృష్టించ వచ్చని నిరూపించమంటుంది. ఆమె అసాధారణ సౌందర్యం ముందు అతడు ఓడిపోతాడు. ఒక సామాన్యమైన అందమైన అమ్మాయి ఈ విధంగా ఎలా ఆలోచిస్తోంది అని ఆలోచించని వైదేహిలో కలుగుతుంది. ఆమెని చేపట్టుకోవడం ఇష్టంలేని వైదేహి మారణహోమానికి సిద్ధపడతాడు.

భయంకరమైన పీడకలతో ఉలిక్కిపడి లేస్తుంది రాధిక. కలలో కార్చిచ్చులా వ్యాపించిన మంటలు ఆమెకు నిద్రాభంగం కలిగించాయి. వైదేహి సగం రాసి వదిలేసిన సీరియల్ని చదువుతుంది. అందులో 'తల్లి జబ్బు పడితే, ఎలాగైనా మందులు కొనాలని బయలుదేరిన ముకుందం పెట్రోలుబంకు దగ్గర ఆగుతాడు. అతని దగ్గర డబ్బుండదు. అతని దృష్టి పెట్రోలుబంకువాని కాష్ బాక్స్ పై పడుతుంది" అని రాసి ఉంది. నిద్రమాని చదువుతున్న రాధిక దగ్గరికి వస్తాడు. వైదేహి. అతని రచనని మెచ్చుకుంటుంది. 'తనకి అమ్మోరయ్యా గుర్తుకొస్తోంది అపోహ్యాం' అని అంటున్న రాధికని ఆశ్చర్యంగా చూస్తాడు. నిరాయుధుడైన ముకుందం దొంగతనం ఎలా చేస్తాడో, ఇలా ప్రాక్టికల్‌గా ఒక పెట్రోలుబంకుని దోపిడీ చేసి చూపిస్తాడని

సవాల్ చేస్తుంది. ఆతని భాగస్వామినంతో చేసే దొంగతనం సంఘటనకి రచనలో చిత్రీకరించవచ్చునంటుంది. వైధేయ భయ పడతాడు. ఆతడు దొంగతనానికి ఒప్పుకుంటే రాత్రికి ఆతడికి లొంగిపోతానని ఆశ పెడుతుంది. ఆమె మీద పిచ్చి కోర్కె పెంచుకున్న వైధేయ దొంగతనం చెయ్యడానికి ఒప్పుకుంటాడు.

ఆన ఉన్నతస్థితికి కారణమైన పిచ్చిదంటే వైధేయికి ఎనలేని ప్రేమ, జాలి. ఇక్కడే పోయింది... ఇక్కడే పోయింది ఆని వస్తూ చెత్తకుండీ దగ్గర వెతుకుతూ ఉండే ఆ పిచ్చిదాని మూలంగా పోగేసుకున్న కాగితాలు లభ్యం కావడం, ఆ కాగితాల కారణం ఈరీతిగా నిలదొక్కుకోవడం జరిగింది. అప్పటి నుంచి ఆ పిచ్చిదానికి డబ్బు ఇస్తూనే ఉన్నాడు.

పెట్రోల్ బంకుని లూటీ చెయ్యడానికి ప్లాన్ వేస్తారు. వైధేయ రెస్టారెంట్ బయట ఉన్న దాటున్న కారుని దొంగిలించి సిటీకి దూరంగా ఉన్న పెట్రోల్ బంక్‌ని దాటి హోటలోని సంకేత స్థలం దగ్గర ఎదురుచూస్తారు. శోభిత పెట్రోల్ బంక్ మేనేజర్ని బెదిరించి కాష్‌బాక్స్ లాటుమని కారులో కూర్చుని బంకేవాడికి తైలశేని విసిరేస్తుంది. ఆంతను

ముందే ఆమె పెట్రోల్ పంప్‌నాజిల్‌ని తిప్పి మేనేజర్‌ని, పనివాడ్ని పెట్రోల్‌తో పూర్తిగా తడిపేస్తుంది. నేలంతా పెట్రోలుతో నిండి ఉంటుంది. ఆమె విసిరిన లైటర్‌తో బంక్ పేలిపోతుంది. ప్రమాదం గ్రహించిన మేనేజరు, పనివాడు దూరంగా పారిపోతారు. సరిగ్గా అప్పుడే ఒక ఆకారం చెట్టు పక్కనుంచి బంకు వైపుకు వెళుతుంది. రోషిణి కారును హైవేలో వదిలేసి, వైధేయ తెచ్చిన కారులో రెస్టారెంట్‌కి వస్తారు. అక్కడ ఆనందరావు తన కారు కనిపించడం లేదని పోలీసులకు చెప్తుంటాడు. రోషిణి హైవేలో వదిలేసిన కారు ఆనందరావుది.

దొంగతనం పర్యవసానం ఎలా ఉంటుందోనని భయపడుతుంటాడు వైధేయ. తన మాటల గారడీతో రోషిణి భయాన్ని పోగొడుతుంది. ఒప్పందం ప్రకారం ఆ రాత్రి, రోషిణి వైధేయకు లొంగిపోతుంది. మంటలు వ్యాపించిన కలతో రోషిణి మేల్కొంటుంది. ఏవో సంఘటనలను గుర్తుచేసుకుని బాధపడుతుంది.

పేపర్లు 'పెట్రోల్‌బంక్' విషయాన్ని ప్రముఖంగా ప్రచురించాయి. ఆమె దొంగతనం చేసిన పెట్రోల్‌బంక్ కిరణ్‌దని తెలిసి రోషిణి సంతోషిస్తుంది. వైధేయ భయపడుతుంటే ఎట్టి పరిస్థితులలోనూ ఆమె పట్టుబడదని

ధైర్యం చెప్తుంది.

ఆనందరావు ద్వారా పొరపాటున శాస్త్రి చేతికి చిక్కుతుంది. ఆమె ఆనందరావుకి ఫోన్‌చేసి కారు విజయవాడ హైవేలో ఉందని, తెచ్చుకోమని అంటుంది. అతను పోలీసులకు వెళ్ళినా చెప్తే 'అతను భార్యని చంపినట్టు' చెప్తానని బెదిరిస్తుంది.

రెస్టారెంటుకి వెళ్ళిన మైత్రేయ, శాస్త్రిలను ప్రెస్ ఫొటో జర్నలిస్టు కలుస్తాడు. మేనేజర్ స్పృహలోకి వచ్చి అమ్మాయి దొంగతనం చేసిందని చెప్పాడని ప్రెస్ అంటాడు. భయపడుతున్న మైత్రేయకి ధైర్యం చెప్తుంది శాస్త్రి. పోలీస్ ఇన్స్పెక్టర్ కిరణ్ కూడా వారికి ఎదురుపడతాడు. శాస్త్రి జైలునుంచి విడుదల కావడం గురించి ఎగతాళిగా మాట్లాడుతాడు. మైత్రేయని అతడికి పరిచయం చేస్తుంది. టమినీ తెలుపుకి అన్వయించుకునే ఆశావాదిని కానని చెప్పి కిరణ్‌కి 'ఆయోవార్డ్ భైషల్' కథను వివరిస్తుంది. ఇంటికి వెళ్ళాక కిరణ్‌కి పరిచయం చేసినందుకు నిలదీస్తున్న మైత్రేయని వదిలి వెళ్ళిపోవడానికి సిద్ధపడింది. ఆమెని ఆపుతాడు మైత్రేయ.

పెట్రోల్ బంక్ దగ్గర పోలీసులకి 'D' ఓవ

అక్షరమున్న కార్డ్‌బోర్డ్ దొరుకుతుంది. పెట్రోలుబంక్ మేనేజర్ పోలీసుస్టేషన్లో సంప్రదించిన స్త్రీ దమయంతి. ఆమె కొన్నాళ్ళ క్రితమే చనిపోయిందని, అతడు చెప్పిన కారు నంబర్‌గల కారు లేదని పోలీసుల దర్యాప్తులో తేలుతుంది. మేనేజరుకి పిచ్చి పట్టిందని నిర్ణయించుకుంటారు పోలీసులు.

బాగా తాగి ఉన్న ఆనందరావు, బార్‌లో పాటలు పాడే రమేష్ అనే వ్యక్తిపై చేయిచేసుకుంటాడు. కిరణ్ ఆనందరావుని పిలిచి మందలించి పంపుతాడు. రమేష్, ఆనందరావు భార్య ప్రియుడు. ఇదంతా హేమ దృష్టిలో పడుతుంది.

ఉదయం డ్రాయింగ్‌రూమ్‌లో కథ రాస్తున్న వైదేహి బయట నిలబడి తమ ఇంటివైపే చూస్తున్న ఒక వ్యక్తిని గమనిస్తుంటాడు. వైదేహి అతడిని చూసి కిరణ్ పంపిన మనిషి కావచ్చని అంటుంది. ఆనందరావు భార్యను చంపేసి, శవాన్ని ఖననం చేసాడని, నిజాలు తెలాలంటే శవాన్ని బయటకు తీయాలని పేపరులో వస్తుంది. ఆ పాత్ర రాసింది హేమే. వైదేహి రాస్తున్న నవలలోని ప్రత్యర్థులని మట్టుబెట్టినట్లు కిరణ్‌పై దెబ్బకొట్టాలంటే ఆనందరావు భార్య శవాన్ని మాయం చేయాలని పథకం వేస్తుంది హేమ.

వారపత్రిక ఆఫీసునుంచి వస్తున్న వైదేహిని ఒక పబ్లిషరు ఆత్మారాం కలుస్తాడు. ఆతడి నవలని పబ్లిష్ చేసే అవకాశం ఇప్పించమని ప్రాధేయపడతాడు. 'ఇంటికి వస్తే, మాట్లాడుకుందాం' అని చెప్పి వైదేహి ఆటో ఎక్కి అతని ఫోటో ఉన్న వనక్కి వేకాంత, ఆతడికి నియమించిన కిరణ్‌పై పగసాధించాలని దృఢంగా నిశ్చయించుకున్నాడు. ఒక బలమైన పనికి పూనుకునేముందు దేవుడికి మొక్కు చెల్లించినట్లు, ఒక బలమైన ప్రత్యర్థిని దెబ్బతీయడానికి సిద్ధపడబోతున్న వైదేహి పిచ్చిదాని దగ్గరికి వెళ్ళి డబ్బు ఇస్తాడు. ఆతడిని ఆప్యాయంగా చూస్తాడు తాత.

ఇంటికి వచ్చిన ఆత్మారాంని 'నవల ఇవ్వనని' వెళ్ళగొడతాడు. ఆత్మారాంపై ప్రదర్శించిన కోపానికి కారణం ఉందని, దాన్ని ఎప్పుడైనా వివరిస్తానని రోషిణితో అంటాడు.

శ్మశానంలో భూర్జ్ శవాన్ని బయటికి తియ్యడానికి గోతిని తవ్వుతున్న ఆనందరావుని చెట్టుచాటునుంచి రోషిణి భయపెట్టిస్తుంది. ఆనందరావు పారిపోతాడు. వైదేహి, రోషిణిలు శవాన్ని పైకి తీసి పెట్రోలుపోసి కాల్చేస్తారు. ఆనందరావు, కిరణ్ స్నేహితులని తెలుసుకుని వైదేహి

ఉక్కిరైపోతాడు. కిలాక్ ఉండుండలతోనే ఆనందరావు చూపిన హత్యను ఆత్మహత్యగా నిరూపించగలిగాడని లోపికి వైదేహి వివరిస్తుంది. వారు శ్మశానం నుంచి బయటికి వెళ్ళిపోగానే చెట్టు వెనక ఉన్న ఒక ఆకారం సమాధి దగ్గరికి చేరుకుంటుంది.

సంఘం వెలివేసిన ఒక అల్లరిపిల్ల నాని. అనాథశరణాలయంలో పెరుగుతుంటాడు. ఒకరోజు ఆతని దగ్గరికి ఒక వ్యక్తి వస్తాడు. ఆతడు నాని తల్లికి స్నేహితుడినని చెప్పుకుంటాడు. 'రామారావనే వ్యక్తి చేసిన మోసం వల్ల నాన్న తల్లి కొండపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నదని' నానికి చెప్పి ఆతడు వెళ్ళిపోతాడు. తల్లిదండ్రుల ప్రేమ కోసం పరితపిస్తున్న నాని తండ్రిని వెతుక్కుంటూ బయలు దేరుతాడు.

ఒకప్పుడు చిన్న ఇటుకల వ్యాపారం చేసుకునే రామారావిప్పుడు పెద్ద కాంట్రాక్టరు. ఆ ఇంట్లో పనివాడిగా చేరుతాడు నాని. తల్లి స్థానంలో ఉన్న స్త్రీ చూపే నిర్లక్ష్యాన్ని భరిస్తూ, తండ్రి ప్రేమ గురించి ఓర్పుతో ఉండి పోతాడు. నాని యువకుడయ్యాడు. పదేళ్ళు గడిచిపోయాయి. రామారావు భార్య పరాయి పురుషుడితో ఉండటం చూసి

భరించలేక అతనిని కొడతాడు. ఆ సమయంలోనే వచ్చిన రామారావుకి భార్య నహీన్ చెడువాడని చిత్రీకరించి చెప్పడంతో, అతడు దెబ్బలతో నహీన్ శరీరాన్ని తూట్లు పొడిచాడు. నహీన్ ఒళ్ళునున్న మమతల పందిరి నేలరాలి పోయింది. 'అది మైత్రేయి' నవలలో రాసిన వైదేహి గతాన్ని చదివి రోషిణి రామారావు ఎవరని ప్రశ్నిస్తుంది.
'ఈ క్షణం వరకూ నేనెవరో తెలీని ఈ అజ్ఞాతం నా తండ్రి' అని వైదేహి అంటాడు. రోషిణి ఆశ్చర్యపోతుంది. అడుగడుగునా అవమానాలు, ఆత్మనూన్యతతో పెరిగిన వైదేహి ప్రపంచంపై కసి తీర్చుకునే ధైర్యం లేక కలం పట్టాడు. అందుకే సెక్స్, క్రైం, వయొలెన్స్‌లతో రచనలు చేస్తూ యువయువతుల్ని క్రిమినల్స్‌గా మారుస్తున్నానని అంటాడు. కలాన్ని ఆయుధంగా మార్చుకుని, చట్టానికి దొరకని హంతకుడిగా సమాజంపై కసి తీర్చుకుంటూ ఇగోని చల్లార్చుకుంటుంటాడు.

కల్పనలతో కూడిన సాహిత్యం కలకాలం నిలవదని హెచ్చరిస్తుంది రోషిణి. 'ఎంతోమంది ఆడపిల్లల్ని ఎంతో తేలిగ్గా లోబర్చుకుని తాను ఆ జీవితానికి స్వస్తి చెప్పి ఆమె మనిషిగా మిగిలిపోవాలని ఉందని' అంటాడు. ఆ మాటలు రోషిణిలో అలజడిని రేపుతాయి.

కొంతమంది గూండాలు వచ్చి వైదేయని కొట్టి రోషన్ని ఎత్తుకుపోతారు. వైదేయ పోలీస్ స్టేషన్కి వెళ్ళి కిరణ్కి కంప్లైంట్ చేస్తాడు. కిరణ్ నిర్లక్ష్యంగా మాట్లాడుతాడు. నిస్సహాయంగా తిరిగి వచ్చిన వైదేయకి ఇల్లంతా చిందరవందరగా ఉండటం చూస్తాడు. అతని ప్రెస్సు తగలబడి ఉంటుంది. దొంగలబారి నుంచి తప్పించుకుని వచ్చానని చెప్తున్న రోషన్ని నమ్ముతాడు. అంతా కిరణ్ చేయిస్తున్నాడని వైదేయ నమ్మకం. ఆమె ప్రేమకై తపిస్తున్న వైదేయ ఆమె గురించి ఎలాంటి ఇబ్బందినయినా ఎదుర్కోవడానికి సిద్ధపడతాడు.

ఇంటర్నేషనల్ చెస్ ఫెడరేషన్లో మెంబరుగా, ప్రపంచ చెస్ చాంపియన్స్లో ఒకడిగా గుర్తింపబడిన మహేంద్ర తన మిత్రులకు స్టార్ హోటల్లో పార్టీ ఇస్తాడు. కిరణ్, సందేశ్, జాన్సన్లు మహేంద్ర మిత్రులు. ప్రతిసారి ఏ ఊళ్ళోనైనా పార్టీ చేసుకోవడం, కలుసుకోవడం ఆనవాయితీ. సందేశ్ విజయవాడలో ఓ పెద్ద జ్యూయలరీ షాపుకి మేనేజరు. జాన్సన్ పారిశ్రామికవేత్త. ప్రద్యుమ్నరావు ఉద్యమపోరాటాలను నడిపించే అతిక్రూరుడైన వ్యక్తి.

మహేంద్ర ఓ కార్ ఫోన్ చేసి పంపిస్తానని

చెప్పిన కాల్‌గర్ల్స్‌ని గురించి ఎదురుచూస్తుంటాడు. ఫోన్ చేసిన స్త్రీ కాల్‌గర్ల్స్‌ని లిస్టు పంపిస్తుంది. అందులో అందరి పేర్లు, వారి పక్కనే రేట్లూ వేసి ఉంటాయి. ఆ స్త్రీ ఫోన్ చేయగానే అందరినీ పంపిస్తే సెలక్టు చేసుకుంటానని అంటాడు. తెల్లటి లిస్టు కాగితాన్ని కాల్చేస్తుంటే ఆ వేడికి కాగితంలో నిలువుగా రెండు గీతలు ఏర్పడతాయి. అమ్మోనియం క్లోరైడ్ కాపర్ సల్ఫేట్ మిశ్రమాన్ని నీటిలో కలిపి కావలసిన అక్షరాల పక్కన గీతగీస్తే ఎండిన వెంటనే రేఖ అదృశ్యమవుతుంది. మళ్ళీ వేడి తగలగానే రేఖ ప్రత్యక్షమవుతుంది. అలా ప్రత్యక్షమయిన గీత పక్కన ఉన్న అక్షరాలని, వాటి పక్కన ఉన్న అంకెలని డీకోడ్ చేస్తే 'నీ అంతు చూస్తాను' అని వస్తుంది. పదునైన మేధాశక్తిగల మహేంద్ర, దాన్ని కనిపెడతాడు. కాని దాన్నెవరికీ చూపించకుండానే చింపేస్తాడు.

వెళ్ళిపోతున్న తాషీకని వైద్యుడు ఆపుతాడు. 'అతని దగ్గర ప్రత్యర్థులని చిత్తుచేసే శక్తికి మిస్టీరియుక్తమైన దబ్బుతాదని,' తన గురించి అతను చాలా నష్టపోవలసి వస్తుందని వెళ్ళిపోవడానికి

సిద్ధపడుతున్నాడని అంటుంది. ఆవలించి పిరికితనాన్ని ప్రార దోలి ఆమె మనిషిగా మారుతానని మాటిస్తాడు. సాహిత్య మనో ఆయుధంతో చరిత్ర సృష్టించమని ఆతడికి స్ఫూర్తి నిస్తుంది. వైదేహి కళ్ళలో కనిపిస్తున్న ఆరాధన రాఘవేంద్రని కలవరపరుస్తుంది. రాఘవ చెప్పిన ప్రతి మాట వైదేహి హృదయాంతరాళాన్ని తాకింది. కర్తవ్యం బోధపడ్డాక మొట్టమొదట వైదేహికి గుర్తువచ్చింది కిరణ్. ఎందుకో అతడి దగ్గరికి బయలుదేరాడు. వైదేహి ఎక్కడికి వెళుతున్నాడో రాఘవకి ఊహించగలిగింది. గుండాలు రాఘవని ఎత్తుకెళ్ళడం, క్రిష్ణ తగలబెట్టడం అంటూ రాఘవ ఆడిన నాటకమని వైదేహి ఏనాటికీ ఊహించలేదు.

'శవాన్నేం చేసారు?' చెప్పమని ఎసిపి ధావన్ ఆనందరావుని నిలదీస్తాడు. అన్ని వైపుల నుంచి వత్తిడి పెరగడం తో పరిశోధన తొందరగా పూర్తి చెయ్యాలని ఎసిపిధావన్ కోరిక. సమాధిలో శవం బదులుగా 'I' అని రాసిఉన్న కార్డుబోర్డు దొరుకుతుంది. ఎసిపి ప్రశ్నలకి కంగారుపడిన ఆనందరావు కిరణ్ వైపు చూస్తాడు. అది కనిపెట్టిన ఎసిపి ధావన్ కిరణ్‌కి తెలుసా అని అడుగుతాడు. ఆ ప్రశ్నకి కిరణ్ ఉలిక్కిపడుతాడు. 'I, D అనే అక్షరాలు దొరికాయి I.O.T కూడా

లభిస్తే ఆనన్ని 'ఇడియట్' (IDIOT) అని నిరూపిస్తాయి అని ఊహిస్తున్న భావనకి చిరాకొస్తుంది. ఇప్పుడో అపరిచిత వ్యక్తి నుండి ఫోన్ వస్తుంది. ఆ వ్యక్తి అంతర్రాష్ట్రీయ యుగాదినన్, ఆనందరావు భార్య శవాన్ని మాయంచేసింది తామేనని' ఒప్పుకుంటాడు. 'ఈసారి కూడా తప్పించుకున్నారని' భావన్ అంటాడు. ఎవరు తప్పించుకున్నారని కిరణ్ అడుగుతాడు. 'నువ్వే' అనేసరికి కిరణ్ ఉలిక్కిపడతాడు. తన ఓటమికి కిరణ్ వంటి సబార్డినేట్ కారణమనే ఉక్రోశంతో భావన్ 'నువ్వే' అంటాడు. కిరణ్ మరోలా ఊహించుకుని బాధపడతాడు. మతిభ్రమించినవాడిలా మాట్లాడుతున్న భావన్ని పోలీసు ఆఫీసర్లంతా ఆశ్చర్యంగా చూస్తారు.

గొంతుమార్చి భావన్కి ఫోన్ చేసింది వైదేహియనే. కుంటి దగ్గర జ్వరంతో పడున్న పిచ్చిదానికి సపర్యలు చేస్తుంటాడు తాత. వైదేహి వచ్చి డబ్బులిచ్చి తాతకిచ్చి 'ట్రీట్మెంట్ ఇప్పించమని చెప్పి వెళ్ళిపోతాడు. ఎప్పటిలాగే తాత ఆమెని ఆశ్చర్యంగా చూస్తాడు.

ఖరీదైన రెస్టారెంట్లో కూర్చుని మాట్లాడు కుంటూ ఉంటారు కిరణ్, ఆనందరావు. శవం ఎలా మాయమయ్యిందని ఇద్దరు ఆలోచిస్తుంటారు. వెంటనే భావన్

తనని అనుమానిస్తున్నట్లు సందేహం కలగటంతో కిరణ్‌కి ఇబ్బందిగా ఉంది. భార్యని చంపిన విషయం ప్రత్యర్థికి ఎలా తెలిసిందని కిరణ్ ప్రశ్నిస్తాడు. ఆనందరావు హత్యా విషయం డైరీలో రాసుకున్నాడని తెలిసి ఆనందరావుని తిడతాడు. భవిష్యత్తుని గురించి ఆలోచించి కిరణ్ కలవర పడతాడు. తూలిపోతున్న కిరణ్‌ని డాక్టర్ దగ్గరికి తీసుకుని పోతాడు. వైధేయ వాడిని గమనిస్తుంటాడు.

రోషిణి తన గొలుసు ఉత్తి బంగారాలతోనే ఇల్లు కట్టుకు తీసుకుని తర్వాత వైధేయకు చూపిస్తుంది. అనుమానితమైన పరిసరాలు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉన్నప్పుడే మనిషి మేధస్సు మరింతగా వికసిస్తుందని ఆమె అభిప్రాయం. రాత్రి కాంతి యూనిట్లైన కథలోని భాగానికి మరింత తోడిస్తూ రాస్తుంటాడు వైధేయ. ఆమె రచనలు ఇకపోతే వాటి రాసిన 'ఆలోచనలో' లాగా లక్షలు వెలచిమ్మే స్థాయి రావాలంటే ఏదైనా సస్పెన్స్ సృష్టించాలని రోషిణి అంటుంది. సీరియల్లో రాసే సంఘటనలు నిజంగా జరగడమే 'సస్పెన్స్' అని అంటుంది. సీరియల్లో రాసే సంఘటనల వంటి సొంత మనసు చెప్పామని అంటే వైధేయ ఉలిక్కిపడతాడు. గుర్తువాడు కావాలంటా కిన్ను తీసుకోవాలంటుంది. విచక్షణా జ్ఞానాన్ని

శిల్పాయి ఆలోచిస్తున్నావని గాని, ఒక విషవలయంలో కూరుకు పోతున్నట్లుగాని తెలుసుకోలేని వైధేయ శిష్యకి చెప్పిన విధంగా హామీకి సిద్ధపడతాడు.

కిరణ్‌పై ఉక్రోషంతో మొదట అతడిని పడగొట్టడానికి పథకం వేస్తాడు. వెంటనే ఆనందరావుకి ఫోన్ చేసి అతడిని భయపెట్టి డాక్టర్ ఇచ్చిన కాప్సూల్స్‌లో క్రానిక్ పాయిజనింగ్‌కి (స్లో పాయిజన్) అవసరమైన $As_2O_3$ ని నింపి కిరణ్‌కి ఇవ్వమని అంటాడు. ఆనందరావు ఓ పెద్ద డ్రగ్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడని, అతనికి $As_2O_3$ సంపాదించడం తేలికని వైధేయకి తెలుసు.

సాయంకాలం భరత్ జ్యూయెలరీ మార్ట్ కు వంద అడుగుల దూరంలో కారు ఆపి వైధేయ దిగుతాడు. అటు నుంచి వెళ్తున్న స్త్రీని శిష్య సైగచేసి చూపిస్తుంది. వైధేయ సంతోషంతో కూడిన కళ్ళనల్లి, ఆ స్త్రీ చెప్పి, చెల్లెలి కోసం నగ కొనడానికి ఆ: తెలుసుకుని షాపులోకి వెళ్తాడు. షాపు వాళ్ళు జంటగా వస్తున్న వారిని చూసి భార్యాభర్తలని అనుకుంటారు. డైమండ్ నెక్లెస్ చూస్తున్న ఆమెతో కారులో ఉన్న డబ్బుని తీసుకువస్తానని వైధేయ బయటకి వెళ్తాడు. అతడు తనతోపాటు లక్ష్మి శిరీషు చేసే

స్టేషన్ వెంట తీసుకుపోవడం ఎవరూ గమనించరు. కొంతసేపటికి నగ పోయిన విషయం గమనించి షాపువాళ్ళు ఆమెని వెళ్ళనివ్వకుండా ఆపి పోలీసులని పిలిపిస్తారు. కిరణ్ వచ్చి ఏడుస్తున్న భార్యని చూసి షాక్ తింటాడు.

జ్యుయెలరీ షాపులో అన్‌ట్రాప్‌లో ఇరుక్కుపోయిన అమ్మాయి గురించి బాధపడతాడు వైదేహి. ఆమె కిరణ్ భార్యని, ఛీఫ్ మినిస్టర్ రాఘవరావుగారి ఏకైక కూతురని దీపికి చెప్తుంది.

ఏసీపీ ధావన్‌పై కమిషనర్ చిందులుతొక్కుతున్నాడు. ధావన్ వచ్చి కిరణ్‌పై మండిపడతాడు. దొంగతనం జరిగిన షాపులో 'E' అనే అక్షరం దొరుకుతుంది. దొంగల ఉద్దేశమేమిటో అర్థం చేసుకోలేకపోతాడు ధావన్.

ఇంటికి వచ్చిన కిరణ్‌ని 'దొంగలు దొరికారా' అని భార్య నిలదీస్తుంది. అతడి అసమర్థతని వేలెత్తి చూపిస్తుంది. అతడిలాంటి వ్యక్తికి భార్య అయినందుకు బాధపడుతూ 'ఒకనాడు నువ్వు చేసిన పాపాన్ని పలుకుబడితో కప్పగలిగినా, దేవుడి న్యాయస్థానంలో మాత్రం దోషివేనని భర్తని ఎత్తిపొడుస్తుంది. భార్య మాటలని భరించలేక కిరణ్ బెడ్‌రూమ్‌లోకి వెళ్ళి ఆనందరావు తెచ్చి ఇచ్చిన ట్రయిన్

కాఫ్స్లోన్‌ని వేసుకుని పడుకుంటాడు. ఎప్పుడైనా బ్రెయిలీ లెటర్‌ని చదువుతాడు. అర్థం కాకపోవడంతో ఆలోచించి తక్కిలోక ఊరికే వదిలేస్తాడు. ఆ లెటర్ శోభికి రాసిందని, దాన్ని డీకోడ్ చేస్తే యువర్ డేస్ ఆర్ కమ్మింగ్ టు ఏన్ ఎండ్ అని వస్తుందని ఊహించలేకపోతాడు.

మాంగల్యాన్ని కొనసాగించగల శక్తిని ఇమ్మని దేవుడిని వేడుకొంటుంది శోభిక. నల్ల దబ్బుని దాచుకోవాలని భవనంలోని పాత్రలు ప్రశ్నలు వస్తున్నట్టు రాజస్థాన్ వైద్యుడు చెప్పగానే ఊరంతటి కోపిడి తాము కూడా చెప్తామని వైద్యుని ప్రశ్నిస్తుంది. వారిని కిటికీ అవతలనుండి రెండు కళ్ళు గమనిస్తాయి.

హిమాయత్‌నగర్‌లో చిన్న మహేంద్ర ఇంటికి సంఘ దంపతుల వేషంలో వెళ్ళి, గర్భానికి స్వాహా పోలుస్తి దొంగతనం చేస్తారు. మహేంద్ర ఇల్లు ఎన్నుకోవడం కాకతాళీయం కాదని, తాను నేరాలు చేయడానికి కారణాలు స్త్రీయని శోభికి తన గతాన్ని చెప్పడం మొదలుపెడుతుంది.

తల్లి బతికి ఉన్నప్పుడు నాకు అమ్మ ఎందుకి బాధ పడుతుందని అర్థం అయ్యేది. ఊరికే సమాధానం చెప్పలేదు. నా నవలలలో నేను అభిమానం పెంచుకున్నాను. నా నవలలోని రామయ్యగారిలా చిన్న కిరణ్‌ని

ప్రేమించాను. కిరణ్ గురించి అమ్మ అడిగింది. ఆమె పడుతున్న బాధను అర్థం చేసుకోలేకపోయాను. అర్ధరాత్రి, మెలుకువ వచ్చిన నాకు అమ్మ మంటలకు ఆహుతి అవుతూ కనిపించింది. ఆమె దగ్గరికి వెళ్ళేలోపే తలుపులు వేసేసింది. ఇలా ఎందుకు చేసావని నిలదీస్తున్న నాకు కొనఊపిరితో కొట్టుకుంటూ జరిగిన కథంతా చెప్పింది. నాన్న పోవడంతో మాకున్న ఒక్క లాడ్జిని తనకి చూడటం బాధాకరమని, దాన్ని అమ్మేసి డబ్బు బ్యాంకులో వేయాలని భావించింది. ఆ విషయం బాబాయికి చెప్పింది. అప్పటికే రాజకీయాల్లో తిరుగుతూ ఎమ్మెల్యేగా ఉన్న బాబాయ్ 'జాన్సన్' అనే వ్యక్తిని తీసుకువచ్చి ముప్పయి లక్షలకి బేరం కుదిర్చాడు. రిజిస్ట్రేషన్ లాంఛనాలన్నీ పూర్తిచేసి డబ్బు ఇంటికి తెచ్చింది.

ఎందరో అనాథలకు చదువు చెప్పించింది అమ్మ. వాళ్ళలో ఒకడు సందీప్. 'అమ్మాయి పుట్టిన రోజుకి నగ కొనండి' అని సలహాయిస్తే, అమ్మ అతడిని వెంట తీసుకుని నగలషాపుకి వెళ్ళింది. నగ బేరమాడి డబ్బు షాపు వాడికి ఇస్తే, అవి దొంగనోట్లని షాపువాడు పోలీసులకి ఫోన్ చేసాడు. పోలీసులు అరెస్టు చేయాలని వస్తే

జాన్సన్ తనకు ఉద్యోగమిచ్చాడని వాళ్ళని ఇంటికి తెచ్చి డబ్బు చూపించింది. మధ్యాహ్నం బదులుగా రాత్రి లక్షలు కంటుంటే అమ్మ కూడా ఆశ్చర్యపోయింది. అలాగా అయితే తాంగనీల్లే. నాకు మనసిచ్చినవాడు, పెళ్ళిచేసుకుంటానని, అన్నవాడు అమ్మ చెప్తున్నా వినకుండా ఆలోచించ చెయ్యిచేసుకున్నాడు. చెప్పినా వినకుండా తాంగనీల్లలో మర్నాడు చెప్పిందని అందుకే ఇలాంటి లక్షలు ఎక్కువిస్తారని సందేశ వారికి చెప్పాడు. ఏ కూతురి భవిష్యత్తు కోసం ఇలాంటా చేసింది, ఆ కూతురిని కలకత్తా అప్పగించాలని అనుకుని, తన బాధని నాతో చెప్పలేక ఆత్మహత్య చేసుకుంది. ఈ సంఘటనలు జరిగినప్పుడు నేను నా స్నేహితురాలి దగ్గర ఉన్నాను. ఊరి నుంచి వచ్చిన రాత్రే అమ్మ చనిపోయింది.

అమ్మ పోవడంతో జాన్సన్ [illegible] కసి తీర్చుకోవాలని, కలకత్తా అమ్మపెట్టి ఉన్న అపోహని తొలగించాలనుకున్నాను. జాన్సన్ దగ్గరికి వెళ్ళాను. అప్పుడు జాన్సన్ వెనుక ఉన్న ప్రద్యుమ్నరావే మరో వనితే, ఈ పథకానికి మూలపురుషుడని తెలిసింది. నేను వెళ్ళింది ప్రద్యుమ్నరావింటికే. ప్రద్యుమ్నరావు [illegible] తిరగబడిన నన్ను

జాన్సన్ గదిలోకి దూసుకుపోయి అఘాయిత్యం చెయ్యడానికి ప్రయత్నించాడు. అప్పటి పరిస్థితిలో నా బ్యాగ్‌లో ఉన్న కత్తిని తీసి అతడిని గాయపరిచాను. పోలీసులు అరెస్టు చేసారు. 'ఎందుకిలా చేసావని' కిరణ్ బాధపడ్డాడు. నన్ను ఎలాగైనా కాపాడుకుంటానని చెప్పిన కిరణ్ మహేంద్ర అనే లాయర్ని తీసుకుని వచ్చాడు. అతడు నా తరఫున వాదిస్తాడని, అతనికి పూర్తిగా సహకరించమని చెప్పాడు. నా చేత కాగితాలపైన సంతకం చేయించాడు. కోర్టుకెళ్ళాక తెలిసింది మోసపోయానని. 'కాపాడాలని హత్యా ప్రయత్నం చేసానని' రాసున్న కాగితాలపై సంతకం చేయించాడు కిరణ్. న్యాయాధిపతి మూడేళ్ళ శిక్ష విధించినరోజు, వీడ్కోలు ఇవ్వడానికి బాబాయి, ప్రద్యుమ్నరావు, జాన్సన్, సంతోష్, మహేంద్ర, కిరణ్ అందరూ వచ్చారు. వాళ్ళ పథకంలో భాగస్వామయి ప్రేమన్న పదానికే కళంకం తెచ్చిన కిరణ్ని చూసి నిస్సహాయంగా కుమిలిపోయాను. అవకాశం దొరికితే అతడిని చంపేయాలనుకున్నాను. జైలులో కిరాతకుల మధ్య బ్రతకలేక ఆత్మహత్యకి ప్రయత్నించాను. అందుకు మరో ఏడాది జైలుశిక్ష పడింది. ఇప్పుడైతే కత్తిపట్టైనా పగ తీర్చుకోవాలని నిశ్చయించుకున్నాను. అమాయకురాలిగా

ఉన్న రూపసి లోపలికి మారింది. చాక్లెట్ కాక బ్రతికి సాధించాలని, చాక్లెట్ దబ్బు తీయాలని నిర్ణయించుకున్నాను' అని లోపల ఆన కథంతా చెప్పింది. చాక్లెట్ మానుఫాక్చరర్‌గా రాష్ట్రాన్ని ఏలుతున్నవాడో ఒకప్పటి ఆమె బాబాయని తెలిసి ఉలిక్కిపడతాడు. 'ఇకనుంచి ఆమె రాసే ప్రతిదీ ఆమె శత్రువులకు శాపమవుతుందని' చెప్పి సంతోషం కథ ముగియబోతోందని' అన్నాడు. లోపలి కథ విన్న వైద్యుడు ఆమెకి అండగా నిలబడటానికి సంసిద్ధుడవుతాడు. ఆమె శత్రువులని పడగొట్టినప్పుడే ఆమె మనస్సుకి ప్రశాంతం చిక్కుతుందని భావిస్తాడు.

విజయవాడలో ఉన్న 'ఆర్ట్ గ్యాలరీస్'కి ఓ రోజు ఉన్న సింథియా యువతి వస్తుంది. కొట్లకు పదగ లెత్తేవారు అప్పు సాయాన్నిలు అడుగుపట్టని ఖరీదైన షాపది. ఆమెని తాను 'మిసెస్ సింథియా ఆఫ్ సైప్రస్'గా పరిచయం చేసుకుని ఖరీదైన మరకతాలని చూపించమంటుంది. సరాఫ్ ఆమెని లోపలికి తీసుకుని వెళ్ళి, సేఫ్‌లాకర్‌లో ఉన్న పది మరకతాలను తీసి చూపిస్తాడు. వాటిలో కాస్త పెద్దదిగా ఉన్నదాన్ని చూపించి దాని గురించి అడుగుతుంది. 'అది 'ఓన్ కెరెట్ ప్లాటిన్ గ్రాస్‌గ్రెన్ కొలంబియన్' అని, దాని

ఖరీదు లక్షని విని డబ్బు వేస్ట్ చేయమంటుంది. చెల్లి క్యాన్సర్ రూపంలో కదులుతుంది. తన భర్త సింధియాని కలవడానికి పోతుంటే తమ్ముని సందేశ్‌కి చెప్తుంది. రాత్రి ఎనిమిదిగంటలకు సందేశ్ వెళ్ళేసరికి సింధియా ఉండదు. 'తన భర్తకి ఆ మరకతం చాలా నచ్చిందని, అలాంటిదే మరొకటి కొనుక్కోని చెవులకి రింగ్స్ చేయిస్తున్నాడని ఎలాగైనా ఇంకో మరకతం సంపాదించి' పెట్టమని ఆమె సందేశ్‌ని కోరుతుంది. 'అలాంటి మరకతానికి మూడు లక్షలు ఇవ్వడానికి తన భర్త సిద్ధంగా ఉన్నాడని అంటుంది. యజమానికి తెలీకుండా వ్యాపారం చేసి లాభాలు గడించే వచ్చినా ఊహ సందేశ్‌లో కలుగుతుంది. అలాంటి మరకతాన్ని ఎక్కడ సంపాదించాలా అని రాత్రంతా ఆలోచిస్తాడు సందేశ్. ఉదయమే ఫోన్ చేసి 'పది లక్షలైనా పర్వాలేదు ఎలాగైనా సంపాదించండని అర్థిస్తుంది. మధ్యాహ్నం ఫోన్‌చేసి మరోమారు గుర్తుచేసింది. సందేశ్ అప్పటికే తనకి తెలిసిన వారినందరిని విచారించాడు. కాని మరకతము దొరకదు. అందివచ్చిన లాభం చేజారిపోతోందని పిచ్చివాడవుతున్న క్షణంలో సందేశ్‌కి ఒక ఫోన్ వస్తుంది. 'తన దగ్గర మీ అక్కకి కావలసిన మరకతం ఉందని' మైఖేల్ ఫోన్ చేశాడు.

వెంటనే ఆతడిని షాపుకి రమ్మంటాడు. మెలోర్లెవే వృద్ధుడు. వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవడానికి మరకతాన్ని అమ్మవలసి వచ్చిందని మెలోర్లెవే బాధపడతాడు. ఆతడితో ఆయుల్లక్షలకి బేరమాడి షాపు అమ్మకానికి సంబంధించిన కొటేషన్ని రాసి ఇచ్చాడు. వెంటనే దాన్ని తీసుకుని సింథియా దగ్గరికి వెళ్తాడు. సింథియా హోటల్ ఖాళీ చేసి వెళ్ళి పోయిందని విని కృంగిపోతాడు. తూలిపడబోతున్న ఆతడిని రోషిణి ఆపుతుంది. తనే మిసెస్ సింథియానని, తన తల్లికి చేసిన మోసానికి ఇదే సరైన జవాబని, ఆతను నిజం చెప్పినా ఎవరూ నమ్మరని చెప్పి మెలోర్లెవే వేషంలో ఉన్న వైద్యుడితో కలిసి వెళ్ళిపోతుంది.

సందేశ్ డబ్బు కొట్టేసి కట్టుకథ చెప్తున్నాడని ప్రద్యుమ్నరావు, రాఘవరావులు నమ్ముతారు. ఆప్తులుగా అండగా ఉంటారని భావించిన పెద్ద మనుషులు పట్టించుకోకపోవడంతో సందేశ్ జైలుపాలవుతాడు.

ప్రద్యుమ్నరావుకి జాన్సన్ పై ఒక కన్ను వేసి ఉంచమని హెచ్చరిస్తూ ఉత్తరం వస్తుంది. సందేశ్ సాహసం చూసిన ప్రద్యుమ్నరావు జాన్సన్ గురించి ఆలోచించకుండా ఉండలేకపోతాడు.

సంజీవ్ పోలీసులకి ఇచ్చిన స్టేట్‌మెంట్‌తో వైధేయ రాస్తున్న 'మారణహోమం' పరిశోధనకి మరింత ప్రాముఖ్యం వచ్చింది.

అప్పటి వరకు ఎన్నిసార్లు ఉపయోగించిన దాట్సన్ కారుని కొని వైధేయకి బహుమతిగా ఇస్తుంది. ఆ కారు ఆమెకి తెలిసిన వాస్తవాన్ని చెబుతుంటుంది. 'మంటలు వ్యాపించినట్లు' వచ్చిన కలతో రోషిణి మేల్కొంటుంది. బాధపడుతున్న రోషిణిని ఓదారుస్తాడు.

కిరణ్ బాధతో కదిలిపోతుంటాడు. డాక్టర్ కూడా ఆమెలో జరుగుతున్న మార్పుని కనిపెట్టలేకపోతాడు. రోషిణి ఆమెని హెచ్చరిస్తూ కోడ్‌లో రాసిన ఉత్తరాన్ని ఇప్పటికీ కూడా అర్థం చేసుకోడు.

వైధేయ తరువాత ప్రత్యర్థి గురించి ఆలోచిస్తుంటాడు. టి.వి.లో మహేంద్ర ఇంటర్వ్యూ వస్తుంది. మహేంద్ర, రాజాభుజంగ్‌తో పోటీకి సిద్ధపడుతున్నాడు. ఎలాగైనా సరే గెలుస్తాననే అహంకారం అతని మాటల్లో ద్యోతకమవుతుంది. ఇంటర్వ్యూ చూసి వైధేయ తన ఆలోచనలకి స్పష్టరూపం ఇస్తూ మరో చాప్టర్‌ని పూర్తిచేస్తాడు. రోషిణిని మహేంద్రతో చెస్ ఆడమంటాడు. ఆమెని పావుని చేసి మోసం చేసిన

గ్రాండ్ మౌర్యలో. ఒకనాటి ఐశ్వర్యానికి మిస్టర్ మహేంద్ర ప్రాముఖ్యాన్ని భూస్థాపితం చేసే పథకానికి బీజం ఏర్పడిపోయింది.

మద్రాసు ఫైవ్‌స్టార్ హోటల్లోని రెస్టారెంటులో కూర్చుని ఉంటాడు మహేంద్ర. అక్కడికి వచ్చిన అందమైన యువతి అతడి దృష్టిని ఆకర్షిస్తుంది. ఆమె నిర్లక్ష్యంగా అతడి అతన్ని తప్పించింది. ఆమెతో పరిచయం కోరుకుంటుంది అతడి మనసు. వైష్ణవి అతడి దగ్గరికి వచ్చి ఆమె పేరు టూటీ అని, ఆమె యస్సార్ షిప్పింగ్ కార్పొరేషన్ యజమాని డేవిడ్ హ్యారీ కుమార్తె అని పరిచయం చేస్తాడు. ఆమె మహేంద్రతో చెస్ ఆడటానికి సిద్ధంగా ఉందని విని ఆశ్చర్యపడతాడు. ఊరుపేరు తెలియని ఆడదాని అంటాడు. అయితే సాహచర్యంలో అయిదు లక్షలతో ఆడుతుందని, తనతో అయితే దేనికైనా సిద్ధమేనని తెలుసుకుంటాడు. ఆమె ఓడితే రాత్రికి తనతో గడపాలని అంటాడు. టూటీ రూపంలో తన్ని దేనికి అందుకు ఒప్పుకుంటుంది. తనతోను, లాబీషిష్యులతోను ఏకకాలంలో చెస్ ఆడటానికి సిద్ధపడుతున్న ఆమె మూర్ఖత్వానికి ఆశ్చర్యపోతాడు. మహేంద్ర వెళ్ళి లాబీషిష్యలని ఒప్పిస్తాడు. టూటీ మత్తులోనో నిర్ణయాలు తీసుకున్న మహేంద్ర, వైదేహిని ఒకప్పటి స్థితిలో ఉండదు. నలుగురి మధ్య

మొదలైన ఒప్పందం హోటల్‌ని దాటి మద్రాసు నగరంనికంతటికి తెలిసింది.

రోషికి ఆడటానికి భయపడింది. కాని తల్లి మరణించిన సంఘటన గుర్తుకువచ్చి ఆడటానికి సిద్ధపడింది. ఇద్దరితో ఒకేసారి ఆడటానికి హోటల్‌వాళ్ళు తాత్కాలికం గా రెండు టేబుల్స్‌ని నిర్మించారు. బాబీ ఫిషర్ మొదట ఆటప్రారంభించాలి, ఇక్కడ మహేంద్రతో తాను మొదట ప్రారంభిస్తుంది అని వైద్యేయు చెప్పగానే వారు ఒప్పుకున్నారు.

పది గంటలకు ఆట మొదలవుతుంది. అనుకున్న విధంగా మొదట ఫిషర్ ఆట మొదలుపెట్టాడు. అతడు ఏ పావును కదిపాడో గుర్తుపెట్టుకుని రోషికి వెళ్ళి, మహేంద్ర దగ్గర ఆ పావుని కదిపింది. మహేంద్ర పావుని జరిపిన విధం గుర్తుపెట్టుకుని తిరిగివచ్చి ఫిషర్ దగ్గర ఆడింది. ఇలా ఆడుతున్న రోషికని తెలివిగల అమ్మాయని అనుకున్నారు తప్ప వాళ్ళు నిజానికి ఒకరితో ఒకరు ఆడుతున్నామని గ్రహించలేకపోయారు. క్రమంగా ఇద్దరు ఆటగాళ్ళు నిబ్బరాన్ని కోల్పోయారు. ఓడిపోతున్నానని గ్రహించిన మహేంద్రకి మతిస్థిమితం తప్పి చెస్‌బోర్డును లాక్కొని రోడ్డు మీదకి పరిగెడతాడు. ఫిషర్ ఓటమి ని భరించలేక భోరుమని ఏడుస్తాడు. మహేంద్ర పిచ్చాసుపత్రి

పాలవుతాడు.

ప్రద్యుమ్నరావు, జాన్సన్ ఢిల్లీ ప్రయాణిస్తుండగా లక్ష రూపాయలు గల బ్రీఫ్‌కేస్ పోగొట్టుకున్నారని వార్త వస్తుంది. ఇది చదివి రచయిత్రిగా ఆలోచించి, జాన్సన్‌ని పడగొట్టే పథకం తయారుచేస్తాడు.

సీరియల్‌లోని పాత్రలు తమ ప్రత్యర్థిపై విధించిన మార్గాన్ని యథాతథంగా అమలుపరుస్తారు. జాన్సన్, బొంబాయికి వెళ్తాడు. శశికి, వైదేహి వెంట వస్తారు. జాన్సన్ అకౌంట్ వివరాలు, ఇంటి అడ్రసు తెలుసుకుంటాడు వైదేహి. ఆ సాయంకాలమే శశికి 'మేరా' పేరుతో జాన్సన్ అకౌంటులో లక్ష రూపాయలు డిపాజిట్ చేస్తుంది. ట్రావెల్ ఏజెంట్స్‌కి వెళ్ళి జాన్సన్, మేరాల పేరుమీద ఢిల్లీ వెళ్ళడానికి రెండు ఎయిర్ టికెట్లను రిజర్వ్ చేసి, ప్రద్యుమ్నరావుకి చెప్తుంది. దీంతో అనుమానం రేకెత్తుతుంది. వెంటనే జాన్సన్ ఇంటికి వెళ్తాడు. అంతకు ముందే మేరా వేషంలో శశికి వచ్చి జాన్సన్ పనివాడికి సూట్‌కేసులు ఇచ్చి వెళ్ళింది. సూట్‌కేసులను చూసి ప్రద్యుమ్నరావు అనుమానం బలపడుతుంది. శశికి ఫోన్ చేసి ప్రద్యుమ్నరావుని జాన్సన్‌గా భావించుకుని మాట్లాడుతున్నట్టు మేరాలా మాట్లాడుతుంది. ఢిల్లీలో రహస్యంగా ఉండటానికి ఏర్పాట్లు చేస్తాను, ఢిల్లీ ఆ

ముసలాడి దగ్గర కొట్టేసిన లక్షరూపాయలు నా ఎకౌంటులో వేసాడు' అని మాట్లాడి ప్రద్యుమ్నరావుని జాన్సన్ నమ్మకద్రోహి అని అనుకునేలా చేస్తుంది. ప్రద్యుమ్నరావు జాన్సన్ ఎకౌంట్ వివరాలు తెలుసుకుంటాడు. జాన్సన్ వచ్చి ప్రద్యుమ్నరావు తన ఇంట్లో తింటుండటం చూసి ఆశ్చర్యపోతాడు. ప్రద్యుమ్నరావు లక్షరూపాయల గురించి, చేసిన మోసం గురించి జాన్సన్ని నిలదీస్తాడు. జాన్సన్ అయోమయంలో పడతాడు. ఏమీ తెలవదని నమ్మించడానికి ప్రయత్నిస్తాడు. ప్రద్యుమ్నరావు వినకపోవడంతో అతని ఆయువుపట్టు తెలిసిన తాను ఏమైనా చెయ్యగలనని హెచ్చరిస్తాడు. ఆ రాత్రి తాగి బయటకు వస్తున్న జాన్సన్ ని వెనుకనుండి లారీ గుద్దుకుంటూ పోతుంది. జాన్సన్ ఆక్సిడెంటులో కాళ్ళు చేతులని కోల్పోతాడు. హైడ్ జాన్సన్ని కలుస్తాడు. తనపై హత్యా ప్రయత్నం చేయించింది ప్రద్యుమ్నరావని, అతనికి అనుమానం కలిగేలా ప్రత్యక్షంగానో పథకం ప్రకారంగా' జాన్సన్ చెప్పిన మాటలతో హైడ్ సంచలనాత్మక వార్తని ప్రచురించాడు. జర్నలిస్టులలో తాను మొదటివాడని జాన్సన్ హత్యాప్రయత్నం వరకూ అన్ని సంఘటనలను వివరిస్తూ 'నేరియతకూ జరిగే అనర్థాలకూ సమన్వయం ఎలా కుదురుతుంది?' అంటూ పాఠకుల్లో మరింత ఆసక్తిని రేకెత్తించాడు.

ఫ్రాంక్ రాసిన వార్తని చదివి ధావన్ రాసిన అక్షరాలను చూసి మారణహోమానికంతటికీ ఫ్రాంక్ కారణమనుకుని అతడిని అరెస్టు చేస్తాడు. తనని అరెస్టు చెయ్యడం అన్యాయమని చాలాసైతే అనికంతటికీ కారణమైన మారణహోమం నేరమంత రాస్తున్న మైత్రేయని అరెస్టు చెయమని చెప్పి ఫ్రాంక్ వెళ్ళిపోతాడు.

AY అనే అక్షరాలున్న కార్డుబోర్డులు ధావన్‌కి అందుతుంటాయి. ఒక క్లూతో పాటు చాలాసైతే పట్టుమని జపమని సవాలుచేస్తున్న ఉత్తరం ఉంటుంది. ఏమీ అర్థంకాని ధావన్ దాన్ని ఆపమని కమీషనర్ దగ్గరికి వెళ్తాడు. ప్రద్యుమ్నరావుని అరెస్టుకి రాఘవరావు ఒప్పుకుంటాడు.

తల్లి కాబోతున్నానని లిపికి చెప్పగానే విపరీతంగా ఆనందిస్తాడు. వెంటనే తనని పెళ్ళి చేసుకోవాలనుకుంటాడు. ప్రత్యర్థులని చిత్తుచేసే వరకు ఆగాలని అతడిని వారిస్తుంది. ప్రద్యుమ్నరావుకి దొంగనోట్లు ముద్రించే వ్యాపారం ఉందని తెలుసుకుని, మైత్రేయ మరో అధ్యాయం పూర్తిచేసాడు.

లిపికి నాన్స్ ఇండియాలాగా వేషం వేసుకుని పార్క్ హోటల్‌కి వెళ్ళి హడావిడి చేస్తుంది. అక్కడ నలుగురి దృష్టి ఆకర్షించి, డబ్బు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది.

ఆ హోటల్ యజమాని ప్రద్యుమ్నరావు. ఆతడు నార్సింహయ్యని గదికి తెస్తాడు. అదే గదిలో దొంగనోట్లను ముద్రించే యంత్రాన్ని చూస్తాడు. చిత్తుగున్న నోట్లని తీసి పనివాళ్ళకి పట్టుకుంటాడు. ఆమెతో మాట్లాడి వెళ్ళిపోతాడు.

ఒక దొంగనోట్ల ముఠాని కోసం చేసి డబ్బు సంపాదించడమే కాకుండా వారిని పోలీసులకి పట్టించినట్లు 'ఆధారం పత్రికలలో వస్తుంది. ఇది చదివి మొత్తం పోలీసుయంత్రాంగాన్ని విప్రమంత్రం చెప్తారు కమిషనర్.

ప్రద్యుమ్నరావు తను తెచ్చిన నోట్లని పనివాడితో బ్యాంకుకి పంపించి ఆరాతీయిస్తాడు. అవి నిజం నోట్లని బ్యాంకి మేనేజరే అంటాడు. దొంగనోట్లని కూడా నిజం నోట్లుగా నమ్మించగల నేర్పుతో ఆ నోట్లని ముద్రిస్తుంటాడని ఆమెకి ఆమెతో చేతులు కలపాలని అడిగాడు. ఆమెని తన రహస్యస్థావరానికి తీసుకొని వెళతాడు. వ్యాపార రహస్యాలు అన్నింటిని ఆమెకు చెప్తాడు. ముద్రించిన దొంగనోట్లని ముఖ్యమంత్రి ఇంట్లో దాచిపెడతాయని రహస్యం కూడా ఆమెకి చెప్పేస్తాడు. ఒక పెద్ద దొంగనోట్ల ప్రింటింగ్ మెషను కానుకగా ఆమెకి పదిలక్షలు ఇస్తాడు. దొంగనోట్లతో వ్యాపారానికి సిద్ధమైనట్లు చేయవల్సిన ఊహిస్తున్న ప్రద్యుమ్నరావు ఆమె వాడికి ఇదిగాక, హోటల్ ఖాతాలో చూసింది మామూలు కాయిన్లా ఇదిగాక,

ఒక్కడున్న మాట్లు నిజం మాట్లనిగాని గ్రహించలేకపోతాడు. అంతే ఆమె ఉబ్బుతో ఉదాయించడాన్ని ఊహించలేకపోతాడు. పోలీసులని పిలుచుకునివచ్చి ఆమె రూమ్ చూపిస్తాడు. ప్రద్యుమ్నరావు ఇంటిమీద రైడ్ జరిగి అతడు పట్టుబడతాడు. రాఘవరావుతో మాట్లాడటానికి ప్రయత్నిస్తాడు. కాని అతను కూడా అదే స్థితిలో ఉన్నాడని ఇంటెలిజెన్స్ అధికారి చెప్పగానే తన ప్రయత్నాన్ని విరమిస్తాడు. ఎందరి రక్తపుధారలతోనో రూపుదిద్దుకున్న భవంతి కూలిపోతున్నట్టు అనుభూతి చెందుతాడు. ఆ స్థితిలో అతనికి ఫోన్ వస్తుంది. దానికంతటికీ కారణం ఎవరో తెలుసుకుని ఒక ఆడపిల్ల చేతిలో మోసపోయినందుకు నిస్సహాయతతో కంపించిపోతాడు. పోలీసులని తప్పించుకుని అతడు పారిపోతాడు.

ఆ మరుసటిరోజు దినపత్రికల్లో ఈ వార్త వచ్చింది. ముఖ్యమంత్రిని బర్తరఫ్ చెయ్యాలని గోల మొదలయింది. ప్రద్యుమ్నరావు గురించి గాలింపు కూడా ఎక్కువయింది.

రహస్యసమాచార విశ్లేషణా నిపుణుడు కిరణ్. అతడు స్థావరానికి వచ్చిన కోడ్‌ని విశ్లేషించాడు. ఆ కోడ్‌లో [illegible] ఫైనల్ టార్గెట్స్ ఆర్ ప్రద్యుమ్నరావు అండ్ సి.ఎమ్. అని ఉంటుంది. అది చదివి ప్రత్యర్థుల మేధస్సుకి ఆశ్చర్యపోతాడు డి.జి.పి. పాకెట్ దగ్గరున్న కాసెట్ తెచ్చి చూస్తే

ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎవరో ఫోన్ చేసి చెప్పారని యష్ణ వచ్చి కాంటాక్ట్ డిటెయిల్ అందిస్తాడు. అతడు కేసులని విని వైధేయని అరెస్ట్ చెయ్యమని ఆర్డర్లు వేస్తాడు. ఎసిపి థామస్ తనకు దొరికిన డాక్యుమెంట్ల సాక్ష్యాల ఆధారంగా వైధేయ పేరుని కనిపెడతాడు.

రోషిణి హఠాత్తుగా మాయమవుతుంది. వైధేయ బాధపడతాడు. రోషిణి వైధేయకి ఫోన్ చేస్తుంది. ఆమె ఆఖరి ప్రత్యర్థి తానేనని తెలుసుకుని వైధేయ స్థాణువవుతాడు. వైధేయని నిజంగానే ప్రేమిస్తున్న రోషిణి మొండిగా అతడికి సమాధానం చెప్తుంది. అతని ప్రతియోటని చెప్పి పోలీసులకి అప్పచెప్పానని, అరెస్ట్‌కి సిద్ధంగా ఉండమని రోషిణి అంటుంది. తనని అపార్థం చేసుకున్న కారణం చెప్పమని ప్రాధేయపడతాడు. ఆ సమయంలోనే అతడిని అరెస్ట్ చెయ్యడానికి పోలీసుబలగంతో కిరణ్ వస్తాడు. రోషిణిని కలవాలన్న కోరికతో వైధేయ కిరణ్‌ని తోసి బయటికి పరిగెడతాడు. వైధేయ తోసినతోపుకి కిరణ్ మెట్లమీద నుంచి కిందపడి చనిపోతాడు.

పోలీసులు ఆ వారం వారపత్రిక ఇష్యూని ఆపడానికి ఎడిటర్ ఇంటికి వెళతారు. కాని అప్పటికే పత్రిక డిస్పాచ్ అయిపోయింది.

వైధేయ పోలీసులనుంచి తప్పించుకుని రైల్వే

స్టేషన్లో బిచ్చగాళ్ళ మధ్యనకి వెళ్ళి పడుకుంటాడు. తెల్లవారు ఝాముదాకా ఇప్పటి వరకు తను ఆత్మారాం పక్కన పడుకున్నట్లు ఊహిస్తాడు. ఆత్మారాం తను చేసిన తప్పును పశ్చాత్తాపపడుతూ ఒక ఫోటోని చేతిలోకి తీసుకుని చూస్తుంటాడు. ఆ ఫోటో వైదేహి కలుసుకున్నప్పుడల్లా ఆత్మీయంగా చూసే భిక్షుగత్తెది. ఆ భిక్షుగత్తె తన అమ్మ అని తెలుసుకున్న వైదేహి ఆగలేక ఆమె దగ్గరికి పరిగెడతాడు. ఎదురుగా వస్తున్న పోలీసులను చూసి అనాలోచితంగా చెత్తకుండీలోకి దూకి దాక్కుంటాడు. అలా ఎంతసేపున్నాడో తెలీదు. భిక్షుగత్తె అతనిని చూస్తుంది. ఆమె కళ్ళలో వెయ్యిదీపాలు వెలిగినట్టు మెరుపులు. వైదేహిని హత్తుకుని ప్రేమనంతా కురిపించింది. అక్కడికి వచ్చిన ఆత్మారాం ఆ దృశ్యాన్ని చూస్తాడు. అతడి మోసానికి బలయిన ఆమె కడుపునుండి పుట్టిన అనాథని తానేనని ఆత్మారాంకి చెప్తాడు. అప్పటికే వైదేహి చేతుల్లో భిక్షుగత్తె కన్నుమూస్తుంది. తన తల్లికి తలకొరివి పెట్టే అవకాశాన్ని ఇవ్వమని పోలీసులని వేడుకుంటాడు.

తనని శిష్యగా మార్చి, చలనం కలిగించే అమోఘమైన పథకంతో శత్రువులను కదంతొక్కగల ధైర్యాన్ని నూరిపోసిన కృష్ణ నుండి పాఠాలు నేర్చుకుంటుంది. ఒకనాడు శైలు శైత్రాలను ఇంటర్వ్యూ చేయాలని వెళ్ళి అక్కడ

ఆత్మహత్యకి ప్రయత్నించిన రోషిణిని కలుసుకుని ఆమెకి కొత్త స్ఫూర్తినిచ్చి, కావలసిన పథకాన్ని వివరించిన జర్నలిస్టు హైమ కృష్ణ. వైదేహికి అందచేయమని ఒక ఉత్తరాన్ని కృష్ణకు ఇస్తుంది.

ఈ వారం 'మారణహోమం' సీరియల్లో విమానాన్ని హైజాక్ చేసి అందులో ప్రయాణిస్తున్న ప్రత్యర్థుల్ని అంతమొందించినట్టు రాసి ఉంటుంది.

పోలీసు కస్టడీలో ఉన్న వైదేహిని విడిపించాలని ఎడిటరు రాజారావులాంటి వాళ్ళు ప్రయత్నించినా, వైదేహి వారికి సహకరించదు. కిరణ్‌ని చంపింది వైదేహి అనే అభియోగం కూడా ఋజువు చేయబడింది. స్లోపాయిజనింగ్ వల్ల కిరణ్ మరణించాడని వైదేహికి మాత్రమే తెలుసు. రోషిణి ఇచ్చిన ఉత్తరాన్ని వైదేహికి అందిస్తాడు కృష్ణ. రహస్యంగా ఆ ఉత్తరాన్ని తీసి చదువుతాడు. అందులో - 'నా స్నేహితురాలు ఉషా మాధురి, నేనూ చిన్నప్పట్నుంచీ పెరిగాము. ఆప్యాయతతో కూడిన వాత్సల్యం, ప్రేమ మామధ్య పెనవేసుకుపోయాయి. మా ఇద్దరి ఆరాధ్యదైవమూ ఒకరే? మా రచనలతో మా ఊహామానసులమయ్యాము. ఒక్కర్తి చనిపోయే ముందురోజు ఉష దగ్గరికి వెళ్ళాను. మాధురి చావు బ్రతుకుల మధ్య ఉంది.

నా ప్రేమలో మోసపోయిన మాధురి ఆత్మహత్యకి ప్రయత్నించిందని తెలుసుకున్నాను. ఇప్పుడో నిర్ణయించుకున్నాను నా మీద పగ సాధించాలని. ఇంతకాలం కిరణ్ నియమించాడని అనుకుంటున్న వ్యక్తి మాధురి తండ్రి. నాకు బాబాయ్ తర్వాత బాబాయిలాంటి వాడు. మనం నేరాలకి ఉపయోగించిన 'డాటర్స్' కారు అందించిన వాడు బాబాయే. ప్రతి సంఘటన దగ్గర నీడలా మనల్ని వెంటాడి ఇంగ్లీషు అక్షరాలున్న కార్డుబోర్డుల్ని ఆధారంగా విడిచిపెట్టేవాడు. నా బ్రతుక్కి ఊపిరిగా ఉన్న ఇద్దరు స్నేహితులూ మాధురి దూరమయ్యారు. ఇదే నేను నీకు చెప్పదలుచుకున్నది. నా కోసం దేనికైనా సిద్ధపడ్డ నీ నిజాయితీ నీపై ప్రేమని కలిగించింది. ఒకనాటి నీపట్ల గల ప్రేమని ద్వేషంగా మార్చుకున్నందుకు మన్నించు" అని ఉంటుంది. అది చదివి 'వైదేహి' మాధురి విషయంలో మాధురితోపాటు తాషికి కూడా అపార్థం చేసుకున్నందుకు బాధపడతాడు.

ఢిల్లీకి వెళ్లే విమానంలో ప్రయాణిస్తున్న రాఘవ, రాఘవ రావులు ఉంటారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ హైదరాబాద్ విభాగంలో ఆహార పదార్థాలను సరఫరా చేసే 'లక్కీ కాంటినెంటల్' హోటల్లో ప్రైవేటుగా పనిచేసే బాబాయ్ సహాయంతో ఆహార పదార్థాల్లో [illegible] ఇమ్మన్నంది సౌషిక. విమానాశ్రయంలో చెకింగ్

జరిగినది ఒక్క కేటుగాంగ్ సప్లయిలోనే? ఏదో విమానంలో ప్రయాణిస్తున్న శశికి మృత్యువాతులా రాఘవరావుని పిలుస్తుంది. ఆ పిలుపుకి రాఘవరావు, ఆవేశంగా తాను బోయింగ్ విమానంలో బాంబు ఉందని, కొద్దినిమిషాల్లో పేలుతుందని చెప్పగానే భయపడిపోతాడు. బాంబు విషయం తెలిసి ప్రయాణికులందరు కలవరపడతారు. గ్రౌండ్ కంట్రోల్‌కి విషయం తెలుస్తుంది. విమానం హైజాక్ విషయం రేడియోలో ప్రసారమవుతుంది.

రాఘవరావు శశికి కాళ్ళుపట్టుకుని కాపాడమని ప్రాధేయపడతాడు. విమానాశ్రయపు అధికారులతో మాట్లాడిన డిజిపి వైదేహిని ఎయిర్‌పోర్టుకి రప్పిస్తాడు. వైదేహి శశికితో మాట్లాడటానికి ప్రయత్నిస్తాడు. వద్దనుకుంటూనే చివరిక్షణంలో మాట్లాడటానికి సిద్ధపడుతుంది. ఒక అపార్థంతో శశికి దూరం కావడం ఇష్టంలేని వైదేహి చెప్పడం ప్రారంభిస్తాడు. నా గత జీవితాన్ని వదులుమని మాధురికి భర్తని కావాలనుకున్నాను. తను గురించి ఎదురుచూస్తున్న సమయంలో గతంలో పరిచయమున్న అమ్మాయి వచ్చి మాధురిని కాక తనని పెళ్ళిచేసుకోమని పట్టుబట్టింది. ఆమెని వదిలించుకునే ఆత్రంలో నేను అసభ్యంగా వదిలేసిన వారిలో మాధురి కూడా ఒకతని. మాధురిని పెళ్ళి చేసుకునే ఆలోచన లేదని చెప్పాను అప్పుడే వచ్చిన మాధురి నా

మాటలు నిజమనుకుని వెళ్ళిపోవడం చూసాను. ఉపాధ్యం చేసుకున్నదని వివరించేలోపలే ఉద్వేగం చూపుతుంది. నేను ముక్తార్థుడిని కాను ఈ పద్ధతిలో స్వర్గాన్ని సృష్టించుకోవాలనుకున్నాను. నన్ను ముక్తి నమ్మించేటాలు, అని కోరుతాడు. ఇద్దరి గురించి ఎందరో తల్లి దండ్రులను హెచ్చరిస్తూ, వారి గురించి విలపిస్తున్న పసివారిని రోషిణిలాగా మార్చుకుని ప్రాధేయపడతాడు. ఆ మాటలు రోషిణిలో మార్పుని కలిగించాయి. విమానాన్ని వెనక్కి తిప్పమని చెప్పి ఫుడ్ పాకెట్స్‌ని చెక్ చేస్తుంది కాని బాంబ్ ఉన్న పాకెట్ కనిపించదు. బాంబ్ ఉన్న పాకెట్ కాక్‌పిట్ వెనక ఉన్న కేటరింగ్ చిన్నలో ఉండటంతో రోషిణికి ఆ పాకెట్ కనిపించదు. విమానం హైదరాబాద్‌లో కిందకి దిగుతుంది. ఎమర్జెన్సీ ద్వారాల నుండి ప్రయాణీకులు దూకి పరిగెడతారు. అందరికంటే ముందు ప్రద్యుమ్నరావు, రాఘవరావులు దిగుతారు. అప్పటికి రోషిణి ఇంకా బాంబుని కనిపెట్టలేకపోయింది. విమానం నుండి రోషిణి తప్ప అందరూ బయటపడతారు.

(బతుకుపై ఆశ సన్నగిల్లిన రోషిణి మృత్యువుని ఆహ్వానిస్తూ సీట్లో కూర్చుంటుంది. కడుపులో కదులుతున్న చిన్నప్రాణి, రమ్మని పిలుస్తున్న వైదేయి మాటలు రోషిణి నిర్ణయాన్ని మారుస్తాయి. రోషిణి బయటకి రాబోతున్న సమయంలో విమానం పేలిపోయి ఆమె మరణిస్తుంది.

## ఆంగ్ల, తెలుగు నవలల తులనాత్మక పరిశీలన

కొమ్మనాపల్లి గణపతిరావు గారు రాసిన 'త్రైటక్' నవల, సిడ్నీ షెల్డన్ రాసిన 'ఇఫ్ టుమారో కమ్స్' నవలకు అనుసరణ. రచయిత ఆంగ్లనవలను అనుసరించాను అని చెప్పుకోకుండా ఉండటానికి తెలుగు నవల ఆద్యంతాలను మార్చాడు. కథ మొదట ఈ నవల పత్రికలో సీరియల్‌గా వచ్చింది. కథ కొంత దూరం సాగాక పాఠకులు 'ఇఫ్ టుమారో కమ్స్' అనే ఆంగ్లనవలకి అనుసరణ అదని గమనించి ఉత్తరాలు రాసేసరికి తాను నవల 'ఇఫ్ టుమారో కమ్స్'కి అనుసరణ అని ప్రకటించుకున్నాడు. ఈ నవల సీరియల్‌గా వస్తున్నప్పుడు నవల మొదట్లోను, చివరలోనూ కాక మధ్యలో ఈ విధంగా ప్రకటించుకోవడం గమనార్హం.

ఈ నవలలో కథానాయకుడు రచయిత అయ్యి సాధించినది ఏమిటో అర్థం కాదు. పైగా ఒక రచయిత స్త్రీ వ్యామోహంలో దొంగతనాలకు, నేరాలకు దిగినట్టుగా రాయడం రచయితలకే కళంకం. ఒక రచయితగా ఈ రచయిత ఇలాంటి కల్పన ఎందుకు చేసాడో అర్థం కాదు. తెలుగు నవలలో నాలుగోవంతు భాగం ఆంగ్లనవలలో అనుసరణ లేకుండా సాగుతుంది. తరువాత జరిగిన దొంగతనాల కథనాలు,

ప్రతీకార చర్యలు ఉన్న ఆంగ్లనవల 'ఇఫ్ టుమారో కమ్స్'కి అనుసరణలో. ఆంగ్లనవలలో ఉన్న స్త్రైణ జీవిత వర్ణన తెలుగు నవలలో లేదు. కథానాయిక తప్పించుకునే అవకాశాన్ని కూడా వదులుకుని పసిపాపను కాపాడిన మానవత్వాన్ని చిత్రీకరణ కూడా లేదు.

ఉత్కంఠత కలిగించిన సన్నివేశాలలో ఆంగ్లనవలను అనుసరించినా తెలుగు నవలలో కథని కథానాయిక మరణంతో ముగించారు. నేర ప్రవృత్తికి ఎప్పుడూ విజయం చేకూరదనే సందేశంతో కథ ముగిసింది. కథానాయిక శత్రువులను పడగొట్టడంలో కథానాయకుడిని ఉపయోగించుకోవడం, బాబాయి ముఖ్యమంత్రి కావడం, స్నేహితురాలి కథ, కథానాయకుడిని కూడా శత్రువుగా భావించి అతడిని కూడా కూలదోయడానికి పథకం వేయడం, క్లబ్బుల ప్రహసనం, కిరణ్, ఆనందరావు, [illegible] పాత్రలు మొదలైనవన్నీ రచయిత కల్పించినవే. ఈ కల్పనల వల్ల నవలకి సిద్ధించిన ప్రయోజనం ఏమీ లేదు.

బాహిరమైన ఇతివృత్తాన్ని యథాతథంగా అనుసరించలేదని చూపే ప్రయత్నంతో 'డిసైటర్' నవల ఇతివృత్త నిర్మాణం బాగా దెబ్బతింది. అసలు నేరస్థులైన ముఖ్యమంత్రి, ప్రద్యుమ్నరావులను పడగొట్టడం లాంటి అసంభవాలు చాలు

చూపుతున్నాయి.

ఇంగ్లీషు నవలలోని విచ్ఛిన్నమైన మానవతా నిరూపణ, నేర ప్రవృత్తిలో సహితం అలవాటైన స్వచ్ఛమైన ప్రేమ, నేరమయ వాతావరణాలనించి బయటపడటానికి ఒక హృదయం పొందే ఆరాటం, ఎదుర్కొన్న సంఘర్షణ, సమాజం ఎదుట ఓడిపోయిన నిస్సహాయత, గత్యంతరం లేక నేరాల మధ్యనే జీవించవలసి వచ్చే పరిస్థితి, నేరగాళ్ళను నిస్సహాయులుగా చూసి వారి నేరాల ద్వారా వచ్చే సంపదను దోచుకుతినే పెద్దమనుషుల్లోని కూడిన సమాజపు మొదలైన జీవితవిలువలు ఏవీ తెలుగునవలలో లేవు. కేవలం కృత్రిమ కల్పనాకథను మాత్రమే రచయిత వినిపించారు.

తెలుగు నవలని అనుసరణ నవలగా నిరూపించే ఈ క్రింది సంఘటనలను గమనించండి.

(1). ఇంగ్లీషునవలలో కథానాయిక పీటర్, బోరిస్‌లకు బుద్ధి చెప్పడానికి చెస్ ఆడుతుంది. (ఇఫ్ టుమారో కమ్స్ : 216)

తెలుగునవలలో కూడా కథానాయిక చెస్ ఆడుతుంది. కాని అది ఆమె శత్రువుని పడదోసే పథకంలో భాగంగా ఉంటుంది. (థ్రిల్లర్: 253)

(2). ఇంగ్లీషు నవలలో తల్లి మరణించడం, కథానాయిక శత్రువు దగ్గరికి వెళ్ళడం, శత్రువుల కుట్రవల్ల నాయిక జైలుపాలు కావడం

జరుగుతుంది. ( ఇఫ్ టుమారో కమ్స్ : 25-36 )

తెలుగు నవలలో తల్లి మరణించడం, శత్రువుల కుట్ర వల్ల జైలుపాలు కావడం జరిగిందని కథానాయిక నవల మధ్యలో చెప్తుంది. ( ది ట్రైటర్ : 217-219)

③. ఆంగ్లనవలలో పార్కర్ అండ్ పార్కర్ జ్యూవెలరీ షాపుకు మారువేషంలో కథానాయిక వెళ్ళి ఎమెరాల్డ్స్‌ని కొని తిరిగి ఆ షాపువాడికే ఎక్కువ ధరకి అమ్ముతుంది. ( ఇఫ్ టుమారో కమ్స్ : 228-241 )

తెలుగు నవలలో శత్రువు మేనేజరుగా ఉన్న 'లక్ష్మీజ్యూయలరీస్' షాపుకి కథానాయిక మారువేషంలో వెళ్ళి, ఎమెరాల్డ్స్‌ని కొని, ఎక్కువ ధరకి తిరిగి అతనికే అమ్మించి, శత్రువుని జైలుపాలు చేస్తుంది. ( ది ట్రైటర్ : 222-236 )

④. ఆంగ్లనవలలో తన శత్రువులైన ఆంథోని, రొమానోల మధ్య గొడవ సృష్టించడానికి కథానాయిక 'బాంకులో ఎక్కువ డబ్బు జమ కావడం' అనే సంఘటనని సహాయంగా తీసుకుంది. ( ఇఫ్ టుమారో కమ్స్ : 119-129 )

తెలుగు నవలలో ప్రద్యుమ్నరావుతో జాన్సన్ మీద అవిశ్వాసం కలిగించడానికి, శత్రువులిద్దరి మధ్య గొడవ సృష్టించడానికి దాదాపు ఆంగ్లనవలనే అనుసరించారు. జాన్సన్ లారీ ఆక్సిడెంట్ మాత్రం రచయిత కల్పించింది. ( ది ట్రైటర్ : 266-277 )

⑤. ఆంగ్లనవలలో ఒంటరివాళ్ళకి సంబంధించిన గ్రాంజియతని కథానాయిక 'లాంగనెల్లియంత్రం' ఆక చూపి మోసం చేస్తుంది. (ఇఫ్ టుమారో కమ్స్ : 283 - 293)

తెలుగులో ప్రధాన ప్రత్యర్థి మాఫియా ముఠాతో సంబంధాలున్న ప్రత్యర్థులావుని పడగొట్టడానికి పూర్తిగా ఆంగ్లనవలని అనుసరించారు (ఛైటక్ : 295 - 311).

సంఘటనలనే కాక రచయిత వాక్యాలను కూడా అనుసరించారనడానికి ఈ క్రింది కొన్ని ఉదాహరణలను గమనించండి.

① కథానాయిక ఎమరాల్డ్ను షిరాజు చేసిన సందర్భంలోని వాక్యాలు:

"- - - - - - This is a ten-Carat grass-green colombian. It's flawless and -"

"In fact, he liked it so much he wants me to get another one so e can have 'em made into a pair of earrings. Let me have a twin to the one I got." (ఇఫ్ టుమారో కమ్స్ : 230, 233)

"టెన్ కేరట్ ఫ్లాలెస్ గ్రాస్‌గ్రీన్ కొలంబియన్ - - -"

"- - - - - - ఎమరాల్డ్ని చూసి ఆయన ఎంత ఆనందపడ్డారో ఒంటే నా బర్త్‌డేకి ఇలాంటిదే మరో ఎమరాల్డ్ని కొనుక్కొని

చెప్పులకు కింద చెడుతున్నారు. నే.... యూ మస్ట్ హెల్ప్ మి.."
(ది కెలెక్ : 224, 226)

"The emerald was given to me by my grandmother. I wish to pass it on to my daughter when she is twenty-five, but my husband is going into a new business in Milano, - - ..." (ఇఫ్ టుమారో కమ్స్: 237)

"ముప్ప్రయోగ్యక్రమం మా లాంచింగు పోత్ అమెరికా నుంచి తీసుకు వచ్చిన ఎమరాల్డ్ ఇది." - - - - - - - - - .

"అసలు ఐక్యూలన్ని ఆలోచన లేకపోయేది.... కాని నాకు బిజినెస్ ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఏర్పడింది."
(ది కెలెక్ : 333)

(2) కథానాయిక చెస్ ఆట సందర్భంలోని వాక్యాలు.

"- - - . Everyone knows me. I am the greatest chess player in the world. In my country, I am a national hero! - - - - - ."

"She's willing to bet you ten thousand dollars that she can play you and Pietr Negulesco at the same time and get a draw with at least one of you."

" She's a great chess player."

" Negulesco does not play amateurs. --" (ఇఫ్ టుమారో కమ్స్ : 211, 212, 213, 214)

" ఎవడు - ఎవడుంటాడు నేను ఓడిపోతానని - ప్రపంచంలో నేను నెంబర్ వన్...."

" మిమ్మల్ని కాదు... మిమ్మల్ని ప్రొఫెషనల్‌గా ఒకేసారి ఆడి ఓడించగలనన్న నమ్మకాన్ని ప్రకటిస్తుంది."

" ఆవిడ కూడా చెస్‌లో ఆరితేరింది"

" --- వేరూ వృత్తులోని ఇలాంటి అమెచ్యూర్స్‌తో నేను ఆడుతుంటే....... ---- --- ..." (దిౖబక్ : 248, 253)

③. కథానాయిక ఇద్దరు శత్రువుల మధ్య గొడవలు సృష్టించే సందర్భంలోని వాక్యాలు :

"It must be someone who likes you a lot. He gave you a going-away present of three hundred and ten thousand dollars. ---- --"

"Hey, you've got to believe me! You know what's happening? Someone is setting me up." (ఇఫ్ టుమారోకమ్స్: 128)

"- - - - సొంతంగా ఎదగాలని దూరంగా పారిపోవాలనుకుంటున్న వాడివి... నా మెరిట్ తృప్తిపరచాలని ట్రైనులో (బ్రాఫ్‌కాస్‌

గాఢ్యయుగలిగిన వారిది - - - ..."

"'మీరేం మాట్లాడుతున్నారో నాకు అర్థంకావడం లేదు.' - - -"

(రైటర్ : 274)

4. కళ్యాణి 'దొంగనోట్లయంత్రము' అమ్ముతానని కథానాయక చెప్పిన సందర్భంలోని వాక్యాలు

"- - - - - - 'You were lucky, monsieur. These bills are genuine'."

"- - - - - 'Isn't there a larger press?'. 'Yes, he has one that will turn out fifty bills every eight hours - five thousand dollars a day - but he wants half a million dollars for it.'"

(ఇఫ్ టుమారో కమ్స్ : 289, 290)

"- - - - - మీరు పొరపాటు పడ్డారు సార్... ఇవి నకిలీవి కావు.... అసలు సిసలైన వంద రూపాయలనోటు..."

"- - - - - - - - ...'కాస్త పెద్ద మెషీను ఒకటి వాళ్ళ దగ్గర ఉంటున్నాదం'. డబ్బుంటాలేకాని గంటకి వెయ్యినోట్లు ముద్రించే యంత్రాన్నిప్పించగలను. - - - - - - దానికి పాతిక లక్షలవుతుంది. - - - - ..." (రైటర్ : 303, 306)

ఈ వాక్యాలున్న తెలుగునవల

ఇ ద్వైతేన అనుసరణగా నవలగా నిరూపిస్తున్నాయి.

# బ్లడ్‌లైన్ - కథాసారాంశం

సరిగ్గా గంటక్రితమే సామ్‌రాఫ్ ఆక్సిడెంట్‌లో పోయినట్లు టెలిఫోన్ వచ్చింది. రైస్ ఆలోచనలు పరిపరి విధాల పోతాయి. ఒక్కసారిగా అతను ఏ దశనుండి ఏ దశకు వచ్చాడో తలచుకుంటాడు. అతడు బొగ్గుగనులతో నిండిన వేల్స్‌, అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ఒక కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి, తాతలు చెప్పుకునే వారి కుటుంబాల కష్టగాథలు అతనిని కలవరపరిచేవి. అతని పూర్వీకులందరూ బొగ్గుగనులలోపల, బొగ్గుగనుల బయట అనారోగ్యంతో మరణించినవారే. రైస్ ఆ వాతావరణాన్ని భరించలేకపోయాడు. ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పారిపోయి వచ్చేసాడు. కొన్ని రోజులు అతడు టౌన్లలో చిన్నచిన్న పనులు చేసేవాడు. అతనిని అందరూ మురికివాడలాగా, సంఘబాహ్యునిలాగా చూసేవారు. అతని వేషమూ, మాటల్లో యాస, అలవాట్లు అన్నీ క్రింది వర్గాల జనానికి చెందినట్లుగా ఉండేది. ఒక సంవత్సరము గడిచేసరికి అతడు కొంత డబ్బుపోగు చేసుకుని లండన్ నగరానికి వచ్చాడు. అప్పటికతడు 14సం॥రాలే అయినా కండపుష్టి,

కలిగినవాడు, పొడగరి కావడం వలన వయసుకంటే పెద్దవాడిగా కనిపించేవాడు.

ఒకరోజు గ్లాడిస్ అనే అమ్మాయి క్లైవ్‌ని తనగదికి ఆహ్వానిస్తుంది. ఆమె తనని మోహిస్తోందని అనుకుని క్లైవ్ ఆమె భుజం చుట్టూ చెయ్యి వేయబోతాడు. ఆమె అతడిని తిరస్కారం చూపి వేళాకోళంగా నవ్వుతూ మనిషి ఈ దశకు చేరుకోవాలనుకుంటే నీ వేషమూ, భాష, అలవాట్లు, పద్ధతులూ, మాటతీరూ అన్నీ మారాలి అంటుంది. ఆ రోజునుంచి క్లైవ్ విలియమ్స్ మనిషిలా ఎదగడం ప్రారంభించాడు. అతడికి అద్దంలో తన ప్రతిబింబం కాక తను అందుకోదలచిన ఆదర్శమూర్తి కనిపించేది. దర్జాగా, గంభీరంగా, హుందాగా, ధనిక కుటుంబాలకు చెందిన వేషభాషలతో, ఉన్నతవర్గ ముద్రతో కళ్ళలో నిలిచే ఆ ఊహాత్మక ప్రతిబింబం క్లైవ్ ధ్యేయంగా మారింది.

అతడు మొదట ఒక షాపులో పని చేశాడు. రాత్రి పాఠశాలలో చదువు ప్రారంభించాడు. యాసలేని ఉచ్చారణ అలవరచుకున్నాడు. ఖరీదైన హోటళ్ళకి వారానికి ఒకసారి భోజనానికి వెళ్ళి

ఒకటికి వచ్చే ఇతర కుటుంబాలవారి మనవళ్ళ
కలవరచుకున్నాడు. సేల్స్ బాయ్‌గా షాపుకి లాభాలు
సంపాదించిపెట్టాడు. అప్పటిలోనే అతనికి సేల్స్ మేనేజర్‌గా
ప్రమోషన్ వచ్చింది. ఆ సమయంలోనే అతనికి సామ
రాఘో కంపెనీకి పనిచేసే ఒక వ్యక్తిద్వారా సామరాఘో
కంపెనీలో ఉద్యోగం దొరికింది. తన సామర్థ్యంతో,
చాతుర్యంతో అతను సామరాఘో కంపెనీకి లాభాలు
గడించిపెట్టి కంపెనీకి మేనేజరయి సామరాఘోకి సన్నిహితుడు
ఔతాడు.

అతనికి సామరాఘో కంపెనీలకు బోర్డ్
ఆఫ్ డైరెక్టర్స్‌లో ఒకడు కావాలని అభిలాష. ఆ విషయం
సామతో చెప్తాడు. కాని సామ నిర్లిప్తమొహంగా
'నాకు నువ్వంటే ఎంతో ఇష్టం. వ్యాపారానికి సంబంధిం
చినంత వరకు నీకోసం ఏదైనా చేస్తాను. కాని
బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మాత్రం మా కుటుంబంలోని వారే
అయివుండాలి.' అంటాడు. ఈ నియమాన్ని నేను
మార్చలేను.' అంటాడు. క్రిష్ణ ఆలోచించాడు. బోర్డ్
ఆఫ్ డైరెక్టర్స్‌లో సభ్యులందరూ రాఘో వంశంలోనివారు. పైగా
ఆ వంశంలోని స్త్రీలను వివాహం చేసుకున్నవారు. క్రిష్ణకి

సామ్‌కూతురు ఎలిజబెత్ సత్రుకువస్తుంది. ఆ చిన్నతనంలో కొంచెం లావుగా మొండిగా ఉంటుంది. కాని రాను రాను తల్లికున్న అందంతోనూ, తండ్రికున్న తెలివితోనూ ఆకర్షణీయంగా తయారయ్యింది. ఆమె సామ్‌కి బాగా సన్నిహితురాలు. ఎలిజబెత్‌కి స్వయంగా సామ్ మరణవార్త తెలియచేయడానికి క్లైస్ట్ కంపెనీ విమానంలో బయలుదేరాడు. సామ్ రాఫ్ చనిపోయాక అతనికి చట్టబద్ధమైన వారసులు పురుషులు లేరు.

ఉస్లా రాఫ్ సామ్‌రాఫ్ కజిన్. ఆమె చిన్నప్పుడు ఎంతో మొటిమలతో బాధపడేది. ఎక్కువకాలం ఒంటరిగా గడుపుతూ ఉండేది. ఆమె ఎవరినీ ప్రేమించలేకపోయింది. ఆమెకు తాను అందగత్తె కాను అని తెలుసు. చివరకు ఆమె వాల్టర్ ప్రేమలో పడుతుంది. అతడు అనాథశరణాలయంలో పెరిగినవాడు. వాల్టర్‌ని వివాహం చేసుకుంటుంది. ఉస్లా తండ్రి వాల్టర్‌కి ౩౦ వేల మార్క్‌ల డబ్బులు ఇచ్చి అతడిని వదిలించుకోవాలనుకుంటాడు. వాల్టర్ ఆ డబ్బుపెట్టి ఉస్లాకి ఉంగరం బహుమానంగా కొని తెస్తుంది. ఉస్లా తండ్రికి అతడిని వదిలించుకునే మార్గం కనిపించదు. ఉస్లాకి కవలలు పుట్టారు. పిల్లలంటే

ఉష్షాకి చాలా ప్రేమ. కాని వాల్టర్‌కి పిల్లలంటే ఇష్టం ఉండదు. ఉష్షా నుండి తనకు సంక్రమించబోయే ఆస్తికి ఆ పిల్లలు అడ్డుగా ఉన్నట్లు అతను భావిస్తాడు. రాను రాను అతనిలో ఉన్మాద ధోరణిని గమనిస్తుంది ఉష్షా. అతడు ఇంట్లోని నౌకర్లందరినీ మాన్పించాడు. వారానికి ఒకసారి వచ్చి ఇల్లు తుడిచే పనిమనిషి తప్ప మరెవరూ లేకుండా అయిపోయారు.

ఉష్షా పేరుమీద ఉన్న సామ్రాజ్ఞి కంపెనీలలోని షేర్లను అమ్మివేయమని నిర్బంధిస్తాడు వాల్టర్. ఇలా అమ్మే అధికారం తనకు లేదని ఉష్షా అంటుంది. ఇలా అన్నందుకు కోపగించుకుని ఆమెను గదిలో పెట్టి తాళం వేసుకుని వెళ్తాడు వాల్టర్. ఉష్షా పోలీసులకు ఫోన్ చెయ్యాలని సంకల్పించుకుని ఫోన్ చెయ్యబోతుండగా వాల్టర్ వస్తాడు. ఆమెను చాలా కఠినంగా దండించి హెచ్చరిస్తాడు. సరిగ్గా ఆ సమయంలో సామ్రాజ్ఞి మరణవార్త వాల్టర్‌కి అందుతుంది.

సామ్రాజ్ఞి మరి కజిన్ ఆర్కిటెక్ట్ అయిన ఇమోనను ప్రేమించి పెళ్ళిచేసుకుంది. వేవ్ మంచివాడు. భార్యను ప్రేమిస్తాడు. అతడికి

స్త్రీ వ్యసనం ఉంది. ఆతడు భార్యనికాక ఒండమైన డొనటెల్లా అనే ఆమెని ప్రేమిస్తాడు. ఆమె భార్యతో తప్ప మరో స్త్రీతోనూ సంబంధం పెట్టుకోవద్దని షరతు పెట్టింది. వెవో ఒప్పుకుంటాడు. వెవోకి డొనటెల్లా వెంట వెర్రి పట్టిపోయాం. వెవో భార్యకి ముగ్గురు ఆడపిల్లలు, డొనటెల్లాకి ముగ్గురు మగపిల్లలు. వెవో రెండు కుటుంబాలను ఆదరిస్తాడు. ఆడపిల్లలందరినీ ఒక స్కూల్లోనూ, మొగపిల్లలందరినీ ఒక స్కూల్లోనూ చేర్పించి చదివిస్తున్నాడు. ఒకరోజు వెవో, Simonetta, ఆమె ముగ్గురు కూతుర్లతో కలిసి ఉన్న ఫోటో ఒక పత్రికలో పడ్డవుతుంది. ఆరోజు వెవో డొనటెల్లా ఇంటికి వచ్చేసరికి ఆమె, ఆమె ముగ్గురు కుమారులూ ఏడుస్తూ ఉంటారు. వెవో కారణం అడిగాడు. డొనటెల్లా ఈ ఫోటో, దానితో పాటు ప్రచురితమైన మీ కుటుంబ-చరిత్ర కారణంగా ఈ చుట్టుపక్కల మా పరువుపోయింది. నా కొడుకుల్ని స్కూల్లో 'బాస్టర్డ్స్' అని పిలుచారట. మేం వెంటనే ఇక్కడి నుంచి వెళ్ళిపోతాం. నాకొక మిలియన్ డాలర్లు ఇవ్వమని అంటుంది. వెవోకి మతిపోయినట్లవుతుంది. ముఖ్యంగా డొనటెల్లాకి దూరంగా ఆతడు ఉండలేక

పోతాడు. మెలయస్ డాలర్లు ఇస్తేకాని తనను తాకవద్దని అంటుంది. పెపి దీనబెల్లాకి దూరంగా ఉండలేక డబ్బు తెచ్చానని అబద్ధం ఆడి దీనబెల్లాతో గడపడానికి ప్రయత్నిస్తాడు. నిజం బయటపడి దీనబెల్లా ఉస్త్రాల్లో అతని ముఖాన్ని, శరీరాన్ని గోళ్ళతో రక్కి గాయపరుస్తుంది. డబ్బుతెచ్చేవరకు తన ఇంటికి రావద్దని శాసిస్తుంది. చేసేదిలేక భార్య దగ్గరికి వస్తాడు పెపి. భార్య అతని గాయాలను చూసి ఇదంతా ఏమిటని అడుగుతుంది. కూతురు ఆడుకోవడానికి పిల్లిని కొంటే అది వెనకనుంచి దూకి మొఖమంతా రక్కి పారిపోయిందని అబద్ధం ఆడతాడు. సరిగ్గా ఈ సమయంలో సామెరాఫ్ మరణించినట్టు కేబుల్ వస్తుంది.

హాలెన్‌రాఫ్ సామెర్ మరో కథన.

ఆమె మగరాయుడిలాంటిది. ఎన్నో క్రీడలలో పాల్గొని విజయం సాధించింది. ఆమె తన దుస్తులను మార్చినట్టుగా భర్తలనుకూడా మార్చేది. ఒక విడాకుల కేసు సందర్భంలో చార్లెస్‌తో పరిచయం ఏర్పడుతుంది. చార్లెస్ సాత్వికుడు. అతడికి ఏవిధమైన ఆశలూ, ఆశయాలూ లేవు. అతడు మట్టిముద్దలాంటివాడని

హెలెన్‌కి తెలుసు. ఆ మట్టిముద్దలాంటి ఒక అద్భుతమైన మనిషిని తయారుచేయాలని సంకల్పించుకుంది. హెలెన్‌ని వివాహం చేసుకోవాలనే ఆశ చార్లెస్‌కి లేదు. హెలెన్ చార్లెస్‌లు భార్యాభర్తలు అయ్యారు. హెలెన్ చార్లెస్‌ని రాఘే కంపెనీలకి ఎక్సిక్యూటివ్ బోర్డు మెంబర్‌గా చేయగలిగింది. కాని చార్లెస్‌ని ఒక్కక్షణంకూడా సుఖంగా బ్రతకనీయలేదు. అతడికి ఆర్థికస్వాతంత్ర్యం లేదు. ఎక్కడికైనా స్వేచ్ఛగా తిరిగే స్వాతంత్ర్యమూ లేదు. అతడి ప్రతి చర్యా ఆమె అనుమతి ప్రకారమే జరగాలి. ఆమె అతడిని అవమానించేది. హింసించేది. కించపరిచేది. ఏ మాత్రం ఆత్మగౌరవం లేకుండా చేసేది. అతడు ఆమె పెట్టే హింసలు తట్టుకోలేక ఎలాగైనా ఆమె బారినుంచి తప్పించుకోవాలని ప్రయత్నించేవాడు. అతడికి ఏ మార్గమూ తోచేది కాదు.

చార్లెస్ స్నేహితుడొకడు ద్రాక్షతోట అమ్మకానికి ఉందని చార్లెస్‌తో చెప్పాడు. రెండు మిలియన్ ఫ్రాంకులు అతడు పెట్టుబడిగా పెడితే, తానుకూడా రెండుమిలియన్లు పెట్టుబడిగా పెడతానని, సమిష్టిగా వ్యాపారం చేసి చాలా ధనం ఆర్జించవచ్చునని

చెప్పాడు. చేతిలో డబ్బుంటే హెలెన్ బారి నుంచి తప్పించుకోవచ్చునని చార్లెస్ ఆలోచిస్తాడు. హెలెన్ నగలు దొంగలించి వాటి స్థానంలో నకిలీ నగలు ఉంచి, ఆ నగలమ్మి వచ్చిన డబ్బుతో స్నేహితులతో కలిసి ఫార్మ్‌లాండు కొంటాడు. ఒక సంవత్సరము బాగా లాభం వస్తుంది. కాని రెండో సంవత్సరము అకాల వర్షాల వలన పంటంతా పాడయిపోయింది. చార్లెస్‌కి తాకట్టు పెట్టిన హెలెన్ నగలు విడిపించే అవకాశం లేకపోయింది. నిజం తెలిస్తే హెలెన్ తనకి ఏ విధమైన శిక్ష విధిస్తుందో అని దడపట్టుకుంటుంది. సరిగ్గా ఆ సమయంలో సామ్ రాథ్ మరణించినట్లు కేబుల్ అందుతుంది. చదువుతూ హెలెన్ చిరునవ్వు నవ్వుతుంది.

అలెక్ రాథ్ కుటుంబ సభ్యుల్లో ఒకడు. అతడు కూడా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో ఒకడు. పార్లమెంట్ మెంబర్. అతనిది రాజవంశం. మొదటి నుంచి మేడల్లో, మిద్దెల్లో, భోగభాగ్యాల్లో పెరిగినవాడు. అతనికి మంచి పొలం కూడా ఉంది. నగరంలో మంచి పలుకుబడి ఉంది. రాజవంశీయులకి మాత్రమే ప్రవేశం లభించే ప్రైవేట్ క్లబ్‌లో అతడు మెంబరు.

సాధారణ నాట్యకత్తె వివియాన్ (Vivian)
వ్యామోహంలో పడటంతో ఇతని దురదృష్టం
ప్రారంభమవుతుంది. వివియాన్‌పై పెరిగే వ్యామోహాన్ని
జయించలేక ఆమెని పెళ్ళి చేసుకుంటాడు. రాజ
కుటుంబంలోకి కోడలిగా వచ్చినా వివియాన్ తన
పాత పద్ధతుల్ని మార్చుకోలేకపోతుంది. ఆమె చీకటి
లోకపు క్లబ్బుల్లోకి వెళ్ళి, జూదాలు ఆడుతుంది. ఆ
జూదాలలో ఆమె ఓడిపోయిన డబ్బును ఆ జూదశాల
యజమానులు డిలెక్‌నుండి వసూలు చేసేవారు. కాని
రాను రాను వివియాన్ కారణంగా డిలెక్ చెల్లించవలసిన
డబ్బు మొత్తాలు ఎక్కువైపోయాయి. డిలెక్ చీకటిలోకపు
నాయకులకి పెద్ద మొత్తాల్లో అప్పుపడ్డాడు. వాళ్ళు అప్పు
తీర్చమంటూ డిలెక్‌ని వేధించసాగారు. ఎందుకంటే ఆ
చీకటిలోకపు న్యాయాలు వేరు. వాళ్ళకి కోర్టులు, చట్టాలు
ఏవీ ఉండవు. నాయకుడి ఆజ్ఞే న్యాయం. నాయకుడిని
మోసగించినవారిని, మాటతప్పినవారిని వాళ్ళు క్రూరాతిక్రూరంగా
శిక్షిస్తారు. ఆ చీకటిలోకపు నాయకుడి అనుచరుడు
స్విన్టన్ (Swinton) వచ్చి డిలెక్‌ని 'డబ్బు వెంటనే
చెల్లించాలంటూ' ఇతని దారుణంగా బెదిరించి వెళ్తాడు.

అలెక్ ధనవంతుడే కాని అతని మేడ, కారు, ఇంట్లోని వస్తువులు అన్నీ రాఫ్ కంపెనీ ఆధీనంలోనే ఉన్నాయి. ఏవీ అమ్మడానికి వీలులేదు. అనుభవించడానికి మాత్రమే హక్కు ఉంటుంది. ఈ సమయంలో అలెక్‌కి సామ్ రాఫ్ మరణించాడని వార్త వస్తుంది.

రీస్ స్వయంగా ఎలిజబెత్‌కి ఆమె తండ్రి మరణవార్తని అందించాడు. ఆమెకి ఆ వార్త అశనిపాతమైంది. ఎవరి సహాయము కోరక ఏకాంతంగా గతాన్ని తవ్వుకోసాగింది.

ఎలిజబెత్ తల్లి పెట్రీషియా (Patricia). ఆమె సామ్‌ని ప్రేమించి పెళ్ళిచేసుకుంది. కాని ఆమెకు ఏనాడూ సామ్ ప్రేమ లభించలేదు. ఆమె జీవితమంతా సామ్ ఆహ్వానించిన అతిథులకు ఆతిథ్యం ఇవ్వడంలోనే సరిపోయింది. సామ్ ఇష్టాలకి తగినట్లుగా ఖరీదైన బట్టలు, నగలు ధరించడం తప్ప ఆమె అతని దగ్గర నుండి ఏమీ పొందలేకపోయింది. చివరకు ఎలిజబెత్‌కి జన్మనిచ్చి ప్రసవసమయంలోనే మరణించింది.

సామ్ కొడుకు పుట్టాలని ఎంతగానో

కోరుకున్నాడు. కుమార్తె జన్మించటం అతడిని ఎంత గానో నిరాశపరిచింది. ఎలిజబెత్‌కి చిన్నప్పటినుంచి తండ్రి ప్రేమ కరువయ్యింది. తండ్రి, ప్రేమకోసం పరితపిస్తూ ఉంది. ఆ ప్రేమ లభించినట్లుగా, తండ్రితో తను ఆనందంగా గడిపినట్లుగా రకరకాలుగా పగటి కలలుకంటూ బాల్యమంతా గడిపింది. ఒకరోజు ఆమె తమ స్వంత ద్వీపంలో ఉన్న రాఘ్ వంశానికి చెందిన పెద్ద భవనంలో ఒకచోట తన ముత్తాత వంశ చరిత్ర ఉన్న పుస్తకం చూస్తుంది. అది చదవటం ప్రారంభించింది.

వంద సంవత్సరాల క్రిందటి వృత్తాంతం. ఆ రోజుల్లో జ్యూలను చాలా హీనంగా చూసేవారు. సామ్యూల్ (samuel) ఒక జ్యూ కుటుంబానికి చెందినవాడు. వారంతా ఊరికి దూరంగా కొన్నికొసి ఉన్న సమ్మాళ్లో నివసించేవారు. అప్పుడప్పుడు వారిమీద దాడులు జరిగేవి. అలాంటి ఒకదాడిలో అతని తల్లి దారుణంగా గాయపడింది. ఆమె మరణావస్థలో ఉన్నదని తెలిసినా, ఆమె చనిపోతుంటే చూస్తూ నిలబడటం తప్ప సామ్యూల్ ఏమీ చేయలేకపోతాడు. ఆ క్షణంలోనే అతడు డాక్టర్ కావాలని సంకల్పించుకున్నాడు.

ఒకసారి ఇతడు తండ్రితో కలిసి తను నివసిస్తున్న కాలనీ నుంచి కొంత దూరంలో ఉన్న క్రాకో (Krakow) పట్టణానికి వచ్చాడు. అక్కడి జనాన్ని, వారి ఇళ్లనూ, వస్త్రసంపదనీ, వేష భాషలనీ చూసి విభ్రాంతిలో మునిగిపోతాడు సామ్యూల్. తనుకూడా వాళ్లలాగే బతకాలని అనుకుంటాడు. కాని అదెలాసాధ్యం. ఒంటరిగా మెల్లగా ఆలోచించసాగాడు.

ఇంత వరకూ చదివిన ఎలిజబెత్ కి తన ముత్తాత రక్తమే తనలో ప్రవహించినట్టు తోచింది. ముత్తాత కూడా తనలాగే బాధపడినట్టు అర్థం చేసుకుంది. ఆ జ్ఞాపకంలో ఆమె మరికొంతకాలం ఉండటానికి వీలులేక పోయింది. అయితే సుజీయాక్ వస్తున్నప్పుడు ఆమె తనతోపాటు ఆ వృత్తాన్ని కూడా తీసుకువస్తుంది.

సామ్యూల్ డాక్టర్ కాదలుచుకున్నాడు. అప్పట్లో 'జ్యూ'లమధ్య ముగ్గురు మాత్రమే డాక్టర్లు ఉన్నారు. అప్పటి పరిస్థితుల్లో డాక్టరుకావడం తేలికైన విషయం కాదు. ఒకసారి సామ్యూల్ డాక్టర్ వాళ కూతుర్ని చూడటం తటస్థించింది. చూసిన క్షణంలోనే ఇతను ఆమె తనకు భార్యా అవుతుందని నిశ్చయించు

కున్నాడు. అయితే అలాంటి అద్భుతం ఎలా సాధ్యమవుతుందో అతడు ఆలోచించలేకపోయాడు.

ఒకనాడు పియానో శబ్దం వినిపించి నిచ్చెన వేసుకుని పై అంతస్థులో ఉన్న డాక్టర్ వాల్ ఇంటి కిటికీ దగ్గరకు చేరుకుస్తాడు. వాల్ కూతురు తెరిసియ (Teresia) పియానో వాయిస్తున్న దృశ్యం అతడిని ఆకర్షించింది. ఏ రకంగానైనా, ఎంత సాహస కృత్యమైనా చేసి ఆమెను ఆకర్షించాలనుకుంటాడు. ఈ ఆలోచనల మధ్యే అతడి చేతిపట్టు తప్పుతుంది. నిచ్చెన మీద నుంచి జారి కిందపడతాడు. డాక్టర్ వాల్ అతనికి వైద్యంచేసి తెలివి తెప్పిస్తాడు. 'ఏం దొంగతనం చేయాలని వచ్చావు?' అని సూటిగా సామ్యెల్ని ప్రశ్నిస్తాడు వాల్.

తాను దొంగతనానికి రాలేదని, డాక్టర్ కావాలనే ఆశతో వచ్చానని చెప్తాడు. అతడు ఏమీ దాచుకుండా తల్లి మరణం, తన ప్రాగ్ ప్రయాణం, వాల్ కూతురిపట్ల తన మనోభావాల గురించి వివరిస్తాడు. డాక్టర్ వాల్ శాంతంగా విని ఆ రెండు కోర్కెల్లో ఏ ఒక్కటీ తీరదని, అవి రెండూ అసంభవమైనవని చెప్పి పంపిస్తాడు.

అయినా సామ్యూల్ కొన్ని రోజుల తర్వాత వాళ్ల ఇంటికి మళ్ళీ వస్తాడు. డాక్టర్ వాళ్ళకి చిన్న చిన్న పనులు చేసి పెట్టేవాడు. అందుకు ప్రతిఫలంగా డాక్టర్ రోగులను పరీక్షించేటప్పుడు, లాబొరేటరీలో మందులు తయారుచేసేటప్పుడు దగ్గరే ఉండి పరిశీలించే అవకాశం సాధించగలుగుతాడు.

సామ్యూల్ చాలా తెలివైనవాడు. కేవలం పరిశీలనవల్లనే ఎన్నో విషయాలు అర్థం చేసుకునేవాడు. ఒకసారి తెలుసుకున్నవి మళ్ళీ మరచిపోయేవాడుకాదు. ఆ రకంగా అతడు ఒలివియాను, వాళ్ళకు కూడా కొంత సన్నిహితుడవుతాడు.

చదువు, పాఠశాలలోని కార్యక్రమాలు మొదలైనవాటి కారణంగా పుస్తకం చదవటం మధ్యలోనే ఆపవలసి వచ్చేది. అందుకు ఎలిజబెత్ ఎంతో బాధపడేది. ఆమె ఎప్పటికప్పుడు తన నిరుత్సాహంలోనూ, ఒంటరితనంలోనూ తన ముత్తాత సామ్యూల్ తనకు అండగా ఉన్నట్టు భావించేది. ఆమె కొంత లావు అవుతుంది. ఒకసారి పాఠశాలలో బాలే ప్రోగ్రామ్ ఏర్పాటు చేస్తారు. దానిలో మిగిలిన వాళ్ళతోపాటు ఎలిజబెత్ కూడా పాల్గొనవలసి వచ్చింది. తను తనలావుపాటి కారణంగా ఎప్పటికీ నాట్యకత్తెను కాలేనని నిశ్చయించుకుంటుంది.

కాని ఆ నాట్యాన్ని చూడటానికి తండ్రి వస్తాడు. తండ్రి ముందు, ఇందరి ఎదుట అభాసుపాలవుతానని ఎలిజబెత్ ఎంతో భయపడుతుంది. ఎలాగో మనసు కుదుటపర్చుకుని సంగీతం మీదే మనసు లగ్నంచేసి నాట్యం చేస్తుంది. హాల్లోంచి ప్రశంసల వర్షం కురిసింది. తండ్రి కళ్ళల్లో గర్వం కనిపిస్తుంది. అది ఎలిజబెత్‌కి చాలా అపురూపమైన అనుభూతి. ఆ కారణం చేత ఆమె ఆనందంతో హాయి హాయిగా నాట్యం చేస్తూనే ఉండిపోతుంది.

ప్రధానోపాధ్యాయురాలికి ఎలిజబెత్‌మీద చాలా కోపం వస్తుంది. సామ్‌రాఘ్‌ని పిలిచి హెచ్చరిస్తుంది. తండ్రి, తనను మందలిస్తాడని ఎలిజబెత్ భయపడుతుంది. కాని సామ్ కూతుర్ని ఏమీ అనడు, పైగా పేన్‌క్రోష్ పార్లర్‌కి తీసుకునిపోతాడు. ఎలిజబెత్ ఎంతో ఆనందిస్తుంది. ఇన్నాళ్ళకు ఆమె పగటికల నిజమైందనుకుంటుంది. ఇక మీదట తండ్రికి సన్నిహితంగా ఉండవచ్చునని, అతనితో పాటు ప్రయాణించవచ్చునని ఆశపడుతుంది. కాని ఆ మరుసటిరోజే ఆమెను స్విట్జర్లాండులోని బోర్డింగ్ స్కూల్లో ఉంచి చదివించే ఏర్పాట్లు జరిగాయని తెలుసుకుని బాధపడుతుంది.

స్విట్జర్లాండ్ స్కూల్లో ఎలిజబెత్ సంతోషంగా ఉండదు. ఆమె ఎప్పుడూ తండ్రి గురించే ఆలోచించేది. వారపత్రికలలో తండ్రికి సంబంధించిన వార్తలు చదువుతూ తండ్రి ఎక్కడెక్కడ ఉన్నాడో తెలుసుకునేది. చివరికి క్రిస్టమస్ సెలవులకి ఇంటికి వెళ్ళి తండ్రిని కలుసుకునే అవకాశం వచ్చినందుకు సంతోషపడు తుంది. తండ్రిని కలుసుకున్నప్పుడు తను ఏ విధంగా ప్రవర్తించాలో అనే దాన్ని గురించి రకరకాలుగా ఊహించుకుం టుంది. ఏ విధంగానైనా తన కారణంగా తండ్రికి ఆనందం కలిగించడమే ఆమె జీవితధ్యేయం. కాని ఇంటికి వెళ్ళేసరికి ఆమెకి నిరాశే ఎదురవుతుంది.

ఎలిజబెత్ తిరిగి మిత్రుల కథ చదవడం ప్రారంభించింది. టెరిసియాకు వాళ్ళ వాళ్ళు పెళ్ళి సంబంధం కుదురుస్తారు. శామ్యూల్ వెళ్ళి 'టెరిసియాను నేనే వివాహం చేసుకోవాలి. వేరే వారికి ఇవ్వడానికి వీలులేదు' అని దెబ్బలాడుతాడు. వాళ్ళ తండ్రులు అతడిని ఇంట్లోంచి వెళ్ళగొడతారు. కాని టెరిసియ శామ్యూల్‌తోనే పెళ్ళిచేసుకోవాలని నిర్ణయించుకోవడంతో అతడిని మళ్ళీ పిలిపిస్తారు. 'మన్వ' బాదరికంలో మగ్గుతున్నారు. మా టెరిసియాను కూడా

నా చాదరికంతో బాధిస్తావా? అన్నట్లు ప్రేం ఇస్తున్నాను.
ఈ గడువులోపల నువ్వు సంపన్నుడవై నాగలిగితే
నా కుమార్తెను ఇచ్చి పెళ్ళి చేస్తాను అంటాడు వాల్.

అప్పట్లో చాలా తక్కువకాలం. అయినా
సామ్యూల్ తన ఆశవదులుకోలేదు. సామ్యూల్ తండ్రి
ఒక గుర్రాన్ని కొని తీసుకువస్తాడు. దానిమీద సామ్యూల్
తాను కొత్తగా తయారుచేసిన మందును ప్రయోగిస్తాడు.
గుర్రం తట్టుకోలేక చచ్చిపోతుంది. అయినా సామ్యూల్
విశ్రాంతన లేకుండా ప్రయోగశాలలో మందును తయారు
చేస్తూనే ఉంటాడు. రోజులు దొర్లిపోతున్నాయి. గడువు
ముగియడానికి మూడు వారాలు మాత్రమే మిగిలి ఉంటుంది.
సామ్యూల్ స్నేహితుడొకడు జబ్బుపడి ఉన్న గుర్రాన్ని
అమ్మటానికి తీసుకుని వెళుతుంటే సామ్యూల్ ఒక
బండిని బదులుగా ఇచ్చి ఆ గుర్రాన్ని కొంటాడు. తాను
తయారుచేసిన కొత్తరకం మందును ఆ గుర్రంమీద
ప్రయోగిస్తాడు. ఆ గుర్రం క్రమక్రమంగా కోలుకోసాగింది.

ఇసాక్ అనే స్నేహితుడి తండ్రి మరణా
వస్థలో ఉండగా తాను తయారుచేసిన మందు అతని
మీద ప్రయోగిస్తాడు సామ్యూల్. చావు తప్పి మరో

పరిష్కారంలోని దశలో కిరి ఉన్నందున ఆ ప్రయోగానికి భార్య, మిగిలిన బంధువులు ఒప్పుకుంటారు.

ఒకరోజు యథాప్రకారం ట్రాక్‌కి వెళ్ళి సరుకులు కొనుక్కొని తిరిగి వస్తుండగా బండిచక్రం విరిగి పోతుంది. ఏం చెయ్యాలో తోచక ఉన్న సమయంలో పోలీసువాడు వచ్చి నేను నా బండి దగ్గర ఉంటాను. చక్రం మరమ్మత్తు చేయించుకుని రమ్మని చెప్పుతాడు. సామ్యూల్ వేగంగా వెళ్ళి బండిచక్రం మరమ్మత్తు చేయించుకుని పోలీసువాడి సహాయంతో తిరిగి బండిచక్రం బిగించుకుని వేగంగా తన వాడకి తిరిగి వస్తాడు. కాని అప్పటికే గేటు తలుపులు మూసివేస్తారు. అప్పటి రాజ్యాంగ నియమాల ప్రకారం జ్యూస్ ఎవరూ సూర్యాస్తమయం తరువాత వాడకు వెలుపల ఉండకూడదు. అది నేరం. సామ్యూల్ భయంతో వణికిపోతాడు. గేటు దగ్గర కాపలా ఉన్న గార్డు సామ్యూల్‌ని పోలీసులకి అప్పగించడానికి తీసుకు వెళ్తాడు. కొత్తగా వచ్చిన చట్టం ప్రకారం గేటు బయట ఉన్న జ్యూస్‌కి 5 ఏళ్ళు ద్వీపాంతర శిక్ష విధిస్తారు అతని చేత బొగ్గుగనులలో పనిచేయిస్తారు. వాళ్ళ బతికి బయటపడ్డం కష్టమైన విషయం. ఏ నేరమూ

చేయని తనను ఇంత దారుణమైన శిక్ష విధించటాన్ని సామ్యూల్ భరించలేకపోతాడు. ఎలాగైనా తనను తాను కాపాడుకోవాలనుకుంటాడు. జైలులో నుంచి డబ్బుల సంచీతీసి భళ్ళున చప్పుడయ్యేలా నేలమీద పడేస్తాడు. ఆ డబ్బుకోసం గార్డు నేలమీదకి వంగినప్పుడు పెద్దరాయిని అందిపుచ్చుకుని అతని ముఖాన్ని చితకబాదుతాడు. ఆ దెబ్బలతో గార్డు ప్రాణం పోతుంది. సామ్యూల్ విపరీతంగా భయపడతాడు. కాని తెలివిని కోల్పోడు. గార్డు శరీరం మీద నుంచి గేటు తాళంచెవులు తీసుకుని తనజేబులో వేసుకుంటాడు. అతడి బూట్లులాగి పారేసి శరీరాన్ని ఈడ్చుకుంటూ తీసుకుపోయి దిగువన ఉన్న నదిలోకి పారేస్తాడు. తర్వాత వేగంగా వెనక్కి వచ్చి గేటు తలుపులు తెరుచుకుని బండిని నడిపించుకుంటూ ఇంటికి వస్తాడు. ఇంట్లో అందరూ విభ్రాంతులవుతారు. జరిగినదంతా సామ్యూల్ చెప్పగా విని భయపడతారు. సామ్యూల్ వారికి ధైర్యం చెప్పి ఏం చేయాలో సలహా ఇస్తాడు. వాళ్ళంతా గేటు వరకు వస్తారు. సామ్యూల్ బయటికి వచ్చి గేటుకు బయటనుంచి తాళం వేస్తాడు. అదృష్టవశాత్తు రెండవ గార్డు ఉండడు.

లోపల ఉన్నవారు సొరంగమునుంచి బయటికి బలమైన తాడు విసురుతారు. ఆ తాడు సహాయంతో సామ్యూల్ లోపలకు చేరుకుంటాడు. తెల్లవారాక పోలీసులు ఆ గార్డు కనిపించక పోవడం వల్ల కొంతహడావుడి పడినా గేటు బయటనుంచి తాళం వేసి ఉండటం వలన లోపలవారిని అనుమానించలేకపోతారు.

మరణావస్థలో ఉన్న ఇసాక్ తండ్రి బ్రతుకుతాడు. సామ్యూల్ కీర్తి వ్యాపిస్తుంది. చావు బ్రతుకుల్లో ఉన్న మరికొందరు కూడా సామ్యూల్ ఇచ్చిన మందును వాడి ప్రాణాలు దక్కించుకోగలిగారు. ఇప్పుడు సామ్యూల్ సగర్వంగా డాక్టర్ వాల్ ముందు నిలబడతాడు. వాల్ కూడా స్వయంగా సామ్యూల్ తయారుచేసిన మందును తన ఆస్పత్రిలోని రోగుల మీద పరీక్షించాడు. వారు కూడా మృత్యుముఖం నుంచి బయటపడతారు. వాల్ సంతోషంగా టెరీనియాని సామ్యూల్‌కి ఇచ్చి వివాహం చేసి కట్నంగా నాలుగు గుర్రాలను, ఓ లేబరేటరీని ఇస్తాడు.

కొద్ది రోజుల్లోనే సామ్యూల్ ఒక మందుల షాపుని తెరుస్తాడు. అది బాగా వృద్ధి పొందుతుంది. ప్రభుత్వంవారే స్వయంగా సామ్యూల్‌ని పిలిచి

క్రాంకిటి మందులషాపు తెరవమని చెప్పారు. తర్వాతనే అతడి వ్యాపారం వృద్ధిపొందుతుంది. అతడికి ఐదుగురు కొడుకులు కలిగారు. అమెరికా, ఇటలీ, జర్మనీ, ఫ్రాన్స్ దేశాలలో శాఖలు నిర్మించి ఐదుగురికీ నాలుగుదేశాల శాఖలను యజమానులుగా నియమించాడు. పెద్దకొడుకు అతడి దగ్గరే ఉంటాడు. కొడుకులకు పెళ్ళిళ్ళు చేసి మనవళ్ళను కూడా చూసుకునే వరకూ అతడు జీవిస్తాడు. అప్పుడే అతడు ఈ క్రింది నియమాలు ఏర్పాటుచేస్తాడు.

1) రాథ్ వంశస్థులు కానివారి ఎవరినీ ఈ వ్యాపారంలో భాగస్వాములను కానీయరాదు.

2) వ్యాపారంలో తమ వాటాను వేరుగా అమ్ముకునే అధికారం వంశంలో ఏ ఒక్కరికీ ఉండదు.

ఈ వంశంలోని వాడే సామ్‌రాథ్. ఎలిజబెత్ తండ్రి.

ఆమె పదిహేనో పుట్టినరోజునాడు జైన్స్ విలియమ్స్ వచ్చి స్వయంగా పార్టీ ఇచ్చాడు. ఆ రోజు నుంచీ ఎలిజబెత్‌లో చాలా మార్పు వచ్చింది. ఆమె సిగ్గుపడటం ప్రారంభించింది. మిగిలిన స్నేహితులతో కలవడం మొదలుపెట్టింది.

ఎలిజబెత్ పెరుగుతున్నకొద్దీ అందగత్తెగా

తయారయ్యింది. నెమ్మదిగా తల్లిలాగే వ్యాపారరీత్యా తండ్రి ఇచ్చే పార్టీలను నిర్వహించడం ప్రారంభించింది. మొదట ఒకసారి భంగపడినా తరువాత ఎన్నింటినో చక్కగా నిర్వహించడం నేర్చుకుంది.

క్లైవ్ పట్ల ఆమె ఎంతో గాఢంగా ఆకర్షితురాలయ్యింది. క్లైవ్ ఆమె పట్ల ఆదరం చూపేవాడు. అతను ఎప్పుడూ వ్యామోహాన్నిగాని, ప్రేమనుగాని ప్రకటించలేదు. అతని సమక్షంలో ఆమె ఎంతో ఆనందాన్ని అనుభవించేది. ఆమె 21వ పుట్టినరోజుని సామ్ మరిచిపోయినా క్లైవ్ మర్చిపోలేదు. ఎన్నిపనులున్నా ఎలిజబెత్ దగ్గరికి వచ్చి ఆమెని డిన్నర్‌కి తీసుకుని వెళ్ళాడు. ఆమెకు తన చిన్నతనంలోని జీవితం గురించి, ప్రపంచంలోని అందమైన ప్రదేశాల గురించి చెప్పాడు. అవన్నీ వింటుంటే ఆమెకి ఏదో అద్భుతమైన మధుర సంగీతం వింటున్నట్లు అనిపించింది. ఒక్కసారి కూడా క్లైవ్ తన హద్దులుదాటి ప్రవర్తించలేదు.

తన కజిన్స్‌లో ఎలిజబెత్‌కి అన్నా దంపతులంటే ఇష్టం. సిమొంటా దంపతులపట్ల కూడా అభిమానమే. హెలెనలో మాత్రం ఆమెకి ఏదో దూర

భావం కనిపించేది. ఆమెకి దగ్గర కావడానికి ఎలిజబెత్ ఎప్పుడూ ప్రవర్తించలేదు. అందరిలో ఆలెక్ ఆమెని ఎంతో అభిమానించి, ఆదరించేవాడు. ఆలెక్ సంసార జీవితం ఆనందంగా గడపడంలేదని తెలుసుకున్న తర్వాత ఎలిజబెత్ అతడిమీద మరింత సానుభూతి పెరిగింది. ఎలిజబెత్ ఎప్పుడైనా ఫోన్ చేస్తే అతడు ఎలాంటి మీటింగ్ మధ్యన ఉన్నా వచ్చి ఆమెతో మాట్లాడేవాడు. ఆమెని అనునయించే వాడు.

తండ్రిపోయాక రాఫ్ కంపెనీ నిర్వహణ ఎవరికి అప్పగించి ఉంటాడా అని అనుకుంది. సామ్ లాయర్ వచ్చి రాఫ్ కంపెనీ షేర్లన్నీ సామ్ ఎలిజబెత్ పేరిట రాసాడని చెప్పాడు. వాటి నిర్వహణ విషయంలో ఎలిజబెత్ తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరించవచ్చునని కూడా అన్నాడు.

ఇప్పటి వరకు రాఫ్ కంపెనీల బోర్డు మీటింగులలో ప్రేటు పాల్గొనలేదు. కాని మొదటిసారిగా కుత్రపూరితం జ్వారిచేలా జరగబోయే బోర్డు మీటింగులో ఎలిజబెత్ పాల్గొనవలసి ఉంటుంది.

ఎవరో బ్లూఫిలిం తీస్తుంటారు. కామ

కలాపంలో పాల్గొంటున్న స్త్రీ, పురుషులను నల్ల కళ్ళద్దాలు ధరించిన వ్యక్తి ఆసక్తిగా గమనిస్తున్నాడు. పురుషుడు స్త్రీని ఆమె ఆనందాతిశయంలో పరవశించి ఉన్న సమయంలో కంఠం నొక్కి హత్య చేస్తాడు. ఇదంతా చూస్తున్న నల్లకళ్ళద్దాల వ్యక్తి ఎంతో ఆనందాన్ని అనుభవిస్తాడు. 'దానికి తగిన శాస్తి జరిగింది' అని అనుకుంటాడు.

బోర్డు మీటింగుకి ఎలిజబెత్ జ్యూరిచ్‌కి చేరుకుంటుంది. బోర్డు మీటింగ్‌లో ప్రతి ఒక్కరూ ఎవరి వాటాలను వారికి ఇవ్వవలసిందిగా ఎలిజబెత్‌ని అడిగారు. ఎలిజబెత్‌కి ఏమీ తోచలేదు. 'అందరికీ వాటాలు ఇష్టం అయితే ఇంతవరకూ కంపెనీ వాటాలను ఎందుకు అమ్మలేదని' అడుగుతుంది. 'సామ్‌కి ఇష్టం లేకపోవడం వల్ల' అని రైస్ సమాధానం ఇస్తాడు. ఎలిజబెత్‌కి వెంటనే అర్థం అయ్యింది. 'నేను తక్షణమే ఏ కాగితం మీదా సంతకం పెట్టను. వాటి గురించి స్థిమితంగా ఆలోచిస్తాను,' అని అంటుంది. అక్కడున్న వారిలో ఒకరు 'ఇలా అయితే ఈమె కూడా మరణించవలసిందే' అని అనుకుంటారు.

ఎలిజబెత్ తన తండ్రి ఆఫీసువ్యవహారాలు నడిపే ఇంటిలోకి ప్రవేశిస్తుంది. అక్కడ అందరిలో

మాట్లాడటానికి వీలుగా టెలిఫోనులు ఉంటాయి. ఆమె క్లైన్‌కి ఫోన్ చేసి పిలిపిస్తుంది.

క్లైన్ ఎలిజబెత్‌కి ఆఫీసులోని ఒక్కొక్క వస్తువు గురించి వివరిస్తాడు. కంపెనీలలో తయారవుతున్న వస్తువుల గురించి, ఉత్పత్తం అవుతున్న వస్తువుల గురించి, తయారయి ఉత్పత్తంలో పెట్టకుండా వదిలేసిన వస్తువుల గురించి, మందుల గురించి, వివరిస్తాడు. ఇక్కడున్న లేబొరేటరీని చూపించాడు. వివిధ జంతువుల మీద జరిగే ప్రయోగాలను గురించి కూడా వివరిస్తాడు. ఎలిజబెత్ ఆ జంతువులను, వాటి దీనావస్థని చూసి జాలిపడుతుంది. క్లైన్ సమక్షంలో ఎలిజబెత్ తాత్కాలికంగా తండ్రి లేని కాలాన్ని మరిచిపోతుంది.

ఈ ఫ్యాక్టరీలన్నీ చూసి ఆ రాత్రి బోర్డు మీటింగ్‌లో అందరు అన్నది గుర్తుచేసుకుని, చివరికి కంపెనీ షేర్లన్నీ అమ్మేయాలని నిర్ణయించుకుంటుంది. ఈ నిర్ణయం ఆమెని ఇబ్బంది నుంచి విముక్తురాలిని చేసినట్లు భావిస్తుంది.

మరునాడు ఆఫీసుకి వెళ్ళి క్లైన్‌ని పిలిచి తన నిర్ణయం చెప్పాలనుకుంటుంది. కాని క్లైన్ పనిమీద నైరోబికి వెళ్లాడు. సెక్రటరి కాదు 'పోలీసు డిపార్ట్‌మెంట్

నుండి వచ్చిన పాకెట్‌ని అందించి, అది ఆమె అంగీకరించని చెప్తుంది. 'ఆ పాకెట్‌ని ఎలిజబెత్ పంపిన మెసెంజర్‌కి ఇవ్వనందుకు పోలీసువారు క్షమాపణలు కూడా కోరారని' కాబోలు అంటుంది. ఎలిజబెత్ ఎవరినీ పంపించదు. 'ఎక్కడో ఏదో పొరపాటు జరిగిందని' అనుకుంటుంది ఎలిజబెత్.

ఆమె సార్డీనియాలోని తన భవనానికి వస్తుంది. అక్కడ ఎవరూ ఉండరు. నిర్మానుష్యంగా ఉంటుంది. తన సెలవుదినాలను అక్కడే గడపాలని ఎలిజబెత్ నిర్ణయించుకుని అందుకు తగిన ఏర్పాట్లను చేయించుకోవాల నుకుంటుంది. ఇంతలో మంచి ఫోన్ వస్తుంది.

ఎలిజబెత్ తర్వాత బ్రీఫ్‌కేసుని తెరిచి చూస్తుంది. అందులో ఒక కవరు, కొన్ని సైన్ చేసిన కాగితాలూ ఉంటాయి. ఇటీవల కాలంలో రాఫ్ కంపెనీకి చెందిన ఫ్యాక్టరీలో గొప్ప పేలుడు సంభవించింది. జననష్టం కూడా జరిగింది. రాఫ్ కంపెనీ నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం శాసించింది. అంతేకాక రాఫ్ కంపెనీ మందుల ఫార్ములాలు పోటీకంపెనీలకు తెలవడమేకాక, కొన్ని ప్రమాదకరమైన మందులు రాఫ్ కంపెనీ పేరుతో మార్కెట్లోకి వస్తాయి.

దానికంతటికీ కారణం అత్యంత ఉన్నతపదవిలో ఉన్నవాడి రిపోర్టులో ఉంటుంది. ఇది చదివి ఎలిజబెత్ కలవర పడుతుంది. ఆ సమయంలో క్రిస్ ఫోన్ చేస్తాడు. చివరిరోజులలో ఆండ్రీ చావుకి కారణమయిన నమ్మకద్రోహి ఎవరో తెలుసుకోవాలని, కంపెనీ షేర్లని అమ్మకూడదని నిర్ణయించుకుని మంగళవారం 9 గం॥లకి బోర్డు మీటింగ్ ఏర్పాటు చేయమని క్రిస్కి చెప్తుంది. ఆ రాత్రి రిపోర్టు మాయమవుతుంది. వర్షానికి, గాలికి రిపోర్టు పేపర్లు ఎగిరి కిటికీలోంచి బయటకుపడిపోయి ఉంటాయని ఊహిస్తుంది.

వస్త్రాలు కొనడానికి మార్కెట్కి

జీపులో బయలుదేరుతుంది. అది ఘాట్‌రోడ్. ఒక వైపున ఎత్తైన పర్వత పంక్తులు, మరొకవంక అగాధమైన లోయలు, ఆపైన తుఫానులో ఘోషిస్తున్న సముద్రం. ఆమెకు తన జీపు బ్రేకులు పాడయినట్టుగా తెలుస్తుంది. ఎంత ప్రయత్నించినా బ్రేకు పడదు. జీపు అతి వేగంగా అగాధాల వైపు పరుగుతీయసాగింది. ఇప్పుడు హఠాత్తుగా ఎలిజబెత్‌కి బ్రేక్స్ పనిచేయకపోవడం కాకతాళీయం కాదని, ఎవరో ప్రయత్నించి తనని హత్య చేయడానికే

బ్రేక్స్ పాడుచేసి ఉంటారని అనిపించింది. ఆ రిపోర్టు చదివిన తండ్రి చచ్చిపోయాడు. ఎవరో ప్రతి యాక్సిడెంటుగా అనిపించేలాగ హత్య చేసారు. వాళ్ళే తనని కూడా హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నారని అనుకుంటుంది. అదే రోడ్డులో ఒక పక్కగా వృక్షసంపత్తులున్నట్లు ఆమెకు గుర్తుకువస్తుంది. తన శక్తినంతా ఉపయోగించి జీపుని అటువైపు తిప్పుతుంది. అటుకూడా లోతైన సముద్రము. ఆమె ముఖంపైన, పెదాలపైనా చెట్ల కొమ్మలు గీసుకుపోతాయి. ఇంతలో పెద్ద చప్పుడుతో జీపు పేలుతుంది.

ఆమెకి తెలివి వచ్చేసరికి హాస్పిటల్లో మంచంమీద ఉంటుంది. అలెక్ ఆమె మంచం పక్కనే ఉండి ఆందోళనగా చూస్తుంటాడు. ఆమె ప్రమాదం ఒక కుట్రలాంటిదని అలెక్ అంటాడు. తనను ఎవరో హత్యచెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని అలెక్‌కి చెప్తుంది. సమయానికి పోలీసులు ఆమెని చూసి రక్షిస్తారు. జీపు విషయం కనుక్కోవడానికి పోలీసుల దగ్గరికి అలెక్‌తో పాటు ఎలిజబెత్ కూడా వెళుతుంది. అక్కడ మెకానిక్ బ్రేక్స్ చెడిపోలేదని, వర్షంలో తడవడం వల్ల కాలిపోయి

పనిచేయకపోయి ఉండవచ్చని చెప్తాడు. తనను హత్య చేయడానికి ఎవరో ప్రయత్నిస్తున్నారనే ఊహ నిరాధారమా?! అని అనుకుంటుంది.

అలెక్ ఆమెతో ఉండిపోలేడు. ఆమె కజిన్స్ అందరూ ఆమెని పరామర్శిస్తారు. రీస్ కూడా ఫోన్ చేసి ఓదార్పుగా మాట్లాడుతాడు.

బోర్డు మీటింగులో తను కంపెనీ షేర్స్ ఏవీ అమ్మదల్చుకోలేదని ఎలిజబెత్ చెప్తుంది. అక్కడి వారందరికీ కోపం వస్తుంది. కానీ గత్యంతరం లేక లాంఛనంగా ఆమెని ప్రెసిడెంటుగా ఎన్నుకుంటారు. వారిలో ఒకరు 'ప్రెసిడెంట్స్ అందరూ హత్య చేయబడుతున్నారు' అని అనుకుంటాడు.

ఎలిజబెత్ కంపెనీని నడిపిస్తుంది. ఆమె ఎవరిదైనా సహాయాన్ని తీసుకోవాలనుకుంటుంది. కాని ఎవరిని నమ్మాలో అర్థం కాదు. రీస్, అలెక్, ఇవోలని నమ్మాలనుకుంటుంది. కాని దానికి సిద్ధంగా ఉండదు. తండ్రి దగ్గర ఎన్నో సంవత్సరాల నుంచి నమ్మకంగా పనిచేస్తున్న కాటేని 'రిపోర్టు' గురించి అడుగుతుంది. కాని రిపోర్టు గురించి కాటేకి ఏమీ తెలవదు. కంపెనీకి

చెందిన కొరెంట్ ఫైనాన్షియల్ రిపోర్టుని చదువుతుంది. కంపెనీ కంట్రోలరు విప్పినట్టి సమస్యను చర్చిస్తుంది.

హామ్‌బర్గ్‌లోని రూపర్ట్ వీధిలో వ్యాపారులందరూ నిల్చుని ఉంటారు. కెమెరామనిషి హెల్గ అనే అమ్మాయి దగ్గరికి వచ్చి ఆమె మోడల్‌గా పనిచేయడానికి ఒప్పిస్తాడు. ఒక వ్యక్తి వేరే గదిలో కూర్చుని సినిమా షూటింగ్ చూస్తుంటాడు. ఆతడి సూచనలను అనుసరించి హెల్గని కామపారవశ్యంలో ఉండగా హత్య చేస్తాడు.

మరుసటిరోజు ఎలిజబెత్ తన టేబుల్‌పై ఉన్న 'కాన్ఫిడెన్షియల్' అని రాసి ఉన్న ఎన్వెలప్‌ని చూస్తుంది. అది కెమికల్ లాబొరేటరీనుంచి ఈమిల్ జోప్లి (Emil Joppli) రాసిన రిపోర్టు. ఎలిజబెత్ దాన్ని చదువుతుంది. కానీ టెక్నికల్ పదాలతో ఉన్న ఆ రిపోర్టు అర్థం కాదు. వెంటనే ఈమిల్ దగ్గరికి వెళుతుంది. మనిషి వయసును తగ్గించడానికి నాలుగు సంవత్సరాలనుండి ఈ మధ్య ప్రయోగాలు చేస్తుంటాడు. 'ఈ ప్రాజెక్టు గురించి బోర్డుకి, వాళ్ళకి తెలుసని' ఈమిల్ ఎలిజబెత్‌కి వివరిస్తాడు. 'ఇకనుంచి నాకు మాత్రమే రిపోర్టు

చేయమని ఉలికేకి చెప్తుంది.

తమ కంపెనీకి అప్పుఇచ్చిన బాంకర్స్ అందరినీ పిలిపిస్తుంది. వారితో మాట్లాడి వారి నుండి మూడునెలల గడువు తీసుకుంటుంది. పెద్ద మీటింగ్లో మాట్లాడిన విషయాలు 'హెర్ బాస్' ఏవో బాంకర్ మాట్లాడటం ఎలావుంటుందని ఆలోచనలో పడుస్తుంది.

ప్రపంచమంతటా విస్తరించి ఉన్న తమ కంపెనీల పనితీరును, అక్కడి యజమానులను గమనిస్తుంది. ఆమె స్త్రీ అని ప్రతిచోటా చిన్నచూపు చూస్తారు. కాని ఆమె తన సామర్థ్యంతో, తెలివితేటలతో ముఖ్యంగా కష్టపడి పనిచేయడం ద్వారా తాను మిగిలిన వారికి ఏ విధంగానూ తీసిపోనని నిరూపించుకుంటుంది. చివరికి క్లైవ్ కూడా ఆమె ప్రతిభని గుర్తిస్తాడు.

ఒప్పుకుంటాని అడగడానికి ఉలెకే దగ్గరికి స్వింటన్ వస్తాడు. ఉలెకే తనకు ఇంకా సమయం కావాలని అడుగుతాడు. స్వింటన్ 'రాఘ కంపెనీకి చెందిన మందులతో నిండి ఉన్న బనావను ఒప్పించమని అడుగుతాడు. ఉలెకే ఒప్పుకోడు.

ఓస్కాని పిల్లల్ని బంధించి హింసి
స్తుంటాడు వాల్టర్. ఓస్కా పోలీసులకి ఫోన్ చేస్తుంది.
వాల్టర్ సమయానికి వచ్చి ఆమె చేతిలోని రిసీవర్
లాక్కుంటాడు. పోలీసులు ఓస్కా ఇంటినుంచి ఫోన్
వచ్చిందని గ్రహించి వస్తారు. వాల్టర్ ఓస్కాని
బలవంతపెట్టి విశేషం ఏమీ లేదని చెప్పిస్తాడు. ఇన్స్పెక్టర్
లాక్కి అనుమానంగానే ఉంటుంది కాని ఏమీ చేయలేక
వెనుతిరుగుతారు. పోలీసులని పంపించినందుకు భార్యని
మెచ్చుకుంటాడు. ఓస్కా తన దగ్గర దాచిన కత్తెరలతో
భర్త వీపులో గుచ్చుతుంది.

ఏవో తన భార్యా, పిల్లలను తీసుకుని
పార్కికి పోతాడు. ఓతడిని వల్లరిపెట్టాలనుకుని జేనెల్లా
తన పిల్లలని తీసుకుని అదే పార్కుకి వస్తుంది.
జేనెల్లాని చూసి ఏవో భార్యని, పిల్లలని ఏదో సాకు
చెప్పి పార్కు బయటకి తీసుకుని వచ్చేస్తాడు. వారిని
లంచ్కి హోటల్కి తీసుకుని పోతాడు. జేనెల్లాని
వదిలించుకోవాలని ఏవో నిర్ణయించుకుంటాడు.

చార్లెస్ తన నగలను దొంగిలించడం
భార్య పాలెన్ పట్టుకుంటుంది. చార్లెస్ విపరీతంగా

భయపడతాడు. 'తను చెప్పినట్టు చెయ్యకపోతే తనని జైల్లో పెట్టిస్తానని' బెదిరిస్తుంది.

ఫోన్ రావడంతో ఎలిజబెత్ జమీల్ దగ్గరికి వెళుతుంది. జమీల్ తన ప్రయోగం ఫలించిం దని, ఇక మనిషి మీద ప్రయోగించవలసి ఉందని' అంటాడు. ఎలిజబెత్ సంతోషించి, 'ఆ విషయాన్ని రహస్యంగా ఉంచమని' కోరుతుంది.

బోర్డు మీటింగుకి వాల్టర్ రాడు. ఆఫీసులో ఉన్న ఎలిజబెత్ దగ్గరికి వచ్చి 'పనిమీద బయటికి వెళుతున్నానని' రైస్ అంటాడు. రాత్రి చాలా సేపటివరకు కాదు, ఎలిజబెత్‌లు ఆఫీసులోనే ఉంటారు. పనంతా అయ్యాక వాళ్ళు ప్రైవేట్ ఎక్స్‌ప్రెస్ లిఫ్ట్ దగ్గరికి వస్తారు. ఫోన్ వస్తుంది. ఎలిజబెత్ కార్లో లిఫ్ట్‌లోకి ప్రవేశిస్తుంది. లిఫ్ట్ మధ్యలో పాడవుతుంది.

డిటెక్టివ్ మాక్స్ ఈ ఆక్సిడెంటుని పరిశీలించి 'ఇది ఆక్సిడెంట్ కాదని ఎవరో కుట్ర పన్నారని' రిపోర్టు వ్రాస్తాడు. కాదు జోహానస్బర్గుకు ఉండరా వెళతాడు. మాక్స్ ఎలిజబెత్‌ని ప్రశ్నిస్తాడు. 'కాదు తను చాలా రాత్రి వరకు పనిచేయడం, లిఫ్ట్ దగ్గరికి రావడం,

ఫోన్ రింగ్ కావడం, కెటి పెళ్ళాసంటె వద్దని తను వెళ్ళడం, కెటి అప్టైతకి ప్రవేశించి ఆక్సిడెంట్‌లో చిక్కుకోవడం మొదలైన కథంతా వివరిస్తుంది. తామెని ఎవరో చూడటానికి ప్రయత్నించినట్లు మాక్స్ అనుమానించి, ఆ సంగతి ఎలిజబెత్‌కి చెప్తాడు. ఎలిజబెత్‌ని రక్షించాలని మాక్స్ నిర్ణయించుకుంటాడు.

మాక్స్ సామ్ మరణించిన ప్రదేశానికి వెళతాడు. సామ్ పర్యాటనసహాయకుడు ఎప్పుడూ ఉండే గైడ్ కాకుండా వేరొకతను ఉన్నాడని, అతను ఇచ్చిన అడ్రసు తప్పని మాక్స్ తెలుసుకుంటాడు.

ఎలిజబెత్‌కి ఒక లెటర్ వస్తుంది. దానితో ఒక పిల్లవాడి ఫోటో, తన కొడుకు మరణించడానికి వారి మందులే కారణమయినందున ఆమెని చంపుతానని బెదిరింపు మాటలు ఉంటాయి. ఎలిజబెత్ భయపడి క్లైసెని పిలిపిస్తుంది. మందుల కంపెనీలో జరిగిన గొడవ, చాలామంది చనిపోవడం ఒక ట్రై సినిమాలకి వెళ్ళడం మొదలైన జరిగిన విషయాన్నంతా ఆమెకి వివరిస్తాడు. కమిల్ రాత్రివరకు పరిశోధన చేస్తూ ఉంటాడు. అతనికి ఉద్యోగం ఇప్పించిన వ్యక్తి అతని దగ్గరికి వస్తాడు. అతనిమీద అభిమానంతో

ఉమిల్ పరిశోధన రహస్యాలను వెల్లడిస్తాడు. ఆ వ్యక్తి వెళ్ళిపోయిన కొద్దినిమిషాల్లోనే లాబొరేటరి పేలిపోతుంది. ఉమిల్ మరణిస్తాడు.

మాక్స్ తన ఆఫీసులో ఉంటాడు. ఫ్రాంక్ ఒప్పందం ఇష్టంలేని సామ్ చంపబడ్డాడు, ఇపుడు ఫ్రాంక్ ఒప్పందం ఇష్టంలేని ఎలిజబెత్‌పై కూడా హత్యాప్రయత్నాలు జరిగాయి, ఎలిజబెత్ కూడా చనిపోబోతోందని మాక్స్ ఆలోచిస్తుంటాడు. చెరువులో తేలిన స్త్రీ శవం మెడచుట్టూ ఎర్ర రిబ్బన్ ఉండటం మాక్స్ గమనిస్తాడు. ఇతడు సార్డీనియాలోని పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళి జీపు బ్రేకులు ఫెయిల్ చేశారని, ఎలిజబెత్‌పై జరిగింది హత్యాప్రయత్నమేనని తెలుసుకుని జ్యూరిచ్‌కి ప్రయాణమవుతాడు.

కంపెనీ సెక్యూరిటీ ఆఫీసర్స్ నిర్లక్ష్యం వలన లాబొరేటరి పేలిపోయి ఉమిల్ మరణించాడని భావించి ఎలిజబెత్ వారిని ఉద్యోగంలోంచి తొలగిస్తుంది. ఉమిల్ కి తెలిసిన వారే ఈ పని చేసి ఉంటారని అనుకుంటుంది. బాంకర్ జ్యూలెస్ ఫోన్ చేసి లాబొరేటరిలో జరిగిన పేలుడును గురించి మాట్లాడుతాడు. ఇంత తొందరగా అతనికి ఆ విషయం ఎలా తెలిసిందా అని ఆశ్చర్యపోతుంది.

తన ఫ్రెండ్ ద్వారా 'ఇటలీ నుండి డబ్బు దొంగ రవాణా చేసేది ఎవరే'నది తెలుసుకుంటుంది. రైలన్ ఎక్స్ (Rylan X) అనే పలురు పదార్థంతో లాబొరేటరీని పేల్చాలని మార్క్స్ కనుక్కుంటాడు.

బాంకర్ జోస్లిన్ వచ్చి 'స్టేట్ ఇవ్వడం తప్ప వని గత్యంతరం లేదని అంటాడు. బ్యాంకర్స్ ఇచ్చిన టైము ఇంకా ఉందని ఎలిజబెత్ సర్దిచెప్తుంది.

కానిస్టేబుల్ థామస్ ఇల్లిక్ షిప్‌లో వెళుతూ ఒడ్డున పెద్ద చుట్టూ రెడ్ రిబ్బన్ చుట్టి ఉన్న స్త్రీ శవాన్ని చూస్తాడు. థామస్ ఉన్న ప్రదేశానికి పదిమైళ్ళ దూరంలో మార్క్స్ ఉంటాడు. ఆతడు న్యూ స్కాట్లాండ్‌లోని పోలీసు ఇన్స్పెక్టర్ డేవిడ్సన్‌ని కలుస్తాడు. డిటెక్ట్ వర్కర్ కాదని, ఆతని గురించి ఏ క్రిమినల్ ఫైళ్ళలోనూ లేదని' డేవిడ్సన్ అంటాడు.

లండన్‌లో ఉన్న ప్రతి ఎక్జిక్యూటివ్ ఫైనాన్షియల్ దగ్గరికి వెళ్ళి అక్కడ ఉన్న కంప్యూటర్ల ద్వారా 'అకౌంట్లకి రాబడికంటే ఖర్చు ఎక్కువైనా, మొనాటిక్ ఖర్చు గల కార్ని సంవత్సరాలుగా లేదని, ఎందుకంటే ఆలాంటి మోరాలిటీ తెలుసినా' కనుక్కుంటాడు. ఎలిజబెత్‌కి

హాల్ట్ చేసి సమాచారం టికెట్కి ఉండని మాక్స్ గమనిస్తాడు.

క్లబ్ గురించిన సమాచారాన్ని కూడా కంప్యూటర్ల ద్వారా తెలుసుకుంటాడు. రోమ్కి వెళ్ళి పోప్ని గురించి తెలుసుకుంటాడు. అక్కడి నుంచి పారిస్కి వెళ్ళి చార్లెస్, హెలెన్ల గురించి తెలుసుకుంటాడు. వారి బిల్స్లలో ఉన్న ఖర్చుని చూసి పర్యాటనకి అవసరమైన బూట్లని కొన్నట్లు, ఆమె హెలెన్ సైజుని తెలుసుకుంటాడు. ప్రతి బిల్లు హెలెన్ పేరుమీద ఉండటం గమనిస్తాడు.

పారిస్లో ఉన్న ఇంటర్పోల్ ఆఫీసుకి వెళతాడు. బ్లూఫిల్మ్ చిత్రాలలో నటించే స్త్రీలు మాయమవుతున్నారని వింటాడు. ఒక బ్లూఫిల్మ్ చిత్రం చూస్తూ అందులో నటించిన స్త్రీని ప్యారిస్ చెరువులో తేలిన శవంగా గుర్తిస్తాడు. బ్లూఫిల్మ్ చిత్రానికి ఉపయోగించే ముడిపదార్థాలు కొనేవారి లిస్ట్ వారికి తనకు పంపించమని వారిని కోరుతాడు. టికెట్కి అక్కరి హెచ్చరిక వస్తుంది.

మాక్స్ బెర్లిన్కి వెళ్ళి వాల్టర్ గురించి పరిశోధిస్తాడు. Dr. Heissen పేరుతో నాజీలతో ఉండిన చెక్

మాక్స్‌ని ఆకర్షిస్తుంది. డాక్టర్ దగ్గరికి వెళతాడు. మాక్స్ జ్యూరిచ్‌కి తిరిగి వస్తాడు. ఇంటర్‌పోల్‌వారు పంపిన ఆల్బమ్‌ని చూస్తాడు. అందులో ఎనిమిది పేర్లుంటాయి. అందులో ఒకరు రాఫేకంపెనీకి చెందినవారు. మాక్స్ తన రిపోర్టులో అయిదుగురిని అనుమానించవచ్చని వ్రాస్తాడు. అయిదోవాడు సామ్‌రాఫే హత్య జరిగినప్పుడు చామనిక్స్‌లో ఉన్న క్లాడ్ విలియమ్స్ అని చాఫేకి వివరిస్తాడు.

ఎలిజబెత్ కలలు ఫలించి క్లాడ్‌కి భార్య అవుతుంది. బాంకర్స్‌తో వివాహం జరిగాక క్లాడ్‌కి తన నిశ్చయాన్ని తెలియచెప్తుంది. ఆశ్చర్యంగా చూస్తున్న క్లాడ్‌తో తనలో వ్యామోహం పోదని చాటుకోవడానికి అదంతా వ్యాపార సంబంధమైన ఏర్పాటని, అతడిని ప్రెసిడెంటుని చేస్తే బాంకర్స్ తమ లోన్‌ని పొడిగిస్తామని చెప్పిన సంగతి వివరిస్తుంది. అతని స్పర్శకి ఎలాంటి ఆటంకం కూడా ఉండదని అంటుంది. స్టాక్ అమ్మకుండా ఉండటానికి ఓటు అధికారం మాత్రం ఆమె చేతిలోనే పెట్టుకుంటుంది. క్లాడ్ అంగీకరిస్తాడు.

అన్నా వాల్టర్ తప్ప మిగిలిన అందరూ పెళ్ళికి వచ్చి ఎలిజబెత్‌కి శుభాకాంక్షలు చెప్తారు. మరుసటి

బోర్డు మీటింగ్‌లో ప్రెసిడెంట్‌గాను, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గాను క్లైవ్‌ని ఎన్నుకుంటారు. 'స్టాక్ కంట్రోల్' ఎలిజబెత్ చేతిలోనే ఉందని క్లైవ్ అందరికి తెలియచేస్తాడు. వారు హనీమూనికి ఇటలీకి వెళతారు.

ప్లాంట్ మేనేజర్ టుమస్ (Tumas) కంపెనీ వదిలి వెళ్ళిపోతానని అంటాడు. అలా వెళితే అతడిని పోలీసులకి అప్పగిస్తానని క్లైవ్ బెదిరిస్తాడు.

క్లైవ్, ఎలిజబెత్‌లు ఇద్దరు ఆఫీసులో ఉండగా మార్క్స్ వస్తాడు. ఆమెని ఎవరో చంపాలనుకుంటున్నారని, జీపుది కూడా హత్యా ప్రయత్నమేనని మార్క్స్ ఆమెకి చెబుతాడు. పర్వతారోహణరోజు సామ్‌తోపాటు క్లైవ్ కూడా ఉన్నాడని విని ఎలిజబెత్ నిశ్చేష్టురాలయి, ఆ విషయం తనకెందుకు చెప్పలేదని క్లైవ్‌ని ప్రశ్నిస్తుంది. నువ్వు ఎవరికీ చెప్పొద్దని, 'కాన్ఫిడెన్షియల్'గా విషయాలు ఉంచమని అన్నాడని క్లైవ్ అంటాడు. కంపెనీలో జరుగుతున్న ప్రేలుడు గురించి మాట్లాడటానికి ప్రైవేట్‌ప్లేస్ దగ్గరకు వెళ్దామని క్లైవ్ అంటాడు. ఆ కాన్ఫిడెన్షియల్ ఫైలు చూసానని ఎలిజబెత్ అంటుంది. ఆమెకి పోలీసుప్రొటెక్షన్ ఇవ్వాలని క్లైవ్ అంటాడు.

అన్నా, వాల్టర్‌ని చంపడానికి ప్రయత్నిస్తుంది. కాని వాల్టర్ ఎలాగో తప్పించుకుంటాడు. అతడు పోలీసులకి రిపోర్టు చేయడానికి ప్రయత్నించలేదు. కంపెనీ డాక్టర్‌తోనే వైద్యం చేయించుకున్నాడు. అతని ద్వారా రహస్యం బయటికిపోదని వాల్టర్ విశ్వాసం. గాయాలు నయం కాకుండానే అతడు, అన్నాని మళ్ళీ గదిలో పెట్టి తాళం వేస్తాడు. అన్నా ఎప్పుడూ 'పిల్లల్ని ఏం చేసావ్?, పిల్లలు ఉన్నారా? లేరా?' అనే ఉన్మాదిలాగా ప్రశ్నిస్తూ ఉంటోంది. ఒకరోజు ఇల్లు శుభ్రంచేసే పనిమనిషితో మాట్లాడే అవకాశం అన్నాకి దొరుకుతుంది. 'తన విషయం పోలీసులకి తెలియచేయమని ఆమెని ప్రార్థిస్తుంది.' పనిమనిషికి అన్నాపై సానుభూతి కలుగుతుంది. కాని అన్నాకి సహాయం చేయలేని స్థితిలో ఉంటుంది. ఎందుకంటే ఆమె పేరు పోలీసు రికార్డుల్లో ఉంటుంది.

పారిస్‌లో పోలీసులు ఎర్రరిబ్బన్ మెడకి చుట్టి ఉన్న స్త్రీ శవాన్ని చూస్తారు. బ్లూఫిల్మ్‌కి చెందిన మేటి పరువును రాఫెల్‌కంపెనీ కోసం కొన్ని వీడియోలు ఉత్సాహంతో తీసిన ఇంటర్‌పోల్ నుండి మార్క్స్‌కి సమాచారం వస్తుంది. క్లైన్ స్త్రీలతో గడిపేవాడు. కాలెన్ ఎవరో

తెలవక ముందు ఆమెతో కూడా గడిపాడు. ఈ అనుబంధం ముగిసిపోయిందని అనుకున్నాడు కాని క్లిన్స్ ఎలిజబెత్‌ని పెళ్ళి చేసుకున్న తరువాత హెలెన్ అతనిని వేధించడం ప్రారంభించింది. తరచూ ఫోనులు చేసి బెదిరింపుగా మాట్లాడేది. హెలెన్ ఎంతకైనా తెగించేది కావటం చేత క్లిన్స్ భయపడి ఆమె రమ్మన్నచోటికి వచ్చేవాడు. ఇలాంటి ఒక సమావేశంలో హెలెన్ 'ఎలిజబెత్ ఏదైనా ఒక ఆక్సిడెంట్‌లో చచ్చిపోతే మొత్తం ఆస్థి కంపెనీ అంతా నీకే చెందుతుంది కదా!' అని అంటుంది. క్లిన్స్ ఆమె వంక అదేపనిగా చూస్తాడు.

హెచ్ రెండో భార్య డోంటెల్లా కొడుకులతో సహా హెచ్ ఇంటికి వస్తుంది. ఈ సంగతి తన భార్యకి తెలిసిపోతుందని హెచ్ భయపడి డోంటెల్లాని బయటనే అప్పుచేస్తాడు. ఆమెకి డబ్బు ఇవ్వడానికి పది రోజుల గడువు అడుగుతాడు. డోంటెల్లా కోపంగా ఒప్పుకుంటుంది.

ఇంతలోనే చాకలెట్ తరపు నాయకులు డబ్బుకోసం అదేపనిగా వేధించసాగారు. ఆరోజు ఇతడు పార్లమెంట్‌లో మాట్లాడుతూ ఉంటాడు. ఆ సమయంలో కూడా అతని మనసు చాకలెట్ తరపు సమస్యలమీదే ఉంటుంది. పార్లమెంట్‌లో

అతని ఉపవాసం ముగిసేసరికి ఒక అటెండరు వార్తతో సిద్ధంగా ఉంటాడు. అతని ఇంట్లో యాక్సిడెంట్ జరిగిందని వార్త. అలెక్ ఇంటికి వచ్చేసరికి వివియన్ని ఎవరో ఇద్దరు గూండాలు వచ్చి మోకాలి చిప్పలు విరగకొడతారు. అలెక్ ప్రతి ఓదార్పు మాటలు మాట్లాడుతాడు. కాని లోలోపల 'ఇక పరాయి మగవాళ్ళతో తిరగలేదు కదా!' అని సంతోషిస్తాడు.

జ్యూరిచ్‌లోని క్రిమినల్ బ్రాంచికి ఫోన్ వస్తుంది. ఛీఫ్ వాల్టర్‌ని హంతకుడని అనుమానిస్తాడు. మార్క్స్ వాల్టర్ ఇంటికి వెళతాడు. వాల్టర్ తన భార్య ఇంట్లో లేదని అంటాడు కాని పోలీసులు లాక్ చేసిన గదినుంచి అన్నాని తీసుకొని వస్తారు. అన్నా భర్త వంక చూసి పిల్లలేరని? ప్రశ్నిస్తుంది. ప్రసవసమయంలోనే పిల్లలు చనిపోతారు. అన్నా పిల్లలు బ్రతికేవున్నట్లు ఊహించుకుని ఆనందించేది. అదో పిచ్చిలో భర్త హంతకుడని భ్రమించేది. వాల్టర్ నిర్దోషి. తన భార్య ఉన్మాదిని అని బయటి లోకానికి తెలియకుండా వాల్టర్ జాగ్రత్తపడతాడు.

అలెక్ ఎలిజబెత్‌కి ఫోన్ చేసి వాల్టర్ దోషి కాదని చెపుతాడు. సామ్ మొదటినుంచి విశ్వసించింది అదేనని, కేవలం తనతో మాత్రమే కంపెనీకి సంబంధించిన

రహస్యవ్యవహారాలు మాట్లాడాడని చెప్పాడు. అతడి మాటలు ఎలిజబెత్‌లో క్లీస్‌పై అనుమానాన్ని కలిగిస్తుంది. ఇంతకుముందు క్లీస్ ఎలిజబెత్‌తో రహస్య రిపోర్టు గురించి ఏమేమి మాట్లాడాడో సరిగ్గా అవే విషయాలు ఇతనికే కూడా మాట్లాడుతాడు. ఇతకేకి, క్లీస్‌కి కంపెనీకి చెందిన రహస్య విషయాలు ఎలా తెలిసాయా అని ఆశ్చర్యపోతుంది. క్లీస్ పైన అనుమానం కలిగి, నిగ్రహించుకోలేక క్లీస్ ఆఫీసు రూముకి వెళ్ళి తాళం వేసి ఉన్న డ్రాయర్ని పగలగొట్టి వెతుకుతుంది. అందులో హోటెల్ క్లీస్‌కి వ్రాసిన ఉత్తరము, ఒకవాడు ఎలిజబెత్ పోయిందనుకున్న రహస్యరిపోర్టు రెండూ దొరుకుతాయి. సరిగ్గా అదే సమయంలో క్లీస్ రాబోతున్నట్టు ఫోన్ వస్తుంది. ఎలిజబెత్ తన పాస్‌పోర్టు తీసుకుని ప్రాణభయంతో ఆఫీసు నుంచి పారిపోతుంది.

ఎలిజబెత్ చీకటిలో తన బంగళాకి బయలుదేరుతుంది. ఇతకేకి, మార్చ్సన్‌కి ఫోన్ చేసి తన బంగళాకి వెళుతున్నట్లు సమాచారాన్ని ఇస్తుంది. బాటు ఒలిబియాకి చేరగానే మార్చ్సన్ నియమించిన పోలీసుడిటెక్టివ్ బ్రూనో వచ్చి ఆమెని కలుస్తాడు. ఆమె బంగళాకి ఇద్దరు వస్తారు. బ్రూనో ప్రతి రూముని పరిశీలిస్తాడు. పోలీసులకి ఫోన్ చేసి

తమ్ముని చెప్పాడు.

ఎలిజబెత్ క్లీసేని తలుచుకుని బాధపడుతుంది. ఆమెకు ఎక్కడో, ఏదో ఘోరమైన పొరపాటు జరిగినట్లు అనిపించింది. క్లీసే నిర్దోషి అని ఏదో ప్రమాదవశాత్తు అతనిపైన అనుమానం కలిగిందని ఆమె నమ్ముతుంది. అలెక్కి ఫోన్ చేస్తున్న సమయంలోకూడా ఏదో భావం అంతరాంతరాలలో ఉన్నట్లు గుర్తించింది. తన బంగళాలో ఉన్న ఎలిజబెత్‌కి అర్ధరాత్రి మెలుకువ వస్తుంది.

రాఫే కుటుంబంలో అందరి కథ ముగింపుకి వస్తుంది. అన్నాని సానిటోరియంలో చేర్పించాడు. వాల్టర్ ఆమెకోసం నిరీక్షిస్తూ బయట కూర్చున్నాడు.

చార్లెస్ హెలెన్ని తప్పించుకుని పారిపోయాడు. వివియాన్ ఆస్పత్రిలో చేరింది. ఆమెకి స్పృహ వచ్చినప్పటినుంచి అలెక్‌ని పిలుస్తుంది. కాని అలెక్ కనపడలేదు.

రాఫే కంపెనీకోసం బ్లూ ఫిలిం కొన్న వ్యక్తి గుండెజబ్బుతో మరణించాడని, మరో వివరాలూ దొరకలేదని జ్యూరిచ్ క్రిమినల్ బ్రాంచికి ఆస్ట్రేలియా నుంచి సమాచారం వస్తుంది.

డొనటెల్లా సిమొనెట్టాకి ఫోన్ చేసి మాట్లాడి

తనతో కలుసుకునే ఏర్పాటు చేస్తుంది. మార్క్స్ ఎలాగైనా ఎలిజబెత్ దగ్గరికి బయలుదేరాలనుకుంటాడు. కాని ఉషాను రాత్రి విమానాలు కాని, పడవలు కాని దొరకవు. చివరకు ఒక హెలికాప్టర్ కనిపెట్టి దానిలో కూర్చున్నాడు. పైలట్‌ని 'ఇప్పుడు ఎవరిని తీసుకువస్తున్నావు?' అని అడిగితే, ఆ పైలట్ 'మిస్టర్ విలియమ్' అని సమాధానమిస్తాడు.

ఎలిజబెత్ తన బంగళాలో ఒంటరిగా ఉంది. ఉషాను చెలరేగుతుంది. టెలిఫోను పనిచేయడం లేదు. కరెంటు పోతుంది. ఆ సమయంలో ఆమెకు తనతోపాటు ఆ భవనంలో మరెవరో ఉన్నట్టు తోచింది. ఒకవేళ తన తన హంతకుడని కూడా ఆమె ఊహించింది. 'ఆ సమయంలో సామ్యూల్ ఉంటే ఏం చేసి ఉండేవాడు?' అని ఊహించుకోవారంభించింది. ఆ క్షణం నుంచి ఆమె ఒంటరితనంలో సామ్యూల్ గొంతు వినిపిస్తూ ఆమెకు మనోనిబ్బరాన్ని కలిగించింది. ఆమె పై అంతస్తును చేరుకుని లోపల నుంచి గదికి తాళం వేస్తుంది. ఇంట్లోని వస్తువులు చటుక్కున దబ్బుం పడుతుంది. తనకు మరణం సంభవం అయితే అది 'ఆక్సిడెంట్'లాగా కనపడరాదని ఆమె పట్టుదల. ఎంతో తెలివైన క్రిమినల్ తన మరణం

తిన్నదెంటలా కనిపించాలంటే ఏం చేసి ఉండేవాడు అని ఊహించింది, ఆమెకు ఒక సమాధానం స్ఫురిస్తుంది. ఆమె ఊహను నిజం చేస్తూ ఇంటి కింది భాగంలోంచి పైకి ఆవరిస్తోన్న పొగ ఆమెను ఉక్కిరిబిక్కిరి చేసింది.

అంతకంతకూ మంటలు ఇల్లంతా వ్యాపిస్తున్నాయి. ఎలిజబెత్ ఉన్న పై అంతస్తులోకి కూడా మంటలు వ్యాపించాయి. ఎలిజబెత్ వెనక తలుపులు తెరచుకొని ప్రధాన ద్వారానికి కొంచెం ఎడంగా ఉన్న బాల్కనీలోకి దిగింది. తాత్కాలికంగా మంటలను తప్పించుకోగలిగింది. అక్కడి నుంచి వాలుగా ఉన్న ఇంటికప్పు మీదుగా ఇంటికి అవతలివైపు చేరుకోగలిగితే ఆమె తన ప్రాణాలు కాపాడుకోగలదు. కానీ ఆ పెంకుపలకలపైన పట్టుదొరకడం లేదు. సాహసించి మంటల్లోకి వెళ్ళి ఒక కుర్చీ తెచ్చుకుని బాల్కనీలో వేసుకుని దానిపైకి ఎక్కి ఎలాగో పట్టు చిక్కించుకుంది. అతి ప్రయత్నం మీద ఇంటికప్పు పైకి ఎగబాకుతూ నడికప్పును చేరుకుంది. అక్కడి నుంచి ఇంటికి అటువైపు కనిపిస్తోంది. వాలుగా ఉన్న పెంకుపలకల మీదుగా అటుపక్కకి జారుకుంటే అటువైపు ఉన్న బాల్కనీలోకి దిగగలదు. అటు మంటలు లేవు. కాని బాల్కనీకి, ఇంటికప్పుకి ఎత్తు ఉంది. జారడంలో

బాల్కనీలో చూడబోతే కింది గార్డెన్‌లోకి చూడవలసింది. ఆ సమయంలో కింద బాల్కనీలో ఉత్సాహంగా అలెక్ కనిపించాడు. 'ఒక పలక తర్వాత ఒక పలక చూసుకుంటూ నెమ్మదిగా కిందికి రా! మళ్ళీ కింద పడిపోకుండా నేను పట్టుకుంటా' అని అన్నాడు. అలెక్ ఇచ్చిన ప్రోత్సాహంతో ఆమె అతి ప్రయత్నంమీద ఇంటి కప్పు చివరి వరకూ జారి తెగువతో కిందికి దూకింది. అలెక్ ఆమెను పట్టుకున్నాడు. ఎలిజబెత్ తాను సహించిన మానసిక ఒత్తిడినుంచి కొంత విముక్తి చెందినట్లుగా భావిస్తుండగానే ఆమె ముక్కుకి పిస్టల్ అంచు తాకింది.

మాక్స్ హెలికాప్టర్‌లో నుంచి ఇది చూసాడు. అది మంటలు మధ్య ఉంది. అంతలో అతని దృష్టి కింద ఉన్న క్లిక్కే మీద, పోలీస్ వాహనం మీద పడుతుంది. పోలీసు ఇన్స్పెక్టర్ అలెక్‌కి తుపాకి గురిపెట్టి 'అలెక్, తుపాకి కింద పెట్టెయ్యి, నీ ఆట కట్టింది' అంటాడు. అలెక్ వినిపించుకోడు. అతని కళ్లలో పిచ్చి ఉన్మాదరేఖ. అతడు ఎలిజబెత్‌తో 'ఇదంతా నేను వివియాన్ మూలంగా చేయవలసి వచ్చింది, కళ్ళు మూసుకో' అని అంటాడు. ఎలిజబెత్ కళ్ళు మూసుకోదు. ఎలిజబెత్ కళ్లలోకి చూడలేక అలెక్

రెండడుగులు వెనక్కి వేస్తాడు. ఆ సమయంలో క్రింది నుంచి పోలీస్ఇన్స్పెక్టర్ అతన్ని తుపాకీతో కాలుస్తాడు. తుపాకి దెబ్బలను తప్పించుకుంటూ అతను ముందున్న ఇంట్లోకి ప్రవేశిస్తాడు. అతడికి మళ్ళీ చలించింది. ఆ మంటల మధ్య అతనికి నగ్నంగా ఉన్న వినయాని రూపం కనిపించింది. ఆమె చేతులు చాచి 'రా! అతకే నేను నిన్ను కోరుతున్నాను. నాకు సుఖం కావాలి, నిన్ను కోరుతున్నానని ఆహ్వానిస్తున్నట్లు భ్రమ కలిగింది. అతడు మళ్ళీ తన పరమానందంతో వినయానిని ఆలింగనం చేసుకున్నట్టుగా భ్రమిస్తూ మంటలని ఆలింగనం చేసుకుంటాడు. అతడు ఎందరో స్త్రీలని ఏ విధంగా కామపారవశ్యంలో హత్య చేశాడో అలాగే తను కూడా కామపారవశ్యంలోనే హతుడయ్యాడు. ఎలిజబెత్‌కి క్లోసెట్లో కలిసి ఉండటం కంటే గొప్ప సంతోషం ఏదీ కనిపించలేదు. అతడిని అనుమానించినందుకు జీవితాంతం అతన్ని ప్రేమించి పరిహారం చెల్లించుకోవాలని నిర్ణయించుకుంది.

## అభిలాష - కథాసారాంశం

తండ్రి గురించి చింతించి దుఃఖిస్తుంటాడు. చీకటిగా ఉన్న జైలు ఆవరణలో ఇద్దరు వ్యక్తులు వచ్చి ఖైదీకి కొత్త యూనిఫాం ఇస్తారు. జైలు రూల్సు ప్రకారం ఖైదీకి ఉరితీ మరణం గురించి ఇరవై నాలుగ్గంటల ముందు చెప్పి, ఉరికి ముందు కొత్తబట్టలు ఇవ్వటం ఆచారం. నిశ్శబ్దంగా తొడిగించిన ఆతనిలో సమయం గడుస్తున్న కొద్దీ వేదాంతభావన అలవడింది. ఖైదీ మరణ సమయం బంధువులకు రెండురోజుల ముందు తెలియపరుస్తారు. మరణశిక్ష ధృవీకరింపబడిన ఖైదీల్ని సాధ్యమయినంతవరకు ఒంటరిగానే ఉంచుతారు. మంగళా ఖైదీలు నిద్రలో ఉన్నప్పుడే సూర్యోదయానికి ముందే ఉరి తీస్తారు. ఉరికి ముందు రాత్రి డాక్టరు వచ్చి ఆతన్ని పరీక్ష చేసి అనారోగ్యంగా లేడని ధృవీకరిస్తాడు. ఆరోగ్యం సరిగ్గాలేని ఖైదీని ఉరితీయరు.

ఖైదీ కొత్తబట్టలు కట్టుకున్న తరువాత ఆతని చేతులు వెనక్కి విరిచి కట్టారు. మచ్చల్ని, మంగళా గుర్తుల్ని పరిశీలించి ఆతడే ఉరితీయాల్సిన వ్యక్తిగా ధృవీకరించి వ్రాసుకుంటారు. భార్యని హత్య చేసిన కారణంగా

అతనిని హింసిస్తున్నట్లు వారెంటు చదవబడుతుంది. అతడు తనపై మోపిన అభియోగాన్ని మౌనంగా వింటాడు. కాళ్ళను తాడుతో బంధించేముందు అతడిని ఏదైనా ఆఖరికోర్కె ఉందా? అని ప్రశ్నిస్తారు. జైలు అధికారులు ఏ ఆఖరి కోర్కె అయినా తీరుస్తారనేది తప్పుడు అభిప్రాయం. మాన్యువల్ ప్రకారం ఏ ఆఖరి కోరికా తీర్చనక్కరలేదు. అతడు తన ఆఖరి కోరికను చనిపోయే ఆఖరి క్షణం వివరిస్తానని అంటాడు. అతడి ముఖాన్ని నల్లటి గుడ్డతో కప్పుతారు. అతడి మరణాన్ని ధృవీకరించటానికి డాక్టరూ, మరో ఇద్దరు సాక్ష్యులూ అక్కడ ఉంటారు. నల్లటి గుడ్డ వెనుక నుంచి చిరంజీవి తండ్రి 'న్యాయస్థానం గుడ్డిది, చట్టం చెవిటిది. ఈ హత్య నేను చేయలేదు, చేయలేదు' అని గట్టిగా అరుస్తాడు.

తండ్రి చనిపోతున్నాడని చిరంజీవి బాధపడతాడు. తల్లిని చంపింది బాబాయ్ అని, అన్యాయంగా ఆ నేరం తండ్రిపై మోపబడిందని తెలిసి చిరంజీవి నిశ్చేష్టుడవుతాడు.

'మనిషిని చంపే హక్కు సాటి మనిషికి లేదు. ఈ శిక్ష రద్దు చేయాలి, ఉరిని రద్దు చెయ్యండి. అదే

నా ఆఖరి కోరిక' అని చిరంజీవి తండ్రి గట్టిగా అరుస్తాడు. అతని మెడకి ఉరి బిగుసుకుంటుంది. ఇది జరిగి పది సంవత్సరాలు అయ్యింది.

చిరంజీవి హోటల్లో తిన్నాక పైసలు తనవద్ద ఉండవని గ్రహిస్తాడు. డబ్బు తనవద్ద ఇచ్చినా కోటులో అతను ఏమీ అనడు. ఈ సంఘటనని చిరంజీవి స్నేహితుడు యస్వయమ్ స్వాతికి చెప్తాడు. స్వాతి చిరంజీవిని 'ఇలాంటివాడివి ఎలా బ్రతుకుతావు?' అని అంటాడు. 'నా ఆశయం ఇండియన్ పీనల్ కోడ్ 302ని మార్చడం' అని సమాధానమిస్తాడు. చిరంజీవికి ఊహల్లో తేలిపోతూ కలలు కనడం అలవాటు. అతడు పార్లమెంటులో ఉన్నట్లు కలకంటాడు.

చిరంజీవికి సర్వోత్తమరావు అనే అడ్వకేటు నుంచి తన ఇంట్లో జరిగే పార్టీకి రమ్మంటూ ఇన్విటేషన్ వస్తుంది. చిరంజీవి అద్దెకి కోటు సంపాదించి, దాన్ని వేసుకుని 'మేరానామ్ జోకర్'లో రాజ్‌కపూర్‌లాగా తయారయ్యి సర్వోత్తమరావు ఇంటికి వెళతాడు. ఆ ఇంటి వైభవం చూసి ఆశ్చర్యపోతాడు. అక్కడ డాక్టర్ ప్రకాష్ చిరంజీవిని పలకరిస్తాడు. డ్రింక్ ఆఫర్ చేస్తే ఏది తీసుకోవాలో తెలవక తనవద్ద ద్రవం ఉన్న గ్లాసుని తీసుకుంటాడు. అది త్రిబుల్ ఎక్స్ రమ్

ఉన్న గ్లాసు. ఏమీ కూడా వేసుకోకుండా తాగుతున్న చిరంజీవిని ప్రకాష్ ఆశ్చర్యంగా చూస్తాడు. గొంతులో దిగిన ద్రవం మంట పెడుతున్నా ప్రకాష్‌తో సంభాషణ మొదలుపెడతాడు. ఇంతలో అక్కడికి సర్వోత్తమరావు వచ్చి మాట్లాడటం మొదలు పెడతాడు. దేశంలో అమలులో ఉన్న మరణశిక్షను పూర్తిగా రద్దు చేయించడమే తన ఆశయమని సర్వోత్తమరావు అంటాడు.

బాంబు పెట్టేటట్టు ఉందని చిరంజీవి మేడమీదికి పోతాడు. విశ్వ గురించి షవర్ తిప్పి పూర్తిగా తడిసి పోతాడు. బయటరూమ్‌లో సర్వోత్తమరావు మనవరాలు అర్చన ఉంటుంది. తన గదిలోకి వచ్చిన అపరిచితుడిని అర్చన ఆశ్చర్యంగా చూస్తుంది. విశ్వ గురించి అక్కడికి వచ్చానని ఆమెకి చెప్తాడు.

క్రింద హాల్లో సర్వోత్తమరావు ఉరిశిక్షని వ్యతిరేకత అనేది ఉద్యమంలా సాగాలని, అందుకు నాకు కొద్దిగా చేయూతను ఇవ్వాలండని తన ఉపన్యాసాన్ని ముగిస్తాడు. మామయ్యే ఈ ఉరి సమస్యనే మెడకు ఉరిలా వేసుకుంటున్నాడని అర్చన అంటుంది. చలికి వణుకుతున్న చిరంజీవిని చూసి కోటు విప్పేయమని అంటే, ఎవరికి

రూపాయల అద్దె గుర్తుకు వచ్చి కోటుని విప్పునని ఉంటాడు. ఇంతలో ఎవరో వస్తున్న చప్పుడు విని చాటుగా వెనక్కి వెళ్ళి నిలబడతాడు. ప్రకాష్ వచ్చి అర్జునని పలకరించి వెళ్ళిపోతాడు. అర్జున అల్లరి అమ్మాయే కాక చాలా తెలివైన మనిషని చిరంజీవికి తెలుసు. చిరంజీవి అర్జున అందాన్ని పొగుడుతాడు. ఏదేదో మాట్లాడుతున్నానని గ్రహించి చిరంజీవి వెళ్ళిపోతుంటే అర్జున అతన్ని పిలిచి పడిపోయిన కోటు బటన్ తీసి ఇస్తుంది. చిరంజీవి నవ్వి 'చాలా ఒక్కసారే నాది' అని చెప్పి అక్కడినుంచి వెళ్ళిపోతాడు. చిరంజీవి ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్‌ని జయించిన క్షణం అది. వచ్చిన అవకాశం వదులుకున్నందుకు స్ఫూర్తి చిరంజీవిని తిడతాడు.

తన దగ్గర ఉన్న ఊరి గురించిన స్టాటిస్టిక్స్ వివరాలన్నీ తీసుకుని చిరంజీవి సర్వోత్తమరావు దగ్గరికి బయలుదేరుతాడు. ఆ వివరాలన్నీ తనకి ముందే తెలుసని సర్వోత్తమరావు అంటాడు. మీటింగ్‌కి వెళుతున్న అర్జున చిరంజీవిని చూసి పలకరించి, ఎటువైపు వెళుతున్నారని అడిగి తన కారులో లిఫ్ట్ ఇస్తుంది. వెళుతున్న వారిద్దరినీ మేడమీదనుండి రెండు కళ్ళు గమనిస్తాయి.

అర్జున ఒక ఖరీదైన హోటల్‌కి

తీసుకుని పోతుంది. తనతో ఫ్యాక్టరీకి రమ్మని చిరంజీవిని అడుగుతుంది. ఇద్దరూ ఫ్యాక్టరీకి వెళతారు. సెలవు దినం కావడంతో ఎవరూ ఉండరు. అర్చన చిరంజీవికి ఫ్యాక్టరీ చూపిస్తుంది. చిరంజీవి ఆమె మాటలు వింటూ ఉక్కపోస్తోందని ఫ్యాన్ స్విచ్ అనుకుని పక్కనే ఉన్న స్విచ్‌ని నొక్కుతాడు. అప్పుడు మెషినులు అన్నీ ఒక్కసారిగా పనిచేయడం మొదలుపెడతాయి. అర్చన అప్పుడు రెయిలింగ్ చివర ఉంటుంది. చిరంజీవి వెంటనే స్విచ్ ఆఫ్ చేసి పైకి ఎక్కి ఆమెని కిందికి దింపుతాడు. స్విచ్ ఆఫ్ చెయ్యకపోతే రెయిలింగ్‌తో పాటు ఆమె కూడా కిందికి దిగి వచ్చేదని తెలుసుకుని తన తెలివితక్కువతనానికి సిగ్గు పడతాడు.

రోజులు గడుస్తున్నకొద్దీ చిరంజీవి చిక్కిపోవడాన్ని స్ఫూర్తి గమనిస్తాడు. ఒకరోజు నిలదీసి అడుగుతాడు. అర్చనని ప్రేమిస్తున్న సంగతి, ఆ విషయం ఆమెకి చెప్పడానికి ధైర్యం కలగని సంగతి వివరిస్తాడు. 'అర్చనలాంటివారు మామూలుగా ప్రేమించరని, ఏదైనా ఒక గొప్ప పని చెయ్యాలని' స్ఫూర్తి సలహా ఇస్తాడు. ఏం చెయ్యాలో అన్న ఆలోచనలోనే నెల గడిచిపోతుంది.

ఒకరోజు 'ఉరికంబం ఎక్కబోయే ముందు సుప్రీం కోర్టు స్టే' అనే వార్తని చదువుతాడు. రాత్రి అతనికి ఒక ఆలోచనవస్తుంది. వెంటనే సర్వోత్తమ రావు ఇంటికి వెళతాడు. అంతరాత్రి వచ్చిన చిరంజీవిని సర్వోత్తమరావు ఆశ్చర్యంగా చూస్తాడు. తనకి వచ్చిన ఆలోచనవలన ఐ.పి.సి. 302 సెక్షనని మార్చవచ్చుని అంటాడు. అసలు విషయం చెప్తూ 'ఒక శవాన్ని నేను రెండోసారి చంపుతాను. అది శవమని, దాన్ని నేను చంపుతున్నానని ఫోటోలు తీద్దాం. కాని పోలీసులకి మాత్రం అది నేను చేసిన హత్యలాగే ఉంటుంది. మరుసటి రోజు నేను ఉరికంబం ఎక్కబోతున్నాననగా మీరు వచ్చి ఋజువులు బయటపెట్టండి. 'ఇప్పుడు ఈ ఉరిశిక్షని ఒక అమాయకు డు బలి అయ్యేవాడు', వెంటనే I.P.C. 302ని మార్చండి అని మనం నినాదం లేవనెత్తవచ్చు అని అంటాడు. సర్వోత్తమరావు మొదట ఈ పనికి ఒప్పుకోడు కాని దాదాపు రెండుగంటలు వాగ్వివాదం తరువాత ఒప్పుకుంటాడు. అంతరాత్రి వస్తున్న చిరంజీవిని ఇన్స్పెక్టర్ అటకాయిస్తాడు. కాని ఎక్కడినుంచి వస్తున్నది తెలుసుకుని వెళ్ళిపోతాడు. చిరంజీవికి కళ్ళుమూసుకున్నా, తెరిచినా అదేనే కనిపిస్తుంది.

తమ ఇంట్లో ఊహించలేని ప్రశాంత వాతావరణం ఉండటానికి రామయ్యే కారణమని అర్జున నమ్మకం. రామయ్య కొడుకు బైరాగి. ఒకరక ఫెటిషిస్ట్ (ఆడవాళ్ళ బట్టల్నీ, వస్తువుల్నీ దాచుకుని సంతృప్తి పడేవారిని ఫెటిషిస్ట్ అంటారు.) మూడో వ్యక్తి వంటమనిషి రంగమ్మ. ఆమెకి మతిమరుపు. ఈ ముగ్గుర్నీ ఆ ఇంట్లోంచి పంపెయ్యడానికి మొదట్లో అర్జున ప్రయత్నించింది. ఎంతో కాలం నుంచి నమ్మకంగా పనిచేసేవార్ని తొలగించవద్దని సర్వోత్తమరావు అంటాడు. చదువు, బిజినెస్ విషయాల్లోపడి ఇంటి విషయాలు మర్చిపోతుంది.

నలభై పర్సెంట్ షేర్లున్న పంచదార కంపెనీ ఛైర్మన్‌షిప్ స్వీకరించేసరికి రాత్రి రెండవుతోంది. ప్రొద్దున్న ఏడయినా లేవదు. సర్వోత్తమరావు పైకి వస్తే కంపెనీ మేనేజింగ్ డైరెక్టరు బ్రహ్మానందం పదిలక్షలదాకా ముంచాడని అంటుంది. స్నానం పూర్తి చేసుకుని వచ్చాక మాట్లాడుకుందామని చెప్పి సర్వోత్తమరావు క్రిందికి వెళ్ళిపోయాడు. అర్జున స్నానం చేస్తుండగా తాళంచెవి కన్నంలోంచి తననెవరో చూస్తున్నారని అనుమానమొచ్చి

ఒక పుల్లని తీసి తాళం చెవి కన్నంలోంచి ముందుకు నెడుతుంది. చిన్న మూలుగుని, ఆ తర్వాత పరిగెత్తిన శబ్దాన్ని విని మామూలుగా స్నానం పూర్తిచేసి క్రిందికి వస్తుంది. బైరాగి స్నానం చేస్తుండగా చూసాడని ఊహిస్తుంటుంది. విదేశప్రయాణాప్పు హడావుడిలో ఆ విషయాన్ని మరిచిపోతుంది.

ధనం సంపాదించడం వద్ద సమస్య ఎదురౌతుంది చిరంజీవికి. హోటల్లో దారాసింగ్‌ని చూసి, అతని దగ్గరికి వెళ్ళి, పరిచయం చేసుకుని ఒక మిలిల్లాసు ధనాన్ని ఇప్పించమని అడుగుతాడు.

అర్ధరాత్రి చిరంజీవిని అరెస్టుచేసి ప్రశ్నించిన ఇన్‌స్పెక్టర్ సర్వోత్తమరావుతో మాట్లాడుతాడు. 'దారాసింగ్ ఏవో రౌడి దగ్గర ధనాన్ని అయిదువందలకి మాట్లాడానని' చిరంజీవి సర్వోత్తమరావుకి చెప్తాడు. అర్జునని పట్టాడో హస్తసేవం ఉండని కూడా అంటాడు. 'అర్జునతో మెల్లగా నా విషయం మాట్లాడుతానని' సర్వోత్తమరావు అంటాడు.

చిరంజీవి హుస్సేన ఏదో అతని దగ్గర కారు డ్రైవింగ్ నేర్చుకుంటాడు. హుస్సేన

రివర్స్‌గేర్ వెయ్యటం నేర్పలేదు. కారులో వచ్చి అర్జునని ఎక్కించుకుంటాడు. కాని ఆ కారు ఏ పార్కులో పళ్ళు ఊడివస్తుంది. చివరికి ఇద్దరు అర్జున కారులోనే హోటలుకి వెళతారు. అర్జున చిరంజీవిని అతని తల్లిదండ్రులను గురించి, సంపాదన గురించి అడుగుతుంది. చిరంజీవి తల్లిదండ్రులు చనిపోయారని, తను సి.కే.పి.నని చెపుతాడు. సి.కె.పి. అంటె 'చెట్టుకింద ప్లీడరు' అని తెలుసుకుని అర్జున నవ్వుతుంది. చిరంజీవి వారాలుండి చదువుకున్నాడని తెలిసి ఆశ్చర్యపోతుంది. అతని అమాయకమైన నవ్వు, ఎప్పుడూ నవ్వుతూ ఉండే కళ్ళు, ఆ నిజాయితీ, నిర్మలత్వం ఆమెకి క్రొత్త ప్రపంచాన్ని చూపించాయి, అతని ప్రేమించేటట్లు చేసాయి. ఎస్సెల్సి మెడలతో చేయించిన ఉంగరాన్ని అర్జున చెయ్యికి తొడుగుతాడు. ఆ రాత్రి చిరంజీవి ఊహల్లో తేలిపోతూ నిద్రపోతాడు.

అర్ధరాత్రి దారాంసింగ్ వచ్చి చిరంజీవిని లేపి శవం రెడీగా ఉందని చెప్పి, ఊచారి పోళ్ళిల ఉన్న పాడుబడిన పెయిటెల్లుకి తీసుకెళ్ళిపోతాడు. క్షీరంతో ఆమె చనిపోయిందని, పక్కనే ఉంటున్న ఒబులేసుని పిలిచి చూపించానని దారాంసింగ్ అంటాడు.

ఇంతకీ ఓనరు ఉర్వి శవంతో ఏదైనా గొడవల్లో ఇరుక్కోవలసి వస్తుందేమోనని భయపడుతూ ఉంటుంది. కాని శవాన్ని చిరంజీవి తీసుకుపోతాడని తెలిసి సమస్య తీరిపోయిందని ఆనందిస్తుంది. చిరంజీవి ఉర్వి చేతిలో కండూలు పెడతాడు. మాట్లాడుకున్న డబ్బు దారాసింగ్‌కి ఇచ్చేస్తాడు.

శవం దొరికిన విషయం చిరంజీవి ఫోన్ ద్వారా చెప్పగానే సర్వోత్తమరావు కారు తీసుకుని చిరంజీవి దగ్గరికి వస్తాడు. శవాన్ని కారులో పెడతారు. చిరంజీవి ఆమె హ్యాండ్‌బ్యాగ్‌ని తీసుకుంటాడు. శవం గదిలో ఉన్నప్పుడు, దాన్ని చిరంజీవి కార్లో పడుకోబెడుతున్నప్పుడు సర్వోత్తమరావు ఫోటోలు తీస్తాడు. కారుని ఊరి చివర సత్రంవెనక పాడుబడిన బావి దగ్గరికి తీసుకునివెళ్తారు. చిరంజీవి "డియర్ సుశీలా- మన సమస్యలు చాలా చక్కగా సాయంత్రం ఆరింటికి సత్రం దగ్గరికి రా-" అని ఉత్తరం రాసి, దాన్ని హ్యాండ్‌బ్యాగ్‌లో పెట్టి ఆ బ్యాగ్‌ని దూరంగా తుప్పల్లోకి విసిరేస్తాడు. శవాన్ని కార్లోంచి దింపి బావి పక్కగా పెట్టి గొంతు నులుముతుండగా ఒక ఫోటో, శవాన్ని బావిలోకి తోస్తుండగా ఒక ఫోటో తీస్తాడు సర్వోత్తమరావు. చిరంజీవి తనతోపాటు తెచ్చిన సిగరెట్ పీకలు తుప్పల్లో

బ్యాగ్ పోలీసిన చోటు పడేస్తాడు. బాంబే గద్దుపోదా, ఒంటిమీదా తన వేలి ముద్రలు పడేటట్టు వెళ్ళి ఉన్నాడు. ఫోటోలు సరిగ్గా వచ్చాయో, లేదో చూడటానికి ఇద్దరు పర్వీక్షమరావు ఇంటికి వెళతారు. అక్కడ ఫోటోలను డెవలప్ చేసి చూడగా అవన్నీ సరిగ్గానే వచ్చాయి. వాటిని పర్వీక్షమరావు భద్రంగా దాచిన తర్వాత చిరంజీవి ఇంటికి వెళ్ళిపోతాడు.

చిరంజీవి, అర్జున కారులో ఉండగా దారాసింగ్ వచ్చి చిరంజీవిని పలకరిస్తాడు. దారాసింగ్ తన క్లైయింటే అని అర్జునకి చెప్తాడు. అర్జున దారాసింగ్‌ని పడకని గమనిస్తుంది.

అర్జున విదేశాలకు వెళుతుంటే చిరంజీవి బాధపడతాడు. సుశీల హత్యానేరంపై పోలీసులు చిరంజీవిని అరెస్టు చేస్తారు. చిరంజీవి కేసులో ప్రాసిక్యూటరు ఒక సాక్ష్యు. చిరంజీవిని ప్రాసిక్యూట్ చేసి హియరింగ్ వచ్చే వారానికి వాయిదా వేస్తాడు. హియరింగ్ రోజు కోర్టు కిటకిటలాడుతుంది. ఈ వార్తని పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయి.

కొన్ని మైళ్ళ దూరంలో ఉన్న అర్జున

ప్రతిష్ఠ షిప్ బ్రేకింగ్ కంపెనీ మానేజింగ్ డైరెక్టర్ కారులో విమానాశ్రయంవైపు ప్రయాణిస్తోంది. ఇదే సమయానికి చిరంజీవి కోర్టులోకి ప్రవేశిస్తాడు. ఓర్పుగ ఎమ్.డి.తో మాట్లాడుతున్న కెప్టెన్ షౌర్య ని, ఆతని నడకని గమనిస్తుంది. అలాంటి నడకని ఇదివరకు ఎక్కడో చూసానని ఆలోచిస్తుంది. కష్టమైన వైపుకి నడిచి ఆ విషయాన్ని మర్చిపోతుంది. ఆమె ఎక్కిన విమానం భారతదేశం వైపు బయలుదేరుతుంది.

ఇదే సమయానికి జస్టిస్ పరశురాముడు తన జడ్జిమెంట్ చదువుతుంటాడు. "సుశీల హత్యని ప్రాసిక్యూషన్ నిరూపించిందని, ఆతనిలో ఏమాత్రం సున్నితత్వమూ, జాలీ, కరుణా లేవని బుజువయ్యిందని, ముద్దాయి హత్య తానే చేసానని ఒప్పుకుంటూ ఆతనిలో పశ్చాత్తాపపడుతున్న లక్షణాలు లేవని, పైగా ప్రేమంటే నమ్మకం లేదని ఒప్పుకున్నాడని, జైలు జీవితం ఇతరులని మారుస్తుందని భావించడం లేదని చెప్పి రేర్ కేసుల్లోనే కాపిటల్ పనిష్మెంట్ విధించాలన్న సుప్రీంకోర్టు సూచన ప్రకారం, ఈ కేసుని రేర్ కేసుగా పరిగణించి, ఈ ముద్దాయికి శిక్ష విధిస్తున్నానని తన తీర్పుని వినిపిస్తాడు జడ్జి.

ప్రకాష్, సర్వోత్తమరావులు అర్జునకి స్వాగతం చెప్పడానికి విమానాశ్రయానికి వస్తారు. అర్జున చిరంజీవి రానందుకు బాధపడుతుంది. ఇంటి వాతావరణంలో అర్జునకి ఏదో కొత్తదనం కనిపిస్తుంది. విదేశాలనుంచి తెచ్చిన బహుమానాలను సర్వోత్తమరావుకి, పనివారికి ఇస్తుంది. వైరాగిని ఇంకా ఇంట్లో ఉంచినందుకు అర్జునకి కోపం వస్తుంది. పేపర్లోని చిరంజీవికి ఉరిశిక్ష పడిన వార్తని చదివి అర్జున నిశ్చేష్టురాలవుతుంది. వెంటనే పూజా రూములో ఉన్న సర్వోత్తమరావు దగ్గరికి వెళుతుంది. అతడు చిరంజీవిని మర్చిపొమ్మని అంటాడు. అతని కేసు ఎందుకు టేకప్ చేయలేదని అడుగుతుంది. నేరం ఒప్పుకున్నాక నా కోసం కేసు తీసుకుంటానని చెప్పినా నిరాకరించాడని అంటాడు.

చిరంజీవి ఉన్న జైలుగదికి కాపలా కాసే సంత్రీపేరు విష్ణుశర్మ. ఒకే ఊరు వాళ్ళవడంతో అతడికి చిరంజీవి దగ్గర చనువు పెరిగింది. అర్జున చిరంజీవిని కలవడానికి జైలుకి వస్తుంది. తను రాకని చిరంజీవి ముందే ఊహించడంతో పెద్దగా ఆశ్చర్యపోడు. తనని మర్చిపొమ్మని అంటున్న చిరంజీవిని సుశీల గురించి ప్రశ్నిస్తుంది. సుశీలని రేప్ చేసి మర్డర్

చేసావని సమాధానం ఇస్తాడు. అది విని అర్చన
తమ మధ్య ఉన్న పవిత్రమైన బంధం తెగిపోయినట్లు
భావిస్తుంది. అతడు మోసం చేసాడని బాధపడుతుంది
తనని ఇంకా ప్రేమిస్తూనే ఉందనే భావం ఆమె ప్రవర్తనలో
స్పష్టంగా కనిపించడంతో చిరంజీవి ఆనందిస్తాడు. అతని
తరఫున హైకోర్టుకి అప్పీలు చేస్తానని అర్చన అంటే
చిరంజీవి ఒప్పుకోడు.

పదిరోజుల తర్వాత సర్వోత్తమరావు
చిరంజీవిని కలుసుకుంటాడు. హైకోర్టు అనుమతి ఇచ్చిందని,
క్షమాభిక్ష పెట్టుకోవడానికి కొంత టైము ఇస్తారని అంటాడు.
అవసరంలేదని చెప్పానని చిరంజీవి అంటాడు. ప్రెసిడెంటు
వద్దకి, కిష్టని అతను రద్దుచేస్తే మరింత పబ్లిసిటీ
వస్తుంది. అలాగా ఉరితీసే తారీఖు కనుక్కోవాలని
సర్వోత్తమరావు అంటాడు. అంతలో సూపరింటెండెంట్ ధర్మారావు
వచ్చి ఎల్లుండి తెల్లవారుఝామున ఉరి తీస్తారని
చెప్తాడు. చిరంజీవి నవ్వు చూసి ధర్మారావు ఆశ్చర్యపోతాడు.
చిరంజీవికి కొన్ని పేపర్లు ఇచ్చి చదవమని చెప్పి
సర్వోత్తమరావు వెళ్ళిపోతాడు. అతను వెళ్ళాక స్మృతి
వచ్చి బాధని జోకుగా తీసుకుని మాట్లాడుతున్న

చిరంజీవిని ఆశ్చర్యంగా చూస్తాడు.

అర్చన చిరంజీవిని మర్చిపోలేకపోతుంది. అతను మరణించబోతున్నాడనే విషయాన్ని భరించలేకపోతుంది. మళ్ళీ ఇంకోసారి చిరంజీవి దగ్గరికి వెళ్ళి క్షమాభిక్షకోసం ప్రయత్నిస్తానని అంటుంది. చిరంజీవి ఒప్పుకోడు. కర్త అర్చనని చూసి ఆశ్చర్యపోతాడు.

సర్వోత్తమరావు చిన్ననాటి స్నేహితుడైన ప్రెసిడెంట్‌ని కలుసుకుంటాడు. ఇద్దరు లోకాభిరామాయణంగా మాట్లాడుకుంటారు. మరుసటిరోజు నాలుగింటికి అప్పాయింట్‌మెంట్ తీసుకుని ఇంటికి వెళ్ళిపోతాడు. ఒక దినపత్రికకి ఫోన్ చేసి చిరంజీవిని ఉరితీసే విషయం నిర్ధారణ చేసుకుని ప్రకటించమని అంటాడు.

పేపర్లో 'రేపే చిరంజీవికి ఉరి' అని చదివి అర్చన వణికిపోతుంది. ప్రొద్దున్నే చిరంజీవిని కలుసుకుని ప్రెసిడెంట్ దగ్గర అప్పాయింట్‌మెంట్ తీసుకున్న విషయం చెప్తాడు. ప్రెసిడెంట్ దగ్గరికి ఫోటోలు, నెగిటివ్‌లూ, రసీదులూ అన్నీ తీసుకుని వెళ్ళమని చిరంజీవి అంటాడు.

బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడుతుంది. మూడున్నరకి సాక్ష్యాధారాలన్నీ తీసుకుని రాష్ట్రపతి దగ్గరికి

బయలుదేరుతాడు. సర్వోత్తమరావు. ఇప్పుడే వర్షం ప్రారంభమవుతుంది. రాష్ట్రపతి దగ్గరికి వెళ్ళాలంటే లాసన్స్ హిల్స్ మీదుగా చుట్టి వెళ్ళాలి. బ్రేకులు ఫెయిలయ్యి సర్వోత్తమరావు వెళుతున్న కారు లోయలోకి పడిపోతుంది. కారుకి మంటలంటుకుని దానితోపాటు ఫోటోలు కూడా కాలిపోతాయి. సర్వోత్తమరావు తలకి, వెన్నెముకకి దెబ్బతగులుతుంది.

రాత్రి పదవుతుంది. వర్షం కూడా ఎక్కువవుతుంది. ఒక్కతె ఇంట్లో ఉన్నా ఆమె మనసు మాత్రం చిరంజీవి దగ్గరే ఉంది. నేరం చేసాడని తెలిసికూడా అతడి ఆలోచనల నుంచి తప్పించుకోలేకపోతుంది. అతడిని కలవాలని జైలుకి ఫోన్ చేస్తుంది కానీ అనుమతి లభించదు. ఉరి తీసే టైము దగ్గర పడుతున్నా ధైర్యంగా ఉన్న చిరంజీవిని చూసి శర్మ ఆశ్చర్యపోతాడు. తన తాత, అల్లూరిసీతారామరాజు స్నేహితులని చెప్తాడు చిరంజీవి. ఉరితీసే ముందు ఖైదీలు ఎలా ప్రవర్తిస్తారో వివరిస్తాడు శర్మ. చిరంజీవి ధైర్యం చూసి తనకి పుట్టబోయే బిడ్డకి అతని పేరు పెడతానని శర్మ అంటాడు.

బి.పి. చెక్ చేయడానికి వచ్చిన డాక్టరుతో జోకులేస్తాడు. శర్మ తెచ్చిన గుత్తొంకాయకూర

బాగుందని అంటాడు. మాటల్లో పడిన చిరంజీవి టైము ఏడుంపావని తెలిసి ఉలిక్కిపడతాడు. సర్వోత్తమరావు ఇవాళ ఎందుకు రాలేదా అని ఆలోచిస్తుంటాడు. కర్త డ్యూటీ రాత్రి పన్నెండింటి వరకని అతని తెలుసుకుంటాడు. 'ఇప్పుడు ఏదైనా అద్భుతం జరిగితే ఎలా ఉంటుందని' కర్తని అడుగుతాడు. తన జీవితంలో ఏమీ జరగదంటాడు కర్త. 'ఇప్పుడు ధర్మారావుగారు వచ్చి నిన్ను వదిలేస్తున్నాం' అని అంటే అది అద్భుతం కాదా అని అడుగుతాడు చిరంజీవి. ఇది సినిమా కాదని కర్త సమాధానమిస్తాడు. కర్త గడి తెరుగుతూ గవాక్షం కిటికీలోంచి ఉరి తీసే ప్రదేశాన్ని చూస్తాడు. ఎనిమిది అవుతున్నా సర్వోత్తమరావు రాకపోవటంతో మొదటిసారి చిరంజీవి భయపడతాడు.

అర్చన అన్నం తినలేక నిద్రమాత్రలు మింగి పడుకుంటుంది. ధర్మారావు మెజిస్ట్రేటుకి ఫోన్ చేసి ఉరితీసే సమయాన్ని గుర్తుచేస్తాడు. చిరంజీవి కర్తని ఫోన్ చేసి సర్వోత్తమరావు ఇంట్లో ఉన్నాడా? లేదా? కనుక్కో మంటాడు. తను కదలకూడదని వేరే ఒక ఫ్రెండ్‌తో చేయిస్తానని కర్త అంటాడు. కొంచెంసేపు అయిన తరువాత కర్త వచ్చి

'సర్వోత్తమరావు ఇంట్లో లేరట' అని చెప్తాడు. ప్రెసిడెంట్ గెస్ట్‌హౌస్‌కి ఫోన్‌చేసి సర్వోత్తమరావు ఎక్కడికి వెళ్ళాడేమో కనుక్కోమంటాడు. శర్మ వెళ్ళి, తిరిగివచ్చి 'సర్వోత్తమరావు రానేలేదని, అతని అప్పాయింట్‌మెంట్ కాన్సిల్ అయ్యిందని' చెప్పారని అంటాడు. ఆ మాటవిని చిరంజీవి నిస్సహాయంగా నిలబడిపోతాడు.

చిరంజీవి జరిగిన విషయమంతా శర్మకి వివరిస్తాడు. 'అర్జున ఒక్కతే నన్ను నమ్మితే చాలని, ఆమెకి ఇదంతా చెప్పమని' అంటాడు. చిరంజీవిని శర్మ నమ్ముతాడు. ఏదైనా చేసి చిరంజీవిని రక్షించాలని నిర్ణయించుకుంటాడు.

జైలు అధికారి ధర్మారావు మరణించిన తన కొడుకు గురించి ఆలోచిస్తూ బాధపడుతుంటాడు. జైలు నుంచి అర్జున ఇల్లు నాలుగైదు మైళ్ళ ఉంటుంది. శర్మ దగ్గర ఒకటి, రెండురూపాయలకంటె ఎక్కువ లేదు. సమయం విలువ గుర్తుకు వచ్చి పరిగెత్తి అర్జున ఇంటికి చేరుకుంటాడు. శర్మ లోపలికి వెళ్ళడానికి గుర్ఖా ఒప్పుకోడు. మెయిన్‌రోడ్ మీదకి వచ్చి ఒకటిన్నర అవుతున్నా ఇంకా తెరచి ఉన్న ఇరానీ హోటల్ నుంచి అర్జునకి ఫోన్ చేస్తాడు. వైరాగి

ఫోన్ ఎత్తి ఉల్బన పడుకుందని, లేపడం కుదరదని చెప్పి ఫోన్ పెట్టేస్తాడు. కల్కికి కోపం, ఉక్రోషం వస్తుంది. ఆలోచించి పరిస్థితమంగావులా ఫోన్ చేసి ఉల్బనని నిద్రలేపమంటాడు. నిద్రమత్తులోనే ఉల్బన ఫోన్ ఎత్తుతుంది. తను టెలీసెల్ సెంట్రా కల్కననీ చెప్పి, విషయం అంతా క్లుప్తంగా వివరిస్తాడు. కల్కని ఇంటికి రమ్మని చెప్పి ఫోన్ పెట్టేసి, మనసుని స్వాధీనంలోకి తెచ్చుకుని ఏం చెయ్యాలా? అని ఆలోచిస్తుంది.

కల్కి వచ్చి చిరంజీవి శవం గురించి వెతకడం, డ్రాయింగ్, పరిస్థితమంగా తీసిన ఫోటోలు అన్నీ ఆమెకి వివరిస్తాడు. సైటుకి వెళ్ళి శవం ఎక్కడి నుంచి సంపాదించారు మొదలైన విషయాలు కనుక్కోవాలంటుంది. ఆమెకి చెప్పిన ఫోటోలు తమ ఇంట్లోనే కడిగి ఉంటారని ఆలోచన వచ్చి డార్క్‌రూమ్‌కి వెళ్ళి వెతుకుతుంది. కానీ ఏమీ దొరకదు. ఉల్బన సైటుకి వెళదామంటే, ఎప్పుడూ పడితే అప్పుడు సైటులోకి వెళ్ళడానికి వీలుకాదని కల్కి అంటాడు. 'ఇంత రాత్రి నువ్వు ఎలా వచ్చావో అలా వెళ్ళి చిరంజీవి చెప్పే ప్రతీ అక్షరమూ తిరిగి తనకి చెప్పమని అంటుంది. సైటుకి కొద్ది దూరంలో కారు ఆపుతుంది.

కర్ణ చిరంజీవి దగ్గరికి వెళ్ళి వచ్చి శవం దొరికిన స్థలం, దారాసింగ్ ఉండే ప్రదేశం గురించి అర్జునకి చెప్తాడు. అర్జున కర్ణతో ముసలమ్మ ఇంటి దగ్గర నువ్వు కాపలా చెయ్యి, సత్రం దగ్గరికి నేను వెళ్తాను అంటుంది. ఒక్కరు సత్రం దగ్గరికి వెళ్ళడం మంచిది కాదని కర్ణ అంటాడు. భైరవి లేదని అంటుంది. అర్జున అద్భుతమైన తెలివితేటలకి కర్ణ ఆశ్చర్యపోతాడు.

అర్జున సత్రానికి వెళుతుంది. దారాసింగ్ ఆమె చెప్పేది వినకుండా ఆమెని బలవంతం చెయ్యబోతాడు. కర్ణ వెనకనుంచి దారాసింగ్‌ని కొడతాడు. దారాసింగ్ పడిపోతాడు. ముసలమ్మ సంగతి ఏమయ్యిందని అడుగుతుంది. ఒక్కడివే వెళ్ళలేవనా, కొండల గురించి తెలిసిన తను ఆమె కారు వెనకే పరిగెత్తుకుంటూ వచ్చానని అంటాడు. ఆమెకి కృతజ్ఞతలు చెప్పాలో, చివాట్లు పెట్టాలో అర్జునకి అర్థం కాదు. క్షణంలో అక్కడ్నుంచి ఇద్దరూ బయటపడతారు.

చిరంజీవి ఇంటికి మెజిస్ట్రేట్ వస్తాడు. ఏదో లోకంలో ఉన్నట్టు చిరంజీవి తనపని తాను చేసుకుంటూ పోతాడు. శైలు దుస్తులు వేసుకుంటాడు. ప్రార్థన చేస్తాడు. పర్వీత్రమరావు ఇచ్చిన కాగితాలను చదువుతాడు. దానిపై

తన రక్తంతో ముద్రవేసి, ధర్మారావుకి ఆ కాగితాలను ఇచ్చి దీక్షనకి అందచేయమని కోరుతాడు. చిరంజీవిని ఉరికంబం దగ్గరికి తీసుకుని వెళ్ళే సమయం ఆసన్నమవుతుంది.

దీక్షన, కర్ణ ముసలమ్మ దగ్గరికి వెళతారు. ముసలమ్మ భయపడుతుంది. నిజం చెప్తే ప్రభుత్వం వేయువంతలు ఇస్తాననగానే ముసలమ్మ చెప్పడం ప్రారంభిస్తుంది. కాని మనసు మార్చుకుని ఓబులేసుని అడగమంటుంది. ఓబులేసు సత్రం దగ్గర ఉంటాడని తెలుసుకుని అక్కడికి వెళతారు. ఓబులేసు కనిపించకపోవడంతో తిరిగి ముసలమ్మ దగ్గరికి వస్తారు. ముసలమ్మ కూడా కనిపించదు. ఇంకేం చేసేదిలేక కారులో కూర్చుంటారు. కర్ణ మెయిన్‌రోడ్ దగ్గర దిగిపోతాడు.

దీక్షన ఇంటికి రాగానే 'పర్వోత్తమరావుని' 'జనరల్ హాస్పిటల్‌లో చేర్పించారని' రామయ్య చెప్తాడు. చిరంజీవిని రక్షించాడని రామయ్య ఒక్కడేనని భావించి దీక్షన డాక్టర్ పూర్ణచంద్రరావుకి ఫోన్ చేస్తుంది. పర్వోత్తమరావు కోమాలో ఉన్నాడని తెలుసుకుని దుఃఖిస్తుంది. ఆ దుఃఖంలోంచి మెరుపులాంటి ఆలోచన వస్తుంది. వెంటనేలేచి పర్వోత్తమరావు పడిపోయిన స్థలానికి వెళుతుంది. అక్కడంతా

వెతికితే ఆమెకి ఒక కవరు దొరుకుతుంది. ఇందులో చివర్న మిగిలి ఉన్న పాజిటివ్లు దొరుకుతాయి. నెగిటివ్లు ఇంట్లోనే ఉంటాయని గమనించి . వెంటనే ఇంటికి బయలుదేరుతుంది.

ఇద్దరు గార్డులు చిరంజీవిని పట్టుకుని ఉరికంబం దగ్గరికి తీసుకుపోతారు. ఒకతను మొహానికి నల్లటి బట్టను కప్పుతారు. ఇంట్లో అర్చన ప్రతి అంగుళమూ వెతుకుతుంది. నిస్సహాయతతో ఆమె కన్నుల వెంట నీరుకారుతుంది. చివరికి చెత్తబుట్టలో ఆమెకి కావలసిన నెగిటివ్లు కనిపిస్తాయి. వెంటనే వాటిని డెవలప్ చేస్తుంది. అవి నిజాన్ని నిరూపిస్తుంటాయి. ఫోనులో ప్రెసిడెంట్, గవర్నరూ దొరకరు. జానకి ఆమె గవర్నరు దగ్గరికి బయలుదేరుతుంది.

చిరంజీవికి తండ్రి జ్ఞాపకం వస్తాడు.

ఒకతను వారెంటు చదివి వినిపించాడు. కాళ్ళు కట్టడం పూర్తయ్యాక తలారి లాగే సమయానికి చూసి ఉరితాడుని చేతిలోకి తీసుకున్నాడు. గవర్నరు ఇంటిముందు సెక్యూరిటీని కూడా లెక్కచేయకుండా అర్చన లోపలికి పరిగెడుతుంది. ఇద్దరు సెక్యూరిటీగార్డులు అర్చనని పట్టుకుని ఆపుచేస్తారు.

అర్చన రెట్టింపు బలంతో విదిలించుకుని వెను

లోపల తిరిగి జైలుకి వెళ్తాడు శర్మ. అతడు ఎంట్రా ఒకే ఉన్న టేబుల్ పక్కనే నిస్సహాయంగా కూర్చుండిపోతాడు. తలారి తాడుని చిరంజీవి మెడ చుట్టూ బిగిస్తాడు. టైము అయినట్టు మెజిస్ట్రేట్ ధర్మారావు వైపు చూస్తాడు. సరిగ్గా ఐదు కాగానే ధర్మారావు కర్చీఫుని పైకెత్తుతాడు. అది చూడగానే తలారి లివర్‌ని జరపడం మొదలుపెడతాడు. సరిగ్గా అదే సమయానికి ఫోన్ వస్తుంది. శర్మ ఎత్తుతాడు. ఆ ఫోన్ గవర్నర్ నుంచి అని, ఉరిని ఆపాలని ఉంటుందని తెలుసుకుని ఇంకేమి ఆలోచించకుండా పరిగెత్తి ఇనుప తలుపు దగ్గర నిలబడి రక్తనాళాలు తెగిపోయేలా 'ఆపండో' అని అరిచి స్పృహతప్పి పడిపోతాడు. తిరిగి స్పృహలోకి వచ్చి చిరంజీవి ఉరి రద్దయిందని తెలుసుకుని కళ్ళుమూసుకుని పడుకుని ఉండిపోతాడు.

రకరకాల కేరింతలతో ఆ హాలులో మెరిసిపోతుంది. సర్వోత్తమరావు ఇంకా హాస్పిటల్లోనే ఉంటాడు. చిరంజీవి మొహంలో గెలుపు తెచ్చిన ఆనందం కదలాడుతుంది. ఉరికి సంబంధించి కొంతమంది విలేకరులు చిరంజీవిని వివరాలు అడుగుతారు. సర్వోత్తమరావుగారి సాక్ష్యంతో కేసు కొట్టేస్తారు. ఇప్పటి వరకు బెయిల్ మీద ఉండాలి అని

ప్రాసిక్యూటర్ అంటాడు. ఇప్పుడే ఢిల్లీలో ఉరి రద్దుకోసం కదలిక మొదలైందని కూడా అంటాడు. అప్పుడికి తలవంపులు తెచ్చినందుకు క్షమాపణ అడుగుతాడు. అంతా మర్చిపొమ్మని అంటుంది. విష్ణుశర్మని అందరికీ పరిచయం చేస్తాడు. పార్టీలో చిరంజీవి సుశీల గురించి మాట్లాడటం అక్కడలో అనుమానం కలిగిస్తుంది. డాక్టరుగానో, పోలీసులుగానో జోకులు వేస్తుంటాడు చిరంజీవి. మొత్తమ్మీద ప్రొఫెసర్‌రావే చేసాడని అప్పుడే తెలుసుకుంటుంది. తను లేకపోయినా పార్టీ సాగుతుందని గ్రహించి, ముందు తప్పుకొనాయించి, తర్వాత ఓ నిర్ణయానికి వచ్చి ప్రొఫెసర్ ఇంటికి వెళుతుంది.

ప్రొఫెసర్ రావ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫోరెన్సిక్ మెడిసిన్. ప్రతి పనినీ చాలా శ్రద్ధతో, ఓర్పుతో చేస్తాడు. 'చిరంజీవి, నేను పందెం వేసుకున్నామని, డాక్టర్లు దీనికి పనికిరాదని అన్నాడని అంటుంది.' 'ఏం పందెం వేసుకున్నారని' రావ్ అడుగుతాడు. 'నీటిలో పడిన మనిషి నీళ్ళు తాగి మరణించిందా? మరణించిన తర్వాత నీళ్లలో పడిందా? అది కూడా డాక్టర్లు చెప్పలేరని అన్నాడని అంటుంది.' 'సుశీల కేసులోనే అయితే ఆ అమ్మాయి నీటిలో పడటానికి ముందే మరణించింది.

నేను రిపోర్టులో కూడా అదే రాసాను' అని అంటాడు రావు. అర్చన చాలా ప్రశాంతంగా 'సుశీల ఏడూ ఎనిమిది మధ్యన మరణించింది. అర్ధరాత్రి బావిలో పడేసేముందు గొంతు నులిమారు. అప్పటికే రిగర్ మార్టిస్ ప్రారంభమయి ఉంటే, మెడ నులిమిన గుర్తులు శరీరం మీద ఎలా పడ్డాయి' అని అడుగుతుంది. ఆ ప్రశ్నతో రావ్ నిశ్శబ్దుడవుతాడు. పోస్టుమార్టమ్ రిపోర్టు తీసి చదవమని ఇస్తాడు. అందులో 'ఇది సహజమరణం కాదని హత్య అని ధృవీకరిస్తున్నాను. మరణం సంభవించి ముప్పైఆరు గంటలయినది. మరణానికి కారణం అస్ఫిక్సియా! నీళ్ళలో పడటానికి కొన్ని గంటల ముందే మెడ నులమబడింది. అలా చంపటానికి కొద్ది ముందుగా హంతకుడు ఆమెను దారుణంగా రేప్ చేసాడని రుజువవుతూంది...'' అని ఉంటుంది. ఆ రిపోర్టు చదివి అర్చన మొహం పాలిపోతుంది.

ఇల్లు కొద్దిదూరంలో ఉండగానే గేటు దగ్గర చీకట్లో చిరంజీవి, దాంసింగ్ మాట్లాడుకోవడం చూసి కారు ఆపేస్తుంది. వాళ్ళిద్దరు ఎక్కడికి వెళుతున్నారో చూడాలని వారిని కారులో వెంబడిస్తుంది. వారి

మొదట్లో డాన్సింగ్ నిలబడగా, చిరంజీవి ఇంట్లోకి వెళతాడు. అర్జునని డాన్సింగ్ గమనించడు. అర్జున చిరంజీవి గదిలోకి అడుగుపెడుతుంది. అర్జున తన గదికి రావడం చూసి చిరంజీవి ఉలికిపడతాడు. ఆ కంగారులో అతని మాటలు తడబడతాయి. 'ఎవరైనా ఎదురుచూస్తున్నారా?' అని ఒకరితో తెలిసి చెప్పి, పరిగెత్తుతున్నట్టే బయటికి వెళతాడు. చిరంజీవి తనని చూసి దాచేసిన డైరీని తీసి చూస్తుంది. నిర్లక్ష్యంగా ఒక్కదస్తూరీతో వ్రాసిన డైరీ అది. దాన్ని పట్టుకుంటుండగా కొన్ని పేజీలు చింపి ఉండటం గమనిస్తుంది. ఆమె గదంతా పరిశీలించి చెత్త బుట్టలో ఉన్న డైరీ పేపర్లు బైటికితీసి చదువుతుంది. వాటిలో సుశీల గురించి ఉంటుంది. అది చదివి అర్జున బాధపడుతుంది. చిరంజీవి చాలా తెలివిగా ప్లాన్ వేసి సుశీలని ఉద్యోగాలకించుకున్నాడని అర్జున భావిస్తుంది. 'ఏ ఆధారాలతో దరిని తప్పించుకోవాలని చూసాడో, అంతకు రెట్టింపు ఆధారాలతో అతడిని ఉరికంబానికి ఎక్కించాలని' అర్జున నిర్ణయించుకుంటుంది.

అయిదు నిమిషాల తర్వాత వచ్చిన చిరంజీవికి గది శుభ్రంగా కనిపిస్తుంది. అర్జున లాంఛనంగా

జరిగిపోయిన విషయాలన్నిటిని గురించి తిరిగి ఆలోచిస్తుంది.
మరుసటిరోజు ఆమె సర్వోత్తమరావుని చూడటానికి హాస్పిటల్‌కి
వెళ్ళి, అతనికి జరిగిన విషయం అంతా చెప్తుంది.
ఆ రాత్రి చిరంజీవి ఫోన్ చేసి ధామేశ్వర్ (దారాసింగ్)
అనే రౌడీ శవం దగ్గరా ఉందని చెప్పాడని
సర్వోత్తమరావు అంటాడు. అతడు వెంటనే పోలీస్‌స్టేషన్‌కి
ఫోన్‌చేసి దారాసింగ్ హత్యకి ముందు రెండురోజుల నుండి
జైల్లో ఉన్నాడని తెలుసుకుని, అర్చనకి చెప్తాడు.

అర్చన హాస్పిటల్ మెట్లు దిగుతుంటే
చిరంజీవి ఎదురుపడతాడు. అర్చన అతనిని అవమానిస్తుంది.
'ఇకనుంచి పారిపో రా! లేకపోతే పిన్నికి ఫోన్ చేసి
చెప్తా' అని వెళ్ళిపోతుంది.

సాయంత్రం గాయత్రింటికి వెళ్ళి
ఓటమిపడి తెలుసుకుని అర్చన ఇంటికి వస్తాడు.
అతనిని బెదిరించి జరిగిందేమిటో చెప్పమంటుంది.
చిరంజీవి అనే అతను షాపుల దగ్గరికి అప్పుడప్పుడు
వచ్చేవాడని, ఆ రోజు రాత్రి కూడా అతడు వచ్చాడని,
ఇద్దరి మధ్య గొడవ జరిగి అరుపులు వినిపించాయని,
కొద్దిసేపటికి తర్వాత షాపుల అరుపులు ఆగిపోయాయని,

చిరంజీవి వెళ్ళిపోయి రాంసింగ్‌తో వచ్చాడని ఓబులేసు అర్జునకి చెప్తాడు. చిరంజీవి వచ్చాడని రామయ్య వచ్చి చెప్పగానే ఓబులేసుని, కర్మని పక్కగదిలో ఉండమంటుంది. సుశీల ఎప్పటి నుంచి తెలుసో నిజం చెప్పమని చిరంజీవిని అర్జున అడుగుతుంది. జరిగిన విషయమే ఆమెకి చెప్తాడు. కాని అర్జున నమ్మదు. ఈ మధ్య జరిగిన వ్యవహారాన్నంతా చూసిన ప్రత్యక్ష సాక్షిని చూపిస్తానని పక్కగది తలుపు తెరుస్తుంది. అక్కడ ఓబులేసు, కర్మ కనిపించకపోవడంతో అర్జున స్థాణువులా నిలబడిపోతుంది. తను ఏం చెప్పినా నమ్మే స్థితిలో అర్జున లేదని, ఆమెలో అనుమానం పెనుభూతమైందని, దానితో పోరాడటమే మంచిదని చెప్పి చిరంజీవి వెళ్ళిపోతాడు.

స్ఫూర్తి అర్జునలో ఎవరో అనుమానం కల్పించారని, అలా ఎవరు చేసారో కనుక్కోమని చిరంజీవికి సలహా ఇస్తాడు. కర్మని అడగమని కూడా అంటాడు. కర్మ కంటే ముందు సర్వోత్తమరావు దగ్గరికి వెళ్ళి సహాయం చేయమని కోరుతానని అంటాడు. తన నిర్దోషిత్వం బైటపడక ఉరికంబం ఎక్కితే, తల్లి

ఒక ఉత్సవంలా స్వీకరించమని స్మృతిని కోరుతాడు.
అంతవరకు రాదని ధైర్యం చెప్తాడు స్మృతి.

చిరంజీవి పురుషోత్తమరావు దగ్గరికి
వెళతాడు. ఉష్ణ ఆసాంతం చెప్పిందని, సాక్ష్యాధారాలు
కూడా చూపించింది కాబట్టి నిన్ను ఉరికంబం
ఎక్కించే వరకూ నిద్రపోనని పురుషోత్తమరావు అంటాడు.
చిరంజీవి ఉలిక్కిపడతాడు. చిరంజీవి జరిగిందేమిటో
చెప్పడానికి ప్రయత్నిస్తే పురుషోత్తమరావు వినిపించుకోడు.

చిరంజీవి కత్రుని కలుస్తాడు.
కత్రుకున్న లాకెట్టు ఉష్ణకి ఉంటే బాగుండేదని
అనుకుంటాడు. 'వాడి చివర సత్రం దగ్గర ఓబులేసు
దొరుకుతాడని కత్రు చెప్తే, చిరంజీవి రాత్రి
సత్రం దగ్గరికి వెళతాడు. చిరంజీవిని చూసి ఓబులేసు
పారిపోతాడు. ఓబులేసుని పట్టుకోవడానికి పరిగెడుతున్న
చిరంజీవికి ముసలమ్మ కనిపిస్తుంది. 'అవిడి ఇల్లిల్లు తిరిగి
పప్పులేసే ఉద్యోగమని' ఆమెతో అబద్ధాలు చెప్తాడు.
అతడు ఎవరో తెలుసుంటుంది అవ్వ. ఎలా తెలుసని
చిరంజీవి అడుగుతాడు. 'నవం సంగతి ఓబులేసుకే
కబురు పంపింది నేనే కదా!' అని అంటుంది. మరి

ఆ విషయం మొన్న వచ్చిన అమ్మాయికి ఎందుకు చెప్పలేదని అడుగుతాడు. ఆమె పక్కన ఉన్న పోలీసుని చూసి భయపడ్డాడని అంటుంది అప్పు. ఆ అమ్మాయితో జరిగింది జరిగినట్లు చెప్పడానికి అప్పు ఒప్పుకుంటుంది.

మరుసటిరోజు చిరంజీవి సాక్ష్యం చూపిస్తానని చెప్పి అర్జునని తీసుకుని ముసలమ్మ దగ్గరికి బయలుదేరుతాడు. కాని దారిలో ముసలమ్మ శవం ఎదురవుతుంది. ముసలమ్మని శవంగా చూసి చిరంజీవి నిశ్చేష్టుడవుతాడు. ఎవరో తనని వెంబడిస్తున్నారని చిరంజీవికి అనుమానం కలుగుతుంది. జరిగింది విని స్వాతి 'ముసలమ్మది మామూలు మరణమేమో' అంటాడు. అర్జున ఒక్కతా తన నిర్దోషిత్వాన్ని నమ్మాలని అనుకుంటాడు.

అర్జున సర్వోత్తమంగావుతో చిరంజీవి నిర్దోషని తన మనస్సు చెప్తుందని అంటుంది. దారాసింగ్ చిరంజీవి దగ్గరికి వచ్చి బ్లాక్‌మెయిల్ చెయ్యబోతే అతన్ని బలంగా కొట్టి పంపిస్తాడు. చిరంజీవి తనలో తనే ఆలోచిస్తున్నట్లు 'మరణాలు రోజే ఎప్పుడు జరిగింది! మరణానికి ముందు కదా!

నిన్నరాత్రి తలుపు తీసిందంటే ఎవరో తెలిసినవాడు వచ్చి ఉండాలి. ఎవరు వచ్చారో తెలియాలంటే ఆమె జీవిత చరిత్రనే ఈ ఇరవై నాలుగు గంటల్లో తవ్వితీయాలి. 'ఇదొక్కటే మార్గం' అంటాడు. చిరంజీవి తెలివితేటలని చూసి స్ఫూర్తి ఆనందిస్తాడు.

కల్పన కోర్టుకి వెళ్ళి ప్రాసిక్యూషన్ కథనం చదువుతుంది. లంగరుబొమ్మలో ఉన్న రాగిబిల్లని చూసి, అది హతురాలి గదిలో దొరికిందని తెలుసుకుంటుంది. చిరంజీవి సీతారామపురం వెళ్ళి అనాథశరణాలయంలో సుశీల గురించి ఎంక్వయిరీ చేస్తాడు. సుశీల స్నేహితురాలి అడ్రసు అడిగి తీసుకుంటాడు.

'షిప్ బ్రేకింగ్ యూనిట్' స్థాపించటం కోసం లండన్ నుండి వస్తున్న ఎమ్.డి.ని, కెప్టెన్‌ఫోర్డుని తీసుకురావడానికి విమానాశ్రయానికి వెళుతుంది కల్పన. దాదాపు రెండుగంటల చర్చ అనంతరం ఆ పరిశ్రమ విశాఖ పట్నంలో పెట్టటానికి అంగీకారం కుదురుతుంది. వెళుతూ ఫోర్డు మెడలో ఉన్న లంగరుబొమ్మలో ఉన్న రాగిబిల్లని చూసి షాక్ తింటుంది. 'నౌకాయానం చేసేవాళ్ళు సాధారణంగా దాన్ని వేసుకుంటారని' ఫోర్డు అంటాడు.

కొన్ని అధ్యాయాలు సంపాదించానని ఊర్మిళ సర్వోత్తమరావుతో అంటుంది. కొద్దిలో ఎలా ఒదుగుతారో ఊహించి ఇద్దరూ ఇలా వాదించుకుంటారు. 'సుశీలని కలుసుకోమని ఉత్తరంలో వ్రాసి ఉన్నారేమో' చిరంజీవి లేనట్టే ఉన్నాడని, చిరంజీవి డైరీలో వ్రాసుకున్నది కూడా ఒక నెలరోజుల ముందుదని' ఊర్మిళ అంటుంది. రాగిణి గురించి కూడా చెప్తుతుంది. ఈ అధ్యాయాలని వాడితే చిరంజీవికి బెయిల్ తప్పకుండా దొరుకుతుందని అంటాడు.

చిరంజీవి, స్వాతి సుశీల స్నేహితురాలి దగ్గరికి వెళతారు. 'సుశీలకి ఈ ప్రపంచం అంటే అసహ్యమని, ఆమె తల్లిని ఎవరో చంపేశారని ఆమె నమ్మకమని' స్నేహితురాలు అంటుంది. 'ఒకసారి తండ్రి పారిపోయాడని, తల్లిని మోసంచేశాడని' సుశీల చెప్పిందని కూడా అంటుంది. 'సుశీల చాలాను, ముసలమ్మ కాపాడిందని, హోటలాంటిదే ఆమె దగ్గర దొరకొచ్చని' ఆమె సలహా ఇస్తుంది. స్వాతిని కొద్దికి తమ్ముని చెప్పి, చిరంజీవి ముసలమ్మ ఇంటికి బయలుదేరుతాడు.

ఊర్మిళ చిరంజీవి గురించి ఆలోచిస్తుంది.

అతను నిష్క్రమిస్తే ఒక ఆమె మనసు చెప్తోంది. కొంత సేపు గదంతా చీకటవుతుంది. ఆమెని ఎవరో గమనిస్తున్నట్టు భావిస్తుంది. సెక్రెటరీ ఫోన్ చేసి చిరంజీవి కోర్టుకి రాలేదని చెప్పారు.

చిరంజీవి సుశీల గదికి వెళతాడు. గది తలుపులని గట్టిగా లాగగానే గడియ ఊడి వస్తుంది. గడియ విరుగుతున్న చప్పుడు విని ఫకీరు మెల్లగా మారుతుంటాడు. గదిలో ట్రంకుపెట్టె, బల్ల తప్ప ఇంకేమీ ఉండవు. అతను మోకాళ్ళ మీద కూర్చుని ట్రంకుపెట్టె తెరుస్తాడు. పెట్టె తెరుచుకున్న చప్పుడులో వెనుక తెరుచుకున్న తలుపు చప్పుడు వినిపించలేదు. లోపలికి వచ్చిన వ్యక్తి చేతిలో ఇనుపరాడ్ ఉంటుంది. పెట్టెలో ఒక పాతఫోటో దొరుకుతుంది. దాన్ని వెలుతురులో చూద్దామనుకుని వెనుతిరగబోతూ, వెనుక ఎవరో నిల్చున్న భావన కలిగి చప్పున పక్కకి వంగుతాడు. ఆ భావన అతడిని రక్షించింది. సగం పెట్టెకి తగులుతుంది. చిరంజీవి వెనకున్న ఓబులేసుని చూసి నిర్విణ్ణుడవుతాడు. కాని మునుపటిలా భయపడడు. కాని ఓబులేసులోని పగని చూసి ఆశ్చర్యపోతాడు. రెండు నిమిషాల పోరా

పోటు తర్వాత ఓబులేసు చెలిరించి సవపాడి లాగాని,
ఆతడిని లాగతీసుకుని పక్షునకి అబద్ధం ఎందుకు
చెప్పావని అడుగుతాడు. నిజం చెప్పేవరకి వదిలి
పెట్టనని బెదిరిస్తాడు. దాదా ఆరోజు పోలీస్‌స్టేషన్లో
లేడని, బైట అరుగుమీద పడుకుని ఉండగా
తెల్లవారుచి కేకే వినిపించిందని, దాదా తనయ్యోనే
ఉన్నాడని, ఇంకా శవం దొరకలేదా? అని దాదా అడిగాడని,
ఇద్దరం వెళ్ళి శవం చూసామని, ముసలమ్మకి వెళ్ళి
చెప్పమన్నాడని, మునిసిపాలిటీవాళ్ళు వచ్చి శవాన్ని తీసుకు
పోయి ఏర్పాట్లు చేస్తానని దాదా చెప్పాడనీ, తర్వాత
ఏమైందీ తనకి తెలవదని ఓబులేసు చిరంజీవి
ప్రశ్నలకి సమాధానమిస్తాడు. సుశీల మరణం సంగతి
ఓబులేసుకి తెలవడానికి దాదాపింగే ఎందుకు ప్రయత్నించాడా
అని చిరంజీవి ఆలోచిస్తుంటాడు. సుశీల చావుకి
నాలుగురోజులముందు ఒక పెద్దమనిషి వచ్చాడని
ఓబులేసు చెబుతాడు. చిరంజీవి ఓబులేసుని తన
గదికి పిలమంటాడు. ఓబులేసు భయపడి రానంటాడు.
కింటమంటాడు. ఓబులేసు కాలికింద విరిగిన ఫోటోలో
ఉన్న మనిషిని గుర్తుపట్టి చిరంజీవి మొహం పాలిపోతుంది.

చిరంజీవిలో వచ్చిన మార్పుని చూసి ఓబులేసు వంక ఫోటోని చూసి 'ఇతనేనా ఒప్పుకున్నుందని' అడుగుతాడు. ఫోటోలో సుశీల తల్లి పక్కన ఉన్న వ్యక్తి సర్వోత్తమరావు. చిరంజీవికి రహస్యమంతా పొగమంచు విడినట్లు విడిపోసాగింది. ఈ కేసులో అతనే ఎందుకు ఇరికించడానికి ప్రయత్నిస్తున్నాడు?, ఎందుకు అర్జునని దారుణంగా భయపెట్టడానికి ప్రయత్నిస్తాడు? అనే విషయాలు మాత్రం చిరంజీవికి అర్థం కాకుండానే మిగిలిపోయాయి.

గదిబైట ఎవరో ఉన్నారనే అనుమానం రాగానే అర్జున వెంటనే తలుపు వేసుకుంటుంది. ఆమె టి.వి. చూస్తున్నా మనసంతా బైటే ఉంటుంది. సర్వోత్తమరావు నుండి ఫోన్ వస్తుంది. టి.వి.ని చూస్తూ చప్పున వార్తాదశం ఆపుచేస్తుంది. టి.వి.లో చార్లీచాప్లిన్ మంచుకొండల మీదనుంచి దిగుతాడు. అతడి నటన చూసి 'సుశీలని లేపేసింది దారాసింగ్' అని గుర్తిస్తుంది. అదే విషయాన్ని సర్వోత్తమరావుకి కూడా చెప్తుంది. అర్జునని హాల్లో కూర్చుమని సలహా ఇస్తాడు.

షాపులోకి వెలుతురావడంతో ఆఫీసంతా నిశ్శబ్దంగా ఉంటుంది. సర్వోత్తమరావు ఇంక నిర్ణయానికి వచ్చి ఫోన్ చేస్తాడు. ప్రశాంతక్కా మేనకోడలు ఎక్కడివి కావని అనుకుంటాడు. హాల్లో కూర్చున్న అర్చన ఫోన్ రావడంతో పైకి వెళుతుంది. బయట నిలబడి ఆ ఫోన్ సంకేతం కోసం ఇప్పటి వరకూ చూస్తున్న [illegible] దారాసింగ్ లోపలికి ప్రవేశించి పైకి వెళ్తాడు. అర్చన దారాసింగ్‌ని చూసి నిశ్చేష్టురాలై ఏడవాలన్న ధ్యాసని కూడా మర్చిపోతుంది. తనకి కూడా సరిత గతే పట్టబోతుందా అని అనుకుంటుంది. ఆమె బాత్‌రూమ్‌లోకి వెళ్ళి దాక్కుంటుంది. దారాసింగ్ తలుపు నెట్టుని ఊడదీస్తాడు. చివరికొక్కసారి ఊడదీసేటప్పుడు అర్చన దృష్టి యిన్‌స్టంట్ ఎలక్ట్రిక్ హీటర్ మీద పడుతుంది. ఆమె గబుక్కున ఆన్ చేసి ఫ్లెక్సిబుల్ షవర్‌ని పట్టుకుని నిలబడుతుంది. దారాసింగ్ లోపలికి ప్రవేశిస్తాడు. వెంటనే అర్చన పంపు తిప్పుతుంది, కాని చల్లటి నీరు దారాసింగ్ మొహం మీద పడుతుంది. చల్లటి నీరు పడటంలో రెండడుగులు ముందుకు వేస్తాడు.

ప్రవహించి ఒక్కసారిగా పొడిబారు బయటికి వచ్చి దాంతోసింకే కళ్ళనీ రెప్పలనీ కాలుస్తుంది. ఒంటి చర్మం ఎర్రగా మారి మొహం మొదటుంచి ఆవిర్లు వస్తాయి. దాంతోసింకే వేడి భరించలేక అర్లుకుంటాడు. ఒక్కన బయటికి పరిగెత్తబోతుంటే ఫోన్ వస్తుంది. దాంతోసింకే స్పృహ తప్పుతున్నా కూడా ఒక్కనలో భయం తగ్గదు. ఫోన్ సర్వోత్తమరావు చేస్తాడు. ఒక్కానాలోని రివాల్వర్ తీసుకుని వెంటనే తమ్ముని ఫ్యాక్టరీనుండి సర్వోత్తమరావు ఫోన్ చేస్తాడు.

ఒక్కన కిందికి దిగుతుండగా రామయ్య, రంగమ్మలు ఎదురుపడతారు. వారిని కూడా అనుమానిస్తున్న ఒక్కన భయంతో బయటికి పరిగెత్తి కారుని స్టార్టుచేసి పోనిస్తుంది. ఒప్పుడో వస్తున్న చిరంజీవిని చూడదు.

ఒక్కన ఫ్యాక్టరీకి వెళుతుంది. రివాల్వర్ సర్వోత్తమరావుకి ఇచ్చేస్తుంది. సర్వోత్తమరావు మొహం భావరహితంగా ఉంటుంది. పెంచుకున్న పూలమొక్కని పెరికేయవలసి వచ్చినప్పుడు మనిషిపడే బాధలాంటిది సర్వోత్తమరావు మొఖంలో కనిపిస్తుంది. కాని ఒది

బిగ్రాగం మాత్రమే. 'ఇంట్లో ఉన్న కళ్ళను తీసేవని చెప్పుతున్న మామయ్యని చూసి జాలే తోంటుంది అర్చన. 'సుశీల నాకూతురు. నా భవిష్యత్తుకి అడ్డుగా నిలిచి ఉంటదని సుశీల తల్లిని హత్యచేసాను,' అని సర్వోత్తమరావు నిజస్వరూపాన్ని బయటపెడతాడు.

అర్చన ఇంట్లోంచి కేకలు వినిపించి బయటకు వెళ్ళబోతున్న చిరంజీవి తిరిగి లోపలికి పరిగెడతాడు. బాత్‌రూమ్‌లో రాంసింగ్ శవాన్ని చూసి జరిగింది అర్థంచేసుకుని ఆలస్యం చేయకుండా స్టేషన్‌కి బయలుదేరుతాడు చిరంజీవి.

'రాంసింగ్ సుశీలని రేప్ చేసాడని నువ్వు తెలుసుకున్నావు. ఈ రహస్యం ఇలాగే ఉండాలంటే నిన్ను చంపెయ్యాలి' అని సర్వోత్తమరావు అనడం విని చిరంజీవి ఉలిక్కిపడతాడు. అక్కడి పరిస్థితి తాను ఊహించినట్టు లేదని గ్రహిస్తాడు. సత్యం బుట్టలోకి యూకమని అర్చనని బంధించేస్తాడు సర్వోత్తమరావు. అప్పుడే చిరంజీవి సత్యం మధ్యలోకి వస్తాడు. 'సుశీల నాకూతురని' చిరంజీవికి చెప్తాడు. ఈ విషయం తనకే కాక తన స్నేహితులకి

కూడా తెలుసని, అతడు పోలీస్‌స్టేషన్‌లో జరిగింది చెప్పేయుండాల్సిన చిరంజీవి అడగా విని సర్వోత్తమరావు ఆశ్చర్యపోతాడు. డాక్టర్లు మెడిసిన్ ఇచ్చేదో కలుసుకున్నారని అర్జున హింట్ ఇస్తుంది. చిరంజీవి కన్వేయర్‌బెల్ట్ స్విచ్‌ని ఆన్ చేస్తాడు. సర్వోత్తమరావు బెల్టుకి వేళ్ళాడుతూ పైకి వెళ్ళసాగాడు. ఇక తన పని ముగిసిపోయిందని గ్రహించి చిరంజీవికి ఆపరేషన్ గది వదిలాడు. ఇప్పుడు అర్జున కళ్ళలో కనిపిస్తున్న ఆర్తిని, ప్రేమని, నిస్సహాయతని చూసి రివాల్వర్ వదిలేస్తాడు. ఆ రివాల్వర్‌తోపాటు అతడు సస్పెన్స్‌లోకి జారిపోతాడు. ప్రాణ భయమూ, చావు ధైర్యమూ ఇచ్చిన బలంతో చిరంజీవి ఇచ్చిన చేయందుకుంటాడు. అప్పటికే అతనికి నడుం వరకు కాలిపోయింది.

హాస్పిటల్‌లో తెలివి వచ్చిన సర్వోత్తమరావు జరిగిన అన్ని విషయాలు అర్జునకి చెప్తాడు. అతని మాటలు విని అర్జున ఆశ్చర్యంగా కూర్చుండిపోయింది. సర్వోత్తమరావుని ఆపరేషన్‌కి తీసుకుని పోతారు. సర్వోత్తమరావు బ్రతకాలని చిరంజీవి, చచ్చిపోవాలని అర్జున కోరుకుంటారు. అర్జున కోరిక ఫలించి సర్వోత్తమరావు చనిపోతాడు.

## ఇతివృత్తంలోని పోలికలు, వైరుధ్యాలు:

స్థూలదృష్టికి రెండు నవలలు ఇతివృత్తంలోకాని, శిల్పంలోకాని అనుసరణ కనిపించదు. అయితే బ్లడ్‌లైన్‌లోని అసలైన ప్రధానాంశం ఎలిజబెత్ మొదటి నుంచీ తన శ్రేయోభిలాషిగా నమ్మిన రైస్ ఆమెని హత్య చెయ్యాలని ప్రయత్నిస్తున్న హంతకుడు కావడం. తెలుగు నవలలోనూ అలాగే మొదటి నుంచీ తన శ్రేయోభిలాషిగా, తనకున్న ఏకైక రక్తబంధువుగా, మిత్రుడులన్నీదుగా ఉన్న సర్వోత్తముడే హంతకుడుగా తేలడం. సామాన్యాంశాలుగా కనిపిస్తాయి. అయితే ఇంచుమించుగా ప్రతి ఉపరాధక పరిశోధనలోనూ మొదటి నుంచీ తనకి హితైషిగా విశ్వాయితంగా కనిపించిన వ్యక్తి అపరాధి కావడం మామూలే. అంతమాత్రాన తెలుగు నవల అనుసరణ నవల అనలేం. కానీ కొన్ని కొన్ని సన్నివేశాలలో అనుసరణ కొట్టొచ్చినట్టుగా కనిపిస్తున్నది.

1. 'బ్లడ్‌లైన్' నవలలో మొట్టమొదటిసారి ఎలిజబెత్‌పై హత్యా ప్రయత్నంలో లిఫ్టు బ్రేకులు తొలగించిన సంఘటన.
'అభిలాష' నవలలో ప్రెసిడెంట్‌ని కలవడానికి వెళుతున్న కారు యాక్సిడెంట్‌కి పై ఇంగ్లీషు నవలా సంఘటన అనుసరణ.

అయితే 'బ్లడ్‌లైన్' నవలలో లిఫ్టు బ్రేకులు ఎవరు తొలగించారో, అది యాక్సిడెంట్‌గా కనపడటానికి ఎవరు

ప్రయత్నించారో ఆ వివరాలన్నీ ఉన్నాయి.

'అభిలాష'లో కూడా సర్వోత్తమరావు ఆక్సిడెంట్‌లా కల్పించాడు, కాని ఎలా తప్పించుకున్నాడో ఆ వివరాలు ఇవ్వలేదు.

2. ఆంగ్ల నవలలో రెండో భార్య చేసేటట్లు బాధిస్తుంటే తప్పించు కోవడం కోసం ఇవే చాలా కష్టపడతాడు.

సర్వోత్తమరావు తన మొదటి భార్య, సుశీల తల్లి బాధిస్తుంటే తప్పించుకోవడానికి కామేశి హత్య చేస్తాడు.

3. ఆంగ్లనవలలో ప్రధానాంశం బాధ్యగా ఉన్న స్త్రీల మెడచుట్టూ రెడ్‌రిబ్బన్ ఉన్న స్త్రీల హత్యపరంపర.

తెలుగు నవలలో ప్రధానాంశం మానభంగం తర్వాత సుశీల హత్య.

4. నవల చిట్టచివర ప్రాణభయంతో ఎలిజబెత్ ఎంతో ఆరాటాన్ని అనుభవిస్తుంది.

'అభిలాష'లో కూడా నవలాంతంలో అర్చన ప్రాణభయంతో ఆరాటాన్ని అనుభవించడం పూర్తిగా ఆంగ్లనవల అనుసరణాలే.

5. ఆంగ్లనవలాంతంలో ఎలెక్ ప్రేమగా ఆహ్వానిస్తాడు.

తెలుగు నవలాంతంలో కూడా సత్యవిక్రమరావే రక్షకుడిలా తన దగ్గరకు రమ్మని మేనకోడలిని ఆహ్వానిస్తాడు.

6. ఎంతటి అనుమానాలు వున్నా కూడా ఎలిజబెత్ క్లైవ్ నిర్దోషి కావచ్చునని ఆశిస్తూనే ఉంటుంది. అది ఆమెకి క్లైవ్ పట్లగల ప్రేమకు చిహ్నం.
ఇలాగే అర్జునకు కూడా చిరంజీవిని అనుమానించే సంఘటనలు ఎన్ని వస్తున్నా అతడు నిర్దోషి కావచ్చునని ఆశిస్తూ వస్తుంది.

7. ఎలిజబెత్‌కి మరణం ఆసన్నమైనదని అనుకున్నప్పుడు ఆమె ముత్తాత సామ్యుల్ గొంతు అంతరాంతరాలలో వినిపించినట్లు అనిపిస్తుంది. ఆ కంఠస్వరం ఆలంబనతో మహాబలాన్ని పుంజుకుంటుంది.
చిరంజీవికి కూడా మృత్యువు ఆసన్నమైనదని అనుకుంటున్నప్పుడు నిష్కారణంగా ఉరిశిక్షపాలైన తండ్రిగొంతు అంతరాంతరాలలో వినిపించినట్లయి జారిపోతున్న మనోనిబ్బరాన్ని నిలుపుకోగలుగుతాడు.

ఇన్నింత పోలికలైన సన్నివేశాలతోనూ,
పలు సన్నివేశాలలోను ప్రస్ఫుటమైన అనుసరణ కనిపిస్తున్నా

ఇంగ్లీ నవలలో ఉన్న చిన్న అశ్లీలాంశాలే కాదు. ఇంగ్లీ నవలలో ప్రవేశపెట్టబడిన నాలుగు పాత్రలకి ( Ivo, Charles, Walther, Alec ) పాప మరణించేవారికి డబ్బుతో ఎంతటి ప్రాణాంతకమైన అవసరం ఉందో రచయిత చిత్రించాడు. ఆ పాత్రలలో మానవత్వం ఉంది. ఏ బలహీనతల కారణంగానో తప్పనిసరిగా డబ్బు చెల్లించవలసిన ఉచ్చుల్లో ఇరుక్కోవడం వల్ల వాళ్ళు డబ్బుకోసం అన్యాయానికి తలపడినట్లు రచయిత చిత్రించి ఆ పాత్రలకు న్యాయాన్ని చేకూర్చారు.

అలాగే టెస్ సహజంగా ఎంత సాధు స్వభావురాలో, ఎంతటి మర్యాదస్తురాలో, సమాజంలో ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నాదో చూపించి అలాంటివారికి చీకటి లోకపు నాయకుల నుండి బెదిరింపులు ఎదురయితే ఎంతటి నిస్సహాయతనూ చూపించి, ఎలాంటి విపత్కర పరిస్థితిలో గత్యంతరం లేక పాపం హత్యనైనా, ఎటువంటి హత్యనైనా పూనుకుంటారో చిత్రించి ఆ పాత్రకు న్యాయం చేకూర్చాడు రచయిత.

[illegible] నవలలో ఇంతటి సంఘర్షణ ఏ పాత్రలోనూ కాదు. కేవలం సంఘటనల మార్పుతో నవల ముందుకు నడుస్తుంది.

థ్రిల్లైన నవలలో నాయకుడైన క్లైవ్‌ని కూడా పాఠకులు అనుమానించడానికి తగిన వాతావరణం రచయిత కల్పించాడు. కానీ చిరంజీవిని పాఠకులు అనుమానించేటంత బలమైన సన్నివేశాలేవీ అధ్యాయంలో లేవు.

చిరంజీవి తాను చెప్పుకొంద ప్లీడర్‌నని చెప్పుకున్నాడు. అంతగా సంపాదన లేనివాడని కూడా సూచన ఉంది. అలాంటి వాడిదగ్గరికి సుశీల ఎందుకు వస్తుంది. సర్వోత్తమరావులాంటివారిని ఎదుర్కోవడానికి ఎలాంటి లాయర్ని ఎన్నుకోవాలి.

సుశీల దగ్గర తగిన ఆధారాలు ఉంటే లాయరే అక్కర్లేదు. ఏ ప్రెస్‌ని కలుసుకున్నా పత్రికాప్రపంచమే న్యాయాన్ని చేకూర్చేది. ఆమె దగ్గర తగిన ఆధారాలు లేకపోతే సర్వోత్తమరావు సర్వోత్తమరావు సుశీలని చంపించే ప్రయత్నం చేయవలసిన అవసరమే ఉండేది కాదేమో! ఎంతో తెలివిగా హత్యలు చేసిన, చేయించిన క్రిమినల్ లాయర్ సర్వోత్తమరావు సుశీల తల్లితో కలిసి తీయించుకున్న ఫోటోను సుశీల ఇంట్లో వదులుతాడా? హత్య జరిగిన ఎంతో కాలానికి చిరంజీవికి ఆ ఫోటో సుశీల ఇంట్లో

ధారకత్వం విస్తారంగా ఉంది.

నాయకుడిగా చిరంజీవి సాధించింది నవలలో చాలా తక్కువ. అర్చన తెలివితేటలు గురించి రచయిత పదే పదే ప్రశంసించినా, ఆమె తెలివిని నిరూపించే సంఘటనగ చిరంజీవి ఉరిని ఆపుచేయడం తప్ప మరేదీ కనిపించదు.

ఉరిశిక్ష రద్దుచేయడం ధ్యేయంగా అభిలాష నవల ప్రారంభమయింది. కానీ ఉరిశిక్ష రద్దుకోసం చిరంజీవి కానీ అర్చన కానీ చేసిన ప్రయత్నాలు ఏమిటి, ఎదురైన ఇబ్బందులు ఏమిటి సాధించిన ఫలితం ఏమిటి ఆ వివరాలు తెలియచేయలేదు.

ఇంగ్లీషునవలలో నాయకుడు అట్టడుగు వర్గాల్లోంచి పట్టుదలతో, స్వయంకృషితో, మెట్టు తర్వాత మెట్టుగా పైకి వచ్చాడు. అభిలాష నవలలో నాయకుడు ఏ వర్గానికి చెందినవాడో స్పష్టంగాదు. అతడు ఎలా పెరిగాడో ఆ వివరాలు కూడా లేవు.

చిరంజీవి వ్యక్తిగా ఏమి సాధించాడో, నైతికంగాని, ఆర్థికంగాని ఎదగడానికి ఏ విధంగా ప్రయత్నించాడో మనకి తెలవదు. నవల మొదట్లో అతడు అర్చనని పాటలకి

ఆహ్వానించి బిల్లు చెల్లించడానికి డబ్బుల్లేక ఇబ్బందిపడ్డారు. నవల ముగింపులో ఆతడు అర్జునని డిన్నర్కి ఆహ్వానిస్తే ఈమె బిల్లు ఎవరు చెల్లిస్తారు? అని అనిపిస్తుంది. ఈ మాటలు ఆతనిలో రోషాన్ని రగిలించకపోవడం ఆశ్చర్యం.

నవల మొదట్లో చిరంజీవి చెట్టుకింద ప్లీడరు. నవల చివర్లో ఆతడు అర్జున ఇంట ఉన్న చెట్టుక్రింద ప్లీడరు. ఇంతకంటే ఆతడు సాధించిందిలేదు. ఏమైనా నవలలో ఆద్యంతమూ కుతూహలం (సస్పెన్స్) పోషించబడింది. ఈ సస్పెన్స్కి ఆధారం పూల మాటే. అసలైన ఆంగ్లనవల అనుసరణని నిరూపించడం జరిగింది.

రంగమ్మ, రంగయ్య, వైరాగి పాత్రలు ఏ ప్రయోజనాన్ని నిరూపించాయో అర్థం కాలేదు. వాటికి స్పష్టత లేదు. అలాగే పోలీసు ఇన్స్పెక్టరు పాత్రకు కూడా న్యాయం జరిగినట్టు లేదు. రెండుసార్లు కనపడటం తప్ప ఒక పోలీసాఫీసరుగా నవలలో సాధించినది ఏమీ లేదు.

ఒకే చిన్నతనం నుంచి ఎలాంబబెల్లని పెళ్ళి ప్రేమతో లాలించాడు. కాబట్టి తెలిసి ఉన్న ఆమె కళ్ళని చూసి పిస్టలతో కాల్చలేకపోయాడు.

'ఒకేలాభం'లో సర్వోత్తమరావు విషయంలోను

రచయిత "-----. తను ఆప్యాయంగా పెంచుకున్న ఒక పూల మొక్కని నిర్దాక్షిణ్యంగా పెకెయ్యవలసి వచ్చినప్పుడు మనిషి పడే బాధలాటిది ----" (అభిలాష: 261) కలిగించిన ఉంటారు.
"----- అర్చన చూపు ఉత్తరిని నిలబెట్టేసింది. ఆ కళ్ళు చెలగా.... ఆర్ద్రగా - -----" (అభిలాష: 269) చూసినప్పుడు సర్వోత్తమరావు చాతిలో పిస్టల్ జారిపోయింది అని కూడా ఉంటారు. కాని సర్వోత్తమరావు అర్చనని పితృప్రేమతో చూడలేదు. ఆమెపట్ల ఉతనికి కామభావన మాత్రమే ఉంది. కామభావనలో నిష్కల్మషమైన ప్రేమభావనకు స్థానం లేదు. ఇక్కడ పాత్రపోషణ దెబ్బతింది. ఈ సందర్భంలో తప్ప అర్చనపట్ల సర్వోత్తమరావుకి గల వాత్సల్యాన్ని ఇంక ఎక్కడా చూపించలేదు రచయిత.

మొత్తం మీద 'అభిలాష' జీవం ఉన్న శైలితో ఆసాంతం చదివించే థ్రిల్లర్, అనుసరణ నవల.

తెలుగు నవల 'అభిలాష', ఆంగ్ల నవల 'బ్లడ్‌లైన్'ని అనుసరించిందనడానికి నిదర్శనగా కనిపిస్తున్న ఈ క్రింది వాక్యాలను గమనించండి.-

(1). నాయకుడి పట్ల తన నమ్మకం తప్పుతుందని కథానాయిక బాధపడిన సందర్భంలోని వాక్యాలు :

"- - - - - - And how she had trusted him! How she had believed in his kindness and his gentleness and his love! - - - - - - -" (బ్లడ్‌లైన్ : 386)

"- - - - - పైకి కనపడేదంతా నిజం కాదని నా జీవితం నాకు చిన్నప్పుడే పాఠం చెప్పింది. కానీ ఇన్నాళ్ళకి ఆది ఉపన్యాసాన్ని నిరూపించటానికి నువ్వే కనిపించేవనుకున్నాను....... నా చుట్టూ పైకి ఒకరకంగా, లోపల వేరొకరకంగా ప్రవర్తించే వ్యక్తులతో విసిగిపోయిన నేను – నీపట్ల అందుకే వెంటనే ఆకర్షితురాలినయ్యాను. కానీ, నువ్వే నన్ను మోసం చేశావ్, బ్రూటస్." (అభిలాష: 88)

②. కారు బ్రేకులు పాడయ్యి కారు కొండ దిగువ లోయలోకి దొర్లిన సంఘటనలోని వాక్యాలు రెండు నవలల్లోనూ ఇంచుమించు ఒక మాదిరిగానే ఉన్నాయి.

"- - - - - At the bottom of the driveway she turned right, on the narrow mountain road that led to the little village of Cala di Volpe below.
- - - - - - - - - - - - - - - - - - - -

The car was approaching a sharp curve. Automatically, Elizabeth put her foot on the brakes to slow the jeep down.

The brakes were dead.

- - - - - - . . - - - - - . . . . she pressed down on the brake again. They were useless."

"- - - - - - - - - - - - - - - - - - - - - - . . . . .

the jeep was beginning to skid out of control on the wet surface, and Elizabeth fought to keep the wheels on the road. - - - .

- - - . . . ."

"She was getting closer and closer to the brink now, moving too fast to jump from the jeep. The edge of the cliff was just ahead of her, the sea hundreds of feet below. As the jeep hurtled towards the edge, it went into wild skid, and the last thing Elizabeth remembered was a tree looming up in front of her and then an

explosion that seemed to fill the universe".
(బ్లడ్‌లైన్ : 216, 217, 219)

"ఇప్పుడు ప్రారంభమయింది వర్షం. ఉన్నట్టుండి గాలి కూడా విశృంఖలమైంది. - - - - . కుంభవృష్టి మొదలైంది. రాష్ట్రపతి వుంటున్న విశ్రాంతి గృహం నాలుగు కిలోమీటర్ల దూరం వుంటుంది. లాసన్స్ హిల్స్ మీదుగా చుట్టి వెళ్ళాలి. - - - - - - - - - - - - - - - - - ...

కారు పల్లంలోకి దిగటం ప్రారంభమయింది. ఎదురుగా ఇంకో లారీ వస్తోంది. కారు పక్కకి తీసి, లారీ వెళ్ళిపోగానే తిరిగి రోడ్డు మీదికి తీసుకురావటానికి ప్రయత్నించాడు. ఎదురుగా పెద్ద గుంట కనపడింది. బ్రేక్ మీద కాలు వేసేడు. కారు వేగం తగ్గలేదు. బ్రేక్ ఫెయిలయిందని అర్థం అయింది. టపటపా కాలితో నొక్కేడు. కానీ లాభం లేకపోయింది. కారు వేగం హెచ్చింది. గుంట దగ్గరవుతూంది. కారు పక్కకి తిప్పేడు, మరింత ఎడమకి.

కిందంతా లోయ.

చక్రం జారటం మాత్రమే తెలిసింది. - - - - - ...

- కారు లోయలోకి దొర్లుకుంటూ వెళ్ళిపోయింది. - - - - - ...
ఐదు నిముషాల తరువాత ఒక్కటే పెద్ద విస్ఫోటనం

ఉరికింది. ------" (కన్నీళ్ళు: 99,100,101)

③. కథానాయకుడు దోషి అని తెలిసాక కూడా అతని ఆలోచనలకు దూరం కాలేని స్థితిలో ఉన్న కథానాయిక మనోభావాలు:

"------. For the first time now, Elizabeth admitted to herself that even during the telephone conversation with Alec she had felt that there might be some mistake, some explanation, that Rhys must be innocent. Even while she was fleeing, she had held on to the thought that he could not have done all those terrible things, that he could not have killed her father and then made love to her and tried to kill her.--------."

(బ్లడ్‌లైన్ : 388)

"అద్దాల కిటికీ దగ్గర నిలబడి బైటకు చూస్తోంది. ఆమె మనసెక్కడ లేదు. చిరంజీవి చుట్టూ ఉంది. అతనికి ఇంత స్నేహితులుండగా, ఆమె పట్ల అతడు ఘోరమైన నేరం చేసాడనా తెలిసి కూడా అతడి ఆలోచనల నుండి ఆమె

తప్పించుకోలేక పోయింది అంటే, బహుశా ప్రేమికుడి తప్పులన్నీ ప్రేమ సిమెంట్ చేస్తుంది కాబోలు."

(అభిలాష : 101-102)

④ కథానాయకుడు ప్రాణభయంతో కొట్లాడుతున్నాడని భావపడుతున్న కథానాయిక మనోభావాలు:

"- - - - - And it become Rhys voice she was hearing, crying out for her, begging her to help him. she could not stand it. - - - - -" (బ్లూహెవెన్ : 391)

"- తన కళ్ళముందు నవ్వుతూ తిరిగినవాడు- హుషారుగా మాట్లాడినవాడు- ఇంకో రెండు మూడు రోజుల్లో ఈ లోకం నుంచి నిష్క్రమించబోతున్నాడన్న నిజాన్ని ఆమె భరించలేక పోతున్నది. - - - - -" (అభిలాష: 93)

⑤. గదిలో ఒంటరితనంతో భయపడుతున్న కథానాయిక మనోభావాలు.

" She was alone.

- - - - - - - ... she walked to the front door and opened it and looked outside.

Noone was there. only the black

night and the screaming wind. with a growing feeling of fear, Elizabeth turned and made her way back to the study ... - - - - - - she picked up the telephone, and the line was dead.

It was at that instant that all the lights went out." (బ్లడ్‌లైన్ : 392)

" గదిలో నిశ్శబ్దం భయపెడుతుంది.

కరెంటు పోయినట్టుంది, ఎవరో కంటిపాపలకే పని చెయ్యనీటం లేదు. ఉన్నట్టుండి ఆ గదిలో కూర్పోల వ్యాపించినట్టుయింది.

హఠాత్తుగా ఆమె వెన్ను ఒక్కసారి జలదరించినట్టుయింది.

ఆ గదిలో ఎవరో పొంచివున్నట్టు - ఆమెను అనుక్షణం గమనిస్తున్నట్టు భావన. ఆమె గదిలోంచి బైటికొచ్చింది. వరండాలో వెలుతురు లేదు. క్రింద హాలుకూడా నిశ్శబ్దంగా ఉంది." (ఒంటరాణి : 237)

⑥ మృత్యువు సమీపానికి వచ్చినప్పుడు కథానాయిక మనోభావాలు:

"- - - - - . she turned and headed for the hallway, feeling her way by instinct. - - -."

"The dark was Elizabeth's ally now, concealing

her from her killer. - - - ..” (బ్లడ్‌లైన్ : 397, 398)

“ తీర్చిన చిత్రాన్ని చూస్తూ వున్నదన్న మాటేకానీ ఆమె మనసంతా తెలిసిన లోయల అవతల వైపే వున్నది. ఓ మనిషి తనకోసం ఎదురుచూస్తున్నట్టు ఆమెకి అనిపిస్తోంది.”

“- - - - - - - . మృత్యువు చాలా సమీపానికి వస్తున్నట్టు సిక్స్త్ సెన్స్ చెబుతోంది. - - - ..” (అభిలాష : 249)

⑦. మృత్యువు సమీపంలోకి వచ్చినప్పుడు ప్రతినాయకుల మనోభావాలు.

“- - - - Alec paid no attention. He was watching Elizabeth, his eyes filled with pain. - - - -”

“- - - - -, and it was a mask of death, his eyes unseeing. - - - -” (బ్లడ్‌లైన్ : 405, 406)

“అతడు ఆగి, నెమ్మదిగా వెనుదిరిగి మేనకోడలి మొహంలోకి సూటిగా చూశాడు. తను ఆప్యాయంగా పెంచుకున్న ఒక పూలమొక్కని నిర్దాక్షిణ్యంగా పీకెయ్యవలసి వచ్చినప్పుడు మనిషి పడే బాధ లాంటిది అతని మొహంలో క్షణంసేపు కదలాడింది. - - - - ..”

“- - - - - - . స్పృహ కోల్పోతున్న సర్వోత్తమరావు ప్రాణభయమూ-చావు ధైర్యమూ ఇచ్చిన బలంతో ఆ రాడ్‌ని పట్టుకున్నాడు.”

(అభిలాష: ౨౬౧, ౨౬౯).

౮. పై వాక్యాలన్నీ యండమూరి వీరేంద్రనాథ్‌గారి 'అభిలాష'ను అపరాధ నవలగా నిరూపిస్తున్నాయి.

# ప్రకరణం - ఆరు

## ఆంగ్లసాహిత్య ప్రభావంతో తెలుగు నవలా సాహిత్యంలో వచ్చిన విభిన్న ధోరణులు

## ఆంగ్ల సాహిత్య ధోరణుల అనుసరణ

తెలుగు నవలల్లో శిల్పం ఆంగ్లసాహిత్య ధోరణుల ప్రభావానికి లోనయ్యింది. ఆంగ్ల సాహిత్యంలో వచ్చిన ధోరణులను పరిశీలిస్తే ఆయా ధోరణులను అనుసరిస్తూ తెలుగులో వచ్చిన నవలలను పరిశీలించటం సులభమవుతుంది.

పాశ్చాత్య ధోరణుల ప్రభావానికిలోనయి వాటిని అనుసరిస్తూ రచనలు తెలుగుసాహిత్యంలో వచ్చాయి. "ఒకొక్కసారి ఆంధ్రసాహిత్యయుగలక్షణాలు రచయితలు ప్రవర్తింపచేసే విస్తృత ప్రయోగాల మీద పాశ్చాత్య ప్రభావం పాక్షికంగానో ఉండవచ్చు. తెలుగు రచయిత సమకాలీన సాహిత్య పరిస్థితుల కనుగుణంగా సాహిత్యంలో విస్తృత సిద్ధాంతాన్ని కల్పించి, దానిలో తాను ప్రయోగాన్ని సాగించదలచుకొన్నప్పుడు పాశ్చాత్య భావాల సంస్కారాన్ని, కూడా ఒంటరి తాను సంపాదించుకోవచ్చు. - - - -"[1] ఇలా సంపాదించుకున్న సంస్కారంతో రచనలు తెలుగులో వచ్చాయి.

ఆంగ్లంలో ఉన్న ట్రెండ్స్ (Trends) తెలుగులో

1. డా॥ జి.వి. సుబ్రహ్మణ్యం, ఆంధ్రసాహిత్యవిమర్శ-ఆంగ్లప్రభావం, 1983, పు. 21

ధోరణులుగా చెప్పుకుంటున్నాము. ఒక కాలంలో వచ్చిన ఒకవిధమైన మార్పును, సిద్ధాంతాన్ని, విధానాన్ని ధోరణిగా పిలుస్తున్నాము. ఒక భాషలో వచ్చిన ధోరణులు ఇతర భాషలను ప్రభావితం చేయవచ్చు. లేదా ధోరణుల స్వభావాన్ని జీర్ణించుకుని ఇతర భాషలలో వేరే రూపంలో రచనలు రావచ్చు." ఒక యుగ స్వభావాన్ని బట్టి, సామాజిక పరిస్థితుల స్థితిగతులవల్ల ఒక ప్రత్యేక యుగంలో ఒక దృక్పథం లేదా ఒక తాత్త్విక సిద్ధాంతం, బలంగా రచయితలపై ప్రభావం వేయవచ్చు. - - - - ఆ ప్రభావంతో రచనలు చేయవచ్చు. పాశ్చాత్యధోరణులైన కాల్పనికం, మార్క్సిజం, తాత్త్వికం, మనోవైజ్ఞానికం, అస్తిత్వం మొదలైన ధోరణులను అనుసరిస్తూ తెలుగు సాహిత్యంలో ఎన్నో రచనలు వచ్చాయి. ఎందరో కవులు ఈ ధోరణుల ప్రభావంతో కవిత్వం వ్రాసారు. మార్క్సిజం, అస్తిత్వవాదం, మనోవిశ్లేషణా సిద్ధాంతాలను లేదా ధోరణులను అనుసరిస్తూ తెలుగుసాహిత్యంలో వచ్చిన కొన్ని నవలలను ఇక్కడ పరిశీలిస్తాను.

---

1. డా. యం. రవీంద్రారెడ్డి, తెలుగుకవిత్వంపై మార్క్సిజం ప్రభావం, 1988, పు. 2

## మార్క్సిస్టు దృక్పథం - తెలుగు నవలలు అనుసరించిన విధానం

మార్క్సిస్టు దృక్పథంతో వచ్చిన తెలుగు నవలల గురించి చర్చించేముందు మార్క్సిజం అంటే ఏమిటో తెలుసుకోవాలి. మార్క్సిజాన్ని గురించి డా॥ సి. నారాయణారెడ్డి, వెల్చేరు నారాయణరావు, కె.వి. రమణా రెడ్డి, యం. రామేంద్రారెడ్డి మొదలైన సాహిత్య విమర్శకులు ఎంతో వివరించి ఉన్నారు.

వర్గ సంఘర్షణ ప్రాతిపదికగా సాయుధ పోరాటాన్ని ప్రబోధించే సిద్ధాంతమే మార్క్సిజం. ఇది గతితార్కిక భౌతికవాదమని కూడ అంటుంది.

ప్రపంచ పరిణామక్రమాన్ని తన భావ వాదముతో మొదట ప్రతిపాదించినవాడు హెగెల్. తన ద్వంద తార్కిక వాదాన్ని భావవాద స్థాపనకై ఉపయోగించాడు. భావమే (ఆలోచనయే) ప్రపంచ మార్పునకు మూలమని హెగెల్ అభిప్రాయము. " - - - - - - అనవరత పరిణామ శీలమగు ప్రపంచమునకు భావము మూలము. - - - - ఏ విషయమైన సత్యము తెల్పుదాము, వస్తువును చెప్పకొనునో ఆ విషయమే భావము. - - - - -".[1] భావానికి కట్టుబడింది

1. డా॥కె. వెంకటరామ నరసింహం, ఆధునికాంధ్ర కవిత్వ సమీక్ష, 1982, పు. 49

ద్వంద్వ తార్కిక వాదము. దాన్ని గ్రహించి మార్క్స్, ఎంగెల్స్‌లు గతితార్కిక భౌతికవాదాన్ని ప్రతిపాదించారు. "- - - - ద్వంద్వతార్కికపద్ధతినే ఉపకరణముగా చేసికొని, మార్క్స్ మానవసమాజ పరిణామమును వ్యాఖ్యానించగలిగెను."[1] గతితార్కిక భౌతికవాద సిద్ధాంతాన్ని వివరిస్తూ మార్క్స్ 'కాపిటల్' అనే పుస్తకాన్ని వ్రాసాడు. పరస్పర విరుద్ధ శక్తుల మధ్యని సంఘర్షణ, నిషేధ నిషేధము, రూపాంతర పరిగ్రహణముల ద్వారా తన వాదాన్ని విశ్లేషించాడు. తన సిద్ధాంతం ఆధారంగానే ఆటవిక వ్యవస్థ నుండి కమ్యూనిస్టు వ్యవస్థ వరకు సమాజంలో జరిగిన పరిణామ క్రమాన్ని వివరించగలిగాడు. సామాజిక పరిణామాలన్నింటికి కారణం పరస్పర విభిన్నవర్గాల మధ్య సంఘర్షణమేనని నిరూపించారు మార్క్స్, ఎంగెల్స్‌లు.

సామాజికాభివృద్ధికి గతితార్కిక భౌతిక వాదమును అన్వయించి పరిశీలించడమే చారిత్రక భౌతికవాదము అన్నారు. శ్రామికుల 'శ్రమదోపిడి'ని గురించి వివరించి 'అదనపువిలువ' సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు మార్క్స్. ఇది మార్క్సిస్టు సిద్ధాంతంలో ఎంతో ప్రాముఖ్యాన్ని

---

1. డా॥ కె. వెంకటరామ నరసింహం, ఆధునికాంధ్ర కవితాసమీక్ష, 1982, పు. 51

పొందింది. మొత్తంమీద వర్గ సంఘర్షణాత్మకమైన సాయుధ పోరాటాన్ని ప్రబోధించేది మార్క్సిజం. ఈ మార్క్సిజం ప్రభావంతో తెలుగులో వచ్చిన సాహిత్యాన్ని మార్క్సిస్టు ధోరణిని అనుసరించిన సాహిత్యంగా మనం చెప్పుకోవచ్చు.

మార్క్సిస్టు దృక్పథం గల సాహిత్యం తెలుగులో 1940కి ముందునుంచే ప్రారంభమయ్యాయి. మన దేశంలో మార్క్సు భావాలు గురించి రహుద్రారెడ్డిగారు తన సిద్ధాంత గ్రంథంలో వివరణాత్మకంగా విశ్లేషించియున్నారు. మార్క్సిస్టు ధోరణిలో వచ్చిన నవలల్లో ముఖ్యంగా కమ్యూనిస్టు ఉద్యమ ప్రభావంతో వచ్చిన నవలలు పేర్కొనదగినవి. శ్రీ లక్ష్మీకాంతమోహన్ రచించిన 'రామరాజ్యం' (1946-51), శ్రీ మహీధర రామమోహనరావు రచించిన 'రథచక్రాలు' (1946-48), చదరంగాని నవల 'చిలి స్వాతంత్ర్యం' భారతీయ తై నవలలు కమ్యూనిస్టు ధోరణిని అనుసరించి వెలువడిన నవలలు.

వర్గ సంఘర్షణను చిత్రిస్తూ, విప్లవాన్ని ప్రబోధిస్తూ మార్క్సిస్టు ధోరణిని అనుసరిస్తూ తెలుగులో ఎన్నో నవలలు వచ్చాయి. ఆనాటి సామాజిక, రాజకీయ అంశాలను చిత్రిస్తూ వచ్చిన నవల 'మాలపల్లి'. ఇది ఉన్నవ లక్ష్మీనారాయణగారు 1920లో రాసిన నవల. " - - - - రక్త విప్లవ

1. డా॥ యం. రహుద్రారెడ్డి, తెలుగు నవలల్లో మార్క్సిజం ప్రభావం, 1988, పు. 90

విజయ ప్రభావాన్ని సామ్యవాద సిద్ధాంతాన్ని ప్రతిభావంతంగా చిత్రించి ఉన్నవ తెలుగులో సామ్యవాద సాహిత్యానికి ఆద్యులైనారు. - - - -"[1] 1920 తర్వాత విప్లవాత్మక కథాసాహిత్యం ఎక్కువగా వచ్చింది. కొడవటిగంటి, చాసో, రాచకొండ, కాళీపట్నం మొదలైనవారు ఈ కథా సాహిత్యాన్ని సృష్టించారు.

మార్క్సిస్టు దృక్పథంతో విప్లవాత్మక రచనలు చేసిన వారిలో శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి ముఖ్యులు. అభ్యుదయ దృక్పథంతో నవలలు రాసి అభ్యుదయ నవలాసాహిత్య యుగకర్తగా రావిశాస్త్రిగారు ఖ్యాతి గడించారు. వారు రచించిన 'రాజు-మహిషి' నవల (1966-68) సమాజంలోని రాజకీయాలను ఎత్తిచూపింది. మధ్యతరగతి మానవజీవితం ఈ నవల మనకు దర్శనమిస్తుంది. దిగువ స్త్రీ, పురుషుల మధ్యతరగతి మనస్తత్వాలను చూపించిన నవల ఇది. మధ్యతరగతి జీవిత సమస్యలను చిత్రీకరించడానికి రచయిత ఎన్నో పాత్రలను కథలను ఎన్నుకున్నారు. కాల్పనిక ప్రయోగాన్ని వెటకారం చేసిన ఉపసంహృతి నవల ఇది.

---

1. డా॥ యం. రవీంద్రారెడ్డి, తెలుగు కవిత్వంలో మార్క్సిజం ప్రభావం, 1988, పు. 96

రాచకొండ విశ్వనాథశాస్త్రిగారు రచించిన మరొక నవల 'గోవులొస్తున్నాయ్ జాగ్రత్త' (1973). ఇది నవలిక. ఈ నవలలో రచయిత సాయుధపోరాటాన్ని ధ్వనింపచేసారు. "స్వాతంత్ర్యానంతర నవలా సాహిత్యంలో శక్తివంతమైన విప్లవాత్మక నవలలు సృజించిన వారిలో శ్రీ రావిశాస్త్రి ముఖ్యులు. శ్రీ రాచకొండ విశ్వనాథశాస్త్రి 'గోవులొస్తున్నాయ్ జాగ్రత్త' వామపక్ష సిద్ధాంతాలని ప్రతిపాదించే నవల"[1] అని తుర్లపాటి రాజేశ్వరిగారి అభిప్రాయము. రచయిత గోవులను బీదవారికి ప్రతిరూపంగా ఎన్నుకొని, వర్గపోరాటాన్ని చిత్రిస్తూ విప్లవమే సరియైన మార్గమని ఈ నవలద్వారా చాటి చెప్పారు. బీదవారు తిరగబడితే ఏం జరుగుతుందో తెలియచెప్పారు." - - - - మన జీవన ధర్మాన్ని మనం సరిగా కాపాడుకొని నిలబెట్టుకోలేకపోతే ఏం జరుగుతుందో కూడా వారు వారి సెటైర్ వలన ద్వారా మనకి తెలియచేసేరు."[2] వర్గపోరాటము, వర్గచైతన్యాలతో సంబంధించిన ఈ నవల మార్క్సిస్టు దృక్పథాన్ని అనుసరించిన నవలగా విమర్శకుల ఖ్యాతినందుకుంది.

---

1. డా॥ తుర్లపాటి రాజేశ్వరి, స్వాతంత్ర్యానంతర తెలుగు నవల - 1947-77, 1991, పు. 130-131
2. Ibid, పు. 131

రావిశాస్త్రిగారు రచించిన మరొక నవల 'రత్తాలు - రాంబాబు' (1975-1977). ఇది కూడా విప్లవభావాలను వెదజల్లిన నవలే. పీడిత శ్రామిక వర్గం యొక్క కష్టనష్టాలను రచయిత ఇందులో చక్కగా చిత్రీకరించారు. వారిదే మరొక రచన 'సొమ్ములుపోనాయండి'. ఈ నవలలో సాయుధపోరాట సమర్థన మనకు కనిపిస్తుంది. ఒక రైతు తనకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించడానికి సాయుధ పోరాటానికి ఎలా సంసిద్ధుడవుతాడో చూపిస్తుంది.

మార్క్సిస్టు దృక్పథాన్ని అనుసరిస్తూ వ్రాసిన మరొక నవల 'మూడుకథల బంగారం'. కథలో భాగంగానే మనకు ఈ దృక్పథం కనిపిస్తుంది. సామ్రాజ్యవాదశక్తుల, సొంతఆస్తి వల్ల మనుష్యులు ఎంతవరకి దిగజారుతారో 'ఇల్లు' అనే నవలలో చూపించారు. రావిశాస్త్రిగారి నవలలు మార్క్సిజప్రభావాన్ని గాఢంగా ఒదివేసుకుని ఉన్న రచనలని వారి నవలలను పరిశీలిస్తే అర్థమవుతుంది.

పాశ్చాత్యదేశాలలో వచ్చిన సాహిత్యధోరణులన్నీ తెలుగునవలలోనూ వచ్చాయి. పాశ్చాత్యదేశాలలో వేరువేరు కాలాల వచ్చినటువంటి ధోరణులన్నీ తెలుగు సాహిత్యంలో

ఒకే కాలంలో వచ్చాయి." పాశ్చాత్యదేశాలలో వివిధ సామాజిక సోపానాలలో వేరువేరు కాలాలలో వచ్చిన వేరువేరు సాహిత్యధోరణులన్నీ ఆంధ్రసాహిత్యంలో ఒకే కాలంలో ఒకే సామాజిక సోపానంలో వికసించాయి. అందువల్ల ఆంగ్లసాహిత్యంలో కనపడిన సామాజిక ప్రతిఫలన వైవిధ్యాలు తెలుగుసాహిత్యంలో కనపడవు. - - - - -"

మార్క్సిజం తరువాత తెలుగుసాహిత్యము మనోవిశ్లేషణాత్మక సిద్ధాంతమును, చైతన్యస్రవంతి విధానాలను ఉపయోగించాయి. చైతన్యస్రవంతి అనేది మనోవిశ్లేషణలో ఒక భాగము. దీని మూలకర్త ఫ్రాయిడ్. ఇతడు తను ప్రతిపాదించిన Id, Libedo, Ego, Super Ego ల ద్వారా మనిషి యొక్క మానసికస్థితిని అంచనా కట్టవచ్చని నిరూపించాడు. ఫ్రాయిడ్ తరువాత ఆడ్లర్, యూంగ్ మొదలగు వారు మనోవైజ్ఞానిక సిద్ధాంతాలను ప్రతిపాదించిన వారిలో ముఖ్యులు.

"చైతన్యస్రవంతి అనేది మనోవిశ్లేషణలో ఒకభాగం. మనిషిలోని ఆలోచనల స్వరూపాన్ని విశ్లేషించేది చైతన్యస్రవంతి." - - - - మనసు లోతుల్లో పొరలలో భావనా జగతిని ఒకదానితో మరొకదానికి పొంతన ఉండకపోవచ్చు

డా॥ సి. ఆనందారామం, నవలావిమర్శ, 1994, పు. 58

సాగిపోయే విభిన్న ఆలోచనాతరంగాలను కళాత్మకంగా చిత్రించేది చైతన్యస్రవంతి" అవుతుంది.[1] అంతేకాక ఈ పద్ధతిలో మనము ఒక పాత్ర మానసికప్రపంచానికి మాత్రమే పరిమితమై సంఘటనల స్వరూపం ఉంటుంది. మొత్తం మీద చైతన్యస్రవంతి అంటే ఒక ఆలోచనావిధానం అని అర్థం.

తెలుగుసాహిత్యంలో ఫ్రాయిడ్ ప్రతిపాదించిన మనోవిశ్లేషణ సిద్ధాంతాన్ని మొదట అనుసరించినవారు బుచ్చిబాబుగారు. వారు 1947లో 'చివరకు మిగిలేది' నవలను వెలువరించారు. ఈ నవల తెలుగుసాహిత్యంలో మొట్టమొదటి మనోవిశ్లేషణాత్మక నవలగా ప్రసిద్ధికెక్కింది. "ఈ నవలలో రచయిత దయానిధి యొక్క అంతరంగ సంక్షోభాన్ని ప్రధానంగా చిత్రించారు. మనిషి తనలోపల దాచుకునేటువంటి వివిధ కాంప్లెక్సులను జయించిన మనిషిగా వారిని రచయిత చక్కగా చిత్రీకరించారు." --- దయానిధి యొక్క అంతరంగిక సంక్షోభాన్ని, మానసిక వియుక్తిని చక్కగా చిత్రించటం వలన చివరకు మిగిలేది మనోవైజ్ఞానిక నవలల కోవలోకి చెందుతుంది."[2] ఈ నవలను డా॥సి. ఆనందరామంగారు

1. డా॥సి. ఆనందరామం, నవలా శిల్పం, 1994, పు. 60.
2. డా॥ తుర్లపాటి రాజేశ్వరి, స్వాతంత్ర్యానంతర తెలుగు నవల 1947-77, 1991, పు. 22.

ఆయన నవలావిమర్శల్లో ఉన్నతమైనది నవలగా' నిరూపించారు.

గోపీచంద్‌గారు వ్రాసిన 'అసమర్థుని జీవయాత్ర' నవల మనోవైజ్ఞానిక నవలగా సాహిత్యంలో నిలిచింది. హేతువాద దృక్పథంతో రచనలు చేసినవాడు గోపీచంద్. ఈ నవలలో మనిషిలో ఉండే అధికారత్వాన్ని మనస్తత్వానికి ఉదాహరణగా సీతారామారావు పాత్రని చిత్రీకరించారు.

మనోవైజ్ఞానిక విధానాన్ని అనుసరిస్తూ నవలలు వచ్చినట్లే చైతన్యస్రవంతి విధానాన్ని కూడా అనుసరిస్తూ ఎన్నో నవలలు వచ్చాయి. రావిశాస్త్రి గారు వ్రాసిన 'అల్పజీవి' నవల చైతన్యస్రవంతి నవల. ఆడ్లర్ పేర్కొన్న ఆత్మన్యూనతాభావాన్ని (ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్) చిత్రీకరించి, చర్చించిన నవల ఇది. ఆత్మన్యూనతాభావం ఫీలింగ్ అనేది బాల్యంలోనే ఏర్పడుతుందని ఇది మనిషి యొక్క అహంకారం ఆలోచనలకు దారితీస్తుందని ఈ సిద్ధాంతము వివరిస్తుంది. నవల మొదట్లోనే మనకు నాయకుడి ఆత్మన్యూనతాభావంతో పరిచయం ఏర్పడుతుంది. సుబ్బయ్యలోని అధికారత్వాన్ని చైతన్యస్రవంతి

---

డా॥సి.ఆనంతరామం, నవలావిమర్శ, 1994, పు. 83

విధానంలో చూపించారు రచయిత.

నవీన్ వ్రాసిన అంపశయ్య నవల చైతన్యస్రవంతి విధానంలో వచ్చిన మనోవిశ్లేషణాత్మక నవల. చైతన్యస్రవంతి విధానంలో ఈ నవల రచింపబడింది.

వాస్తవికం, మనోవిశ్లేషణాలతోపాటు తెలుగుసాహిత్యంలో అస్తిత్వవాద ధోరణులను కూడా అనుసరించారు. తాత్త్వికమైన దృష్టితో వచ్చిన నవలను అస్తిత్వవాద నవలగా పేర్కొనవచ్చు. రచయిత అంతరంగ అన్వేషణ మూలమైన తాత్త్విక నవల. మనిషి తన అస్తిత్వాన్ని తెలుసుకోవడానికి చేసే అన్వేషణయే తాత్త్విక అన్వేషణ. "ఈ తాత్త్విక ధోరణులు సమాజానికి చేసిన సేవ ప్రశ్నార్థమైనా సాహిత్యంలో మాత్రం సంచలనం కలిగించాయి. వస్తువులోనూ, ప్రక్రియల్లోనూ, శిల్పంలోనూ యెంతో మార్పు తీసుకువచ్చాయి. అలాగే వ్యక్తీకరణలో, కల్పనలో, అనుభూతిప్రకటనలో, నిర్మాణంలో చెప్పడంలో చాలా కొత్తదనం వచ్చింది. — - - -"[1] అస్తిత్వవాదానికి, తాత్త్విక అన్వేషణకు సంబంధం ఉంది.

1. వస్త్రయోగాకే, సాహిత్యతత్త్వం, 1988, పు. 35.

"--- అస్తిత్వవాదం నిర్దిష్ట విశ్వాసాలపైనా సిద్ధాంతాల చట్రంలోనూ బంధింపబడే ఒక దర్శనం కాదు. జీవితానుభూతి యొక్క స్వేచ్ఛాయుతమైన అభివ్యక్తిని అన్వేషణగానూ వ్యక్తిలో గుర్తించడమూ, వ్యక్తిగా రూపొందడమూ అస్తిత్వవాదవ్యక్తిత్వం." మార్క్సిజం తర్వాత అస్తిత్వవాదం ప్రచారంలోకి వచ్చింది." --- మార్క్స్ వాదము తరువాత అత్యంతము సాహితీపరుల నాకర్షించిన తాత్విక ప్రక్రియ అస్తిత్వవాదమనవచ్చును."[2]

--- "అస్తిత్వవాద భావన ఎప్పటినుండో ఉన్నా దాన్ని మొదట కీర్కెగార్డు (క్రీ.శ. 1813-55) వెలిబుచ్చాడు. "--- అస్తిత్వవాదాన్ని ప్రచారంలోకి తెచ్చినవారిలో కీర్కెగార్డు, యాస్పర్స్, హైడెగ్గర్, నీచే, కామూ, సార్త్రె ప్రముఖులు. వీరంతా స్వతంత్రంగా అనుసరించినవారు. వీరిలో కీర్కెగార్డు ఆస్తికవాది. యాస్పర్స్ ఆత్మవాది. నీచే నిరీశ్వర అస్తిత్వవాదానికి ప్రాచుర్యం కల్పించాడు. సాహిత్యంలో నిరీశ్వరవాద అస్తిత్వాన్ని సృష్టించిందీ, వ్యాఖ్యానించిందీ, సుస్థిరం చేసింది జాన్‌పాల్ సార్త్రె.

---

2. కాకర్ల వెంకటనరసింహం, ఆధునికాంధ్రకవితాసమీక్ష, 1982, పే. 64-65

1. డా|| ముక్కామల చెన్నారెడ్డి, స్వాతంత్ర్యానంతర తెలుగునవల 1947-77, 1991, పే. 199

సాత్రే సత్తాను (BEING) మూడురకాలుగా పేర్కొన్నాడు. 1) Being-for-it self 2) Being-in-it self, 3) Being-for-others. .......... ఈనాడు సాహిత్యంలో సార్త్రే ప్రతిపాదించిన అస్తిత్వవాదపు ప్రాచుర్యం ఎక్కువ. ----"[1]

అస్తిత్వవాదానికి మూలము మనిషి యొక్క అస్తిత్వము. తెలుగు నవలలు కూడా మనిషియొక్క అస్తిత్వాన్ని, మానసిక సంఘర్షణని చిత్రీకరించాయి. తెలుగులో వచ్చిన అస్తిత్వవాద నవల 'మెరుపుల మరకలు'. ఈ నవలను గోపీచంద్ వ్రాసారు. ఈ నవలలోని ఉమారాణి పాత్ర మానసిక సంఘర్షణని అనుభవించి తన అస్తిత్వాన్ని తెలుసుకుంటుంది.

చండీదాసుగారు రచించిన 'హిమజ్వాల' తెలుగుసాహిత్యంలో వచ్చిన మొదటి అస్తిత్వవాద నవల. గీతాదేవి పాత్ర యొక్క అస్తిత్వాన్ని చిత్రిస్తూ రచయిత దీనిని ఒక అస్తిత్వవాద నవలగా రచించారు.

ఆర్. ఎస్. సుదర్శనంగారు వ్రాసిన 'సంసారవృక్షం' లో తత్త్వాన్వేషణము కనిపిస్తుంది. ప్రధాన పాత్ర యొక్క

---

1) డా॥ సి. ఆనందారామం, నవలా విమర్శ, 1994, పు. 84

సంఘర్షణ చివరకు అతడు పొందిన ఆధ్యాత్మికస్థితి శాంతి మనకు కనిపిస్తుంది." _ _ _ _ ఈ నవలలో ఒక మేధావి వైయక్తిక అన్వేషణ, అతడు ఆధ్యాత్మికానుభూతి పొందిన విధమూ, సమర్థవంతంగా చిత్రితమైనవి. ఇది వేదాంతపరమైన అస్తిత్వవాదము. _ _ _ _"

ఇవన్నీ కూడా ఆంగ్ల సాహిత్యధోరణులను అనుసరిస్తూ తెలుగుసాహిత్యంలోకి వచ్చిన అస్తిత్వవాద నవలలు.

# ఇంగ్లీషు తెలుగు నవలలు
# క్షుద్ర సాహిత్యం

దయ్యాలు, పిశాచాలు వాటి భయానక ప్రవర్తన వాటివల్ల సమాజంలో వ్యాపించే విపరీత కామకలాపాలు, మంత్రాలు, వాటి ప్రభావం యథార్థంగా ఉంటుందని చెప్పే వర్ణనలు, బీభత్స భయానక రసాలతో నిండిన వాతావరణం కల్పనలు, దయ్యాల, పిశాచాల పాత్రలు మొదలైనవాటితో నిండిన నవలలు క్షుద్రసాహిత్య నవలలు. ఇంగ్లీషులో సైతాను రకరకాల క్షుద్రశక్తులతో వచ్చి మనుష్యులను ప్రలోభ పెట్టి వశపరచుకొని వారిచేత బీభత్స కార్యాలు చేయించి చివరకు వెచ్చిస్తున్న లాంటివీ దానవీయమైన ఇతివృత్తాలుగల నవలలు కొన్ని వచ్చాయి. జర్మనీ భాషలో రచించిన 'ఫాస్టస్' నాటకం గోథే రచనలలో జగత్ప్రసిద్ధమైంది. ఇది మొదట నాటకంగా వచ్చిన తర్వాత నవలారూపంలో అనేక భాషల్లోకి వచ్చింది.

ఇటీవల కాలంలో ఓమెన్ I, ఓమెన్ II నవలలు ఇంగ్లీషులో వచ్చాయి. వీటిలో సైతాను మానవరూపంలో ఉంటూనే చిన్నపిల్లవాడి రూపంలో వచ్చి అనేక బీభత్సాలు సృష్టించడం, చివరకు దైవప్రభావంతో నాశనం కావడం కథావస్తువు. ఎక్సార్సిస్ట్

ఓనా నవలలో ఒక చిన్న పిల్లను దెయ్యం పట్టి పీడించగా ఆమె చిత్రవిచిత్రంగా ప్రవర్తించడం, చివరకు భగవంతుని కృపతో ఆ పాపను పట్టిన దెయ్యం వదలి పోవడం ఇతివృత్తం. ఇటువంటి నవలల ప్రేరణతో వచ్చిన నవల 'తులసిదళం'. ఈ నవలను యండమూరి వీరేంద్రనాథ్ రాసారు.

ధనాపేక్షతో కొందరు దుర్మార్గులు (నరసింహ, పైడితల్లి, స్వామి) పసిపాపపై 'కాష్మోరా' అనే క్షుద్రదేవతను ప్రయోగించారు. ఆ పాప కాష్మోరా ప్రభావం వల్ల ఏ వైద్యునికి అంతుపట్టని వ్యాధిని అనుభవించింది. ఒక సాధు సన్యాసి పంపించి ఇచ్చిన శ్రీచక్ర మహిమతో ఆ కాష్మోరాని ప్రారద్రోలి పాపని రక్షించగలిగారు.

దేవదానవ యుద్ధాలు హిందూపురాణాల్లో అతిసాధారణమైన అంశం. సృష్టిమొత్తం విచ్చలవిడిగా సమాజాన్ని పీడించే రాక్షసులను భగవంతుడు ఏదో ఒక రూపంలో సంహరించడం హిందూ పురాణాలలోని ప్రధానాంశం. ఇంచుమించు ఈ ధోరణిలోనే ఇంగ్లీషు నవలలు సాగినా పైన పేర్కొన్న ఎక్సార్సిస్ట్ నవల్లో రౌద్ర, బీభత్స, భయానక రసాలు అత్యధికంగా

ఉంటాయి. సెక్స్ కూడా విలక్షణమైనరీతిలో ఉంటుంది. అందుకే వీటిని క్షుద్రవ్యాపార నవలల కోవలోకి చేర్చడం జరిగింది.

ఈ విధమైన నవలల ప్రారంభంలో వచ్చిన తెలుగు నవలలోని 'పులిసిడకం' లోనూ భయానక, బీభత్స వాతావరణం ఉంది. వికృత కామకలాపాల వర్ణన ఉంది. (పినతల్లి, సవతుల సంబంధం) అందువల్ల ఈ నవలను తెలుగునవలా విమర్శకులు క్షుద్రనవలల కోవలోకి చేర్చారు. నా పరిశోధనను సామాజిక, రాజకీయ, ఆర్థిక, వైజ్ఞానిక శాస్త్రాలకు పరిమితం చేసుకోవడం వల్ల క్షుద్రనవలలను విస్తృతంగా చర్చించకుండా కేవలం పేర్లని వదిలేస్తున్నాను.

# ఉపసంహారం

ఏ సాహిత్యమైనా వేరొక ఒక
ప్రభావంతోనే మొదలవుతుంది. ఒక భాషా సాహిత్య
ప్రభావం, మరొక భాషా సాహిత్యం మీద పడటం
అనేది ఆక్షేపణీయం కాదు. తెలుగు సాహిత్యం
మొదటినుంచి ఇతర సాహిత్య ప్రభావాలకు లోనవుతూ
ఎప్పటికప్పుడు సరికొత్తగా రూపొందుతునే ఉన్నది.
ప్రాచీన సాహిత్యంలో అధికభాగం సంస్కృతసాహిత్య
అనుసరణతోనే వికసించిందని వేరుగా చెప్పనక్కరలేదు.
స్వతంత్ర కావ్యాల్లో సైతం సంస్కృత అలంకారిక
లక్షణాలను మాత్రమే తెలుగుకవులు ఆదరించి పాటించారు.
సంస్కృత అనుసరణతో నడిచిన ఆనాటి సాహిత్యంలో
సైతం అరబ్బీ, పారసీకం మొదలైన విదేశీభాషా
పదజాలం ఎంతో ఉందని పరిశోధకులు నిరూపించారు.

ప్రాచీన సాహిత్యంలో వచనకావ్యాలుగాని,
నాటకాలుగాని లేవు. దానికి పరిశోధకులు రకరకాల
కారణాలను ఊహిస్తున్నారు. దక్షిణాంధ్రయుగం నుండి
తెలుగులో వచనకావ్యాలు ప్రారంభమయ్యాయి. ఆ
కావ్యాల్లోని భాషకూడా సంస్కృత వ్యాకరణ మర్యాదలకు
చాలా వరకు లోబడి ఉంది.

ఆధునిక సాహిత్యమంతా ఆంగ్ల సాహిత్య అనుసరణలో వికసించిందని నిస్సంశయంగా చెప్పవచ్చు. ఆధునిక కవిత్వం, ఆధునిక నవలా సాహిత్యం ఆంగ్ల సాహిత్య ప్రభావంతోనే అభివృద్ధి పొందింది. ఆంగ్ల నవలా సాహిత్య లక్షణాలే తెలుగు నవలకు పరిపుష్టాయి. మొదటి దశలో ఎన్నో ఇంగ్లీషు నవలల అనువాదాలు తెలుగులోకి వచ్చాయి. ఎందరో రచయితలు ఇంగ్లీషు నవలలవల్ల ప్రేరణపొంది తెలుగులో నవలలు వ్రాసారు. కొందరు రచయితలు తమ నవలలు అనుసరణాలని చెప్పుకుంటే మరికొంతమంది చెప్పలేదు. వ్యాపారనవలల్లోనైనా ఈ అనుసరణ నవలలు అధికంగా ఉండటం గమనార్హం.

తెలుగులో ఇంతవరకు తెలుగునవలా సాహిత్యంలో ఆంగ్లనవలల అనుసరణ ధోరణులు అనే అంశంపైన ఎవరూ పరిశోధన చేయలేదు. బహుశా అసంఖ్యాకమైన నవలల్లో అనుసరణాధోరణులు కనిపిస్తూ ఉండటం దీనికి కారణం కావచ్చును. చాలావరకు ప్రతి నవలలోను ఎక్కడో ఒకచోట, ఎంతోకొంత ఇంగ్లీషు నవలలోని ఇతివృత్త అనుసరణ కనిపిస్తుంది.

విశ్వనాథ సత్యనారాయణ వంటి ప్రఖ్యాతప్రాభవుని 'సముద్రపుదిబ్బ' నవలలోని మొదటి భాగానికి 'ఎ టేల్ ఆఫ్ టూ సిటీస్' నవలకు ఇతివృత్తంలో కొద్దిపాటి పోలిక కనిపిస్తుంది. ఇక సగటు రచయితల మాట చెప్పవలసిన అవసరం ఏముంది. రావిశాస్త్రిగారు రత్తాలు-రాంబాబు నవలలో కొంతభాగాన్ని ఆంటన్ చెహోవ్ రచించిన 'ది కెమీలియన్' అనే కథ ఆధారమని చెప్తున్నారు.[1] అలెగ్జాండర్ కుప్రిన్ రాసిన 'యామా ది పిట్' నవలకు, రత్తాలు - రాంబాబు నవలకు పోలిక ఉందని కాత్యాయనీ విద్మహే అభిప్రాయపడ్డారు.[2]

రచయితలు ఇలా చెప్పుకోకుండా అనుసరించిన రచనలు కోకొల్లలు. 'అభిలాష' నవలని బ్లడ్‌లైన్ నవలను అనుసరించినట్టు యండమూరి వీరేంద్రనాథ్ చెప్పుకోలేదు. కాని ఇతివృత్త నిర్మాణంలో అనుసరణ ప్రస్ఫుటంగా కనిపిస్తున్నందున వాటిని సోదాహరణంగా వివరించాను.

నా ఈ పరిశోధనకు గ్రంథచౌర్యాలను పట్టి ఇవ్వడం ధ్యేయం కాదు. అనుసరణ ధోరణులను

---

1. రాచకొండ విశ్వనాథశాస్త్రి, రత్తాలు - రాంబాబు (2వభాగం), 1987, పు.197
2. కాత్యాయనీ విద్మహే - మార్క్సియాదయస్సి, రావిశాస్త్రి సాహిత్య దృక్పథం, 1996, పు.55

పరిశీలించటం వలనో పరిశోధనం. మొత్తం మీద ఒక సాహిత్యం యొక్క అనుసరణ వల్ల ఒక సాహిత్యం మరింతగా వికసిస్తుందో అట్లే క్షీణించదని ఈ పరిశోధన వల్ల గ్రహించగలగాను. అనాంధ్రపరు ధోరణులు కలుపుకొన్నట్లు చేరటం సహజాకారం కాదు. కాని సాహిత్యం ఎప్పుడూ ఒక మహా ప్రవాహంలా వినాశకధోరణులను వెనక్కి నెట్టుతూ ప్రగతిపథంలోకి సాగుతూనే ఉంటుంది.

# ఉపయుక్త గ్రంథసూచి


1. ఆనందరామం సి. : "తపస్వి", ఎం. శేషాచలం అండ్ కంపెనీ మద్రాసు, 1973

2. " : "నవలా విమర్శ", ఉమా పబ్లికేషన్స్, హైదరాబాదు, 1994

3. కాత్యాయనీ విద్మహే మార్క్సీయాధ్యయన, : "రావిశాస్త్రి సాహిత్య దృక్పథం", జిజ్ఞాస ప్రచురణ, వరంగల్, 1996

4. పత్తిరాజు కొమ్మనపల్లి : "ది రైటర్" ఆంధ్రభూమి వార పత్రిక సీరియల్.

5. రాజేశ్వరి ఉర్లపాటి : "స్వాతంత్ర్యానంతర తెలుగు నవల" 1947-77, క్వాలిటీ పబ్లిషర్స్, విజయవాడ, 1991

6. ఎస్వీఆర్ : "సాహిత్యతత్త్వం", విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్, 1988.

7. రామమోహనరావు, మూర్తిదేవర : "నైమిష", విజయలక్ష్మి పబ్లికేషన్స్ విజయవాడ, 1991 (రెండవ ప్రచురణ)

8. రవీంద్రారెడ్డి, యం : "తెలుగు కవిత్వంపై మార్క్సిజం ప్రభావం", ప్రింటెడ్ పబ్లికేషన్స్, హైదరాబాదు, 1988

9. విశ్వనాథశాస్త్రి, రాచకొండ : "రత్తాలు - రాంబాబు" (2వ భాగం) విజయవాడ, 1947

10. వీరభద్రరావు, కొత్తపల్లి : "తెలుగు సాహిత్యముపై ఇంగ్లీషు ప్రభావం, ద్వితీయ ప్రచురణ, సికింద్రాబాదు, 1960 (1980)

11. వీరేశలింగం పంతులు, కందుకూరి : "రాజశేఖర చరిత్ర", 1985 (1880)

12. వీరేంద్రనాథ్, యండమూరి : "ప్రార్థన", ప్రగతి పబ్లికేషన్స్, హైదరాబాదు, 1995 ఏప్రిల్ ఎడిషన్.

13. " : "ఆనందో బ్రహ్మ", నవభారత్ బుక్ హౌస్, విజయవాడ, 1992 (ఆరవ ప్రచురణ)

14. " : "చెంగల్వ పూదండ", నవభారత్ బుక్ హౌస్", విజయవాడ, 1991 (ఆరవ ప్రచురణ)

15. " "అభిలాష"

16. వీరేంద్రనాథ్ యండమూరి : "తులసిదళం" నవభారతి బుక్ హౌస్, విజయవాడ, 1991

17. వెంకటరామ నరసింహం కాకర్ల : "ఆధునికాంధ్ర కవితాసమీక్ష", గంగాధర పబ్లికేషన్స్, విజయవాడ, 1982

18. సుధాకరరెడ్డి, యం : "ఆంధ్రుల సంస్కృతి – సాహిత్యచరిత్ర", తెలుగు అకాడమి, హైదరాబాదు, 1989.

19. సుబ్రహ్మణ్యశాస్త్రి డి.వి. : "ఆంధ్ర సాహిత్యవిమర్శ – ఆంగ్ల ప్రభావం, యువభారతి, హైదరాబాదు, 1990

# BIBLOGRAPHY

1. AYN RAND : "FOUNTAINHEAD", published by Signet, an imprint of Dutton Signet, USA, 1952

2. Alexandre Dumas : "The Count of Mounte Cristo", Jaico Publishing House, Impression, 1987

3. AMARESH DATTA (Chief Ed.) : "ENCYCLOPAEDIA of Indian Literature, Sahitya Acadami, New Delhi, 1987

4. Cuddon J. A. : "A Dictonary of Literary terms".

5. David Grrumps : "Literary Companion Dictionary "WORDS about WORDS", Great Briton, 1985.

6. HERMANN HESSE : "SIDDARTHA", Ninth impression, 1994 (1960)

7. HARPER & Row : THE HARPER HAND

8. HARRY SHAW : "Dictionary of Literary Terms", McGRAW - Hill Book s Company, 1972

9. ROBINCOOK : "FEVER", New York, Publish by signet, 1983

10 SHELDON SIDNEY : "BLOODLINE", London, (1978) second impression New Delhi 1492.

11. " " If TOMORROW COMES, Published by Pan Books Ltd, 1986 (1985)